సమావేశము - VIII
నాల్గవ విడత సమాగమం
వాల్యూము - I
నెం. 6

వెల : రూ. 99-00
11 ఫిబ్రవరి, 2023
శనివారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. ప్రశ్నోత్తరాలు ... 1

2. సభా సమక్షంలో ఉంచే పత్రం ... 44

3. వాయిదా ప్రతిపాదనలు ... 44

4. ప్రభుత్వ బిల్లులు ... 45

5. 2023-2024 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక(బడ్జెట్) ... 48

(a) 2023-2024 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై మూడవ మరియు చివరి రోజు ఓటింగ్

1. సాగునీరు మరియు ఆయకట్టు అభివృద్ధి
2. గవర్నరు మరియు మంత్రిమండలి
3. సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు
4. వాణిజ్య పన్నుల నిర్వహణ
5. వైద్యం మరియు ఆరోగ్యం
6. విత్త పాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంకాలు
7. పశు సంవర్థక మరియు మత్స్యపరిశ్రమ
8. హోం పాలన
9. వ్యవసాయం
10. సహకారం
11. పంచాయతీరాజ్
12. గ్రామీణాభివృద్ధి
13. రవాణా నిర్వహణ

6. 2022-23 సంవత్సరానికి గాను వ్యయపు అనుబంధ అంచనాలు ... 193

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి
		శ్రీ ఇ. సంజీవ రావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి యస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్య శ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(ఎనిమిదవ సమావేశపు నాల్గవ విడత సమాగమం - ఆరవ రోజు)

శనివారము, ఫిబ్రవరి 11, 2023

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్.

ప్రశ్న సంఖ్య. 1167 (21)

రాష్ట్రంలో చేపల ఉత్పత్తిలో పెరుగుదల

సర్వ శ్రీ ఆశన్నగారి జీవన్ రెడ్డి, ముఠా గోపాల్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎం.ఎల్ .ఎలు:- గౌరవనీయులైన పశుసంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో చేపల పెంపకాన్ని అభివృద్ధి పరచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఆ) గత సంవత్సరం రాష్ట్రంలో సాధించిన చేపల ఉత్పత్తి పరిమాణం ఎంత? ప్రస్తుత సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలు ఏమిటి;

(ఇ) దీని నిమిత్తం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

(ఈ) మత్స్యకారుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఉ) ఆ వివరాలేమిటి?

పశుసంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్):- (అ) వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

(ఆ) 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 4.04 లక్షల టన్నుల లక్ష్యానికి గానూ 3.89 లక్షల టన్నుల చేపల ఉత్పత్తిని సాధించడమయింది. 2022-23 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 4.67 లక్షల టన్నుల లక్ష్యాన్ని నిర్ధారించడమయింది.

(ఇ) 2021-22 ఆర్థిక సంవత్సరంలో 23,263 నీటి వనరులలో చేప పిల్లలు, 275 నీటి వనరులలో రొయ్యల పిల్లలను నిలువ చేయడానికి రూ.98.34 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమైంది. 2022-23 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 23,748 నీటి వనరులలో చేప పిల్లలను, 286 నీటి వనరులలో రొయ్య పిల్లలను నిలువచేయడానికి రూ.84.18 కోట్లను ఖర్చు చేయడమయినది.

(ఈ, ఉ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయినది.

గౌరవ శాసనసభ్యులు సర్వ శ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ముఠా గోపాల్, కల్వకుంట్ల విద్యాసాగర్ గార్లు ఇచ్చిన నోటీసుకు సంబంధించి శాసనసభ ప్రశ్న నెం.1167లోని (ఈ,ఉ) ఖండానికి వివరణ

(i) మత్స్యకారులకు బృంద ప్రమాద బీమా పథకాన్ని అమలు పరచడం :

2022-23 సంవత్సరంలో రూ.88.91 లక్షల మొత్తంతో మూడు లక్షల ఆరు వేల మత్స్యకారులు నమోదయ్యారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు 40:60 నిష్పత్తితో రూ.72.44/- ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తాయి. మరణం/శాశ్వత అంగవైకల్యం సందర్భంలో రూ.5.00 లక్షల మొత్తాన్ని, పాక్షిక అంగవైకల్యానికి రూ.2.50 లక్షలను, ఆస్పత్రులలో చేరవలసిన ప్రమాదానికి రూ.0.25 లక్షలను చెల్లించడమవుతున్నది.

(ii) ఎక్స్-గ్రేషియా :

రూ.5.00 లక్షల బీమా మొత్తానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాగా ఆధారపడిన కుటుంబ సభ్యునికి రూ.4.00 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.

(iii) పొదుపు సహాయం :

ఈ పథకం క్రింద జీవనోపాధి మద్దతు నిమిత్తం, పొదుపు అలవాటును నెరవేర్చుకోవడానికి చేపల వేటను నిషేధించిన కాలానికి చేపల వేట లైసెన్సుదారులకు ఆర్థిక సహాయాన్ని అందించడమవుతున్నది. మత్స్యకారులు 9 నెలల పాటు రూ.1,500/-లను పొదుపు చేయవలసి ఉంటుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరో రూ.1,500/- చొప్పున సమకూరుస్తాయి. తద్వారా చేపల వేటను నిషేధించిన కాలానికి ప్రతి లబ్ధిదారునికి మొత్తం 4,500/-లను చెల్లించడమవుతుంది. ప్రతి సంవత్సరం దాదాపు 4000 వేల మంది చేపల వేట లైసెన్సుదారులకు వర్తిస్తున్నది.

గౌరవ శాసనసభ్యులు సర్వశ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి, మురా గోపాల్, కల్వకుంట్ల విద్యాసాగర్ గార్లు ఇచ్చిన నోటీసుకు సంబంధించి శాసనసభ ప్రశ్న నెం.1167 (ఎ)

ఖండానికి వివరణ

చేపల ఉత్పత్తి మత్స్యకారుల జీవనోపాధిని పెంచడానికి 100 శాతం గ్రాంటుతో చేప పిల్లలు, రొయ్య పిల్లలను నిల్వ చేయడం ద్వారా రాష్ట్రంలో చేపల పెంపకాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. 2022-23 సంవత్సరానికి రూ.63.00 కోట్ల విలువగల 76.70 కోట్ల చేప పిల్లలను 23,748 నీటి వనరులలో నిల్వ చేయగా, రూ.21.18 కోట్ల మొత్తంతో 8.62 కోట్ల రొయ్య పిల్లలను 286 ఎంపిక చేసిన నీటి వనరులలో నిల్వ చేయడమయింది.

అత్యధికంగా మత్స్యపరిశ్రమ సహకార సంస్థలు (3,64,640 సభ్యులతో 5112) కలిగి ఉండడంతో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. నీటి వనరులపై చేపలు పట్టే హక్కును కలిగి ఉండటానికి, మత్స్య సంపదపై హక్కులను, అర్హతను కలిగి ఉండటానికి, మత్స్య ఉత్పత్తిని పెంచడానికి వీలుగా పరస్పర నిర్వహణ, ఉమ్మడి కృషి ద్వారా వారికి సుస్థిరమైన ఆదాయాన్ని కల్పించేలా చూడడానికి గుర్తింపు లేని మత్స్యకారులను సహకార సంస్థల పరిధిలోకి తీసుకురావడానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించింది.

ప్రత్యేక కార్యక్రమం I వ దశ : 2022, ఏప్రిల్ 4వ తేదీన ప్రారంభించగా ఇప్పటివరకు 14,226 సభ్యులతో 646 కొత్త సంస్థలను ఏర్పాటు చేయడమయింది.

ప్రత్యేక కార్యక్రమం II వ దశ : కొత్త, ప్రస్తుత సంస్థలలోకి 404 సంస్థలు & ఒక లక్ష సభ్యత్వ నమోదు లక్ష్యంతో 2023, జనవరి 3వ తేదీన ప్రారంభించడమయింది.

ఎన్ఆర్ఎస్‌సి ద్వారా నీటి వనరులన్నింటి భౌగోళిక మ్యాపింగ్‌ను ప్రారంభించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. నీటి వనరులన్నింటిని భౌగోళికంగా ట్యాగ్ చేసి, టి-మత్స్యకి అనుసంధానించడమయింది. నీటి నిల్వ సమయంలో లభ్యతను చూసి, చేప పిల్లలను నిల్వ చేయడానికి, అధిక నీటి వనరులను చేప పిల్లల పెంపకం పరిధిలోకి తీసుకురావడం అనే అంశాలు భౌగోళిక ట్యాగింగ్ ప్రయోజనాలుగా ఉన్నాయి.

శ్రీ ఆశన్నగారి జీవన్ రెడ్డి:- అధ్యక్షా, గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు చెరువులు, కుంటలు నీళ్ళు లేక ఎండిపోయి చేపపిల్లల పంపిణీ సరిగా లేకుండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మిషన్‌కాకతీయ కార్యక్రమం తీసుకువచ్చి బ్రహ్మాండంగా చెరువులను, కుంటలను అభివృద్ధి చేశారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా ఆ చెరువులు, కుంటలు ఇప్పుడు పూర్తిగా నిండుకుని ఉన్నాయి. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో ఒకవైపు గ్రీన్ రెవల్యూషన్, ఇంకోవైపు పింక్ రివల్యూషన్, మరోవైపు బ్లూ రెవల్యూషన్‌లు వచ్చాయి. దీనికి కర్త, కర్మ, క్రియ గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు. గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మన చేపల సంపద ఏవిధంగా ఉండేది, 2014 సంవత్సరం తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత ఏవిధంగా ఉందో చూసుకుంటే ఒకటికి మూడొంతులు పెరిగింది అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 1,90,000 టన్నుల చేపపిల్లల ఉత్పత్తి అయితే, ఈరోజు అది 4,00,000 టన్నులకు చేరుకున్నది. ఇంత గొప్పగా బ్లూ రివల్యూషన్ వచ్చిందంటే మామూలు విషయం కాదు. ఈరోజు ఈ రాష్ట్రంలోని వేలాది చెరువులలో, సహజ నీటి వనరులలో చేప పిల్లలను పెంచి, దేశంలో ఎక్కడా లేని విధంగా 88 కోట్ల చేపపిల్లలను పంపిణీ చేశారు. గతంలో 27 కోట్ల చేప పిల్లలను వేశాము. గతంలో తమరు మంత్రిగా ఉన్నప్పుడు చేపపిల్లల పంపిణీ చేయడానికి మా ఆర్మూరుకు వచ్చారు. అప్పుడు మీరు 'జీవన్ .. ఈ సంపద చాలా గొప్పగా పెరుగుతది' అన్నారు. ఈరోజు మనం రూ.350 కోట్లతో ఈ పని చేసుకుంటున్నాము కానీ అది వేలాది కోట్లు సంపదని సృష్టిస్తది అన్నారు మీరు. మా కళ్ళ సాక్షిగా చూస్తున్నాము. ఈరోజు 25,000 కోట్లకు ఈ సంపద పెరిగింది. మా మత్స్యకారుల వార్షిక ఆదాయం రూ.45,000/- ల నుంచి రూ.1,04,000/-ల పైకి చేరుకున్నది. కార్తీకమాసంలో మృగశిర కార్తె రోజు దేశవ్యాప్తంగా చేపలను తింటారు. కాబట్టి అలాంటి సందర్భాలలో ఫుడ్ ఫెస్టివల్స్ లాంటివి మంత్రిగారు

ఏమైనా ఏర్పాటు చేయబోతున్నారా తెలుపవలసిందిగా కోరుతున్నాను. దాదాపు రూ.600 కోట్లతో 65,679 వాహనాలను వారికి అందజేయడం జరిగింది. గతంలో మత్స్యకారులకు ఎప్పుడూ లేని విధంగా వారికి పూర్తి హక్కులు కల్పించడం జరిగింది. దాదాపు ఒక లక్ష మందికి మెంబర్‌షిప్ ఇస్తామని పేపర్లో రావడం చూశాము అధ్యక్షా. మరి లక్ష మందికి మెంబర్ షిప్ ఇచ్చారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రజలంతా ఫుడ్ ఫెస్టివల్స్ కావాలని కోరుకుంటున్నారు. మార్కెట్ల విషయానికి వస్తే, ఇప్పుడు గ్రామాలలో మార్కెట్లు లేవు. హైజీనిక్ మార్కెట్లు తాలూకా హెడ్‌క్వార్టర్లలో ఉన్నాయి. ఐదువేలు, పదివేలు కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాలలో ఫిష్‌మార్కెట్లు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. దానికి నిధులేవన్నా కేటాయిస్తున్నారా? ముందుముందు ఇంకేమి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. చేపల సైజు విషయంలో– ప్రస్తుతం 80 మిల్లీమీటర్లు సైజు ఉన్న చేపపిల్లల పంపిణీ జరుగుతుంది. వాటి సైజు 80 మిల్లీమీటర్లు కాకుండా 100 మిల్లీమీటర్ల ఉంటే మత్స్యకారులకు, ముదిరాజులకు, బెస్తవారికి కూడా బాగా లాభం జరుగుతుంది. కాబట్టి అలాంటి సైజు చేపపిల్లల పంపిణీ కూడా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అధ్యక్షా ఇదొక చరిత్ర. దేశంలో 28 రాష్ట్రాలలో ఇలా ఎక్కడా లేదు. దీనికంతా కర్త, కర్మ, క్రియ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారే. గౌరవ మంత్రివర్యులు శ్రీనివాస్ యాదవ్‌గారు ఎప్పటికప్పుడు.. వారు ప్రత్యేకంగా మా నియోజకవర్గాన్ని సందర్శించి చేపపిల్లలను పంపిణీ చేశారు. మా నియోజకవర్గ ప్రజల తరపున, రాష్ట్రప్రభుత్వం తరపున ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరంలో మత్స్యసంపద పెంచడానికి ఇంకా ఏమి చర్యలు తీసుకుంటారు, మత్స్యకారుల విషయంలో కొత్త చర్యలు ఏమైనా తీసుకుంటారా? లక్ష మందికి మెంబర్‌షిప్ ఈ సంవత్సరంలోపల చేరుకుంటారా అని ఈ సందర్భంగా మంత్రిగారిని అడుగుతున్నాను.

10.10 ఉ. **శ్రీ ముఠా గోపాల్:–** మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు మరియు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా. చాలా సంతోషం. మత్స్యకారులైన గంగపుత్రులు చాలా పేదవాళ్లము. గతంలో ఒక వంద గజాల జాగా తీసుకుని, గంగ పుత్రుల సంఘ భవనాన్ని కట్టుకోవడానికి చెప్పులరిగేలా తిరిగినా కాని, మాకు వంద గజాల జాగా కూడా దొరకలేదు. కాని ఈనాడు మన ముఖ్యమంత్రిగారు పెద్దమనసుతో గంగ పుత్రులకు మూడెకరాలు, మూడు కోట్ల రూపాయలను కూడా మంజూరు చేసినందుకు యావత్ తెలంగాణ గంగ పుత్రులు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

అదే కాకుండా నేను చెప్పేది ఏమిటంటే గతంలో వేసవి కాలం వచ్చిందంటే కేవలం రెండు నెలలు మాత్రమే చేపలు పట్టుకోవడానికి అవకాశం ఉండేది. కాని నేడు సంవత్సరం పొడుగునా, 365 రోజుల పాటు చేపలు పట్టుకోవడానికి అవకాశం కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి గారికే దక్కింది. కాళేశ్వరంగాని, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వల్ల, పెద్దపెద్ద బ్యారేజీలు, కెనాల్స్ రావడం వలన చేపల సంపద విపరీతంగా పెరిగింది. కాని 33 జిల్లాల్లో ఎక్కడ చూసినాగాని సరైన మార్కెట్ సౌకర్యం లేక, మన దగ్గర నుండి ఇతర రాష్ట్రాలకు చేపలు ఎగుమతి అవుతూ, ఇతర రాష్ట్రాల నుండి మన దగ్గరకు అమ్మకానికి వస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని, తప్పనిసరిగా ప్రతి జిల్లాలో కూడా హోల్‌సేల్ మార్కెట్‌ను డెవలప్ చేసినట్లయితే మత్స్యకారులకు వాళ్ల సంపదను అమ్ముకోవడానికి అవకాశాలుంటాయి. దాని వలన మత్స్యకారుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

ఈ మధ్య కాలంలో వలలు, తెప్పలు వంటివి ఇస్తున్నారు. అదే కాకుండా కొన్ని చోట్ల మత్స్యకారులకు కమ్యూనిటీ హాళ్లు, నివాస గృహాలు వంటి వసతులు కల్పించవలసి ఉంది. ఏ విధంగానైతే రైతుబంధు, రైతు బీమా ఇస్తున్నారో,

మత్స్యకారులకు కూడా వాళ్లు వయసు పై బడిన తరువాత వేటకు వెళ్లలేకపోతున్నారు. కొంతమంది నడవలేక, డీలాపడుతున్నారు కాబట్టి వాళ్లకు కూడా యాభై ఏళ్లు దాటిన వారికి పింఛన్ ఇచ్చే అవకాశాన్ని కల్పించాలని కోరుతున్నాను. ఈనాడు కాళేశ్వరం వచ్చిన తరువాత, కెనాల్స్‌లో రకరకాల చేపలు వస్తున్నాయి. వాటి వలన మత్స్యకారుల జీవితాలు బాగుపడుతున్నాయి. చేపల సంపద బాగా పెరిగింది. తెలంగాణ రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు ఎక్కడా లేవు. వాటిని కూడా పెద్ద ఎత్తున పెంచవలసిన అవసరం ఉంది. అవి లేకపోవడం వలన, మనం ఆంధ్రా నుండి తెచ్చుకుంటున్నాం కాబట్టి, అక్కడక్కడా ఉన్న కొన్ని కేంద్రాలు కూడా సరిగా పనిచేయడం లేదు కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలను, రొయ్యల ఉత్పత్తి కేంద్రాలను పెంచాల్సిందిగా కోరుతున్నాను. అదే కాకుండా మార్కెట్ సౌకర్యం కూడా ప్రాపర్‌గా లేదు. ఈ అంశాలను పరిశీలించవలసిందిగా కోరుతూ, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.విద్యాసాగర్ రావు:– ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ ప్రాంతంలో ఎక్కువగా కొర్రమీనులు తింటారు. కొర్రమీను సీడ్‌ను ఎక్కువగా పెంచి, 50 శాతం కొర్రమీను వచ్చే విధంగా ఏర్పాటుచేయాలని నేను కోరుతున్నాను. అలాగే మత్స్యకారులుగాని, రైతులుగాని చేపలు పెంచుకోవడానికి సబ్సిడీ ఇచ్చి, తెలంగాణ ప్రాంతాన్ని ఒక హబ్‌గా ఏర్పాటుచేసి, ఇతర దేశాలకు మన ప్రాంతం నుండి చేపలు పంపించే విధంగా ఏర్పాటు చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జీవన్‌రెడ్డి గారు, శ్రీ ముఠా గోపాల్‌గారు, శ్రీ కె. విద్యాసాగర్‌రావు గారు కొన్ని అంశాలను మన సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఒక్కసారి ఆలోచన చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి, కుల వృత్తుల మీద ఆధారపడిన వారి జీవితాల్లో వెలుగు నింపాలనే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం కృషి చేస్తున్నది. మీకు తెలుసు అధ్యక్షా, ఈ శాఖలో బ్రహ్మాండంగా కార్యక్రమాలు విస్తరించడం. ఈరోజు భారతదేశ చరిత్రలో మన రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకారుల విషయంలో మన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉన్నటువంటి ఆలోచన, నీటి వనరులు బాగా పెంచుకోవాలి, ఎక్కడ నీళ్లుంటే, అక్కడ కంపల్సరీగా చేపలు ఉండాలి అనేది మా ఉద్దేశం. మనకుండే ఇరిగేషన్ వాటరే కాకుండా, చెరువులు, కుంటలు ఎక్కడైనా కానీ, ప్రతి చోటా కూడా చేపలుండాలని మా సంకల్పం. అయితే మత్స్యకారులు మన రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్నారు. సమైక్య పాలనలో కనీసం ఈ డిపార్టుమెంటు ఉందా, లేదా అనే పరిస్థితులు ఉండేవి. వాటి గురించి మనకు తెలిసిందే.

మన రాష్ట్రంలో ఉండే మత్స్యకారులకి నేడు నూటికి నూరు శాతం ఉచితంగా చేప పిల్లలు ఇవ్వాలి. దేశంలో ఎక్కడా లేని విధంగా రొయ్య పిల్లలు సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతున్నది. తెలంగాణలో తప్ప, మరెక్కడా ఈ విధంగా ఇస్తున్న దాఖలాలు లేవు. తద్వారా మత్స్యకారుల్లో సంపద పెంచాలి, వాళ్లను ఆర్థికంగా బలోపేతం చెయ్యాలి, సామాజికంగా కూడా వారిని ఉన్నతిలోకి తేవాలి అనేటటువంటి సంకల్పంతో ఈ కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. వారికి ఈ సీడ్ ఇవ్వడమే కాకుండా, వారికి కావలసిన పనిముట్లు, వలలు కావచ్చు, వాహనాలు కావచ్చు, రకరకాల కార్యక్రమాలని ఒక వెయ్యి కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని ఈ సభకు తెలుసు అధ్యక్షా.

దీనితో పాటు వాళ్లకి మార్కెటింగ్ సౌకర్యం కూడా ఈ సంవత్సరం కల్పిస్తాము. గతంలో కొంత చేశాము. ఈ సంవత్సరం దానిని మరింత ముందుకు తీసుకుపోయే ఆలోచన ప్రభుత్వానికి ఉందని తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా మృగశిర కార్తె విషయంలో జీవన్‌రెడ్డి గారు చెప్పినట్లు భారతదేశంలో ఆరోజున చేపమందుని, చేపలని తప్పనిసరిగా తినాలనే ఆలోచన ప్రజలకు ఉంటుంది కాబట్టి, ఈ సంవత్సరం మృగశిర వచ్చే సమయం, జూన్ 7, 8

మరియు 9 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ని మూడు రోజులు, మా శాఖ ద్వారా ఘనంగా నిర్వహిస్తాము. స్థానిక మత్స్యకారులకి అవకాశమిస్తూ, పెద్ద ఎత్తున చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి సొసైటీలు, గతంలో 647 సొసైటీలుంటే, ఈరోజు వాటి సంఖ్య 5,112కి చేరుకున్నాయి. అందులో 3.65 లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఈ సంవత్సరం ఒక లక్షమందికి అదనంగా సభ్యత్వం కల్పించబోతున్నామని మీ ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకారులకి తెలియజేస్తున్నాను.

పెద్దలు విద్యాసాగర్‌రావు గారు కొర్రమీనుల గురించి చెప్పారు. మన రాష్ట్రంలో ఈ కొర్ర మీనులకు అవకాశం లేదు. మేము చాలా రకాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ, మనకి అంత క్వాంటిటీ రావడానికి అవకాశం లేదు. రెండవది గోపాల్‌గారు అడిగినట్లు సొంతంగా ఉత్పత్తి చేసే ప్రక్రియను మేము ప్రారంభించాము. ఇప్పటివరకు ఒక ఇరవై కోట్ల వరకు మేము సొంతంగానే ప్లాన్ చేసుకుంటున్నాము, ఇతరుల మీద ఆధారపడకుండా.

నేను మత్స్యకారులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మన రాష్ట్రంలోనే ఉత్పత్తి జరిగే విధంగా, ఎవరైనా ప్రైవేటు వాళ్లు చేసినా ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను. ఒకప్పుడు చేపలనేవి మీకందరికీ తెలుసు అధ్యక్షా. డాక్టర్ సలహ ఏమిటంటే మటన్ తినొద్దు, చికెన్ తినొద్దు చేపలు తింటే ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్లు చెప్పడం జరిగింది. మన రాష్ట్రంలో మహిళామణులు కూడా కొన్ని సొసైటీలను ఏర్పాటుచేసుకుని, చాలా బాగా చేస్తున్నారు. ఈమధ్యకాలంలోనే వారికి శిక్షణా కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశాము. దానికి నాతోపాటు మా సెక్రటరీగారు, కమీషనర్ మరియు ఇతర అధికారులు పాల్గొని, మహిళలను మరింతగా ప్రోత్సహించాలని కార్యక్రమాలను తీసుకుని, ముందుకు వెళుతున్నాము. ఇప్పటికే దేశంలో మనం నెంబర్ వన్‌గా ముందుకు పోతున్నాము. ఈరోజు చేపలు కానివ్వండి, రొయ్యలు కానివ్వండి, వీటికి మార్కెటింగ్ సౌకర్యాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కల్పిస్తామని తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే చేపలు పెంచడమే కాదు, వాళ్లను ఆర్థికంగా బలోపేతం చేయాలంటే కొన్ని హోల్‌సేల్ మార్కెట్లను కూడా ఏర్పాటుచేయాలని ఇప్పుడే గోపాల్‌గారు అడిగారు. ఇప్పటికే కొన్ని మార్కెట్లు ఉన్నాయి.

10.20 ఉ. మాసబ్‌ట్యాంక్ ఆఫీసు దగ్గర బ్రహ్మాండంగా చేయాలి. బేగంబజార్ మార్కెట్‌ను రూ.10కోట్లతో మార్కెట్ నిర్మాణం జరిగి సంతోషంగా వ్యాపారం చేసుకోవడానికి అనుకూలంగా చేశాము. ప్రతి మండలంలో ఈ కార్యక్రమాన్ని తీసుకొని రావాలనే ఆలోచనతో మేము ఉన్నాము. మార్కెటింగ్ సదుపాయాలు కల్పించినప్పుడు వాళ్లు ఆర్థికంగా బలోపేతం కావడానికి అవకాశం ఉంటుంది. మీకు తెలియంది కాదు, గతంలో రాష్ట్రంలో మత్స్యకారులను ప్రక్కన పెట్టి ఎవరు పడితే వాళ్లు చెరువుల మీద కబ్జాలు చేసుకున్న పరిస్థితి 2014కంటే ముందు ఉండేది. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత నూటికి నూరు శాతం ఆ హక్కులన్నీ మత్స్యకారులకు ఇవ్వడం జరుగుతున్నది. గతంలో సొసైటీలు కూడా ఇతర కమ్యూనిటీలకు ఇచ్చారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్యకారులకు తప్ప వేరే వాళ్లకు అవకాశం లేకుండా కార్యక్రమాలు చేసుకొని ముందుకు వెళుతున్నాము. ఈ సంవత్సరం 18సంవత్సరాలు నిండిన మూడు నెలల కాలంలోనే లక్ష మందికి మెంబర్‌షిప్ ఇచ్చిన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. గతంలో రెండు నెలలు మాత్రమే సీజన్ ఉంటుండేదనే విషయం మీకందరికి తెలుసు. ఎందుకంటే నీటి వనరులు లేక రాష్ట్రం ఇబ్బందిపడుతుండేది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలనే గౌరవ ముఖ్యమంత్రిగారి సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌లు, మిషన్

కాకతీయద్వారా రాష్ట్రంలో నీటి వనరులు పెంచుకోవడం మూలంగా 365రోజులు నీటివసతి ఉండడం వల్ల చేపలు ఎప్పుడైనా పెంచుకోవడానికి అవకాశం కల్పించడం జరుగుతున్నది. మత్స్యకారులందరికి ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాను. రాబోవుకాలంలో ఇంకా ఉన్నతంగా మత్స్యకారులు ముందుకు వెళ్లాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇంకా చాలా కార్యక్రమాలు చేస్తున్నది. తప్పకుండా దానిని మత్స్యకారులంతా ఉపయోగించుకోవాలి. గౌరవసభ్యులు గోపాల్‌గారు చెప్పినట్లు ఈ మధ్యకాలంలో గంగపుత్ర ఆత్మగౌరవ భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గతంలో వంద గజాల స్థలం కేటాయించమని అడిగినా కేటాయించలేదు. మన రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ మత్స్యకారులంతా గర్వంగా చెప్పుకునే విధంగా మూడు ఎకరాల స్థలం మూడు కోట్ల రూపాయలు అది కూడా ఉప్పల్ బగాయత్ ప్రాంతంలో కేటాయించడం జరిగింది. వెనుకబడిన తరగతులు ఎవరైతే ఉన్నారో వాళ్లందరి ఆత్మగౌరవాన్ని నింపే కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్దఎత్తున్న చేస్తున్న శుభసందర్భంలో వారందరి పక్షాన ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమము

ప్రశ్న నెం.1098 (22)

సర్వశ్రీ దానం నాగేందర్, కాలేరు వెంకటేశ్, కె.పి.వివేకానంద్, ఎమ్మెల్యేలు.:– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) జిహెచ్ఎంసి ప్రాంతం, దాని చుట్టుప్రక్కల మునిసిపాలిటీలలో వ్యూహాత్మక నాలా అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఎన్‌డిపి) క్రింద ఎన్ని పనులను చేపట్టడమయింది;

(ఆ) ఇప్పటివరకు ఎన్ని పనులను పూర్తి చేయడమయింది? మిగిలిన పనుల పురోగతి ఏమిటి;

(ఇ) సదరు ఉద్దేశం నిమిత్తం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

(ఈ) ఆ వివరాలేమిటి?

మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె.తారకరామారావు):– (అ) ఎస్ఎన్‌డిపి Iవ దశ క్రింద మొత్తం 56పనులను చేపట్టగా, వాటిలో జిహెచ్ఎంసి ప్రాంతంలో 35పనులు, చుట్టుపక్కల మున్సిపాలిటీలలో 21పనులను చేపట్టడం జరిగింది.

(ఆ) ఎ. పూర్తయిన పనుల సంఖ్య –13

(i) జిహెచ్ఎంసి – 11

(ii) చుట్టుపక్కల మున్సిపాలిటీలు – 02

బి. పురోగతిలో ఉన్న పనుల సంఖ్య –41

(i) జిహెచ్ఎంసి – 24

(ii) చుట్టుపక్కల మున్సిపాలిటీలు – 17

సి. ఆపి ఉంచిన పనుల సంఖ్య –02

(iii) జిహెచ్ఎంసి – 0

(iv) చుట్టుపక్కల మున్సిపాలిటీలు – 02

వివరాలను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఇ) పైన 56పనుల కోసం రూ.985.45కోట్ల (జిహెచ్ఎంసి–రూ. 737.45 కోట్లు, చుట్టుపక్కల యుఎల్‌బిలు – రూ.248.00కోట్లు) మొత్తాన్ని ఖర్చు చేస్తున్నాయి.

(ఈ) వివరాలను అనుబంధంగా సభాసమక్షంలో ఉంచడమయింది.

I

అనుబంధం

"వ్యూహాత్మక నాలా అభివృద్ధి కార్యక్రమం" కి సంబంధించి శ్రీ దానం నాగేందర్ ఇచ్చిన ప్రశ్న నెం.1098 (డి) ఖండానికి

నాలా వారీగా ప్యాకేజీ	క్ర. సం	జోన్ / సర్కిల్ / యు.ఎల్.బి.	పని పేరు	పరిపాలన అనుమతి (కోట్లలో)	నాలా పొడవు (కి.మీ.లలో)
			పనులు పూర్తయ్యాయి		
			జి.హెచ్.ఎం.సి.		
ఎ	1	సికింద్రాబాద్/ ముషీరాబాద్	(i) వి.ఎస్.టి నుండి విద్యానగర్ రోడ్డు పై నల్లపోచమ్మ దేవాలయం వద్ద వంతెన	12	0.03
ఎ		సికింద్రాబాద్ / ముషీరాబాద్	(ii) నాగమయ్య కుంట నాలా పై కూరగాయల మార్కెట్ రోడ్డు పై హెరిటేజ్ షాప్ వద్ద వంతెన		0.02
సి	2	సికింద్రాబాద్ / బేగంపేట్	పికెట్ నాలా పై ఎస్.పి.రోడ్డు వద్ద కరాచీ బేకరీ వద్ద వంతెన	10.00	0.02
ఇ	3	సికింద్రాబాద్ / మల్కాజిగిరి	యాప్రాల్ ప్రాంతం - మల్కాజిగిరి సర్కిల్ లో నాగిరెడ్డి చెరువు మరియు కాప్రా చెరువులను కలిపే వరద నీటికాలువ(లు)	41	2.62
ఐ	4	కె.పి/అల్వాల్	కొత్త చెరువు నుంచి మోదుకుల కుంట	17.8	2.187
జె	5	ఎల్.బి.నగర్/ హయత్ నగర్	మన్సూరాబాద్ చిన్న చెరువు నుండి బండ్లగూడ చెరువు వరకు	6.69	1.02
జె	6	ఎల్.బి.నగర్/ హయత్ నగర్	బండ్లగూడ చెరువు నుండి నాగోల్ చెరువు వరకు	7.26	0.99
జె	7	ఎల్.బి.నగర్/ హయత్ నగర్	బాతుల చెరువు నుండి ఇంజాపూర్ నాలా	9.65	1.61
ఎం	8	సిఆర్ఎంఆర్/ రాజేంద్రనగర్	అప్పా చెరువు నుండి ముల్గుంద కుంట ఎ) బాక్స్ డ్రెయిన్ బి) అడ్డుగోడ	8.54	ఎ) 0.135 బి) 0.415

2

నాలా వారీగా ప్యాకేజి	క్ర. సం	జోన్ /సర్కిల్ /యు.ఎల్.బి.	పని పేరు	పరిపాలన అనుమతి (కోట్లలో)	నాలా పొడవు (కి.మీ.లలో)
ఓ	9	సిఆర్ఎంఆర్/ చాంద్రాయణ గుట్ట	నూరినగర్ నుండి మన్మనికుంట / సిఇ (పి) మీదుగా డెక్కన్ ప్యాలస్ ఫంక్షన్ హాల్ కల్వర్టు వరకు వరద నీటి కాలువ నిర్మాణం ఎ) బాక్స్ డ్రెయిన్	8	0.741
వి	10	ఎస్.ఎల్.పి./ పటాన్ చెరువు	రాయసముద్రం స్లూయిస్ 1 నుండి నక్క వాగు నుండి ఎన్.హెచ్ స్టేట్ మార్చు మీదుగా ఇసుక వాగు నుండి నక్క వాగు వరకు	5	1.265
డబ్ల్యు	11	ఎస్.ఎల్.పి./ చందానగర్	ఈరాల చెరువు నుండి ఎన్.హెచ్-65	15.88	1.845
బి1	1	ఎస్.జెడ్.ఎం.పి.టి	దివ్యాస ఆనందం నుండి లేక్ రిడ్జ్ అపార్ట్మెంట్ వరకు	3.17	0.902
సి1	2	ఎస్.జెడ్.ఎం.పి.టి	మొండి కుంట నుండి ఎస్.ఆర్.ఆర్ స్లైడ్ వరకు	0.62	0.174
పనులు జరుగుతున్నాయి (>50%)					
జి.హెచ్.ఎం.సి.					
ఎ	1	ఎస్.ఇ.సి/ ముషీరాబాద్	నాగమయ్య కుంట నాలా పునర్నిర్మాణం – పీవర్ (కేరంటి) ఆసుపత్రి మీదుగా పద్మ కాలనీ నుండి శివానంద కాలనీ (తిలక్ నగర్ వంతెన) వరకు నాలా విస్తరణ	39	0.88
బి	2	ఎస్.ఇ.సి/ బేగంపేట్	మినిస్టర్స్ రోడ్డు క్రాసింగ్ వద్ద పికెట్ నాలా పై వంతెన పునర్నిర్మాణం మరియు వివిధ చోట్ల కలాసిగూడ నాలాకు మెరుగుదలలు.	20	0.04
డి	3	ఎస్.ఇ.సి/ ముషీరాబాద్	హుస్సేన్ సాగర్ మిగులు నాలా (రీచ్-1) పై ఇరువైపుల కవాడిగూడ వంతెన నుండి మూసీ సంగమం వరకు ఆర్.సి.సి. రిటైనింగ్ గోడల నిర్మాణం	33.15	19.50
డి		ఎస్.ఇ.సి/ అంబర్ పేట	హుస్సేన్ సాగర్ మిగులు నాలా (రీచ్- II) పై ఆర్.సి.సి. రిటైనింగ్ గోడల నిర్మాణం	35.25	2.872

3

నాలా వారీగా ప్యాకేజి	వ. సం	జోన్ /సర్కిల్ /యు.ఎల్.బి.	పని పేరు	పరిపాలన అనుమతి (కోట్లలో)	నాలా పొడవు (కి.మీ లలో)
ఎఫ్	4	ఎస్.ఇ.సి/ అంబర్ పేట	అంబర్ పేట సర్కిల్లో మోహిని చెరువు నుండి మూసీ నది వరకు వరద నీటి కాలువ(లు)	22.00	2.15
జి	5	ఎస్.ఇ.సి/ బేగంపేట్	బ్రాహ్మణవాడి, మయూరి మార్గ్ మరియు ప్రకాశ్ నగర్ పొడిగింపులో కుకట్ పల్లి నాలా పై రిటైనింగ్ గోడల నిర్మాణం మరియు పునరుద్ధరణ	45	1.29
హెచ్	6	కె.పి/ కుత్బుల్లాపూర్	ఫాక్స్ సాగర్ మిగులు కోర్సు ఛానెల్ పునరుద్ధరణ మరియు ఫాక్స్ సాగర్ మిగులు వాల్వ్ నుండి కెమికల్ నాలా వరకు.	95.00	2.80
హెచ్	7	కె.పి/ కుత్బుల్లాపూర్	ఎ) కేల కల్వ నుండి కెమికల్ నాలా బి) ఫాక్స్ సాగర్ మిగులు నాలా నుండి ఎన్నెలగడ్డ చెరువు వరకు		ఎ) 2.49 బి) 3.28
జె	8	ఎల్.బి.ఎన్/ హయత్ నగర్	బండ్లగూడ చెరువు నుండి మూసీ నది వరకు	30.08	2.699
కె	9	ఎల్.బి.ఎన్/ ఉప్పల్	రామంతాపూర్ పెద్ద చెరువు నుండి ఇరిగేషన్ ఛానెల్ వరకు కొత్త డ్రెయిన్ నిర్మాణం.	10.34	1.462
ఎల్	10	ఎల్.బి.ఎన్/ ఎల్.బి.నగర్	చందన గార్డెన్ నుండి సరూర్ నగర్ లేక్ వరకు	28.1	1.904
ఎల్	11	ఎల్.బి.ఎన్/ ఎల్.బి.నగర్	వంగ శంకరమ్మ గార్డెన్ నుండి సరూర్ నగర్ లేక్ వరకు		1.573
ఎల్	12	ఎల్.బి.ఎన్/ సరూర్ నగర్	సరూర్ నగర్ లేక్ (ప్రియదర్శిని పార్కు వద్ద మిగులు) నుండి కోదండరామ్ నగర్ మీదుగా చైతన్యపురి కల్వర్టు	21.47	2.37
ఎల్	13	ఎల్.బి.ఎన్/ సరూర్ నగర్	సింగరేణి కాలనీ నుండి సరూర్ నగర్ లేక్ వరకు	8.74	0.98

4

నాలా వారీగా స్థితి	క్ర. సం	జోన్ / సర్కిల్ / యు.ఎల్.బి.	పని పేరు	పరిపాలన అనుమతి (కోట్లలో)	నాలా పొడవు (కి.మీ. లలో)
ఎస	14	సి.ఆర్.ఎం.ఆర్/ చాంద్రాయణగుట్ట	గుర్రం చెరువు, బార్కస్ (గ్రామం), బండ్లగూడ (మం) /సి.ఆ(పి) వద్ద అవుట్ లెట్ ఛానల్ నుండి ఏర్పడ్డ కమ్ మిగులు వీర్ మరియు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం. ఎ) ఏర్పడ్డ కమ్ వీర్ బి) బాక్స్ డ్రెయిన్ సి) రిటైనింగ్ గోడ	6	ఎ) 0.015 బి) 0.295 సి) 0.043
ప	15	సి.ఆర్.ఎం.ఆర్/ చాంద్రాయణగుట్ట	క్యూబా కాలనీ నుండి మస్జిద్-ఇ-నూర్. /సి.ఆ(పి) వరకు వరద నీటి కాలువ నిర్మాణం ఎ) బాక్స్ డ్రెయిన్	6	0.525
		సి.ఆర్.ఎం.ఆర్/ చాంద్రాయణగుట్ట	పిల్లర్ నం. 191 వద్ద పోర్ట్ వ్యూ కాలనీ నుండి సన్ సిటీ వ్యాలీ వరకు వరద నీటి బాక్స్ డ్రెయిన్ నిర్మాణం ఎ) బాక్స్ డ్రెయిన్	8.90	0.86
క్యూ	16	కె.హెచ్.బి/ కార్వాన	షా హాతిమ్ నుండి లంగర్ హౌస్ (మోతీ దర్వాజా మీదుగా) (ఎ) లక్ష్మి నాలా కల్వర్టు (బి) 2 చిన్న వంతెనలు		0.007
క్యూ	17	కె.హెచ్.బి/ కార్వాన	(ఎ) మసీద్-ఇ-అబూబాకర్ నుండి షా హాతిం వరకు (బి) మసీద్-ఇ-అబూబాకర్ నుండి షా హాతిం (బాల్ రెడ్డి నగర్ వద్ద) వరకు తుఫాన్ నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం.	25.42	(ఎ) 0.6 (బి) 0.050
ఎస	18	కె.హెచ్.బి / మెహిదీపట్నం	అఫ్జల్ సాగర్ నాలా (ఎ) కల్వర్టు (బి) ఇస్మాయిల్ గంజ్/శివన్ గంజ్ లో ఇప్పటికే ఉన్న కాలువను పునర్నిర్మించడం.	12.00	ఎ) 0.011 బి) 0.330

5

టి	19	కె.హెచ్.బి / కార్వాన్	ప్యాకేజ్ ఎక్స్-ఎ-నిజాంపూర్ నాలా నుండి మూసీ నది వరకు ఎ) ప్రధాన అడ్డు గోడలు బి) ఓపెన్ డ్రెయిన్ మరియు బాక్స్ డ్రెయిన్	24	ఎ) 1.940 బి) 1.500
యూ	20	కె.హెచ్.బి / కె.పి. ఖైరతాబాద్ / మూసాపేట	ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ నుండి సనత్ నగర్ నాలా వరకు, ఎ.జి.కాలనీ నుండి లక్ష్మీ కాంప్లెక్స్ వరకు ఎన్.హెచ్-65 క్రాసింగ్స్ (ఎ) హెచ్.బి.ఎల్. ప్రాంగణం (బి) టాటా కాఫీ ల్యాండ్	12.86	1.11
			చుట్టుపక్కల యు.ఎల్.బి.లు		
ఎక్స్	1	ఎన్.జెడ్.ఎం.పి.టి	ఆదార్శ కుంట నుండి బాటా జంక్షన్ వరకు	3.66	0.779
ఎక్స్	2	ఎన్.జెడ్.ఎం.పి.టి	బాటా జంక్షన్ నుండి శ్రీ బాలాజీ టవర్స్	5.69	0.833
వై	3	ఎన్.జెడ్.ఎం.పి.టి	బండారి లేఅవుట్ నుండి శ్రీ భాస్కర నెస్ట్	7.35	0.978
జెడ్	4	ఎన్.జెడ్.ఎం.పి.టి	కె.జి.ఎం. ఎన్ క్లేవ్ నుండి కోకా-కోలా వరకు ఎ) అమరిక 1 బి) అమరిక 2 సి) అమరిక 3 డి) అమరిక 4 ఇ) అమరిక 5	53.57	ఎ) 0.311 బి) 0.360 సి) 0.360 డి) 1.500 ఇ) 0.900
ఎ1	5	ఎన్.జెడ్.ఎం.పి.టి	శ్రీ కృష్ణజా హిల్స్ నుండి క్వీన్ ఇండియా వరకు	4.68	0.703
హెచ్1	6	జి.ఎల్.పి.ఎల్.వై.	జల్ పల్లి మునిసిపాలిటీలో కొత్తమణి కుంట నుండి గుర్రం చెరువు వరకు	10.66	1.6

6

పనులు జరుగుతున్నాయి (<50%)					
జి.హెచ్.ఎం.సి.					
ఎస్	1	సి.ఆర్.ఎం.ఆర్./ దాంద్రాయణగుట్ట	గుర్రం చెరువు నుండి సన్నీ గార్డెన్/ పీ&(పి) వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం	48	a)0.750 b)0.491
పి	2	సి.ఆర్.ఎం.ఆర్./ దాంద్రాయణగుట్ట	జల్ పల్లి పిరంగినాలా నుండి క్యూబా కాలనీ వరకు వరద నీటి కాలువ నిర్మాణం	8	1.047
క్యూ	3	కె.హెచ్.బి/ కార్వాన్	నదీమ్ కాలనీ నుండి షా హాతీమ్	6.5	0.736
ఆర్	4	కె.హెచ్.బి/ మెహిదీపట్నం	బాల్కాపూర్ నాలా పునరుద్ధరణ	56.34	2.05
చుట్టుపక్కల యు.ఎల్.బి.లు					
డి1	1	ఎం.ఆర్.పి.టి.	ఇండో అమెరికన్ స్కూల్ నుండి మంత్రాల చెరువు వరకు	5.33	0.682
డి1	2	ఎం.ఆర్.పి.టి.	పెద్ద చెరువు (మీర్ పేట చెరువు) నుండి మంత్రాల చెరువు వరకు	6.56	0.781
డి1	3	ఎం.ఆర్.పి.టి.	మంత్రాల చెరువు నుండి చందనా చెరువు (జిల్లెలగూడ చెరువు)	6.3	0.399
ఇ1	4	బి.డి.ఎస్.జె.పి.టి	పోచమ్మ కుంట నుండి మీర్ పేట తలాబ్ వరకు	14.28	1.421
ఎఫ్1	5	బి.డి.ఎస్.జె.పి.టి	సుమా ప్యారడైజ్ నుండి పీరా మెడేస వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం (రేమా ఎన్ క్లేవ్ -III, IV,	10	1.254
జి1	6	బి.డి.ఎస్.జె.పి.టి	తిరుమల ఎన్ క్లేవ్ నుండి పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం	6.79	1.118

7

జి1	7	టి.డి.ఎస్.జి.పి.టి	శ్రీ మారుతి నగర్ నుండి రోడ్ నం 3 శివ నారాయణపురం కాలనీ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం.	4.7	0.804
జి1	8	టి.డి.ఎస్.జి.పి.టి	పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్ నుండి సీతా హోమ్స్ ఫేజ్-III వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం	9.91	0.671
జి1	9	టి.డి.ఎస్.జి.పి.టి	గ్రీన్ రిచ్ అవెన్యూ నుండి పెద్ద చెరువు (మీర్ పేట్ తలాబ్) వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం	8.72	1.02
జి1	10	పెద్ద అంబర్ పేట	పెద్ద చెరువు (కుంట్లూరు ట్యాంక్) నుండి పోచమ్మ కుంట వరకు (బూదాన్ కాలనీ) మీదుగా.	32.42	1.39
కె1	11	కె.ఎం.పి.ఎల్.	ధూలపల్లి నుండి ఫాక్స్ సాగర్ వరకు	13.86	1.19
నిలిపివేసిన పనులు					
చుట్టుపక్కల యు.ఎల్.బి.లు					
వి1	1	జె.ఎల్.పి.ఎల్.పై	జల్ పల్లి మున్సిపాలిటీలోని మామిడి పల్లి నుంచి ఉందా సాగర్	14.19	-
ఇ1	2	టి.డి.ఎస్.జి.పి.టి	కోమటి కుంట నుండి మీర్ పేట తలాబ్ వరకు	9.66	0.9

శ్రీ దానం నాగేందర్ :– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానమిస్తూ వారు ఇచ్చిన అన్సెర్లో 54 పనులకు సంబంధించిన ప్రపోజల్స్ పంపించిన తర్వాత పూర్తి అయిన విషయాలు చెప్పారు. హైదరాబాద్లో ఉన్న ప్రధాన సమస్య గురించి గౌరవ మంత్రిగారు ఆలోచించారు. అకాల వర్షాల వల్ల నాలాల బ్యాక్ వాటర్ ద్వారా చాలా ప్రాంతాలలో stagnated points ఉన్నాయని ఆలోచించి ఎస్ఎన్డిపి కార్యక్రమాన్ని మొదలుపెట్టి రెండవ దశకు సంబంధించి కూడా మంత్రిగారు చెప్పడం జరిగింది. డిపార్ట్మెంట్ వద్ద నుంచి నాకున్న సమాచారం ఏమంటే సుమారు 60పనులకు మంజూరు చేయగా ఇందులో ఇంకా 28 పనులకు కనీసం టెండర్లు కూడా పిలువలేదని తెలిసింది. హైదరాబాద్నగరంలో ప్రధానంగా ఉన్న ఈ సమస్యను ప్రణాళికాబద్ధంగా చేస్తే బాగుంటుంది. గతంలో అకాల వర్షాల వచ్చినప్పుడు చాలా ప్రాంతాలలో ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వర్షాల వల్ల మోకాళ్ల వరకు నీళ్లు వచ్చిన ప్రాంతాలను మంత్రిగారు కూడా పర్యటించారు. దీనిని ఒక యాక్షన్ ప్లాన్ క్రింద తీసుకుని, అందుకు కావాల్సిన నిధులను కేటాయించడం జరిగింది. ఆ నిధులలో ప్రధానంగా గతంలో 2021వ సంవత్సరానికి సంబంధించి సుమారు

రూ.858కోట్లు కేటాయిస్తే ఆ పనులు ఆలస్యం కావడం వల్ల 2022కి సంబంధించి సుమారు రూ.1100కోట్లకు అంచనా పెరిగిందని మాకు సమాచారం వచ్చింది. సుమారు 54 పనులకు సంబంధించిన సమాచారం మంత్రిగారు ఇచ్చారు. గతంలో కూడా నేను చెప్పడం జరిగింది. ఎందుకు ఇందులో ఇవి మెన్షన్ కాలేదు. ఈ వర్క్స్ వేగవంతం చెంది పురోగతి పొందాలంటే ఇంతపెద్దఎత్తున నిధులు ఇస్తున్న సందర్భంలో రాబోయే రోజుల్లో వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ ప్రజలు ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో గతంలో కేవలం ఒకే చీఫ్ ఇంజనీర్ ఉంటే ప్రస్తుతం ముగ్గురు చీఫ్ ఇంజనీర్లను అపాయింట్ చేయడం జరిగింది. ముగ్గురు చీఫ్ ఇంజనీర్లు ఉన్నా కూడా గతంలో 5సెంటిమీటర్లు కురిసిన వర్షపాతాన్ని అంచనాపరంగా డిజైన్ చేయడం జరిగింది. ఆ తర్వాత 20 సెంటిమీటర్ల వరకు వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పారు. ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలు చూస్తే 90 సెంటిమీటర్ల వర్షపాతం కూడా చాలా ప్రాంతాలలో నమోదై అనేక లోతట్టు ప్రాంతాలు కూడా మునిగిపోయాయి. ఇందులో జిహెచ్ఎంసికి, మెట్రోవాటర్‌వర్క్స్‌కి చిన్న కమ్యూనికేషన్ గ్యాప్ ఉన్నది. జిహెచ్ఎంసికి సంబంధించి సివరేజ్ లైన్ స్టామ్ వాటర్‌లో కలవడం వల్ల దాని ప్రక్కన ఉన్న డ్రింకింగ్ వాటర్ సప్లై పైప్ లైన్స్ ఏవైతే ఉన్నాయో అందులో సీపేజ్ వల్ల డ్రికింగ్ [illegible] contaminated water వచ్చి చాలా మంది కోరంటి ఆసుపత్రి ఇతర ఆసుపత్రులపాలైనట్లు సమాచారం ఉన్నది. నేను తమరి ద్వారా మంత్రిగారితో కోరేదేమంటే, జిహెచ్ఎంసి వాళ్లు వాళ్ల నిర్వహణ వాళ్లు చేస్తున్నారు. దానికి సంబంధించి సూపర్‌వైజింగ్ మెట్రోవాటర్ వర్క్స్‌వాళ్లు చేస్తున్నారు. ఇక్కడ కమ్యూనికేషన్ గ్యాప్ వస్తున్నది. If I am wrong, the Hon'ble Minister may correct me, but నాకున్న సమాచారం ఇది. మెట్రోవాటర్‌వర్క్స్‌వాళ్లు సూపర్‌వైజ్ చేస్తున్నారు. వాటికి సంబంధిత నిర్వహణ జిహెచ్ఎంసి వాళ్లు చేస్తున్నారు. అయితే ఈ మధ్యలో కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల సివరేజ్ లైన్ స్టామ్ వాటర్‌లో కలుస్తున్నది. గతంలో ఎప్పుడో వేసిన స్టామ్ వాటర్ లైన్స్ ఉన్నాయి. ఇప్పుడున్న ఆకాల వర్షాలు అంటే ఇటీవల cloud burst కావడం వల్ల చాలా వర్షాలు వచ్చాయి. దానికి అనుగుణంగా ఏదైనా యాక్షన్ ప్లాన్ తయారు చేశారా? ఒకవేళ చేస్తే దానికి సంబంధించి నిధులు ఎంత కేటాయించారని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. 54 వర్క్స్‌పెట్టడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ఇందులో ప్రధానంగా ఓల్డ్ సిఐబి క్వార్టర్స్‌కి సంబంధించి మంత్రిగారు కూడా ప్రత్యేకంగా పర్యటించారు. జిహెచ్ఎంసి కమీషనర్‌గారు, హైదరాబాద్ నగర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌గారు కూడా పర్యటించారు. సంబంధిత వర్క్స్ గురించి ఎందుకు ప్రస్తావించలేదో నాకు అర్థం కాలేదు. నేను డిపార్ట్‌మెంట్ వాళ్లను అడిగినప్పుడు ఏప్రిల్‌లో తీసుకోమని చెప్పారు. మళ్లీ వర్షాకాలం వచ్చే ప్రమాదం ఉన్నందున హైదరాబాద్‌లో ఓల్డ్ సిఐబి క్వార్టర్స్ ఒకటి .....

మిస్టర్ స్పీకర్:– కుంక్లూడ్ చేయండి.

SRI DANAM NAGENDER:-I am concluding Sir. నేను సబ్జెక్ట్ ఎక్కడా డీవియేట్ కావడం లేదు. ఎమ్.ఎస్.మక్తా రాజ్‌భవన్‌లో కూడా సేమ్ ప్రాబ్లమ్ ఉన్నది. ఎస్‌టిపిలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. వాటిని అక్కడక్కడ పెట్టమని చెప్పాను. ఓల్డ్ సిఐబి క్వార్టర్స్‌లో చాలా ప్రధానమైన సమస్య ఉన్నది. దానికి ఏడు కోట్ల రూపాయలు మంత్రిగారు మంజూరు చేసినట్లు నాకు సమాచారం ఉన్నది. అయితే ఆ పనులు ఏప్రిల్‌లో మొదలుపెట్టమన్నారు. ఏప్రిల్‌లో కాకుండా ఇప్పుడే ఓల్డ్ సిఐబి క్వార్టర్స్ పనులు మొదలుపెడితే బాగుంటుంది. అక్కడ ఉన్న పిడబ్ల్యుడి రన్ కావడం లేదు కాబట్టి దాంట్లో నుంచి ఆ లైన్ తీసుకువెళ్లినట్లయితే ఈ సమస్య పరిష్కారం అవుతుంది.

మా నియోజకవర్గంలో ఉన్న షేర్‌గేట్, పరదాగేట్‌లో stagnated points లో స్టామ్ వాటర్ సివరేజ్ లైన్‌లో బ్యాక్‌వాటర్ కలవడం వల్ల ఇబ్బందిగా ఉన్నది. ఆ లైన్ పూర్తి కావాలంటే ఎం.డి వాటర్‌వర్క్స్ సుమారు కోటి ఇరవై లక్షల

రూపాయలు ఇచ్చారు. ఆ లైన్ కలపాలంటే మాకు ఎమ్మెల్యే కాలనీ నుంచి పర్మిషన్ కావాలి. ఆ పర్మిషన్ స్పీకర్‌గారి పరిధిలో ఉన్నది కాబట్టి తమరికి ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను.

మరో ప్రధానమైన సమస్యను మంత్రిగారి దృష్టి తీసుకొస్తున్నాను. ఇటీవల ప్రవేశ పెట్టిన మున్సిపల్ గ్రాంట్ విషయంలో సుమారు పదకొండు వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. దురదృష్టమేమంటే హైదరాబాద్ సిటీకి సంబంధించి జిహెచ్ఎంసికి కేవలం 20కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నది. మెట్రో వాటర్ వర్క్స్‌కు రూ.1900కోట్లు ఉన్నది. మిగతా డిపార్టమెంట్లకు మూడు వేల కోట్లపైచిలుకు under establishment కి ఇచ్చారు. Under schemes for the development of provisions of infrastructure facilitiesకు సంబంధించి 42 అర్బన్ లోకల్ బాడీస్‌కు ఏడువేల కోట్ల రూపాయల పైచిలుకు ఇచ్చారు.

10.30 ఉ. అయితే దీంట్లో జిహెచ్ఎంసికి నిధులు పెంచాల్సిన అవసరముంది. మధ్యలో అకాల వర్షాలు పడ్డాయి. కేంద్ర ప్రభుత్వం నుండి ట్యాక్స్ రూపంలో సుమారు రూ.2,000కోట్లు రావలసి ఉందని జిహెచ్ఎంసిలో సమాచారం తీసుకున్నప్పుడు నాకు తెలిసింది. ఇక్కడ ఉన్న బిజెపి నాయకులు ఇళ్లు పోతే ఇళ్లిస్తాం, మనిషి పోతే మనిషినిస్తాం, కారు పోతే కారిస్తామని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు. ఇక్కడున్న బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి మా హైదరాబాద్ జిహెచ్ఎంసికి రావలసిన రూ.2,000కోట్లు తెప్పించండి. అప్పుడు మనిషి పోతే మనిషినిస్తారా, కారు పోతే కారునిస్తారా మీరేమి ఇస్తారో అప్పుడు చెప్పండి. జిహెచ్ఎంసి ఎన్నిసార్లు అడిగినా రావలసిన డబ్బులను ఇవ్వకుండా, రాష్ట్రానికి రావలసిన ఈ నిధులు ఇవ్వకుండా, దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈరోజు కార్నర్ మీటింగులు పెట్టుకొని బిజెపి నాయకులు ఇక్కడ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంటారు. మొన్న ఇక్కడ బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత కూడా సిగ్గు, లజ్జా లేకుండా జిహెచ్ఎంసి ఆఫీసు ముందు ధర్నా చేశారు. మరి కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులను కూడా ఇప్పించాలి కదా. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.2,000కోట్ల వరకు మాకు రావాలి ఎన్నోసార్లు జిహెచ్ఎంసి నుంచి రిప్రజంటేషన్స్ పోయినా దానిమీద స్పందన లేదు. కాబట్టి దయచేసి మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. దయచేసి మంత్రిగారు వెంటనే లిఖిత పూర్వకంగా ఒక లేఖ రాసి ఇస్తే, కేంద్రప్రభుత్వం నుంచి ఏమి రిప్లై వస్తుందో చూసి, ఒకవేళ రిప్లై రాకపోతే ఈ బిజెపి నాయకులకు సిగ్గొచ్చే విధంగా బిజెపి ఆఫీసు ముందు కూర్చొని మేమే ధర్నాలు చేస్తాం. హైదరాబాద్ ప్రజలకు సంబంధించిన ఇష్యూ. వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని మేము ఏమి రిక్వెస్ట్ చేయడం లేదు. We are not borrowing and we are not begging Sir. It is our fundamental right. మా హైదరాబాద్ సిటీకి రావలసిన ప్రాథమిక హక్కుల గురించి అడుగుతున్నాం. కాబట్టి ఆ విషయంలో లిఖిత పూర్వకంగా ఒక లెటర్ రాసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని మంత్రిగారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. దాంతోపాటు ఏప్రిల్ నెలలో మీరు మా ఓల్డ్ సిబిబి క్వార్టర్స్, MS మక్తా పనులు చేపడతామని అన్నారు. దయచేసి ఏప్రిల్ నెలలో కాకుండా ముందుగానే దీంట్లోనే పెట్టాలని కోరుతున్నాను. ఎందుకంటే అది ప్రధానమైన సమస్య కాబట్టి అది ఒక gated community area. చాలా ఇబ్బందులకు గురవుతోంది. ఆల్‌రెడీ మంత్రి గారు డబ్బులిచ్చారు, ఆ పనులు వెంటనే మొదలుపెట్టే విధంగా చర్య తీసుకోవాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద్:– అధ్యక్షా, ఈ Strategic Nala Development Programme క్రింద కేటాయించిన ₹ .985 కోట్లలో సుమారు రూ.200కోట్లతో మూడు పనులు మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే జరుగుతున్నాయి. మూడింటిలో రెండు వేగవంతంగా పనులు జరుగుతున్నాయి. ఎంత భాగం వరకు పని పూర్తయిందో అక్కడ వర్షం పడినా

ఏమి ఇబ్బంది లేకుండా ఉన్నది. అందుకు మనస్ఫూర్తిగా మంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కాకపోతే పొడవు ఎంతైతే అంచనా వేశామో మొత్తం కవర్ చేసుకోలేక పోతున్నాము. ఎందుకంటే ఈ యుటిలిటి షిఫ్టింగ్‌లో సఫిషియంట్ అమౌంట్‌ను మన ఎస్టిమేట్‌లో ప్రొవైడ్ చేయలేకపోయాం.

రెండవది – జిఎస్‌టి 12 శాతం నుంచి 18 శాతానికి పెరిగింది. Seigniorage charges కూడా 0.8% ఇంక్రీజ్ అయింది. Steel and Cement price variation వలన మొత్తంగా 15 నుంచి 20 శాతం ఎస్టిమేట్ కాస్ట్‌లో కొంత పెరిగింది. కాబట్టి as per tender additional funds are required for completion of the project. దాంట్లో మొదటిది ఫాక్స్ సాగర్, కోల్ నాలాలకు అదనంగా రూ.10కోట్లు ఇస్తే మొత్తంగా పని అనుకున్న సమయంలోగా పూర్తవడానికి అవకాశముంటుంది. మూడవది – నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా అన్ని పనులు పూర్తయ్యాయి. కాకపోతే ఇప్పుడు చెప్పిన కారణాల వల్ల చూస్తే పొడవు తగ్గుతుంది. ఎక్కడైతే పనులు వేగవంతంగా జరుగుతున్నాయో అక్కడ కొన్ని lengths extra అవసరం పడుతున్నాయి. ఎందుకంటే, అది పూర్తయితే మొత్తం ప్రాజెక్టు పూర్తవడానికి అవకాశముంటుంది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో Srinivasa Housing Colony నుంచి ఒక 200 మీటర్ల పొడవు అదనంగా అవసరం పడుతుంది. పనులు వేగవంతంగా పూర్తవుతున్నాయి కాబట్టి అక్కడ కూడా అదనంగా ఇచ్చినట్లయితే దాంట్లో పూర్తి చేసుకోవడానికి అవకాశముంటుంది.

రెండవ ఫేజ్‌లో కూడా మేము నాలాలను రెడీ చేసుకొని పెట్టుకున్నాం. మూడింటిలో రెండు ఇప్పటికే పూర్తయినాయి కాబట్టి రెండవ ఫేజ్‌లో కూడా మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి ఇప్పటికే అంచనా వేసి ప్రతిపాదనలు సిద్ధమైనాయి కాబట్టి మాకు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. నాల్గవది – చుట్టుపక్కల ఏవైతే ULBs ఉన్నాయెా కొంపల్లి, పిర్జాదిగూడ, బడంగ్‌పేట్ మున్సిపాలిటీలలో funds constraint మూలంగా అక్కడ లోకల్ కౌన్సిలర్స్ రిజల్యూషన్ చేయలేకపోతున్నారు. అక్కడ మున్సిపాలిటీలకు కావలసిన నిధులు కేటాయించినట్లయితే పనులు సులభంగా జరుగుతాయి.

ఐదవది – Is there any proposal to include existing Nalas on ground on paper – either in Revenue Records or in Irrigation Records or in Municipal Records? ఎందుకంటే అవి రికార్డ్స్‌లో లేని మూలాన ఈ నాలాలు కబ్జాలైపోయి, నాలాలు కట్టేటప్పుడు ఇబ్బంది వస్తున్నది. కాబట్టి ఈ నాలాలను అన్నింటినీ అఫీషియల్‌గా రికార్డ్‌లో ఎంట్రీ చేయవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను, థాంక్యూ.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب ! میں آپ کے ذریعہ وزیر بلدیہ سے یہ کہنا چاہتا ہوں کہ 2020ء میں جو طوفان آیا تھا اس کی وجہ سے نہ صرف حیدرآباد میں بلکہ ساری ریاست میں کافی نقصان ہوا تھا۔ اس وقت وزیر بلدیہ کے ٹی آر صاحب اور حیدرآباد ایم پی بیرسٹر اسد الدین اویسی صاحب وغیرہ نے متاثرہ علاقوں کا دورہ کیا تھا جس کے بعد ایس این ڈی پی کے تحت چاہے وہ حلقہ کاروان ہو یا نامپلی ہو یا چندرائن گٹہ وغیرہ ہوں، ہم نے تجاویز دی تھیں جن کے تحت کروڑوں روپے کی لاگت سے کاموں کو منظوری دی گئی تھی اور آج کئی کام جاری ہیں۔ میں آپ سے یہی بتانا چاہ رہا ہوں کہ کئی ایسے بڑے بڑے کام ہیں جو بہت سست رفتاری سے چل رہے ہیں، ان میں تیزی پیدا کرنے کی ضرورت ہے۔ ایک اور بات یہ ہے کہ جب وزیر بلدیہ اور حیدرآباد ایم پی بیرسٹر اسد الدین اویسی صاحب نے شاہ حاتم تالاب کا دورہ کیا تھا تو اس وقت ہم نے شاہ حاتم تالاب سے موتی دروازہ ہوتی دروازہ سے افسر خاں کالونی، لنگر حوض، باپو گھاٹ اور موسی تک کے لئے ایس این ڈی پی کے تحت نالہ کی ایک تجویز دی تھی۔ وہ کام ابھی تک شروع نہیں کیا گیا ہے۔ اس میں بھی تیزی پیدا کرنے کی ضرورت ہے۔ نامپلی حلقہ میں افضل ساگر کا نالہ ہے۔ ایسے ہی مہدی پٹنم کا نالہ ہے۔ اسی طرح بلکاپور کا نالہ ہے، وہاں پر بھی کام بہت ہی سست رفتاری سے چل رہا ہے۔ یہ طوفان کا معاملہ ہے، کبھی بھی تیز بارش ہو سکتی ہے۔ ہمارے حیدرآباد ایم پی نے آرمی کے تعلق سے دہلی کو کئی لیٹرس بھیجے۔ اس کے بعد آرمی کے عہدیداروں سے منسٹر صاحب اور چیف سکریٹری صاحب نے بھی بات کی۔ اس کے بعد بلکاپور نالہ کے diversion کے لئے این او سی حاصل کیا گیا۔ بلکاپور نالہ سے صدیق نگر ہوتے ہوئے رتی باولی اور وہاں سے موسی ندی تک کا proposal ہے۔ مگر آج یہاں اس فہرست میں وہ شامل نہیں ہے۔ اس کام کو بھی شروع کروانے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ بھی بتانا چاہ رہا ہوں کہ ایس این ڈی پی کے دوسرے مرحلہ میں کاروان میں نالوں کے کاموں کو کرنے کی ضرورت ہے کیونکہ لوٹس پانڈ، بنجارہ ہلز، کرم جاہ چیرو کا جو پانی آتا ہے، وہ حکیم پیٹ سے

مرحلہ میں کاروان میں نالوں کے کاموں کو کرنے کی ضرورت ہے کیونکہ لوٹس پانڈ، بنجارہ ہلز، کرم جاہ چیرو کا جو پانی آتا ہے، وہ حکیم پیٹ سے ہوتے ہوئے ٹولی چوکی کی طرف گزرتا ہے۔ وہاں تین چار نالے ہیں جن کو ایس این ڈی پی کے دوسرے مرحلہ کے تحت لینے کی ضرورت ہے۔ شکریہ۔

శ్రీ కె. తారక రామారావు :– అధ్యక్షా, భారతదేశంలో ఎన్నో పట్టణాలున్నాయి. కాని ఏ నగరాల్లో లేని విధంగా నాలాల మీద ఒక వ్యూహాత్మక నాలాల అభివృద్ధి ప్రణాళిక అని రూపొందించిన ఏకైక ప్రభుత్వం భారతదేశంలో తెలంగాణ ప్రభుత్వం.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

మీకు, గౌరవ సభ్యులందరికీ కూడా తెలుసు, హైదరాబాద్‌లో 1908 సంవత్సరంలో అంటే దాదాపు 114 ఏళ్ల కిందట అతి పెద్ద వరదలు వచ్చాయి. ఆనాడు మూసీ ఉప్పొంగి మొత్తం జలమయమైన తర్వాత విశ్వేశ్వరయ్య గారి ఆధ్వర్యంలో ఈ వరదలు మళ్లీ భవిష్యత్తులో రాకుండా కొన్ని ప్రణాళికలు రూపొందించి ఆనాడు హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్ కట్టడంతోపాటుగా కొన్ని నాలాలను అన్నింటినీ ఒక సిస్టమేటిగ్గా రూపొందించారు. దురదృష్టం ఏమిటంటే, మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు 1920 సంవత్సరంలో అవన్నీ కట్టిన తర్వాత మళ్లీ మన ప్రభుత్వం వచ్చే దాకా నిజంగా చెప్పాలంటే పెద్దగా నాలాల విషయంలో కార్యక్రమాలు జరుగలేదు. కొత్తగా ఫీడర్లను రిపేర్ చేయాలని గాని, చెరువులను బాగు చేయాలని గాని లేదా వ్యూహాత్మకంగా పని చేయాలి, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పని చేయాలనే ఆలోచన ఎన్నడూ జరుగలేదు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సిస్టమేటిగ్గా మొట్టమొదటిసారి SNDP పేరుతో ఒక కార్యక్రమాన్ని తీసుకొని ఎట్లాగైతే SRDP కి రూ.8000కోట్లు కేటాయించుకొని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన ప్రకారం రోడ్లను వ్యూహాత్మకంగా అభివృద్ధి చేసుకుంటున్నామో, STP లు చేసుకుంటున్నామో వంద శాతం sewage treatment చేసుకుంటున్నామో, అదే మాదిరిగా SNDP ని తీసుకువచ్చాం. మిత్రులందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే, నాలాలను మనం చూసినట్లయితే ఒకటేమో storm water drains ఉంటాయి, రెండవది sewage ని తీసుకువెళ్లే మురికి కాలువలు ఉంటాయి. దురదృష్టం ఏమిటంటే, ఈరోజు భారతదేశంలోని ఏ పట్టణంలోనైనా ఈ రెండింటి మధ్య వ్యత్యాసం లేదు. Storm water drain అంటే ఏంది సార్, వర్షాలు ఎక్కువగా పడినప్పుడు ఏదైతే వరద నీరు వస్తుందో దాన్ని తీసుకుపోయేందుకు ఉండేది storm water అంటారు. Sewage అంటే రోజూ ఉత్పత్తయ్యే మురికి నీరును తీసుకుపోయేది sewage. దురదృష్టం ఏమిటంటే, ఈ రెండూ ఈరోజు కలిసిపోయాయి. దేశంలో ఏ నగరంలో కూడా అది ఇది అనే వ్యత్యాసం లేకుండా అన్ని కలిసిపోయి ఉన్నాయి.

10.40 ఉ. మిత్రులందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే కొత్తగా కట్టే ప్రాంతాలలో చాలా పకడ్బందీగా చేయవచ్చు. వరద నీటి కాలువలు ఎటు ఉండాలి, సివరేజ్ కాలువలు ఎటు ఉండాలి, మంచి నీళ్ల పైప్ లైన్ ఎటు ఉండాలని పకడ్బందీగా చేయవచ్చు. పాత నగరం ఏదైతే ఉందో, ఏదైతే ఖైరతాబాద్ గురించి మా నాగేందర్ అన్న మాట్లాడారో, ఆ ఏరియాలో ఏమైతుంది సార్, అక్కడ ఏం చేయాలన్నా కూడా గతంలో కిర్లోస్కర్ కమిటీ రిపోర్టు ప్రకారం చేయాలి. అప్పుడెప్పుడో వరదలు వచ్చినప్పుడు టిడిపి ప్రభుత్వం ఉన్నపుడు వరదలు వచ్చాయి. అప్పుడు కిర్‌లోస్కర్ కమిటీని వేసారు. ఆ ఇంజినీర్లు ఏం చేశారు పాపం మంచి ఉద్దేశంతోనే హైదరాబాద్‌లో నాలాల మీద 28 వేల కబ్జాలు ఉన్నాయి, బఫర్ పెట్టి కరెక్ట్‌గా గనుక చేసినట్లైతే చాలా పెద్ద ఎత్తున ఇండ్లు కూల్చవలసి వస్తుందని రిపోర్టు ఇచ్చారు. వాస్తవికంగా చేయాలి, ఆచరణాత్మకంగా చేయాలంటే చాలా అవరోధాలు ఉంటాయి. ఇప్పుడు ఇక్కడ ఈజీగా చెప్పవచ్చు, నోటిమాటగా కానీ 28 వేల ఇండ్లు, నాలాల మీద ఇండ్లు ఎవరు కట్టుకుంటారు? పేదవాడే కట్టుకుంటాడు, ఎక్కడా ఏ దిక్కూ లేకపోతే ఆ కంపులో కూడా ముక్కుమూసుకొని భరించేది,

ఉండేది పేదవాడు. మరి ఆయనను నిరాశ్రయున్ని చేయాలంటే 28 వేల మందిని అక్కడ నుండి కూలగొట్టాలంటే వంళ్లీ షికాయంతులు అన్నీ మీ దగ్గరికే వస్తాయి. ప్రజాప్రతినిధుల దగ్గరికే నేరుగా లైన్ కట్టి అక్కడే మళ్లీ ధర్నాలు చేసే పరిస్థితి వస్తుంది.

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌గారు ఇక్కడే ఉన్నారు, ఆయన నిజంగా చాలా గొప్పగా, మంచి ప్రతిపాదనతో వచ్చారు. ఆయన ఏమన్నారంటే అన్నా మాది వైస్రాయ్ హోటల్ కింద మారియట్ హోటల్ అక్కడ నుంచి మొత్తం కిందిదాక నల్లకుంట వరకు మాదే వస్తుంది, మా ఏరియానే వస్తుంది. అక్కడ కూలగొట్టకుండా రెండు వైపులా బందోబస్తుగా కట్టవచ్చు, నేను కూల్చివేతలు తగ్గించే విధంగా ఒక ప్రాక్టికల్ ప్రణాళిక తీకొచ్చానని ముఠా గోపాల్‌గారు చక్కటి ప్రణాళిక తెచ్చారు దానికనుగుణంగా బ్రహ్మాండంగా చేస్తున్నాము. అదే పద్ధతిలో గౌరవ ప్రజాప్రతినిధులతో నా విజ్ఞప్తి దయచేసి వారు సహకరించినట్లు అయితే ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉంది. రూ.985 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నప్పుడు ఆలోచన లేకుండా చేస్తామా? Government of India Guidelines ఉంటాయి, ఐడీఎఫ్ అంటారు వీటిని (Intensity, Duration and Frequency) అంటే వర్షాలు పడ్డప్పుడు ఎంత ఉధృతితో వస్తున్నాయి, ఎంత సమయం వస్తున్నాయి, ఎంత ఫ్రీక్వెంట్‌గా వస్తున్నాయి ఇవన్నీ చూసుకొని డిజైన్ చేస్తాము, ఏది డిజైన్ చేసినా దానికనుగుణంగానే మా చీఫ్ ఇంజనీర్లు డిజైన్ చేశారు. గౌరవనీయులు నాగేందర్‌గారు చెప్పింది కొద్దిగా ఇది ఓవర్‌లాప్ ఉంది, HMWSSB, GHMC అన్నారు. అట్లాంటిది ఏదీ లేదు. హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు వాళ్లు వాటర్ సప్లై అండ్ సివరేజ్ విషయాలు చూస్తారు, స్టార్మ్ వాటర్ అంతా మా జీహెచ్ఎంసీ చూస్తుంది. ఏది కూడా ఎక్కడా క్లాష్ లేదు. అంతా మా డిపార్టుమెంటే కలిసి పనిచేస్తాము తప్ప ఎక్కడ కూడా అట్లాంటి కన్ఫ్యూజన్ లేదు.

నిజంగా చెప్పాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వాళ్లు ఎవరూ ఇక్కడ లేరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆనాడు భోలక్‌పూర్‌లో ఒక దుర్ఘటన జరిగింది, ఆ నీళ్లు కలిసి పోవడం వలన. మంచినీళ్ల పైప్ లైను, సివరేజ్ పైపు లైన్ కలిసి పోవడం వలన నీరు కలుషితమై దాదాపు 11 మందో 14 మందో చనిపోయారు, నాకు గుర్తులేదు. అట్లాంటి ఉదంతాలు మన ప్రభుత్వం వచ్చినాక ఎన్నడూ జరగలేదు. దయచేసి మిత్రులు Sweeping Remarks చేసేటప్పుడు ఇట్లాంటివి గమనంలోకి తీసుకుంటే బాగుంటుంది. SNDP క్రింద నాగేందర్‌గారు 56 పనులకు టెండరే కాలేదు కదా అన్నారు. అది వాస్తవం కాదు, 56 పనులలో రెండు మాత్రమే టెండర్ కాలేదు. మిగతావి అన్నీ టెండర్ అయ్యాయి, పనులు పురోగతిలో ఉన్నాయి, కొన్ని పూర్తయ్యాయి, కొన్ని అవుతున్నాయి, ముందుకు పోతున్నాయి.

2020లో వర్షాలు వచ్చినప్పుడు చాలా కాలనీలు ఎక్కడైతే ఇబ్బంది అయిందో అవన్నీ ఈ సారి ఆ ఇబ్బంది తప్పింది మొన్న వర్షాలకు. ఎల్బీ నగర్ జోన్‌లో సాయిరాం నగర్, మఫ్తా నగర్, రాఘవేంద్ర కాలనీ, గేట్ వ్యూ కాలనీ, లేక్ వ్యూ కాలనీ, అయ్యప్ప కాలనీ, మమతా నగర్, అరుణోదయ కాలనీ అక్కడ అంతా కూడా వరదలు వచ్చినప్పుడు ఇబ్బంది పడ్డ కాలనీలు, ఈ సారి SNDP పుణ్యామా అని ఆ బాధ తప్పింది. అదే విధంగా సికిందరాబాద్ జోన్‌లో రిజిస్ట్రేషన్ కాలనీ, జూపల్లి హోమ్స్, స్వర్ణాంధ్ర కాలనీ, ఎస్ఎస్ ఎన్‌క్లేవ్ ఇక్కడ కూడా ఆ బాధ తప్పింది. ఖైరతాబాద్ జోన్‌లో అంబేద్కర్ నగర్, హబీబ్ నగర్, మంగళ్ బస్తీ, అన్నా నగర్, BHEL కాలనీలు గతంలో వరదల పాలయ్యాయి, ఇప్పుడు ఆ బాధ తప్పింది. అదే విధంగా సౌత్ జోన్‌లో అశ్మాబాద్, నిమ్రా కాలనీ, ఒమర్ కాలనీ, మొగల్ కాలనీ, అలీ నగర్, గౌస్ నగర్, అసరాబ్ నగర్, నవాబ్‌సాబ్‌కుంట, శుభం కాలనీ, చోటాపురి ఇవన్నీ SNDP వల్ల కూడా వరదల బాధ నుంచి తప్పించుకున్నాయి. మేము సమదృష్టితో సికిందరాబాద్ జోన్‌లో రూ.257 కోట్లతో ఎనిమిది పనులు తీసుకున్నాము, కూకట్‌పల్లి జోన్‌లో రూ.112 కోట్లతో

మూడు పనులు తీసుకున్నాము, ఎల్‌బీ నగర్ జోన్‌లో రూ.122 కోట్లతో తొమ్మిది పనులు, చార్మినార్ జోన్‌లో రూ. 93.24 కోట్లతో ఏడు పనులు, ఖైరతాబాద్ జోన్‌లో ఏడు పనులు రూ.137.12 కోట్లతో అంటే సెకండ్ హైయెస్ట్ ఖైరతాబాద్ జోన్ దానం నాగేందర్‌గారు ఇంకో ఏడు కోట్ల రూపాయల పనులు ఉన్నాయి వెంటనే తీసుకోమన్నారు, సంతోషం తీసుకుంటాము కానీ అంతటా ఈక్విటబుల్‌గా పెట్టాము తప్ప ఫలాన వారు ఉన్నారని, ఫలానా వారు లేరని కాదు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ రకంగా కేటాయింపులు చేసుకున్నాము. దానితోపాటు సీఐబి కాలనీ గురించి వారు చెప్పారు దానికి ఏడు కోట్లు రూపాయలు మంజూరు చేశాము. పనులు తొందరగా ప్రారంభించే ప్రయత్నం చేస్తాము.

ఎమ్ఎస్ మక్తాలో అది ఎఫ్‌టిఎల్ కింద ఉన్నది. దాని వల్ల హుస్సేన్‌సాగర్ నాలా ఎఫ్‌టిఎల్ కింద ఉన్నది కాబట్టి కొంత ఇబ్బంది ఉన్నది ఇంజనీరింగ్ సొల్యూషన్ వెతకాలి, అది వారికి కూడా తెలుసు గౌరవనీయులు నాగేందర్‌గారికి, తప్పకుండా చేస్తాము. బుల్కాపూర్ నాలా విషయంలో కౌసర్ గారు చెప్పారు, తప్పకుండా ఇప్పటికే అనుమతి తీసుకున్నాము, లాస్ట్ టైం ఇదే అంసెబ్లీలో గట్టిగా మాట్లాడితే కొంత బాధ పడ్డారు, కొంత మంది మిలిటరీ వాళ్లను ఇట్లా అంటవా, అట్లా అంటావా అని కొంత మంది బయట అడ్డం పొడువు మాట్లాడారు. కానీ అలా అన్నందుకే దారికి వచ్చారు. బుల్కాపూర్ నాలా ఇప్పుడు మొత్తానికి మనం మంజూరు కూడా చేసుకున్నాము, త్వరలోనే మిలిటరీ ఏరియాలో పనులు కూడా ప్రారంభిస్తాము, రూ.9.70 కోట్లు మంజూరు చేసుకున్నాము. మూడు సార్లు టెండర్లు పిలిచాము. మాన్‌సూన్ కంటే ముందే, వర్షా కాలం కంటే ముందు తప్పకుండా పూర్తి చేస్తామని కౌసర్ గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిత్రులు వివేకానందగారు ఫాక్స్ సాగర్ గురించి మాట్లాడారు. వారు చెప్పింది వాస్తవమే. దురదృష్టం ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం ఇట్లాంటి పనులలో కూడా GST పెంచుతోంది. GST పెంచడం వల్ల వారికి ఆదాయం పెరుగుతుందో లేదో కానీ మనకు ఇక్కడ కష్టాలు పెరుగుతున్నాయి. తప్పకుండా వారి ప్రతిపాదించిన దానిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము, ఇప్పటికే పని చాలా వేగంగా జరుగుతోంది. దానితోపాటు కార్వాన్‌లో అవసరమైతే ఏదైతే కౌసర్‌గారు చెప్పారో దాన్ని 60(సి) కింద తీసుకొని, ఇన్‌వోక్ చేసుకొని అక్కడ ఉన్న కాంట్రాక్టర్ పనిచేయకపోతే కొత్తవాళ్లకు ఇచ్చే ప్రయత్నం చేస్తాము. దానితోపాటు చివరిగా మిత్రులందరికీ నేను చెప్పేది SNDP అనేది దేశంలో ఎక్కడా లేదు, ఏ నగరంలో లేదు కేవలం మన నగరంలో మనం మాత్రమే చేస్తున్నాము. మా చీఫ్ ఇంజనీర్లు ఢిల్లీకి వెళ్లి ప్రజెంటేషన్ ఇస్తే ఢిల్లీ కార్పొరేషన్ వాళ్లు మా చీఫ్ ఇంజనీర్ల దగ్గరకు వచ్చి.. క్లైమేట్ రిజీలియన్స్ గురించి కూడా మీ ప్రభుత్వం ఆలోచిస్తోంది, క్లైమేట్ రిజీలియన్స్ సిటీ కింద మిమల్ని అనుసరించే చేసే ప్రయత్నం చేస్తుంది మీ ప్రభుత్వం, మాకు డీటేల్స్ ఇవ్వండి అని ఢిల్లీ ఇంజనీర్లు అడుగుతున్నారు కాబట్టి మా ఇంజనీర్లకు, SNDP సీఈలకు, అందులో పని చేస్తున్న కార్మికులకు అందరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. SNDP ఫేజ్-II, మీరు ఎవరూ అడగలేదు, దానికి కూడా అప్పుడే ప్రణాళికలు రూపొందిస్తున్నాము. పిండి కొద్ది రొట్టె, పైసలు ఎట్లా ఎట్లా వెళితే, అట్లా అట్లా పనులు చేసుకుంటూ పోతాము. తప్పకుండా, we are committed to making Hyderabad without any disturbances or commotions because of rains and excess water.

మెట్రో రైలు ప్రాజెక్టు పొడగింపు

ప్రశ్న నెం.1099 (23)

సర్వశ్రీ గూడెం మహిపాల్ రెడ్డి, తోట్కంటి ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, దానం నాగేందర్, మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావు, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యేలు:-

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) జిహెచ్ఎంసి చుట్టుప్రక్కల ప్రదేశాలకు హైదరాబాదు మెట్రో రైలు ప్రాజెక్టును విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

(ఇ) ఇందు సంబంధించి అవసరమైన నిధుల పరిమాణం ఎంత;

(ఈ) ఎప్పటిలోగా సదరు ప్రాజెక్టును వినియోగంలోకి తేవడమవుతుంది?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు (శ్రీ కె.తారక రామారావు):– (అ) అవునండీ.

(ఆ) మెట్రో రైలు IIవ దశ ఈ క్రింది మార్గాలను వర్తింపచేస్తుంది.

రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుండి శంషాబాదు విమానాశ్రయం (31 కి.మీ.) వరకు ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్ మెట్రో.

బిహెచ్ఇఎల్ నుండి లక్డీకాపూల్ (26 కి.మీ.) నాగోల్– ఎల్.బి. నగర్ మధ్య 5 కిలో మీటర్ల చిన్న గ్యాప్‌ను పూరించడం.

(ఇ&ఈ) రూ.6,250 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్ మెట్రో పూర్తి యాజమాన్య రాష్ట్రప్రభుత్వ ప్రాజెక్టుగా మంజూరు చేయడమయింది. మొత్తం రాష్ట్రప్రభుత్వమే ఈ డబ్బులను పెడుతూ 3 సంవత్సరాలలో పూర్తి చేయడమవుతుంది. బిహెచ్ఇఎల్– లక్డీకపూల్ కారిడార్ ప్రతిపాదన (రూ.8,455 కోట్లు)ను కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా మంజూరు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడిన తర్వాత దానికి 4 సంవత్సరాల సమయం పడుతుంది.

శ్రీ అరెకపూడి గాంధీ:– మెట్రో రైలు మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నగరం బ్రహ్మాండంగా విస్తరిస్తున్న పరిస్థితులలో మెట్రో రైలు నగరం అంతా విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలతో మెట్రో రైలు విస్తరించాలని కొన్ని ప్రాంతాలను ఎస్టిమేట్ చేసిన విషయాన్ని మంత్రిగారు తెలియజేశారు. ఇటీవల ముఖ్యమంత్రిగారు రాయదుర్గం టు ఎయిర్‌పోర్టు వరకు రూ.6,250 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో మా నియోజకవర్గంలో శంకుస్థాపన చేసి దేశ, రాష్ట్ర ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా రాష్ట్రప్రభుత్వ నిధులతో శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. దానికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. అలాగే పెరుగుతున్న రద్దీ, ఐటీ రంగం విస్తరణ, ఇండస్ట్రీస్ విస్తరణ బ్రహ్మాండంగా పెట్టుబడులను ఆకర్షించే స్థాయిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకొని ముందుకు తీసుకువెళుతున్న పరిస్థితుల్లో మెట్రో రైలు బ్రహ్మాండంగా విస్తరించవలసిన అవసరం ఉంది. దీనిలో భాగంగా మియాపూర్ టు బిహెచ్ఇఎల్ ఇతర ప్రాంతాల్లో రద్దీ ఉన్న ప్రాంతాల్లో వీటిని పరిగణనలోకి తీసుకొని ఎంత ఎస్టిమేషన్ చేశారు, ఎప్పటికి ప్రారంభ దశలోకి తీసుకువస్తారనేది మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

10.50 ఉ. **శ్రీ దానం నాగేందర్**:– అధ్యక్షా, కొత్త ప్రతిపాదనలతో ఐకియా నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రో రైలు నిర్మాణాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి చేతులమీదగా ప్రారంభించినందుకు మంత్రిగారికి ధన్యవాదములు తెలియజేసుకుంటూ హైదరాబాద్ నలుమూలలా అంటే అల్వాల్ నుంచి ఉప్పల్, ఉప్పల్ నుంచి ఎల్బీనగర్ వరకు ఏదైనా అంటే మెట్రో రైలు తీసుకువెళ్లే ప్రతిపాదన ఏదైనా ఉందా? అలాగే 2 టైర్ సిటీస్‌కి కూడా ఈ మెట్రో రైలును విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉందా? ఐకియా నుంచి ఎయిర్‌పోర్టు వరకు మొదలు పెట్టిన మెట్రో రైలు పనులను పూర్తి చేసేందుకు ఏదైనా డెడ్‌లైన్ విధించారా? అని నేను మంత్రిగారిని కోరుతున్నాను. మెట్రో రైలు సంస్థలో స్థానికులకు ఉద్యోగ

అవకాశాలు తక్కువ ఉన్నాయని చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. మెట్రో రైలు సంస్థలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. ప్రకాశ్ గౌడ్:- అధ్యక్షా, మెట్రో రైలు శంషాబాద్‌కు రావడం ఎంతో అదృష్టం. ఎందుకంటే మణికొండ, పుప్పాలగూడ ప్రాంతాల్లో రద్దీ పెరగడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలుగుతోంది. మెట్రో రైలు వచ్చిన తర్వాత ప్రజలంతా ఎంతో సంతోషిస్తున్నారు, మెట్రో రైలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత ప్రభుత్వాలు ఇలాంటి అభివృద్ధి పథకాలను చేపట్టినప్పటికీ ఎవరూ సక్సెస్ చేయలేకపోయారు. ముఖ్యమంత్రిగారు ఈ మెట్రో రైలు మార్గాన్ని మూడు సంవత్సరాలలోపే పూర్తిచేస్తానని హామీ ఇచ్చినందుకు ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారు. ఈ మెట్రో రైలు మార్గం పనులు వేగంగా పూర్తి చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు తెచ్చిందే మేము, మాకు అవకాశం ఇవ్వకపోతే ఎలా? హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు తలమానికంగా ఉండాలని చెప్పి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అగ్రిమెంటు చేసుకున్న సమయంలో ఉన్న చార్జీలకు, ఇప్పుడున్న చార్జీలకు చాలా వ్యత్యాసం ఉన్నదని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ, ప్రశ్నలు అడగండి, లేకపోతే మైక్ కట్ చేస్తాము.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- మెట్రో రైలు సంస్థవారు చార్జీలు ఎందుకు పెంచారు? అగ్రిమెంటు ప్రకారం చార్జీలను పెంచడానికి వీలులేదు. హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలు, వాటికి ట్యాంక్‌బండ్ ఒకటే అడ్డుగా ఉంది. అదేవిధంగా హైదరాబాద్ నగరానికి సంగారెడ్డి నగరానికి ఒక ఔటర్ రింగ్ రోడ్డు ఒకటే అడ్డుగా ఉంది, అవి కూడా ట్విన్ సిటీస్ లాగే మారిపోయాయి. సంగారెడ్డి వరకు మెట్రో రైలు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డిగారు మొదటినుంచి అడుగుతున్నారు. సంగారెడ్డి వరకు మెట్రో రైలును విస్తరించాలనే ప్రతిపాదనను తీసుకొని చేపట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మెట్రో రైలు సంస్థకు monopolize చేయడానికి, advertising ద్వారా గానీ లేక ఇతర ఆస్తులు వారికి అప్పగించే కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మెట్రో సంస్థ వారికి మేలు జరిగేటట్లు రాష్ట్రప్రభుత్వం చర్యలు ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారు, ఈ విషయాన్ని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. హోర్డింగ్స్ అన్నీ కేవలం మెట్రో రైలు సంస్థకు మాత్రమే ఇస్తారు, మెట్రో రైలు సంస్థ వారేమో వాళ్లకు కావాల్సిన వాళ్లకు మాత్రమే ఇస్తున్నారు, వేరే వాళ్లకు ఇవ్వడం లేదు. మెట్రో రైలు సంస్థను monopolize చేసి దోచిపెట్టే పద్ధతిని ఆపాలని చెప్పి, దానిని పారదర్శకంగా చేయాలని, అందరికీ అవకాశాలు ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు:- గౌరవసభ్యులు భట్టిగారు లేటుగా వచ్చినా, లేటెస్టుగా చాలా విషయాలు చెప్పే ప్రయత్నం చేశారు. భట్టి విక్రమార్కగారి ప్రసంగ ధోరణి ఎట్లా ఉంది అంటే ఈ అసెంబ్లీ సమావేశాలలో సబ్జెక్ట్ ఏదైనా కానీ, డిమాండ్ ఏదైనా కానీ చిన్న పిల్లలు ఆవు కథ చెబుతారు, ఎటు పోయి అక్కడికే వస్తుంది. అట్లా ఏది మాట్లాడినా యాభైఐదు ఏండ్లల్లో ఇది చేశాము, అది చేశాము అంటున్నారు. యాభై ఐదు ఏండ్లు అధికారం ఇస్తే ఈ మాత్రం చేయకపోతే ఎట్లా? దానితోపాటు యాభై ఐదు ఏండ్లు అధికారం ఇచ్చిన తర్వాత ఇంత చేశామని ఆయన అంత చెప్పుకుంటే వారిని అక్కడే కూర్చోపెట్టారు, రేపు అక్కడ కూడా ఉంటారో లేదో నాకైతే అనుమానమే, బయటకు పోతారేమోనని అనుకుంటున్నాను నేను. మీరు ఏదో చెప్పారు తొమ్మిది నెలల్లో వచ్చేస్తామని, తొమ్మిది నెలల్లో పిల్లలు వస్తారు మీరు రావడం కష్టం నాకు

తెలిసి. దయచేసి నేను మిమ్మల్ని అడిగేది ఏదైనా అదే చెబుతారు. ఎవరు తెచ్చారు ఏం తెచ్చారో కూడా చెబుతాను.

میں آپ لوگوں کے بارے میں بھی بولوں گا۔ مجھے معلوم ہے کہ آپ کا کیا ڈیمانڈ ہے۔ آپ لوگوں نے کل اپنے ڈیمانڈس میں بھی کہا۔ میں آپ لوگوں کو بھی بولوں گا۔

భట్టిగారు చెబుతున్నారు, advertisementకు మోనోపలి, గుత్తాధిపత్యం అని అంటున్నారు. నేను వారికి గుర్తు చేస్తున్నాను, మెట్రో రైలు మేము తెచ్చామని చెప్పుకుంటున్నప్పుడు ఏమేమి తెచ్చారో కూడా గుర్తు తెచ్చుకోవాలి. మెట్రో రైలు టెండర్ ఎట్లా పెట్టారు, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌లో పిలిచారు, దాంట్లో మీరు పెట్టిన కండిషన్ ఏం పెట్టారు? 50 శాతం రెవెన్యూస్ రియల్ ఎస్టేట్, మీరు ఇచ్చిన భూముల ద్వారా కట్టుకోవడం ద్వారా, కమర్షియలైజ్ చేసుకోవడం ద్వారా పెట్టుపడి పెడుతున్న కాంట్రాక్టర్ సంపాదించుకోవాలి, 45 శాతం టికెట్లు అమ్ముకోవడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలి, 5 శాతం advertisementల ద్వారా సంపాదించుకోవాలని వారు పెట్టిందే, మేము పెట్టలేదు. బోర్డులు పెట్టాలన్నది, పిల్లర్లమీద పెట్టాలన్నది మీరు పెట్టిందే తప్ప మేము పెట్టింది లేదు, మార్చింది లేదు, చేసింది లేదు, మోనోపలి మీరు అన్న మాటలు మీకు వర్తిస్తాయి తప్ప మాకు కాదు దయచేసి తెలుసుకోండి.

అసలు సబ్జెక్ట్ ఏంటో తెలుసుకోకుండా మీరు దాడి చేద్దామని వచ్చేస్తే అది కరెక్ట్ కాదు. ఇంకొక మాట అధ్యక్షా, భారతదేశంలోని శరవేగంగా ఎదుగుతున్న నగరాలలో Hyderabad is the fastest growing city in India. దురదృష్టం ఏమిటి అంటే ఇంత వేగంగా పెరుగుతున్న హైదరాబాద్ నగరానికి ఎవరు వచ్చినా, పార్టీలు ఏం మాట్లాడినా బయట రఘుగారు, భట్టిగార్లకు దోస్తులు ఉన్నారు, వాళ్లకు ఫ్యామిలీ ఉన్నారు, బయటి నుంచి వచ్చే వాళ్లు వస్తున్నారు, హైదరాబాద్ ఎంత మారింది, ఎట్లా మారింది, హైదరాబాద్ ఎట్లా కనుపడుతుంది అని చెప్పే వాళ్లకు చెబుతూనే ఉంటారు. వాళ్ల మనసు మైకులో చెప్పడానికి ఒప్పుకోక పోవచ్చు కానీ వాళ్ల అంతరాత్మకు కూడా తెలుసు ప్రైవేట్ సంభాషణలో వాళ్లు కూడా చెబుతూ ఉంటారు.

ఇంత వేగంగా ఎదుగుతున్న నగరం, ఇంత బాగా ఎదుగుతున్న నగరం, ఇంత చక్కగా శాంతి భద్రతలు నిర్వహిస్తూ, ఇన్వెస్టిమెంట్లు ఆకర్షిస్తూ ఉపాధి అవకాశాలు సృష్టిస్తూ భారతదేశానికి ఒక ఎకనామిక్ ఇంజన్‌గా మారిన నగరం, ఇట్లాంటి నగరానికి చేయూతనివ్వాల్సిన కేంద్రప్రభుత్వం కనీసం ఈ మెట్రో రైలు విషయంలో కూడా ముందుకు రావడంలేదు. హర్దీప్‌సింగ్‌పూరి గారు అని కేంద్రమంత్రి ఉన్నారు, ఆయనను బడ్జెట్ కంటే ముందు ఢిల్లీకి వెళ్లి కలుద్దామని ఎన్నోసార్లు ప్రయత్నం చేశాను, అపాయింట్‌మెంటు అడిగాను కానీ అపాయింట్‌మెంటు ఇవ్వరు, డీటైల్డ్ ప్రాజెక్టు తీసుకెళ్లి ఇద్దామంటే అపాయింట్‌మెంటు ఇవ్వలేదు, చివరికి మా స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్ కుమార్‌గారిని పంపించి వాళ్ల సెక్రటరీగారికి ఇప్పించి డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ మొత్తం ఢిల్లీ మెట్రో ద్వారా దానిని ఆడిటింగ్ కూడా చేయించి వారికి సమర్పించి రావడం జరిగింది. ఆ రిపోర్టు సమర్పించి ఏం చెప్పాము.. రెండవదశ ఎయిర్‌పోర్టు వరకు మేము కట్టుకుంటాము మా సొంత నిధులతో, మీరు కేవలం BHEL నుంచి లక్డికాపూల్ వరకు, L.B. నగర్ నుంచి నాగోల్ వరకు 31 కిలోమీటర్ల మెట్రోకు మీరు చేయూత నివ్వండి, 20% లేదా 30% ఎంత ఇస్తారో అది ఇవ్వండి అని అడిగాము. కానీ ఇంత వరకు ఏం లేదు, మొన్న బడ్జెట్‌లో ఏమైనా పెడతారని అనుకున్నాము, అందులో ఏమీ లేదు.

దురదృష్టం ఏమిటంటే వీళ్లు ఎంత వివక్షతో వ్యవహరిస్తున్నారు. మేము ఆధారసహితంగా చెబుతున్నాము తప్ప ఆధార రహితంగా మాట్లాడడంలేదు. బెంగుళూరు మెట్రో ఫేజ్ IIకు రూ.59 వేల కోట్లు ఎస్టిమేట్ చేస్తే అందులో కేంద్రప్రభుత్వం 20 శాతం వాటా రూ.11,866 కోట్లు ప్రకటించారు, దానితోపాటు సావరిన్ గ్యారంటీ స్టేట్

గవర్నమెంటు పరిధిలోకి రాకుండా FRBM లిమిట్‌కు ఇబ్బంది కాకుండా సావరిన్ గ్యారంటీ పేరిట కేంద్రప్రభుత్వం స్వయంగా రూ.29,664 కోట్ల గ్యారంటీ ఇచ్చింది. మనకు మాత్రం ఆరకంగా ముందుకురారు, అదేవిధంగా చెన్నై మెట్రో వాళ్లకు రెండవ దశ రూ.83,993 కోట్లతో వాళ్లు తీసుకుంటే కేంద్రప్రభుత్వం అక్కడ ఈక్విటీ రూ.16,799 కోట్లు ఇది వరకు వాళ్లకు అనుకూలంగా ఉన్న గవర్నమెంటు ఉన్నప్పుడు ఇచ్చారు, ఇప్పుడు వాళ్లకు అనుకూలంగా లేదు. సావరిన్ గ్యారంటీ కింద రూ.41,996 కోట్లు అంటే మొత్తంగా రూ.58,795 కోట్లు చెన్నై మెట్రోకి, అదే విధంగా ఉత్తరప్రదేశ్‌లో ఆరు పట్టణాలలో లక్నో, ఆగ్రా, కాన్పూర్, గోరఖ్‌పూర్, వారణాసి, అలహాబాద్ ఈ ఆరు పట్టణాలు ఏరకంగా చూసినా హైదరాబాద్ కంటే చిన్న పట్టణాలు, చాలా చిన్న పట్టణాలు. అక్కడ అన్నింటిలో కూడా కేంద్రప్రభుత్వం 20% వాటా ఇచ్చి, సావరిన్ గ్యారంటీ ఇచ్చి ఆ చిన్న చిన్న పట్టణాల్లో కూడా మెట్రో కోసం చేయూతనిస్తోంది. గుజరాత్, గాంధీనగర్ అక్కడ కూడా సేమ్, సావరిన్ గ్యారంటీ, 20% వాటా, అంటే వడ్డించే వాడు మన వాడు అయితే ఎక్కడైనా పెట్టుకోవచ్చు. అక్కడ వాళ్ల రాష్ట్రాలు, వాళ్ల బీజేపీ ప్రభుత్వాలు, వాళ్లకు అనుకూలంగా ఉండేవాళ్లు, వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తేవాళ్లు ఉంటే ఈ రకంగా చేస్తారు. హైదరాబాద్ మెట్రో గురించి మా ఎండీ గారు వెళ్లి అడిగితే, ఢిల్లీలో అధికారులతో సంప్రదింపులు చేస్తే వయబిలిటీ ఉంటదా? ప్యాసింజర్లు వస్తారా? అని అడ్డగోలు క్వశ్చన్లు, కొర్రీలు వేసి వెనుకకు పంపడం తప్ప, ఇంత పెద్ద నగరం కోటీ ఇరవై లక్షల మంది ఉండే నగరానికి మాత్రం ఇవ్వడానికి చేతులు రావడంలేదు, మనసు రావడంలేదు.వయబిలిటీ లేదట, ప్యాసింజర్లు లేరట. మనం చూస్తూనే ఉన్నాము సోషల్ మీడియాలో వీడియోలు గింగిరాలు కొడుతున్నాయి. ఎట్లా అమీర్‌పేట స్టేషన్ కిక్కిరిసి పోతున్నది, ప్రయాణికుల ఒత్తిడి తట్టుకోలేక మా మీద ప్రెజర్ ఉంది, అదనంగా కోచ్‌లు పెంచండి, అదనంగా ట్రైన్లు పెంచండని ఏ రకంగా ఒత్తిడి ఉన్నదో మనమందరం చూస్తున్నాము. గోరక్‌పూర్‌లో, అలహాబాద్‌లో ప్యాసింజర్లు ఎక్కుతారట, హైదరాబాద్‌లో ఎక్కరట ఇదెక్కడి నీతి నాకు అర్థం కావడంలేదు. ఇంత దుర్మార్గంగా, పగపట్టినట్టు ఒక శత్రు దేశం మీద పగ పెంచుకున్నట్లు తెలంగాణ ప్రజల మీద పగ పెంచుకోవడం ఎంతవరకు తగునో ఆ ప్రధానమంత్రిగారి విజ్ఞతకు, ఆయన ప్రభుత్వానికే వదిలేస్తున్నాను.

11.00 ఉ. అధ్యక్షా, గాంధీగారు అడిగారు. మియాపూర్, బిహెచ్‌ఇఎల్‌ను ఆల్‌రెడీ ఫేజ్-IIలో తీసుకుంటున్నాము. అది అందులో ఉన్నందున తప్పకుండా కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఆశిస్తున్నాం, చూస్తాము. ఎయిర్‌పోర్టు మెట్రోను గురించి సభ్యులు దానం నాగేందర్ గారు అడిగారు, దానిని మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తాము. మెట్రోలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించడం గురించి అడిగారు. 80శాతానికి పైగా మెట్రోలో మన తెలంగాణ పిల్లలే ఉన్నారు, వారందరూ ఉద్యోగాలు చేస్తున్నారు, అందులో అమ్మాయిలు కూడా పనిచేస్తున్నారు. చాలా చక్కగా అమ్మాయిలు లోకోమోటివ్ పైలట్స్‌గా పనిచేస్తున్నారు. నేను కూడా స్వయంగా చాలా మందిని కలిశాను.

సభ్యులు భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ మెట్రో చార్జీలను ఎందుకు పెంచుతున్నారని అడిగారు. ఒరిజినల్‌గా ఏ.పి ట్రామ్‌వేజ్ యాక్టు కింద ఆ తరువాత మెట్రో వచ్చిన తరువాత దాని కింద L & T అనేది మెట్రో రైలు అడ్మినిస్ట్రేటర్‌గా వాళ్లే అయ్యారు. మొదటగా ఏ.పి.ట్రామ్‌వే యాక్టును అమలులోకి తెచ్చారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం అన్నింటిని ఎక్లిప్స్ చేస్తూ సెంట్రల్ మెట్రో యాక్టును అమలులోకి తెచ్చింది. ఆ మెట్రో యాక్టు కింద ఇప్పుడు ప్రస్తుతం వాళ్లు ఇచ్చిన ప్రొవిజన్ ప్రకారం ఎవరైతే ఈ పిపిపి ద్వారా దీనిని తీసుకున్నారో వాళ్లే ధరలు నిర్ణయించుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది తప్ప అది మాది కాదు. అయినప్పటికీ మనం కూడా అందులో

భాగస్వాములే కాబట్టి అడ్డగోలుగా మెట్రో చార్జీలను పెంచకుండా ఆర్‌టిసి, ఇతరులతో సరిసమానంగా ఉండేటట్లు చూడాలి తప్ప ఇష్టం వచ్చినట్లు పెంచితే ఊరుకోమని కూడా వాళ్లకు చెప్పాము. రాష్ట్ర ప్రభుత్వం తరపున దానిని ఇంకా మంచిగా చేయాలనే ఆలోచనలో ఉన్నాం తప్ప ఎట్టి పరిస్థితులలో కూడా దానిని చెడగొట్టం.

భట్టి గారు అడ్వర్టైజ్‌మెంట్ల గురించి కూడా బాధపడ్డారు. అది వారు చేసిన పాపం వారికే చుట్టుకుంటున్నది తప్ప మాకు సంబంధం లేదనే విషయాన్ని మరొక్కసారి వారికి తెలియజేస్తున్నాను.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! میں میٹرو ریل کے بارے میں پوچھنا چاہتا ہوں کہ میٹرو ریل کے پہلے مرحلہ کے تحت پرانے شہر میں میٹرو ریل شروع کرنے کے بارے میں کہا گیا تھا، لیکن اب تک وہ کام شروع نہیں کیا گیا ہے۔ پرانے شہر میں میٹرو ریل کب شروع ہونے والی ہے، آپ یہ بتائیے۔ دوسرے مرحلہ میں ایل بی نگر via اویسی ہاسپٹل اور فلک نما تا شمس آباد ایرپورٹ، یہ کام بھی آپ دوسرے مرحلہ میں جلد سے جلد مکمل کریں گے تو بڑی مہربانی ہوگی۔ شکریہ۔

جناب کے۔ تارک راما راؤ(JANAB K.TARAKA RAMA RAO): اسپیکر صاحب! جعفر حسین صاحب نے پرانے شہر میں میٹرو ریل کے بارے میں جو پوچھا، کل اکبر صاحب نے بھی ڈیمانڈس میں اس کا ذکر کیا تھا۔ انہوں نے وہاں پر کم از کم سڑکوں کی توسیع شروع کرنے کے لئے کہا تھا۔ ہم نے already سو کروڑ روپے کے ساتھ سڑکوں کی توسیع کا کام وہاں پر شروع کر دیا ہے۔ اکبر صاحب نے جو گزارش کی، ہم ضرور اس کو مکمل کریں گے۔ ساتھ ہی ساتھ جہاں تک پرانے شہر میں میٹرو ریل کی بات ہے، we are committed to that and we will continue to go ahead with it.

చార్మినార్ పాదచారుల బాట ప్రాజెక్టు

ప్రశ్న నెం. 1214(24)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్, మహ్మద్ మోజాం ఖాన్, జాఫర్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, కౌసర్ మొహియుద్దీన్, ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) చార్మినార్ పెడస్ట్రినైజేషన్ ప్రాజెక్టు (సిపిపి)ని ఆరు నెలలలోపు పూర్తి చేయడం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం 2016, ఏప్రిల్‌లో ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఆ) సిపిపి ప్రాజెక్టు హాకర్లకు వసతి కల్పించడానికి సాలార్ జంగ్ మ్యూజియానికి ఎదురుగా ఉన్న ప్రదేశంలో ఐకోనిక్ పెడస్ట్రియన్ బ్రిడ్జీలను, కులీ కుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థ కాంప్లెక్స్ వద్ద మల్టీ లెవల్ కారు పార్కింగును నిర్మించడానికి నిధుల మంజూరు నిమిత్తం జి.ఓ.429ని ప్రభుత్వం జారీ చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే, ఈ విషయంలో జరుగుతున్న జాప్యానికి గల కారణాలేమిటి;

(ఈ) సిపిపి ప్రస్తుత స్థితి ఏమిటి, అంతర్గత రోడ్లు, హాకర్ల జోన్, పార్కింగ్ లాట్లు మొదలైనటువంటి సౌకర్యాలన్నింటితో ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తవుతుంది?

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు) :–

(అ) అవునండీ.

(ఆ) సిపిపి ప్రాజెక్టులో హాకర్లకు వసతి కల్పించడడానికి మూసీనదిపై అఫ్జల్‌గంజ్ వద్ద ఐకోనిక్ పెడస్ట్రియన్ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం 29.01.2022 తేదీగల, ఎం.ఎ & యుడి (యుబిఎస్) శాఖ, జి.ఓ.ఆర్.టినెం.37 మరియు 6.7.2022 తేదీగల, మెమో నెం.6874/ యుడిఎస్/2021 ద్వారా రూ.40.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడం జరిగింది. మూసీ నదిపై అఫ్జల్‌గంజ్ వద్ద ఐకానిక్ పెడస్ట్రియన్ బ్రిడ్జి నిర్మాణం కోసం టెండర్లను ఆహ్వానించడమయింది. అదే విధమైన డిజైన్‌తో మరో పెడస్ట్రినైజేషన్ బ్రిడ్జిని 'నయాపూల్' వద్ద యోచించడమయింది. దీనిని ఇప్పుడు చేపట్టడం జరుగుతున్నది.

(ఇ) డిజైన్ ఖరారు కారణంగా కొద్దిగా జాప్యం ఏర్పడింది.

(ఈ) రెండు పెడస్ట్రనైజేషన్ బ్రిడ్జీల నిర్మాణం లాడ్ బజార్ పునర్ – అభివృద్ధి, సర్దార్ మహాల్ పునర్ – అభివృద్ధి సిపిపి పనులు ప్రస్తుత స్థితిలో చేరివున్నాయి. పనులు పురోగతిలో ఉన్నాయి.

جناب ممتاز احمد خاں(JANAB MUMTAZ AHMED KHAN): جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر بلدیہ سے یہ کہنا چاہتا ہوں کہ چار مینار پیدل راہرو پراجیکٹ بہت اچھا پراجیکٹ ہے، لیکن وہاں پر اطراف کی سڑکوں کی توسیع کرکے parallel roads نکالنے کے بعد اس پر عمل آوری کی جانی چاہئے تھی۔ چار مینار تا فلک نما، سالار جنگ برج تا پرانی حویلی، میر کا دائرہ، بری باولی، دودھ باولی تا حسینی علم، یہ سب 1986ء کے پراجیکٹس ہیں، لیکن آج تک بھی ان سڑکوں کی توسیع مکمل نہیں کی گئی ہے۔ اگر آپ physical inspection کریں گے تو آپ کو اندازہ ہوگا کہ وہاں پر اطراف کے جو محلے ہیں جیسے بری باولی، گولی پورہ، لال دروازہ، علی آباد، مغل پورہ، سلطان شاہی، قاضی پورہ وغیرہ، ان تمام بستیوں میں تقریباً دو لاکھ سے زیادہ کی آبادی ہے۔ ان لوگوں کو چلنے کے لئے فٹ پاتھس نہیں ہیں۔ سڑکوں پر اتنی ٹرافک ہے کہ لوگ دس دس منٹ تک سڑک پار نہیں کر سکتے۔ تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ آپ پہلے ان تمام سڑکوں کی توسیع کیجئے۔ آپ سیاحوں کو راغب کرنے کے لئے لاڈ بازار اور سردار محل کو ترقی دے رہیں ہیں، یہ بہت اچھی بات ہے، لیکن آنے جانے کے جو راستے ہیں، پانچ منٹ کا راستہ بیس منٹ میں بھی طے نہیں ہو سک رہا ہے۔ جیسا کہ چار مینار کا بس اسٹانڈ ہے، آپ نے اس کو وہاں سے منتقل کر دیا ہے۔ آپ نے موتی گلی پنشن پیمنٹ آفس میں پارکنگ لاٹ بنانے کا وعدہ کیا ہے، لیکن آج تک وہ کام مکمل نہیں ہوا۔ موتی گلی میں اس کا سنگ بنیاد رکھ کر چار پانچ سال ہو چکے ہیں لیکن ابھی تک وہاں پر کام شروع نہیں ہوا ہے۔ تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ آپ اس پارکنگ لاٹ کو مکمل کیجئے۔ اطراف کی سڑکوں کی توسیع کا کام 1986ء سے آج تک مکمل نہیں ہوا۔ آپ ان سڑکوں کی توسیع کو مکمل کیجئے اور parallel roads بنائیے۔ اگر آپ physical inspection کریں گے تو وہاں پر اطراف کے لوگوں کو کتنی تکلیف ہو رہی ہے، آپ کو اس کا اندازہ ہوگا۔ جیسا کہ ہماری پارٹی کے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے موسیٰ ندی پر سالار جنگ میوزیم کے سامنے برج بنانے کا جو proposal دیا ہے، آپ جلد سے جلد اس پر عمل آوری کیجئے تا کہ وہاں پر ہاکرس کو سہولت ہو سکے۔ ہاکرس کے وہاں پر کاروبار کرنے کی وجہ سے لوگوں کو چلنے کے لئے تکلیف ہو رہی ہے۔ ہاکرس کی زندگی بھی بڑی مشکل زندگی ہے۔ ان کے سارے افراد خاندان اسی کاروبار کے اوپر زندگی گزار رہے ہیں۔ تو میری آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش ہے کہ آپ اس کام کو بھی جلد سے جلد مکمل کریں۔ ان تمام چیزوں کو کرنے کے بعد جو چار مینار پیدل راہرو پراجیکٹ ہے، وہ صحیح طریقہ سے چل سکتا ہے۔

శ్రీ కె. తారక రామారావు:– అధ్యక్షా, హైదరాబాదులో పుట్టిన, పెరిగిన ఎవరికైనా హైదరాబాదు అంటేనే చార్మినార్ అనేది ఒక గొప్ప చిహ్నంగా గొప్ప గౌరవం.

11.10
ఉ.

حقیقی حیدرآباد اور اصلی حیدرآباد جو ہے، اس کی پہچان اور اس کا نشان ہمیشہ چار مینار ہی رہے گا۔ جتنی بھی نئی اور اچھی اچھی عمارتیں بنے دو، اصلی حیدرآباد کی پہچان ہمیشہ چار مینار ہی رہے گا۔ یہ ہم سب کے لئے ناز اور فخر کی بات ہے کہ چار مینار جیسی خوبصورت عمارت ہمارے شہر میں ہے۔ اسی لئے ہم نے چار مینار پیدل راہرو پراجیکٹ کو لیا، جس میں کئی ایسے provisions ہیں جو میں آپ کے اور عوام کے علم میں لانا چاہتا ہوں۔

The provisions include restoration and redevelopment of Laad Bazar, redevelopment of Sardar Mahal, Pedestrianization bridges on Musi, Multi-level car parkings at Khilvath and also old RTC Bus station near Charminar, restoration of Badeshahi Ashurkhana, restoration of Gulzar Houz, restoration of Kali Kaman, redevelopment of Mir Alam Mandi and redevelopment of Murghi Chowk.

میں آپ کو یہ بھی بولنا چاہتا ہوں کہ چار مینار پیدل راہرو پراجیکٹ میں 5.4 کلومیٹر کی ایک آؤٹر رنگ روڈ ہے اور ساتھ ہی ساتھ 2.3 کلومیٹر کی ایک انر رنگ روڈ ہے۔ چار مینار سے گلزار حوض تک granite pavements بنانے کا کام پورا ہو چکا ہے۔ ایسے ہی چار مینار سے سردار محل تک granite pavements بنانے کا کام بھی پورا ہو چکا ہے۔ ایسے ہی لاڈ بازار میں بھی یہ کام پورا ہو چکا ہے۔ مکہ مسجد کے پاس Granite cobblestone کا کام بھی پورا ہو چکا ہے۔ Streetscaping of old city from Madina to Patthargatti، یہ کام بھی جس حد تک موجود تھا، وہاں تک مکمل ہو چکا ہے۔ ساتھ ہی ساتھ ایک duct کو مکمل کرنا تھا، وہ بھی ہم نے کر دیا۔ Construction of Central Median, اس کو سڑک کی توسیع کے بعد لینا ہے۔ اس میں HMR Project بھی ہے، میٹرو ریل کے اس کام کو بھی ساتھ لے کر چلنا ہے۔ سنٹرل لائٹنگ بھی کرنا ہے۔

This has to be taken up.

اس میں road markings کو لینا ہے اور ساتھ ہی ساتھ جو بھی structures متاثر ہوئے ہیں چاہے وہ مسجد ہو، مندر ہو، چلہ ہو یا جو بھی ہوں، وہ کل ملا کر 29 ہیں۔ ان کے بارے میں بھی آپ کے ساتھ بیٹھ کر اس کام کو مکمل کرنے کے لئے آپ کا تعاون درکار ہوگا۔ ساتھ ہی ساتھ وہاں جتنی بھی تعداد میں جو بھی چیزیں لگائی ہیں تا کہ pedestrianization پوری طرح سے مکمل ہو، وہ کام جاری ہے، وہاں پر آپ کی مدد کی ضرورت ہوگی کیونکہ وہاں پر تھوڑا political resistance بھی ہے۔ ساتھ ہی ساتھ لاڈ بازار میں موجودہ کاہل اسٹون کو تبدیل کرنے کی بھی بات ہوئی تھی۔ یہ بھی ہم لوگ committed طریقہ سے کام کر رہے ہیں۔ میں آپ کو یہ بھی بتانا چاہتا ہوں کہ ابھی سڑکوں کی توسیع کی بات ہوئی تھی۔ چار سڑکیں جو سی پی پی کے تحت ہیں، چار کمان سے آگرا ہوٹل تک سڑک کی توسیع

ہوچکی ہے، چارمینار ٹرانک پولیس اسٹیشن سے کالی کمان تک اور بی ایس این ایل via دارالعلوم ہائی اسکول مکمل ہوگیا۔ اس میں اسکول کی جانب ایک جائداد رک گئی جو ایجوکیشن ڈپارٹمنٹ کی ہے۔ ہم لوگ اس محکمہ سے بات کررہے ہیں۔ ساتھ ہی ساتھ جونٹی کا شیر سے گلو خانہ تک ہے، ہائی کورٹ نے اس کے لئے اسٹے دیا جس کی وجہ سے تھوڑی دیر ہورہی ہے۔ مکہ مسجد measuring camp سے گلو خانہ مارکٹ، وہاں پر محکمہ اقلیتی بہبود کی زمین سے ایک سڑک جارہی ہے۔ وہاں پر اس محکمہ سے بات ہورہی ہے۔ میں ایک بات آپ کو بتانا چاہتا ہوں کہ پرسوں جب اکبرالدین اویسی صاحب کے ساتھ میری میٹنگ ہوئی تھی تو اس میں چارمینار پیدل راہرو پراجیکٹ پر بھی کافی بات ہوئی۔ میں ممتاز احمد خاں صاحب سے کہنا چاہتا ہوں کہ آپ نے ابھی سڑکوں کی توسیع کی جو بات کی، ہمت پورہ سے فتح دروازہ تک، اس میں کل ملاکر 172 جائیدادیں ہیں جن کو حاصل کرنا ہے۔ اس میں ہم نے 102 جائیدادوں کو منہدم کیا ہے اور ابھی 70 باقی ہیں۔ یہ ہم لوگ دو تین مہینوں میں کرنے کی کوشش کریں گے۔

ایسے ہی آپ نے حسینی علم سے دودھ باؤلی تک کی بات کی۔ اس میں 192 جائیدادیں ہیں۔ ہم نے 83 کو منہدم کردیا ہے اور 109 باقی ہیں۔ ہم نے کل ہی اس کے لئے پیسے منظور کئے۔ تو یہ کام ہوجائے گا۔ ایسے ہی SRDP کے تحت بھی کچھ سڑکوں کو لے کر ان کی توسیع کرنے کی ہم کوشش کررہے ہیں۔ آپ نے پارکنگ لاٹ کی جو بات کی، چارمینار کے پرانے بس اسٹاپ پر ہم اس کو propose کررہے ہیں۔ وہ 4000 sq.yds. کی زمین ہے۔ Detailed Project Report بن گیا ہے۔ اس کا بھی ایک foundation ڈالنا ہے۔ اکبر صاحب نے گزارش کی تھی۔ میں خود وہاں پرانے شہر میں آؤں گا، سنگ بنیاد رکھوں گا اور ہم اس کام کو آگے لے جائیں گے۔ ساتھ ہی ساتھ جی ایچ ایم سی نے اس سال 75 کروڑ روپے سی پی پی کے لئے الاٹ کئے ہیں۔ ایسے ہی ایچ ایم ڈی اے کی جانب سے بھی 25 کروڑ روپے الاٹ کئے گئے ہیں۔ کل ملاکر ہم نے 100 کروڑ روپے کا انتظام کرلیا ہے۔ اگر پچاس یا ساٹھ کروڑ روپے کی اور بھی ضرورت پڑے تو ایچ ایم ڈی اے دینے کے لئے تیار ہے۔ اس کا میں خود اس ایوان میں وعدہ کرتا ہوں۔ سی پی پی ہمارے لئے ایک بہت ہی شاندار پراجیکٹ ہوگا۔ میں وعدہ کرتا ہوں کہ میں اس کو personally supervise کروں گا۔ آئندہ چھ مہینوں میں میں خود وہاں کا دورہ کروں گا۔ یہاں ہمارے اسپیشل چیف سکریٹری اروند کمار صاحب بھی ہیں۔ میں ان سے بھی کہوں گا۔ جتنے بھی کام ابھی باقی ہیں، ہم ان کو بھی پوری طرح سے مکمل کرنے کی پوری کوشش کریں گے۔ میں personally ذمہ داری لوں گا اور چھ مہینہ میں ایک اچھا نتیجہ سامنے آئے گا۔ ہمارے حقیقی حیدرآباد کی جو اصلی پہچان ہے اور اس کا جو اصلی نشان ہے یعنی چارمینار، اس کو شاندار بناکر ایک تحفہ کے طور پر آپ کو، پورے حیدرآبادیوں کو اور جو بیرونی سیاح آتے ہیں، ان کو بھی دینے کی کوشش کریں گے۔ آخر میں میں یہ بھی کہوں گا کہ ہمارا منشا اور ہماری خواہش یہ ہے کہ حیدرآباد کو World Heritage Status کا درجہ ملے۔ اگر یونیسکو سے وہ درجہ چاہئے تو چارمینار جو ہمارا ایک شاندار heritage ہے، اس کو اگر ہم برقرار نہ رکھیں اور مزید شاندار نہ بنائیں تو وہ ممکن نہیں ہے۔ تو اسی لئے ہم پوری طرح سے committed ہیں۔ ہم نے سو کروڑ روپے کا تو انتظام کرلیا ہے۔ اگر پچاس یا ساٹھ کروڑ روپے اور بھی چاہئے تو ہم ضرور دینے کے لئے تیار ہیں۔ یہ کہتے ہوئے میں آپ سب سے رخصت لیتا ہوں۔ شکریہ۔

جناب ممتاز احمد خاں(JANAB MUMTAZ AHMED KHAN): ایک اور روڈ کے بارے میں آپ نے نہیں بتایا صاحب۔

جناب کے۔ تارک راما راؤ(JANAB K.TARAKA RAMA RAO): ہمارے چیف سٹی پلانر دیویندر ریڈی صاحب یہیں پر ہیں۔ ہم نے 150 کروڑ روپے ایچ ایم ڈی اے کے ذریعہ پرانے شہر میں سڑکوں کی توسیع کے لئے ڈپازٹ کئے ہیں۔ آپ اس سے فائدہ اٹھائیں۔ وہاں پر ٹی ڈی آر اور اس کو ملاکر ہم کام کریں گے۔ میں بلعلہ صاحب سے گزارش کرتا ہوں کہ آپ اس کے بارے میں اپنے ممبرس کو گائیڈ کیجئے اور سی پی پی کے بارے میں بات کیجئے۔ آپ نے جس سڑک کے بارے میں کہا، وہ میٹرو ریل کی روٹ میں آرہی ہے۔ ابھی جیسا کہ میں نے کہا کہ ہم نے میٹرو ریل کے لئے سو کروڑ روپے الگ سے دئے ہیں، تو وہ ضرور اس میں آجائے گا، آپ بے فکر رہئے۔

మిస్టర్ స్పీకర్ :- దయచేసి వినండి. పది ప్రశ్నలకు గాను, నాలుగు ప్రశ్నలు మాత్రమే పూర్తి చేసుకోగలిగాము, ఇంకా ఆరు ప్రశ్నలు ఉన్నాయి. దయచేసి సభ్యులు దీనిని గ్రహించి సహకరించవలసిందిగా మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రంలో పాల ఉత్పత్తి

ప్రశ్న నెం.1176(25)

సర్వశ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి, గుర్కజైపాల్ యాదవ్, నల్లమోతు భాస్కర్ రావు, ఎం.ఎల్.ఏ.లు:– గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి & మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న పాల పరిమాణం ఎంత ;

(ఆ) రాష్ట్రంలోని ప్రజలకు సరాసరిన అవసరమైన రోజువారీ పాల ఆవశ్యకత ఎంత ;

(ఇ) రాష్ట్రంలో పాడి పరిశ్రమను అభివృద్ధిపరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ;

(ఈ) పాల ఉత్పత్తిని మరింతగా పెంచడానికి పాడి రైతులకు ఏదేని ప్రోత్సాహకాలను ఇవ్వడమవుతున్నదా; అయితే, ఆ వివరాలేమిటి ;

(ఉ) విజయ డెయిరీ విస్తరణ కోసం తీసుకుంటున్న చర్యలేమిటి ;

(ఊ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి & మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్):- (అ) మార్చి నుండి జూలై నెల వరకు గల గడ్డుకాలంలో తెలంగాణ రాష్ట్రంలో పాల ఉత్పత్తుల ప్రస్తుత పరిమాణం రోజుకి 56.51 లక్షల లీటర్లు (ఒక్కరికి రోజులో 145.15 గ్రాములు). ఆగష్టు నుండి ఫిబ్రవరి నెల వరకు ఫ్లష్ సీజన్‌లో రోజుకి పాల ఉత్పత్తి 90.00 లక్షల లీటర్లు. (ఒక్కరికి రోజులో 231.17 గ్రాములు)

(ఆ) భారత వైద్య పరిశోధన మండలి సిఫారసు చేసిన పాల వినియోగం రోజులో ఒక్కరికి 300 గ్రాములు. ఆ విధంగా, 4.01 కోట్ల జనాభాకి తెలంగాణ రాష్ట్రంలో మొత్తం పాల ఆవశ్యకత రోజుకి 116.69 లక్షల లీటర్లు.

(ఇ) ఎస్‌సి/ఎస్‌టి పాడి రైతులకు 75 శాతం సబ్సిడీపై విజయ డెయిరీ, కరీంనగర్, ముల్కనూర్, నార్మూల్ వంటి నాలుగు సహకార డెయిరీలకు చెందిన 2.13 లక్షల మంది సభ్యులకు పాడి పశువుల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇప్పటివరకు, 58992 పాడి పశువులను పంపిణీ చేయడమయింది. దళిత బంధు పథకం, ఎస్‌సి అభివృద్ధి ఉప-ప్రణాళిక, ఎస్ఇఆర్‌పి సంస్థల క్రింద పాడి పశువులను కూడా పంపిణీ చేయడమయింది. ప్రభుత్వం ఆరోగ్య కవరేజీ, కృత్రిమ గర్భధారణ, పశుగ్రాస అభివృద్ధి, పశుగణ బీమాలను కూడా ప్రభుత్వం సమకూర్చింది. పాడి రైతుల బ్యాంక్ ఖాతాలలోకి నేరుగా పాల బిల్లుల చెల్లింపు నిమిత్తం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్ (డిబిటి)ని ప్రోత్సహించడం జరుగుతున్నది. విజయ పాల మిత్ర పేరుతో పాల ఉత్పత్తిదారులు, గ్రామ పాల సేకరణ కేంద్రాలకు ఒక మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించడమయింది. దీనివల్ల గ్రామ స్థాయిలో పాల సమాచార మాన్యువల్ డేటా ఎంట్రీని నివారించి, బిఎంసియులకు పాలను సరఫరా చేసే రైతులకు వాస్తవ నిధుల బదిలీకి తోడ్పడుతుంది.

(ఈ) అవునండీ. నాలుగు సహకార డెయిరీలకు పాలను పోసే పాడి రైతులకు లీటరుకి రూ.4/-ల నగదు ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం అందిస్తున్నది. విజయ డెయిరీకి (టిఎస్‌డిడిసిఎఫ్) పాలను పోసే పాడి రైతులకు మొదట్లో 01-11-2014 నుండి లీటరు ఒక్కింటికి రూ.4/-ల నగదు ప్రోత్సాహక పథకాన్ని అందించడానికి ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది. తదనంతరం దీనిని ఇతర సహకార డెయిరీ అయిన నల్గొండ-రంగారెడ్డి పరస్పర సహాయ సహకార యూనియన్ లిమిటెడ్, కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్, ముల్కనూర్ మహిళా సహకార డెయిరీకి విస్తరించడం జరిగింది. ఈ పథకం ద్వారా 3.17 లక్షల మంది పాడి రైతులు ప్రయోజనం పొందారు.

(ఉ & ఊ) అవునండీ. రూ.246.4 కోట్ల ఖర్చుతో ఎన్‌డిడిబి సహాయంతో డిఐడిఎఫ్ పథకం క్రింద రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, రావిర్యాల గ్రామంలోని ఇమారత్ కంచి వద్ద రోజుకు యుహెచ్‌టి 02 ఎల్‌ఎల్‌పిడి, 01 ఎల్‌ఎల్‌పిడి ఐస్‌క్రీమ్, 05 ఎల్‌ఎల్‌పిడి ప్రాసెసింగ్ ప్లాంట్ సామర్థ్యంతో అంటే రోజుకు 5.0 లక్షల లీటర్లు (రోజుకు 8 లక్షల లీటర్లకు విస్తరించవచ్చు) గ్రీన్ ఫీల్డ్ మెగా డెయిరీ ప్లాంట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. ఈ ప్రాజెక్టు పురోగతిలో వుంది. ఇది 2023, ఆగష్టు నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి :- అధ్యక్షా, ఉదయం లేస్తూనే పాలు, చాయ, పెరుగు లేనిదే మనిషియొక్క జీవనమే లేదు. అయితే ఈ కార్యక్రమంలో గౌరవ మంత్రివర్యులు చాలా విషయాలు చెప్పారు. కానీ, ఈరోజు మనకు కావాల్సినటువంటి పాల ఉత్పత్తి సరిపోయేంత రావడం లేదు, తక్కువ ఉత్పత్తి ఉన్నట్లుగా మంత్రి గారు సమాధానంలోనే చెప్పారు.

11.20 ఉ. గతంలో ఏ ఊరికి వెళ్ళినా కానీ ఆవులు, బర్రెలు పుష్కలంగా ఉండేవి. ప్రజలకు సరిపడా పాల ఉత్పత్తి గ్రామాలలో ఉండి, సర్‌ప్లస్ పాలు పట్టణాలకు వచ్చేవి. దురదృష్టం ఏమిటంటే ఈ మధ్య కాలంలో గ్రామీణ

ప్రాంతంలో వ్యవసాయం.. గతంలో పాడిపంట అని ఉండేది. ఇప్పుడు పాడి ఉత్పత్తి అనేది పూర్తిగా తగ్గిపోయింది. నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని ఏమి కోరుతున్నానంటే, చాలా మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేవని ప్రభుత్వాలను నిందించడం మనం చూస్తున్నాము. కానీ నిరుద్యోగుల ఉపాధి కల్పనకు ప్రోత్సాహకాలను ఇవ్వడానికి ప్రభుత్వమేమైనా ప్రత్యేక కార్యాచరణను రూపొందించారా? ఒక్క బర్రె, రెండు బర్రెలు పెట్టుకుంటే సరిపోదు. కొంత పెద్దమొత్తంలో పెట్టుకుంటేనే వయబుల్‌గా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం అలాంటి చర్యలేమైనా తీసుకుంటుందా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో వడ్లు పండిన తరువాత కోసిన గడ్డిని రైతులు అమ్ముకుంటే బర్రెలు, ఆవులు ఉన్నవాళ్ళు ఆ గడ్డిని కొనుక్కునేవారు. దురదృష్టవశాత్తూ ఈ మధ్య దానికి డిమాండు లేకపోవడం వల్ల ఆ గడ్డినంతా కాలబెడుతున్నారు. దానివల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉన్నది. కాబట్టి పాడి ఉత్పత్తి పెరిగితే .. బర్రెల, ఆవుల సంఖ్య పెరిగితే ఈరోజు గడ్డిని కూడా వాడుకునే అవకాశం ఉంటుంది. ఆ దిశగా ఆలోచన చేయమని కోరుతున్నాను. ఈమధ్యకాలంలో మన రాష్ట్రంలో డిమాండ్‌కు సరిపడా పాలను అందించడంలో విజయ డెయిరీ కొంత క్రియాశీలక పాత్రను వహిస్తుంది. ముల్కనూరు, కరీంనగర్ డెయిరీ లాంటి వాటితోపాటూ అనేక ప్రైవేటు డెయిరీలు ఉన్నాయి. ఈ ప్రైవేటు డెయిరీల మీద ప్రభుత్వ నియంత్రణ ఉందా? ఆ ప్రైవేటు డెయిరీలు ఏ రకమైన పాలను సప్లై చేస్తున్నారనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణ ఏదైనా ఉన్నదా? చాలా వరకు ప్రైవేటు డెయిరీలలో కెమికల్స్‌ని కలిపి నాసిరకమైన పాలను సరఫరా చేస్తున్నట్టుగా మా దృష్టికి వచ్చింది. దానివల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది కాబట్టి దానిపై కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను. అదేకాకుండా కొన్ని జిల్లాలలో పాల డెయిరీలు లేవు. ఉదాహరణకి మా వరంగల్ జిల్లా. అలా పాల డెయిరీలు లేని దగ్గర కొత్త డెయిరీలను కోఆపరేటివ్ సొసైటీల ద్వారా ఏర్పాటు చేసి రైతులను అందులో భాగస్వాములను చేస్తే బాగుంటుంది. దానిమీద కూడా ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను.

అంతేకాకుండా ఎస్.సి, ఎస్.టి వర్గాలు పాడిని కొనడానికి వారికి 75% మినహాయింపు ఇస్తున్నారు. వారు డిడిలు కట్టిన కొన్ని అప్లికేషన్లు పెండింగులో ఉన్నట్టుగా మాదృష్టికి వచ్చింది. ఆ అప్లికేషన్లను ఎప్పటిలోగా పూర్తిచేస్తారని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల స్కీము పెట్టి చాలా మంది యాదవ సోదరులకు ఉపాధి కల్పించింది .. గతంలో హైదాబాదులాంటి పట్టణంలో ఇళ్ళలోనే చాలా మంది యాదవ సోదరులు.. మంత్రి మల్లారెడ్డిగారు కూడా ఆయన మాటల్లో చెప్పారు, ఇళ్ళలోనే పాలను ఉత్పత్తి చేసి అమ్మేదని., అలాంటివన్నీ ఈరోజు కనుమరుగైపోతున్నాయి. కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఒక స్పెషల్ ఇన్సెంటివ్ ప్రోగ్రాంని పెట్టి పాడి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. పాలు, పెరుగు లేకపోతే మన జీవనమే లేదు కాబట్టి మేలైన పాలను సరఫరా చేసే విధంగా దృష్టిసారించాలి. మనం త్రాగేపాలు నాసిరకమైనవి కాకుండా క్వాలిటీ మిల్క్ ఇచ్చే విధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.జైపాల్ యాదవ్:– అధ్యక్షా. పాడి పరిశ్రమ చాలా ముఖ్యమైన పరిశ్రమ.

మిస్టర్ స్పీకర్:– మీరు క్వశ్చన్ అడగండి. సమయం లేదు.

శ్రీ జి.జైపాల్ యాదవ్:– అధ్యక్షా, ఈరోజు నేను ఫస్ట్ టైం మాట్లాడుతున్నాను. ఇది చాలా ముఖ్యమైన అంశం. నాలుగుకోట్ల ప్రజానీకానికి సంబంధించిన విషయం ఇది. నేను క్వశ్చనే మాట్లాడుతున్నాను సార్. పాడి అనేది వ్యవసాయానికి అనుబంధ పరిశ్రమ. వ్యవసాయానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతైతే ప్రాధాన్యతను ఇస్తున్నారో పాడి పరిశ్రమకు కూడా అంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. పాడిరైతులకు సబ్సిడీలు, రాయితీలు, ఇన్సెంటివ్స్

లాంటి ఇతరత్రా సదుపాయాలను ఇవ్వవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. దీనివల్ల దాదాపు 3,17,000 మంది పాడి ఉత్పత్తిదారులు లాభపడే అవకాశం ఉంది. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా నడిపిస్తున్న డెయిరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, దానితోపాటూ సహకార డెయిరీలు: నల్గొండ, రంగారెడ్డి, కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల కమిటీ లిమిటెడ్, ముల్కనూర్ సహకార డెయిరీల వల్ల పాడి ఉత్పత్తిదారులు లబ్ధి పొందుతున్నారు. అయితే నేను కోరేది ఏమిటంటే 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు లీటరుకి ఇచ్చే రేటు మాత్రమే కాకుండా పాడి ఉత్పత్తిదారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఆ రేటుకు అదనంగా నాలుగు రూపాయల ఇన్సెంటివ్‌ను ప్రకటించారు. అధ్యక్షా, మీరప్పుడు అగ్రికల్చర్ అండ్ యానిమల్ హజ్బెండరీ మినిస్టరుగా ఉన్నారు. మీరు మొదట నా నియోజకవర్గంలోనే కాకరాజగూడెం అనే గ్రామంలో స్టేట్ ప్రోగ్రాంని ప్రారంభించడం జరిగింది. తమరే వచ్చి అక్కడ ప్రారంభించి, నాలుగు రూపాయల ఇన్సెంటివ్‌ని కూడా ప్రకటించారు. అప్పటి నుంచి నాలుగురూపాయల ఇన్సెంటివ్‌ను పాడి ఉత్పత్తిదారులకు ఇవ్వడం జరుగుతుంది. ఈ మధ్య కాలంలో ఈ నాలుగురూపాయల ఇన్సెంటివ్ రావడంలేదని పాల ఉత్పత్తిదారులు ఆందోళనకు గురవుతున్నారు. నా కల్వకుర్తి నియోజకవర్గంలో కడ్తాల్, కల్వకుర్తి ప్రాంతాలలో రెండు మిల్క్ చిల్లింగ్ సెంటర్లు ఉన్నాయి. ఒక్కొక్క మిల్క్ చిల్లింగ్ సెంటర్లో 30,000 లీటర్ల పాలు ప్రొక్యూర్ చేయడం జరుగుతుంది. అక్కడ ప్రతిరోజూ ఈ నాలుగు రూపాయల ఇన్సెంటివ్ గురించి పాడి రైతులు అడుగుతున్నారు. దీని గురించి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని వెంటనే ఇన్సెంటివ్‌ని విడుదల చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా పాడి కొరకు పశువులను కొనుగోలు చేయడానికి ఎస్.సి., ఎస్.టి వర్గాలకు 75 శాతం, బి.సి మరియు ఇతర వర్గాలకు 50 శాతం సబ్సిడీని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. అయితే వాటి కొనుగోలుకై డిడిలు కట్టినవారికి ఇంకా పాడిపశువులను సరఫరా చేయలేదు. అలాగే ఒకవేళ పశువులు చనిపోతే వాటికి ఇన్స్యూరెన్సు కవరేజ్‌ను కూడా ఇస్తున్నారు, అయితే దీనికి బ్యాంకు లింకేజ్ ఉంది కాబట్టి, బ్యాంకర్లు కొన్ని కొర్రీలు పెట్టడం వల్ల ఆ యూనిట్లకు ఇన్స్యూరెన్సు కవరేజ్ రావడంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఇన్స్యూరెన్సును బ్యాంకర్లతో లింకేజి లేకుండా నేరుగా ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటే ఎస్.సి, ఎస్.టి, బి.సి మరియు ఇతర వర్గాలు కూడా లాభపడే అవకాశం ఉంది.

అదే విధంగా గ్రీన్ ఫీల్డ్ మెగా ప్రాజెక్ట్ అని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, రావిర్యాల గ్రామంలో సుమారు రూ.246 కోట్లతో ఎన్.డి.డి.బి(నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్) సహకారంతో డి.ఐ.డి.ఎఫ్ (డెయిరీ ప్రాసెసింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్) ద్వారా ఈ బోర్డుకు మంత్రిగారు శంకుస్థాపన చేయడం జరిగింది. శంకుస్థాపన చేసి కూడా మూడు సంవత్సరాలు అయింది అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలకు ఆ బోర్డ్ సెంటరుగా ఉంటుంది. ఇప్పుడు అవుటర్ రింగ్ రోడ్డు కూడా వేశారు కాబట్టి దీనిని ఎప్పుడు పూర్తి చేసి రైతాంగానికి అందుబాటులోకి తీసుకువస్తారు? దీనిద్వారా ఉత్పత్తులు ప్రారంభించి రైతులకు సరఫరా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఆ విధంగా మన అవసరాలకు తగినట్టు, ఇప్పుడే గౌరవ సభ్యులు వెంకట రమణారెడ్డిగారు చెప్పారు. హైద్రాబాదులో కూడా చాలా మంది ఈ డెయిరీ ఫాంల మీద జీవనం కొనసాగిస్తున్నారు. హైద్రాబాదులో డెయిరీ ఫాంలు ఉన్న రైతాంగానికి కూడా పాల ఉత్పత్తులను అందించడానికి ఏర్పాట్లు కల్పిస్తే హైద్రాబాదుతోపాటూ రంగారెడ్డి చుట్టుప్రక్కల గ్రామాల్లో ఉన్న రైతులకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి గతంలో మన ప్రభుత్వం పాల ఉత్పత్తిదారులకు ఇచ్చే రాయితీలు, సబ్సిడీలు.. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఏవిధంగా అయితే రైతుబంధు లాంటి పథకాలను ఇస్తుందో, పాడి ఉత్పత్తిదారులకు కూడా సబ్సిడీలు, రాయితీలు

అందజేసి వారిని ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. భాస్కర్ రావు:- ధన్యవాదాలు అధ్యక్షా. విజయా డెయిరీలను బాగా విస్తరించి అభివృద్ధి చేయాలనే ఆలోచనలో మంత్రిగారు ఉన్నారు. అయితే మా నాగార్జునసాగర్‌లో ఉన్న మిర్యాలగూడ నియోజకవర్గంలోని నల్గొండ, రంగారెడ్డి డెయిరీలో పాల ఉత్పత్తి రోజురోజుకూ తగ్గిపోయి ఆ డెయిరీ మూతపడే పరిస్థితికి వచ్చింది. దయచేసి ఆ డెయిరీ స్థానంలో ఈ విజయా డెయిరీని మా దగ్గర విస్తరించడానికి ఏమైనా అవకాశం ఉందా? మీరు అక్కడ డెయిరీ పెడతారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అక్కడ రంగారెడ్డి జిల్లా వాళ్ళు ఏర్పాటు చేసిన యూనిట్ ఇప్పటికే మూతపడింది. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకుని, ఎందుకంటే మా పాడి రైతులు కూడా.. ఒక 20 లీటర్లు సేకరణ చేస్తామంటే ఇవ్వడానికి మా రైతులు సిద్ధంగా ఉన్నారు. వీలైతే విజయా డెయిరీని అక్కడ విస్తరించవలసిందిగా కోరుతున్నాను. రెండవది, చేపల పంపిణీ విషయంలో మా నల్గొండ జిల్లాలో ప్రైవేటు ఆర్గనైజేషన్ వాళ్ళ పెత్తనమే కొనసాగుతుంది. ప్రైవేటు ఆర్గనైజేషన్లను పూర్తిగా రద్దుచేయడానికి అవకాశం ఉంటే ఆ విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

11.30 ఉ. **శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డిగారు, శ్రీ జైపాల్ యాదవ్‌గారు, శ్రీ ఎస్. భాస్కర్‌రావు గారు మాట్లాడుతూ కొన్ని అంశాలను లేవనెత్తడం జరిగింది. ఈరోజు దేశం అంతా పాడి, పంట అనే అంశాల గురించి ఎక్కువగా చర్చించుకోవడం జరుగుతున్నది. పాడిపంట ద్వారా రైతాంగానికి అన్ని రకాలుగా మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నది. 2014 కంటే ముందు రైతాంగం నీళ్ల లేక, కరెంటు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో, పాడి మీద రైతాంగం ఆధారపడడం జరిగింది. 2014కి ముందు మన విజయా డెయిరీని మూసివేసే పరిస్థితులు ఉన్నాయి. కాని గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రోత్సాహం కారణంగా ఈరోజు కేవలం విజయ డెయిరీనే కాదు, మదర్ డెయిరీ, కరీంనగర్ డెయిరీ కావచ్చు లేదా ముల్కనూర్ డెయిరీ కావచ్చు, చాలా బ్రహ్మాండంగా పురోగమిస్తున్న విషయం ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం ఆ పద్ధతిలోనే ముందుకుపోతుందని తెలియజేస్తూ, రెండవది మిల్చ్ యానిమల్స్ విషయంలో సభ్యులు అడిగారు. డి.డి.లు కట్టినటువంటి వారికి రెండు నెలల్లో వెంటనే ఇవ్వగలమని సభ్యులకు తెలియజేస్తున్నాను. సభ్యులు శ్రీ భాస్కరరావు గారు వారి నల్గొండ ప్రాంతంలో డెయిరీకి సంబంధించిన కొంత ఇబ్బంది ఉందని చెప్పారు. తప్పకుండా మేము ప్రత్యామ్నాయంగా ప్లాన్‌చేసి, తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ వెంకటరమణా రెడ్డిగారు మాట్లాడుతూ, ప్రైవేట్ డెయిరీ వాళ్లు కల్తీపాలు అమ్మడం గురించి చెప్పారు. నేను ఇప్పుడే ఆరోగ్యశాఖ మంత్రిగారితో చర్చించాను. మేము జాయింట్‌గా ఒక సమావేశం ఏర్పాటుచేసుకుని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డెయిరీల్లో పాల కల్తీ గురించి చర్యలు తీసుకుని, ఉక్కుపాదంతో, కఠినంగా అణచివేస్తామని నేనీ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాను.

సభ్యులు శ్రీ జైపాల్ యాదవ్‌గారు నాలుగు రూపాయల ఇన్సెంటివ్ విషయం చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు మన పాడి రైతులను ఆదుకోవాలనే పెద్ద మనసుతో అంగీకారం తెలపడమే కాదు, ఇప్పటివరకు రూ.365 కోట్ల రూపాయలను ఈ నాలుగు రూపాయల ఇన్సెంటివ్ క్రింద ఖర్చుపెట్టడం జరిగింది. ఎందుకంటే పాల రైతులను ప్రోత్సహించాలనే సంకల్పంతో నిన్ననే ఆర్థిక శాఖామాత్యులతో కూడా ఒక సమావేశం జరిగింది. ఏవైతే బకాయిలు ఉంటే వాటి కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే మెగా డెయిరీ గురించి, దానికి గత సంవత్సరమే ఫౌండేషన్ వేయడం

జరిగింది. ఈ ఆగస్టు నెలలో దీనిని పూర్తిచేయబోతున్నాము. పాడి రైతులను పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఇంకా వివరాలు కావాలంటే గౌరవ శాసన సభ్యులతో కూర్చుని, చర్చించి, రాయితీలు, సబ్సిడీల విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలియజేసుకుంటున్నాను.

రాబోయే కాలంలో ఒక లక్ష నుండి పది లక్షల వరకు సబ్సిడీలు ఇచ్చి, పాడి రైతులను ఎంకరేజ్ చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదని, తప్పకుండా రాష్ట్రంలో ఉన్న పాడి రైతులకు ఆర్థికంగా వెసులుబాటు కలిగే విధంగా ఒక వైపున మెడిసిన్ కావచ్చు, పశుగ్రాసం కావచ్చు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మొన్న దేశవ్యాప్తంగా లంపీ వ్యాధి వచ్చింది. ఆ విషయంలో కూడా మేము ముందు జాగ్రత్త పడి 18 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. కాబట్టి తప్పకుండా పాడి రైతులను రాష్ట్రవ్యాప్తంగా ఆదుకోవడానికి ఔట్‌లెట్లను పెంచడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నాము. రాబోయే కాలంలో ఇంకా చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికే ఐదు ప్రశ్నలే పూర్తయినాయి. ఇంకా ఐదు ఉన్నాయి. ఇలా అయితే రాత్రి అందరం దుప్పట్లు తెచ్చుకోవాలి. అప్పటివరకు డిమాండ్స్ మీద చర్చ జరుగుతుంది. ఈరోజు మన సహచరులు, జనగామ ఎమ్మెల్యే శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి గారి జన్మదినం కాబట్టి మనందరి తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియపరుస్తా ఉన్నాను. Here after only single supplimentary. దయచేసి సహకరించండి.

హైదరాబాదు నగరంలో నీరా కేఫ్

ప్రశ్న నెం. 1204(26)

సర్వశ్రీ తోల్కంటి ప్రకాష్ గౌడ్, ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి, బాలకిషన్ రసమయి, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) నీరా పానీయాన్ని ప్రోత్సహించడానికి హైదరాబాద్ నగరంలో నీరా కేఫ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) రాష్ట్రంలో కల్లు గీత కార్మికుల సంక్షేమం నిమిత్తం తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఈ) కల్లుగీత కార్మికులకు మల్టీ ట్రీ క్లైంబింగ్ డివైజ్‌లను అందించే ఏదేని ప్రతిపాదన ఉందా;

(ఉ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్):- (అ) అవునండీ.

(ఆ) 1. గౌడ కులస్తుల సాంప్రదాయక జీవనోపాధిని పెంపొందించడానికి, ఉపాధి అవకాశాలను కల్పించి, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి, నీరాను ఆరోగ్య పానీయంగా ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం నీరా పాలసీని రూపొందించింది. ఈ విధానంలో భాగంగా ఆల్కాహాలు లేని నీరాను, దాని ఉప ఉత్పత్తిని ప్రాసెసింగ్ చేసి, అమ్మడానికి హైదరాబాద్ నగరంలో నీరా కేఫ్‌ను నిర్మించడం జరుగుతున్నది.

2. ప్రభుత్వం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో నీరా కేఫ్, ఫుడ్ కోర్టు, ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణం నిమిత్తం రూ.12.20 కోట్లను మంజూరు చేసింది. నీరా కేఫ్ నిర్మాణం అతి త్వరలోనే పూర్తయి, దానిని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుంది.

(ఇ) కల్లు గీత కార్మికుల సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకుంది.

(1) 50 సంవత్సరాల వయసు పైబడిన కల్లుగీత కార్మికులకు ఆసరా పింఛన్లను మంజూరు చేసి, చెల్లించడం జరుగుతున్నది.

(2) తమ వృత్తిలో భాగంగా కల్లుగీత కార్మికుడు ప్రమాదవశాత్తు చెట్టునుండి పడి, మరణిస్తే ఇచ్చే రూ.2.00 లక్షలు లేదా శాశ్వత అంగవైకల్యానికి గురి అయితే ఇచ్చే రూ.50,000 ఎక్స్‌గ్రేషియాను రూ.5.00 లక్షలకు పెంచింది.

(3) 2.6.2014 నుండి ఎక్స్‌గ్రేషియా నిమిత్తం 4982 కుటుంబాలకు రూ.53.50 కోట్లను విడుదల చేయడమయింది.

(4) కల్లుగీత అద్దెలను రద్దు చేయడమయింది. ఫలితంగా టిసిఎస్, టిఎఫ్‌టి సభ్యులు ప్రతి సంవత్సరం రూ.16.00 కోట్ల మేరకు లబ్ధి పొందుతున్నారు.

వైన్ షాపుల్లో వారికి 15 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. వారి సంక్షేమం కొరకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

(5) రూ.7.98 కోట్ల మేరకు వున్న కల్లుగీత అద్దె బకాయిలను ప్రభుత్వం మాఫీ చేసింది.

(6) పాత బకాయిలను రద్దు చేయడమే కాకుండా, కల్లు దుకాణాల లైసెన్సు పునరుద్ధరణ కాలాన్ని 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పెంచడమయింది.

(7) హైదరాబాద్‌లోని టిఎస్ కల్లుగీత సహకార ఆర్థిక సంస్థ, జూన్ 2,2014 నుండి 3430 మంది లబ్ధిదారులకు వర్తించేలా రూ.18.79 కోట్ల మొత్తాన్ని కల్లుగీత సహకార సంఘాలకు విడుదల చేసింది.

(8) వృత్తిలో ఉంటూ మరణించిన కల్లుగీత కార్మికుల కుటుంబాలకు అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలు, ఇతర వ్యయాల నిమిత్తం రూ.15 వేలను, వృత్తిలో కొనసాగుతూ గాయపడిన కల్లుగీత కార్మికులకు వైద్య సహాయంగా రూ.15 వేలను సంస్థ మంజూరు చేస్తున్నది. ఇప్పటివరకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 114 కల్లుగీత కార్మికుల కుటుంబాలకు రూ25.5 లక్షలను, గాయపడిన 399 కల్లుగీత కార్మికులకు రూ.59.85 లక్షలను విడుదల చేయడమయింది.

(ఈ) లేదండీ.

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, భారతదేశంలో ఎక్కడా లేనటువంటి అతిపెద్ద నీరాకేఫ్ హైదరాబాద్ నగరంలో, నెక్లెస్ రోడ్‌లో ఏర్పాటుచేయడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రజలకు ఆరోగ్యకరమైన పానీయాన్ని అందించాలనే సంకల్పం మరియు గీతకార్మికులకు ఉపాధి, కోట్లాది మంది ప్రజలకు ఆరోగ్యం దృష్టిలో పెట్టకుని, నీరా పాలసీని తీసుకు రావడం జరిగింది. ఈ పాలసీలో కేవలం గౌడ కులస్తులే దీన్ని అమ్మాలని ప్రత్యేకమైన జీ.ఓ.ను తీసుకువచ్చి, దీనిని ఏర్పాటుచేయడం జరిగింది. ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానం అమలులో ఉంది. తమిళనాడులో కొబ్బరి చెట్లనుండి తీస్తారు. కేరళలో కూడా కొబ్బరి చెట్లనుండి తీస్తారు. కోకోనట్ బోర్డు ఏర్పాటుచేసి, నీరాగాని, కల్లుగాని కొబ్బరి చెట్ల ద్వారా తీస్తారు. మన దగ్గర తాటి, ఈత చెట్ల ద్వారా తీస్తారు. ఈ నీరా కేఫ్ నిర్మాణం కొరకు దాదాపు రూ.12 కోట్లతో, ఏర్పాటు చేశాము. మునుపల్లి, సర్వేల్, నందనం ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తున్నాము.

అధ్యక్షా, కల్లుగీత కార్మికులు చెట్లు ఎక్కడానికి అవసరమైన పరికరాల కొరకు పరిశోధన జరుగుతున్నది. ఇతర రాష్ట్రాలకు స్టడీ టూర్స్‌కి పంపి, అధ్యయనం చేయిస్తున్నాము. చెట్టు ఎక్కడానికి అవసరమైన పరికరాన్ని అమర్చడానికి ఇద్దరు వ్యక్తులు కావలసి ఉంటుంది. అది కార్మికులకు భారంగా కూడా ఉంటుంది. వివిధ ఐఐటి సంస్థలకు ఈ విషయమై నేను లెటర్ రాయడం జరిగింది. త్వరలోనే పరిశోధన పూర్తయి, అవసరమైన పరికరాలు అందుబాటులోకి రాగలవని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ టి. ప్రకాష్‌గౌడ్:– అధ్యక్షా, తెలంగాణ రాకముందు మా గౌడ సోదరులకు ఎంత ఇబ్బంది ఉండేదో మనందరికి తెలుసు. తెలంగాణ వచ్చిన తరువాత మన ముఖ్యమంత్రిగారు

పెద్ద మనసుతో కల్లు దుకాణాలకి లైసెన్సులు ఇచ్చి, మా గౌడ సోదరులకి ఎంతో ఆనందాన్ని కలిగించారు. ఆనాడు చెట్టు ఎక్కిన వారిమీద కేసులు పెట్టి, జైళ్లలో పెట్టి, అనేక ఇబ్బందులకు గురి చేశారు. కాని మన ముఖ్యమంత్రిగారు ఒకటే ఆలోచించి మా గౌడసోదరులు ఆనందంగా బతకాలని చెప్పి ఈ తొమ్మిది సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు మా గౌడసోదరుల కొరకు చేశారు.

మిస్టర్ స్పీకర్:– మీరు క్వశ్చన్ అడగండి.

శ్రీ టి. ప్రకాష్ గౌడ్:– అధ్యక్షా, ఈరోజు మా గౌడ సోదరులు పిల్లల్ని బాగా చదివించుకుంటూ, ఎంతో సంతోషంగా ఉన్నారు. ప్రభుత్వం నీరా పాలసీ తీసుకువచ్చింది. దాన్ని ఎప్పటి నుండి అమలు చేస్తారు. మరొకటి మా గీతకార్మికులు చెట్టు ఎక్కాలంటే వయసు కారణంగా ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అందు కొరకు మిషన్లు ఇస్తామని చెప్పారు. లిక్కర్ షాపుల్లో మాకు 15 శాతం రిజర్వేషన్ కల్పించారు గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో దాదాపు 393 షాపులు మాకు రావడం జరిగింది. దాని మూలంగా నేడు నాలుగైదు వేల కుటుంబాలు ఎంతో సంతోషంగా బతుకుతున్నాయి.

11.40 ఉ. ముఖ్యమంత్రిగారు మాకు ఏమి చేశారనే విషయాలన్నీ మేము చెప్పుకోవాలి. ఇంత మంచి కార్యక్రమం గురించి మేము చెప్పుకోకపోతే ప్రజలందరు మీరు ఏమి చెప్పారని మమ్మల్ని ప్రశ్నిస్తారు. మేమందరం ఒకటే కోరుతున్నాము. రాబోయే రోజుల్లో 15శాతం ఉన్న దానిని ఇంకా ఏమైనా పెంచే ఆలోచన ఉందా అని అడుగుతున్నాను. చెట్టుమీద నుంచి పడి చనిపోయినవారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నారు. ఆ అమౌంట్‌ను కూడా ఏమైనా పెంచే ఆలోచన చేస్తున్నారా అని అడుగుతున్నాను. అడిగే అవకాశం వచ్చింది కాబట్టి మేము అడగాలి కదా. ముఖ్యమంత్రిగారు ఇంత మంచి కార్యక్రమం చేస్తున్నందుకు ప్రజలందరూ ఎంతో సంతోషిస్తున్నారు. గతంలో చాలా మంది కల్లు తాగి చనిపోయేవారు. వారు ఎలా చనిపోతున్నారనే విషయం మన ముఖ్యమంత్రిగారు మాత్రమే ఆలోచించారు. ఎవరూ ఆలోచించలేదు. హైదరాబాద్‌లో దూల్‌పేట్‌లో తండాలో ఉన్న వాళ్లంతా గుడుంబా తాగి చనిపోతే ఎవరు చూసినా కల్లుతాగి చనిపోయారని అనుకునేవాళ్లు. హైదరాబాద్‌లో గుడుంబా బంద్ అయిన తర్వాత గౌడ్స్ అందరూ ఎంతో సంతోషంగా బతుకుతున్నారు. మమ్మల్ని అందరిని ఎంతో ఘనంగా ముందుకు తీసుకువెళ్లిన ఘనత ముఖ్యమంత్రిగారిది. మా గౌడసోదరులందరూ ఎంతో ఆనందపడుతున్నారు. ఇంకా చాలా మాట్లాడేది ఉన్నది కానీ మీరు మాట్లాడనివ్వడం లేదు. నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్‌గౌడ్ :– అధ్యక్షా, ప్రకాష్‌గౌడ్‌గారు చెప్పిన దాంట్లో .....

(సభ్యులు శ్రీరసమయి బాలకిషన్‌గారు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.)

మిస్టర్ స్పీకర్:– సింగిల్ సప్లిమెంటరీ అని నేను చెప్పాను. బాలకిషన్‌గారూ, దయచేసి సహకరించండి.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– అధ్యక్షా, ప్రకాష్‌గౌడ్‌గారు చెప్పిన విషయంలో వాస్తవం ఉన్నది. గతంలో అనేక రకాల వేధింపులు, బైండోవర్‌లు, కేసులు, అక్రమ కేసులు, బెదిరింపులు రాజకీయ ఒత్తిడులు, మామూళ్లు వసూలు, దందాలు చాలా ఉండేవి. టిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికి అన్ని విషయాలు తెలుసు కాబట్టి, మూసిన దుకాణాలను పునరుద్ధరణ చేయడం జరిగింది. అన్ని కుల వృత్తులను పునరుద్ధరించడమే కాకుండా గీత కార్మికులకు కూడా గొప్ప భరోసాను ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం జరిగింది. ఆ కార్మికులు గతంలో పడిన కష్టాలు, నేడు ఏ విధంగా ఉన్నారనే రెండు విషయాలు ప్రకాష్‌గౌడ్‌గారు చెప్పారు. ఆయన ఆ జాతిలో పుట్టిన బిడ్డగా ఆయనకు అన్నీ తెలుసు కాబట్టి ఈ విషయాలన్నీ చెప్పారు. ఇది వంద

శాతం వాస్తవం. గతంలో పని కట్టుకొని కావాలని వేదించేవారు. అవన్నీ కేవలం రాజకీయ కక్షలే. ఈ ప్రభుత్వంలో అలాంటివి లేవు. గతంలో గౌరవమైన వృత్తిని హీనంగా చూశారు. ఇటీవల స్పెయిన్ వెళ్లడం జరిగింది. ప్రపంచ నాగరికతకే రోమ్‌నగరం ప్రసిద్ధి గాంచిందించని చెప్పవచ్చు. 1794,1868వ సంవత్సరంలో అక్కడ ఒక ప్రసిద్ధకాంచిన కాల్ ఫ్రేడిస్ ఫిలిప్ అనే రచయిత పామ్ ట్రీ మీద గొప్ప పుస్తకం రాశారు. (సంబంధిత పుస్తకాన్ని సభలో చూపించడం జరిగింది) కొబ్బరి చెట్టు, తాటి చెట్టు, ఈత చెట్టు, కర్జూర చెట్టు, ఆయిల్ పామ్ ఈ ఐదు చెట్లు ఒకే జాతికి సంబంధించినవి, ఇందులో అద్భుతమైన లక్షణాలు ఉన్నాయని గొప్పగా ఆయన రాశారు. అంటే ప్రపంచ నాగరికతకే నాగరికత నేర్పే రోమ్ నగరంలో ఈ చెట్లు, వీటి నుంచి వచ్చే ఉత్పత్తులు, బై ప్రొడక్ట్స్ వంటి వాటికి ఎంతో గొప్ప చరిత్ర ఉన్నది. ఇక్కడ మాత్రం ఈ వృత్తిని పెంపొందించకుండా వృత్తి నైపుణ్యాన్ని గొప్పగా చూడకుండా చాలా విధాలుగా నీరా, కల్లు మీద, తాడిబెల్లం, ఈత బెల్లం మీద కథనాలు మాట్లాడడం చాలా దురదృష్టకరం. చదువుకున్న అజ్ఞానులు ఈ విధంగా మాట్లాడుతుంటే చాలా బాధగా ఉంటుంది. ఈ వృత్తిని ప్రోత్సహించకపోగా, ఎన్నో సంవత్సరాలుగా ఈ జాతి పట్ల కక్ష కట్టి రాజకీయంగా దురుద్దేశంతో ఆర్థిక మూలాలు దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇవన్నీ చేశారు. ఈ ప్రభుత్వ హాయాంలో అవన్నీ లేవు. ముఖ్యమంత్రిగారు రైతు నుంచి మొదలుకొని అందరిని అన్ని వృత్తుల వారిని గౌరవవించారు కాబట్టి నేడు ఆ జాతిలో ఉన్న వారందరూ ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా సంతోషంగా ఉన్నారు. గౌరవ సభ్యులు అడిగిన నీరా కేఫ్‌ను ప్రారంభిస్తాము. త్వరలో అంటే 15 లేదా 20వ తారీఖున మొదలుపెడదామనుకున్నాము. ఎలక్షన్ కోడ్ ఉన్నందున వారి పర్మిషన్ తీసుకుని ఆ కేఫ్ రెడీగా ఉన్నది ప్రారంభోత్సవం చేస్తాము. వైన్ షాపుల రిజర్వేషన్లు పెంచాలన్నారు. దానికి ఇంతకు ముందు ఇండివిజువల్‌గా లైసెన్సులు ఇచ్చేవారు. సొసైటీకి ఇవ్వాలనే ప్రతిపాదన ఉన్నది. సొసైటీకి ఇచ్చినట్లయితే సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొచ్చి ఏదైనా ఆలోచన ఉంటే సభ్యులకు తెలియజేస్తాము.

చెక్ డ్యాముల నిర్మాణము

ప్రశ్న నెం.1189 (27)

సర్వశ్రీ చిరుమర్తి లింగయ్య, ఆత్రం సక్కు, ఆశన్నగారి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు మంజూరైన చెక్‌డ్యాంల సంఖ్య ఎంత;

(ఆ) ఇప్పటివరకు పనులు పూర్తయిన చెక్‌డ్యాంల సంఖ్య ఎంత;

(ఇ) మిగిలిన పనుల ప్రస్తుత స్థితి ఏమిటి;

(ఈ) ఈ చెక్ డ్యాంల క్రింద అభివృద్ధి అయిన లేదా స్థిరీకరించబడిన ఆయకట్టు విస్తీర్ణం ఎంత;

(ఉ) సదరు పనుల నిర్మాణానికి ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

(ఊ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరపున (ఆర్థిక మంత్రి శ్రీ టి.హరీశ్‌రావు):- (అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రూ.4667 కోట్ల మొత్తంతో 1416 చెక్‌డ్యాంలను మంజూరు చేయడమయింది.

(ఆ) 1416 చెక్‌డ్యాంలలో, 860 చెక్‌డ్యాంలను చేపట్టగా, వాటిలో 303 చెక్‌డ్యాంలను పూర్తి చేయడమయింది.

(ఇ) 548 చెక్‌డ్యాంలు పూర్తయ్యే దశలో ఉండగా, 9 చెక్‌డ్యాంలు ప్రారంభ దశలో ఉన్నాయి. ఈ పని కాలాలలో ఈ పనులన్నింటిని పూర్తి చేయడమవుతుంది. మిగిలిన 556 చెక్ డ్యాంలను రాబోయే పని కాలాలలో చేపట్టడమవుతుంది.

(ఈ) ఈ చెక్‌డ్యాంల ద్వారా 5 లక్షల ఎకరాల పరోక్ష ఆయకట్టుకి లబ్ధిచేకూరుతుంది.

(ఉ) చెక్‌డ్యాంల నిర్మాణం కోసం రూ.2025కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయింది.

(ఊ) 1. 2014 నుండి 2019 సంవత్సరం కాలంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పునర్‌నిర్మాణ పనులతో పాటుగా రూ.764 కోట్ల మొత్తంతో 202 చెక్‌డ్యాంలను చేపట్టడమయింది.

2. రూ.3825 కోట్ల మొత్తంతో 08.03.2019 తేదీ గల ఐ & సిఎడి (చిన్న తరహా సాగునీరు) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.8ద్వారా 1200చెక్‌డ్యాంలను మంజూరు చేయడమయింది. వీటిలో 644 చెక్‌డ్యాంలను (I వ దశలో 638 చెక్‌డ్యాంలు, II వదశలో 6 చెక్‌డ్యాంలు) రూ.3009కోట్ల వ్యయంతో చేపట్టడమయింది.

3. 2021–22 సంవత్సరానికి రూ.78కోట్ల మొత్తంతో 14 కొత్త చెక్‌డ్యాంలను మంజూరు చేయడమయింది.

4. II వ దశలో మిగిలిన 556 చెక్‌డ్యాంలను త్వరలోనే చేపట్టడమవుతుంది.

శ్రీ ఆత్రం సక్కు:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు సాగునీటి రంగానికి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిచ్చారు. మా నియోజకవర్గంలోని కొమరం భీమ్ ప్రాజెక్టు, వట్టివాగు ప్రాజెక్టు, జమ్ములమడుగు, చెలమల ప్రాజెక్టు వీటితోపాటు అనేక చెక్‌డ్యాంలను మంజూరు చేయడం జరిగింది. మా నియోజక వర్గంలో చెరువులు, ప్రాజెక్టుల వల్ల రైతులందరూ వ్యవసాయానికి మోటార్ల ద్వారా కెనాల్‌లో నీటిని ఉపయోగిస్తున్నారు. తద్వారా అధికంగా భూగర్భజలాలు పెంపొందించడమే కాకుండా వ్యవసాయానికి ఉపయోగిస్తున్న ఈ కెనాల్ గతంలో అధిక వర్షాల వల్ల పూర్తిగా చెడిపోవడం జరిగింది. ఈ సారి వాటిని పూర్తి చేస్తే బాగుంటుంది. మా నియోజకవర్గంలో పత్తిపంట ఎక్కువగా వేస్తారు. మా ముఖ్యమంత్రిగారి సహకారంతో చాలా మంది రైతులకు గతంలో పంట దిగుబడి పెరిగింది. దురదృష్టవశాత్తు కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల పత్తికి గిట్టుబాటు ధర లేకపోవడం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

గిరిజన ప్రాంతమైన మా ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని పది మండలాలకు మరిన్ని చెక్‌డ్యాంలు ఇస్తే రైతులకు బాగుంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఆలోచన చేశారు. వ్యవసాయ రంగంలో భూగర్భ జలాలు పెంపొందించి గిరిజన ప్రాంతాలలో నీటి వసతులు కల్పించడంతోబాటు వ్యవసాయ రంగానికి ఉపయోగపడుతున్నందున కచ్చితంగా ఆసిఫాబాద్ నియోజకవర్గాలలోని పది మండలాలు అటు గాదెగూడలోని డుంగర్‌గామ్ చెరువు నుంచి త్రివేని మండలంలోని దోస్‌పల్లి వాగు చెరువు వరకు ఉన్న కాలువలు పూర్తిగా చెడిపోయినందున కొమరంభీం, వట్టివాగు ప్రాజెక్టు, చెలమల, జమ్ములమడుగు ప్రాజెక్టులకు సంబంధించిన కెనాల్‌ల మరమత్తుల కోసం ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించారు. దయచేసి వాటిని మంజూరు చేసి, మా నియోజకవర్గానికి మరిన్ని చెక్‌డ్యామ్‌లు మంజూరు చేయాలని మంత్రిగారిని కోరుతూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు ఆత్రం సక్కుగారు చెక్‌డ్యామ్‌లకు సంబంధించిన ప్రశ్నను అడగకుండా మేజర్, మైనర్ ఇరిగేషన్ అన్నింటిని కలిపి మాట్లాడారు. వారి నియోజకవర్గంలో మరిన్ని చెక్‌డ్యాంలు కావాలని, కొమరం భీమ్ ప్రాజెక్ట్ యొక్క కాలువ పనులు త్వరితగతిన జరపాలనే రెండు విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. నేను సంబంధిత ఇంజనీర్లను ఆదేశించి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము.

11.50 ఉ. **మండల కేంద్రాలలో క్రీడా మైదానాలు**

ప్రశ్న నెం.1143(28)

శ్రీ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యే:- గౌరవనీయులైన అబ్కారీ, పర్యాటక, క్రీడల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో కొత్త క్రీడా విధానాన్ని అమలుపరచడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా;

(ఆ) రాష్ట్రంలోని అన్ని మండల ప్రధాన కార్యస్థానాలలో క్రీడా ప్రాంగణాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఇ) అయితే, జిల్లా వారీగా ఆ వివరాలేమిటి?

(ఈ) అచ్చంపేట నియోజక వర్గంలో నిర్మించదలచిన క్రీడా ప్రాంగణాలు ఉన్న మండలాలు ఏవి?

గౌరవనీయులైన అబ్కారీ, పర్యాటక, క్రీడల శాఖ మంత్రి (శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్):- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ గురించి సబ్‌కమిటీని వేసి తొందరలోనే రూపొందించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది. గౌరనీయులు కె.టి. రామారావు గారు, ఎర్రబెల్లి దయాకర్‌రావు గారు, సబితా ఇంద్రారెడ్డి గార్లు సభ్యులుగా ఒకసారి సబ్ కమిటీ వేయడం జరిగింది. త్వరలోనే క్యాబినెట్‌కు ఆ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికను సబ్‌మిట్ చేసి నూతన క్రీడా పాలసీని తీసుకొస్తాం.

రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణం ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది. దాదాపు 19,470 గ్రామాలకు క్రీడా ప్రాంగణాలు తయారు చేయాలని మేము ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. అందులో దాదాపు 12,750 క్రీడా ప్రాంగణాలు తయారైనాయి. ప్రతీ నియోజకవర్గంలో స్టేడియాలు పూర్తి చేయాలని దాదాపు రూ.231కోట్లతో దాదాపు 80 స్టేడియంలకు ఆర్డర్స్ ఇచ్చాం, 41 స్టేడియంలు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగతా స్టేడియంలు ల్యాండ్ రాక వివిధ దశల్లో పూర్తి కావడానికి ఉన్నాయి. పూర్తయిన 12,750 క్రీడా ప్రాంగణాల్లో త్వరలోనే 23 క్రీడా పరికరాలతో వారికి కిట్ ఇవ్వడం జరుగుతుంది. నియోజకవర్గాల వారీగా ఏయే జిల్లాల్లో పూర్తయ్యాయో పూర్తి సమాచారం గౌరవ సభ్యులకు తెలియజేస్తాం.

అచ్చంపేట నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న స్టేడియానికి మొన్ననే రూ.1.30కోట్లు వారికి ఇవ్వడం జరిగింది. వారి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కూడా క్రీడా ప్రాంగణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గారి ద్వారా వారికి సంబంధించిన అధికారులకు ఆదేశించడం జరిగింది. అవన్నీ కూడా పూర్తి చేసుకునే బాధ్యత వారి మీద కూడా ఉంది కాబట్టి తొందరగా పూర్తి చేసుకోవాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు:- ధన్యవాదాలు అధ్యక్షా. వాస్తవంగా మంత్రిగారు చెప్పినట్లుగా నా నియోజకవర్గంలో చాలా వేగంగా క్రీడా ప్రాంగణాల నిర్మాణం జరుగుతోంది. అయితే నా నియోజకవర్గం ఏజెన్సీ నియోజకవర్గం. అదే మాదిరిగా చాలా మంది సభ్యులు ఏజెన్సీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అక్కడ క్రీడా ప్రాంగణాల నిర్మాణం విషయంలో కొంత స్థలం కొరత ఉంటుంది. స్పష్టమైన ఆదేశాలు అటవీ శాఖకు ఇచ్చి అక్కడ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని స్థలాన్ని కేటాయించే విధంగా నిర్ణయం తీసుకోవాలి. అదేవిధంగా ఈరోజు చూసినట్లయితే ఏ రాష్ట్రానికి గాని, ఏ దేశానికి గాని గొప్పగా పేరు రావాలంటే ప్రధానంగా 3,4 శాఖల ద్వారా వస్తుంది. ఉదాహరణకు టూరిజం, స్పోర్ట్స్, రాజకీయాలతోపాటు మూవీస్‌కి సంబంధించి ఈ 3,4 రంగాలతో దేశాలకు, రాష్ట్రాలకు పేరు వస్తుంటుంది.

నా నియోజకవర్గంలో ప్రధానంగా క్రీడాకారులు చాలా ఉత్సాహంతో ఉంటారు. నా నియోజకవర్గంలో ఇప్పటికీ 3,4 వార్డులకు సంబంధించి మాత్రమే... ఉదాహరణకు మున్సిపాలిటీలో ప్రతి వార్డులో స్థలం అనేది సాధ్యం కాదు కాబట్టి ఈ 3,4 క్రీడా ప్రాంగణాలకు అయ్యే ఖర్చును ఒకే ప్రాంగణానికి ఖర్చు పెట్టే విధంగా వెసులుబాటు కల్పించాలి. అలాగే కొత్త గ్రామ పంచాయతీలు అయిన తర్వాత నివాసాలకు ప్రధానంగా ఉన్న గ్రామ పంచాయతీకి దూరం తక్కువగా ఉండి 3,4 గ్రామాల మధ్యలో ఏదైనా స్థలం ఉంటే ఈ 3,4 గ్రామాల క్రీడాకారులకు సంబంధించి ప్రోత్సహించే విధంగా అందరికీ అనుకూలంగా ఉండే స్థలాన్ని అభివృద్ధి చేసినట్లయితే అక్కడ ఒక పెద్ద క్రీడా ప్రాంగణం ఆవిర్భవించడానికి అవకాశముంటుంది. లేదా తప్పనిసరి అదే గ్రామంలో కట్టాలంటే స్థలం దొరకక పోయినా లేదంటే చిన్న గ్రామానికి అంత పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టే బదులు 3,4 గ్రామాల క్రీడాకారులు ఒకే దగ్గరికి చేరి ఆడుకునే వెసులుబాటును కల్పించినట్లయితే ప్రజా ఆరోగ్యాలతో పాటు క్రీడాకారులను కూడా ప్రోత్సహించినట్లు ఉంటుంది. దయచేసి నేను చెప్పిన విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి.

అదేవిధంగా నేను HCA (Hyderabad Cricket Association) విషయం గురించి కూడా మొన్న ప్రస్తావించడం జరిగింది. HCA విషయంలో దయచేసి క్రీడా శాఖ మంత్రి గారు దృష్టిసారించి పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి ఎన్నికలు జరిగే విధంగా చొరవ తీసుకున్నట్లయితేనే గ్రామీణ క్రీడాకారులు పైకి రావడానికి, దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి ఆస్కారముంటుందని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను కచ్చితంగా పరిశీలిస్తాం. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను క్రీడా ప్రాంగణాలకు ఇవ్వాలని అధికారులను ఆదేశించడం జరిగింది. గ్రామానికి దగ్గరగా ఉన్న ప్రాంతానికి ప్రభుత్వ భూములు క్రీడా ప్రాంగణాలకు ఇచ్చినట్లయితే ఆ స్కూల్‌వాళ్లు, అక్కడ ఉన్న యువత అందుబాటులోకి వస్తారని చెప్పడం జరిగింది. ప్రతి గ్రామానికి కూడా క్రీడా పరికరాలు తొందరలోనే మేము అందజేస్తాం. ఆ క్రీడా ప్రాంగణాలకు కూడా గౌరవ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావుగారు కూడా వారి శాఖ ద్వారా అనేకసార్లు అధికారులను కూడా ఆదేశించడం జరిగింది. జాయింట్‌గా క్రీడా శాఖ, పంచాయతీరాజ్ శాఖ కలిసి అన్నీ కూడా ఏర్పాటు చేస్తాము. ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో గాని, జిల్లా కేంద్రాల్లో గాని ఎంతో బ్రహ్మాండంగా తయారవుతున్నాయి. ఈరోజు అద్భుతంగా synthetic tracks తో రకరకాల వాటితో ప్రతి నియోజకవర్గంలో తయారు చేస్తున్నాం. శాంక్షన్ అయిన ప్రాంతాల్లో గౌరవ సభ్యులు దృష్టి పెట్టినట్లయితే తొందరగా పనులు పూర్తవుతాయని మీద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు చెప్పినట్లు, HCA కు ఇచ్చిన ఉప్పల్ స్టేడియం ప్రభుత్వ భూమి. HCA అనేది ప్రతి జిల్లాలో కూడా అభివృద్ధి చేయాలని, క్రీడా ప్రాంగణాలు, క్రికెట్ స్టేడియంలు తయారు చేయాలని, క్రీడాకారులను తయారు చేయాలనే నిబంధన ఉన్నది. వాళ్లు పట్టించుకోవడం లేదు. అందుకే వారిపైన చాలా కేసులు కూడా ఉన్నాయి. వారు చెప్పిన వాటిలో కొన్ని పెండింగులో ఉన్నాయి. కొన్ని కోర్టు కేసులలో ఉన్నాయి. కొన్ని ACB కేసులలో కూడా ఉన్నాయి. తర్వాత సుప్రీంకోర్టు కూడా ఒక కమిటీని నియమించింది. ఆ సుప్రీం కోర్టు కమిటీకి కూడా మేము రిటర్న్‌గా కూడా ఇచ్చాం, ప్రతి జిల్లాలో కూడా మేము కమిటీలు ఏర్పాటు చేశాం, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేశాం. మొత్తం 33 జిల్లాల్లో కూడా కమిటీలు ఏర్పాటు చేశాం. వీళ్లకు కూడా అక్కడ ఓటు హక్కు ఇవ్వమంటే ఇవ్వడం జరిగింది. ప్రతి సందర్భంలో కూడా అక్కడ కోఆర్డినేషన్ అనేది కరెక్టుగా కనబడటం లేదు. HCA అనేది అస్తవ్యస్తంగా మాకు కనిపిస్తోంది. ప్రభుత్వం కచ్చితంగా వారిపైన దృష్టి పెడుతుంది. తప్పు చేసిన వాళ్లపైన చర్య ఉంటుంది. కేసులను కూడా మేము పరిశీలిస్తాం. తప్పు చేసిన

వారినెవరినీ కూడా వేేము వదిలిపెట్టము. మంచి క్రీడాకారులను తయారు చేసి దేశానికి ఇవ్వాలనేదే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశయం గనుక ఆ దిశగా ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఉన్నట్లు ఈ దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఒక సంవత్సరం కాలంలోనే 12 వేలకు పైగా క్రీడా ప్రాంగణాలు తయారు చేశామంటే అది నిజంగా రేపు భవిష్యత్తులో ఒలంపిక్‌లో కావచ్చు, ఏషియన్ గేమ్‌లో కావచ్చు ఎక్కడైనా కూడా తెలంగాణ క్రీడాకారులు అద్భుతమైన క్రీడా ప్రతిభను పొందుపరచడానికి అవకాశముంటుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

వికారాబాద్ నియోజకవర్గంలో పర్యాటకాభివృద్ధి

ప్రశ్న నెం.1105(29)

డాక్టర్ ఆనంద్ మెతుకు, ఎమ్మెల్యే:- గౌరవనీయులైన మద్య నిషేధ, అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో పర్యాటకంపై ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహం ఏమిటి;

(ఆ) వికారాబాద్‌కు అతి సమీపంలో హైదరాబాద్ నుండి 70 కి.మీ.ల దూరంలో ఉన్న అనంతగిరిని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఇ) పర్యాటక ప్రదేశంగా కోటిపల్లి ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పరిశీలిస్తుందా;

(ఈ) అయితే, ఈ విషయంలో తీసుకోదలచిన చర్యలేమిటి?

గౌరవనీయులైన అబ్కారీ, పర్యాటక, క్రీడల శాఖ మంత్రి (శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్):- (అ) రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి పరచడానికి తెలంగాణ ప్రభుత్వం వద్ద ఒక సమగ్ర వ్యూహం ఉంది. దీనికి మరోవైపు పర్యాటక మౌలిక సదుపాయాలను నిధులను కేటాయించడం ద్వారా అభివృద్ధి చేయడం జరిగింది. దీనికి తోడు, ప్రింట్/ ఎలక్ట్రానిక్ / సోషల్ మీడియా ద్వారా ప్రోత్సహించడానికి ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోవడంతోపాటు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో వివిధ పర్యాటక ప్రదర్శనలలో పాల్గొంటున్నది.

(ఆ) 34 నాన్-ఏసి, 32 ఏసి గదులు, 2 సూట్లు, 150 ఏసి బ్యాంక్విట్ & ఓపెన్ ఎయిర్ బ్యాంక్విట్‌లతో కూడిన హరిత వ్యాలీ వ్యూ రిసార్ట్‌ను ఇప్పటికే వికారాబాద్ జిల్లా, అనంతగిరి వద్ద అభివృద్ధి చేయడమయింది.

తదుపరి, పర్యాటక, వెల్నెస్ థీమ్‌తో ఒక మెగా టూరిజం డెస్టినేషన్‌గా ప్రతిపాదిత డెస్టినేషన్‌లో అనంతగిరి కూడా ఒకటిగా ఉంది.

(ఇ) అనంతగిరి అభివృద్ధి ప్రణాళికలో కోటిపల్లిని కూడా చేర్చడం జరిగింది.

(ఈ) కాన్సెప్ట్ ప్లాన్‌ను ఇప్పటికే సిద్ధం చేయడమయింది. సవివర ప్రాజెక్టు నివేదిక తయారీలో ఉంది.

అధ్యక్షా, నేచురల్‌గా ఉండేటట్లు దేవాలయాలు, జలపాతాలు, రిజర్వాయర్లు కావచ్చు, చరిత్ర కావచ్చు వీటన్నింటిని ఒక పర్యాటక రంగంగా తీర్చిదిద్ది ప్రపంచ దృష్టి ఆకర్షించే విధంగా ఒక గొప్ప ప్రణాళికలు తయారు చేస్తున్నాము. అది ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కావచ్చు, సోషల్ మీడియా ద్వారా కావచ్చు ఇలా అనేక రకాలుగా అడ్వర్‌టైజ్‌మెంట్స్ ద్వారా ఇతర దేశాలలో ఎలాగైతే tourism meets అవుతున్నాయో అక్కడ కూడా తెలంగాణ యొక్క stalls ను ఏర్పాటు చేసి తెలంగాణలో ఉన్న టూరిజాన్ని ప్రపంచ స్థాయికి కూడా తీసుకుపోవడం జరుగుతోంది. మొన్ననే ముఖ్యమంత్రి గారు స్పెయిన్, లండన్‌లలో కూడా ఏర్పాటు చేయాలని ఆదేశాలిస్తే అక్కడ కూడా అద్భుతమైన ప్రదర్శన రావడం జరిగింది.

వికారాబాద్ హైదారాబాద్‌కు చాలా దగ్గరలో ఉన్న అద్భుతమైన ప్రదేశం దానిని తెలంగాణ ఊటీ అని కూడా అంటారు. అక్కడ మంచి స్థలం ఉంది. ఇదివరికే 34 నాన్-ఏసి, 32 ఏసి, 2 సూట్లు ఉన్నాయి. ఒక 150 కెపాసిటీ

ఉన్న ఏసి హాల్ కూడా ఉంది. తర్వాత ఒక బ్యాంక్విట్ హాల్‌తోపాటు ఓపెన్ ఎయిర్ బ్యాంక్విట్ కూడా ఉంది. గతంలో అక్కడ నామమాత్రంగా 15, 20 ఎకరాలు మాత్రమే ఉండేది. రీసెంట్‌గా ఆ జిల్లాకు పక్కన ఉన్న అధికారులతో మాట్లాడి అటవీ భూమి కావచ్చు, ప్రభుత్వ భూమి కావచ్చు మొత్తం 213 ఎకరాలను వికారాబాద్ అనంతగిరి హిల్స్‌కు ఏర్పాటు చేయడానికి కేటాయించుకోవడం జరిగింది. దానికి అద్భుతంగా ఒక వెల్నెస్ సెంటర్, రిసార్ట్ ఇలా రకరకాలుగా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన సంస్థలతో కన్సల్టేషన్ ఏర్పాటు చేసుకొని ప్రణాళికలు చేస్తున్నాం. తొందరలోనే ఆ ప్రణాళికలు కూడా చేస్తాం అధ్యక్షా.

అనంతగిరి అభివృద్ధి ప్రణాళికలోనే కోటిపల్లి ప్రాజెక్టు కూడా ఉంది, దాన్ని కూడా ఇందులోనే చేర్చాం గనుక ఈరెండూ కలిపి ఒక పెద్ద సర్క్యూట్‌గా చేయాలనే ఆలోచన ఉంది. త్వరలోనే దానికి ప్రణాళికలు చేస్తాం. ఈ కాన్సెప్ట్ ప్లాన్‌లు ఇప్పటికే కొంత సిద్ధం చేయడం జరిగింది. రిలేటెడ్ ప్రాజెక్టు రిపోర్టు క్రింద ప్రముఖ కన్సల్టెన్స్‌కు కూడా ఇవ్వడం జరిగింది. చాలా న్యాచురల్‌గా అద్భుతమైన, పురాతన అనంతగిరి స్వామి ఆలయం కూడా ఉంది. చాలా చరిత్ర ఉన్న ఆలయం. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వెల్నెస్ సెంటర్ ఇలా మూడు వేరువేరుగా డివైడ్ చేసి అద్భుతంగా చేయాలనే ఆలోచన ఉన్నది. త్వరలోనే కన్సల్టెన్స్ రిపోర్ట్ ఇచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి, ముందుకు వెళతాం.

12.00 మ. **డా. మెతుకు ఆనంద్**:- ధన్యవాదాలు అధ్యక్షా, ఇందాకనే గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ అనంతగిరి హైదరాబాద్‌కు 70 కిలోమీటర్ల దూరంలో ఉంటూ, మా వికారాబాద్‌కేమో 4 కిలోమీటర్ల దూరంలో ఉంది, ఊటీగా పిలవబడుతుందని చెప్పారు. టూరిజం శాఖకు సంబంధించిన సబ్జెక్టు కాబట్టి టెంపుల్ గురించి, అనంతగిరి హిల్స్ గురించి రెండు నిమిషాలు చెప్పాలి, ఎందుకంటే దాని చుట్టు ప్రక్కల ఉన్న దానిని కలుపుకొని ఏవిధంగా టూరిజం చేయొచ్చు అనే విషయాన్ని ఒకటే విషయంగా అడుగుతున్నాను. ఎందుకంటే భారతదేశంలో రెండే రెండు ప్రాచుర్యం పొందిన అనంతపద్మనాభ స్వామి దేవాలయాలలో ఒకటి త్రివేండ్రంలో ఉంటే రెండవది అనంతగిరిలో ఉంది. ఇది వేద కాలంలో నుంచి ఉన్నది. మార్కండేయ మహర్షి కాలంలో తపస్సు చేసినటువంటి గుహలు కూడా మనకు కనపడుతుంటాయి. అక్కడ వేలమంది జనాలు చూడడానికి వస్తుంటారు, రెండు జాతరలు జరుగుతాయి. ఒక్క తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి, మహారాష్ట్రనుండి ప్రజలు వస్తుంటారు. కాబట్టి అక్కడ ఉన్న అనంతగిరి కొండలు ఈ అనంతపద్మనాభ స్వామి పేరు మీదనే అనంతగిరి అనే పేరు పెట్టడం జరిగింది. ఈ అనంతగిరి కొండలు సముద్రమట్టానికి 1165 మీటర్ల ఎత్తులో ఉంటాయి. శేషాచలం అడవులలో చివరి భాగంగా పేర్కొంటారు.

మన హైదరాబాద్‌లో ఉన్న మూసీ నది ఇక్కడే జన్మిస్తుంది. ఇది మంచి పిక్నిక్ స్పాట్ కాబట్టి ఇందాక మా గౌరవ మంత్రి సబితా ఇంద్రారెడ్డిగారు, శ్రీనివాస్ గౌడ్ గారు, మా ఎంపీ గారు మేమందరం ఏమేం చేయొచ్చు అనేది చూడడం జరిగింది. కాబట్టి దీని పక్కన ఉన్న కోర్టుపల్లి ప్రాజెక్టు, సర్పన్‌పల్లి ప్రాజెక్టులలో బోటింగ్ చేయడానికి వీలుగా ఉంటుంది. అదే విధంగా బుగ్గ రామేశ్వరం అనుకొని ఉంటుంది దీని స్పెషాలిటీ ఏంటంటే భూమిలో నుండి నీరు ఉబికి పైకి వస్తుంటుంది, ఆ జలధార నంది నోట్లోనుండి దుంకుతుంటాయి. కాబట్టి దీనిని టూరిజం స్పాట్ చేసుకోవడానికి చాలా అవకాశం ఉన్నందున యాభై, అర్వై ఎకరాల భూమిని టెంపుల్‌కి ఇచ్చి ఎకోటూరిజం చేసినట్లైతే మనం బెంగూళూరులోని జిందాల్‌కు పోవలసిన అవసరం ఉండకుండా ఇక్కడ మంచి స్కోప్ ఉంది కాబట్టి చేయాలి, ఇది ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారు, ఏయే వసతులు పెడుతారు, వీలైనంత తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. ఇంకొక

విషయం గురించి అడుగుతాను, మా వికారాబాద్‌లో స్టేడియం గురించి కూడా మంత్రిగారు చెప్పారు, వికారాబాద్‌లో అలాట్ అయిన స్టేడియం, మర్పల్లిలో కూడా అడిగాను దానితోబాటు మోమిన్‌పేటు, బంట్వారం, కోట్‌పల్లి మండల హెడ్‌క్వార్టర్లలో మినీ స్టేడియంలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- గౌరవ శాసనసభ్యులు అడిగిన దాంట్లో వాస్తవం ఉంది. అనంతపద్మనాభస్వామి దేవాలయం నుంచి ఉన్న సొరంగం ఇప్పటికి కూడా కనిపిస్తున్నది. ఈ సొరంగం ఇక్కడి నుండి త్రివేంద్రం వరకు ఉందని చరిత్ర చెబుతుంది. మరి ఏది వాస్తవమనేది పరిశోధన చేస్తే తప్ప తెలీదు కాని అది వాస్తవంగా ఒక అద్భుతమైన పవర్‌ఫుల్ దేవాలయం. దీనికి ఆనుకొని 200 ఎకరాల భూమి ఉంది కాబట్టి కచ్చితంగా ఆ 200 ఎకరాలు దేవాలయానికి అనుగుణంగా ఉండే విధంగా చేస్తాము. గతంలో కూడా గౌరవ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు కూడా కన్సల్టెంటును కూడా తీసుకొచ్చి మీటింగ్ పెట్టడం జరిగింది. ఒక సారి గౌరవ సభ్యులు ఆనంద్‌గారు కూడా రావడం జరిగింది, ఆ జిల్లా మంత్రివర్యులు కోటిపల్లి రిజర్వాయర్‌ను కూడా అద్భుతంగా చేయాలని అనేక సార్లు చెప్పడం జరిగింది. దాన్ని కూడా చేర్చాం త్వరలో కన్సల్టెన్సీ రిపోర్టు వచ్చిన తరువాత దాన్ని చేస్తాం. అయిదు ఎకరాలున్న భూమిని ఇవాళ 500 ఎకరాలు చేయాలని ముఖ్యమంత్రిగారి దగ్గర సిఫార్సు ఉంది కాబట్టి రిపోర్టు రాగానే వారికి తెలియజేస్తాము.

వికారాబాద్‌లో స్టేడియం ఏర్పాటు గురించి కూడా అడిగారు, బుగ్గరామేశ్వరం గురించి అడిగారు, ఇది వాస్తవమే భూమిలో నుండి 24గంటలు నీళ్లు వస్తూనే ఉంటాయి, ఇది ఒక అద్భుతమైన మహిమ గల దేవాలయం. ఈబుగ్గ రామేశ్వరంను కూడా ఈ సర్క్యూట్‌లో కలిపి దాన్ని కూడా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తాం. ప్రతి జిల్లాలో జలపాతాలు, ప్రకృతి దృశ్యాలు, అద్భుతమైన దేవాలయాలు ఉన్నందున కొత్తగా ఏర్పాటైన రిజర్వాయర్‌లలో కూడా ముఖ్యమంత్రి గారు చర్యలు చేపట్టాలన్నారు. ఇంటర్‌నేషనల్ స్టాండర్డ్స్‌తో చేయాలన్న ఆలోచన ఉంది కాబట్టి త్వరలో తెలియజేస్తాము.

రెండవది గౌరవ సభ్యులు స్టేడియం గురించి అడిగారు, ప్రతి నియోజక వర్గానికి ఒక స్టేడియం ఇస్తున్నాము ఒకవేళ అది పూర్తి కాలేదంటే తెలుసుకొని కంప్లీట్ చేస్తాము. ప్రతి గ్రామానికి ఒక స్టేడియం ఇస్తాం అనుకున్నాము, ప్రతీ గ్రామానికి క్రీడా పరికరాలు ఇస్తున్నాం, ఇవన్నీ దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది, ఇంకా ఎక్కడైనా జనాభా ఎక్కువగా ఉండి క్రీడా పరికరాలు కావలసినా, ఏదైనా అవసరం ఏర్పడినా తప్పకుండా పరిశీలించి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

ఫీజు తిరిగి చెల్లింపు పథకం

ప్రశ్న నెం.1159 (30)

గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఫీజు రీయింర్స్‌మెంట్ పథకం ద్వారా లబ్ధి పొందిన విద్యార్థుల సంఖ్య ఎంత;

(ఆ) ఇందుకు సంబంధించి ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణంఎంత ;

(ఇ) సంవత్సరం -వారీ వివరాలు ఏమిటి ;

(ఈ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఫీజు రీయింబర్స్‌మెంటును పొందుతున్న విద్యార్థుల నియోజకవర్గం వారి వివరాలు ఏమిటి ;

(ఉ) రాష్ట్రం ఏర్పడిన తర్వాత సదరు అంశం కోసం ఖర్చు చేసిన మొత్తం పరిమాణం ఎంత ?

గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్) :- (అ) 2014-15 నుండి 2022-23 సంవత్సరం వరకు 1,47,30,478 మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ విద్యార్థులు లబ్ధి పొందారు.

(ఆ) (సగటున) రూ.207265.20 లక్షలు.

(ఇ) వివరాలను అనుబంధం–I రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఈ) వివరాలను అనుబంధం –II రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఉ) రూ.1865386.87 లక్షలు.

Annexure-I of LAQ.No.1159(S)

S. No	Financial Year	Amount Rs. in Lakhs	No. of students
1	2014-15	161808.52	1370673
2	2015-16	199808.58	1727494
3	2016-17	289453.21	2117992
4	2017-18	246341.56	1562604
5	2018-19	251735.24	1981956
6	2019-20	246220.56	2039228
7	2020-21	148151.96	1333270
8	2021-22	225530.47	1867922
9	2022-23	96336.77	729339
	Total	**1865386.87**	**14730478**

RAHUL BOJJA
SECRETARY TO GOVERNMENT (FAC)
SC DEVELOPMENT DEPARTMENT

Annexure-II of LAQ.No.1159(S)

POST MATRIC SCHOLARSHIPS

Details of Constituency wise No. of Students and amount sanctioned SC,ST,BC, Minority and Disabled Welfare Departments. 2022-23

Rs. in lakhs

S.No.	Constituency	Students	RTF Amount	MTF Amount	Total
1	ACHAMPET (SC)	2854	146.08	75.68	221.76
2	ADILABAD	6856	245.95	211.40	457.35
3	ALAIR	1951	47.25	77.48	124.73
4	ALAMPUR (SC)	3222	98.16	128.63	226.79
5	AMBERPET	300	9.78	1.71	11.49
6	ANDOLE (SC)	3719	62.87	168.83	231.70
7	ARMUR	6137	471.42	139.36	610.78
8	ASIFABAD (ST)	1859	90.19	53.40	143.59
9	ASWARAOPETA (ST)	1492	87.11	67.59	154.70
10	BAHADURPURA	2445	355.84	66.91	422.76
11	BALKONDA	2140	46.75	57.39	104.14
12	BANSWADA	5493	165.91	160.17	326.08
13	BELLAMPALLI (SC)	1163	34.17	35.97	70.14
14	BHADRACHALAM (ST)	27369	1761.56	912.11	2673.68
15	BHONGIR	10849	1238.29	372.60	1610.89
16	BHUPALPALLE	1451	59.03	46.14	105.17
17	BOATH (ST)	3787	156.61	119.71	276.32
18	BODHAN .	5481	255.36	165.54	420.90
19	CHANDRAYANGUTTA	42	0.88	1.69	2.56
20	CHARMINAR	2211	42.08	46.69	88.77
21	CHENNUR (SC)	1298	76.83	39.49	116.32
22	CHEVELLA (SC)	9257	2051.95	271.14	2323.09
23	CHOPPADANDI (SC)	2937	259.85	143.49	403.34
24	DEVARAKONDA (ST)	4922	207.71	195.21	402.92
25	DEVARKADRA	2768	138.23	80.70	218.94
26	DHARMAPURI (SC)	2907	122.30	100.57	222.88
27	DORNAKAL (ST)	1010	42.22	34.97	77.18
28	DUBBAK	1924	29.36	83.27	112.63
29	GADWAL	5085	182.47	187.77	370.25
30	GAJWEL	9336	471.81	394.04	865.86
31	GHANPUR (STATION) (SC)	7580	623.57	207.41	830.98
32	GOSHAMAHAL	2285	401.09	61.30	462.39
33	HUSNABAD	959	58.37	39.19	97.56
34	HUZURABAD	5855	702.62	225.59	928.21
35	HUZURNAGAR	1591	45.91	51.63	97.54
36	IBRAHIMPATNAM	31371	7855.63	937.83	8793.46
37	JADCHERLA	3560	72.17	121.62	193.79
38	JAGTIAL	7075	422.70	227.61	650.31
39	JANGAON	7374	479.23	231.68	710.91
40	JUBILEE HILLS	13	0.77	0.21	0.98
41	JUKKAL (SC)	1968	52.77	70.82	123.59

42	KALWAKURTHY	4165	178.38	126.64	305.03
43	KAMAREDDY	12323	479.15	378.41	857.56
44	KARIMNAGAR	29847	2207.16	1101.10	3308.26
45	KARWAN	3128	818.61	69.68	888.30
46	KHAIRATABAD	460	14.18	10.68	24.86
47	KHAMMAM	6252	325.74	241.92	567.66
48	KHANAPUR (ST)	4369	275.67	104.02	379.69
49	KODAD	10255	1514.14	371.24	1885.38
50	KODANGAL	1957	39.34	63.91	103.25
51	KOLLAPUR	2163	74.07	67.56	141.63
52	KORATLA	4222	198.46	135.48	333.94
53	KOTHAGUDEM	1605	289.48	78.46	367.94
54	Kukatpally	8799	573.86	184.77	758.63
55	LAL BAHADUR NAGAR	1469	174.80	16.43	191.23
56	MADHIRA (SC)	578	8.75	25.20	33.95
57	MAHABUBABAD (ST)	3318	145.46	103.43	248.89
58	MAHBUBNAGAR	14788	812.38	583.03	1395.41
59	MAHESWARAM	10347	1706.23	278.22	1984.45
60	MAKTHAL	16762	1112.76	562.22	1674.98
61	MALAKPET	167	22.66	7.11	29.78
62	MALKAJGIRI	995	175.87	27.17	203.04
63	MANAKONDUR (SC)	9297	1924.48	296.93	2221.41
64	MANCHERIAL	7709	539.59	236.04	775.63
65	MANTHANI	2839	96.90	149.34	246.23
66	MEDAK	5000	730.50	195.16	925.66
67	MEDCHAL	40163	11104.96	1204.77	12309.73
68	MIRYALAGUDA	5644	358.08	195.78	553.86
69	MUDHOLE	5788	607.34	224.23	831.57
70	MULUG (ST)	4317	454.88	113.09	567.97
71	MUNUGODE	4146	234.96	156.08	391.04
72	MUSHEERABAD	2236	239.17	53.10	292.27
73	NAGARJUNA SAGAR	2725	105.71	101.16	206.87
74	NAGARKURNOOL	5152	244.07	172.06	416.12
75	NAKREKAL (SC)	3461	319.61	122.57	442.18
76	NALGONDA	30091	2106.33	1310.35	3416.68
77	NAMPALLY	3834	332.11	129.50	461.61
78	NARAYANKHED	5144	134.72	226.78	361.51
79	NARAYANPET	2036	43.16	66.36	109.53
80	NARSAMPET	2361	78.98	76.03	155.02
81	NARSAPUR	1491	43.32	56.08	99.41
82	NIRMAL	6343	419.65	97.22	516.87
83	NIZAMABAD (RURAL)	3872	321.75	112.27	434.02
84	NIZAMABAD (URBAN)	15970	627.91	385.66	1013.57
85	PALAIR	1358	137.70	46.36	184.06
86	PALAKURTHI	2910	129.11	79.04	208.15
87	PARGI	3688	157.63	154.60	312.23

(Contd

::3::

88	PARKAL	1966	209.82	82.16	291.98
89	PATANCHERU	3359	254.48	128.25	382.72
90	PEDDAPALLE	7108	470.61	243.31	713.91
91	PINAPAKA (ST)	1003	36.25	29.46	65.71
92	QUTHBULLAPUR	17853	3804.74	510.67	4315.41
93	RAJENDRANAGAR	14275	3665.08	395.72	4060.80
94	RAMAGUNDAM	3895	222.52	163.41	385.93
95	SANATHNAGAR	5063	421.38	137.47	558.85
96	SANGAREDDY	9187	620.47	340.33	960.80
97	SATHUPALLE (SC)	12695	1133.69	340.86	1474.56
98	SECUNDERABAD	6181	322.64	163.65	486.29
99	SECUNDERABAD CANTT	32	0.09	2.40	2.49
100	SERILINGAMPALLY	4259	484.02	125.48	609.51
101	SHADNAGAR	3400	150.68	113.57	264.25
102	SIDDIPET	13967	641.27	535.99	1177.26
103	SIRCILLA	6849	214.46	269.34	483.80
104	SIRPUR	1674	101.67	49.73	151.40
105	SURYAPET	411	112.07	10.79	122.86
106	TANDUR	3369	145.51	136.42	281.93
107	THUNGATHURTHI (SC)	2828	88.04	115.54	203.58
108	UPPAL	8468	723.77	226.39	950.16
109	VEMULAWADA	3719	102.91	122.51	225.41
110	VICARABAD (SC)	4338	246.99	160.84	407.83
111	WANAPARTHY	5687	227.94	182.72	410.67
112	WARADHANAPET (SC)	10849	1206.18	371.77	1577.94
113	WARANGAL EAST	5275	432.24	135.56	567.80
114	WARANGAL WEST	35662	2798.31	1330.51	4128.82
115	WYRA (ST)	3410	325.78	127.49	453.27
116	YAKUTPURA	8001	574.80	189.08	763.88
117	YELLANDU (ST)	471	16.15	16.26	32.41
118	YELLAREDDY	1616	15.93	50.57	66.50
119	ZAHIRABAD (SC)	5029	150.51	183.09	333.60
	TOTALS	729339	72233.62	24103.15	96336.77

RAHUL BOJJA
SECRETARY TO GOVERNMENT (FAC)
SC DEVELOPMENT DEPARTMENT

డా.ఎం.సంజయ్– ధన్యవాదాలు అధ్యక్షా, ఇది లాస్ట్ క్వశ్చన్ కానీ చాలా ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే ప్రభుత్వం విద్యపైన ప్రత్యేకమైన దృష్టిపెట్టి రెండున్నర సంవత్సరాల పిల్లల నుండి పిల్లలను అంగన్‌వాడి బడికి పంపుతూ అంగన్‌వాడి టీచర్లుగా చేస్తున్నారు. అక్కడినుండి మన విద్యా వ్యవస్థపై మన ముఖ్యమంత్రిగారు శ్రద్ధ చూపిస్తున్నారు. ఇంతేకాకుండా మన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బలోపేతం చేయడమే కాకుండా కొంతమంది పిల్లలు, ఎస్‌సి,ఎస్‌టి,బీసీ, మైనారిటీ పిల్లలు, ఎవరైనా గానీ ప్రయివేటు కాళాశాలల్లో ఇంటర్, డిగ్రీ, మెడికల్, ఇంజనీరింగ్, పారా మెడికల్, లా వంటి వివిధ కోర్సులలో చదువుతున్న పిల్లలకు ఏయే కాలేజీకి మన ప్రభుత్వం ఎంత డబ్బు ఇస్తున్నది, ఎంత ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నదనేది కూడా తెలియదు. ఎందుకంటే ఉదాహరణకు నేను ఒక ఊరికి ఒక అమ్మాయి పెళ్లికి కళ్యాణలక్ష్మీ చెక్కు ఇద్దామని వెళ్లాను, అప్పుడు ఆ అమ్మాయిని ఏం చదివావు అని అడిగితే ఆ అమ్మాయి కోదాడలో ఇంజనీరింగ్ చదివాను అని చెప్పింది. ఫీజు ఏమైనా కట్టావా అని అడిగాను లేదు కట్టలేదు అని చెప్పింది, మరి ఎవరు చదివించారని అడిగితే కాలేజీ వారే చదివించారు అని చెప్పింది. ఇంజనీరింగ్ కాలేజీ చదివే అమ్మాయికి కానీ, అబ్బాయికి కానీ, కనీసం కాలేజీకి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంత వస్తుందనే విషయం కూడా తెలీదు. ఎన్నో కాలేజీలలో ఈవిధంగా జరుగుతుంది.

రెండవ విషయం.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మన ముఖ్యమంత్రిగారు గత ప్రభుత్వ బకాయిలు కట్టడమే కాకుండా దాదాపు పదివేల మందికి పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేవలం ఐదువేల మందికి మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారు. ఈ సందర్భంలో మా, మా నియోజకవర్గాలకు గానీ , గ్రామాలకు కానీ వెళ్లినప్పుడు అక్కడ వారు ప్రైవేట్ కాలేజీలో చదువుకునే పిల్లలకు, వారి తల్లిదండ్రులకు గానీ, కాలేజీలో ఎంత ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుందని కూడా తెలియడం లేదు. కాబట్టి నేను ప్రత్యేకంగా ఈ ప్రశ్న అడగడం జరిగింది అధ్యక్షా. మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఇన్ని ప్రైవేట్ కళాశాలల్లో ఇన్ని లక్షల మంది పిల్లలను చదివిస్తున్న సందర్భంలో వారందరూ ముందు ముందు పోటీ పరీక్షలకు పోతున్నారు. అంతేకాకుండా ఎస్‌సి,బీసీ, స్టడీ సర్కిల్స్ కూడా ప్రారంభించినందున ఇంత మంది పిల్లలను ఇంత ఖర్చు పెట్టి చదివిపిస్తున్న సందర్భంలో మన ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతున్నది అన్న విషయాన్ని గౌరవ సంక్షేమ మంత్రివర్యులు తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

12.10 మ. **శ్రీ కొప్పుల ఈశ్వర్**:– అధ్యక్షా, మన రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, అదేవిధంగా వెనుకబడిన తరగతులు, మైనారిటీలు మరియు వికలాంగ విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం క్రింద సంవత్సరానికి దాదాపు పదిహేను లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు. వీరందరికీ కూడా పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్స్ ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ఈ పథకం వలన బలహీన వర్గాల విద్యార్థులకు, ఇంజినీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, కంప్యూటర్ కోర్సులు మొదలైన వృత్తి పరమైన కోర్సులతో సహా ఉన్నత విద్య పొందేందుకు అన్ని విధాలా తోడ్పడుతుంది. ఈ పథకం విశ్వవిద్యాలయాలు, దాని అనుబంధ కళాశాలలకు కూడా వర్తిస్తుంది. దీంట్లో జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ మరియు వికలాంగుల విద్యార్థులకు, ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా ఈ-పాస్ పోర్టల్ ద్వారా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడం, వాటిని పంపిణీ చేయడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఎలిజిబులిటీ కూడా సంవత్సరానికి రెండు లక్షలు మరియు బీసీలకు, ఈబీసీలకు, వికలాంగులకు ఆదాయ పరిమితి సంవత్సరానికి లక్షా యాభై వేల రూపాయలను, అర్బన్ ప్రాంతంలో రెండు లక్షల రూపాయల ఆదాయం ఉన్నవారిని అర్హులుగా గుర్తించడం జరుగుతుంది. హైకోర్టు, సుప్రీం కోర్టు

ఆదేశాల మేరకు ఈ ప్రొఫెషనల్ కోర్సులు చదివే వారికి వేరియబుల్ ఫీజులు నిర్ణయించడమైంది. ఇందులో బీఈ, బీటెక్, బీఆర్క్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఫార్మసీ, ఎంటెక్, ఫార్మా డి, ఫార్మా వంటి వృత్తి పరమైన కోర్సులకు అడ్మినిస్ట్రేషన్ మరియు ఫీజు రెగ్యులేటరీ కమిటీ ద్వారా ఈ వేరియబుల్ ఫీజు నిర్ణయించడం జరుగుతుంది. బీఈడీ, బీపెట్, ఎల్ఎల్బి, ఎల్ఎల్ఎమ్, పీజీ మెడికల్, డెంటల్, ఫార్మసీ వంటి కోర్సులకు ప్రతి మూడు సంవత్సరాలకు ఇతర కోర్సులకు సంబంధించిన రుసుము ఎప్పటికప్పుడు నియంత్రణ సంస్థలు ఉంటే ఆ సంబంధిత విశ్వవిద్యాలయాలు లేదా బోర్డులు నిర్ణయించడం జరుగుతుంది. అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులందరికీ కళాశాల మరియు కోర్సులతో సంబంధం లేకుండా పూర్తి ట్యూషన్ ఫీజు రీయంబర్స్‌మెంటు మంజూరు చేయడం జరుగుతుంది. ఇంజినీరింగ్ కోర్సుల్లో పదివేల వరకు ఎంసెట్ ర్యాంకు పొందిన ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ మినహా ఇతర అర్హత కలిగిన విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంటు చేయడం జరుగుతుంది. ఈసెట్‌లో వెయ్యి ర్యాంకు వరకు ఇంటిగ్రేటెడ్ ర్యాంకు పొందిన ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ కాకుండా ఇతర విద్యార్థులందరికీ కూడా పూర్తి రీయింబర్స్‌మెంటు అందించడం జరగుతుంది.

ప్రతి సంవత్సరం ఈ పథకం ద్వారా ఎంతమందికి లబ్ధి చేకూరుతుందని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. ఈ పథకం ద్వారా 2014-15 సంవత్సరంలో 13,70,673 మంది విద్యార్థులు లబ్ధి పొందారు, దీని కొరకు రూ.1618,08,00,000లు వారికి అందజేయడం జరిగింది. 2015-16 సంవత్సరంలో 17,27,494 మంది విద్యార్థులు లబ్ధి పొందారు, దీని కొరకు రూ.1998,08,00,000లను అందజేయడం జరిగింది. 2016-17 సంవత్సరంలో 21,17,992 మంది విద్యార్థులు లబ్ధి పొందారు, దీని కొరకు రూ.2894,53,00,000 అందజేయడం జరిగింది. 2017-18 సంవత్సరంలో 15,62,604 మంది విద్యార్థులు లబ్ధిపొందారు, దీని కొరకు రూ.2463,41,00,000 అందజేయడం జరిగింది. 2018-19 సంవత్సరంలో 19,81,956 మంది విద్యార్థులు లబ్ధి పొందారు, దీని కొరకు రూ.2562,35,00,000లు అందించడం జరిగింది. 2019-20 సంవత్సరంలో 20,39,228 మంది విద్యార్థులు లబ్ధి పొందారు దీని కొరకు రూ.2462,20,00,000లను అందచేయడం జరిగింది. 2020-21వ సంవత్సరంలో 13,33,270 మంది విద్యార్థులు లబ్ధి పొందారు, దీని కొరకు రూ.1481,50,00,000లను అందించడం జరిగింది. 2021-22 సంవత్సరంలో 18,67,922 మంది విద్యార్థులు లబ్ధి పొందారు, దీని కొరకు రూ.2255,30,00,000లను అందజేయడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఫీజు రీయంబర్స్‌మెంటు ప్రోగ్రామ్ ప్రాసెస్‌లో ఉంది, అందరికీ సకాలంలో అందజేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Question Hour is over. All the papers included in the Agenda are deemed to have been laid on the Table of the House:

PAPERS LAID:

1. A copy of the 1st Annual Report & Accounts of the Telangana State Leather Industries Promotion Corporation Limited for the Year, 2015-2016, as required under Section 395(1)(b) of the Companies Act, 2013, along with reasons for delay.

వాయిదా ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్:- శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు మరియు ఇతరులు.. క్రిష్ణా, గోదావరి నదులపై ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ సాగునీటి నిర్మాణాల నిలుపుదలను మరియు నదీ జలాల వినియోగం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

శ్రీ ఎం.రఘునందన్‌రావు గారు రాష్ట్రంలోని జర్నలిస్టులకు భూమి కేటాయింపుపై చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

GOVERNMENT BILLS:

MR. SPEAKER:- Now, Government Bills. I request the Minister for Agriculture to move the Motion for taking into consideration, the Professor Jayashankar Telangana State Agricultural University (Amendment) Bill, 2023.

SRI SINGIREDDY NIRANJAN REDDY (MINISTER FOR AGRICULTURE, CO-OPERATION AND MARKETING):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Professor Jayashankar Telangana State Agricultural University (Amendment) Bill, 2023, be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minster for Agriculture to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి :- అధ్యక్షా, ప్రొ.జయశంకర్ విశ్వవిద్యాలయం దాని అనుబంధంగా ఉండే కళాశాలలకు అనుబంధపు గుర్తింపును ఇవ్వడం చట్టం పరంగా ఇప్పుడు ఉండే విషయం. చట్ట పరంగా ఈ రాష్ట్రం పరిధిలో ఎక్కడైనా, ఏవైనా వ్యవసాయ కళాశాలలు ఉంటే వాటిని takeover చేసుకునే అధికారం కూడా విశ్వవిద్యాలయానికి ఉంది, విశ్వవిద్యాలయ చట్టం అనుమతిస్తుంది. ఇందులో తెచ్చిన రెండు చిన్న సవరణలు ఏమిటంటే, ఒకటి– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారి వినూత్న ఆలోచనతో రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను మంజూరు చేసింది. 15 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలలో అందులో ఉమెన్ డిగ్రీ కాలేజీలు కూడా ఉన్నాయి. మొదటిసారిగా ఈ బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ముఖ్యమంత్రిగారి ఆలోచన ఏమిటంటే రెగ్యులర్‌గా కన్వెన్షనల్‌గా ఉండే కోర్సుల్లో కాకుండా ఉదాహరణకు– B.com, B.A, B.sc. ఉన్నాయి, సాంప్రదాయంగా అవే పాత కోర్సులు కాకుండా, ఉపాధినిచ్చే కొత్త రకమైన కోర్సులు ఏవైనా సరే కళాశాలలో Introduce చేసుకోడానికి అవకాశం కల్పించాలని వినూత్నంగా ఆలోచన చేసింది. ఆ రకంగా చేయాలంటే ఈ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, ఆయా జిల్లాల్లో ఏర్పడ్డ కాలేజీలు, భౌగోళికంగా ఏ జిల్లాలో ఉంటే ఆ జిల్లాలో ఏ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నాయో, ఉదాహరణకు– వరంగల్‌లో, కరీంనగర్‌లో ఏదైనా ఒక రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల వచ్చింది అంటే ఇప్పుడు అక్కడ వ్యవసాయ కళాశాల స్థానిక జనరల్ యూనివర్సిటీ పరిధిలోకి వచ్చేస్తుంది. ఉదాహరణ– కరీంనగర్‌లో బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ వచ్చింది, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అక్కడ ఉన్న శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోకి వస్తుంది. కానీ అదే రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలో వినూత్నంగా ఎంసెట్ ద్వారా సెలెక్ట్ అయిన పిల్లలు ఎవరైతే ఉన్నారో రెసిడెన్షియల్‌గా వాళ్లకు అగ్రికల్చర్ కోర్సులు అందులో Introduce చేస్తున్నాము కాబట్టి, it is nothing but అగ్రికల్చర్ కాలేజీగా function అవుతుంది. Residential Degree College will function as Agriculture Degree College. అప్పుడు ఆ కళాశాలకు ఇచ్చే గుర్తింపు ఏదైతే ఉంటుందో అది వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇవ్వవలసి ఉంటుంది. దానికోసం మాత్రమే ఈ చిన్న సవరణ. కొత్తగా ఏర్పాటైన ఈ రాష్ట్రంలో అదనపు వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు ఇది పరోక్షంగా తోడ్పడుతుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రభుత్వం మంజూరు చేసేవి గాక బీసీ సంక్షేమ శాఖ, భవిష్యత్తులో ఎస్సీ సంక్షేమ శాఖకు కూడా కళాశాలలను మంజూరు చేస్తే వాటిని ఎక్కడైనా అగ్రికల్చర్ కోర్సులు Introduce చేస్తే అందులో అవి Definite గా అగ్రికల్చర్ కాలేజీల కింద కన్వర్ట్ అవుతాయి, యూనివర్సిటీ దానికి Affiliation ఇస్తుంది. అందుకోసం ఆ Affiliation ఇచ్చే Affiliated College అనే చిన్న సవరణ, చిన్న Incorporation అందులో జరగాలి, దాని కోసం ఈ Amendment కోరాము.

12.20 మ. అదే విధంగా బిఎస్‌సి (ఆనర్స్) అనే ప్రత్యేక కోర్సు ఉంటుంది. దానినే కాలేజ్ ఆఫ్ హోమ్ సైన్స్ అని అంటారు. కాలేజ్ ఆఫ్ హోమ్ సైన్స్ అనే నామన్‌క్లేచర్‌ను

కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సర్వీసెస్ కింద నామన్క్లేచర్ ఛేంజ్ చేయడం జరిగింది తప్ప అంతకు మించి వేరే ఏం లేదు. ఇది చాలా సాధారణమైన చిన్న అమండ్‌మెంటు. కాబట్టి దీనిని క్యారీ అవుట్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు ఎక్స్‌ప్లెయిన్ చేసిన దాంట్లో రిప్లై కూడా కవర్ అయింది. Reply by the Ministers also is over. Now, the question is:

"That the Professor Jayashankar Telangana State Agricultural University (Amendment) Bill,2023 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSE 2- 4, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

There are no amendments to the Clauses 2 to 4, Clause 1, enacting formula and long title and they are before the House. The question is:

"That the Clauses 2 to 4, Clause 1, enacting formula and long title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

Now I request the Minister for Agriculture to move the motion for passing the Bill.

SRI SINGIREDDY NIRANJAN REDDY (MINISTER FOR AGRICULTURE, COOPERATION AND MARKETING):-Speaker Sir, I beg to move:

"That the Professor Jayashankar Telangana State Agricultural University (Amendment) Bill, 2023 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Professor Jayashankar Telangana State Agricultural University (Amendment) Bill, 2023 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

I request the Minister for Panchayat Raj to move the motion for taking into consideration of the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ, RURAL DEVELOPMENT AND RURAL WATER SUPPLY):- Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023, be taken into consideration."

MR. SPEAKER:- Motion moved. I request the Minister for Panchayat Raj to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, షెడ్యూల్-VIII .. ఈ బిల్లు భద్రాచలం, సారపాక మరియు ఆసిఫాబాద్‌లకు సంబంధించి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయుటకు సవరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పొడెం వీరయ్య:- అధ్యక్షా, భద్రాచలంలో దాదాపు లక్ష మంది జనాభా కలిగి ఉంటుంది. దయచేసి దానిని మూడు గ్రామపంచాయతీలుగా విభజిస్తే ఎలా? అదొక చారిత్రాత్మకమైన ప్రాంతం. రాముడు నడియాడిన గడ్డ. కాబట్టి దానిని ప్రత్యేకంగా దృష్టిలోకి తీసుకొని మూడు పంచాయతీలుగా విభజించడం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా తీసుకొని దానిని మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తే బాగుంటుందనేది నా ముఖ్యమైన ఉద్దేశం. ఒకవేళ పెట్టాలనుకుంటే ఒకే గ్రామ పంచాయతీగా పెట్టడానికి వీలుంటే ఆ రకంగానైనా పెడితే బాగుంటుందనేది నా యొక్క సలహా. ఎందుకంటే నేనొక స్థానిక శాసన సభ్యుడిగా తమరి ద్వారా ఈ రాష్ట్రపంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

గారిని, ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా కోరుకుంటున్నాను. ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైనది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు దీని మీద ప్రత్యేక చొరవ తీసుకొని మూడు గ్రామ పంచాయతీలు కాకుండా ఒకే గ్రామ పంచాయతీగా లేదంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపైనా మునిసిపాలిటీ చేస్తే బాగుంటుందని నా ముఖ్య ఉద్దేశమని తెలియజేస్తున్నాను.

శ్రీ బానోతు శంకర్ నాయక్:– అధ్యక్షా, గతంలో కూడా ప్రభుత్వానికి, మంత్రి గారికి ఇవ్వడం జరిగింది. నా నియోజకవర్గంలో అయిదు పెద్ద గ్రామాలు కొత్త గ్రామ పంచాయతీలు కావడం కొంచెం ఆలస్యమైంది. రాములు తండ, చంద్రు తండ, గణేషక్కుత తండ అనే అయిదు గ్రామాలు పెద్ద, పెద్ద తండాలున్నాయి, వాటిని కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:– అధ్యక్షా, ఈ బిల్లును వీరయ్య గారు కూడా అర్థం చేసుకోవాలి. ఈ బిల్లు భద్రాచలం, సారపాక మరియు ఆసిఫాబాద్‌లకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడానికి సంబంధించినది. తెలంగాణ మునిసిపాలిటీ చట్టం 2019 లేదా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం,2018లో గాని ప్రస్తుత ఈ గ్రామాలు ఎన్నుకోబడిన సంఘాలు ఇప్పటివరకు లేవు. పైన పేర్కొన్న మూడు గ్రామాలను మునిసిపాలిటీగా నోటిఫై చేయాలని గత మునిసిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ శాఖ ప్రతిపాదించింది. అయితే భారత రాజ్యాంగంలోని Part-IX(a) లోని ఆర్టికల్ – 243 Z(c) 3 సూచించిన విధంగా పార్లమెంటు షెడ్యూల్ ప్రాంతాలను విస్తరించే వరకు రాష్ట్రంలో షెడ్యూల్ ప్రాంతాలను మునిసిపాలిటీగా చేయడం సాధ్యం కాదని స్పష్టంగా చెప్పడం జరిగింది.

భద్రాచలం గ్రామ పంచాయతీలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర చర్యలను సవాల్ చేస్తూ హైకోర్టుకు చాలామంది పిటిషన్‌లను పెట్టడం జరిగింది. దీనిపై తక్షణమే చర్య తీసుకోవాని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశించింది. దీని ప్రకారం కొమరంభీమ్, ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టర్ ఆసిఫాబాద్ భద్రాచలం మరియు సారపాకలు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో 50వేల 87 జనాభాతో 2వేలా 47 ఎకరాల విస్తీర్ణంతో భద్రాచలం ఉన్నది. వీరయ్య గారు చెప్పినట్లుగా లక్ష మంది జనాభాతో ఇది చాలా పెద్దది. ఆ గిరిజన జనాభా 4వేలా 680 మంది, పరిపాలన వికేంద్రీకరణకు మరియు సమర్థవంతమైన పాలన కోసం భద్రాచలాన్ని మూడు గ్రామ పంచాయతీలను చెయ్యక తప్పలేదు. దానిని ఒకే గ్రామ పంచాయతీ చెయ్యడానికి అవకాశం లేదు, చేస్తే మునిసిపాలిటీ చేయాలి. కానీ మునిసిపాలిటీ చేసేందుకు ఒప్పుకునే పరిస్థితి లేదు. భద్రాచలం, సీతారాంనగర్, శాంతినగర్, భద్రాచలం మండలంలో భద్రాచలం జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగింది.

అదే విధంగా సారపాక గ్రామం ఐటిసి కంపెనీతోబాటు ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా ఉన్నది, వారి జనాభా కూడా అధికంగా ఉన్నది. ఇది కూడా భద్రాచలానికి పక్కనే ఉంటుంది. భౌగోళికంగా 4వేలా 200 ఎకరాల విస్తీర్ణంలో 20వేల జనాభా ఉన్నది. వీరయ్య గారు చెప్పినట్లుగా ఇదంతా కలిపితే లక్ష జనాభా ఉంటారు. 20వేలా 128 జనాభా ఉంటే అందులో గిరిజనులు 2,202, ఇది 30వార్డులను కలిగి గోదావరి నది దగ్గర శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయ ప్రవేశం ద్వారానే ఇది పనిచేస్తున్నది. అందుకే సారపాక గ్రామపంచాయతీని రెండు గ్రామపంచాయతీలుగా చేయడం జరిగింది. సారపాక మరియు ఐటిసి గ్రామాలు బూర్గంపహాడ్ మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగింది.

అదే మాదిరిగా ఆసిఫాబాద్ గ్రామ పంచాయతీని కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో కేంద్రంగా ఆసిఫాబాద్, జనకాపురం, రాజంపేట, కొడ్డపల్లి అనే నాలుగు రెవెన్యూ గ్రామాలు కలిగి ఉన్నది. వీరయ్య గారు చెప్పిన సమస్య అక్కడ కూడా ఉన్నది. రాజంపేట గ్రామం, కొమరంభీమ్ ఏజెన్సీ గ్రామాలు చాలా తక్కువ విస్తీర్ణం కలిగి ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 185 ఎకరాల విస్తీర్ణంతో వెయ్యి 794 మంది ఉన్నారు. ప్రస్తుత అంచనా జనాభా వెయ్యి 973 కావున రాజంపేట ప్రత్యేక గ్రామంగా మార్చడం చాలా ముఖ్యమైనది. తదనుగుణంగా మంత్రి మండలి ముందు ప్రతిపాదనలను ఉంచబడింది మరియు తెలంగాణ షెడ్యూల్-VIIIకి సవరణ చేయడం ద్వారా భద్రాచలం, సారపాక, మరియు రాజంపేట ఏజెన్సీ గ్రామాలను ఒకటి లేదా అంతకంటే ఎక్కువ గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడానికి మంత్రిమండలి తీర్మానం ఆమోదించడమైనది. కావున పంచాయతీరాజ్ చట్టం 2018 షెడ్యూల్-VIIIకి సవరణ చేయడానికి శాసనసభ ముందు బిల్లు ఉంచడమైనది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 3(ii) ప్రకారం రాష్ట్ర శాసనసభ ఈ చట్టాన్ని సవరణ ద్వారా చట్టం యొక్క షెడ్యూల్-VIIIకి సవరించుతూ లేదా జోడించవచ్చు లేదంటే మార్చవచ్చు. ఏదైనా గ్రామం నుండి స్థానిక ప్రాంతాన్ని వేరు చేయడం ద్వారా లేదా రెండు లేదా అంతకంటే ఎక్కువ గ్రామాలు లేదా గ్రామాల భాగాలను కలపడం ద్వారా లేదా ఏకైక స్థానిక సంస్థలు ఏదైనా గ్రామంలో ఒక భాగాన్ని కలపడం ద్వారా కొత్త గ్రామాన్ని ఏర్పాటు చేయవచ్చు. దీని ప్రకారం తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ –V, షెడ్యూల్-VIIIను సవరించడం ద్వారా ఎగువ గ్రామాలకు ఏర్పాటు గ్రామాలను చేయాలని నిర్ణయించారు. అందుకనుగుణంగా ఈ బిల్లును ఆమోదించాల్సిందిగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.

12.30 మ. **MR. SPEAKER:-** Reply by Minister is over. The question is:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023, be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Now, I request the Minister for Panchayat Raj to move the motion for passing the Bill.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ, RURAL DEVELOPMENT AND RURAL WATER SUPPLY): Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023, be passed."

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023, be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2023-24:

THIRD AND LAST DAY of voting of Demands for Grants for 2023-24:

Now, I request the Minister for Finance on behalf of the Chief Minister to move the Demand No.XXXIII(33)–Irrigation and Command Area Development, Demand No.II(2)-Governor and Council of Ministers and

Demand No.IV(4)-General Administration and Elections.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE) (Deputizing the Hon'ble Chief Minister)**:-** Hon'ble Speaker Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.26446,97,73,000/- under Demand No.XXXIII(33)- Irrigation and Command Area Development."

"That the Government be granted a sum not exceeding Rs.29,14,60,000/- under Demand No.II(2)- Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.315,88,00,000/- under Demand No.IV(4)-General Administration and Elections."

MR.SPEAKER:- Now, I request the Minister for Finance, to move the Demand No.XVI (16) –Medical and Health and Demand No.IX(9)-Fiscal Administration, Planning, Surveys and Statistics.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.11585,48,63,000/- under Demand No.XVI(16)–Medical and Health."

"That the Government be granted a sum not exceeding Rs.23207,08,99,000/- under Demand No.IX(9)-Fiscal Administration, Planning, Surveys and Statistics."

MR. SPEAKER:- Now, I request the Minister for Animal Husbandry on behalf of the Chief Minister to move the Demand No.VII(7)-Commercial Taxes Administration .

SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY, FISHERIES, DIARY DEVELOPMENT AND CINEMATOGRAPHY) (Deputizing the Hon'ble Chief Minister)**:-** Hon'ble Speaker Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.329,02,82,000/- under Demand No.VII(7)-Commercial Taxes Administration ."

MR. SPEAKER:- Now, I request the Minister for Animal Husbandry, Fisheries, Diary Development and Cinematography to move the Demand No.XXVIII(28)-Animal Husbandry and Fisheries.

SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY, FISHERIES, DIARY DEVELOPMENT AND CINEMATOGRAPHY):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2035,63,36,000/- under Demand No.XXVIII(28)-Animal Husbandry and Fisheries."

MR. SPEAKER:- Now, I request the Minister for Home, Prisons and Fire Services to move the Demand No.X(10)-Home Administration.

SRI Md. MAHAMOOD ALI (MINISTER FOR HOME, PRISONS AND FIRE SERVICES):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.9598,97,29,000/- under Demand No.X(10)-Home Administration."

MR. SPEAKER:- Now, I request the Minister for Agriculture, Co-operation and Marketing to move the Demand No.XXVII(27)-Agriculture and Demand No.XXX(30)-Cooperation.

SRI S. NIRANJAN REDDY (MINISTER FOR AGRICULTURE, CO-OPERATION AND MARKETING):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.20890,25,97,000/- under Demand No.XXVII(27)-Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs.142,09,87,000/- under Demand No.XXX(30)-Co-operation."

MR. SPEAKER:- Now, I request the Minister for Panchayat Raj & Rural Development and RWS to move the Demand No.XXXI(31)-Panchayat Raj and Demand No.XXXII(32)-Rural Development.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND RWS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.14369,23,03,000/- under Demand No.XXXI(31)-Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs.12493,21,74,000/- under Demand No. XXXII(32)-Rural Development."

MR. SPEAKER:- Now, I request the Minister for Transport to move the Demand No.VIII(8)-Transport Administration.

SRI P. AJAY KUMAR (MINISTER FOR TRANSPORT):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1644,46,54,000/- under Demand No.VIII(8)-Transport Administration."

MR.SPEAKER:- Demands are moved. Cut Motion No's. 112-164 are deemed to have been moved.

DEMAND No. XXXIII - IRRIGATION AND COMMAND AREA DEVELOPMENT

112. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 26446,97,73,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-

Government has failed to protect the rights in utilizing the Krishna and Godavari River Water before the Krishna and Godavari River Board Management.

113. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 26446,97,73,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-

Government has failed to provide compensation to the farmers who lost their agricultural lands under various Irrigation projects, there by farmers are agitating for their rights.

114. To reduce the allotment of Rs. 26446,97,73,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-

Government failed to take proper measures and also in providing compensation to the farmers whose lands are submerged due to backwater of the Medigadda Barrage built under Kaleshwaram Lift Irrigation Scheme. The farmers have intensified their agitation in Jayashankar Bhupalapally District.

115. To reduce the allotment of Rs. 26446,97,73,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-

Thousands of Crores of rupees have been misappropriated in construcing the Kaleshwaram Lift Irrigation Scheme by Re-designing and escalation of Budget from 38,000 crores to more than one lakh crores.

116. To reduce the allotment of Rs. 26446,97,73,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-

Government has failed to provide irrigation water to additional ayacut other than fixed ayacut under Kaleshwaram Lift Irrigation Scheme.

DEMAND No. IV - GENERAL ADMINISTRATION AND ELECTIONS

117. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 315,88,00,000/- for General Administration and Elections by Rs. 100/-

Government Guest Houses which are uner GAD (Accom.) situated in Hyderabad, are not maintained properly, thereby the Guests who are visiting Hyderabad are facing lot of problems.

118. Sri Bhatti Vikkramarka Mallu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 315,88,00,000/- for General Administration and Elections by Rs. 100/-

Large Scale irregularities have taken place in the enrollment of new names in the Electroll Rolls.

119. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 315,88,00,000/- for General Administration and Elections by Rs. 100/-

Government has failed in removing the duplicate and dead names from the Electoral Rolls, there by rigging is taking place in the State in various elections.

120. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 315,88,00,000/- for General Administration and Elections by Rs. 100/-

State Government as well as the District Collectors and other Officials are violating the Protocol Norms in dealing with Hon'ble Legislators.

DEMAND No. XVI - MEDICAL AND HEALTH

121. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11585,48,63,000/- for Medical and Health by Rs. 100/-

The Corporate/Private Hospitals are not admitting the patients who are having Arogyasri cards as the Government has not cleared crores of rupees dues.

122. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11585,48,63,000/- for Medical and Health by Rs. 100/-

Due to negligence of the Doctors and other medical staff, two females have lost their lives who underwent for delivery in Government Hosptial, Malakpet, Hyderabad.

123. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11585,48,63,000/- for Medical and Health by Rs. 100/-

Government has issued Health Cards to all the Government employees for availing Cash Less treatment in all the corporate Private hospitals. But the Corporate/Private Hospitals are not providing treatment as Government has failed to pay hundreds of crores of rupees dues.

124. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11585,48,63,000/- for Medical and Health by Rs. 100/-

Government is not sanctioning the required Budget to the prestigious Osmania Hospital as the building is in most dilapidated condition. The patients are facing lot of problems.

125. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11585,48,63,000/- for Medical and Health by Rs. 100/-

Thousands of posts pertaining to Doctors, Nurses, Para Medical Staff and others are lying vacant for the past several years. Government has failed in filling up of these posts in various Government Hospitals in State, thus the patients are facing lot of problems.

DEMAND No. VII - COMMERCIAL TAXES ADMINISTRATION

126. Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 329,02,82,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

Government has failed to conduct Audit on Taxes there by Government is loosing crores of rupees to its exchequer.

127. To reduce the allotment of Rs. 329,02,82,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

Thousands of crores of rupees of Commercial Tax is due to the Government. Government has not initiated any action to collect these Taxes.

128. To reduce the allotment of Rs. 329,02,82,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

Some of the firms are creating fake GST invoices. But the Commercial Taxes Department is not taking any action in this regard.

129. To reduce the allotment of Rs. 329,02,82,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

Large Scale irregularities took place in the transfer of employees in the Commercial Taxes Department. Huge amount is demanded for posting in key postings. Government has not taken any action in this regard.

DEMAND No. VIII - ANIMAL HUSBANDRY AND FISHERIES

130. Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2035,63,36,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

Large Scale adultrated milk is being prepared in the State and supplied to house holds and to the Hotels, there by health hazards are causing to the people.

131. To reduce the allotment of Rs. 2035,63,36,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

Large Scale irregularities took place in collection of Milk, Employees transfers and in promotions in Animal Husbandry Department. No action taken by Government.

132. To reduce the allotment of Rs. 2035,63,36,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

Large Scale irregularities took place in the distribution of Sheeps, Buffaloes etc. Government has not taken any action in this regard.

133. To reduce the allotment of Rs. 2035,63,36,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

Large Scale irregularities took place in free distribution of Fish, Prawns to the beneficiaries. The Government has procured cheap quality of Fish and Prawns there by heavy loss occurred to Government exchequer.

134. To reduce the allotment of Rs. 2035,63,36,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

Veterinary Doctor's posts are lying vacant for the last several years. There by the farmers of various animals are facing lot of problems. Vaccines and other medicines are not available in Veterinary Hospitals. No action has taken by the Government in this regard.

DEMAND No. X - HOME

135. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9598,97,29,000/- for Home by Rs. 100/-

Police officials have completely failed in controlling the serial chain snatchings in the State specially with reference to Hyderabad city.

136. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9598,97,29,000/- for Home by Rs. 100/-

Entire Police Department has failed in controlling crime in the State, there by Rapes, Kidnaps, Thefts, Attrocities on Women and Girl Child in day light murders etc., have increased drastically.

137. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9598,97,29,000/- for Home by Rs. 100/-

Traffic Police are mainlly concentrating on clicking photos for e-challans instead of controlling Traffic there by heavy traffic jams are occurring in Hyderabad and causing lot of problems to the vehiclular traffic.

138. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9598,97,29,000/- for Home by Rs. 100/-

Regarding hike of salary and also regularization of services of Home Guards have not been done by the Government, thereby thousands of Home Guards are suffering a lot.

139. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 9598,97,29,000/- for Home by Rs. 100/-

Government has completely failed in controlling the misuse and illegally availing the services of their subordinate employees by the Higher Officials.

DEMAND No. XXVII - AGRICULTURE

140. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 20890,25,97,000/- for Agriculture by Rs. 100/-

పంటల రుణ మాఫీని పూర్తి చేయనందుకు నిరసనగా.

141. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 20890,25,97,000/- for Agriculture by Rs. 100/-

రుణ భారం కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతాంగాన్ని రక్షించడానికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

142. To reduce the allotment of Rs. 20890,25,97,000/- for Agriculture by Rs. 100/-

వ్యవసాయ యాంత్రీకరణ విషయంలో పూర్తి స్థాయిలో చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

143. To reduce the allotment of Rs. 20890,25,97,000/- for Agriculture by Rs. 100/-

పావలా వడ్డీ పథకాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నందుకు నిరసనగా.

144. To reduce the allotment of Rs. 20890,25,97,000/- for Agriculture by Rs. 100/-

కౌలు రైతుల ప్రయోజనాలను కాపాడటానికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND No. XXX - CO-OPERATION

145. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 142,09,87,000/- for Co-operation by Rs. 100/-

Misappropriation of Crore of rupees is being taking place in various Co-operative Banks, Example Rs. 3.00 Crores have been misappropriated in Bhadradri Co-operative Urban Bank. But no action has been taken.

146. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 142,09,87,000/- for Co-operation by Rs. 100/-

Rs. 6.9 crores have been illegally transferred from Mahesh Co-operative Bank Hyderabad. Due to bank authorities' negligence, hakers have tampered. Government has not taken any action in this regard.

147. To reduce the allotment of Rs. 142,09,87,000/- for Co-operation by Rs. 100/-

Large scale irregularities took place in the Jubilee Hills Co-operative House Building Society Limited, Hyderabad. But Government has failed to take action against the responsible persons.

148. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 142,09,87,000/- for Co-operation by Rs. 100/-

Rs. 7.32 crores of rupees have been illegally diverted from DCC Bank, Khammam, for the construction of Hospital, which is against the norms. No action has been taken in this regard.

149. To reduce the allotment of Rs. 142,09,87,000/- for Co-operation by Rs. 100/-

Several employees of Co-operative Department are working in other Departments on Deputation for the past several years, which

is illegal. No action has been taken by the Government in this regard.

DEMAND No. XXXI - PANCHAYAT RAJ

150. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 14369,23,03,000/- for Panchayat Raj by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయతీలకు అభివృద్ధి పనుల బకాయి నిధులను సకాలములో చెల్లించనందుకు.

151. Sri Bhatti Vikramarka Mallu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 14369,23,03,000/- for Panchayat Raj by Rs. 100/-

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో జీతాలను చెల్లించనందుకు.

152. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 14369,23,03,000/- for Panchayat Raj by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయతీలో రహదారి సౌకర్యాలు అస్తవ్యస్తంగా ఉన్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు.

153.To reduce the allotment of Rs. 14369,23,03,000/- for Panchayat Raj by Rs. 100/-

అనేక మంది సర్పంచులకు గౌరవ వేతనాన్ని చెల్లించనందుకు.

154. Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 14369,23,03,000/- for Panchayat Raj by Rs. 100/-

ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రోత్సాహక నిధులను విడుదల చేయనందుకు.

DEMAND No. XXXII - RURAL DEVELOPMENT

155. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12493,21,74,000/- for Rural Development by Rs. 100/-

Thousands of applications are pending with regard to construction of check Dams with an intention to increase the water source at under ground. But the Government has failed to clear the pending applications.

156. To reduce the allotment of Rs. 12493,21,74,000/- for Rural Development by Rs. 100/-

The ruling BRS Party Sarpanches are behaving in most brutal manner. A physically handicapped NREGS labour asked for his amount in Mahabubnagar District in the Hanvada Village, the Sarpanch abused and beaten him with his legs. No action from Government.

157. To reduce the allotment of Rs. 12493,21,74,000/- for Rural Development by Rs. 100/-

Large Scale irregularities are taking place in the implementation of Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme (MNREGA). This was enclosed by the Union Minister for Rural Development for a question raised in Parliament.

158. To reduce the allotment of Rs. 12493,21,74,000/- for Rural Development by Rs. 100/-

For the last eight years, the Government is due for an amount of Rs. 4,000 crores of Interest arrears to self Help Groups. Government has to repay back the said amount to SHG.

159. To reduce the allotment of Rs. 12493,21,74,000/- for Rural Development by Rs. 100/-

Bankers are charging 3.5% on linkage loans availed by SERP, thereby SERP employees are facing lot of problems.

DEMAND No. VIII - TRANSPORT ADMINISTRATION

160. Sri Turupu Jayaprakash Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1644,46,54,000/- for Transport Administration by Rs. 100/-

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సిటీ బస్సు సర్వీసుల సంఖ్యను తగ్గిస్తున్నందుకు నిరసనగా.

161. To reduce the allotment of Rs. 1644,46,54,000/- for Transport Administration by Rs. 100/-

ఆర్టీసీ ఉద్యోగుల పీ.ఎఫ్. బకాయిల చెల్లింపులో అలసత్వం చూపుతున్నందుకు నిరసనగా.

162. To reduce the allotment of Rs. 1644,46,54,000/- for Transport Administration by Rs. 100/-

ఆర్టీసీలో లేడీ కండక్టర్ల విధి నిర్వహణ సమయ వేళల విషయంలో యాజమాన్యంవారు వేధింపులకు గురి చేస్తున్నందుకు నిరసనగా.

163. To reduce the allotment of Rs. 1644,46,54,000/- for Transport Administration by Rs. 100/-

ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ బస్సుల వలన జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

164. To reduce the allotment of Rs. 1644,46,54,000/- for Transport Administration by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ఆర్టీసీ బస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కొరత ఉన్నప్పటికీ సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

MR. SPEAKER:- Cut-Motions from 112-164 are Moved.

Now, Tea break.

(The House then adjourned for tea-break at 12.37 P.M.)

1.15 మ. **(After tea break, the House re-assembled at 1.15 P.M. with the Hon'ble Speaker in the Chair)**

MR. SPEAKER:- Please resume your seats. Now, the discussion on Demands for Grants for the year 2023-24. Sri Chennamaneni Ramesh.....

శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ):– అధ్యక్షా, సహకార సంఘం, సహకార వ్యవస్థ గురించి పెట్టిన పద్దులపై మాట్లాడేందుకు నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు వ్యవసాయ శాఖ మంత్రిగారు నిరంజన్ రెడ్డి గార్ల నాయకత్వంలో సహకార రంగానికి పెద్దపీట వేసే విధంగా రకరకాలైన కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖా రంగాలకు ఎన్నికలు జరిపి రాజకీయాలకతీతంగా పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా వాటిని బలోపేతం చేయడం ఒక కీలకమైనటువంటి అంశం. వీటి ప్రాధాన్యత మీకు కూడా తెలుసు అధ్యక్షా. వ్యవసాయ రంగానికి సాగునీరు, విద్యుచ్ఛక్తిలను అందజేయడంతోపాటూ పెద్దఎత్తున వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు కూడా వ్యవసాయ రంగంతో ఆధారపడి ఉన్నాయి కాబట్టి అవి తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం జరిగి లాభాల బాటలో నడుస్తున్నాయని సంతోషంగా చెప్పుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాలలోనే కాకుండా పట్టణ ప్రాంతాలలో కూడా గతంలో మూతపడ్డ కొన్ని సంఘాలు కూడా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత పునరుత్తేజాన్ని సంతరించుకున్నటువంటి ఉదాహరణలు కూడా నేను చెప్పదలచుకున్నాను. మహిళల ప్రాజెక్టులు కావచ్చు, చేతి వృత్తి పనులవారు కావచ్చు, అసంఘటిత రంగంలో ఉన్నటువంటి కార్మికులు కావచ్చు, బడుగు, బలహీన వర్గాల సహకార సంఘాలు కావచ్చు అన్ని చేతివృత్తుల వారు కూడా ఉన్నారు. చేతి వృత్తుల ప్రాధాన్యత పెరిగింది కాబట్టి వారికి ప్రభుత్వం పెద్దఎత్తున

సహకారం చేస్తున్నది కాబట్టి అక్కడ ఉత్పాదక శక్తి పెరిగి సహకార సంఘాలు ఈరోజు లాభాల బాటలో ముందుకు పోతున్న సంగతి మనం గ్రామీణ ప్రాంతంలో చూస్తున్నాము.

సహకార సంఘం గురించి మాట్లాడేటప్పుడు వాస్తవంగా ఒక కోఆపరేటివ్, ఒక సహకార సంఘం అనేటువంటి విషయమే కాకుండా నా ఉద్దేశ్యం ప్రకారం ప్రధానంగా ఈ మధ్య కాలంలో జరుగుతున్నటువంటి జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు చూసినట్లయితే మనం అభివృద్ధి పంథాలో వెళుతున్నప్పుడు, ప్రజల భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి చేస్తామనుకున్నప్పుడు, ఏ విధంగా ప్రజలను భాగస్వాములను చేయవచ్చు అనుకుంటే ప్రజలను భాగస్వామ్యం చేసేటువంటి అత్యుత్తమమైన సాధన సహకార రంగం ద్వారా జరుగుతుందని ప్రపంచ వ్యాప్తంగా కూడా రుజువైంది. ఇది మనం గ్రహించాలి. కార్పోరేటు పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్నటువంటి ప్రపంచం ఈరోజు .. మొన్న దావోస్‌లో కూడా అదే చర్చ జరిగింది. ఇంతపెద్ద మాద్యం ప్రపంచ వ్యాప్తంగా వచ్చింది. 2008-09 సంవత్సరంలో ప్రారంభమైన సంక్షోభం, రెసిషన్ ఇంకా తగ్గలేదు. విపరీతంగా ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ప్రపంచంలో అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి. వీటన్నిటికీ కారణం ఏమిటి అనుకున్నప్పుడు, గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు ఈరోజు చెపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మనదేశంలోనే మరింత ఎక్కువ ఉంది. ప్రజల భాగస్వామ్యం ద్వారా పేదరికాన్ని నిర్మూలించి, వారందరికీ సమాన అవకాశాలు ఇచ్చే విధంగా అవకాశం ఉన్నదా లేదా అనే విషయంపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. మరి దానికి ప్రత్యామ్నాయం ఏమిటి? ఒకవైపు ప్రభుత్వ రంగం అన్నింటిలో ఉండాలి, ప్రధాన పాత్ర పోషించాలి అని ఆలోచిస్తుంటే, ప్రైవేటు రంగం ఈ మధ్య కాలంలో విఫలమైంది, గ్లోబలైజేషన్ విఫలమైంది, యూరప్ దేశాలలో ఇంధన సమస్య వచ్చింది దాని కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగాయి, పెరుగుతున్నాయి.. ఇవన్నీ ఉన్నటువంటి తరుణంలో మార్పు అనేది రావాలని ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. మన దేశంలో కూడా ఈ చర్చ మొదటి నుంచీ జరుగుతుంది, ఇప్పుడు మరింత ఎక్కువైంది.

1.20 మ. కాబట్టి ఈ ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగం, రెండింటిని గతంలో మనం చూడడం జరిగింది. సహకార రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రధానమైనటువంటి సమస్య ఏదైతే ఉన్నదో పేదరికాన్ని నిర్మూలించడము, వనరుల సంరక్షణ మరియు వనరుల ఉపయోగం వంటివి సభ్యుల ద్వారా జరగాలి కాబట్టి, సహకార రంగానికి ఉన్న పాత్ర ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడింది. మన దేశంలో కూడా దానిగురించి ఆలోచించవలసిన అవసరం ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో మొదటి దశలో జరిగినటువంటి రాష్ట్ర అభివృద్ధిని మనం గమనించినట్లయితే, గత ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలలో, కనీస అవసరాలు, మౌలిక వసతుల కల్పన మీద, గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో మనం పెద్ద ఎత్తున దృష్టిని కేంద్రీకరించాము. అది సరైనటువంటి పాలసీ. రాబోయే కాలంలో కూడా ఈ సహకార రంగాన్ని మరింత ప్రోత్సహించి, ఎక్కడైతే ప్రభుత్వ రంగం అవసరముంటుందో, అక్కడ ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించాలి. ఉదాహరణకు విద్యుత్తు రంగం తీసుకుంటే, అది ప్రభుత్వ రంగంలోనే ఉండాలి. సింగరేణి కూడా ప్రభుత్వం రంగంలోనే ఉండాలి. రాష్ట్రంలో సహకార రంగాన్ని ముందుకు తీసుకు పోవడం కొరకు చేస్తున్న కృషి, దీర్ఘకాలికంగా మంచి ఫలితాలను ఇచ్చి, అందులో ఉన్న సభ్యులకు ఉపయోగపడుతుందని నా అభిప్రాయం.

మరి ఈ మాంద్యం పర్యవసానాలు, కొవిడ్ సంక్షోభం, ఇంధన ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, సామాన్య ప్రజల ఆర్థిక పురోగతికి అడ్డుకట్ట వేస్తుంది అధ్యక్షా. ఇప్పుడిప్పుడే మనం చూస్తున్నాము. పెద్ద ఎత్తున సంక్షోభం ఉన్నది. ఇందులో ఒక గమ్మత్తు కూడా ఉంది. ప్రతిసారీ మాంద్యం అని, రెసిషన్ అని ముద్దుముద్దు పేర్లు. వాస్తవానికి అది సంక్షోభం, క్రైసిస్.

కాబట్టి ఇది ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సమస్య. మన దేశంలో కూడా చూస్తున్నాము. ప్రైవేటీకరణ చేస్తూ, ఎటు పోతున్నాము? పెద్దపెద్ద గుత్త పెట్టుబడిదారులకు ప్రజా అవసరాలకు సంబంధించినటువంటి వాటిని చేతిలో పెడితే ఏం జరుగుతుందనేది మనం ఇవ్వాళ చూస్తున్నాము. కాబట్టి అలారం బెల్, అంటే రెడ్ లైట్ పడుతున్నది, ప్రపంచవ్యాప్తంగా, మన దేశంలో కూడా. కాబట్టి సహకార రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా వీటిని మనం ఎదుర్కొనే శక్తి ఉంటుందని అందరూ కూడా భావిస్తున్నారు. కాబట్టి ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ ద్వారా వ్యవసాయం కావచ్చు, పరిశ్రమలు కావచ్చు, సేవారంగాలలో పెరిగిపోతున్న అసమానతలకు ధీటైన జవాబు సహకార రంగం.

ఇందులో మరొక ప్రధానమైన అంశం ఉంది అధ్యక్షా. మీకు కూడా తెలుసు. మీకు కూడా అనుభవం ఉన్నది. ఉత్పాదక శక్తి, అదే విధంగా సామాజికన్యాయం. Efficiency and Equity ఈ రెండూ కూడా కలిసి ఉండేటటువంటి గొప్ప శక్తి ఈ సహకార రంగం. ప్రైవేటు రంగం ఎఫిషియెంట్‌గా ఉండొచ్చు కాని, సామాజిక న్యాయం చేకూర్చడంలో ప్రైవేట్ రంగం పూర్తిగా విఫలమయింది. అది కార్పొరేట్ రంగం కావచ్చు, లేదా ఇతర రంగాలు కావచ్చు. సహకార రంగంలో సభ్యులే యజమానులుగా ఉంటారు కాబట్టి, ఒక్కమాటలో చెప్పాలంటే, Co-operatives are Member owned business. సభ్యులే చేస్తారు ఆ బిజినెస్. అదే ఒక ప్రైవేటు రంగం అయితే అక్కడ షేర్ హోల్డర్స్ ఉంటారు. బ్యాంకులో విపరీతంగా అప్పులు తీసుకొచ్చి, పెద్దపెద్ద ప్రాజెక్టులు చేసి, చివరికి బొక్కబోర్ల పడిన సంఘటనలు మనం 2008 నుండి నేటి వరకు చూస్తున్నాము.

అదే ఒక సహకార రంగం ఎప్పటికీ కూడా అంత పెద్ద అప్పు తీసుకోదు. ఎందుకంటే వాళ్ల సభ్యుల మూలధనమే వాళ్ల పెట్టుబడి. If they want to invest something, it is Members' money. It is not Shareholders' money. కాబట్టి ఆ moral constraint వాళ్లకు ఉంటుంది. అందువల్లనే నేడు సహకార సంఘాలు గొప్పగా పనిచేస్తున్నాయి. ప్రధానంగా నేను చెప్పదలచుకున్నది, మన రాష్ట్రంలో కూడా వ్యవసాయ రంగానికి మొదటినుండి కూడా పెద్ద పీట వేసిన రాష్ట్రంగా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అనేటటువంటి విషయం అందరికీ తెలిసిందే. కాబట్టి తెలంగాణలో వ్యవసాయ రంగం, పాడి పరిశ్రమ రంగం, ప్రధానంగా ప్రాసెసింగ్ ఇండస్ట్రీ. ప్రపంచవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ రంగంలో, అంటే ప్రైమరీ అగ్రికల్చర్ రంగంలో నాలుగైదు శాతం మంది పనిచేస్తుంటే, ప్రాసెసింగ్, వెయింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ మరియు రిటైల్ రంగంలో 15-20 శాతం మంది పనిచేస్తున్నారు. కాబట్టి అక్కడే మనకు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువతీ, యువకులకు ఉపాధి దొరికే అవకాశం ఉన్నది. ఈ రంగాలకు తోడు మార్కెటింగ్ రంగానికి కూడా సమస్యలను పరిష్కరించే శక్తి ఉంది కాబట్టి, ఈ సహకార రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా భవిష్యత్తు సవాళ్లకు జవాబు చెప్పే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగింది కాబట్టి, నేను పూర్తిగా దీనిని సమర్థిస్తున్నాను.

సహకార సంస్థలంటే, ప్రభుత్వం నడిపే సంస్థలు కాబట్టి, దానికి ఒక మసక బారిన పేరు ఉన్నది. ఎన్నో సహకార సంస్థలు మూతబడినాయి కాబట్టి, ఆ రకమైన అభిప్రాయం ఏర్పడింది. కాని ప్రపంచవ్యాప్తంగా 280 మిలియన్ మంది ప్రజలు, అంటే 10 శాతం మంది ప్రజలు సహకార రంగంలో పని చేస్తున్నారు. కోఆపరేటివ్ సెక్టార్ అనేది చిన్న సంస్థ కాదు. ఒక విధంగా చూసినట్లయితే 2వేల బిలియన్ డాలర్ల టర్నోవర్ ఇవ్వాళ ప్రపంచవ్యాప్తంగా ఈ సహకార సంస్థలు చేస్తున్న విషయం మనం గుర్తుచేసుకోవాలి. ఎంతో దూరం అవసరం లేదు అధ్యక్షా. మన దగ్గరున్న కరీంనగర్ డీసిసిబి చూడండి. గొప్ప చరిత్ర ఉన్నటువంటి బ్యాంకు అది. వంద సంవత్సరాల ఉత్సవం చేస్తున్న సందర్భంగా నేను పాల్గొనే అవకాశం దొరికింది. అది దేశంలోనే నెంబర్ వన్ బ్యాంకుగా గుర్తింపు పొందింది. దానికి సంబంధించి మనం ఒక్కసారి

చూసినట్లయితే కరోనా టైంలో కూడా రూ.50 కోట్ల ప్రాఫిట్ రావడమే కాకుండా, 16 శాతం గ్రోత్ నమోదు చేసిన ఏకైక బ్యాంకు అది. తెలంగాణ రాష్ట్రంలో, ఆంధ్ర రాష్ట్రంలో కూడా. కరీంనగర్ డీసీసిబి. దానికి సంబంధించిన రూ.3973 కోట్ల టర్నోవర్‌లో, రూ.2000 కోట్లు రుణాలుగా ఇవ్వడము, రూ.1,900 కోట్లు డిపాజిట్‌లు సేకరించడమూ జరిగింది.

ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి సాధ్యమయిందంటే దానికి గల మూల కారణము సభ్యులే దానికి యజమానులు కాబట్టి. తప్పుడు నిర్ణయాలు తీసుకోరు కాబట్టి. ఏదో పెద్ద ఎత్తున ప్రాఫిట్ రావాలని, కమర్షియల్ బ్యాంకుల్లో లోన్లు తీసుకోరు కాబట్టి. పారదర్శక మరియు ప్రజాస్వామ్యయుత పాలన ఏదైతే ఉందో, కోఆపరేటివ్స్‌లో, అది ఆ సంస్థలకు శ్రీరామ రక్షగా ఉంటున్నది అధ్యక్షా. అందుకే కోఆపరేటివ్స్ అన్నిచోట్ల విజయవంతమవుతున్నాయి. దాన్ని మనం దృష్టిలో పెట్టుకుని ముందుకు పోతున్న తరుణం. యూరప్‌లో 27 దేశాల్లో, Twenty percent of total economic turnover ఒక్క సహకార రంగం నుండే సమకూరుతున్నది. ఎక్కడైతే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సహకార సంఘాలను పెట్టుకున్నారో, అవన్నీ కూడా గొప్పగా నడుస్తున్నాయి.

జర్మనీలో రోబో బ్యాంకు అని ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా అది నెంబర్ వన్, బెస్ట్ బ్యాంకు. అది కోఆపరేటివ్ బ్యాంకు. దేశంలో ఉన్న యాభై శాతం మంది ప్రజలు అందులో సభ్యులుగా ఉన్నారు. ఇలా లిస్టు మొత్తం చూసినట్లయితే 150 million people are members of Co-operative Banks or Co-operative Institutions. కాబట్టి ఇవన్నీ కూడా మనం దృష్టిలో పెట్టుకుని, రిటైల్ రంగంలో కావచ్చు, ప్రొడక్షన్ రంగంలో కావచ్చు అన్నింటిలో కూడా కోఆపరేటివ్స్ విజయవంతం అవుతున్నాయి.

మన దగ్గర సిరిసిల్ల గురించి కూడా మాట్లాడుకోవాలి. దాన్ని సెస్ అంటారు. అందులో 2.14 లక్షల మంది సభ్యులు ఉన్నారు. 1969లో ఆనాడు చెన్నమనేని రాజేశ్వర రావుగారు, మరియు ఇదే సభలో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, గుంటూరు జిల్లాకు కాకుండా, వారి స్వంత జిల్లాను కాదని, సిరిసిల్లలో ఏర్పాటు చేసినటువంటి సంస్థ అది. అది చరిత్ర సృష్టించింది. భారతదేశంలో అదొక్కటే సంస్థ మిగిలిపోయింది. లాభాల బాటలో ఉన్నది. వినియోగదారుల ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ అది. ఇది మొన్ననే ఎన్నికలు జరుపుకున్నది. గౌరవ మంత్రివర్యులు కేటీఆర్‌గారు కూడా దీనిని బలోపేతం చేయడానికి చేస్తున్న కృషిని నేను అభినందిస్తూ, ఇటువంటి సహకర సంస్థలను ప్రోత్సహించే విధంగా సహకార శాఖ పనిచేయాలి. రాబోయే రోజులలో దానికి మరింత ప్రాధాన్యత ఏర్పడబోతున్నది. ఎందుకంటే రకరకాలైనటువంటి ఆలోచనా విధానాలు విఫలమవుతున్నటువంటి సందర్భంలో, ఈ కోఆపరేటివ్స్ గురించి మనం నేర్చుకోవలసింది ఉన్నది. కోఆపరేటివ్స్‌ను ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత కూడా మనకు ఉన్నదని చెప్పి, తెలియజేసుకుంటున్నాను.

1.30 మ. అవి కాకుండా మనకున్న ఇతర కార్యక్రమాలలో ఉదాహరణకు రెండు, మూడు విషయాలు చెబుతాను. కన్జ్యూమర్ కో– ఆపరేటివ్ సొసైటీస్‌కి సంబంధించి మాట్లాడుతాను. మన సహచర శాసనసభ్యులు దాస్యం వినయభాస్కర్‌గారి నియోజకవర్గం నేను హన్మకొండకు కూడా వెళ్లాను. అక్కడ సుమారు 40,50ఏండ్ల నుంచి వినియోగదారులకు అందుబాటులో ఉన్న కల్పలత సూపర్ బజార్‌ను తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అక్కడున్న సభ్యులు ఆ స్టోర్స్‌ను మళ్లీ ప్రారంభించి ఈ ఎనిమిది సంవత్సరాలలో వారు ఎంతో మందికి ఉపాధిని అందించి, సేవలను కల్పిస్తూ గొప్పగా విజయవంతమవుతున్నారు. ఈ విధంగా వారి స్వయం సహాయం, ఆర్థిక సామాజిక అభివృద్ధికై అక్కడి సభ్యులు కృషి చేయడం నిజంగా చాలా గొప్ప విషయం. అందుకు వినయభాస్కర్‌గారిని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అంతేకాకుండా ఒక

చిన్న ప్రాజెక్ట్ గురించి చెబుతాను. ఆటో డ్రైవర్లు కలిసి ఒక కో-ఆపరేటివ్ సొసైటీ పెట్టుకున్నారు. ఎందుకంటే వారు రోజూ కిరాయికి ఆటో తీసుకుంటే సాయంత్రం వాళ్లు డబ్బు కట్టాల్సి వచ్చేది. వాళ్లు సంపాదించేదే తక్కువ. ఆటో డ్రైవర్లు హన్మకొండలో ఒక కో-ఆపరేటివ్ సొసైటీని పెట్టుకుని వాళ్లంతటా వాళ్లు లోన్ తీసుకుని ఆ సొసైటీని నడిపించుకుంటూ ముందుకు వెళుతున్నారు.

ఒక విధంగా చెప్పాలంటే, ఊబర్ అనేది మనకు తెలుసు. ట్యాక్సీలు నడిపి ట్యాక్సీల ద్వారా ఆదాయం పొందే పెద్ద కార్పోరేట్ సంస్థ. హైదరాబాద్‌లో కూడా వారు ఉన్నారు. ఇది ప్లాట్‌ఫామ్ క్యాపిటలిజమ్. ఆ ఊబర్ దగ్గర ట్యాక్సీలు ఉండవు. ఒకటే పని ఆ ఊబర్ చేస్తుంది. ట్యాక్సీలు ఉన్న వాళ్లను, ట్యాక్సీలు కావాలన్న వాళ్లను ఒక ప్లాట్‌ఫాం మీద కలుపుతారు. వాళ్లు పెట్టుబడి పెట్టకుండా, ట్యాక్సీలు కొనకుండా ప్రపంచ వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలను సంపాదిస్తున్నారు. అది నిజమైన అభివృద్ధా? ప్రభుత్వం ఉపయోగకరమైన ప్రాజెక్టులను పెట్టి నిజంగా ఎవరైతే పని చేస్తారో వాళ్లని సభ్యులను చేసి వాళ్లే ఆ ట్యాక్సీలు, ఆటోలకు యజమానులను చేసి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి వచ్చే లాభాలు కూడా వాళ్లకే ఇవ్వడం సరైనదా అనే విషయాన్ని ఆలోచన చేయాలి. చాలా దేశాలలో చిన్న చిన్న కుమతాలున్న వారందరికి కూడా అది ప్రాసెసింగ్, రవాణా సౌకర్యాలు ట్యాక్సీలు, ఆటోలు కావచ్చు ఏదో పెద్ద ప్లాట్‌ఫామ్ క్యాపిటలిజమ్ వచ్చింది కాబట్టి వాళ్లకు అప్పజెప్పడం, వాళ్ల చేతుల్లో లాభాలను మొత్తం పెట్టడం సరైనది కాదు. వాళ్లు పెట్టుబడులు కూడా పెట్టరు. నేను చెప్పదలచుకున్నదేమంటే, కార్పొరేట్ పెట్టుబడి ధనాన్ని గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా పోషించిన వారే నేడు మారుతున్నారు. జర్మనీ లాంటి దేశంలో కూడా నేడు ట్యాక్సీలన్నింటిని కూడా సొసైటీల ద్వారా వ్యక్తిగతంగా పెట్టుకున్నట్లయితే ప్రభుత్వమే వాళ్లకు కార్లు కొనుగోలు కోసం లోన్ ఇస్తున్నది. నేను ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే తెలంగాణలోని వ్యవసాయ రంగంలో ప్రాసెసింగ్ అనేది మొదటి దశలో పూర్తయిన తర్వాత పెద్దఎత్తున ప్రాసెసింగ్ కోసం కేటాయింపులు చేశాము. ఇది చాలా గొప్ప విషయం. ఆ కేటాయింపులలో కూడా ..... నా ఉద్దేశం ఒక్కటే మంత్రిగారిని కూడా నేను కోరుతున్నాను. ఇందులో దయచేసి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువతీ, యువకులను ప్రోత్సహించండి. సహకార సంఘాల ద్వారా ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయండి. రాష్ట్రంలో ఉన్న ఐకెపి మహిళల ద్వారా ప్రాసెసింగ్ ఇండస్ట్రీ పెట్టండి. ఆ విధంగా ఏర్పాటు చేసినట్లయితే ప్రైవేటు రంగానికి మనకున్న గొప్ప ఉత్పత్తి ఇన్ని వేల కోట్లు, లక్షల కోట్ల రూపాయలు పెట్టి మనం చేసిన వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించిన వాటి మార్కెటింగ్ , ప్రాసెసింగ్ ప్రైవేటుకి పోకుండా మన సంస్థలకు వెళ్లినట్లయితే మనవాళ్లు దాని నుంచి లాభపడుతారు. మన వారికి గ్రామీణ ప్రాంతాలలో అవకాశాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆ విధంగా చేసిన అనుభవాలు ఉన్నాయి కాబట్టి దానిని మనం తీసుకోవాలి.

ఒక్క మాటలో చెప్పాలంటే, మీరు కూడా వ్యవసాయ రంగంలో నిపుణులు. నా ఉద్దేశం ప్రకారం వ్యవసాయ రంగంలో రెండవ దశలో ఉన్న సమస్య ఏమంటే, వ్యవసాయ ఉత్పత్తిదారులు ఫార్మర్, వ్యవసాయాన్ని కన్జ్యూమ్ చేసేవారు, పట్టణాలలో ఉన్న జనాభా అంతా కూడా వీళ్లిద్దరిని ఎంత దగ్గరికి తీసుకొస్తే అంత లాభం ప్రొడ్యూసర్‌కి వస్తుంది, కన్జ్యూమర్‌కి వస్తుంది. మన రైతులు కల్లాల దగ్గర పంట రాగానే వెంటనే అమ్మివేయాలి, ఎంత త్వరగా అమ్మితే అంత బాగుంటుందనుకుంటున్నారు. అది సహజమే. గతంలో ఉన్న అనుభవాల కారణంగా రైతు త్వరగా ధర రావాలనుకుంటాడు. ప్రపంచవాప్తంగా ఉన్న అనుభవం ఏమంటే, రైతు తాను పండించిన పంటలో భాగస్వామ్యం కల్లాల దగ్గరే ఆగిపోవద్దు. పట్టణాలలో డైనింగ్ టేబుల్ వద్దకు వచ్చే వరకు రైతు తాను పండించిన పంట మీద వాటా ఉండాలి. అప్పుడే రైతుకు లాభం జరుగుతుంది. కన్జ్యూమర్స్ ఎవరైతే ఎక్కువ ధరలతో పట్టణాలలో బాధపడుతున్నారో వాళ్లకు ధరలు తగ్గి

మధ్యదళారీలు లేని విధంగా ఉంటుంది కాబట్టి ధరలు తగ్గి వాళ్ళు లాభపడుతారు. ఇది మన చేతిలో ఉన్నది, మనము చేసుకునే అవకాశం ఉన్నది కాబట్టి ప్రొడ్యూసర్స్‌ను, కన్జ్యూమర్స్‌ను దగ్గరకు తీసుకొని రావడం కొరకు ప్రయత్నం చేయాలి. ఈ వినిమయ బిల్లులో మంత్రిగారూ నిజంగా .. ఇది డబ్బుతో అయ్యే విధానం కాదు, ఆలోచనా విధానంతో అవుతుంది. బడ్జెట్‌లో అన్నింటికంటే తక్కువ పెట్టినా పర్వాలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రభుత్వం ఎంత తక్కువ కో-ఆపరేటీవ్‌లలో ఇన్వాల్ అయితే అంత మంచిది. నేను మంత్రిగారిని అభినందిస్తున్నాను. విద్య, ట్రైనింగ్ గురించి వాళ్లందరికి అవగాహన కల్పించడం గురించి తగినన్ని నిధులు పెట్టడం జరిగింది. మంత్రిగారు ప్రాసెసింగ్‌కు సంబంధించి ఆలోచన చేయాలి. గౌరవ మంత్రి కె.టి.రామారావుగారు అభివృద్ధి మంత్రిత్వశాఖలో ఉన్నారు కాబట్టి ప్రాసెసింగ్ అనేది వచ్చే కాలంలో పెద్ద సవాలుగా ఎదురయ్యింది. దానికి కేటాయింపులు జరిగాయి కాబట్టి ఆ ప్రాసెసింగ్‌లో దయచేసి సహకార సంఘం సభ్యులను పెట్టాల్సిన ఆవశ్యకత ఉన్నది.

మా జిల్లాలో పెద్దఎత్తున రాజరాజేశ్వరి జలాశయం వచ్చింది. 365రోజులు పెద్దఎత్తున నీళ్లు ఉండి అంతటా సస్యశ్యామలం అయింది. అక్కడ చేపలు పట్టే కార్యక్రమం ఉన్నందున, అక్కడ ఏ విధంగానైతే కో ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ విజయవంతమైనదో అదే విధంగా కో-ఆపరేటివ్ ఫిషరీష్‌సొసైటీ పెట్టినట్లయితే అక్కడున్న ముంపు గ్రామాల ప్రజలు, అక్కడున్న యువత ఆ సొసైటీలో మెంబర్లు అయినట్లయితే వాళ్లే వాళ్ల వనరులను చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రైవేటు రంగానికి ప్రపంచీకరణకు అవన్నీ అప్పజెప్పి తర్వాత బాధపడడం కంటే, మన దగ్గర ఉన్న సహకార సంఘాన్ని బలోపేతం చేసి మన ప్రాథమిక ఉత్పత్తులను మన వాళ్లే చేసినట్లయితే వాళ్లకే లాభాలు పోతాయి. సంపదను వాళ్లకే పంచవచ్చు, తర్వాత పంచాల్సిన అవసరం లేదు. వాళ్లను ఆ వనరులకు యాజమానులను చేసే విధంగా మనం సహకార సంఘాలను చేసినట్లయితే తప్పకుండా అది విజయవంతం చేయవచ్చు. ఈ విధంగా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అందులో కో-ఆపరేటివ్ పాత్ర మరింత పెద్దగా పెంచుకునే ఆవశ్యకత ప్రపంచవ్యాప్తంగా మన దేశంలో ఖచ్చితంగా ఉన్నదని తెలియజేసుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి (నర్సంపేట):- అధ్యక్షా, వ్యవసాయ పద్దుపై మాట్లాడే అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికి, ఆర్థికశాఖమాత్యులు హరీష్ రావుగారికి, వ్యవసాయశాఖ మాత్యులు నిరంజన్‌రెడ్డిగారికి నేను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయం పండుగ చేసే రోజులు, తెలంగాణ వ్యవసాయ విధానాలు నేడు దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న తీరుకు ఆ విషయాలను మీకు, మీద్వారా సభకు తెలియపరచడానికి నేను సంతోషిస్తున్నాను. ఒకప్పుడు తెలంగాణ సంక్షోభంలో కూరుకుని అల్లాడిన వ్యవసాయానికి తిరిగి జవజీవాలను అందించి నిరాశ నిస్పృహలో ఉన్న రైతులలో ధైర్యాన్ని నింపి ఆత్మవిశ్వాసాన్ని కల్పించడంలో కేసీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సఫలమయ్యారని చెప్పడానికి ఈ సభ ద్వారా నేను గర్వపడుతున్నాను. ఈ సందర్భంగా ఈ పద్దులో కూడా రూ.26,831కోట్లు కేటాయించి ఎన్ని ఇబ్బందులు ఉన్నా వ్యవసాయానికి మొట్టమొదటి ప్రాధాన్యత ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని, హరీష్‌రావుగారిని ప్రత్యేకంగా నేను అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

1.40 మ. ముఖ్యంగా నాడు కరువు కాటకాలతో ఉన్న తెలంగాణ నేడు సుజల, సుఫల, సస్యశ్యామల తెలంగాణగా అవతరించిందంటే దాని వెనుక తిండి, నిద్ర లేకుండా ఎన్నో రోజులు కష్టపడి ఆలోచన చేయడం వలన ఇది సాధ్యమైంది. ఇది వ్యవసాయ శాఖ విజయంగా చెప్పవచ్చు. నిజంగా తక్కువ సమయంలో ప్రయాణం చేసి

ఆనాడు వ్యవసాయ శాఖ మంత్రిగా తమరి నాయకత్వంలో గాని ఈనాడు నిరంజన్‌రెడ్డి గారి నాయకత్వంలో గాని కేసీఆర్ గారి మార్గనిర్దేశికత్వంతో రైతులలో భరోసా నింపి, వారి ఆత్మస్థైర్యం పెరగడానికి కారణమైన వ్యవసాయ శాఖను నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

ఆనాడు ఒక్క పంట కోసం చాలిచాలని కరెంటు, నీళ్లతో నెర్రెలుబారిన నేలలను చూసి రైతులు మనో ధైర్యాన్ని కోల్పోయారో అది ఒక చరిత్ర. ఆ రోజులు మళ్లీ చూడటానికి మనం ఏ మాత్రం కూడా సిద్ధంగా లేక దానిపై ఒక యుద్ధాన్ని ప్రకటించడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలోని ఏ తండాలో, ఏ మారుమూల గ్రామంలో అటువంటి ఇబ్బందులు కనపడకూడదని ఈరోజు వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధిస్తూ పంటలు సస్యశ్యామలంగా ఉండేటట్లు చేయడం జరిగింది. ఆనాడు ఒక పంటకే ఇబ్బంది పడిన రోజుల నుంచి ఈరోజు రెండో పంట కూడా కచ్చితంగా చేతికి వచ్చే స్థితికి మనం ప్రయాణం చేయగలిగామంటే ఇది మామూలు విషయం కాదు. ముఖ్యంగా యావత్తు భారతదేశమే కాదు ప్రపంచమే అబ్బురపడే విధంగా ప్రాజెక్టులను సకాలంలో నిర్మాణం చేసుకొని, వేలాది చెక్‌డ్యామ్‌లను మంజూరు చేసుకొని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరణ చేసుకొని ఇవ్వాళ ప్రతి గ్రామంలోని భూగర్భ జలాలను అనతికాలంలోనే ఉబికి వచ్చే విధంగా తయారు చేసిన చరిత్ర ఈనాడు కేసీఆర్ గారి ప్రభుత్వానిది.

ఒక మాట చెప్పాలి, తెలంగాణ ఏర్పాటు కాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 10 ఏళ్లలో రూ.7,994కోట్లు మాత్రమే వ్యవసాయ రంగానికి ఖర్చు పెట్టే ప్రయత్నం చేసింది. వారికి మనసున్నదో లేదో ఈ అంకెలు చూస్తే అర్థమవుతుంది. కాని ఇవ్వాళ కేసీఆర్ గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంలో ఒక లక్ష 92 వేల కోట్లు ఖర్చు పెట్టి వ్యవసాయ రంగానికి భరోసా కల్పించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. ముఖ్యంగా చెరువుల పునరుద్ధరణ, ఉచిత విద్యుత్తు పంపిణీ, రుణ మాఫీ, పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడం, భారీ ప్రాజెక్టులను రూపకల్పన చేయడమే కాకుండా వాటిని పూర్తి చేయడం, సకాలంలో ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం, ఆ ఎరువులు అందుబాటులోకి రావడానికి ప్రతి మండల కేంద్రంలో 5 వేల మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించడం ఈ విధంగా వ్యూహాత్మకంగా ముందస్తు ప్రణాళికలను మనం అమలు చేసుకోవడం వలనే ఇది సాధ్యమైంది. కల్తీ విత్తనాల నియంత్రణకు ప్రత్యేక చట్టాలను అమలుపరచడం, అదేకాకుండా AEO ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం, రైతు వేదికలను నిర్మాణం చేసుకోవడం, పంట కల్లాలను నిర్మాణం చేసుకోవడం, రైతుబంధు సమితీలను ఎస్టాబ్లిష్ చేసుకోవడం, రైతుల్లో చైతన్యాన్ని నింపడం, ప్రభుత్వ ఆలోచనలను రైతులకు చేర్చే విధంగా నిత్యం రైతులతో వ్యవసాయ శాఖ సత్సంబంధాలు నిలపడం వల్లనే ఇవ్వాళ ఇది సాధ్యమైందని నేను చెప్పదలచుకున్నాను.

అదేవిధంగా ఇవ్వాళ ఛార్జీలు లేకుండా కరెంటునివ్వడం, పన్నులు లేకుండా సాగునీరు ఇవ్వడమనేది కేవలం భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోనే సాధ్యమవుతుంది తప్ప మరొకరికి సాధ్యం కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇదేకాకుండా దేశ వ్యవసాయ వృద్ధిరేటు 4 శాతముంటే, ఇవ్వాళ తెలంగాణలో 7.4 శాతం ఉంది. అంటే దాదాపు 2 రెట్లు వ్యవసాయ వృద్ధిరేటు అనతికాలంలోనే తెలంగాణలో సాధ్యపడింది, దేశంలో ఎందుకు సాధ్యపడదో దేశాన్ని నడిపే ఆ పార్టీ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవలసిన సమయం వచ్చింది. అలాగే 2014-15 సంవత్సరంలో దేశసాగు విస్తీర్ణం లక్షా 31 వేల ఎకరాలుంటే, తెలంగాణ రాష్ట్రంలో 2 కోట్ల 20 లక్షల ఎకరాలకు ఎగబాకిందంటే దాని వెనుక ఎంతో మంది రైతుల కృషి, వ్యవసాయ శాఖ అధికారులు కష్టం కూడా ఉంది. కేసీఆర్ గారి యొక్క పని విధానానికి ఇది ఒక మచ్చుతునక. ఇదేకాకుండా ఆనాడు 2014-15 సంవత్సరంలో వరి ధాన్యం ఉత్పత్తి తెలంగాణ రాష్ట్రంలో 68 లక్షలతో ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి సంవత్సరం

సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించడం జరిగింది. 2014-15 సంవత్సరంలో 68 లక్షలైతే 2021-22 సంవత్సరం వరకు 2 కోట్ల టన్నుల మార్క్ దాటిందంటే తెలంగాణ ప్రాంత రైతుల యొక్క కష్టం, వారి ఆత్మస్థైర్యం పెరగడానికి ఇది గొప్ప సూచిక అని నేను ఈ సందర్భంగా సభ ద్వారా చెప్పదలచుకున్నాను. ఈరోజు తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నం పెట్టే పరిస్థితికి రావడానికి కారణం రైతులు పడిన కష్టం. అందుకు వారికి నేను ఈ సభద్వారా పాదాభివందనం చేస్తున్నాను. ఎందుకంటే వారి కృషి, కష్టం, వారిలో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే భరోసా, ఇచ్చిన పథకాలను సద్వినియోగం చేసుకొని మరొక గంట ఎక్కువైన కష్టపడి పని చేద్దామనే తపన వారిలో ఉంది. అనువైన భూములున్నాయి, ఉచితంగా సాగునీరు ఉంది, ఉచిత విద్యుత్తు ఉంది కాబట్టి నకిలీ విత్తనాల బెడద లేదు, రైతులకు అందుబాటులో ఎరువులు కేసీఆర్ గారు ఇచ్చారు కాబట్టి వాటిని సద్వినియోగపరుచుకునే నైపుణ్యతను చాటుకున్న తెలంగాణ రైతులకు నేను పాదాభివందనం చేస్తున్నాను.

75 ఏళ్ల భారతదేశ చరిత్రలో 65 లక్షల మందికి 60 వేల కోట్ల రూపాయలతో రైతుబంధు పథకాన్ని నేరుగా వారి ఖాతాల్లో వేసి, మధ్యవర్తి లేకుండా, పార్టీలకు కోటాలు, వాటాలు లేకుండా అధికార పార్టీ రైతులతోపాటు ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీల రైతులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తూ, ఎక్కడా ఆపకుండా, పైరవీలు లేకుండా ఈ ప్రభుత్వం ఇస్తున్నది. గొప్ప స్ఫూర్తినిచ్చే పథకం ఇది. ఈ పథకాన్ని చూసి ప్రతిపక్ష పార్టీలలో మార్పు రావాలని నేను కోరుకుంటున్నాను. అదేవిధంగా రైతుబీమా పథకం. వివిధ కారణాలతో గతంలో రైతులు చనిపోతే వారిని కాల్చేందుకు కట్టెలు ఒకరు దానం చేయాలి, డప్పులకు ఒకరు, పాడెకొకరు సహాయం చేయాలి, కొత్తబట్టలకు మరొకరు సహాయం చేయాలి, దినం రోజున బియ్యం ఒకరు, కూరగాయలు ఒకరు, గొర్రెను ఒకరు నాయకులు సహాయం చేసే పరిస్థితి ఉండేది. ఇవ్వాళ కేసీఆర్ గారు ముందస్తు ఆలోచన చేసి రైతుబీమా పథకాన్ని తీసుకువచ్చి, రూ.5.00లక్షలు వారి కుటుంబ ఖాతాలో వేయడం జరుగుతోంది. ఎక్కడా మధ్యవర్తి లేరు. గతంలో అధికార పార్టీకి చెందిన రైతులు చనిపోతే ఆపద్బంధు పేరు మీదనో, ఇతర పథకాల పేరు మీదనో డబ్బులు ఇచ్చేది. తెలంగాణ ఏర్పడక ముందు, కేసీఆర్ గారి పాలన రాకముందు రైతులు చనిపోతే పైరవీలు ఉండేది, కోటాలు, వాటాలు ఉండేది. ఈరోజు అటువంటివి ఏవీ జరుగకుండా దినం వెళ్లకముందే వారి ఖాతాలో రూ.5.00లక్షలు ఆన్‌లైన్‌లో చెల్లింపులు జరుగుతున్నాయి. ఇవ్వాళ రైతులు చనిపోతే అది సహజ మరణమైనా, అనారోగ్యరీత్యా అయినా, యాక్సిడెంట్స్ జరిగి చనిపోయినా, వృత్తి రీత్యా గాని, తేలు, పాము కుట్టి చనిపోయినా, ఎలక్ట్రిక్ షాక్‌తో చనిపోయినా ఇవ్వాళ రూ.5,384కోట్లు ఏ ఒక్కరు దానం చేయాల్సిన అవసరం లేకుండా చిట్టచివరి ప్రయాణాన్ని సగర్వంగా, ఆత్మ గౌరవంతో పంపే విధంగా ఈనాడు ఒక గొప్ప కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఈ రకమైన సక్సెస్ రేటుతో మన తెలంగాణలో కేసీఆర్ గారి నాయకత్వంలో రైతు రాజ్య వ్యవసాయ పాలన నడుస్తోంది.

ఈ సభ ద్వారా నేను ఈరోజు ఛాలెంజ్ చేయదలచుకున్నాను. సభలో ఉన్న ప్రతిపక్ష నాయకులు చెప్పాలి. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న వ్యవసాయ పథకాలు ఏ రాష్ట్రంలోనైనా అమలవుతున్నాయా? కాని వారు మాట్లాడే మాటలు ఎట్లా ఉన్నాయి అధ్యక్షా, ఇంత గొప్ప పథకాలు రచించే ప్రగతి భవన్‌ను గ్రైనేట్‌లు పెట్టి పేలుస్తామని అంటున్నారు తెలంగాణ రాకముందు అధికారంలో ఉన్న పార్టీకి చెందిన ఒక రాష్ట్ర అధ్యక్షులు. ఇది ఎంతవరకు సబబు అధ్యక్షా? రైతుబీమా పథకాన్ని రచించిన ప్రగతిభవన్‌ను పేలుస్తారా? రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చి మీ పార్టీలో ఉన్నటువంటి రైతులకు కూడా పంట కాలం రాకముందే రెండు పంటలకు ఉచితంగా పెట్టుబడి ఇస్తున్న కేసీఆర్ గారి రెసిడెన్షియల్‌ను బాంబులతో పేలుస్తారా? ఇది సబబేనా? ఇవ్వాళ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి పేరుమీద సెక్రటేరియట్

నిర్మాణం చేసుకున్నాం. మన సచివాలయ నిర్మాణం మీద ఈరోజు దేశంలో ఒక పెద్ద చర్చ జరుగుతోంది. అనతి కాలంలో మన ఆత్మగౌరవ వేదిక, మన భవిష్యత్తు తరాలకు, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును పరిపాలించే గొప్ప వేదికను పేలుస్తామని ఈరోజు కేంద్రంలో అధికారంలో ఉన్న ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతున్నారు. ఇవ్వాళ ఈ సభలో మాట్లాడాలో, మాట్లాడకూడదో నాకు తెలియదు, నేను మొట్టమొదటిగా శాసన సభ్యుడిగా ఈ శాసన సభకు వచ్చాను. First term, కాని ఆవేదనతో ఒక రైతు బిడ్డగా నేను ఇవ్వాళ అడగదలచుకున్నాను. గౌరవ పార్లమెంటు సభ్యులుగా ఉన్న రెండు పార్టీల రాష్ట్ర అధ్యక్షులు ప్రగతి భవన్‌ను బాంబులు పెట్టి పేలుస్తామని, సెక్రటేరియట్‌ను కూలుస్తామని ఈ విధంగా మాట్లాడితే, వారికి ఏ రకంగా సమాధానం చెప్పాలో తెలంగాణ ప్రజలే ఆలోచించాలని నేను ఈ సభ ద్వారా కోరుతున్నాను.

1.50 మ. అదేవిధంగా పండగలాంటి వ్యవసాయాన్ని కూడా రైతుల చుట్టూ ఉరితాళ్లు బిగించే ప్రయత్నం చేస్తున్నారు. రైతులను పగ్గాలతో కాళ్ళు రెక్కలు కట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రాన్ని నడిపే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఎన్ని రకాల ఇబ్బందులు పెడుతున్నప్పటికీ ఈ దేశంలో రైతుకు రైతే బ్రతుకాలి, రైతుకు ఎవరితో సంబంధం లేదు, కేంద్రానికి సంబంధం లేదు, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ బాధ్యత మాకు లేదు, మద్దతు ధర మేము వదులుకుంటాం, ఉచిత కరెంటు ఇవ్వొద్దు, ఇచ్చేటటువంటి రాష్ట్రాలను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ఈ రకమైన పద్ధతిలో ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారు. ఈ దేశంలో మనం పండించే ధాన్యానికి అత్యంత డిమాండు ఉన్నది.

నేను సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా పనిచేసిన అనుభవంతో మాట్లాడుతున్నాను. ఈదేశంలో వివిధ రాష్ట్రాలలో పండే వరి ధాన్యం క్వాలిటీపరంగా చూస్తే మన రాష్ట్రంలో పండే ధాన్యం చాలా మంచి క్వాలిటీ. ఈ దేశంలోని అన్ని రాష్ట్రాలలో అన్నం తినే ప్రతి వ్యక్తి మొదట తెలంగాణ రైస్, వరంగల్ రైస్‌కు ప్రాధాన్యతనిస్తారు. అలాంటిది మన తెలంగాణ రైస్‌లో నూకల శాతం ఎక్కువగా ఉన్నదని మన రైస్‌ను కేంద్రం పక్కకు పెట్టికొనడానికి తప్పించుకునే ప్రయత్నం చేస్తూ రైతును మానసిక ఒత్తిడులకు గురి చేయడంతోబాటు రైతు ఆందోళనలకు దిగే విధంగా ఆలోచింపచేస్తున్నారు. రైతులకు భరోసా ఇస్తున్న కేసిఆర్ గారి ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. మన రైతుల పంటను కొనుగోలు చేసి ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాకు ఇస్తే 2014-15 నుండి ఇప్పటివరకు రాకుండా రెండు వేల పైచిలుకు కోట్ల రూపాయలను ఇవ్వలేదు, మనం బ్యాంకులలో అప్పు తెచ్చి రైతులకు మద్ధతు ధర చెల్లిస్తే ఏడెనిమిది సంవత్సరాల నుంచి కూడా కేంద్రప్రభుత్వం మనకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వడం లేదు కాబట్టి నానాయాతన, ఇబ్బందులు పెడుతున్నారు.

అంతేకాకుండా 2014-15 నుండి 2,350 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి, మన రైతులకు మనం చెల్లించిన డబ్బులు ఇవ్వకుండా చేస్తున్నారు. అదేవిధంగా మన ముఖ్యమంత్రి కేసిఆర్ గారు మన రాష్ట్రరైతులకు ఉచితంగా కరెంటు ఇస్తామని మాట ఇచ్చారు, ప్రాణం పోయినా మాట తప్పను, రైతులకు మోటార్ల దగ్గర మీటర్లు పెట్టం అని నిండు అసెంబ్లీలో ప్రకటించిన మనోధైర్యం గల నాయకుడు మన కేసీఆర్ గారు. కానీ కేంద్రం ఎన్ని ఇబ్బందులు పెడుతున్నదంటే మనకు గతంలో కేటాయించిన డబ్బులు కేంద్రం నుంచి రావాల్సిన పదహారువేల ఆరువందల కోట్లరూపాయలు ఎగ్గొట్టడం జరిగింది. మీరు మోటర్లకు మీటర్లు పెడితేనే అంటే అది కూడా అదాని గారు తయారు చేసే మీటర్లు పెడితేనే మీకు పదహారువేల ఆరువందల కోట్ల రూపాయలు ఇస్తామని అంటున్నారు. అది మన పైన భారం పడుతుంది, రైతులు మనల్ని వదులుకోవాలనే కుట్రలో భాగంగా చెప్పవచ్చు. రైతులకు తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఉన్న సత్సంబంధాలు దెబ్బతీసే కుట్రగా చెప్పవచ్చు, మనం భరించలేక తెలంగాణ రైతులకు ఇచ్చే ఇన్‌పుట్స్ ఏవైతే ఉన్నాయో, వివిధ పద్ధతులలో, సహకారంతో ఒక విజన్‌తో మనం ఏవిధంగా ముందుకు పోతున్నామో అవి ఇవ్వకుండా

మనం ఎజెండాను మార్చుకోవాలని కేంద్రప్రభుత్వం నెలకొక కుట్ర చేస్తున్నది. మన ప్రభుత్వానికి రావలసిన డబ్బులు పదహారువేల ఆరువందల కోట్ల రూపాయలు రాకుండా చేశారు. 2021 నుండి 2026 వరకు ఫైనాన్స్ కమిషన్ చెప్పిన దాని ప్రకారం మీరు మీటర్లు పెడితేనే మీకు ఐదువేల కోట్ల రూపాయలు ఒక్కసంవత్సరానికి ఇస్తాము, ఈ ఆరేళ్లలో మీకు ముప్పైవేల కోట్ల రూపాయలు ఇస్తాం, ఎఫ్ఆర్‌బిఎమ్ ఋణ పరిమితి పాయింట్ 5శాతం అనుమతులు ఇస్తాం లేకపోతే మీకు ఇవ్వమని చెబుతున్నారు. అయినా ఇవ్వాళ కేసిఆర్ గారు రైతులకు మాట ఇచ్చిన ప్రకారం ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము, ఎవరు ఎటు వైపు ఆలోచిస్తున్నారో, దేశం మొత్తం వ్యవసాయం పండుగ మాదిరిగా ఉన్న పరిస్థితులలో తెలంగాణ రైతులను కేంద్రం ఏ విధమైన ఇబ్బందులకు గురి చేస్తుందో గమనించాల్సిందిగా మన తెలంగాణ రైతులకు నేను రెండు చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రస్తుతం మనం ముప్పైవేలకోట్ల రూపాయలను నష్టపోయాము, మీటర్లు పెట్టకుండా ముప్పైవేలకోట్ల రూపాయలు నష్టపోయాం. అదేవిధంగా గత బకాయిల నుండి కూడా ఎగ్గొట్టారు. మన కేసిఆర్ గారు నలభై ఆరువేల ఆరువందల కోట్ల రూపాయలకు మద్ధతుగా నిలబడ్డందుకు ఈనాడు రాష్ట్ర ప్రజలను, రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్రవ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే కుట్రలు, చర్యలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుపట్టాల్సిన అవసరం వచ్చింది.

ఇంతే కాకుండా ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం పద్దులు పెట్టింది. ఆపద్దుల కారణంగా ఏ రకమైన ఇబ్బందులో ఆలోచించాలి, ముఖ్యంగా ఎరువుల సబ్సిడీ మీద కోత కోశారు, CCIని దాదాపు ఎత్తి వేసే ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా పి.ఎం కిసాన్ నిధుల కొరత ఎనిమిదివేల కోట్ల రూపాయలు తగ్గినాయి, మన దగ్గర పంట పంటకు రైతుల సంఖ్య పెరుగుతుంది,పెట్టుబడి పెరుగుతుంది కానీ మన కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తున్నది. ఇదేకాకుండా పి.ఎం కిసాన్ యోజన పథకాలను కుదించారు, ఇరిగేషన్ కేటాయింపులు సున్నా అని చెప్పవచ్చు, ఇదేకాకుండా మన ప్రభుత్వ విధానం మీకు తెలియనిది కాదు. మనం ప్రత్యేకంగా మన ప్రభుత్వ విధానం వ్యవసాయానికి ఉపాధిహామి పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలనేది మన రైతుల యొక్క ఆలోచన కేసిఆర్ గారు గొప్ప మనసుతో, నిండు అసెంబ్లీలో తీర్మానం చేసి మా దగ్గర వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలి ఇది మాపార్టీ విధానం దీనికి అనుమతులు కావాలి అని నిండు అసెంబ్లీలో తీర్మానం చేసి రాసి పంపిస్తే వారి సమాధానం ఏంటంటే.. ఇజిఎస్ కేటాయింపులు గతంలో ఎనభై తొమ్మిది వేల నాలుగు వందలకోట్ల రూపాయలుంటే ఇప్పుడు దాన్ని అరవై వేల కోట్ల రూపాయలకు కుదించి, ఇరవై వేల నాలుగువందల కోట్ల రూపాయల పనిదినాలను, పని విలువను తగ్గించడమే కాకుండా కొత్త విధానాలను తీసుకొచ్చారు. ఒక గ్రామంలో ఇరవై రోజులు మాత్రమే పనిచేయాలి, దాని వల్ల ఐదు,పది మంది మాత్రమే పనిచేసే పరిస్థితి ఉన్నందున గ్రామాలలో, ఉపాధి హామీ అనేది ఒక చట్టం, దానికి సంబంధించి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలి, కల్పించకపోతే దానికి బాధ్యులైన వారిని శిక్షించాలి. ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వాన్ని శిక్షించాల్సిందే జాబ్ కార్డు చేతిలో ఉన్న ప్రతి కూలీకి వందరోజులు పని కల్పించాలి, కల్పించకుండా చట్టాన్ని వాయిలెట్ చేసి, కేంద్రప్రభుత్వమే పనిదినాలు కల్పించి తెలంగాణలోని రైతులను ఘోస పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో ప్రతిఎకరా భూమి ఉన్న రైతుకు కేసిఆర్ గారు ఇచ్చే ఉచిత పెట్టుబడితోబాటుగా వంద పనిదినాలు ఇవ్వాలి, వంద టోకెన్లు ఉచితంగా ప్రతి ఎకరం భూమి ఉన్న రైతుకు కేటాయించాలి. ఈ రకంగా ఉపాధి హామీ రైతుకు పని కల్పించాలి. ఇటు రైతుకు ఉచితంగా అదనపు పెట్టుబడి జమ అవుతుందనేది మన విధానమైతే కేంద్రప్రభుత్వం మాత్రం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే ఆలోచన చేస్తున్నది. ఇంతేకాకుండా మనకు ప్రత్యేకంగా

ప్రధానమంత్రి కిసాన్ యోజన నిధుల విషయంలో ఆలోచిస్తే దాదాపు ఎనిమిది వేల కోట్ల రూపాయలు తగ్గించారు, పేదల ఆహార భద్రతకు సంబంధించిన నిధులలో కూడా తొంభైవేల కోట్ల రూపాయలను కోత కోశారు. ఇది కూడా వ్యవసాయ రంగాన్ని వదులుకోవడంలో భాగమే అని చెప్పవచ్చు.

ఆహార భద్రత విషయంలో 90వేల కోట్ల రూపాయలను కోత కోశారు. ఎరువుల సబ్సిడీ విషయంలో గతంలో 2022-23లో రెండులక్షల 87వేల 194 కోట్ల రూపాయల ఎరువుల సబ్సిడీ ఈదేశంలో ఉన్న దానిని ఈ సంవత్సరానికి లక్షా తొంభై ఏడువేల మూడువందల యాభైకోట్ల రూపాయల సబ్సిడీకి కుదించారంటే రేపో మాపో ఎరువుల ధరలు పెంచుతామనే మెసేజ్ కేంద్రప్రభుత్వం మనకు ఇచ్చినట్టేనని చెప్పవచ్చు. దానివల్ల దాదాపు యాభైవేల నూట ఇరవైకోట్ల రూపాయల ఎరువుల సబ్సిడీని తగ్గించారంటే మన రాష్ట్ర రైతుల మీద మళ్లీ గుది బండ పడబోతున్నది.

2.00 మ. గతంలో పత్తికి మద్దతు ధర పేరు మీద సీసీఐ మార్కెట్ ఇంటర్వెన్షన్ అవసరం ఉన్నప్పుడు సీసీఐ కాంటాలు పెట్టేది తమరికి తెలుసు. మీ నియోజకవర్గంలో కాటన్ బాగా ఉంది. సీసీఐ విషయంలో రైతుల దగ్గర మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయడానికి గతంలో రూ.9,243 కోట్లు కేటాయిస్తే, 2023-24 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రూ.9,243 కోట్లకు బదులు.. తెలంగాణలో పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగింది, కానీ కేంద్రప్రభుత్వం సీసీఐకి లక్ష రూపాయలు మాత్రమే కేటాయించింది. దేశంలో ఉన్న పత్తిని మొత్తం కొనుగోలు చేసి రైతులకు డబ్బులిచ్చి కొనుగోలు పత్తిని ఎక్స్‌పోర్ట్ చేసే సంస్థకు కేవలం లక్ష రూపాయల బడ్జెట్ కేటాయించారు. లక్ష రూపాయలు ఇవ్వడం అంటే అవమానం కాదా.. ఇది మన రైతులను అవమానించినట్లు కాదా, పత్తి రైతులు ఎవరికి చెప్పుకోవాలి, దాని అర్థం ఏంటి.

లక్ష రూపాయలు కేటాయించే పద్దు ఈ దేశ చరిత్రలో ఎప్పుడైనా కేంద్ర బడ్జెట్‌లో ఉన్నదా? మన రాష్ట్ర చరిత్రలో లక్షపద్దు ఉన్నాదా? ఎంత చిన్న డిపార్టుమెంటు, చిన్న సంస్థకు అయినా, చిన్న ఫెడరేషన్‌కు అయినా లక్ష రూపాయల పద్దు ఉంటదా? రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన రాష్ట్రంలో 18.2 శాతం వ్యవసాయం రంగం నుంచి GSDP వస్తుంది. ఒకసారి మనం ఆలోచించాలి, మనం రైతులను ప్రోత్సహిస్తే వ్యవసాయాన్ని పండుగ చేసే నాయకుడు కెసిఆర్‌గారి నాయకత్వంలో ఇక్కడ ఈ రకమైన వృద్ధి ఉన్నది. కానీ దేశాన్ని నడిపే భారతీయ జనతా పార్టీ విధానాలు వ్యవసాయాన్ని వదులుకోవాలనే విధంగా ఉన్నాయి. నరేంద్ర మోదీ గారు గతంలో తెచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దు చేసి, క్షమాపణలు కోరారు. కానీ ఆ క్షమాపణలు కుట్రపూరిత క్షమాపణలు. వారు చెప్పేది ఒకటి చేసేది ఒకటి. వారు క్షమాపణలు కోరింది నిజమైతే, ఇవన్నీ కోతలు విధించారంటే, ఇవన్నీ వ్యవసాయ చట్టాలను పేరుకే రద్దు చేశారు తప్ప, వారు తెచ్చిన నల్ల చట్టాలు అమలవుతున్నట్లే. అదాని కోసం, బడా పెట్టుబడిదారుల కోసం వ్యవసాయాన్ని కుదేలు చేసే కుట్ర జరుగుతుంది ఈ దేశంలో. కెసిఆర్‌గారి నాయత్వంలో టిఆర్ఎస్, బిఆర్ఎస్‌గా అవతరించి తెలంగాణలో అమలవుతున్న పథకాలు అన్నీ దేశవ్యాప్తంగా అమలు కావాలని కెసిఆర్‌గారు నడుం బిగించి ప్రయాణాన్ని ప్రారంభించారు. EGSను మన రాష్ట్రంలో సద్వినియోగం పరుచుకోవాలి, EGS జరుగుతున్న కుట్రను వ్యవసాయం మీద జరుగుతున్న కుట్రగానే, వ్యవసాయం మీద దాడిగానే మనం భావించాలి. EGS లో పని చేసే వాళ్లు ఏపీఓ, ఈసీలు, టీఏ, కంప్యూటర్ ఆపరేటర్స్ చాలా మంది వేతనాల పెంపు కోసం ఇటీవల కాలంలో గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద మనసు చేసుకొని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భరోసా ఇచ్చారు, గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారితోపాటుగా వీరికి కూడా శాలరీ Enhancement విషయంలో గానీ, ఉద్యోగ భద్రత కల్పించే విషయంలో కూడా ఐకేపీ వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వం Positive నిర్ణయం చేసిందో వీరికి కూడా అదేవిధంగా నిర్ణయం చేయాలని ప్రత్యేకంగా మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

నరేంద్ర మోదీగారు 2014లో దేశంలో అధికారంలోకి వచ్చారు. ఆనాడు వారు ఛండీఘర్‌లో జరిగిన ర్యాలీలో వారు మాట్లాడుతూ బిజెపి మేనిఫెస్టోను చదివారు. బిజెపి సభ్యులు ఎవరూ ఇప్పుడు సభలో లేరు, 2014 బిజెపి మెనిఫెస్టో పేజీ నెం.16.. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పుడు ఉన్న రైతుల యొక్క ఆదాయాన్ని, మద్ధతు ధరను రెండింతలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. 2014లో అధికారంలోకి వచ్చారు, 2018లో మళ్లీ రెండవసారి కూడా అధికారంలోకి వచ్చారు. రైతుల యొక్క ఆదాయం రెట్టింపు ఎక్కడ అయింది, ఇవాళ పంటల మద్ధతు ధర గురించి ఒకసారి ఆలోచిస్తే.. మద్ధతు ధరను నిర్ణయించే అధికారం, సమీక్షించే అధికారం, నియంత్రించే అధికారం మొత్తం కూడా కేంద్రం దగ్గరే పెట్టుకున్నది. రాష్ట్ర ప్రభుత్వాన్ని, రైతుల గురించి మాట్లాడేముందు బిజెపి సభ్యులు అవగాహన తెచ్చుకోవాలని ఇవన్నీ చెబుతున్నాను. అధికారం కేంద్ర దగ్గర ఉంది, మద్ధతు ధర నిర్ణయించే అధికారం వారి దగ్గర ఉంది. వారు నిర్ణయించిన మద్ధతు ధర ప్రకారం 2015-16లో A గ్రేడ్ ప్యాడీ రూ.1,450 ఉంది. బిజెపి వాళ్ళు అధికారంలోకి వచ్చాక వెంటనే రూ.1,450 ఉన్న A గ్రేడ్ ప్యాడీ రూ.2,900 కావాలి, కానీ రెండోసారి కూడా మోదీ గారి ప్రభుత్వం దగ్గర పడ్డది. ఇప్పటివరకు ఎంత అయింది రూ.1,450 ఇమీడియట్‌గా రూ.2,900 కావాల్సింది తొమ్మిదేండ్లు అయినా రూ.2,060 దగ్గరే ఉంది, రైతుల పరిస్థితి ఏంటి, Common Paddy రూ.1,410 ఆనాడు ఉంది, ఇవాళ రూ.2,040 దగ్గరే ఉంది కానీ కావాల్సింది రూ.2,820 కావాలి ఈ ధర ఎప్పుడు కావాలి, 2015లోనే కావాలి కానీ మనం ఈనాడు 2023లో ఉన్నాము. ఇది మోసం కాదా? ఇది రైతులను మోసం చేయడం కాదా. మొక్కజొన్న ధర అప్పుడు రూ.1,320 ఉండే వాళ్లు అధికారంలోకి వచ్చిన వెంటనే అది రూ.2,640 కావాలి రెండో టర్న్ నడుస్తుంది, ఇంకా ఎక్కువ కావాలి కానీ ఇప్పుడు ఎంత ఉంది రూ.1,962 ఉంది. కాటన్ ధర Medium Staple రూ.3,800 అప్పుడు ఉండే, ఇప్పుడు రూ.6,080 ఉంది, కానీ అప్పుడు వాళ్లు చెప్పిన ప్రకారంగా రూ.7,600 ఉండాలి అప్పటి ధర, ఇప్పుడు ఇంకా ఎక్కువ కావాలి. కాటన్ Long Staple కు సంబంధించి రూ.4,100 అప్పుడు వాళ్లు ప్రకటించినప్పుడు ఉంటే, రూ.6,300 ఇప్పుడు మద్ధతు ధర ఉంది, రూ.8,200 కావాలి వాళ్లు చెప్పిన హామీ ప్రకారంగా. సోయాబీన్-మీ జిల్లాలో సోయాబీన్ ఎక్కువగా ఉంటుంది. సోయాబీన్ అప్పుడు రూ.2,600 అప్పుడు మద్ధతు ధర ఉంటే ఇప్పుడు రూ.4,300 మాత్రమే ఉన్నది, కానీ వాళ్లు ఇచ్చిన హామీ ప్రకారంగా 2015లోనే రూ.5,200 కావాలి కానీ రెండు టర్మ్‌లు అయింది, కాబట్టి ఇంకా పెరగాలి. వేరుశనగ విషయంలో రూ.4,100లు అప్పుడు మద్ధతు ధర ఉండే అది రూ.5,850 ఇప్పుడు 2023లో ఉంది, ఇది వాళ్లే నిర్ణయిస్తారు, నిర్ణయించే అధికారాలు మన దగ్గర లేవు, ఇప్పుడు వాళ్లు చెప్పిన ప్రకారంగా రూ.8,200 ఉండాలి కానీ రూ.5,850 ఉన్నది తొమ్మిదేండ్లకు.

అధ్యక్షా, మీ జిల్లాలో పసుపు బోర్డు అన్నారు, పసుపు బోర్డు అని ఇంత ఇంత ఎగిరారు, లాస్టుకు అడ్రస్ లేకుండా తిరుగుతున్నారు. పసుపు బోర్డు ఎక్కడ ఉన్నది. తెలంగాణ పసుపు రైతులకు సంబంధించిన బోర్డు ఎప్పుడు వస్తుంది, ఐదు రోజుల్లో పసుపు బోర్డు అన్నారు కదా.. ఇప్పటివరకు ఎన్ని బడ్జెట్లు పెట్టారు, ఎన్ని సంస్థలు ఇచ్చారు ఈ దేశంలో, పసుపు బోర్డు ఎందుకు ఇవ్వలేదు. మోసం చేశారు, మోసం చేసిన ప్రజాప్రతినిధుల మీద రాతపూర్వకంగా ఇచ్చి మోసం చేసిన వారి మీద 420 కేసు పెట్టాలి, ఎన్నికల కమిషన్ కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. వరంగల్ మిర్చి, వరంగల్ తోపాటు మన తెలంగాణలో ఉన్న మిర్చి పంటకు మద్ధతు లేదు, పసుపుకు మద్ధతు ధర లేదు. ఇవాళ ఈ సభ ద్వారా కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. మిర్చి పండించే రైతుకు మద్ధతు ధర లేదు. Cost of Cultivation మొత్తం కూడా చూస్తే ఈ దేశంలో పండే అన్ని

పంటలలో పెట్టుబడి ఎక్కువ పట్టే పంట మిర్చి పంట, పసుపు పంట ఇవాళ ఈ పంటలకు కేంద్రప్రభుత్వ గుర్తింపు లేదు, మద్ధతు ధర లేదు, మధ్యలో ట్రేడర్లు, బ్రోకర్లు అందరూ ఒకటై వాళ్లు నిర్ణయించిందే ధర ఉంటుంది తప్ప రైతుల చేతుల్లో ఏమీ లేదు, దాని వలన రైతులు ఇబ్బందిపడుతున్నారు. రైతుల కోసం నిలబడే కెసిఆర్‌గారిని, రైతుల కోసం నిత్యం ఆలోచించే కెసిఆర్‌గారిని, రైతులే జీవితం అని భావించే కెసిఆర్‌గారిని తెలంగాణ రైతులందరూ నిండు మనసుతో ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు. వాళ్ల ఆశీర్వాదంతో తెలంగాణలో జరిగే వ్యవసాయ పండుగను దేశ వ్యాప్తంగా వ్యవసాయ పండుగ చేయాలన్న లక్ష్యంతో కెసిఆర్‌గారు చేసే ప్రయాణంలో రైతులకు ఆశీర్వాదం నిండుగా మరొకసారి ఉండాలని తెలియజేస్తూ ఈ కేంద్రప్రభుత్వం ఇన్ని రకాల ఇబ్బందులను సృష్టిస్తూ రైతు మెడకు తాడు వేశారు, కాళ్లను, చేతులను తాళ్లు పెట్టి కట్టేశారు, ముక్కులు మూస్తున్నారు, చెవులు మూస్తున్నారు, కళ్లకు గంతలు కడుతున్నారు. ఇవాళ రైతు తనకు తానే ఉనికి కోల్పోవాలన్న కుట్ర చేస్తున్నారు. ఇదంతా కూడా అదాని కోసమే. ఉమ్మడి వ్యవసాయం పేరుమీద లక్షల ఎకరాలు టెండర్ల పద్ధతిలో బడా కంపెనీలకు కట్టబెట్టి కొత్త వ్యవసాయ చట్టాలను మళ్లీ మన ముందుకు తీసుకువచ్చే కుట్ర ఉన్నది, ఈ కుట్రను మనం ఎదుర్కోవాలంటే మనం కెసిఆర్‌గారి నాయకత్వంలో రైతులందరూ రాబోయే పోరాటాలకు, రాబోయే ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని మీ ద్వారా చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను. కృతజ్ఞతలు.

2.10 **SRI AKBARUDDIN OWAISI**
3.10 **(Chandrayangutta):-** Hon'ble Panel
మ. Speaker Sir, I rise to speak on the third batch of 13 Demands relating to Irrigation & Command Area Development, Governor & Council of Ministers, General Administration and Elections, Commercial Taxes Administration, Medical & Health, Fiscal Administration, Planning, Surveys and Statistics, Animal Husbandry & Fisheries, Home, Agriculture & Cooperation, Panchayat Raj & Rural Development and Transport Administration.

Hon'ble Panel Speaker Sir, when I say 13 Demands, if I try to squeeze in all my points and speak on a single Demand for five minutes also, it will take 65 minutes and I do not think we would be doing real justice to the important aspect of Demands in the Legislature Procedures. Still we are trying our level best to read all the books, try to gather all the figures and prepare our speeches. Sir, from the last two or three days, the complete Demands for all the Departments are not being tabled on time. Like yesterday night, I got all the Demands at almost One O' Clock in the night and from One O' Clock to till 4.30 AM, I was just reading everything and trying to prepare as much as I can. Sir, through you, my humble request to the Government is that kindly, at least next time, let us make sure that the Demands are tabled and received on time so that we could do some good preparation.

Under the new Panchayat Raj Act, the state has taken up reforms for creating 23 new districts, 30 new revenue divisions, 132 new Mandals and 4061 new Gram Panchayats. New Panchayat Raj Act has been enacted to address the problems faced by the people in rural areas to ensure corruption free administration. The State Government has decided to provide matching grant to rural local bodies on par with Central Finance Commission grant. We welcome Palle Pragathi initiative of the Government to provide all the basic amenities in the villages including dump yards, tractors for transportation of garbage, cremation grounds and graveyards. I request the Government to allot lands for graveyards in villages where population of the minorities is substantial. At the same time, through you, I want to make one request.

ساری ریاست میں ایم آئی ایم کے کارپوریٹرس ہیں اور پنچایتس میں ممبرس بھی ہیں، چاہے وہ سنگاریڈی ہو، سداسیو پیٹ ہو، ظہیر آباد ہو، وقار آباد ہو، تانڈور ہو، چیوڑلہ ہو، میشورم ہو، کاماریڈی ہو، نظام آباد ہو، بودھن ہو، آرمور ہو، نرمل ہو، بھینسہ ہو، عادل آباد ہو، سرپور کاغذ نگر ہو، آصف آباد ہو، ورنگل ہو، کھمم ہو، نلگنڈہ ہو، یلندو وغیرہ ہوں، ہمارے کارپوریٹرس ہر جگہ ہیں۔

Through you I want to make a humble submission and a request to the Government to kindly give instructions to all the Hon'ble MLA's to take our Corporators also along with you.

ہمارے کارپوریٹرس کے بھی جو وارڈس ہیں ترقیاتی پروگرامس میں آپ ان کو neglect نہ کریں بلکہ ان کو ساتھ لیں۔ جیسا ہم آپ کے ساتھ کھڑے ہیں، ہمارے کارپوریٹرس بھی آپ کے ایم ایل ایز کے ساتھ کھڑے رہیں گے اور اس ریاست کو ترقی کے راستہ پر لے کر جائیں گے۔ وہ ہم سے شکایت کرتے ہیں کہ ہم کو نہیں دیکھا جا رہا ہے۔ نظام آباد کے کارپوریٹرس شکایت کرتے ہیں کہ صاحب! ہمارے وارڈس کو neglect کیا جا رہا ہے۔ میں امید کرتا ہوں کہ حکومت کی جانب سے یہ احکامات دئے جائیں گے کہ ہر وارڈ میں ترقی ہو اور مجلس کے منتخبہ نمائندوں کے وارڈ ممبرس اور کارپوریٹرس کو ساتھ لے کر چلیں گے۔

Once again, I want to make a request and demand to the Hon'ble Minister for Agriculture regarding the Fruit Market for which I have also spoken earlier.

فروٹ مارکٹ والوں نے اپنے پیسوں سے وہاں پر روڈ بنائی ہے، اپنے پیسوں سے صفائی کا کام کیا ہے اور اپنے پیسوں سے شیڈس بھی ڈالے ہیں۔ آپ حکومت کے ایک نمائندہ کو بٹھا کر وہاں پر جو کاروبار ہو رہا ہے اس کو legalize کیجئے۔ اس کاروبار میں جو حصہ ریاستی حکومت کا ہے، اس کو لینے کے لئے میں وزیر زراعت سے اپیل کرتا ہوں۔

With regard to the Telangana State Road Transport Corporation, I would like to state that the Telangana State Road Transport Corporation is the largest public sector undertaking in the state. It is providing employment to 44,228 persons who are operating 9,092 buses covering 32 lakh kilometres to various destinations and carrying 82.85 lakh passengers daily. The TSRTC had faced mounting losses which reached to Rs.1,986.00 crores in 2021-22 and revised estimates of Rs.497.00 crores in the current year and the estimate is Rs.551.00 crores in 2023-24. I request the Telangana Government to provide adequate financial budgetary support to the TSRTC so that it can take up the replacement of old vehicles, augmentation of bus fleet and maintenance and construction of bus stations and shelters across the state. There is shortage of RTC buses in GHMC and old city area. New mini buses are needed in the old city of Hyderabad.

آر ٹی سی کے ملازمین کے بھی کافی مسائل ہیں۔ ان کے retirement age کے تعلق سے بھی مسئلہ ہے۔ ان کے پی آر سی کے بارے میں بھی وہ بار بار کہہ رہے ہیں۔ میں امید کرتا ہوں کہ حکومت اس پر بھی سنجیدگی کے ساتھ غور کرے گی۔

On behalf of my party, AIMIM, I support this batch of Demands and thank the Hon'ble Speaker Sir for giving me this opportunity.

శ్రీ ఎం.రఘునందన్ రావు(దుబ్బాక):- అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. ఈ రోజు ఇరిగేషన్ మంత్రిగారు, గతంలో ఇరిగేషన్ మంత్రిగా చేసిన మంత్రివర్యులు గౌరవనీయులు నేను మొదటిసారి ఈ శాసనసభలో అడుగుపెట్టినప్పుడు తమరి ద్వారా మంత్రివర్యులకు ఒక విజ్ఞప్తి చేశాను. 15.05.2015వ రోజు నాటి నీటిపారుదల శాఖ మంత్రిగా గౌరవనీయులు హరీష్‌రావుగారు మా ప్రస్తుత కొత్త మండలం అక్బర్‌పేట, భూంపల్లి మండల కేంద్రంలో పోతురెడ్డి పేట అనే గ్రామంలోని పెద్ద చెరువుల పనులకు శంకుస్థాపన చేశారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు సుమారు మూడు కోట్ల డెబ్బై తొమ్మిది లక్షల రూపాయలు ఉన్న నాటి చెరువు పనులు నేడు రివైజ్డ్ ఎస్టిమేషన్ పదికోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. నేను 2021-22బడ్జెట్‌లో కూడా మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. వారు ఆరోజు కన్సిడర్ చేస్తామన్నారు. ఈ రోజు వరకు దానికి సంబంధించిన పనులు ముందుకు సాగడం లేదు. అధ్యక్షా తమరి ద్వారా మా జిల్లా మంత్రివర్యులు, ఆర్థిక మంత్రివర్యులు కూడా వారే కాబట్టి ఈ పెద్దచెరువుకు సంబంధించి మూడు కోట్ల డెబ్బై తొమ్మిది లక్షల రూపాయలతో గతంలో ప్రారంభించిన పనులను పది కోట్ల రూపాయలకు పెంచి ఈ పెద్ద చెరువు పనులను త్వరగా పూర్తయ్యేందుకు సహకరించి దానికి

నిధులు విడుదల చేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నా నియోజకవర్గంలో మల్లన్నసాగర్ రిజర్వాయర్‌ను ప్రభుత్వం నిర్మించడం జరిగింది.

3.20 మ. మల్లన్నసాగర్ నుంచి దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి చేనుకి నీరు అందించడానికి పిల్ల కాలువల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఇప్పటికి అనేక గ్రామ పంచాయతీలలో ఈ కాలువల నిర్మాణం పూర్తి కాలేదు, ఒక మూడు మేజర్ కాలువల నిర్మాణం మాత్రమే పూర్తయింది. కావున గౌరవమంత్రివర్యులు మా జిల్లాకు సంబంధించిన మంత్రివర్యులు, ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు కాబట్టి మల్లన్నసాగర్‌కు సంబంధించిన కాలువలను వెంటనే పూర్తి చేయించి నీటిని ప్రతి గ్రామానికి అందేలా చూడాలని తమరి ద్వారా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే మల్లన్నసాగర్‌కు సంబంధించి మత్స్యశాఖ మంత్రివర్యులు, గౌరవనీయులు వారికి నేను చేసే విజ్ఞప్తి, గతంలో నాకంటే ముందు మాట్లాడిన పెద్దలు కూడా విజ్ఞప్తి చేశారు. ఈ రోజు కూడా ఆంధ్ర ప్రాంతం నుండి చేప పిల్లలను తీసుకువచ్చి చెరువుల్లో వదులుతున్నారు. 50 TMCల కెపాసిటీతో ఏర్పాటు చేసిన మల్లన్న సాగర్ ప్రాజెక్టు వద్ద ఒక చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే రకంగా కొర్రమీను చేపల ఉత్పత్తి కూడా తెలంగాణ ప్రాంతంలో జరగట్లేదని మత్స్యకారులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. మిగతా చేపలతో పాటు కొర్రమీను చేపల ఉత్పత్తి కేంద్రాన్ని కూడా మల్లన్న సాగర్ రిజర్వాయర్ దగ్గర ఒకటి కొత్తది మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా మత్స్యశాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న మత్స్యకారుల కొత్తసొసైటీల రిజిస్ట్రేషన్‌లకు వెంటనే అనుమతి ఇప్పించాల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రివర్యులగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గౌరవ మంత్రివర్యుల వారికి తెలిసిన విషయమే. సిద్దిపేట జిల్లాలో దుబ్బాకను ఒక రెవెన్యూ డివిజనుగా ప్రకటించాలని చాలా కాలంగా విజ్ఞప్తి చేస్తున్నారు, అక్కడ రిలే నిరాహార దీక్షలు కూడా నడిచాయి. డిమాండు ఉంది. ఇటీవల మా దుబ్బాక మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో కూడా ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ విషయంలో తొందరగా దృష్టిసారించి దుబ్బాకను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మెడికల్ అండ్ హెల్త్ విషయానికి వస్తే.. ఇటీవల మంత్రిగారు మా నియోజకవర్గ పర్యటనకు వచ్చినప్పుడు ఐదు డయాలసిస్ పడకలను మా దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి మంజూరు చేసినారు. దాని మెషినరీ ఎక్విప్‌మెంట్ అంతా ఫిక్స్ అయ్యింది, తొందర్లోనే మంత్రిగారు వచ్చి ఆ డయాలసిస్ కేంద్రాన్ని దుబ్బాకలో ప్రారంభించడంతోపాటు మిగతా వంద పడకల ఆస్పత్రికి ఏరకంగా సిబ్బందిని మంజూరు అయిందో, ఆ రకంగా సిబ్బందిని మంజూరు చేస్తూ ఈ మధ్య కాలంలో ఒక జీవో ఇచ్చారు. కానీ పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది మా దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి కేటాయించలేదు, తమరి ద్వారా వారికి విజ్ఞప్తి. తొందరగా నియామకాలు జరిగినట్లు అయితే ఇతర జిల్లాలో ఉన్న ఇతర ఆసుపత్రుల మీద ఇక్కడ నుంచి వెళ్లే ప్రెషర్ తగ్గుతుంది, కాబట్టి దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి పూర్తి స్థాయిలో సిబ్బంది నియామకం చేపట్టాలని మీ ద్వారా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

హెల్త్ సంబంధించిన ఇంకొక అంశం. గౌరవనీయులు మంత్రివర్యుల గారి దృష్టిలో ఉందని నేను అనుకుంటున్నాను. మేడ్చల్ శాసనసభ నియోజకవర్గం పరిధిలోని జవహర్‌నగర్ ఏరియాలో ఒక డంపింగ్ యార్డు ఉంది. దాని చుట్టూ ఉన్న సుమారు 12 కాలనీలకు సంబంధించి కాలనీ వ్యక్తులు, పెద్దలందరూ NGT, వివిధ కోర్టులను ఆశ్రయించి అక్కడ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డంప్‌యార్డును జవహర్‌నగర్ నుంచి దూరం తరలించాలని ఒక అప్పీల్‌ను వేయడం జరిగింది. దీనికి సంబంధించిన NGT ఉత్తర్వులు కూడా వచ్చాయి. ఈ అంశాన్ని ఆరోగ్య శాఖ మంత్రిగారి దృష్టికి ఎందుకు తీసుకువస్తున్నానంటే .. ఆ సంస్థ

అక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేసుకున్నప్పుడు చేసుకున్న అగ్రిమెంటులో చుట్టుపక్కల కాలనీలందరికీ ఉచిత మంచినీటి సరఫరాను, ఉచిత వైద్య సదుపాయాన్ని అందజేస్తామని ఆ సంస్థ GHMCతో అగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. కానీ ప్రారంభించిన రోజు చిన్న స్థాయిలో ప్రారంభించిన జవహర్‌నగర్ డంప్‌యార్డు ఇప్పుడు సుమారు ఐదు, ఆరు వందల ఎకరాలకు విస్తరించడం వల్ల ఆ చుట్టుపక్కల ఉన్న కాలనీలలో నివసిస్తున్న 1989 ఆ ప్రాంతం నుంచి భూములు కొనుక్కున్న కొత్తగా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 30 సంవత్సరాలుగా వచ్చిన 19 కాలనీలు అల్వాల్ మున్సిపాలిటీ, కాప్రా మున్సిపాలిటీ, ఉప్పల్ మున్సిపాలిటీ పరిధిలోపల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. గౌరవ మంత్రివర్యులు ఈ జవహర్‌నగర్ డంప్‌యార్డును షిఫ్ట్ చేయడం గానీ లేదా ఆ ప్రాంతంలోని కాలనీల ప్రజలకు ఉచితంగా ఆ డంప్‌యార్డు వల్ల వస్తున్న రోగాల నుంచి రక్షణ కల్పించడానికి ఆ ప్రాంతంలో ఒక కొత్త ఆసుపత్రి ఇస్తారా, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఇస్తారా, కాలనీలను రక్షించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ ఆరోగ్యశాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

హోం మంత్రిగారి దృష్టికి తమరి ద్వారా కొన్ని విజ్ఞప్తులు. ఇటీవల భాగ్యనగరంలో మూడు పోలీస్ కమిషనరేట్లు విస్తరిస్తున్నామని తెలియజేస్తూ గౌరవ హోం మంత్రిగారికి తమరి ద్వారా విజ్ఞప్తి. ఇటీవల ఏర్పాటు చేసిన హైదరాబాద్, రంగారెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిని విస్తరించి వాటిని ఎక్స్‌పాండ్ చేయడంతోపాటు కొన్ని కొత్త కార్యాలయాలను అంటే ఎస్సై, కానిస్టేబుల్ ఆ లెవెల్ లోపల కొన్ని కొత్త రిక్రూట్‌మెంట్ల కోసం రెండు వేల ఉద్యోగాల నియామకాలను చేపడతామని ఇటీవల ప్రకటించారు. నా విజ్ఞప్తి తమరి ద్వారా హోం మంత్రిగారికి మొన్న వేసిన ఎస్సై, కానిస్టేబుల్ నియామకాల్లోనే ఆ రెండు వేల ఉద్యోగాలను జోడించినట్లైతే అది ప్రభుత్వానికి కూడా అదనపు భారం కలగకుండా ఉంటుంది. పెండింగ్‌లో ఉన్న చాలామంది ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న 16,000 నోటిఫికేషన్ వచ్చిందో ఆ నోటిఫికేషన్‌కు ఈ రెండు వేల ఉద్యోగాలను హైదరాబాద్, రంగారెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న రెండు వేల ఉద్యోగాలను కూడా మొన్నటి నోటిఫికేషన్‌లో యాడ్ చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ హోం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా Armed Reserve Force అని హైదరాబాద్‌లో స్పెషల్‌గా రిక్రూట్‌మెంట్ జరుగుతోంది. Armed Reserve Force కు సంబంధించి భాగ్యనగరంలో ఆ ఉద్యోగంలో జాయిన్ అవడానికి చాలామంది ఉత్సాహం చూపని కారణంచేత గత మూడు, నాలుగు రిక్రూట్‌మెంట్‌ల నుంచి 850 నుంచి 1000 బ్యాక్‌లాగ్ పోస్టులు Armed Reserve Force లు భాగ్యనగర్‌లో ఉన్న మూడు కమిషనరేట్లలో మిగిలిపోతున్నాయి. వాటిని ఇతర జిల్లాలకు విస్తరించి మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి ఇతర జిల్లాల అభ్యర్థులకు అవకాశం ఇచ్చి ఎట్లాగూ మూడు, నాలుగు రిక్రూట్‌మెంట్‌లలో ఎవరూ రావట్లేదు కాబట్టి, అక్కడ పెండింగ్‌లో ఉన్న సుమారు వెయ్యి ఉద్యోగాలు ఇప్పుడు జరుగుతున్న కానిస్టేబుల్, ఎస్సై రిక్రూట్‌మెంట్‌లోకి యాడ్ చేసినట్లయితే ఒకటే నోటిఫికేషన్ ద్వారా మరొక మూడు వేల ఉద్యోగాలను కొత్తగా దీంట్లో చేర్చడానికి అవకాశం లభిస్తుందని తమరి ద్వారా గౌరవ హోం మంత్రిగారి దృష్టికి తీసుకురాదల్చుకున్నాను.

ఇటీవల కాలంలో డిపార్టుమెంటులో చేపట్టిన యాక్సిలరేటరీ ప్రమోషన్స్ విషయంలో ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనను సాకుగా చూపించి కొన్ని యాక్సిలరేటరీ ప్రమోషన్స్‌లో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని కొంతమంది పోలీసు అధికారులు మీ ద్వారా గౌరవ హోం మంత్రిగారి దృష్టికి తీసుకురమ్మని విజ్ఞప్తి చేయడం జరిగింది. గత ఆరు నెలల నుంచి జరుగుతున్న యాక్సిలరేటరీ ప్రమోషన్స్‌లో

జరుగుతున్న కొన్ని సంఘటనలను గౌరవ హోం మంత్రిగారు పునఃపరిశీలించాల్సిందిగా నేను మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

పోలీస్ డిపార్టుమెంటులో కొన్ని ఉన్నత స్థానాలలో చాలా మంది రిటైర్డ్ అయిన అధికారులను కొనసాగించడం వలన కొత్తవారికి అవకాశాలు రాకపోతున్నాయన్న ఒక రకమైన బాధ వారిలోపల చోటు చేసుకుంటుంది. దయవుంచి ప్రభుత్వం రిటైర్డ్ అయిన ఉద్యోగుల సేవలను కాకుండా కొత్త జనరేషన్ అయింది. ఆ జనరేషన్‌కు ఈ జనరేషన్ మధ్యలో ఉన్న వ్యత్యాసాన్ని గమనంలోకి తీసుకొని కొత్తగా ప్రమోషన్స్ ఇచ్చి ఆ స్థానంలోకి ఎలివేషన్ చేయడానికి అవకాశం ఉంటే చేయండి తప్ప ఒక్కొక్కరికి రెండు, రెండు సార్లు మూడు, మూడుసార్లు నాలుగు, నాలుగుసార్లు ఎలివేషన్ చేయడం వల్ల వాళ్ల సర్వీసెస్‌ను రిటైర్డ్ అయిన తర్వాత కంటిన్యూ చేయడం వల్ల అది డిపార్టుమెంటులో ఒక కొత్త రకమైన అసంతృప్తికి దారి తీస్తుందేమోనని నేను మీ ద్వారా వారి దృష్టికి తీసుకురాదల్చుకున్నాను.

హోంగార్డ్స్ విషయంలో రకరకాల కారణాల చేత సుమారు 800 తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అంతకుముందు నుంచి పని చేసి రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రకరకాల కారణాల చేత, కొంత మంది హెల్త్ కారణాలచేత, కొందరు జై తెలంగాణ అన్నారన్న కారణంచేత, ఇలా కక్షసాధింపు ధోరణులతో గత ప్రభుత్వాలు కొంతమందిని డిస్‌కంటిన్యూ చేయడం జరిగింది. ఇప్పుడు వారందరికీ వయసు పైబడింది, వారిని హోం మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఇటీవల నోటిఫికేషన్‌లో మీరు కూడా కొత్త పిల్లలతోపాటు పోటీలో పాల్గొనమని అడుగుతున్నారంట. సుమారు పది, పదిహేను సంవత్సరాలు హోం గార్డుగా పనిచేసిన వాళ్లు తిరిగి ఇప్పుడు కొత్త జనరేషన్‌లో వస్తున్న పిల్లలతో ఈ మూడు ఈవెంట్స్‌లో పోటీ పడలేరు కాబట్టి, వారిని ప్రత్యేకమైన దృష్టితో చూసి బయట ఉన్న హోం గార్డ్స్ అందరినీ, those who have completed ten years, పది సంవత్సరాలు డిపార్టుమెంటుకు సేవ చేసి, వివిధ కారణాల చేత పక్కకు పెట్టబడిన హోం గార్డ్స్ అందరినీ మానవతా దృక్పథంతో తిరిగి డిపార్టుమెంటులోకి తీసుకోవాల్సిందిగా నేను తమరి ద్వారా గౌరవ హోం మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వ్యవసాయానికి సంబంధించి ఇప్పటివరకు వ్యవసాయ శాఖ మంత్రిగారు ఒకటి, రెండు సూచనలు, కొన్ని సవరణలు కూడా వ్యవసాయ శాఖ బిల్లుకు తీసుకురావడం జరిగింది. నేను మీ ద్వారా వారి దృష్టికి తీసుకురావాలనుకుంటున్న అంశం గతంలో వ్యవసాయ పనిముట్లు, లేదా వ్యవసాయానికి ఉపయోగపడే ట్రాక్టర్లను సబ్సిడీమీద ఇచ్చేవారు. ఇటీవల రైతుబంధు, రైతు బీమా ఇస్తున్నాము కాబట్టి మిగతా సబ్సిడీ ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు ఇవ్వడం వ్యవసాయ శాఖ ఆపేసింది. తమరి ద్వారా వ్యవసాయ శాఖకు నా విజ్ఞప్తి ఏవైతే గతంలో ఇచ్చిన ట్రాక్టర్లు, వ్యవసాయ పంపుసెట్లు ఇతర పరికరాలు ఉన్నాయో వాటిని తిరిగి రైతులకు సబ్సిడీమీద ఇప్పించాల్సిందిగా మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా ఇది నా నియోజకవర్గం అనుకుంటలేను, దాదాపు అన్ని నియోజకవర్గాలలో పంచాయతీ రోడ్లు ఎక్కువ వరకు ఇబ్బందులకు గురయ్యాయి, చాలా వరకు తారు రోడ్లు తేలిపోయి మట్టి రోడ్లుగా మారిపోయాయి. అదేరకంగా ఇంకా కొన్ని, నా నియోజక వర్గంలో 12 మట్టి రోడ్లు ఉన్నాయి, వాటిని యుద్ధ ప్రాతిపదికన తారు రోడ్లుగా మార్చాల్సిన అవసరం ఉంది. గత సంవత్సరం కురిసిన వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన పంచాయతీ రాజ్ రోడ్లన్నీ తిరిగి పునరుద్ధరించాలని, ఇంకా కొన్ని గ్రామాలకు ఎక్కడైతే మట్టి రోడ్లు ఉన్నాయో వాటన్నింటిని వెంటనే BT రోడ్లుగా మార్చాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యుల గారికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పనులు ఇప్పుడు మొదలు కాకపోతే తిరిగి జూన్, జూలై తరువాత మొదలుపెడితే మళ్లీ వర్షాలు వస్తాయి, చేసినా ఫలితం ఉండదు కాబట్టి ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసంలోనే

పాడైపోయిన పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన రోడ్లన్నింటినీ కూడా పునరుద్ధరించాలని నేను మంత్రివర్యుల గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రూరల్ డెవలప్‌మెంట్ విభాగంలో వడ్డీలేని రుణాల విషయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలు కొంత ఇబ్బందికి గురవుతున్నాయి. ఈ వడ్డీ లేని రుణాలు చాలా కాలం నుంచి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి, కాబట్టి పంచాయతీ రాజ్ శాఖ రూరల్ డెవలప్‌మెంటు మంత్రిగారు వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకొని మహిళలకు ఇవ్వాల్సిన వడ్డీలేని రుణాలను వెంటనే విడుదల అయ్యేలా చూస్తారని తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

3.30 ము. ఇకపోతే సర్వే సెటిల్‌మెంటుకు సంబంధించిన ఒక సమస్యను మీద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. బోడుప్పల్ మునిసిపాలిటీ పరిధిలో 1989 నుంచి ఇప్పటివరకు సుమారు 34 లేఅవుట్లు ఏర్పాటయ్యాయి. ఈ లేఅవుట్లలో అందరు కూడా మునిసిపల్ పర్మిషన్ తీసుకొని ఇండ్లు నిర్మించుకోవడం జరిగింది. తేది.13-11-2018 నుంచి ఈ భూములలో అనుమతులనిచ్చే కార్యక్రమాన్ని మునిసిపల్ అధికారులు నిలిపివేయడం జరిగింది. ఆ తరువాత 2022 నుంచి అక్కడ నిర్మించుకున్న ఇండ్లకు కొత్తగా ఇంటి నెంబర్లను ఇవ్వడం ఆపేశారు. 21,జనవరి నుంచి కొత్త ఇండ్లకు పర్మిషన్‌లు ఇవ్వకపోవడానికి కారణమేమిటని అడిగితే చివరికి ఇటీవల రైట్ టు ఇన్ఫర్మేషన్ కింద కాలనీవాసులు అప్లికేషన్ పెడితే ఎవరో ఒకతను ఈ భూములు 1989 గెజిట్ ప్రకారం వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూములని చెప్పి 1989 గెజిట్ ప్రకారం ఇవి వక్ఫ్ బోర్డు భూములని ఒక కంప్లైంట్ ఇచ్చారు. But he has not submitted any documents. ఆ ఒక్క సింగిల్ కంప్లైంట్‌ను ఆధారం చేసుకొని బోడుప్పల్ పరిధి లోపల ఉన్న సుమారు 6వేల కుటుంబాలు ఇప్పటికే ఇండ్లు కట్టుకొని జీవనం సాగిస్తున్నారు. 1989 నుంచి లేఅవుట్లు అయ్యాయి, రిజిస్ట్రేషన్‌లు అయ్యాయి, మునిసిపల్ పర్మిషన్ వచ్చింది, లోన్‌లు కూడా వచ్చాయి, చివరగా ఈ నిమిషం లోపల కొత్తగా ఎవరైనా ఇండ్లు కట్టుకుంటే వారికి డోర్ నెంబరు ఇవ్వకపోవడం, కొత్తగా లోన్‌లు రాకుండా చేయడం, వారి డాక్యుమెంట్లను ఆపించే విధంగా కార్యక్రమాలు చేస్తూ వారిని ఇబ్బంది పెడుతున్నట్లు బోడుప్పల్ మునిసిపల్ పరిధిలో ఉన్న వివిధ కాలనీలకు చెందిన వారు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఆ కాలనీలన్నింటిని తిరిగి రీ సర్వే చేయించి ఒకవేళ అవి వక్ఫ్ భూములైనట్లయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు ఏమైనా ఉంటే కాలనీ వాళ్లకు ఇబ్బందేం లేదు కానీ ఒక వకీల్‌గా what law speaks is adverse possession. వాళ్లు 1989నాటికే వాళ్లు ఇండ్లు కట్టుకొని ఉన్నందున సర్వే చేసి ఆ కాలనీల ప్రజలకు న్యాయం చేయాలని నేను తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరగా మా జిల్లా మంత్రిగారే ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు బ్యూటిఫికేషన్ ఆఫ్ రామ సముద్రం చెరువు కట్టకు వారు అప్పుడు నాలుగు కోట్ల రూపాయలు ఇచ్చారు. ప్రస్తుతం వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నందున ఈ రామ సముద్రం చెరువును, చెరువు కట్టను సుందరీకరణ చేయడానికి గతంలో ఇచ్చిన నాలుగు కోట్ల రూపాయల నిధులను పూర్తిగా వినియోగించాం కాబట్టి దయచేసి నాలుగు కోట్ల రూపాయల నుంచి పది కోట్ల రూపాయలకు పెంచాల్సిందిగా మీద్వారా వారికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER:- Please conclude Raghunandan Garu.

శ్రీ ఎం.రఘునందన్ రావు:- అధ్యక్షా, నేను పాజిటివ్ కోణంలోనే తమరి ద్వారా మంత్రివర్యులకు ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను తప్ప I am not deviating from the issue.

మిస్టర్ స్పీకర్:- రఘునందన్ గారూ, ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాల్సి ఉన్నది, ఆ తరువాత మంత్రులు

జవాబు చెప్పాల్సి ఉన్నది. నిన్ననే రాత్రి సభ అడ్జర్న్ అయ్యేసరికి పదకొండు గంటల సమయం అయింది. Please co-operate.

శ్రీ ఎం.రఘునందన్ రావు:- అధ్యక్షా, ఇరిగేషన్ శాఖకు సంబంధించి చివరగా మంత్రిగారి దృష్టికి నేను తీసుకొచ్చిన సమస్యల విషయంలో వారు పాజిటివ్‌గా స్పందించి వెంటనే మా నియోజకవర్గానికి కావలసిన నిధులను మంజూరు చేస్తారని ఆశిస్తూ తమరి ద్వారా వారి దృష్టికి తీసుకొస్తూ, వ్యవసాయ శాఖకు కూడా గతంలో ఇచ్చిన సబ్సిడీలను పునరుద్ధరించాలని కోరుతూ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ చల్లా ధర్మారెడ్డి (పరకాల):- అధ్యక్షా, నాకు పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంటు మీద మాట్లాడటానికి అవకాశమిచ్చిన మీకందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు అనేక రకాల వివక్షతో తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారడమే కాకుండా మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని కులవృత్తులు, గ్రామాలు ఒక వివక్షకు గురైనట్లుగా మనం చూశాము. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత తొలి తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కాకుండి ఉంటే మరలా అదే మూస పద్ధతి ద్వారా నడిచేది కానీ ఇప్పుడు మన కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అవ్వడం మన అదృష్టంగా తెలంగాణ ప్రజలు చెప్పుకుంటుంటే చాలా సంతోషమనిపిస్తున్నది.

తెలంగాణ ప్రాంతంలో కులవృత్తులన్నీ నిర్వీర్యమైన స్థితి నుంచి ముఖ్యంగా తెలంగాణ బాగు పడాలంటే ముందుగా తెలంగాణలోని గ్రామాలతోబాటు కులవృత్తులను కూడా బాగుపర్చిననాడే ఈ తెలంగాణ అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో సాహసాపేతమైన నిర్ణయాలు తీసుకొని భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా, ఎవరూ ఊహించని విధంగా గ్రామాలను బాగుపర్చడమే కాకుండా ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతున్నది. గతంలో గ్రామాలలో సర్పంచులకు గాని, కార్యదర్శులకు గాని, గ్రామ పంచాయతీ భవనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి ఒక వ్యూహాత్మకంగా ముందుగా గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఏం చేయాలని ఆలోచించి ఈరోజు గ్రామ వ్యవస్థను పటిష్టపర్చుకోవాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు గ్రామ జ్యోతి కార్యక్రమాన్ని ముందుగా ఎంచుకోవడం జరిగింది. దానిని ఆగస్టు,2015నాడు అంటే స్వాతంత్ర్య దినోత్సవం నాటి నుంచే గ్రామ జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించాలనే సంకల్పంతో ముందుగా మా పరకాల నియోజకవర్గంలోని గంగదేవుపల్లిని ఎంచుకొని 2015,ఆగస్టు 17వ తారీఖునాడు అక్కడికి రావడం జరిగింది. అక్కడ ఆదర్శంగా ఉన్నటువంటి గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి జరుగుతుందనేది తెలుసుకొని దానికి ముఖ్యమంత్రి గారి ఆలోచనలను కూడా కలిపి గ్రామాలలోని ప్రతి ఇంటికి తిరిగి గ్రామం బాగు పడాలంటే ఏం చేయాలనేది తెలుసుకోవడానికి మా నియోజకవర్గానికి వచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా ఆరోజు గ్రామ వ్యవస్థను బాగుపర్చాలంటే ఏం చేయాలని అక్కడ కమిటీలను ఏర్పాటు చేసుకొని, ఆ కమిటీలను కూడా ప్రజా సంఘాల ద్వారా ప్రజల భాగస్వామ్యం ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆలోచన చేయడం జరిగింది. ముఖ్యంగా గ్రామాలలోని వృత్తులు ఏవైతే ఉన్నాయో అవి చాకలి, కమ్మరి, కుమ్మరి, మంగలి, వడ్రంగి, గీత, నేత, చేనేత మొదలైన వృత్తులను బలోపేతం చేయాలంటే వాటికి ఏ విధంగా చేస్తే బాగుపడతాయని ఆలోచించి ఒక సంకల్పంతో ఒక్కొక్క వర్గానికి అంటే గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం, ముదిరాజులకు చేప పిల్లల పంపిణీ కార్యక్రమం, నాయి బ్రాహ్మణులకు, రజకులకు వారు నిర్వహించే షాపులకు ఉచిత కరెంటును అందించే విధంగా ఒక రూపకల్పన చేయడమే కాకుండా గతంలో

కనుమరుగైపోయిన కులవృత్తులను అంటే చేనేత కార్మికులను పైకి తీసుకొచ్చేందుకు బతుకమ్మ, క్రిస్టమస్, రంజాన్ వంటి పండుగల సందర్భంగా ప్రభుత్వం అందజేసే బట్టలను కూడా ఈ చేనేత కార్మికులకే అప్పజెప్పే కార్యక్రమాన్ని చేపట్టి వారిని కూడా వృద్ధిలోకి తీసుకురావడం జరిగింది.

అదే విధంగా మా పరకాల నియోజకవర్గంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటుచేసి చేనేత కార్మికులకు భద్రత కల్పించడం కోసం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. అక్కడే ఎమ్ఎస్ఎమ్ఇ స్కీం కింద కూడా ఓనర్ కమ్ వర్కర్ స్కీమ్ కింద కూడా పెట్టి అక్కడ ఉండే వృత్తులను కూడా ముందుకు తీసుకెళ్లడం జరుగుతున్నది.

ఇక పంచాయతీరాజ్ శాఖను ప్రక్షాళన చేయాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు పల్లె ప్రకృతి గురించి వివిధ రకాల కమిటీలను ఏర్పాటు చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో 8లక్షలా 20వేల 727 మందితో అందులో మహిళలు కూడా 4 లక్షలా 03వేల 758 మందితో సంఘాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సంఘాల ద్వారా ఇవ్వాళ గ్రామ పంచాయతీలే కాకుండా గ్రామ సభలను ఏర్పాటు చేసుకొని 2 గ్రామ సభలలో ఈ సంఘాల ద్వారా ఆ గ్రామాలకు ఏం కావాలి, ఏ విధమైన నిధులు కావాలి, ఏ విధమైన అభివృద్ధి కావాలనే సంకల్పంతో అది కూడా డిపార్టుమెంటు ద్వారానే పనులు జరగాలనే ఉద్దేశంతో ఈరోజు ప్రభుత్వం తరఫున సంఘాలు పనిచేయాలి, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వారికి సరైన నిధులుండాలి, ఆ నిధులుండాలంటే ఏం చేయాలనే సంకల్పంతోనే ప్రతి నెల రూ.330 కోట్లు గ్రామ పంచాయతీలకు జమయ్యే విధంగా నిర్ణయం చేసి ముందుకెళ్లడం జరుగుతున్నది.

కరోనా మహమ్మారి కష్టకాలంలో కూడా కేంద్ర ప్రభుత్వం సహకరించనప్పటికి కూడా గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో 2020-21 వరకు ఉన్నటువంటి కరోనా సమయంలో కూడా ప్రతినెలా రూ.330 కోట్ల చొప్పున గ్రామలకు నిధులివ్వడం జరిగింది. ఇవే కాకుండా గ్రామాలు అభివృద్ధి చెందడం గురించి మనం ఒకసారి ఆలోచిస్తే ఇప్పటికే అభివృద్ధి చేపట్టిన గ్రామాల యొక్క స్వరూపమే మారిపోయింది. కొన్ని గ్రామాలైతే పట్టణాలు అనే విధంగా ఈరోజు మార్పు జరిగింది. గ్రామాలలో ప్రభుత్వం తరఫున నర్సరీలను మనమే పెంచుకుని గ్రీనరీ వచ్చే విధంగా అనేక రకాల వసతులను సమకూర్చుకొని పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసుకొని ప్రజల భాగస్వామ్యంతో ముందుకు పోవడం జరుగుతున్నది.

3.40 మ. అధ్యక్షా, ఒకప్పుడు మన గ్రామాల్లో వాడలు క్లీన్ చేయాలన్నా, మురికి కాలువలు తీయాలన్నా ఎవరు చేసేవారు కాదు. ఒకవేళ ఎవరైనా తీయడానికి ముందుకు వచ్చినా, నిధులు లేక వారికి కనీసం ఏడెనిమిది వందలైనా జీతాలు ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో పని చేసేందుకు ఎవరూ ముందుకు వచ్చేవారు కాదు. కానీ, ఈరోజు గ్రామాల్లో ప్రతి ఐదు వందల మందికి ఒకరు చొప్పున మల్టిపుల్ వర్కర్స్‌ని పెట్టుకొని వారికి కూడా కనీస వేతనం కింద రూ.8,500/- ఇచ్చిన తరువాతనే గ్రామాలు సస్యశ్యామలంగా కనిపిస్తున్నాయని తెలియజేస్తున్నాను. వారు ఉదయమే ఐదు గంటలకు గ్రామాల్లో పని చేస్తున్నారంటే ఆ పనితనం అంతా గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి కృషిమాత్రమే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గ్రామాల్లోని స్మశాన వాటికలైతేనేమి, డంప్‌యార్డ్‌లైతేనేమి, ప్రకృతి వనాలైతేనేమి ఇవన్నీ చేయడం కొరకు ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది. స్మశానవాటిక నిర్మాణం కొరకు రూ.12,50,000/- నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుంది.

కొంతమంది సర్పంచ్‌లైతే ఇట్లాంటి అవకాశం మాకు ఎప్పుడూ దొరకదని, మా పిరియడ్‌లో ఒక స్మశాన వాటికను, ఒక డంప్‌యార్డ్‌ను అలాగే ఒక ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసుకున్నామంటే ఎంతో సంతోషమని, అవసరమైతే వారి జేబుల్లోంచి నిధులు వెచ్చించి, అవసరమైతే కొంత నష్టం వచ్చినా ఫరవాలేదని చెప్పి, నా పీరియడ్‌లో మంచి జరిగిందనే పేరు రావాలనే ఉద్దేశ్యంతోటి తెలంగాణకు మంచి పేరు తేవడం

కొరకు సర్పంచ్‌లు కూడా చాలా కష్టపడి పని చేస్తున్నారు. అందుకు వారిని కూడా నేను అభినందిస్తున్నాను. ఆయా గ్రామాల్లో నాటిన చెట్లు 80శాతం పచ్చబడాలంటే ఏవిధంగా కావాలనే ఒక మంచి ఆలోచనతోటి దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక ట్రాక్టర్, ఒక ట్యాంకర్ ఇచ్చి వాటికి సరైన సమయంలో నీళ్లు కొట్టే విధంగా చెట్లను బ్రతికించే బాధ్యత అటు పంచాయతీరాజ్ కార్యదర్శులకు, ఇటు సర్పంచ్‌లకు ఇవ్వడం జరిగింది. ఒకవేళ 80శాతం గనుక చెట్లు పచ్చబడకపోతే వారిపై పంచాయతీరాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతుంది అని పెట్టుకున్నదానికి వారు ఖచ్చితంగా పనిచేసి చూపిస్తున్నారు. నిజంగా కూడా గ్రామాల్లోకి వెళితే మనం గ్రామాల్లో ఉన్నామా? ఎక్కడైనా ప్రకృతి వనాల్లో ఉన్నామా అనే విధంగా ఈరోజు గ్రామాలు బాగుపడ్డాయి. దీనికంతటికీ కారణం ఏమంటే, ప్రభుత్వం రెగ్యులర్‌గా నిధులు మంజూరు చేయడం వల్లనే అని చెప్పవచ్చు.

గ్రామాల్లో మనం మెదటి విడుత, రెండవ విడుత పల్లె-ప్రగతి కార్యక్రమాల్ని పెట్టుకున్నాం. గ్రామాల్లోని ప్రజలతోపాటు వాటికి ప్రత్యేక అధికారులను పెట్టుకొని, అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలు మిగతా ప్రజాప్రతినిధులంతా బాగస్వాములై గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం జరిగింది. అలాగే గ్రామాల అభివృద్ధి కొరకు కొన్ని గ్రామాల్లోని ఎన్‌ఆర్‌ఐలు గానీ, శ్రీమంతులు గానీ రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడుతలో భాగంగా రూ.20కోట్లు, రెండవ విడుతలో భాగంగా రూ.11.54కోట్లు విరాళాలు ఇవ్వడం జరిగింది. కొంతమంది స్మశాన వాటికలకు, గ్రామ పంచాయతీలకు, డంప్‌యార్డ్‌లకు స్థలాలు ఇచ్చి వారి దాతృత్వాన్ని చాటుకోవడం జరిగింది. దానికి సంబంధించిన నిధులకు కూడా కొరత రాకూడదని కలెక్టర్ల వద్ద గానీ, పంచాయతీల్లో గానీ నిధులను ఏర్పాటు చేయడం జరిగింది.

గ్రామాల్లోని మహిళలు రోడ్లమీద గానీ, ఇతరత్రా ప్రాంతాల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకునే పరిస్థితి లేదు. కాబట్టి, గ్రామాల్లోని గ్రామ పంచాయతీ భవనాలతోపాటు ప్రతి గ్రామానికి ఒక మహిళా భవనాన్ని కూడా నిర్మించాలని మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మహిళా సంఘాల భవనాలు నేను ఎందుకు అడుగుతున్నానంటే, మహిళలు చైతన్యవంతులయ్యారు. వారిలో ఆర్థిక పరిపుష్టత పెరిగింది. మహిళలు కుటుంబానికే కాదు, గ్రామానికి కూడా ఒక పెద్ద దిక్కుగా ఏర్పాటవుతున్నారు. గ్రామాల్లో ఒక రైతు బ్యాంకుకు వెళ్లి లోన్ తీసుకోవాలంటే, ఐదెకరాల కాగితాలు పెట్టుకొని కూడా యాభైవేలు ఇవ్వడానికి బ్యాంకర్స్ ఎంతో ఇబ్బంది పెట్టారు. కానీ, ఈరోజు ఒక మహిళ తన కొడుకుకి కాలేజీల్లో సీటు కొరకు గానీ, రాత్రికి రాత్రి ఏదైనా ఆసుపత్రికి ఖర్చులు కావాలన్నా ఒక సంతకం పెట్టి రెండు, మూడు లక్షలు తెచ్చుకునే పరిస్థితికి ఒక మహిళ ఎదిగింది. అందుకే వారికి మహిళా భవనాలు ఇవ్వాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

గతంలో తండాలు, గూడాలకు రావాలంటే ఎక్కడో చేన్లు, చెలకల నుండి, పొలాల్లోని ఒర్ల/గట్ల నుండి నడుచుకొంటు వస్తుండేది. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు తండాలు, గూడాలను గ్రామ పంచాయతీలుగా చేసి మా గ్రామాలకు రోడ్లు వేసినందుకు ముఖ్యమంత్రి గారికి ఎప్పటికీ ఋణపడి ఉంటామని గ్రామాల్లోని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిజంగా చెప్పాలంటే, వారికి ఒక స్మశానవాటిక, డంప్‌యార్డ్ ఇవ్వడం వల్ల గ్రామ రూపురేఖలే మారిపోయాయి.

అక్కడక్కడ రెండు మండలాలకి చివరన 150, 200 ఓట్లతో చిన్న, చిన్న హ్యామ్లెట్ విలేజీలున్నాయి. అటువంటి వాటిని దగ్గరున్నటువంటి గ్రామాల్లో కలపవలసిందిగా గౌరవ మంత్రివర్యులకు గానీ, గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. అటువంటివి నా నియోజకవర్గంలో మూడు, నాలుగు హ్యామ్లెట్ విలేజీలున్నాయని తెలియజేస్తున్నాను. దయచేసి ఇటువంటి వాటిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే గ్రామాల్లోని రోడ్ల మధ్యన ఉన్నటువంటి విద్యుత్ స్థంభాలు గానీ, వంగిన, పాడైన, తుప్పు పట్టిన స్థంభాలు గానీ, వదులుగా ఉన్న వైర్లను దాదాపు మార్చుకున్నప్పటికీ ఇంకా

కొన్ని గ్రామాల్లో మార్చుకోవలసినవి ఉన్నాయి. అటువంటివి కొన్ని చోట్ల మార్చాలని అడిగితే, చార్జెస్ కట్టాలని అడుగుతున్నారు. అలాంటివి ఏవైతే పెండింగ్‌లో ఉన్నాయో, వాటిని ప్రభుత్వమే ఉచితంగా సరిదిద్దేందుకు చర్య తీసుకోవాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

గ్రామాల్లో కల్లాలను ఏర్పాటు చేయడం వల్ల రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోంది. గ్రామాల్లో పల్లె దవాఖానాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వాటివల్ల గ్రామాల్లోని ప్రజలు ఒక ఎంబిబిఎస్ డాక్టర్ వద్ద ఉచితంగా చికిత్స చేయించుకుంటున్నారు. కాబట్టి, మిగిలిపోయిన గ్రామాలకు కూడా పల్లె దవాఖానాలను ఏర్పాటు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

గ్రామాల్లోని కుల సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి కుల సంఘాల భవనాలు కావాలని కుల సంఘాలు అడుగుతున్నారు. ఏదైనా కుల పెద్ద గ్రామాల్లో చనిపోతే, ఆ కుటుంబం కొన్ని రోజులు ఇల్లు వదిలి పెట్టాలని అయ్యగార్లు చెబుతుంటారు. అప్పుడు ఆ కుటుంబం ఇల్లు వదిలి ఎక్కడికి పోవాలో తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాబట్టి, అటువంటి పరిస్థితుల్లో వారు ఆయా భవనాల్లో కొన్ని రోజులు నివసించే విధంగా ఉంటుంది. కాబట్టి, కుల భవనాలు కూడా ఇప్పిస్తే బాగుంటుందని మీద్వారా పంచాయతీరాజ్ శాఖామాత్యులను కోరుతున్నాను.

గతంలో మా పరకాల నియోజకవర్గం చాలా వెనకబడిన, ఎడారిగా మారిన నియోజకవర్గంగా ఉండేది. బోర్లు లేక, బావులు లేక, అనేక రకాల ఇబ్బందులు పడుతుండేది. కానీ, ఈరోజు కాళేశ్వరం నీరు వచ్చి ఇంటి చుట్టూ గోదావరి నీళ్లు తిరుగుతుంటే చాలామంది ఆనందపడుతున్నారు. మా పరకాల నియోజకవర్గం వరంగల్, హన్మకొండకు కలిసి ఉంటుంది. ఈరోజు కనీసం ఐదు గుంటల భూమి కలిగిన ప్రతి రైతు కూడా ఏదో ఒక కూరగాయల తోటలు, పండ్ల తోటలు పెట్టుకొని రైతులు బాగుపడుతున్నారు. ప్రస్తుతం మా నియోజకవర్గంలో తిరుగుతుంటే నేను ముందుగా గెలిచినటువంటి పరకాలేనా ఇది, లేకపోతే ఆంధ్రప్రదేశ్‌లోని ఈస్ట్, వెస్ట్ గోదావరిలో తిరుగుతున్నానా ఏమిటి అని చెప్పే విధంగా గ్రామాలు అభివృద్ధి చెందాయి. ఎక్కడికి వెళ్లినా, కూరగాయలు, పండ్లు, పూల తోటలు, బంగారం లాంటి పంటలు ఈరోజు గ్రామాల్లో బ్రహ్మాండంగా కనబడుతున్నాయి. ఇదంతా కూడా ముఖ్యమంత్రి గారి కృషి అని తెలియజేస్తున్నాను. పంచాయతీల్లో పని చేసే కార్మికుల వేతనాలు దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.8,500/- చొప్పున ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామాల్లో 43,000 కార్మికులను నియమించుకోవడం జరిగింది. గతంలో ఊడవడానికి ముందుకు రానటువంటి కార్మికులు, ఇప్పుడు పోటీపడి ముందుకు వస్తున్నారు. అంతకుముందు కారోబార్ అని పిలిచేది. కారోబార్ కూడా ఈరోజు వంగబడి పనిచేసే పరిస్థితికి వచ్చిందంటే, గౌరవ ముఖ్యమంత్రి గారి కృషి అని తెలియజేస్తున్నాను.

అలాగే కార్మికుల తరఫున మన ప్రభుత్వం రూ.769/- ఎల్ఐసి పేమెంట్ చేసి వారికి బీమా సౌకర్యం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఆశా వర్కర్లు గానీ, అంగన్‌వాడీ టీచర్లు గానీ, అంగన్‌వాడీ ఆయాలు గానీ, ఐకెపి సిసిలు గానీ గ్రామాల్లో పని చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకొనిపోయే విధంగా, ప్రజల్ని చైతన్యవంతులుగా చేసేవిధంగా ప్రభుత్వానికి ఉపయోగపడేవారు ఉన్నారు. వీరందరికీ ఉద్యోగ భద్రతా మరియు బీమా సౌకర్యాన్ని కల్పించాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అంతకుముందు సర్పంచ్‌లకు బాధ్యత ఉండకపోయేది. బాధ్యతారహితంగా దొంగ బిల్లులు పెట్టుకొని అనేక రకాల అక్రమాలకు పాలుపడ్డారు. కానీ, ఈరోజు పంచాయతీరాజ్ చట్టం రావడం వల్ల గ్రామాల్లోని సర్పంచ్‌లు, కార్యదర్శులు ఒక తప్పు చేయాలంటే కూడా బయపడేటువంటి పరిస్థితికి వచ్చారు. నిజంగా చెప్పాలంటే ఆ చట్టాన్ని తీసుకువచ్చి

నందుకు ఈ సభాముఖంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

3.50 మ. అలాగే ట్రిబ్యునల్‌లో ఏదైనా పిచ్చి పిచ్చి కంప్లయింటు చేయాలన్నా కూడా వారు 25,000/-ల రూపాయలు ఇచ్చి కంప్లెయింటు చేసే విధంగా చట్టాన్ని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. ఈరోజు గ్రామాలలో జరిగే ప్రతిపనినీ పెండింగు పెట్టకుండా ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసుకునే విధంగా ప్రతి గ్రామంలో ఒక ఫైబర్ నెట్‌వర్క్ పెట్టే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాలలో 60 నుంచి 70 శాతం నెట్‌వర్క్ పనులు పూర్తయిపోయాయి. మిగతా పనులు కూడా పూర్తిగా జరగాలని మీ ద్వారా మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని ఈ సందర్భంగా కోరుతున్నాము.

ఈరోజు గ్రామ దీపాలైతేనేమి, పారిశుధ్య కార్యక్రమాలు, వ్యర్థాల సేకరణ, పల్లెప్రగతి పనులు లేదా మరణ జనన ధృవీకరణ పత్రాలు, ఇతరత్రా ఏ కార్యక్రమం చేసినా అవి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తే వెంటనే అప్‌డేట్ అవుతుంది. దానివల్ల రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఏమి జరుగుతుందో తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆన్‌లైన్‌లో ఎంట్రీలో ఉన్న పెండింగు పనులు కూడా పూర్తి చేయాలని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో తెలంగాణ రాష్ట్రం నెం.1గా ఉందని, ఆన్‌లైన్ ఎంట్రీ చేయడమే కాకుండా ఆడిట్ నిర్వహణ కూడా ఆన్‌లైన్‌లో చేస్తున్నారని నవంబరు 1వ తారీఖున కె.ఎస్.సేథీ అభినందించారు. ఒకకేంద్ర ప్రభుత్వమే తెలంగాణ రాష్ట్రాన్ని అభినందిస్తావుంటే, ఈరోజు ప్రతిపక్ష పార్టీలకు కళ్ళు కనిపించడం లేదు. జరిగే అభివృద్ధి కనిపించడం లేదు. కోడి గుడ్డు మీద ఈకలు పీకాలని ఏదో ప్రయత్నం చేస్తున్నారు. వారికి ఏమీ దొరకక, ఏమి చేయాలో తోచక, ఏం మాట్లాడాలో తోయక కండ్లు కుట్టి కండ్లమంటతో ఎట్లా లొల్లి పెట్టుకోవాలి అనే ఆలోచనలోనే ఉన్నారు.

ప్రతిపక్షంలో ఒకాయన మాట్లాడతాడు. ఆయన్ని బయట అందరూ రౌడీ అని, ఒక బ్లాక్‌మెయిలర్ అని, అక్రమంగా సంపాదిస్తాడు అని అంటారు. ఈరోజు ప్రగతి భవన్‌ని అంత బ్రహ్మాండంగా చేసి, ప్రగతిభవన్ ఆదేశాల మేరకు గ్రామాలు కావచ్చు, పట్టణాలు కావచ్చు ప్రతి కార్యక్రమం అటు అభివృద్ధి కార్యక్రమాలు, ఇటు సంక్షేమ కార్యక్రమాలు జోడెద్దులాగా ముందుకు పోతుంటే కళ్ళుకుట్టి ప్రగతి భవన్ కూల్చుతా అని ఆయన అంటాడు. ఒకాయనేమో మరి ఆయనకు ఏమి పిచ్చి లేసిందో, కొత్తగా కడుతున్న సెక్రటేరియట్– అన్ని శాఖలు ఒకే దగ్గరకొచ్చి, అన్ని శాఖలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో, శాఖలు వేరు వేరు చోట్ల ఉంటే పనిమీద వచ్చిన వాళ్లకు అటూ, ఇటూ తిరగడమే సరిపోతుంది, వారికి ఆరోజు పని కావడం లేదు. అందుకే శాఖలన్నీ ఒకే దగ్గర ఉంటేనే పని అవుతుందని సమీకృత సెక్రటేరియట్‌గా మంచి బ్రహ్మాండంగా దానిని కడతావుంటే ఆయనకేం చేయాలో తెలియక సెక్రటేరియట్ కూలగొడతా అంటాడు. బిల్డింగులు కూలగొడతా అంటాడు, ఇంకేదో అంటాడు. ఈ పిచ్చోళ్ళందరికీ నేనొక్కటే చెపుతున్నాను. మీరు జరిగే అభివృద్ధిని పల్లెల్లోకి వెళ్ళి తెలుసుకోండి. పల్లెలలో అడిగితే మీకు బుద్ధి చెపుతారు. ప్రజలలోకి పోతే మీకు బుద్ధి చెపుతారు. అది లేక పిచ్చిపిచ్చిగా ఏదో ప్రెస్ ముందో, ఇంకెక్కడో మాట్లాడటం కాదు. ప్రజల దగ్గర మాట్లాడితే ప్రజలే బుద్ధి చెపుతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గ్రామాలలోని ప్రజలు అడగకుండానే, వాళ్ళు రిప్రెజెంటేషన్ ఇవ్వకుండానే తొలి విడతలోనే తెలంగాణ మొదటి సంవత్సరంలోనే ఒకే ఒక్కమాట కేసీఆర్ సార్ ఇక్కడ చెప్పారు. పల్లెపల్లెకు రోడ్లు ఉండాలి. పల్లె నుంచి మండల హెడ్‌క్వార్టర్‌కు రోడ్డు ఉండాలి, మండల హెడ్‌క్వార్టర్ నుంచి జిల్లాకు రోడ్డు ఉండాలని ఆయనిచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామానికీ రోడ్డు వేశారు, ప్రతి తండాకు రోడ్డు వేశారు.

నేనొక ఉదాహరణ చెబుతాను. నేనింకా అపుడు ఎం.ఎల్.ఏని కాలేదు. సంగెం మండలంలో తూర్పు తాండా

ఉంటుంది. ఆ తండాకి పోయినపుడు ఎం.ఎల్.ఎ ఎలక్షన్ల ప్రచారానికి పోతున్నప్పుడు ఆ తాండా ప్రజలు నాకు రేగికంప అడ్డం పెట్టారు. అందరు లీడర్లు వస్తారు, అందరూ చెప్పిపోతారు, అందరూ మాట్లాడిపోతారు. కానీ ఒక్కడూ రోడ్డేసినోడు లేడు. ఒక్కడూ దగ్గరకొచ్చినోడు లేడు. మా రోడ్డు విషయం తేల్చండని రోడ్డుకడ్డంపడితే మొక్కజొన్న చేలల్లోనుంచి ఒడ్డుమీదకెల్లి నడుచుకుంటూ పోయాము అధ్యక్షా. ఆ గ్రామానికి రాకుండా రేగికంప పెట్టారు. కానీ ఈరోజు నేనక్కడికి పోతే, ప్రజలు నాకు బ్రహ్మరథం పట్టి బ్రహ్మాండంగా ఆహ్వానించే పరిస్థితి తాండాలల్లో వచ్చింది. తండా, తండాకు రోడ్డు వేశాం, అవి నెక్లెసు రోడ్లు లాగా కనిపిస్తున్నాయి. ఆ తండాలకు పోతే మాకే ఆశ్చర్యంగా ఉంది. తండాలు గ్రామపంచాయితీలయ్యాయి. ఆ గ్రామాలలో మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా వేసిన చెరువులు కాళేశ్వరం నీళ్ళ ద్వారా జల కుండలుగా కనిపిస్తున్నాయి అధ్యక్షా. గ్రామాలలో నీళ్ళు ఎక్కడికో పోయి తెచ్చుకునేటువంటి మహిళలు ఈరోజు మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఎవరి ఇంట్లో వాళ్ళే స్వచ్ఛమైన గోదావరి నీళ్లు త్రాగుతున్నారు. ఒకప్పుడు గోదావరినీళ్ళను తీర్థయాత్రలు పోయినపుడు బాటిళ్ళలో నింపుకుని తెచ్చుకునేది. ఈరోజు స్నానం చేసే నీళ్ళు గోదావరి నీళ్ళు, బట్టలు పిండుకునే నీళ్ళు గోదావరి నీళ్ళు. కేసీఆర్‌గారు ప్రజల పాదాలను గోదావరి నీళ్ళతో కడిగారు. అందుకే ఈరోజు ప్రజలు కేసీఆర్‌గారికి బ్రహ్మరథం పడుతున్నారు.

నేనొకటే మాట అడుగుతున్నాను. ఈరోజు ప్రజల భాగస్వామ్యంతోటి ప్రతి రోడ్డుకూ ఇరువైపులా గ్రీనరీ చెట్లు పెట్టుకున్నాము. పల్లెలకు పోతుంటే బ్రహ్మాండంగా రోడ్లకిరువైపులా చెట్లు కనిపిస్తున్నాయి. మొన్న ఒకాయన కలిసి అన్నాడు. ఆయన పెళ్ళి చేసుకున్నప్పుడు అత్తగారి ఊరు మూడు కిలోమీటర్లు ఉండేదట. ఆ మూడు కిలోమీటర్లకు మూడు బస్సులు ఎక్కి దిగేవాడట ఆయన. ఈరోజు వారి అత్తగారి ఊరికి రోడ్డు వేశాక 10 నిమిషాలలోనే ఆయన ఆ గ్రామానికి చేరుకుంటున్నానని చెప్పాడు.

ఈరోజు గ్రామాలలో ఎటువైపు అవసరమైతే అటు రోడ్లు వేసుకునే పరిస్థితికి వచ్చాము. ఈ రోజు గ్రామాలు, ప్రజలు ఏమి అడుగుతున్నారు? అంతకుముందు మా గ్రామానికి రోడ్డు కావాలని, మా వార్డుకు సిసి రోడ్డు కావాలని, మా వాడకు నీళ్ళు కావాలి అని అడిగేది. కానీ ఇప్పుడు నీళ్ళు కావాలని అడగడం లేదు. సిసి రోడ్డు కావాలని అడగడం లేదు. గ్రామానికి రోడ్డు కావాలని అడగడం లేదు. వాళ్ళు ఇప్పుడు ఏం అడుగుతున్నారంటే పొలాలలోని మా బావుల దగ్గరికి రోడ్డు కావాలి అని అడుగుతున్నారు. ఈరోజు బావుల దగ్గరకు రోడ్లు కావాలని నేను కూడా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.. ఒకప్పుడు పొలాలలోని బావుల దగ్గరకు పోవాలంటే ఎడ్లబండి మీద పోయేవాళ్ళం. లేకపోతే భుజాన ఎత్తుకుని నీళ్ళు తెచ్చుకునేవాళ్లం. ఈరోజు ప్రతి బావి దగ్గరకు ట్రాక్టరు పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. తన కొడుకు కొన్న కారు బావి దగ్గరకు రావాలని రైతులు కోరుకుంటున్నారు. ఆ పరిస్థితిని తెలంగాణ ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేశారు అధ్యక్షా.

ఈ సందర్భంగా నేనొకటే విజ్ఞప్తి చేస్తున్నాను. నేను మళ్ళీ ఒకసారి అడుగుతున్నాను. నాకు రెండు మండలాలలో చిన్న సమస్య ఉంది. ఒక మండలానికి దగ్గరలోనే ఇంకో మండలం గ్రామం దాదాపు కలిసే ఉంది. నాకేమో ఇద్దరు కలెక్టర్లు, రెండు మండలాలు అయ్యాయి. ఆ మండలాన్ని ఇందులో కలపమంటే ఇది గ్రామ రెవెన్యూ తేడా ఉందని చెపుతున్నారు. అక్కడ 150,160 ఓట్లు ఉంటాయి. ఆ రెండు మండలాలు కలిపి ఒకటే మండలంగా చేసే విధంగా ఏమన్నా రూపకల్పన చేసి కలపాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

నాకున్న రెండవ డిమాండులో గ్రామాలలో పనులకు పనికి ఆహార పథకం క్రింద వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పనికి ఆహార పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలి.

గ్రామలలో కూలీ పని చేయడానికి ఎవ్వరూ దొరకడం లేదు. ముఖ్యంగా గ్రామాలలో అన్ని రకాల ప్రభుత్వ పథకాలు– ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ ఆయాలు, ఐకెపి సిసిలు, మెప్మా వాళ్ళు గ్రామాలలో అన్ని రకాలుగా వాళ్ళు పనులకు సహకరిస్తున్నారు కాబట్టి వాళ్ళకు దయచేసి ఉద్యోగ భద్రత.. నేను గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారికి కూడా ఇంతకు ముందు విన్నవించుకున్నాను. ఇపుడు సభ ద్వారా మీద్వారా మళ్ళొకసారి చెపుతున్నాను. వారికి ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం గ్యారంటీ ఉండే విధంగా చేయాలని కోరుతున్నాను. అంగన్‌వాడీ ఆయాల రిటైర్మెంటు వయసును తగ్గించి, వారి రిటైర్మెంటు తరువాత అవసరమైతే వారి కుటుంబాలలోని వారికి అవకాశాలు కల్పించాలని మీద్వారా అడుగుతున్నాను. గ్రామాలలో అభయహస్తం పైసలు విషయమై నేను ఫైనాన్స్ మినిస్టరుగారిని అడుగుతున్నాను. అభయహస్తం నిధులను కూడా ఈ బడ్జెట్‌నుంచి అందరికీ ఇస్తే బాగుంటుందని మీ ద్వారా తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

4.00 సా.

శ్రీ నన్నపనేని నరేందర్ (వరంగల్ - ఈస్ట్):– ధన్యవాదాలు అధ్యక్షా. పెద్దలు, రాష్ట్ర ఆరోగ్య శాఖామాత్యులను తమరి ద్వారా అడుగుతున్నాను. తెలంగాణ రాష్ట్రం రాకముందు, వచ్చిన తరువాత ఆరోగ్య వ్యవస్థలో ఆర్ఎంపిలు, పిఎంపిలు పని చేస్తున్నారు. గతంలో వారికి ఫార్మా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. వారికి సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరిగింది. మిగిలిన వారికి కూడా ట్రైనింగ్ ఇచ్చి, సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పుడున్న జనరేషన్‌కి ఆర్ఎంపి, పిఎంపి వ్యవస్థలను కేవలం మెడిసిన్స్ సూచించే విధంగా, ఆపరేషన్లు ఇతరత్రా ముట్టుకోకుండా, వారి సేవలు ఉపయోగించుకోవాలని ఆర్థిక శాఖామాత్యులను నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

అలాగే గౌరవ మున్సిపల్ శాఖామాత్యులు, పెద్దలు కేటీఆర్‌గారిని నేను కోరేది ఏమిటంటే మున్సిపాలటీల్లో రిసోర్స్ పర్సన్స్‌కి కూడా వారి గౌరవ వేతనం పెంచాలని నా ప్రత్యేక అభ్యర్థన. పంచాయతీ రాజ్ శాఖలో ఇదే విధంగా గౌరవ వేతనాలు పెంచడం జరిగిందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– సభ్యులకు ఒక సూచన. ఎవరి సీటు నుండి వారే మాట్లాడాలి. మీరు మీ సీటు నుండి మాట్లాడాలి.

శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు (కోరుట్ల):– ధన్యవాదాలు అధ్యక్షా. శాంతి భద్రతల గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమకు కృతజ్ఞతలు. ఒకనాడు మన తెలంగాణ ప్రాంతంగాని, సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు శాంతి భద్రతలు ఏ విధంగా ఉన్నాయనేది మనందరికీ తెలుసు. ఎప్పుడైతే మన ప్రభుత్వం వచ్చిందో ఆనాటి నుండి మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో మార్పు తీసుకువచ్చారు. Friendly police వ్యవస్థను ఏర్పాటు చేసి, ఎక్కడా కూడా అరాచకాలు జరగకుండా, ఎక్కడికక్కడ కట్టుదిట్టం చేసి ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ ప్రాంతంలో ఎక్కడా కూడా గొడవలు జరగకుండా పాలన సాగిస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి తమరి ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా, కాస్మాపాలిటన్ నగరంగా అభివృద్ధి చెందుతున్నది. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నది. పెరుగుతున్న జనాభా, నేరాలు, సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతతో ముడిపడి ఉన్న నేరాల వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వసన్నద్ధమై ఉందని తెలియజేసుకుంటున్నాను. ఏ మూలన ఏం జరిగినా డేగ కళ్లతో నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థ నేడు మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. నేరస్తులు ఏ మూలన దాగినా సకాలంలో వారిని పట్టుకోవడంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు దేశవ్యాప్తంగా ఖ్యాతిని గడించారు. మహిళ భద్రతలో కూడా తెలంగాణ హోం శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తున్నది.

దేశంలో ఎక్కడా లేని విధంగా, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడుకున్న పోలీసు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. బంజారా హిల్స్‌లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పోలీస్ ట్విన్ టవర్స్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఆగస్టు 4, 2022న ప్రారంభించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ భవన నిర్మాణం, ఇతర సదుపాయాల కోసం ప్రభుత్వం రూ.585 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇక్కడ లక్ష కెమేరాల ఫుటేజీని ఒక్క నిమిషంలోనే పరిశీలించే ఆధునిక పరిజ్ఞానం, పరికరాలు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఏ పోలీసు స్టేషన్ పరిధిలోని సీసీ కెమేరా దృశ్యాలైనా సరే, హైదరాబాద్‌లో ఉన్న ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వీక్షించవచ్చు. అత్యవసర సేవలు, సమావేశాల దృష్ట్యా అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవడం కోసం కూడా ఇక్కడ ఏర్పాట్లు అందుబాటులో ఉన్నాయి.

ఈవ్ టీజింగ్‌కి ముగింపు పలకాలనే ఉద్దేశంతో 2014 అక్టోబర్ 24న ఈ షీటీములను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మహిళలు, యువతులు, విద్యార్థినులను రక్షించడం, వారి భద్రతకు ఈ బృందాలను ఏర్పాటు చేసింది. షీ టీమ్స్ మహిళల గౌరవాన్ని, హక్కులను కాపాడుతున్నాయి. షీటీమ్స్ సభ్యులైన పోలీసులు కాలేజీల్లోనూ, బస్టాండ్‌ల్లోనూ, రద్దీ ఉన్న ప్రదేశాలలో మఫ్టీలో సంచరిస్తారు.

సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రవేశపెట్టిన షీ టీం ప్రయోగం విజయవంతం కావడంతో తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం షీటీంలను రంగంలోకి తీసుకువచ్చింది. రాష్ట్రంలో మొత్తం 331 షీటీంలు పనిచేస్తున్నాయి. 42,788 ఫిర్యాదులు అందాయి. 26,106 మందిని అరెస్టు చేయడం జరిగింది. తెలంగాణాను ఆదర్శంగా తీసుకుని చాలా రాష్ట్రాలు ఈ షీ టీమ్స్‌ను ప్రవేశపెడుతున్నాయి. వేధింపులకు గురవుతున్న మహిళలు డయల్ 100 కి ఫోన్ చేసిగాని, ఈ మెయిల్, ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, హాక్ ఐ మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయగలుగుతున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే షీ టీమ్స్ స్పందిస్తున్నాయి. ఈ షీ టీమ్స్ సమర్థవంతంగా పనిచేయడం వలన సాఫ్ట్‌వేర్ ఉద్యోగినులు రాత్రి 1 గంటయినా సరే, నిర్భయంగా, స్వేచ్ఛగా తిరగగలుగుతున్నారంటే, పోలీస్ శాఖ శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించడం వల్లనే కదా.

రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యంలో, రోడ్ల మీద విధులు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ పోలీసులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. క్లిష్ట పరిస్థితుల్లో పని చేస్తున్న వీరి కోసం తెలంగాణ ప్రభుత్వం కాలుష్య అలవెన్సు ఇవ్వాలని 2016 జనవరి 2న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించింది. తదనుగుణంగా వారి మూల వేతనం మీద 30 శాతం పెంచింది. గత ప్రభుత్వాలు ఏనాడూ కూడా పోలీసు శాఖను పట్టించుకున్న పాపాన పోలేదు. కాని మన ప్రభుత్వం, మన గౌరవ ముఖ్యమంత్రిగారు పోలీసు వ్యవస్థను బలోపేతం చేసే విధంగా వారికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత పోలీసులకు ఇచ్చే యూనిఫాం అలవెన్సును 2018 ఫిబ్రవరి 20 నుండి రూ.3,500 నుండి రూ.7,500లకు పెంచుతూ ఉత్తర్వులిచ్చింది.

ఉమ్మడి పాలనలో పేకాట క్లబ్బులు విచ్చలవిడిగా ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం ఈ దుర్వ్యసనం నిరుపేదల కుటుంబాల జీవితాలను దుర్భరం చేస్తున్నదని గుర్తించి, పేకాట క్లబ్బుల నిర్వహణను తీవ్రంగా పరిగణించి, వాటి నిర్వాహకులైన దాదాపు 1600 మందిని అదుపులోకి తీసుకుని తగిన చర్యలు తీసుకుంది. పెద్ద ఎత్తున రైడింగులు చేసి, రూ.27.33 కోట్ల రూపాయలను సీజ్ చేయడం జరిగింది. పేకాటకు అలవాటు పడిన 47,869 మందిని అరెస్టు చేసి, కఠిన నిబంధనలను అమలు చేసింది. తెలంగాణలో పేకాట ఆడడం అసాధ్యం అనే పరిస్థితిని కల్పించడమే కాదు, పేకాట దుర్వ్యసనాన్ని నిర్మూలించగలిగింది. పేకాట క్లబ్బులను మూసివేసినా, ఆన్‌లైన్‌లో గేమింగ్, గ్యాంబ్లింగ్ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఆన్‌లైన్ రమ్మీ, పేకాట ఆడటాన్ని నిషేధించాలని, 2017 జూన్ 17న కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు గ్యాంబ్లింగ్, గేమింగ్ చట్టానికి సవరణ చేస్తూ,

ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది. అప్పటి నుండి తెలంగాణలో ఆన్‌లైన్ పేకాట ఆడటం రద్దయింది.

డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయడం వలన మద్యం సేవించి, వాహనాలు నడిపేవారి మీద కేసులు బుక్ చేయడం, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా కఠిన నిబంధనలను రూపొందించడం జరిగింది. అందువల్ల కొంత మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించడం జరిగింది.

అలాగే వేధింపులకు గురవుతున్న మహిళలు, పిల్లల సమస్యలను పరిష్కరించి, వారికి భద్రతను కల్పించడానికి ప్రభుత్వం భరోసా కేంద్రాలను ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం 2016 మే నెల నుండి ప్రారంభించింది. ఈ భరోసా కేంద్రాల ద్వారా మహిళలకు న్యాయంతో పాటు, బాధితులకు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే బాధితులకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి నిపుణుల సేవలను కూడా అందించడం జరుగుతున్నది. లైంగిక వేధింపులకు గురవుతున్న బాధితులను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించడంతో పాటు, సైకాలజిస్టులు, లీగల్ కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ కూడా ఇప్పిస్తున్నారు.

తెలంగాణలో ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు పటిష్టపరిచేందుకు సీసీ కెమెరాలను వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2022 అక్టోబర్ నాటికి రాష్ట్రంలో మొత్తం 10 లక్షల, 16 వేల, 120 సీసీ కెమెరాలు వినియోగించడం జరుగుతున్నది. ప్రతి వెయ్యిమంది పౌరులకు 30 సీసీ కెమెరాలు అందుబాటులోకి తేవడం ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర స్థానంలో నిలిచింది. ప్రపంచంలో 16వ స్థానం పొందడం మనందరికీ చాలా గర్వకారణంగా భావిస్తున్నాను. మన పక్క రాష్ట్రంలో చూసినట్లయితే పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తించడం, ఒక పార్లమెంట్ సభ్యుడినే ముఖ్యమంత్రిగారి మీద కామెంట్ చేసినందుకు, హింసించిన సందర్భం మనం చూశాము.

4.10 సా. మన రాష్ట్రంలో తెలివిలేని కొంతమంది మూర్ఖులు ఉన్నారు. పార్లమెంటేరియన్ అయి కూడా పార్లమెంట్ అంటే ఏమిటో తెలియక మన ముఖ్యమంత్రిగారిని నోటికి వచ్చినట్లు మాట్లాడుతారు. ఒకరు అసెంబ్లీ పేలుస్తా అంటారు, మరొకరు సెక్రటేరియట్ పేలుస్తా అంటారు. ఈ విధంగా ముఖ్యమంత్రిగారిని అంటే కూడా మనం పోలీసు వ్యవస్థను ఉపయోగించడం లేదు. ఎక్కడ వాళ్ల మీద కఠిన చర్యలు తీసుకుంటారేమోనని వాళ్ల పాపం వాళ్లకే ఉంటుందని వదిలివేస్తున్నాము. ఇతర రాష్ట్రాలలో జరుగుతున్నది మనము చూస్తున్నాము. వెంటనే రాత్రి పడుకున్న వాడు తెల్లారితే ఎటు పోతాడనే ఉద్దేశంతో.. ఆంధ్రలో జరిగిన సంఘటనను ఉద్దేశించి చెబుతున్నాను. ఒక ఎమ్మెల్యే అని చూడకుండా రాత్రి 12.00గంటలకు బెడ్‌రూమ్‌లో నుంచి పట్టుకునిపోయే పరిస్థితిని మనం చూశాము. అటువంటి పోలీసువ్యవస్థను ఆ విధంగా ఉపయోగించకుండా ఫ్రెండ్లీ పోలీసుగా ఉండాలి అందరం కలిసి పని చేయాలన్న ఉద్దేశంతో ప్రజలతో మమేకమై ప్రజలందరూ మంచి నడవడికలో నడిచే విధంగా, మార్పు తేవాలనే ఉద్దేశంతో మన పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాము. ఆ విధంగా పోలీసు వ్యవస్థ ముందుకు తీసుకు వెళుతున్నందుకు వారికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, డిమాండ్ల మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ రోజు దాదాపు 13 డిమాండ్లు ఉన్నాయి. మీ ద్వారా ప్రభుత్వానికి నేను ఒక విషయాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. 13 డిమాండ్లు ఉన్నాయి, మంత్రులు మాత్రం సభలో లేరు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ముగ్గురు మంత్రులు సభలో ఉన్నప్పటికీ మొత్తం 13 డిమాండ్లు ఉన్నాయి. 5 డిమాండ్లకు సంబంధించిన మంత్రి సభలో ఉన్నప్పటికీ, ఇప్పుడున్న డిమాండ్లన్నీ చాలా ముఖ్యమైనవి. ఒకటా, రెండా......

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మంత్రులు ఏరండీ, ఎక్కడున్నారు. ఉన్న పద్దులు కూడా రాష్ట్రానికి చాలా అతి ముఖ్యమైన పద్దులు. ఇరిగేషన్, గవర్నర్ అండ్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, మెడికల్ అండ్ హెల్త్, ఫిస్కల్ అడ్మినిస్ట్రేషన్, ప్లానింగ్ అండ్ సర్వీస్ అండ్ స్టాటిస్టిక్స్, కమర్షియల్ ట్యాక్సెస్ అడ్మినిస్ట్రేషన్, యానిమల్ హస్బెండరీ అండ్ ఫిషరీస్, హోమ్ అడ్మినిస్ట్రేషన్, అగ్రికల్చరల్ అండ్ కోఆపరేషన్, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్, ట్రాన్స్‌పోర్ట్ అడ్మినిస్ట్రేషన్ అన్ని సబ్జెక్ట్స్ ముఖ్యమైనవే. ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగారు సభలో ఉన్నారు. వీటిలో ప్రధానంగా మనందరికి తెలిసింది నిధులు, నీళ్లు, నియామకాలు. నీళ్లకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా రెండు నదుల మధ్యలో ఉన్న దక్కన్ పీఠభూమి. ఒక పక్కన గోదావరి, మరో పక్కన కృష్ణా రెండు జీవనదులు ఉన్నాయి. గోదావరిపై గతంలో మేము అందుబాటులో ఉన్న టెక్నాలజీతో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును కేవలం రూ.38,000 కోట్లతో పదహేడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేట్లుగా, డ్రింకింగ్ వాటర్, ఇరిగేషన్, ఇండస్ట్రియల్ వాటర్ కూడా ఇచ్చేట్లు ఏర్పాట్లు చేశాము. గతంలో ఉన్న పాత పది జిల్లాలలో దాదాపు ఏడున్నర జిల్లాలకు పూర్తయ్యేట్లు చేశాము. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాజెక్టును రీ-డిజైనింగ్ చేసి కాళేశ్వరం అని అన్నారు. పద్దెనిమిది లక్షల ఎకరాల ఆయకట్టు అని చెప్పి నీళ్లు వచ్చాయి. విపరీతంగా నీళ్లు పారుతున్నాయి. వరి ఎక్కడ చూసినా పండుతుందని, అంతా కాళేశ్వరం క్రిందనే పండుతుందని హరీష్‌రావుగారు చెబుతున్నారు. పద్దెనిమిది లక్షల ఎకరాల ఆయకట్టులో ఇంతవరకు కాళేశ్వరానికి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ పెట్టలేదు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ పెట్టకుండా పద్దెనిమిది లక్షల ఎకరాలు ..... పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు సభలోకి వచ్చారు. వారికి ధన్యవాదాలు. మీరు ముఖ్యంగా రూరల్ ఏరియాకి సంబంధించిన మంత్రిగారు కాబట్టి మీరు సభలో ఉంటే మీ దగ్గర నుంచి సమాధానాలు తీసుకుని ప్రజలకు అందిద్దామనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ, ఒక్క నిమిషం ఆగండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, గతంలో ఫ్లోర్ లీడర్లు, ప్రతిపక్షనాయకులందరూ సభలో కూర్చునేవారు. ఇప్పుడు సభలో ఒక్కరు కూడా ఉండడం లేదు. ఇప్పుడు కూడా వెళతారు. ఒక్కరంటే ఒక్కరు కూడా మిగలరు. హరీష్‌రావుగారు మాట్లాడేటప్పుడు ఉండరు. మరే మంత్రిగారు మాట్లాడేటప్పుడు కూడా ఉండరు. వారు మాట్లాడుతారు అవతలికి వెళ్లిపోతారు. దయచేసి మీరు చెప్పిన తర్వాత మళ్లీ మేము మాట్లాడేవరకు వినండి. మీరు చెప్పాల్సింది చెప్పి అవతలికి వెళ్లిపోకండి. అప్పుడు మీకు కూడా అర్థమవుతుంది. ప్రభుత్వం ఏమి చేస్తున్నది, మీరు మాట్లాడిన తప్పులు ఏమిటని అర్థం చేసుకునేందుకు ఇది ఒక అవకాశం. ఏదో గాలికి మాట్లాడడం కాదు. మీరు కూడా దయచేసి వినండి. మీ ప్రతిపక్ష సభ్యులందరిని కూడా సభలో కూర్చోమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ, మీరు అన్ని సబ్జెక్టుల మీద మాట్లాడాలనుకున్నప్పుడు దయచేసి సమయాన్ని కుదింపుచేసుకుని మాట్లాడండి. ఒకే సబ్జెక్టు మీద మీరు పది, పదిహేను నిమిషాలు మాట్లాడి పదమూడు సబ్జెక్టులకు సమయం ఇవ్వమని చెబితే ఎలా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను అందుకే బిఏసిలో కూడా చెప్పాను. డిమాండ్లపైన.....

మిస్టర్ స్పీకర్ :- మీరు నేను చెప్పేది మొత్తం వినండి. మీరు వినడం లేదు. ఒక్క నిమిషం నేను చెప్పేది వినండి. నేను మీకు మాట్లాడటానికి సమయం ఇస్తున్నాను. ఒకే సబ్జెక్టుపైన గంట సేపు, అర్థగంట సేపు మాట్లాడుతాను, పదమూడు సబ్జెక్టులకు పదమూడు గంటలు కావాలంటే there is no time. Because మీరు మాట్లాడిన తర్వాత ఇంకా ఇద్దరు ముగ్గురు సభ్యులు మాట్లాడాల్సి ఉన్నది.

మంత్రులు సమాధానం కూడా ఇవ్వాలి. కాబట్టి ఒకే సబ్జెక్టుకు మీరు గంట, అర్థగంట, పది నిమిషాలు, పదిహేను నిమిషాలు సమయం తీసుకోవడం అంటే అది సాధ్యపడదు. మీరు కుదించి మాట్లాడండి. మీకు ఇచ్చిన సమయాన్ని సద్వినియోగపరచుకోండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ధన్యవాదాలు. పదమూడు డిమాండ్ల మీద మాట్లాడాలి కదా. ఈ సబ్జెక్టులన్ని పెద్ద సబ్జెక్ట్స్ కాబట్టి నేను ఏమి చేసేది?

మిస్టర్ స్పీకర్:- సమయాన్ని కుదించి మాట్లాడండి. మీరే ఇంతకు ముందు పదమూడు డిమాండ్ల సబ్జెక్ట్స్ పేర్లు చదివారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- కాళేశ్వరానికి సంబంధించి ఇప్పటివరకు చాలాపెద్దఎత్తున ఖర్చు పెట్టడం జరిగింది. తెలంగాణరాష్ట్ర రూపురేఖలే మారిపోయాయి. దేశవిదేశాల నుంచి వచ్చి చూసి ఆశ్చర్యపోతున్నారు. చివరకి డిస్కవరీ ఛానల్ వాళ్లు కూడా ప్రపంచంలోనే చాలా అద్భుతం అన్నట్లుగా చూపిస్తున్నారు. ఇటీవల కేటీఆర్‌గారు మాట్లాడుతూ, అమెరికాలో ఉన్న సివిల్ ఇంజనీరింగ్ సొసైటీ ఆఫ్ అమెరికా వాళ్లు కూడా చాలా ఆశ్చర్యంగా వచ్చి చూసి వెళ్లారు అని కాళేశ్వరం గురించి చెప్పారు. అది కరెక్టే. దేశవిదేశాల నుంచి ప్రపంచ దేశాల నుంచి వచ్చి అందరూ చూస్తున్నారు. మీరు చెప్పిన పద్దెనిమిది లక్షల ఎకరాలకు బ్యారేజీలు కట్టారు కానీ నీళ్లు మాత్రం ఇంతవరకు ఇవ్వలేదు. నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదు. నీళ్లతోపాటు ఇది ప్రపంచ అద్భుతం అని చెప్పే ఆనకట్టు దగ్గర కట్టిన పంపులు మునిగిపోయాయి వెళ్లి చూసివద్దామని మేము బయలుదేరితే, ప్రపంచం నుంచి వచ్చిన వాళ్లందరిని చూడనిస్తారు. చివరకు డిస్కవరీ ఛానల్ వాళ్లను కూడా రానిస్తారు. ఈ సభలో ఈ రాష్ట్రంలో ఉన్న వాళ్లము మేము, స్టేక్‌హోల్డర్స్ మేము వెళ్లి చూస్తామంటే అరెస్ట్ చేసి.....

శ్రీ టి.హరీష్‌రావు:- భట్టి విక్రమార్కగారు స్వీపింగ్ రిమార్క్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. వారు వెళ్లి చూస్తామంటే రేపు వస్తారా, రేపు అంటే సభ ఉన్నది, ఎల్లుండి వెళ్తామంటే వెళ్లమనండి. వారు ఎప్పుడువెళ్తామంటే అప్పుడు డేట్ చెప్పమనండి మా ఇఎన్‌సిగారు దగ్గర ఉండి తీసుకెళ్లి అన్నీ భట్టి విక్రమార్క గారికి చూపిస్తారు. కడుపునిండా భోజనం కూడా పెడతాము. గతంలో వారు వెళ్లినప్పుడు ఏమైందంటే ఫ్లడ్స్ వచ్చి అక్కడంతా బురదమయమై రిపేరు వర్క్స్ అన్నీ జరుగుతున్నాయి. వాళ్ల కథ ఎట్లా ఉంటుందంటే కాళేశ్వరం ప్రాజెక్టులో దురదృష్టవశాత్తు ఆ రోజు గోదావరి నది చరిత్రలో ఎప్పుడూ లేనంత వరద వచ్చింది. It was first time in the History of River Godavari. అది ఒక ప్రకృతి వైపరీత్యం. ఈ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బయట కొంత మంది ఉంటారు. ఇంక కాళేశ్వరం ప్రాజెక్టు పని అయిపోయింది, కాళేశ్వరం ప్రాజెక్టు మునిగిపోయింది, కాళేశ్వరం ఇంక రానేరాదని సంకలు గుద్దుకున్నారు. లోకమంతా ఫ్లడ్స్ వస్తే బాధపడుతారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వానికి మద్దతుగా నిలబడుతారు. ఈ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆనందపడింది. ఎందుకంటే ప్రభుత్వం మీద బురద జల్లాలి, ఇదేదో అయిపోయిందని కలలు కన్నారు. గత సభలో కూడా ఆయన మాట్లాడితే ఇక్కడ నుంచి నేను సమాధానం చెప్పాను. ఇది ప్రకృతి వైపరీత్యం. ప్రతిపక్షాలు ఊహించినట్లు లక్ష కోట్లు మునిగిపోయాయి, ప్రాజెక్టు రానేరాదు, నీళ్లు పోనే పోయాయి, కథమయిపోయిందని తెగ ఆనందపడ్డారు. కానీ, గతంలో ఇదే సభలో నేను చెప్పాను. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఏజెన్సీతోనే పనులు పూర్తి చేసి యాసంగి పంటకు నీళ్లు ఇస్తామన్నాము. పనులు పూర్తి చేశాము, యాసంగి పంటకు నీళ్లు ఇచ్చాము.

4.20 సా. ఇక వీళ్లు ఎన్ని మాట్లాడారంటే, వీళ్ల నోర్లకు మొక్కాలి అధ్యక్షా. ఈయన గారు ఏమంటారంటే, మళ్లీ రిపేర్ల పేరు మీద వేల కోట్ల కుంభకోణం జరుగబోతోంది, రంగం సిద్ధమైపోయింది. ఒక్క నయా పైసా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా వారంటీ పీరియడ్ ఉంది గనుక ఏజెన్సీతోనే రికార్డు

సమయంలో 2,3 నెలల్లో పనులు పూర్తి చేసినాం, యాసంగి పంటకు నీళ్లందించినాం.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

మన రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం యొక్క Chief Justice of our High Court మొత్తం జడ్జీలతో కలిసి వెళ్లి మన కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించడం జరిగింది. ఆ ఒక్కరోజు జరిగిన సంఘటన ఏమిటంటే, పెద్ద ఎత్తున ప్రకృతి వైపరీత్యం సంభవించింది. అక్కడ యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. భట్టి గారు అక్కడికి వెళితే ప్రమాదవశాత్తు బురదలో జారిపడితే, ఏదైనా ఇబ్బందవుతుంది. అంతేగాకుండా అక్కడ నాలుగు రోజుల నుంచి పని జరుగుతోందని, ఆ రోజు వాళ్లు అక్కడికి వెళ్లి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే, పోలీస్ ఫోర్స్ చట్ట ప్రకారం నిర్ణయం తీసుకుంటారు. అంతేతప్ప వేరే ఏమీ లేదు. వారు వెళతామంటే హ్యాపీగా డేట్ చెప్పమనండి, దగ్గరుండి, ప్రాజెక్టును చూపించి, కడుపు నిండా భోజనం పెట్టి, వారు అడిగే ప్రశ్నలు, అనుమానాలన్నింటినీ నివృత్తి చేసి పంపిస్తాం.

మిస్టర్ స్పీకర్:- భట్టీ గారూ, మీరు ఆ విషయాన్ని పూర్తిగా లాగడం వల్ల ఏమి ఉపయోగం లేదు, మీ సమయమే వృథా అవుతుంది.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, ఇది మరీ అన్యాయం. నేను మాట్లాడే సమయంలో నా మైక్ బంద్ చేసి, వారికి ఇచ్చారు. వారు లేచిన దగ్గర నుంచి ఎట్లా ఉంటుందంటే... ఈ మధ్యన ఏదో సినిమాలో చూశాను కట్టేసి, కొరడా ఇచ్చి కొట్టమంటే ఒకటే కొట్టుడు కొడతాడు. అట్లాగే మమ్మల్ని కూడా కట్టేసి, మైక్ బంద్ చేసి వారికి కొరడా ఇచ్చి కొట్టమంటే ఏముంటుంది సార్, మాకు కూడా కట్లు ఇప్పండి, మైక్ ఇయ్యండి, అప్పుడు మేము కూడా చెబుతాం, మేము కూడా కొడతాం. అధ్యక్షా, వారి ప్రేమ మామూలుగా లేదు. (మైక్ కట్)

శ్రీ టి. హరీష్ రావు:- భట్టి గారు అట్లా మాట్లాడటం సబబు కాదు అధ్యక్షా. కొరడాతో కట్టేసి మేము కొట్టడం కాదు వాళ్లకు వాళ్లే కొట్టుకుంటున్నారు. వాళ్లే లేనివి అడిగి, అడిగి వాళ్లకు వాళ్లే అదేదో అంటారుగా బురదలో ఇరుక్కుపోయే పరిస్థితి అయిపోయింది. ఒక వేలు మమ్మల్ని చూపించే ప్రయత్నం చేస్తే మూడు వేళ్లు మిమ్మల్ని చూపిస్తాయి ఎందుకంటే, చరిత్ర అట్లా ఉన్నది. మీరు సరిగ్గా చేయలేదు గనుకనే ప్రజలకు మా మీద నమ్మకముంది గనుకనే బ్రహ్మాండంగా రెండుసార్లు గెలిపించి మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టారు. మీరు ఇట్లా బురద చల్లుకుంటూ పోయి అబద్దాలు మాట్లాడితే, రేపు భవిష్యత్తులో ఈ ఇంత మందైనా సభలో మిగులుతారో, లేదో చూసుకోండి. మూడోసారి కూడా మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ పార్టీ, మా నాయకుడు కేసీఆర్ గారే. ఒకటే, ప్రజాస్వామ్యంలో విమర్శలనేటివి ప్రజలు చూస్తుంటారు. మీరు మాట్లాడేది చూస్తున్నారు, మేము మాట్లాడేది చూస్తున్నారు. ఎవరు కరెక్టుగా మాట్లాడుతున్నారు, ఎవరు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు, ఎవరు దురుద్దేశంతో మాట్లాడుతున్నారు, ఎవరు నీతి నిజాయితితో మాట్లాడుతున్నారనేది ప్రజలు గమనిస్తున్నారు. అందువల్ల భట్టి గారు, మేము కొట్టే ప్రయత్నం చేస్తలేదు, మీకు మీరే కొట్టుకునే పరిస్థితి ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీలో ఉన్నది. మీ నాయకుడు యాత్రల్లో ఏమి మాట్లాడుతున్నాడో, ఇక్కడ సభ్యులు బయటికెళ్లి ఏమి మాట్లాడుతున్నారో లోకం గమనిస్తున్నది. మీ దగ్గరే శృతి లేదు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, మేము చూస్తా ఉంటే అక్కడున్న బురద మాకు అంటుద్దేమోనని, మేము ఎక్కడ కింద పడితే దెబ్బలు తగులుతాయోనని కాళేశ్వరం ప్రాజెక్టును చూపించకుండా కాపాడటం కోసం ప్రయత్నం చేసి, పోలీసులతో అరెస్టు చేయించారట. వీళ్లకు మామీద ఎంత ప్రేమండీ. నేను ఏమంటున్నానంటే, అక్కడ జరుగుతున్న ఇబ్బందుల గురించి, అవకతవకల గురించి ప్రజలకు తెలియాలి. ఈ సంపదంతా ప్రజలది. అది చెప్పడం కోసమే

మేము అక్కడికి వెళ్లడానికి ప్రయత్నం చేశాం. ఇది బయటికి తెలియకుండా ఉండటం కోసం మమ్మల్ని అరెస్టు చేసి లోపలికి పంపించారు. ఇది సరైంది కాదని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :– భట్టి గారూ, వినండి. మనందరం కూడా శాసనసభలో సీనియర్ సభ్యులం. మొదటి అంశంగా అక్కడ జరుగుతున్న అవకతవకల గురించి తమరు మాట్లాడినప్పుడు మంత్రిగారు చాలా స్పష్టంగా సమాధానమిచ్చారు. అక్కడ ఏమి జరుగలేదు. ప్రకృతి విలయం వల్ల జరిగినటువంటిది. ఒక పైసా ఖర్చు లేకుండా రిపేరు చేయించామని వారు చెప్పారు. మళ్లీ అవకతవకలు జరిగాయని అదే విషయం గురించి మాట్లాడితే ఏమన్న మాట?

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :– మీరు ఎట్లా చెబుతారు సార్

మిస్టర్ స్పీకర్ :– నేను విన్నాను కాబట్టి. ఇక్కడ సాక్ష్యంగా ఉన్నాను కదా.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :– అక్కడ ఏమి జరుగలేదని మీరు ఎట్లా చెబుతారు సార్?

మిస్టర్ స్పీకర్:– విన్నది చెబుతున్నానండీ.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:– నేనేమి రూలింగ్ ఇవ్వట్లేదు సార్, స్పీకర్ గారిని బెదిరించే ధైర్యం మాకెక్కడుంది? మమ్మల్ని మాట్లాడనిస్తే చాలు. కాళేశ్వరానికి సంబంధించి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టారు. నీళ్లు స్టాక్ ఉండటం వలన వరద వచ్చినప్పుడు అక్కడున్నటువంటి భూములన్నీ ముంపునకు గురవుతున్నాయి. ప్రతి సంవత్సరం పంట వేసుకోవడం, పంట చేతికి వచ్చినప్పుడల్లా వర్షాలు వచ్చి అవి మునిగిపోవడం కంటిన్యూగా జరుగుతోంది. ఈ విషయాన్ని స్థానిక శాసన సభ్యులు శ్రీధర్‌బాబు గారు చాలా సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ముంపుకు గురవుతున్న పంటల వల్ల నష్టపోతున్న రైతుల విషయంలో ఏదైనా ఆలోచన చేయండి. అట్లా నష్టపోకుండా చూడండి. మా ప్రాంతాల్లో ఇన్ని ప్రాజెక్టులు కట్టడం వల్ల అసలేమి ఉపయోగం లేకుండా పెద్ద ఎత్తున నష్టం చేసే కార్యక్రమం మంచిది కాదు. అవసరమైతే రైతులతో మాట్లాడి వాళ్లకు నష్టపరిహారం ఇస్తారా, లేకుంటే ఆ భూములను ల్యాండ్ అక్విజిషన్ చేయడానికి వాళ్లు ఒప్పుకుంటే న్యాయపరంగా ఏదైనా చేస్తారా, లేదా అని అడుగుతున్నాము.

అట్లాగే ఈ కాళేశ్వరం పుట్టకముందే అక్కడ చిన్న కాళేశ్వరం మొదలుపెట్టారు. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో శ్రీధర్‌బాబుగారు శాసనసభ్యులుగా ఉన్నారు. ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారితో మాట్లాడి జలయజ్ఞంలో చిన్న కాళేశ్వరం శాంక్షన్ చేయించుకుంటే అప్పుడు మొదలుపెట్టారు కాని, ఈలోగా రాష్ట్ర విభజన జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దాన్ని పెండింగులో పెట్టారు. శ్రీధర్‌బాబుగారు ప్రతి శాసన సభ సమావేశాల్లో దాని గురించి అడుగుతూనే ఉన్నారు. మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లినా గాని ఆ చిన్న కాళేశ్వరం మాత్రం పూర్తిగా గాలికొదిలేశారు. దయచేసి ఆ చిన్న కాళేశ్వరాన్ని ఎప్పుడు మొదలుపెడతారు, ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. అట్లాగే ప్రాణహిత మీద మొదలుపెట్టిన అసలు మూలమైన అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మీరు రీ-డిజైన్ చేసి దాన్ని పూర్తిగా వదిలిపెట్టడం వలన ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఆసిఫాబాద్ ప్రజలు మరియు మంచిర్యాల నియోజకవర్గంలో ఉన్న ప్రజలు పూర్తిగా నష్టపోతున్నారు. మీరు గతంలో అనౌన్స్ చేశారు. మేము రీ-డిజైన్ చేసి, కింద కాళేశ్వరం దగ్గర కట్టినా కంటిన్యూ చేస్తాం, దాన్ని కడతామని చెప్పారు. కాని ఇంతవరకు దాన్ని మొదలు పెట్టలేదు. దయచేసి ఆ ప్రాజెక్టు పనులు వెంటనే చేపట్టి, పూర్తి చేయవలసిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. సరే, మీరు సమయం తక్కువగా ఉందని అన్నారు కాబట్టి నేను లోతుల్లోకి పోదలచుకోలేదు.

అదే గోదావరి నది కిందికి వస్తే దేవాదుల అధ్యక్షా. దేవాదుల, దేవాదుల అంటున్నారు కాని ఇంతవరకు దాన్ని పూర్తి చేయడం లేదు. ప్రజలకు పనికొచ్చే దేవాదుల ప్రాజెక్టును బాగా ఆలస్యం చేశారు. కింద ఒక బ్యారేజి కట్టి నీటిని నిల్వ చేయడం కోసం మేము అక్కడ కాంతనపల్లి దగ్గర డిజైన్ చేసి టెండర్ పిలిచే క్రమంలో మీరు వచ్చి క్యాన్సల్ చేసి, పైకి పోయి తుపాకులగూడెం దగ్గర మొదలు పెట్టి ఒక దశాబ్దకాలం పట్టింది. ఆ దశాబ్దాల కాలంలో ఎన్ని లక్షల ఎకరాలు పోయాయో, రైతులకు ఎంత నష్టమో లెక్కేయండి. మేము దానికి కావలసిన 85 మీటర్లు FRL(Full Reservoir Level) పెడితే మీరు 80 మీటర్లకు కుదించారు. దాన్ని త్వరగా పూర్తి చేసి, దేవాదులను కూడా తొందరగా పూర్తి చేసి నీళ్లిచ్చే కార్యక్రమం చేపట్టవలసిందిగా నేను కోరుతున్నాను. అప్పట్లో మా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దుమ్ముగూడెం దగ్గర రాజీవ్‌సాగర్ ప్రాజెక్టును మొదలుపెట్టాం. అక్కడి నుంచి కొద్దిగా కింద ఉన్న ఇందిరాసాగర్ ప్రాజెక్టును కూడా మొదలుపెట్టాం. ఈ రెండింటిని మీరు రీ-డిజైన్ చేసి ఆ రాజీవ్ సాగర్ దగ్గరనే మీరు సీతారామ ప్రాజెక్టును మొదలుపెట్టి చాలా సంవత్సరాలు కావొస్తోంది కాని ఇంతవరకు అది పూర్తయ్యేటట్లు లేదు, దాని నుంచి నీళ్లు వచ్చేటట్లు లేదు. దానికి నీళ్లు తీసుకొని రావాలంటే దానికింద కొత్తగా సీతమ్మ సాగర్ బ్యారేజిని ఆనకట్టలాగ కడితే తప్ప నీళ్లు సరిపోవని మీరు దీనిని తీసుకువచ్చారు.

4.30 సా. దాన్ని తీసుకురావడం వలన పక్కనే ఉన్న దుమ్ము గూడెం, చర్ల, భద్రాచలం నియోజకవర్గంలో అవన్నీ మునిగిపోయే పరిస్థితి వస్తున్నాయి. ఆ విధంగా మునిగిపోకుండా ఉండడం కోసం మీరు తీసుకునే చర్యలేంటి? దాంతో పాటు ఆ ప్రాంతాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం ప్రాంతాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమంపై ఆలోచన చేస్తున్నారా లేదా. అలా చేయకుండా అది ఒక్కటే కట్టేస్తే ఉన్నదేమో ముంచేస్తారు, అక్కడ మంచి సుక్షేత్రమైన భూములు ఉన్నాయి. ఎకరం 25 లక్షల రూపాయలు, 30 లక్షల రూపాయలు పలికే భూములకు కేవలం 8 లక్షలు ఇచ్చి అమాయకమైన రైతులను, గిరిజనులను బయటకు పంపించే కార్యక్రమం చేస్తున్నారు. దయచేసి ఇచ్చే డబ్బులు కొద్దిగా ఎక్కువ ఇచ్చి, 20 లక్షలు, 25 లక్షల రూపాయలకు తక్కువ కాకుండా ఇవ్వవలసిందిగా నేను కోరుతున్నాను. ఇది గోదావరి మీద.

గోదావరితో పాటు ఇటు వస్తే కృష్ణా ప్రాజెక్టు మీద మొన్ననే హరీష్‌రావు గారు బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత మాట్లాడారు. నేను ఈ మధ్య పాలమూరు వెళ్లాను, పాలమూరు గ్రామాల్లోంచి పోతుంటే ఒక రైతు కనబడితే ఆపి ఆ రైతుతో మాట్లాడాను. చేపలు ఫుల్, నీళ్లు ఫుల్, కరెంటు ఫుల్, పంట ఫుల్ అసలే ఇబ్బందిలేదు, మీ వల్లనే ఇవన్నీ అయ్యాయని ఆయన చెప్పారంట, వీళ్లు ఆనంద పడ్డారంట, ఆ విషయం ఇక్కడికి వచ్చి సభలో చెబుతున్నారు. నేను హరీష్ రావుగారిని అడుగుతున్నాను. అయ్యా మీరు వచ్చిన తరువాత పాలమూరు జిల్లాలో మొదలు పెట్టింది ఒకే ఒక ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి. ఈ రోజు అక్కడ నీళ్లు పారుతున్నాయి, పంటలు పండుతున్నాయి, చేపలు ఎగురుతున్నాయి, నీళ్లు ఫుల్, కరెంటు ఫుల్ అంటే ఆ రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జలయజ్ఞంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు, అంతకుముందు కట్టిన ప్రాజెక్టుల ద్వారా వచ్చిన నీళ్లతోనే అక్కడ ఎగురుతున్నాయి, నీళ్లు పారుతున్నాయి, పంటలు పండుతున్నాయి తప్ప పాలమూరు రంగారెడ్డి నుంచి ఇంతవరకు ఒక చుక్క నీళ్లు రాలేదు, ఒక ఎకరానికి పారలేదు. ఆ చేపలు ఎగిరేది మేము తెచ్చిన నీళ్లలో. నేను చెబుతానండి. జూరాల, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, శ్రీశైలం, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ అన్నీ మేమే కట్టాము, పారుతున్న నీళ్లు అవేనండి. మీరు ఏమీ తేలేదు, నేను వారిని అడుగుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, I want to correct the Record. నేనేమీ మీకు అంతరాయం కలిగించాలని కాదు, మీరు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు, అవాస్తవాలను మాట్లాడుతున్నారు, అందువల్ల

I want to correct the Record. మీ ద్వారా గౌరవ సభ్యులకు, రాష్ట్రప్రజలకు కూడా చెప్పాలి. పాలమూరుకి నేను వెళ్లినప్పుడు మల్లయ్య అనే రైతు నీళ్లు ఫుల్, కరెంటు ఫుల్, పంటలు ఫుల్, చేపలు ఫుల్ అని చెప్పింది ముమ్మాటికి వాస్తవం. నావెంట ఆ రోజు మర్రి జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యేగారు, వందలాది మంది రైతులు ఉన్న మాట వాస్తవం. అయితే వారు దానిని కూడా Dispute చేస్తలేరు, అది కరక్టే పంట బాగా పండింది, నీళ్లు బాగా వచ్చినయి, కరెంటు అయితే మీరు ఇచ్చింది లేదు. ఇదంతా మా ఘనతే అని ఆయన చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరి కాంగ్రెస్ హయాంలో పాలమూరు బిడ్డలు ఎందుకు వలసలు పోయారు? అది నేను చెప్పాలంటే రామాయణం అంత చరిత్ర ఉంది కానీ క్లుప్తంగా చెప్పేస్తాను. నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమా ఈ మూడు ప్రాజెక్టుల కింద క్రాంగెస్ హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పారింది 27,300 ఎకరాలు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంపుహౌస్‌లు పూర్తి చేయలేదు, కాలువలు తవ్వలేదు కేవలం మూడు ప్రాజెక్టులు ప్రారంభించి పంపులు, మోటర్లు గడ్డమీద పెట్టారు. పంపుహౌసులు తవ్వకుండానే బిల్లులు లేవట్టి వదిలిపెట్టిపోతే, తెలంగాణ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారి నాయకత్వంలో రూ.3,663 కోట్లు ఖర్చు పెట్టి, ఆ మూడు ప్రాజెక్టులను పూర్తి చేసి 5,69,506 ఎకరాలకు నీళ్లు పారించాము. ఇట్లా లెక్కలతో చెబుతున్నాను కదా భట్టిగారు. మీ పదేండ్ల కాంగ్రెస్ పాలనలో ఎందుకంటే గతంలో ఇదే కల్వకుర్తి ప్రాజెక్టుకు చంద్రబాబు నాయుడుగారు కొబ్బరికాయ కొట్టడం, ఆ నాటి కాంగ్రెస్ ప్రతిపక్షనాయకులు రాజశేఖర్ రెడ్డిగారు మొక్కలు నాటడం. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం శిలాఫలకం పెట్టడం, చంద్రబాబు నాయుడుగారు కొబ్బరికాయలు కొట్టడం, పాదయాత్రలు. మీవి ఇవే డ్రామాలు. ఒకరు మొక్కపెట్టుడు, మరొకరు ఫలకం పెట్టుడు, కానీ మీరు ప్రజలకు నీళ్లు పారియ్యలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.3,663 కోట్లు ఖర్చు పెట్టి, గతంలో 27,300 ఎకరాల ఆయకట్టు పాలమూరు జిల్లాలో ఈ మూడు ప్రాజెక్టుల కింద ఉంటే దాన్ని 5,69,506 ఎకరాలకు పెంచిన ఘనత మా తెలంగాణ ప్రభుత్వానిది. మూడు ప్రాజెక్టుల ద్వారా 5,69,506 ఎకరాలు, లక్ష ఎకరాలు జూరాల రెండు కలిపి దాదాపు ఏడు లక్షల ఎకరాలు. ఈ ఏడు లక్షల ఎకరాలు ప్రాజెక్టుల కింద చేయడంతోపాటు, మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయడం, పెద్ద ఎత్తున చెక్ డ్యాములు నిర్మించడం ఇవన్నీ చేయడం వలన ఇవాళ పాలమూరు పచ్చబడ్డది, వలసలు వాపస్ వచ్చాయి. అందువల్ల మా ఘనత అని అనవసరంగా చెప్పుకున్నా పాలమూరు ప్రజలకు తెలియదా.. పదేండ్లలో మీరు ఎందుకు ఇవ్వలేకపోయారు, అది మేము వచ్చాకనే ఎందుకు అయింది. మీరు ఎంతసేపు ఆ రోజుల్లో జలయజ్ఞాన్ని ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు, పుస్తకాలు ప్రచురించబడ్డాయి, జలయజ్ఞాన్ని పుంఖాను పుంఖలుగా ప్రజలు చెప్పుకుంటున్నారు. కానీ మేము చిత్తశుద్ధితో, తెలంగాణ సోయితో, తెలంగాణ ఉద్యమకారులుగా, తెలంగాణ బిడ్డలుగా పాలమూరు ప్రజల గోస తీర్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మీకు మాకు తేడా ఏమిటంటే మీరు 27 వేల ఎకరాలకు ఇస్తే, మేము 5,69,506 ఎకరాలకు నీళ్లు ఇచ్చాము. ఈ ఘనత ముమ్మాటికీ మా నాయకుడు కెసిఆర్‌గారిది, మా బిఆర్ఎస్ ప్రభుత్వానిది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- నన్ను మాట్లాడనివ్వమని చెప్పండి సార్. మధ్యలో వద్దని చెప్పండి. నేను చెప్పడం అంతా అయిన తర్వాత ఏది వారు చెప్పిన జూరాల మేము కట్టిందే కదా.. కాదని చెప్పమనండి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ మొక్కలు నాటారు రాజశేఖర్ రెడ్డిగారు మొదలు పెట్టి పని చేశారు. నీళ్లు ఇస్తిమి, మేము ఇచ్చిందే కదా.. కోయిల్‌సాగర్, నెట్టెంపాడు మేము చేసిందే కదా.. ఇవన్నీ మేము చేసినవే

కదా.. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో మీరు వచ్చే వరకు అన్నీ పూర్తిచేసి నీళ్లు వదిలే క్రమంలో మీరు వచ్చారు.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, Please conclude.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్‌వారేమో మొత్తం లెక్కలు చెబుతుంటే మీరు నన్ను చెప్పొద్దు అంటే ఎట్లా సార్. వారు ఎంత చెప్పినా అక్కడ ఉన్న జనానికి అందరికీ తెలుసు ఎప్పటినుంచో పంట పండించుకుంటున్నారు కాబట్టి. నేను ఏమంటున్నానంటే పాలమూరు రంగారెడ్డిని పాలమూరు, రంగారెడ్డి జిల్లాల స్థితిగతులను మారుస్తుందని మొదలు పెట్టాము. మొదలుపెట్టి చాలా సంవత్సరాలు అవుతుంది. దీని పేరు మీద ఉన్న ప్రాణహిత - చేవెళ్లకు నీళ్లు రాకుండా చేసి ఉన్న రంగారెడ్డికి నీళ్లు రాకుండా చేశారు అదీ పాయె ఇదీ పాయె. దీంట్లో ఇంతవరకు నీళ్లు రావడంలేదు, ఈ మధ్య పనులు ఆగిపోయాయని కూడా చెబుతున్నారు. ఎవరో NGTలో కేసు వేశారట రాయలసీమకు సంబంధించిన వాళ్లు, దానివల్ల ఆగిపోయిందని చెబుతున్నారు. నేను మీ ద్వారా వారిని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఏదో డిపిఆర్ అడిగింది, కృష్ణా వాటర్ బోర్డు ట్రైబ్యునల్‌కు సంబంధించిన వాళ్లు అడుగుతున్నారు, బ్రిజేష్‌కుమార్ వాళ్లు, అది క్లియరెన్స్ అయి వస్తే తప్ప పనులు మొదలయ్యేటట్లు లేవని అంటున్నారు. చాలా ముఖ్యమైనది పాలమూరు, రంగారెడ్డి జిల్లాలు రెండు వెనకబడిన ప్రాంతాలు, ఎండిపోయిన ప్రాంతాలకు పనికివచ్చేది కాబట్టి ఎప్పటివరకు డిపిఆర్‌లు సబ్‌మిట్ చేసి అన్నీ క్లియరెన్స్ చేసి తెచ్చుకుంటారు. అట్లాగే మనం తెలంగాణ ప్రాంతానికి ఒక జాతీయ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వాన్ని ఎప్పటినుంచో అడగాలి అనుకుంటున్నాము. ఈ రెండు నదులపై ఇప్పుడు ఉన్న వాటిలో పెద్ద ప్రాజెక్టు ఇదే కాబట్టి మీరు దయచేసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి గతంలో ఈ రాష్ట్ర విభజన జరుగుతున్నప్పుడు అడిగితే తెలంగాణకు కూడా ఒక జాతీయ ప్రాజెక్టు ఇస్తామని చెప్పారు. దానికి మీరు వెంటపడండి, పోరాడండి, తీసుకురండి, నీళ్లు పారించడం కోసం ప్రయత్నం చేయండి. అలా చేయకపోతే ఆల్‌రెడీ పైన మనకు ఉన్న జూరాల తర్వాత శ్రీశైలం మధ్యలో సంగమేశ్వరం దగ్గర రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అని 10 TMC Per Day తీసుకొని పోవడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచి పనులు కూడా మొదలు పెట్టించింది. ఒక వేళ అదే జరిగితే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నీళ్లు ఉండవు, మీరనే పాలమూరు రంగారెడ్డికి నీళ్లు రావు, కట్టి ఉన్న శ్రీశైలంకు నీళ్లు రావు, కింద ఉన్న నాగార్జున సాగర్‌కు రావు, లెఫ్ట్ కెనాల్‌తో మాకు వచ్చే ఖమ్మం, నల్లగొండకు వచ్చే నీళ్లు పూర్తిగాబంద్ అయిపోతాయి. కాబట్టి దీనిపై కూడా దృష్టిసారించి మీరు తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఈ రాయలసీమ లిఫ్ట్‌ను ఆపడం కోసం ఏం ప్రయత్నం చేస్తున్నారు? ఎందుకంటే మా నియోజకవర్గం మొత్తం కూడా NSP కెనాల్‌పైనే ఖమ్మం జిల్లాకు లైఫ్ లైన్ మాకు ఉన్నది అది ఒక్కటే. సాగర్ లెఫ్ట్ కెనాల్ తప్ప మరొకటి ఏదీ లేదు. పాలేరు నుంచి మొదలు పెడితే ఖమ్మం మంత్రి అజయ్ కుమార్ గారికి కూడా తెలుసు, వారు కూడా ఇక్కడే ఉన్నారు. వైరా, మధిర, సత్తుపల్లి, ఈవెన్ ఖమ్మంకు తాగు నీరు దాదాపు అక్కడి నుంచే వస్తుంది. వీటన్నింటికి ఇబ్బంది అవుతుంది కాబట్టి దీని మీద దృష్టి సారించ వలసిందిగా సమాధానం చెప్పేటప్పుడు జాతీయ ప్రాజెక్టుగా తీసుకురావడం కోసం ఏం చేస్తారో కూడా చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను.

ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడే నదులు, వంకలు వాటి అన్నింటిపైన మీడియం, మైనర్ ఇరిగేషన్ పేరు మీద కొన్ని ప్రాజెక్టులు మొదలు పెట్టి ఉంచాము. రాష్ట్ర విభజన జరిగి ఆల్‌రెడీ మొదలుపెట్టిన ప్రాజెక్టులు ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు పేరు వస్తుంది మనకు ఎందుకులే అని చాలా ఆపి పక్కన పెట్టారు, పెండింగ్ పెట్టారు. అలా పెట్టడం వలన తెలంగాణ ప్రజలు నష్టపోతున్నారు, కాంగ్రెస్ పార్టీ తరువాత సంగతి, కాంగ్రెస్ పార్టీమీద ఉన్న కోపంతో వాటిని నిలిపివేయడం మంచిదికాదు. ఉదాహరణకు మా దగ్గరే ముదిగొండ మండలం మున్నేరుపైన పండ్రేడు పల్లి దగ్గర ఒక ఆనకట్ట

మంజూరు చేసి లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్‌తో గతంలో మంజూరు చేసిన దానిని ఆ ఆనకట్ట 70 శాతం పూర్తయ్యింది పక్కన పెట్టేసి ఉంచారు. ఇది ప్రజల సొమ్ము, it should not go waste. మనం కంటిన్యూ చేసి నీళ్లు పారించడంకోసం ప్రయత్నం చేయండి మీ ద్వారా మంత్రి హరీష్‌రావు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటువంటివి ముదిగొండ ఒక్కటే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడెక్కడ ఉన్నాయో తెప్పించుకొని వాటినన్నిటిని కంటిన్యూ చేయవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వాల హయాంలో ఈ రాష్ట్రంలో చాలా లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టారు. ఇవాల IDC ని మొత్తం టోటల్‌గా డిఫంక్ట్ చేశారు.

4.40 సా. నడుస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ చిన్న మైనర్ రిపేర్స్‌తో మూలన పడిపోయి, ఇవాళ లక్షల ఎకరాలు పంట పండకుండా పక్కన పడిపోయింది కాబట్టి ఐడీసీకి నిధులు కొంచెం పెంచండి, బడ్జెట్ ఇవ్వండని వారికి చెబుతున్నాను. లిఫ్ట్ ఇరిగేషన్ చిన్న చిన్న రిపేర్లు ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నవాటిని తెప్పించి లైన్‌లో పెడితే మళ్లీ లక్షల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది. Thank you.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, Sorry to interrupt భట్టిగారు అంటే నాకు చాలా గౌరవము, వారు చాలా అనుభవజ్ఞులు. అయితే బాధాకరమైనది ఏమిటంటే వారికి ఇచ్చిన సమాచారం ఎవరైతే ఇస్తున్నారో సరిగ్గా ఇవ్వలేదు. సభ మిస్‌లీడ్ అవుతుందని నేను మాటిమాటికి అంతరాయం కలిగించే ఉద్దేశం తప్ప నాకు వారి పట్ల గౌరవం లేక కాదు. రెండు విషయాలు. వారు పాలమూరు డిపిఆర్ ఎప్పుడు సబ్మిట్ చేస్తారని అడిగారు. వీళ్లందరూ బయటకు పోయి ఏం చేస్తున్నారు అంటే డిపిఆర్‌లు లేనే లేవు, డిపిఆర్‌లు సబ్మిటే చేయలేదని తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్‌కు 13-09-2022 నాడు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ సబ్మిట్ చేయడం జరిగింది. రెండో విషయం వాళ్లు ఏం మాట్లాడుతున్నారంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి ప్రభుత్వం పట్టించుకోలేదు, ప్రభుత్వం నిద్రపోతున్నది. ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల మా ఫేజ్-II, ఎస్ఎస్‌పి-IIకు నీళ్లు రానేరావని మా మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు, which is totally wrong.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మీద మన రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన ప్రయత్నం చేసింది. 12 మే 2020 నాడు క్రిష్ణా రివర్ మానేజ్‌మెంట్ బోర్డులో చాలా గట్టిగా మన ప్రభుత్వం తరపున ఫైట్ చేయడం జరిగింది. తరువాత జరిగిన 04 జూన్ 2020 KRMB మీటింగ్‌లో కూడా మనం చాలా గట్టిగా ఫైట్ చేసి దీన్ని అపెక్స్ కౌన్సిల్‌కు రిఫర్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించాము. ఫైనల్‌గా ఇంకా చాలా డీటేల్స్ ఉన్నాయి కానీ అందులోకి పోకుండా తెలంగాణ ప్రభుత్వం చేసిన గట్టి ప్రయత్నం వల్ల నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ నుంచి మనం ఈ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపివేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి డైరెక్షన్ ఇప్పించడంతో ఇవాళ రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆగిపోయాయి. తెలంగాణ ప్రభుత్వం ఇటు KRMBలో అటు అపెక్స్ బోర్డులో, గ్రీన్ ట్రైబ్యునల్‌లో ఫైట్ చేసి ఈ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేసే విధంగా మేము ఉత్తర్వులు సాధించాము.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్ష ధ్వానాలు)

రాష్ట్రప్రయోజనాలను కాపాడే ప్రయత్నం చేశాము. మీరు మేము ఏం చేయనట్లు Sweeping Remarks చేస్తే తప్పుడు సమాచారం పోతుంది కనుక I would like to clarify.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- 12-02-2022 నాడు మీరు డిపిఆర్ సబ్మిట్ చేస్తే, ఇంకా ఎందుకు పెండింగ్ దేనికి, ముందుకు పోవాలి కదా, త్వరగా ముందుకు పోనిచ్చే కార్యక్రమం చేయాలి కదా, పాలమూరు రంగారెడ్డి పనులు ఎందుకు ఆగిపోయాయి? సంతోషం మీరు సబ్మిట్ చేశారు. త్వరగా మిగతా పెండింగ్ క్లియరెన్స్ ఏవున్నాయో వాటిని

తెప్పించేసి జాతీయ ప్రాజెక్టుగా అనౌన్స్ చేస్తే 20-80 అనుకుంటా గతంలో 10% ఉండేది, 20% స్టేట్ గవర్నమెంటు, 80% సెంట్రల్ గవర్నమెంటు కడుతుంది. మనం ఇప్పటివరకు ఖర్చు పెట్టిన అమౌంటు మన రేషియో కంటే ఎక్కువే ఉంది కాబట్టి రూపాయి ఖర్చు పెట్టకుండా కేంద్రప్రభుత్వ నిధులతో పాలమూరు రంగారెడ్డి కంప్లీట్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దాని మీద గట్టిగా ఫైట్ చేయండి అని నేను కోరుతున్నాను. లిఫ్ట్ ఇరిగేషన్స్‌కు వారు సమాధానం చెబుతారని నేను ఆశిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారు మీకు ఇచ్చే సమయంలో కుదింపు చేసుకొని మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్ ఇరిగేషన్ చాలా పెద్ద సబ్జెక్ట్.

మిస్టర్ స్పీకర్:- కాదండి ఎంత సేపు ఇస్తారు, ఇంకా మాట్లాడేవారు ఉన్నారు కదా.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- వాళ్లను కూడా మాట్లాడనివ్వండి, మేము ఒంటిగంట వరకు కూర్చుంటాము. రెండు గంటల వరకు నడిపితే కూడా కూర్చుంటాము, మొన్న కూర్చున్నాము కదా.

మిస్టర్ స్పీకర్:- మీకు ఇచ్చే సమయంలో కుదింపు చేసుకొని, సద్వినియోగం చేసుకోండి. మీరు చెప్పాల్సింది చెప్పండి. మీరు గంటల తరబడి మాట్లాడతాను అంటే I don't want to.. దయచేసి మీరు అర్థం చేసుకోండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- ధన్యవాదాలు అధ్యక్షా, SLBC టన్నెల్‌కు పని ఎంతవరకు వచ్చింది? టన్నల్ బోర్ మిషన్ పెట్టి ఆ రోజుల్లో పని మొదలు పెట్టాము, మనం వచ్చిన తర్వాత సుదీర్ఘంగా ఒకసారి ఆ టన్నల్ బోర్ మిషన్ పరిస్థితి ఏంటి? 45 కి.మీ ఆ టన్నల్ ఉంది, అది కంప్లీట్ అయితే తప్ప నల్లగొండ జిల్లాకు, మిగతా వారికి మేలు జరుగదు అన్న ఆలోచనతో చేస్తున్నారు, ఎప్పటివరకు కంప్లీట్ చేస్తారు? దీనిని త్వరగా కంప్లీట్ చేయవలసిందిగా కోరుతున్నాను. మొన్ననే మునుగోడు ఎన్నికలు జరిగాయి, శివన్నగూడెం రిజర్వాయరుకు సంబంధించి ప్రతి ఊరు శివన్నగూడెం అయిపోయింది, రేపే నీళ్లు పారుతున్నాయని హరీష్‌రావు గారు కూడా చెప్పారు. శివన్నగూడెం నుంచి మండలంకు నీళ్లు ఎప్పుడు ఇస్తారు.

దిండికి ఒకసారి ఏదుల రిజర్వాయర్ నుంచి నీళ్లు ఇస్తామన్నారు, ఇంకోసారేమో ఏదుల నుంచి కాకుండా వట్టెం రిజర్వాయర్ నుంచి తీసుకొస్తామని చెప్పారు. రెండింటిలో ఎక్కడ నుంచి తీసుకు వస్తున్నారు, ఏమైనా ఫైనల్ చేశారా లేదా? దిండిని నింపే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారా లేదా 0.5 TMC అన్నారు. గతంలో పాలమూరు రంగారెడ్డికి ఇచ్చే Per day TMC డ్రాయల్ కూడా తగ్గించినట్లుగా జీవో చదివాను, దానికి సంబంధించి కూడా కొంత స్పష్టత ఇవ్వాల్సిందిగా నేను కోరుతున్నాను.

మల్లన్నసాగర్ నుంచి సింగూరు, మహబూబ్‌సాగర్, సంగారెడ్డి టౌన్ వరకు ఉన్న కాలువలు ఎప్పుడు పూర్తి చేస్తారు? నీళ్లు ఎప్పుడు ఇస్తారు? ఇది కొంచెం స్పష్టంగా, సుదీర్ఘంగా చెప్పాలని కోరుతున్నాను. మిషన్ భగీరథ ఇందులో లేదు కానీ, ఈ చెరువుల నుంచే నీళ్లు ఇస్తున్నారు కదా.. మీరు అడుగుతారని తెలుసు. ఆ ఎంప్లాయిస్‌కు జీతాలు ఇచ్చే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు కొత్తగా కట్టే ప్రాజెక్టుతోపాటు పాత ప్రాజెక్టు మేంటెనెన్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నాయి. గతంలో వరదలు వచ్చినప్పుడు కడెం ప్రాజెక్టుకు సంబంధించి మేంటెనెన్స్ లేకపోవడం వల్ల గేట్లు అందులో ఇరుక్కొని పోయి దానిని లేపితే చివరికి పూర్తిగా నీళ్లు పోయేంతవరకు దించలేకపోయారు, మూసీ ప్రాజెక్టుకు ఒక గేటే ఊడిపోయింది. ఇంకా కొన్ని ప్రాజెక్టుల దగ్గర మేంటెనెన్స్ లేకపోవడం వల్ల బాగా ఇబ్బంది పడుతున్నాము. NSP కెనాల్‌కు సంబంధించి మోడ్రనైజేషన్ పేరు మీద మేంటెనెన్స్‌లో ఓన్లీ మెయిన్ కెనాల్, బ్రాంచ్ కెనాల్స్ చేశారు. మీరు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ కూడా చేస్తే ఆ చివరి

ఆయకట్టుదారులకు కూడా నీళ్లు రావడానికి అవకాశం ఉంటుంది. వాటి మేంటెనెన్స్ సంగతి కూడా చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మేంటెనెన్స్ లేకపోతే శ్రీశైలం పవర్ ప్రాజెక్టులో కూడా ఆక్సిడెంట్ జరిగి పోయినసారి ఏడుగురు చనిపోయారు. ఈ మేంటెనెన్స్ వాటి మీద కూడా దృష్టి సారించవలసిందిగా నేను వారికి కోరుతున్నాను.

ఇరిగేషన్‌కు సంబంధించి ఖర్చు, ఈ కార్పొరేషన్ల మీద మీరు తీసుకువచ్చే అప్పు, ఆ అప్పులు తీసుకువచ్చి ఏ ఏ ప్రాజెక్టుల మీద ఏ రకంగా ఖర్చు పెడుతున్నారు? ఈ కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు సంబంధించి ఎంత పంపు చేశారు? ఆ పంపింగ్ కోసం కరెంటు చార్జీలకు ఎంత అయింది? మనం ఎంత కట్టాము? ఆ కట్టిన ఖర్చుతో పాటు అదనంగా ఎన్ని లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చారు? అది ఒక్కటి దయచేసి వారిని చెప్పవలసిందిగా నేను వారిని కోరుతున్నాను.

హోం డిపార్టుమెంటుకు సంబంధించి లా అండ్ ఆర్డర్. రోడ్డు మీదనే మర్డర్లు జరుగుతున్నాయి. ఒక దగ్గర చూశాము, దయచేసి సీరియస్‌గా కంట్రోల్ చేయండి. హైదరాబాద్ విశ్వనగరంగా పెరగాలని మనం కోరుకుంటున్నాము. లా అండ్ ఆర్డర్ బాగా ఉండాలి. మీ ద్వారా మంత్రిగారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. కొన్ని ప్రమోషన్లు కూడా డిపార్టుమెంటులో ఉన్నాయి. 1996 ఎస్సై బ్యాచ్ సీఐ ప్రమోషన్స్ వచ్చి ఆ తరువాత డీఎస్పీ ప్రమోషన్స్ కోసం వెయిట్ చేస్తున్నారు. దాదాపు ఒక 100 మంది రాకుండా అలాగే ఇబ్బంది పడుతున్నారట, వాళ్ల గురించి ఆలోచన చేయండి. ప్రజాస్వామ్యంలో ఎలక్షన్ కమిషన్‌చే గుర్తించబడిన రాజకీయ పార్టీలు సహజంగా ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాల మీద నిరసన తెలియజేయడమనేది ప్రజాస్వామ్యంలో ఉన్న హక్కు. మా పార్టీకి సంబంధించిన స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు వెంకట్‌ని నిరసన తెలియజేస్తూ ఉంటే పోలీసులు పట్టుకొని పోయి ఎవరో ఒక నక్సలైట్‌లానో, ఒక పెద్ద టెర్రరిస్ట్‌లా పట్టుకెళ్లి, తెల్లార్లు తిప్పి విపరీతంగా భయభ్రాంతులకు గురి చేశారు. మీ ద్వారా వారికి చెబుతున్నాను. జాతీయ పార్టీలు గానీ, రాజకీయ పార్టీలు నిరసన తెలిపినప్పుడు ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లుగా, వాళ్లను వాళ్లు చెప్పిన ఆలోచనలను గౌరవంగా తీసుకోవాలి తప్ప వాళ్లను సంఘ విద్రోహ శక్తులుగా చూడవద్దని నేను మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

4.50 సా. అట్లాగే హోంగార్డులు చాలా సంవత్సరాల నుంచి ఇక్కడ పనిచేస్తున్నారు. వీరిని పర్మినెంట్ చేయడం కోసం ఆలోచిస్తున్నామని చెప్పారు, దయచేసి వారిని వెంటనే పర్మినెంట్ చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే గ్రూప్-Iకు సంబంధించి ఈ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మొదటిసారి వారికి 1:50 అనే విధంగా నోటిఫికేషన్ ఇచ్చారు. అలా కాకుండా 1:100 ఇస్తే మన తెలంగాణ విద్యార్థులకు మేలు జరుగుతుంది. ఎందుకంటే చాలా సంవత్సరాల తరువాత నోటిఫికేషన్ వచ్చినందున మన విద్యార్థులకు చాలా అవకాశాలు లభిస్తాయి కాబట్టి దయచేసి 1:100 ఇవ్వాల్సిందిగా నేను మీద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ఇక పోలీసు కానిస్టేబుల్ నియామకం గురించి మొన్న కూడా మీ దృష్టికి తీసుకొచ్చాను. ఇప్పుడు మరొక్కసారి మంత్రిగారి దృష్టికి కూడా తీసుకొస్తున్నాను. ఈవెంట్స్‌కు సంబంధించి గతంలో అయిదు ఈవెంట్స్ పెట్టి అందులో బెస్ట్ త్రీ తీసుకొని రెండు డిస్‌క్వాలిఫై అయినా సరే వాళ్లకు ఎలిజిబిలిటీ ఇచ్చేవాళ్లం. ఈసారి అయిదు ఈవెంట్స్ తీసేసి కేవలం త్రీ ఈవెంట్స్ పెట్టారు. త్రీ ఈవెంట్స్ పెట్టినప్పుడు అందులో బెస్ట్ ఆఫ్ టు తీసుకుంటే బాగుంటుంది. మూడు ఈవెంట్స్‌లో ఏ రెండు క్వాలిఫై అయినా అలాంటి వారికి ఎలిజిబిలిటీ ఇవ్వండి. మూడుకు మూడు పూర్తి చేయాలంటే వారు ఎంతో కాలంగా శిక్షణ పొందడమే కాకుండా పరీక్ష పాసై కేవలం ఈ ఒక్క ఈవెంట్‌లో ఎంపిక కాలేదని డిస్‌క్వాలిఫై చేయడం కరెక్టు కాదు. అది కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా 4 మీటర్ల లాంగ్ జంప్ పెట్టారు.

ఇక పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి గౌరవ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గారు సభలో లేరు కాబట్టి వారు వచ్చిన తరువాత మాట్లాడతాను. ప్రస్తుతం ఈ సబ్జెక్టును పక్కన పెడుతున్నాను.

వైద్య రంగానికి సంబంధించి చెప్పాలంటే ఇందాక నేను సభకు వద్దామని వస్తుంటే టి.విలో వచ్చిన అంశమేమంటే గాంధీ ఆసుపత్రిలో ఎక్స్‌పైరీ డ్రగ్స్‌తో మందులు సరఫరా చేసున్నందున పేషెంట్లు ఆందోళన చెందుతున్నారని టి.విలో వస్తున్నది. మంత్రిగారికి మీద్వారా నా విజ్ఞప్తి ఏమిటంటే వారు ప్రభుత్వాసుపత్రులను రెగ్యులర్‌గా విజిట్ చేస్తే బాగుంటుంది. మంత్రిగారు రెగ్యులర్‌గా విజిట్ చేస్తుంటే అక్కడ పనిచేస్తున్న సిబ్బంది కూడా కొంత నిబద్ధతతో ఉండటానికి అవకాశముంటుంది.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, హరీష్‌రావు గారు ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వారు ఒక్కరోజు కూడా ఖాళీ లేకుండా ఎన్ని జిల్లాలలోని ఆసుపత్రులకు వెళ్లారు, ఎన్ని ఆరోగ్య పథకాలకు సంబంధించి వారి చేతుల మీదుగా ఇప్పటి వరకు ప్రారంభోత్సవాలు జరిగాయనేది సభ్యులు తెలుసుకోవాలి. ఇవ్వాళ ఆరోగ్య సూచీలో తెలంగాణ రాష్ట్రం బ్రహ్మాండమైన ర్యాంకును సాధించి నేషనల్ స్థాయిలో కూడా మన తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానంగా గుర్తింపు పొందడం ఇది హరీష్‌రావు గారి నాయకత్వంలో కాదా అని అడుగుతున్నాను. మధిర నియోజకవర్గంలో ఇదే భట్టి విక్రమార్కగారు, వారి ఘనమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అక్కడి వంద పడకల ఆసుపత్రి కూలిపోయి ఉంటే కోవిడ్ సమయంలో నేను అక్కడికి వెళ్లిన సందర్భంలో ఈ ఆసుపత్రి కూలిపోయింది చూడండి అని భట్టి గారు నాకు చెబితే అయ్యా ఈ వారసత్వం మీ పార్టీనే ఇచ్చింది కానీ మేం మా ప్రభుత్వంలో చేసి పెడతామనేది చూడండని చెప్పి వంద పడకల ఆసుపత్రికి శిలాఫలకం వేసింది హరీష్‌రావు గారు కాదా అని అడుగుతున్నాను.

మెడికల్ కళాశాలల విషయంలో గాని ఆసుపత్రుల విషయంలో గాని బస్తీ దవాఖానాల విషయంలో గాని తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి, పురోగతి హరీష్‌రావు గారి నాయకత్వంలోనే జరిగింది. మందుల విషయం గురించి టి.విలో వచ్చిందని చెప్పి హరీష్‌రావు గారూ మీరు ఆసుపత్రులను విజిట్ చెయ్యాలని చెబుతున్నారు, వారు ప్రతిరోజూ ఆసుపత్రులే విజిట్ చేస్తున్నారు, వారు ఆసుపత్రులు వదిలేసి ఇంటికెప్పుడు వెళుతున్నారు అనేది నాకైతే అర్థం కావడం లేదు. దయచేసి స్వీపింగ్ రిమార్క్స్ చేయకండని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ, మీకు కావలసినంత సమయం కూడా ఇచ్చాము. ఇక కంక్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, రవాణా శాఖ మంత్రిగారు చాలా సుదీర్ఘంగా చెప్పారు. వారు కూడా మా వారసత్వమే, మేం కాదనడం లేదు. అది మా వారసత్వమే.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ప్రభుత్వ డాక్టరైనా ఆసుపత్రులకు వెళ్లారా, వారు డ్యూటీలు చేస్తున్నారా లేదా అనేది ఈ కాంగ్రెస్ నాయకులు ఎప్పుడైనా చెక్ చేశారా అని అడుగుతున్నాను. ఇవ్వాళ మా ఆరోగ్య శాఖ మంత్రి గారు ప్రతి ఆసుపత్రిని మానిటర్ చేస్తున్నారు, గతంలో ఆ నాయకులు ఎప్పుడైనా మానిటర్ చేశారా? గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో హరీష్‌రావు గారి ఆధ్వర్యంలో హెల్త్ సెక్టారుకు సంబంధించి ఎంత ముందుకెళ్లాము, ఎన్ని పనులు చేస్తున్నామనేది ప్రజలందరికీ తెలుసు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాసుపత్రులకు వెళితే డబ్బులు ఇవ్వనిదే ట్రీట్‌మెంటు జరిగేది కాదు. పేషెంటు ఆసుపత్రికి వెళితే డబ్బులు ఇవ్వాల్సిందే. అలాంటి వారు మా గురించి మాట్లాడుతారా అని అడుగుతున్నాను. కేవలం అయిదుగురు సభ్యులు ఉన్న వాళ్లకు ఇంకా వారికి మాట్లాడేందుకు ఎంత సమయం ఇస్తారు సార్, ఇప్పటికే గంట సమయం దాటింది.

మిస్టర్ స్పీకర్ :– భట్టిగారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అధ్యక్షా, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు పదే పదే మీరు అయిదుగురు సభ్యులే ఉన్నారనే మాట మాట్లాడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం నుంచి వంద మంది ఉండొచ్చు, ప్రతిపక్షంలో ఒక్కడే ఉండొచ్చు, కానీ ప్రతిపక్షం గొంతు వినిపించడమనేది ప్రజాస్వామ్యంలో ప్రధాన ఘట్టం, అది ప్రధాన లక్షణం కూడా. ఆ లక్షణాన్ని బంద్ చేస్తే దానిని ప్రజాస్వామ్యం అనరు. It is not the number, it is the spirit of the Constitution you have to see.

మిస్టర్ స్పీకర్:– భట్టిగారూ, మీరు పదే, పదే మమ్మల్ని కమాండ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ శాసనసభ సమావేశాలలో 105 మంది శాసనసభ్యులు కలిగిన టీఆర్ఎస్ పార్టీకి ఇంక్లూడింగ్ సి.ఎం గారితో కలిపి మాట్లాడింది 73 గంటల 30 నిమిషాలు. అయిదుగురు సభ్యులు ఉన్న కాంగ్రెస్ పార్టీ వాళ్లు 34 గంటల 28 నిమిషాలు మాట్లాడారు. ఇంతకంటే ఇంక ఎక్కువ సమయం ఎవరిస్తారు సార్? మీరు భయపెట్టించుకుంటూ మాకు టైం ఇవ్వాలని అంటే ఎలా ఇస్తారండీ? 105 మంది సభ్యులున్న వారికేమో 74 గంటలు, అయిదుగురు సభ్యులున్న మీకేమో 34 గంటలు ఇచ్చాము. ఇటువంటప్పుడు కూడా సమయం ఇవ్వలేదని చెబుతున్నారంటే మమ్మల్ని కమాండ్ చేస్తున్నట్లుగా ఉన్నది. I am very sorry. This is the record. మాటి మాటికి అపోజిషన్ అంటే ఎలా, అపోజిషన్ ఉన్నదండీ, ఉన్న సమయాన్ని సద్వినియోగపర్చుకోవాలి తప్ప గంటల తరబడి మాట్లాడుతామంటే మేం అవకాశం ఎలా ఇస్తామండీ. Please conclude Bhatti Garu.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అధ్యక్షా, నేను చెప్పేది మీ గురించి కాదు. మీరు టైం ఇస్తున్నారు గాని మంత్రులు మాట్లాడనివ్వడం లేదు కాబట్టి నేను వాళ్ల గురించి చెబుతున్నాను. మీరు ఉదారంగా మాకు సమయం ఇస్తూనే ఉన్నారు. ప్రతిపక్షం ఉండాలని కోరుకుంటున్నారు. మమ్మల్ని మాట్లాడనిస్తున్నందుకు చాలా సంతోషం. నేను హరీష్‌రావు గారికి ఒక విజ్ఞప్తి చేయదల్చుకున్నాను. ఉస్మానియా ఆసుపత్రి అనేది రాష్ట్రానికే తలమానికమైన ఆసుపత్రి. అక్కడ సిబ్బంది బాగానే ఉన్నప్పటికీ బిల్డింగు మాత్రం బాగాలేదు.

5.00 సా. అధ్యక్షా, మేము ఉన్న సమయంలో కొత్త భవనాల నిర్మాణానికి టెండర్లు పిలిచాము. దయచేసి కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆరోగ్యశ్రీ బిల్లులు చాలావరకు పెండింగ్‌లో ఉన్నాయి. కార్పొరేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ కింద రోగులను చూడటం లేదు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బోర్డులు బయటపెడుతున్నారు. కాబట్టి, ఆరోగ్యశ్రీ బిల్లుల విషయంలో కార్పొరేట్ ఆసుపత్రుల యజమానులతో మాట్లాడాల్సిందిగా కోరుతున్నాను. అట్లాగే వైద్య శాఖలో స్టాఫ్ రిక్రూట్‌మెంట్‌కి సంబంధించిన లిస్టును గతంలో ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. దానిపై కూడా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ప్రైవేట్ ఆసుపత్రుల బిల్స్‌ని రెగ్యులేట్ చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు, ప్రైవేటు ఆసుపత్రులను కూడా రెగ్యులర్‌గా సందర్శించాలని కోరుతున్నాను. వైద్యశాఖామాత్యులు హైదరాబాద్‌లోనైనా, రాష్ట్రంలోని ఏ ఇతర జిల్లాలనైనా సందర్శించి అవసరమైతే వైద్య శాఖాధికారులతో మరియు ఆయా ప్రాంతాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ఒక కమిటీ వేసి కనీసం మూడు నెలలకు ఒకసారైనా ఈ కార్పొరేట్ మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించిన బిల్స్ గురించి రెవ్యూ చేసి ప్రభుత్వం నిర్ణయించిన చార్జీలను వారు ఇంప్లిమెంట్ చేస్తున్నారా? లేదా అని మానిటరింగ్ చేసే ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అలా చేస్తే తెలంగాణ ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల బారిన పడి ఇబ్బందులు పడకుండా ఉంటారని తెలియజేస్తున్నాను.

ప్రస్తుత రోజుల్లో క్యాన్సర్ రోగులు విపరీతంగా పెరుగుతున్నారు. వైద్యం మీద దృష్టిపెట్టి ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో హైదరాబాద్‌కు నలువైపులా నాలుగు

ఆసుపత్రులు నిర్మిస్తున్నారు. ఎందుకంటే, ఈరోజుల్లో ఏది చూసినా మార్కెట్‌లో అన్నీ కల్తీనే. కల్తీ లేనిది ఏదీ దొరకడం లేదు. నూనె కల్తీ, కారం కల్తీ, పసుపు కల్తీ చివరికి పాలు కూడా కల్తీనే. వీటన్నింటి వల్ల క్యాన్సర్ రోగులు విపరీతంగా పెరుగుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. ఎందుకంటే, prevention is better than cure. కాబట్టి, కల్తీలేని ఆహార పదార్థాలు అందేట్లుగా చూసే వ్యవస్థను కూడా ప్రభుత్వం పటిష్టం చేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఒక మంచి క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, పంచాయతీ రాజ్ శాఖా తరఫున పల్లె ప్రగతి, మన ఊరు–మన ప్రణాళిక, గ్రామ జ్యోతి అనే మూడు ప్రోగ్రామ్స్ తీసుకువచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ ప్రోగ్రామ్స్ గ్రామాల్లోని ప్రజల్లోకి బాగా తీసుకుపోవాలి, మీకు కావాల్సినంత సపోర్ట్ చేస్తామని సర్పంచ్‌లకు ప్రభుత్వం ఆదేశాలివ్వడం జరిగింది. దాంతో గ్రామ సర్పంచ్‌లందరూ ఒక్కో గ్రామం నుండి పది, పదిహేను కోట్ల పనులకు ప్లాన్ చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. గ్రామజ్యోతి పనులకు కూడా అలాగే పంపించారు. పల్లెప్రగతి పనులు పూర్తి చేయకపోతే చెక్‌పవర్ తీసివేస్తామని చెప్పడంతో, గ్రామాల్లోని పనులను గ్రామ సర్పంచ్‌లు వారి స్వంత నిధులు వెచ్చించి పనులు చేపిస్తున్నారు. కానీ, ప్రభుత్వం నుండి బిల్స్ విడుదల కాకపోవడంతో గ్రామ సర్పంచ్‌లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది సర్పంచ్‌లు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. చాలామంది సర్పంచ్‌లు రోడ్లమీదకు వచ్చి ధర్నాలు చేసిన సంఘటనలు కూడా మనం చూశాం. ఉదాహరణకు మాదగ్గర మధిర మండలంలోని సిద్ధినేనిగూడెం గ్రామ సర్పంచ్ పర్సనల్ అకౌంట్‌ను ఎస్‌బిఐ బ్యాంక్ సీజ్ చేసింది. ఎందుకంటే, గ్రామ పంచాయతీ నుండి రావాల్సిన ట్రాక్టర్ బిల్లు కట్టలేదు. కాబట్టి, నీ పర్సనల్ అకౌంట్‌ను సీజ్ చేస్తున్నామని చెప్పారన్నారు. దానిని ప్రభుత్వం వెరిఫై చేసి సర్పంచ్‌కి న్యాయం చేయాలని కోరుతున్నాను.

గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్స్ వారి వేతనాల గురించి చాలా ఇబ్బంది పడుతున్నారు. వారిని పర్మనెంట్ చేయాలని కోరుతున్నాను. అలాగే గతంలో ఉపాధి హామీ పథకం కింద పెద్దఎత్తున నిధులు తెచ్చుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకునే వారిమి. మొన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈజిఎస్‌కి బడ్జెట్‌ని చాలా కుదించారు. 2021లో రూ.1,11,000కోట్లు ఉన్నటువంటి ఈజిఎస్ బడ్జెట్‌ని ఇప్పుడు రూ.60,000కోట్లకు కుదించారు. దీనివల్ల మన రాష్ట్రానికి కూడా నష్టం జరుగుతోంది.

MR. SPEAKER:- Discussion on Demands for Grants is over. Now, I request the Ministers concerned to give reply one after another to the discussion on voting and on Demands for Grants.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, భట్టి గారు మాట్లాడిన దాంట్లో కొన్ని వాస్తవాలు ఉన్నాయి. అధ్యక్షా, భట్టిగారు మాట్లాడిన అంశాలను కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలు ఎప్పుడైనా పార్లమెంట్‌లో లేవనెత్తారా? అని తమరిద్వారా వారిని అడుగుతున్నాను. అధ్యక్షా వారి ప్రభుత్వం ఉన్నప్పుడే ఈజిఎస్ పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఇది చాలా మంచి పథకం. ఈ పథకాన్ని నీరు గార్చేందుకు ఎనిమిది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేస్తుందో వారికి కూడా తెలుసు. ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నానో, రాస్తారోకోనో చేశారా అధ్యక్షా వారు. లేబర్ కాంపొనెంట్ ఈజిఎస్ పథకం ప్రకారం నడవాలి, మెటీరియల్ కాంపొనెంట్ అంశం గ్రామాల్లోని తీర్మానం ప్రకారం మన ఇష్టానుసారం ఉంటుంది. ఆ మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ.1150కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి మన రాష్ట్ర ప్రభుత్వానికి రావాలి. ఈ నిధులను కేంద్రం తొమ్మిది మాసాల నుండి ఆపుతుంది,

నిధులు విడుదల చేయడం లేదు. ఈ మెటీరియల్ కాంపొనెంట్ కింద గ్రామాల్లో చేసిన వైకుంఠ ధామాలు గానీ, డంపింగ్ యార్డ్‌లు గానీ, సిసి రోడ్లు వేసిన పనుల కింద రూ.1150కోట్లు మనకు రావాల్సి ఉంది. కాళేశ్వరం నీరు రావడం వల్ల గ్రామాల్లో విపరీతంగా పంట పండింది. వచ్చిన వడ్లను రైతులు ఎక్కడ పోయాలో తెలియక రోడ్ల మీద పోయడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని రైతులకు ఇబ్బంది అవుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి దృష్టితో ఆలోచించి మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ.150కోట్లు ఖర్చు చేసి గ్రామాల్లో కళ్లాలను నిర్మించుకోవడానికి అనుమతినివ్వడం జరిగింది. ఆ కళ్లాలను ఎలా నిర్మిస్తారని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొరివి పెట్టింది. కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల్లో చాపలు ఎండపోసుకోవడానికి అనుమతినిచ్చింది కానీ, మన తెలంగాణ రాష్ట్రంలో కట్టిన కళ్లాలకు ఇవ్వాల్సిన రూ.150కోట్లు ఇవ్వడం లేదు. అయినప్పటికీ మన రాష్ట్రానికి రావాల్సిన రూ.1150కోట్లలో రూ.150కోట్లు ఆపుకొని మిగతా నిధులనైనా విడుదల చేయమని ఎన్నో ఉత్తరాలు వ్రాసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కనీసం మిగతా నిధులనైనా విడుదల చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం రేపు ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే పనిలో ఉన్నది.

అధ్యక్షా, గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి కార్మికుడికి గడ్డపారలు, తట్టలు ఇచ్చేది. కానీ, గత ఎనిమిది సంవత్సరాల నుండి ఉపాధి హామీ పథకంలో భాగంగా పని చేస్తున్న కూలీలకు గడ్డపార, తట్ట ఒక్కటి కూడా ఇవ్వడం లేదు. ఏదో రూపకంగా ఈ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇప్పటికే పశ్చిమ బెంగాల్‌లో ఎత్తివేయడం జరిగింది. మిగతా రాష్ట్రాల్లో కూడా ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం ప్లాన్ చేస్తుంది. ఎందుకు చెబుతున్నానంటే, ఈ ఉపాధి హామీ పథకం వారి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే తీసుకురావడం జరిగింది. కాబట్టి, అక్కడ ధర్నాలు, రాస్తారోకోలు చేయుకుండా ఇక్కడ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. అదేదో పార్లమెంట్‌లో మాట్లాడండి, ఉన్నరు కదా ఎంపిలు ఇద్దరో, ముగ్గురో. మా స్కీం పోతుంది, మా స్కీం పోతుందని లొల్లిపెట్టండి.

5.10 సా. **శ్రీ మల్లు భట్టివిక్రమార్క**:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం వారు ఇ.జి.ఎస్ నిధులను రూ.1,11,000/- ల నుంచి రూ.60,000/- లకు కుదించారు. ఇది దేశంలో ఉన్న పేద ప్రజల సమస్య. మా ఎం.పిలు ఢిల్లీలో కోట్లాడుతున్నారు. మీరు కూడా కొట్లాడండి. అవసరమైతే you take all the delegation to the Government of India. అన్ని పార్టీల వారిని, స్టేక్ హోల్డర్లను తీసుకుని పొండి. మీరు అధికారంలో ఉన్నారు ఫైట్ చేయండి., మేము కూడా చేస్తాం, మీరు కూడా చేయండి.

MR. SPEAKER:- Bhatti garu, I am sorry, I am closing the discussion. I am very sorry.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్ నేను కంక్లూడ్ చేస్తున్నాను. యానిమల్ హజ్బెండ్రీ, ఫిషరీస్‌కి సంబంధించి రెండు సజెషన్లు. గతంలో చేపలు పట్టుకునేవారికి టూవీలర్లు ఇచ్చేవారు. కొంచెం ఆ వాహనాల సంఖ్యను పెంచి, ఎక్కువ మొత్తంలో ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అలాగే చేపలు పట్టడానికి ఇచ్చే వలల సంఖ్య కూడా పెంచండి. గతంలో గ్రామాలలో ఉన్న ఆర్.ఎం.పి డాక్టర్లకి శిక్షణను ఇప్పించి వారికి సర్టిఫికెట్లు ఇచ్చేవాళ్లం. మీరు కూడా దీనిపై ఆలోచన చేసి సర్టిఫికెట్లతోపాటూ, అవసరమైతే ఐడెంటిటీ కార్డులను కూడా ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే గవర్నరుగారికి సంబంధించి - కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ మన సభనుంచి పాస్‌చేసుకున్న చాలా బిల్లులు గవర్నరుగారి దగ్గర పెండింగులో ఉన్నాయని తెలుస్తుంది. ఉదాహరణకి యూనివర్సిటీలకు సంబంధించిన బిల్లు గెజిట్ కాలేదు. ప్రైవేటు యూనివర్సిటీల్లో మాత్రం స్టూడెంట్లను రిక్రూట్ చేసుకుంటున్నారు. ఆ బిల్లును వారు యాక్సెప్టు చేస్తారో లేదో తెలియదు. అందులో ఏదైనా సమస్య వస్తే ఈ

విద్యార్థుల పరిస్థితి ఏంటో ఒక్కసారి ఆలోచన చేసి దానిపైన సమాధానం చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. దాదాపు ఎనిమిది బిల్లులు ఆగిపోయాయి. వాటికి సంబంధించి హరీష్‌రావుగారు మాట్లాడేటప్పుడు చెప్పవలసిందిగా కోరుతున్నాను. నేను ముగించే వరకు వారు ఆగేట్లు లేరు. నేను మాట్లాడింది తక్కువ, మంత్రులు మాట్లాడేది ఎక్కువ. మా ట్రాన్స్‌పోర్టు మంత్రిగారు కూడా సంబంధం లేకపోయినా లేచి.. మేము కాదనట్లేదు సార్. మధిర ఆసుపత్రి మా వారసత్వమే, మీరు కూడా మా వారసత్వమే ఏమీ ఇబ్బంది లేదు, హరీష్‌రావు గారికి మేము చెప్తున్నాము. దయచేసి నేను చెప్పేవన్నీ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యానే చెప్పాను. వీటన్నిటికీ మీరు స్పష్టంగా సమాధానం ఇస్తారని నేను ఆశిస్తున్నాను.

MR. SPEAKER:- Discussion on Demands for Grants is over. I request the Ministers concerned to give reply one after the other to the discussion on Voting of Demands for Grants. I request the Minister for Finance, on behalf of the Hon'ble Chief Minister, to give reply to the Demands for Grants pertaining to Irrigation and Command Area Development; Governor and Council of Ministers; General Administration and Election; Medical and Health; Fiscal Administration, Planning, Surveys and Statistics.

శ్రీ టి.హరీష్‌రావు (సిద్ధిపేట):- ధన్యవాదాలు అధ్యక్షా. చాలా విషయాలు ఉన్నాయి. నేను ఎక్కువ సమయం తీసుకోను. చాలా మంది మంత్రులు కూడా రిప్లై ఇవ్వాల్సిన అవసరముంది కనుక సభ్యులడిగినటువంటి ప్రశ్నలకు క్లుప్తంగా చెప్పి, క్లారిఫై చేసే ప్రయత్నం చేస్తాను.

ఈరోజు సాగునీటి రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి మన కళ్ళ ముందు స్పష్టంగా కనిపెడుతున్నా కూడా ఇంకా మనం దాని గురించి మాట్లాడుకోవడమంటే కోడిగుడ్డుమీద ఈకలు పీకడమే. ఈరోజు రాష్ట్రంలో ఎంత పంట పండుతున్నది. పండిన పంట .. నిన్ననే వ్యవసాయ శాఖ మంత్రిగారు చెప్పారు, నేను కూడా చెప్పాను. పండిన పంట జోకడానికి రాష్ట్రంలో హమాలీలు చాలడంలేదు. గోడౌన్లు సరిపోవడం లేదు. భూమికి బరువయ్యేంత పంట పండుతున్నదంటే సాగునీటి రంగంలో గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో సాధించిన విప్లవాత్మక మైనటువంటి విజయాల వల్లనే అది సాధ్యమైంది.

ఒకటి కాదు రెండు కాదు మిషన్‌కాకతీయ కార్యక్రమం క్రింద చెరువులు బాగుచేసి 20 లక్షల ఎకరాలు స్టెబిలైజ్ చేశారు. వందలాది చెక్‌డ్యాంల నిర్మాణంతో లక్షలాది ఎకరాల పంట సాగులోకి వచ్చింది. పెండింగు ప్రాజెక్టులు పూర్తిచేయడం ద్వారా ఈరోజు లక్షలాది ఎకరాల పంట సాగులోకి వచ్చింది. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పూర్తిచేయడం ద్వారా లక్షలాది ఎకరాలు స్టెబిలైజ్ అయిపోయి ఎన్నడూ చుక్క నీరు కూడా రాని ప్రాంతాలకు సాగునీరు వెళ్ళి అద్భుతమైనటువంటి పంటలు ఈరోజు పండుతున్నాయి. ఈ రాష్ట్రంలో ఏ మూలకు పోయినా ఏ రైతునడిగినా ఈరోజు టి.ఆర్.ఎస్ పార్టీ సాధించిన విజయాల గురించి చెబుతారు.

భూగర్భ జలాలు రోజురోజుకూ పెరుగుతూ ఈనాడు ఈ రాష్ట్రంలో ఆరుమీటర్లు ఎత్తు భూగర్భ జలాలు పెరిగాయి. అంటే ఈ ప్రభుత్వం సాగునీటి రంగంలో తీసుకున్న చర్యల వల్ల అని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో గోదావరి నదిలోని ప్రతినీటి చుక్కనూ వినియోగించుకునే ప్రయత్నం చేసి, మనకు కేటాయించిన 967 టిఎంసిల నీళ్ళను సంపూర్ణంగా వినియోగించుకునే ప్రయత్నం రాష్ట్రప్రభుత్వం చేస్తున్నది.

కృష్ణానది విషయంలో మనం పోరాటం చేస్తూనే ఉన్నాం. కృష్ణా నదిలో నీటివాటా పంపిణీ జరగాలి అని గట్టిగా మనం ఒకవైపు ప్రయత్నం చేస్తూనే వున్నాం అధ్యక్షా. ఆ విషయం కూడా నేను చెపుతాను. గౌరవనీయులు భట్టిగారు కూడా ఆ విషయంలో వారి కన్సర్న్ వివరించారు కనుక I will definitely explain in detail. ఈ కృష్ణా నదిలోని ప్రతి

నీటి చుక్కనూ కాపాడుకోడానికి ప్రభుత్వం ఏ రకమైన ప్రయత్నాలు చేస్తుందో, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ఈ రాష్ట్రం పట్ల ఏ రకంగా ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందో కూడా చెప్పవలసిన బాధ్యత మామీద ఉంది.

ఈరోజు రాష్ట్రంలో మన ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 17 లక్షల 23 వేల ఎకరాలకు కొత్త ఆయకట్టు వేసి 30 లక్షల ఎకరాలు స్టెబిలైజ్ చేయడం జరిగింది. 10 ఏళ్ళ కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో ఆనాడు జలయజ్ఞం అని చాలా ఘనంగా చెప్పుకున్నారు. కానీ జలయజ్ఞంలో వచ్చినటువంటి కొత్త ఆయుకట్ట ఎంత అంటే 5 లక్షల 71వేల ఎకరాలు. 10 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో 5 లక్షల 71వేల ఎకరాలకు సాగునీరు అందిస్తే మా 9 ఏళ్ళ అధికారంలో 17 లక్షల 23వేల ఎకరాలకు కొత్త ఆయకట్టు వేసి సాగునీరు అందించాం. ఆయకట్టు స్థిరీకరణ- కాంగ్రెస్ ప్రభుత్వ పదేళ్ళ పాలనలో 93 వేల ఎకరాలు ఆయకట్టును స్థిరీకరిస్తే ఈరోజు 30 లక్షల 56 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. ఇది మా ప్రభుత్వం సాధించినటువంటి విజయం. భట్టిగారు వాస్తవాలను గమనించాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ అధికారంలోకి వచ్చాక ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేశాం. తుమ్మిళ్ళ ఎత్తిపోతల పథకం 11 నెలల రికార్డు సమయంలో పూర్తిచేశాం. భక్తరామదాసు ఎత్తిపోతల పథకం 10 నెలల రికార్డు సమయంలో పూర్తి చేశాం. మిడ్‌మానేరు జలాశయం, శ్రీరాం సాగర్ రెండవ దశ, అదేవిధంగా గోదావరి నదిమీద లక్ష్మీ బ్యారేజ్, సరస్వతీ బ్యారేజ్, పార్వతీ బ్యారేజ్‌లను పూర్తిచేశాం. ఎస్.ఆర్.ఎస్.పి పునరుజ్జీవన పథకం పూర్తి చేశాం. సింగూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిచేశాం. కిన్నెరసాని కాలువలను పూర్తి చేశాం. గొల్లవాగు, మత్తాటివాగు, పాలెంవాగు, ర్యాలీవాగు, గడ్డెన్న సుద్ధవాగు ప్రాజెక్టు, చౌటుపల్లి హనుమంత్‌రెడ్డి ప్రాజెక్టు, గూడెం ఎత్తిపోతల పథకం, బేతుపల్లి వరదకాలువ ఖమ్మం జిల్లాలోని ఎన్.టి.ఆర్ కెనాల్, అదేవిధంగా గట్టుపాడిచిన వాగు, దేవాదుల ప్రాజెక్టు క్రింద సమ్మక్క, సారక్క బ్యారేజి పూర్తి చేశాం. ఇలాంటి పెండింగు ప్రాజెక్టులన్నీ పూర్తి చేశాం. అదేవిధంగా కొన్ని కొత్తగా స్టార్ట్ చేసిన ప్రాజెక్టులని కూడా పూర్తి చేయడం వల్లనే ఈయొక్క ఫలితాలు వచ్చాయనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి.

గౌరవనీయులు భట్టిగారు ఎంతసేపూ కాళేశ్వరం ప్రాజెక్టు మీద బురదజల్లాలి, కాళేశ్వరం ద్వారా ఈ ప్రభుత్వానికి మంచిపేరు వచ్చింది, దానిమీద ఏ రకంగానైనా కొంత బురదజల్లడం ద్వారా ఈ ప్రభుత్వానికి వచ్చిన మంచిపేరును కొంత చెడగొట్టాలని ప్రయత్నం చేస్తుంటారు. వాస్తవానికి కాళేశ్వరం ప్రారంభించినపుడు కూడా అధ్యక్షా, చాలా మంది చాలా రకాలుగా మాట్లాడే ప్రయత్నం చేశారు. మేము బ్రతికుండంగా చూస్తామా అన్నారు. ఇది ఒక రియల్‌ఎస్టేట్ వ్యాపారం అన్నారు. ఇంత ఎత్తుకు అసలు నీళ్ళు వస్తాయా అన్నారు. 100 మీటర్ల ఎత్తు ఉండే గోదావరి 618 మీటర్ల కొండపోచమ్మ సాగర్‌మీదకు అంటే more than half a kilometer నీళ్ళు ఎత్తిపోసి ఈ 10 స్టేజెస్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు... అసలు ఇది సాధ్యమా అన్నారు. ఈ ప్రపంచంలోనే ఎక్కడా లేనిది తెలంగాణలో ఎట్లా జరుగుతదని ఎన్నోరకాలుగా అనుమానాలు సృష్టించే ప్రయత్నాలు చేశారు. కానీ రికార్డు సమయంలో మూడున్నర సంవత్సరాలలోనే దానిని పూర్తి చేసి సాగునీటి అవసరాలు, త్రాగునీటి అవసరాలు, ఇండస్ట్రియల్ రిక్వైర్‌మెంటు కూడా వందకు వంద శాతం ఈరోజు అందిస్తూ, గొప్ప విజయాన్ని సాధించిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు. వారో ప్రయత్నం చేస్తారు, ఆ 38,000 కోట్ల రూపాయలే అనుకున్నాం, ఇది ఇంతెందుకు పెరిగింది. అవన్నీ మాట్లాడితే మరి మీ కథ కూడా చెప్పాలి. గతంలో చెప్పాను, I don't want to repeat. అసలు కాళేశ్వరం ప్రాజెక్టును మీరప్పుడు డా. బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు విడుదల చేసిన ఫస్టు జి.ఓలో 16,000 కోట్ల రూపాయలిస్తూ ఆ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపారు. పనులు ప్రారంభం కాకుండానే 16,000 కోట్ల రూపాయలను

38,000 కోట్ల రూపాయలు చేశారు without starting the work. మొదటి జి.ఓ నుంచి రెండవ జి.ఓకు టెండర్లు పిలిచే సమయానికి 16,000 కోట్ల రూపాయల ప్రాజెక్టును 38,000 కోట్లు చేసిన ఘనత మీది. డబుల్ చేశారు. 38,000 కోట్ల రూపాయలు చేయడమే కాదు మీరు అధికారం నుంచి దిగిపోయేనాటికి సెంట్రల్‌వాటర్ కమిషన్‌కు డి.పి.ఆర్ పంపించేటప్పుడు ఆ రూ.38,000 కోట్లను రూ.48,000 కోట్లు చేసి పారేశారు

5.20 సా. అధ్యక్షా, కావాలంటే సిడబ్ల్యుసి నివేదిక వారికి పంపిస్తాను. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రూ.48 వేల కోట్ల ప్రాజెక్టు కాస్ట్ పెరిగిందని నివేదిక పంపారు. ఆ పంపిన 48 వేల కోట్లలో కూడా భూ సేకరణకు ఎకరానికి లక్షా ఇరవై ఐదువేలు పెట్టారు మీరు. సబ్‌స్టేషన్ల నిర్మాణానికి డబ్బులు పెట్టలేదు. ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్‌కి డబ్బులు పెట్టలేదు. ఇవన్నీ పెట్టడం ఒక ఎత్తయితే, ఆరోజు గోదావరి నదిమీద బ్యారేజీలు లేవు. ఆరోజు అక్కడ నీటి కేటాయింపుల్లేవు. మీరు ఎక్కడైతే ప్రాజెక్టు ప్రతిపాదించారో, నీళ్లు లేని చోట ప్రాజెక్టు పెట్టారు. నిజంగా అక్కడ కనుక ప్రాజెక్టు కడితే మొత్తం ప్రతి పైసా కూడా దుర్వినియోగం అయిపోతుండె. నేషనల్ వేస్ట్‌గా మారేది. కాని మేము తెలంగాణ బిడ్డలం కనుక, పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్నాం కనుక అప్పటికే పెట్టిన ఖర్చులుగాని, భవిష్యత్ తెలంగాణ అవసరాలు దృష్టిలో పెట్టుకుని తెలంగాణ సోయితోని రీ-ఇంజనీరింగ్ చేసుకుని మేడిగడ్డ బ్యారేజి, అన్నారం బ్యారేజి, సుందిళ్ల బ్యారేజి ఇలా మూడు బ్యారేజీలు కొత్తగా కట్టుకున్నాము. మూడు లిఫ్టులు కొత్తగా పెట్టుకున్నాము.

అదే కాకుండా 16 జలాశయాలు. ఇండియాలోనే అతిపెద్ద man made reservoir. మల్లన్న సాగర్ 50 టిఎంసిల రిజర్వాయర్, కొండపోచమ్మ 16 టిఎంసీలు, ఇట్లా రిజర్వాయర్లు కట్టాము. అదే విధంగా రంగనాయక్ సాగర్ కావచ్చు, పైన అనంతగిరి రిజర్వాయర్ కావచ్చు, ఇటు బస్వాపూర్ వైపు కావచ్చు ఇవ్వాళ ఇన్ని రిజర్వాయర్లు కట్టి, బ్రహ్మాండంగా నీళ్లను మనం స్టోర్ చేసుకునే ప్రయత్నం చేశాము. ఆనాడు మీరు తెలంగాణ ప్రజల్ని మభ్యపెట్టడానికి, తెలంగాణ ఉద్యమాన్ని దెబ్బతీయాలనే ఒక కుట్రతో రిజర్వాయర్లు లేకుండా, నీటి నిల్వ సామర్థ్యం లేకుండా నీళ్లు లేని చోట ఆనాడు మీరు ప్రాణహిత ప్రాజెక్టుని ప్రారంభించే ప్రయత్నం చేస్తే, తెలంగాణ తెచ్చుకున్నం కనుక, తెలంగాణ బిడ్డలం కనుక, ఉద్యమకారులం కనుక ఈ ప్రాజెక్టును భావితరాలకు ఉపయోగపడే విధంగా ఒక గొప్ప ఆస్తిగా మేము మలిచాము. మీరు డబ్బులు నిరుపయోగం చేసే ప్రయత్నం చేశారు. ప్రాజెక్టు పనులు ప్రారంభించకుండానే ఆరోజు మీరు డబ్బులన్నీ లాగేసుకున్నారు. సర్వే పేరు మీద కొన్ని డబ్బులిచ్చారు. మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరు మీద కొన్ని డబ్బులిచ్చారు. పనులు చేయకుండానే డబ్బులిచ్చింది మీరైతే, ప్రతి రూపాయినీ సద్వినియోగం చేస్తూ, బాధ్యతతో, రికార్డు సమయంలో పనులు పూర్తి చేసి, రాష్ట్ర ప్రజలకు తాగునీరు, సాగునీరు, పరిశ్రమలకు నీరిచ్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం.

కాళేశ్వరంలో మూడు బ్యారేజీలు, 16 రిజర్వాయర్లు, పది స్టేజిల ఎత్తిపోతల పథకం, అంతేకాకుండా 108 మెగా బాహుబలి పంపులు, 98 సర్జ్‌పూల్లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల కాలువలు, 400 కేవి సబ్ స్టేషన్లు, 220 కేవి సబ్‌స్టేషన్లు, వందలాది కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఇవన్నీ కలిపి మూడున్నర సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేసినాము అధ్యక్షా. ఈ ప్రాజెక్టు క్రింద ఒక లక్షా ముప్పై వేల ఐదువందల ఎకరాలకి కొత్త ఆయకట్టుని ఇప్పటికే ఇచ్చాము, 17 లక్షల ఎకరాల స్థిరీకరణ జరిగింది. మీ ఖమ్మం జిల్లాలోని పాలేరుకు కూడా ఇవ్వాళ కాళేశ్వరం నీళ్లు వచ్చి బ్రహ్మాండంగా పారుతా ఉన్నాయి. భూపాలపల్లిగాని, మహబూబాబాద్‌గాని, డోర్నకల్‌గాని, పరకాల గాని ఇవ్వాళ ఎక్కడెక్కడికి చివరికి ఎస్సారెస్పీకి నీళ్లు లేకపోతే రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీకి నీళ్లు తీసుకుపోయి, కాళేశ్వరం నీళ్లతో ఆర్మూరుకు, బాల్కొండకు, జగిత్యాలకు, మెట్‌పల్లికి కూడా

కాళేశ్వరం నీళ్లు తీసుకుపోయి అందిస్తున్నాము. నిర్మల్‌లోని సరస్వతి కెనాల్‌కు కూడా కాళేశ్వరం నీళ్లు అందుతున్నాయి. ఎన్ని నియోజక వర్గాలనుకుంటున్నారు మీరు?

ఈ రకంగా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో అనేక జిల్లాల్లో, more than 50 percent of Telangana ను ఇవ్వాళ సస్యశ్యామలం చేసినటువంటి ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది. ముఖ్యమంత్రిగారు ఆయన పట్టుబట్టి రోజూ నిద్రలో కూడా కాళేశ్వరం గురించి ఆలోచిస్తూ, ఉదయం లేచిన నుండి రాత్రి వరకు ప్రతి రోజూ కూడా పనులను పర్యవేక్షిస్తూ, ఒక రికార్డు సమయంలో ఈ ప్రాజెక్టుని పూర్తి చేసారంటే కేవలం తెలంగాణ ఉద్యమకారుడు కనుక, తెలంగాణ బిడ్డ కనుక, ఒక బాధ్యత కలిగిన నాయకుడు కనుక చేశారు అధ్యక్షా. మీకు చిన్న ఉదాహరణ చెబుతాను. దేశంలో ఇంత పెద్ద మల్టీ లెవల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టే లేదు. ప్రపంచంలోనే లేదు. అయితే దేశంలో కొన్ని ప్రాజెక్టుల గురించి చెప్పాలి.

గుజరాత్ రాష్ట్రంలో కట్టినటువంటి సర్దార్ సరోవర్ ప్రాజెక్టుకు 1961లో శంకుస్థాపన చేశారు. కాని ఎప్పుడు పూర్తయిందంటే 2017. 56 సంవత్సరాలు కట్టారు. Fifty six years. 1961లో కొబ్బరికాయ కొట్టారు. 1980లో పనులు ప్రారంభించారు. 2017లో ప్రారంభించారు. అంటే ఎన్ని సంవత్సరాలు పట్టిందండి? 56 సంవత్సరాలు పట్టింది.

అదే విధంగా మధ్యప్రదేశ్‌లో నిర్మించిన ఇందిరా సాగర్ ప్రాజెక్టు. 1984లో శంకుస్థాపన చేస్తే 2005లో ప్రారంభించారు. 21 సంవత్సరాలు కట్టారు ఇందిరాసాగర్‌ని. ప్రభుత్వాలు మారినయి. దశాబ్దాలు పట్టింది. కాని మేము మూడున్నర, నాలుగు సంవత్సరాలలో దాన్ని పూర్తి చేసి, ప్రజలకు ప్రగతి ఫలాలను అందించిన ప్రభుత్వం ఇవ్వాళ బిఆర్‌ఎస్ ప్రభుత్వం.

ఈ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 817 చెరువులు నింపాం, 66 చెక్‌డ్యాంలు నింపాం, ఈ చెక్ డ్యాంల క్రింద, చెరువుల క్రింద వాగుల్లో, వంకల్లో నీళ్లివ్వడం ద్వారా ఎంతో స్టెబిలైజేషన్ జరిగింది. కొత్త ఆయకట్టు కూడా వచ్చినటువంటి పరిస్థితి ఉంది. ఎన్ని నీళ్లు మీరు ఇప్పటిదాకా లిఫ్ట్ చేశారని మొన్ననే సభ్యులు అడిగితే వారికి చాలా స్పష్టంగా చెప్పినా అధ్యక్షా.

ఈ ప్రాజెక్టు ద్వారా ఎల్లంపల్లి నుండి మిడ్‌మానేరు వరకు 140.91 టిఎంసీలు లిఫ్ట్ చేయడం జరిగింది. దాని ద్వారా లక్షలాది ఎకరాల్లో పంటలు కాపాడగలిగినాము. మేడిగడ్డ నుండి ఎల్లంపల్లి వరకు 122 టిఎంసీలు, ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరు వరకు 140 టిఎంసీలు. అదే విధంగా గోదావరి నదిపైన ఐదు బ్యారేజీలు కట్టినం. అసలు మీరు ఒక్క ఎల్లంపల్లికి బ్యారేజి కట్టడానికి పదేళ్లు పట్టినా, మీ హయాంలో పూర్తి కాలేదు. కాని మేము ఐదు బ్యారేజీలు కట్టాము. ఎల్లంపల్లి పూర్తి చేయడంతో పాటు సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ, సమ్మక్క సాగర్ ఐదు బ్యారేజీలు గోదావరి నది మీద పూర్తి చేయడం వలన 170 కిలోమీటర్లు ఇవ్వాళ గోదావరి నదిని జీవనదిగా మార్చినాము. మండుటెండలో వెళ్లి చూసినా, గోదావరి జీవనదిలా ఉంటుంది. ఇదిగో ఇది తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయం. పోయి చూడండి. ఎండాకాలం పోయి చూస్తే 170 కిలోమీటర్లు ఎటు చూసినా ఒక సముద్రం వలే గోదావరి నది నిండు గర్భిణిలాగ, నిండు కుండలాగా కనబడుతుంది. అది బిఆర్‌ఎస్ ప్రభుత్వం, మా నాయకుడు కేసీఆర్ సాధించిన విజయం అని మనవి చేస్తున్నాను.

మూడున్నర ఏళ్లలో ఒక ప్రాజెక్టుకు కేంద్రం నుండి 16 అనుమతులు తేవడం, ఫారెస్ట్ క్లియరెన్సు తేవడం, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్సు తేవడం, డిజైన్స్ చేయడం, ప్రాజెక్టు ఎగ్జిక్యూట్ చేయడం అంటే ఇది దేశ చరిత్రలో ఒక రికార్డు అనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తా ఉన్నాను. ప్రాజెక్టుకి రూపకల్పన చేయడం, అనుమతులు సాధించడం, డిజైన్స్ అప్రూవ్ చేసుకోవడం, ప్రాజెక్టుని ఎగ్జిక్యూట్ చేయడం.. ఇదంతా మూడున్నర ఏళ్ల కాలంలో జరగడం అనేది ఇది ఈ

దేశ చరిత్రలో ఒక రికార్డు అని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా, భట్టిగారు పెండింగ్ ప్రాజెక్టులను మేము పట్టించుకోలేదు అంటూ మళ్లీ ఒకసారి మా మీద బురద చల్లే ప్రయత్నం చేశారు. నేను వారికి మళ్లీ కూడా చెబుతున్నాను. పాలమూరు జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా మేము పట్టించుకోనిదే ఇవ్వాళ ఐదు లక్షల అరవై తొమ్మిది వేల ఎకరాలకు పారుతుందా? మీరు ఇందాక మళ్లీ బుల్డోజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అంతా మేము కట్టేశాము, మీరొచ్చి బటనొత్తారని చెప్పారు. మరి బటనొత్తేది ఉంటే, మేము ఎందుకు రూ.3,663 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సివచ్చింది? అంత డబ్బు ఖర్చు పెట్టి, చిత్తశుద్ధితో, మా నిరంజనన్న, నేను కల్వకుర్తి పంప్‌హౌస్ దగ్గర రాత్రిపూట నిద్రపోయి, ఇంజనీర్ల వెంటబడి పని చేయించాము. మేము గెస్ట్‌హౌస్‌ల్లో పడుకోలే. పంప్‌హౌస్‌లో, నేలమీద పడుకొని, పనిచేయించిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం అధ్యక్షా. మేమందరం కూడా ఆ రోజుల్లో పంప్‌హౌస్‌ల దగ్గర పడుకొని, రాత్రింబవళ్లు వెంటబడి పనులు చేసినం కనుకనే ఇవ్వాళ పాలమూరు జిల్లా సస్యశ్యామలంగా మారతా ఉంది. పదేళ్ల బాబుగారి పాలన, పదేళ్ల కాంగ్రెస్ పాలన అటు టిడిపి, కాంగ్రెస్ ఇరవై ఏళ్లు మీరు పాలించారు. పాలకులు ప్రజల పాలాలు తడపలేకపోయారు. కాని మేము మూడున్నర, నాలుగేళ్లలోనే పాలమూరు పచ్చబడ్డదంటే అది బిఆర్ఎస్ ప్రభుత్వం ఘనత, మా నాయకుడి ఘనత అని చెప్పి నేను మనవి చేసుకుంటున్నాను.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం. of course, కృష్ణానదికి పోయినప్పుడు అవి అన్నీ కలిపి వివరంగా చెబుతాను. రాయలసీమ గురించి ఇప్పుడే వారికి తెలియజేశాను. SLBC tunnel గురించి కూడా వారు అడిగారు. ఇప్పటికి 44 కిలోమీటర్లు దాదాపుగా పూర్తి కావచ్చింది. ఇంకా కావలసింది కొద్దిగా ఉంది. త్వరలోనే దాన్ని పూర్తి చేసే ప్రయత్నం చేస్తాము. మీ ప్రభుత్వం 2014 నాటికి ఆ రోజుకి 22 కిలోమీటర్లు చేస్తే, ఈరోజు అది 44 కిలోమీటర్లకు వచ్చింది. Total length is 44, completed is 34.6.

5.30 సా. అంటే ఇంకా తొమ్మిది కిలోమీటర్లు పూర్తి కావాల్సిన అవసరం ఉన్నది. అందులో మధ్యమధ్యలో కొన్ని అడ్డంకులు వచ్చినా, ముఖ్యమంత్రిగారు రివ్యూ చేసి ఆ ప్రాజెక్టుకు కావాల్సిన కొన్ని అనుమతులను కూడా ఇవ్వడం జరిగింది. ఎందుకంటే, 20,30 ఏండ్ల క్రింద ప్రాజెక్టు అయిపోనందున రేట్లు వర్కబుల్ అవడం లేదు. ఏజెన్సీ పనులను చేయలేకపోతున్నది. వాళ్లను తీసివేసి కొత్తవాళ్లకు ఇద్దామంటే అందులో మధ్యలో మిషన్ ఇరుక్కుపోయినందున, అవి బయటకు వెళ్లక ముందుకుపోని పరిస్థితి ఉన్నది. అయినా కూడా ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఏర్పాటు చేసి డీటేల్డ్‌గా స్టడీ చేసి గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయి కాబట్టి, విద్యుత్తు అవసరం లేకుండా నీళ్లు వస్తాయి కనుక దాని మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. ఇది అనుకున్నది అనుకున్నట్లుగా జరిగితే ఒక ఏడాది కాలంలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సభ్యులు ప్రాజెక్టుల నిర్వహణ గురించి మాట్లాడారు. ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్వహణ కోసం ప్రతిసారి అధికారులు ఇబ్బంది పడవద్దని ఒక కొత్త విధానాన్ని తీసుకువచ్చి, ఇఎన్‌సిలకు, చీఫ్ ఇంజనీర్లకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ, వారికి శాంక్షనింగ్ పవర్స్ సెక్రటేరియట్‌కు కూడా రాకుండా చీఫ్ ఇంజనీర్‌గారు, ఇఎన్‌సిగారే మంజూరు చేసే విధంగా వారికి అధికారాలను బదలాయిస్తూ రూ.600కోట్లు ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కేటాయిస్తున్నాము. అందుకే ఇన్ని వర్షాలు పడినా కూడా ఒక్క ప్రాజెక్టు కూడా దెబ్బతినకుండా ఉందంటే అది నిజంగా మన ఇంజనీర్ల గొప్పతనమని చెబుతున్నాము. ఇటీవల కడెం ప్రాజెక్టు చరిత్రలోనే అంతపెద్దఎత్తున వర్షాలు పడలేదు. అయినా కూడా అద్భుతంగా రాత్రింబవళ్లు ప్రాణాలకు తెగించి ఇంజనీర్లు

కష్టపడ్డారు. మన ప్రాజెక్టులను కాపాడి, ప్రాణనష్టం లేకుండా చూశారు. కష్టపడిన ఇంజనీర్లను, మన అధికారులందరిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

దేవాదుల గురించి గౌరవ సభ్యులు మాట్లాడే ప్రయత్నం చేశారు. అయ్యా, భట్టిగారూ, గతంలో మీరు అధికారంలో ఉండగా ఏ సంవత్సరం ఏ రోజూ కూడా 90రోజులు దేవాదుల ప్రాజెక్టుకు నీళ్లు తీసుకోలేకపోయాము. ఎందుకంటే గతంలో మీరు పెట్టిన ప్లేస్ కరెక్ట్‌కాదు. మీ ఆలోచన కరెక్ట్ కాదు. మీ హయాంలో నీటిపారుదల శాఖ మంత్రిగారు వరంగల్ జిల్లా నుంచి ఉన్నా 90రోజులు కూడా దేవాదుల నీళ్లు వాడుకొనలేకపోయాము. మా ప్రభుత్వం సమ్మక్క-సారక్క బ్యారేజీ కట్టిన తర్వాత 365 రోజులు వరంగల్ జిల్లాకు దేవాదుల నీళ్లు అందిస్తూనే ఉన్నాము. అప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చిట్టచివరి ప్రాంతమైన చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి, బచ్చన్నపేట, జనగాం, పాలకుర్తి ప్రాంతాలకు 365 రోజులు దేవాదుల నీళ్లు తెచ్చి అద్భుతంగా వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేస్తూ, రెండు పంటలకు నీళ్లు అందిస్తున్నామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. దిండి విషయం గురించి సభ్యులు మాట్లాడుతూ, మీరు ఎక్కడ నుంచి నీళ్లు ఇస్తారు, ఆ విషయాన్ని ఫైనల్ చేశారా లేదా అని అడిగారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్న వట్టెం రిజర్వాయర్ నుంచి దిండి ప్రాజెక్టుకు నీళ్లు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానికి అనుగుణంగా మేము నేడు సెంట్రల్ వాటర్ కమిషన్‌కు పాలమూరు ఎత్తిపోతల పథకం డిపిఆర్ సమర్పించాము. ఒకసారి అనుమతులు వస్తే ఆ పనులు ప్రారంభించడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. చిన్న కాళేశ్వరం గురించి గౌరవసభ్యులు శ్రీధర్‌బాబుగారు అడుగుతూ ఉంటారు. వారు కూడా చాలా కన్సర్న్ ఎక్స్‌ప్రెస్ చేస్తుంటారు. భట్టిగారు కూడా ఆ విషయం మాట్లాడారు. అయితే ఆ ప్రాజెక్టుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో టిఏసి క్లియరెన్స్ అంటే ఆ ప్రాజెక్టుకు అనుమతులు తేలేకపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత అటవి అనుమతులు, ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్, సిడబ్ల్యూసి క్లియరెన్స్, టిఏసి క్లియరెన్స్ అన్నీ అనుమతులను సాధించడం జరిగింది. తప్పకుండా దాని మీద డ్రైవ్ పెట్టి భూసేకరణ కొరకు కొంచెం శ్రీధర్‌బాబుగారు కూడా రైతులతో మాట్లాడి అక్కడ సహకరించాలి. ఎందుకంటే మాకు కోర్టు కేసులు విపరీతంగా పడుతున్నందున వారు తీసుకొచ్చిన 2013 భూసేకరణ చట్టం క్రిందనే ప్రభుత్వం భూసేకరణ చేయాలని నిర్ణయం తీసుకున్నది. వారు కొద్దిగా రైతులను మెప్పించి, ఒప్పించి సహకరించి భూసేకరణ కొరకు వారిని ఒప్పించగలిగితే వేగవంతంగా దానిని పూర్తి చేయడానికి మా ఇంజనీర్లు కృషిచేస్తారు. మేము కూడా దానికి అవసరమైన నిధులు తప్పకుండా కేటాయించే ప్రయత్నం చేస్తాము.

అదేవిధంగా ఐడిసి లిఫ్టు పని చేయడం లేదని ఒక స్వీపింగ్ రిమార్క్ భట్టిగారు చేశారు. అయితే ఐడిసి నేడు అద్భుతంగా పని చేస్తున్నది. ఇప్పటికి 418 లిఫ్టు చక్కగా ఈ రాష్ట్రంలో పని చేస్తున్నాయి. ఐడిసి 418 లిఫ్టు క్రింద 3,38,000 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో లిఫ్టు అన్నీ కలిపితే 600దాకా ఉంటాయి. అందులో 418 లిఫ్టు పూర్తిగా అద్భుతంగా పని చేస్తున్నాయి. మిగతా కొన్ని పాక్షికంగా పని చేస్తున్నాయి. మొత్తంగా 3,38,000 ఎకరాలకు ఐడిసి క్రింద సాగునీరు ఇస్తున్నాము. అవి కూడా చాలా లిఫ్టు వారు మాకు హ్యాండోవర్ చేసిననాడు మొత్తం లిఫ్టు శిథిలావస్థలో ఉంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటి బూజు, దుమ్ము దులిపి వాటికి నిధులు కేటాయించి అన్ని లిఫ్టులను మరమ్మత్తులు చేయించి వాటిని ఫంక్షనల్ చేయించాము కాబట్టే 3,38,000 ఎకరాలకు నీరు అందుతున్నది. భట్టి గారు ఇందాక ఒక విషయం మాట్లాడితే నేను కరెక్షన్ చేసే ప్రయత్నం చేశాను. ఒక ఉపద్రవంలాంటి ప్రకృతి వైపరీత్యం సంభవిస్తే దాన్ని రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేశారు. గోదావరి నది

చరిత్రలో అత్యధిక ఫ్లడ్స్ 1986వ సంవత్సరంలో వచ్చాయి. 1986వ సంవత్సరంలో వచ్చిన ఫ్లడ్స్ ప్రకారం 20లక్షల క్యూసెక్కుల వరద గోదావరి నదిలో వచ్చిందని ఆ నదిలో ఆ రోజు నమోదైన 20లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహించి చాలా నష్టం జరిగింది. అటు భద్రాచలంలో కానీ, ఇటు వరంగల్ జిల్లా ఏటూరు నాగారం ప్రాంతంలో కానీ, ఇటు ధర్మపురి, రామగుండం ప్రాంతంలో, మంచిర్యాల ప్రాంతంలో చాలా నష్టం జరిగింది. మొన్న వచ్చిన ఫ్లడ్స్ 29లక్షల క్యూసెక్కుల వచ్చింది. అంటే గోదావరి నది చరిత్రలో అత్యధిక ఫ్లడ్ 1986వ సంవత్సరంలో 20లక్షల క్యూసెక్కులు రికార్డ్ అయింది. అప్పటికి ఇప్పటికీ అంటే 9లక్షల క్యూసెక్కులు ఎక్కువగా వచ్చింది. ఇది never before in the history of Godavari. అంతేకాకుండా ఆ హైట్ చూస్తే 1.2మీటర్లు ఎక్కువ. 1986వ సంవత్సరంలో ఫ్లడ్స్ వచ్చిన కారణంగా107.5 మీటర్లు గోదావరి నది ప్రవహిస్తే, మొన్న వచ్చిన ఫ్లడ్స్ కారణంగా 108.20 మీటర్లు అంటే 1.2మీటర్లు ఫ్లడ్ యొక్క హైట్ ఎక్కువగా ఉన్నది. 9లక్షల క్యూసెక్కులు ఫ్లడ్ ఎక్కువ. ఇలాంటి ఒక ప్రకృతి వైపరిత్యం సంభవిస్తే దాన్ని వారు కాళేశ్వరం మునిగిపోయిందని, మొత్తంగా నీళ్లు రానేరావనే నానా రభస సృష్టించే ప్రయత్నం చేశారు. బయట ప్రజల్లో అనుమానాలు కలిగించే ప్రయత్నం చేశారు. అది మరచిపోవాలని లక్ష కోట్ల రూపాయలు వృధా అయ్యాయనే ప్రయత్నం చేశారు. అందులో ఉన్నవి ఎన్ని అంటే మూడు బ్యారేజీలు, 16 జలాశయాలు, 21 పంపుహౌస్‌లు, 91 కిలోమీటర్లు డెలివరి పైపులైన్లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, అందులో నదిఒడ్డున ఉండే రెండు పంపుహౌస్‌లలో ప్రకృతి వైపరిత్యం సంభవించి చరిత్రలో లేనంత 29లక్షల క్యూసెక్కుల వరద వచ్చి ఒక రెండు, మూడు గోడలు, రెండు, మూడు పంపులు మునిగిపోతే ప్రపంచమే మునిగిపోయిందని వారు ఆనందపడిపోయారు. ఇలాంటివి సంభవిస్తే రాష్ట్ర ప్రజలకు నష్టం జరిగిందని బాధపడాలి కానీ సంకలు గుద్దుకునే విధంగా ఈ రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రవర్తించాయి. కానీ ఆ రోజు ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో నేనే ప్రెస్ మీట్ పెట్టి చెప్పాము. యాసంగి పంట నాటికి దానిని పునరుద్ధరించి నీళ్లు పారిస్తాం, రైతుల పంటలు పండిస్తామన్నాము. ఆ మాట మీద నిలబడ్డాము. ఒక్క పైసా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టకుండా ఆ కాళేశ్వరంలో జరిగిన ప్రకృతి వైపరిత్యాన్ని ఆ రెండు పంపు హౌస్‌లలో ఏజెన్సీతో వారెంటీ పీరియడ్‌లో భాగంగా పనులు చేయించి నేడు అన్ని పంపులను నడిపించిన చరిత్ర మా ప్రభుత్వానిది. ఇది మా పార్టీ మార్గదర్శకత. కానీ ఈ తెలంగాణ బాగుపడవద్దు, ఈ తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు రావద్దు అనే ఒక దుష్టబుద్ధి వారికి ఉన్నది. రైతులు బాగుపడితే వారికి ఇష్టం ఉండదు. ఆ రకంగా ఈ రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీల వ్యవహార శైలి ఉండడం చాలా దురదృష్టకరం.

5.40 సా. భట్టి గారికి కృష్ణా నది విషయంలో చాలా కన్సర్న్ ఉంటుంది. వారు వినాలని నేను కోరుతున్నాను. రాష్ట్రం ఏర్పడ్డ తొలి నాళ్లలో.. ఇది చాలా ఇంపార్టెంట్ టాపిక్ వినండి భట్టి గారు. క్లారిఫికేషన్స్‌లో మళ్లీ మీకు మైక్ ఇస్తారు, రాసుకుని అడగండి. కృష్ణానది విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి కన్సర్న్ ఒకసారి అర్థం చేసుకోవాలి. బిజెపి ప్రభుత్వ వ్యవహార శైలిని కూడా ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు, సభ్యులకు కూడా మీ ద్వారా తెలియజేయాలని అనుకుంటున్నాను. కృష్ణానదిలో తెలంగాణ వాటా ఎంతో తేల్చండని మేము కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము. తెలంగాణ ఉద్యమ ట్యాగ్ లైనే నీళ్లు, నిధులు, నియామకాలు. ఆ నీళ్ల విషయంలో ముఖ్యమంత్రి గారికి ఎంత తపన ఉంటుందో సాక్ష్యాధారాలతో సహా నేను కొన్ని ఉదాహరణలు చెప్పే ప్రయత్నం చేస్తాను. 02 జూన్, 2014 నాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం దగ్గర కృష్ణా నది జలాల్లో మా వాటా తేల్చాలని ఈ రాష్ట్రం ఏర్పడిన 42 రోజుల్లో దీన్ని స్టడీ చేసి, అర్థం చేసుకొని అప్పీల్ తయారు చేయించి వారి అపాయింట్‌మెంట్ తీసుకొని స్వయంగా ముఖ్యమంత్రి గారు

14 జూలై, 2014 నాడు సెక్షన్-3 ISRWD Act క్రింద అప్పీల్ ఫైల్ చేయడం జరిగింది.

ఈ సెక్షన్-3 ISRWD Act ఏం చెబుతుందో ఒకసారి నేను చెప్పే ప్రయత్నం చేస్తాను. ఈ సెక్షన్‌లో చాలా స్పష్టంగా వారు చెప్పడం జరిగింది. అయితే ఈ సెక్షన్-3 క్రింద మనం ఫైల్ చేసి కేంద్ర ప్రభుత్వం దగ్గర వేశాం. వేస్తే అదే కేంద్రం ఏమి చేసిందంటే, మనం 2014, జూలైలో ఫైల్ చేసి వేస్తే 10 ఆగష్టు, 2015 వరకు దానిమీద ఏ నిర్ణయం కూడా తీసుకోలేదు. కాని చట్టం ఏమి చెబుతుంది అధ్యక్షా, ఏ రాష్ట్రమైన తమ రాష్ట్రం యొక్క హక్కుల గురించి, తమ వాటాల గురించి కేంద్ర ప్రభుత్వం ముందు ఏదైన ఫైల్ చేస్తే, దాన్ని కచ్చితంగా ఒక ఏడాదిలోగ మీరు పరిష్కరించాలి లేదా ఒక ట్రిబ్యునల్‌కు రెఫర్ చేసి పరిష్కారం చేయాలని చెబుతుంది. ఇది మన దేశంలో ఉన్న చట్టం. కాని దురదృష్టం ఏంది? 13 నెలలైనా కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించ లేదు, వారు నిర్ణయం తీసుకోలేదు, ట్రిబ్యునల్‌కు రెఫర్ చేయలేదు. ఊరుకున్నామా అధ్యక్షా, మేము వెంటనే సుప్రీం కోర్టులో ఫైల్ చేశాం. ఒక ఏడాది పాటు ఎదురు చూసి పదుల సంఖ్యలో వాళ్లను కలిసి, పదుల సంఖ్యలో ఉత్తరాలు రాసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చినా, కేంద్రం దాన్ని పరిష్కారం చేయడంలో విఫలమైతే 10 ఆగష్టు, 2015న సుప్రీం కోర్టు దగ్గరికి వెళ్లాం. సుప్రీం కోర్టులో సీనియర్ న్యాయవాదులను పెట్టి ఎంతో గట్టిగా మేము ప్రయత్నం చేశాం. అయితే కేంద్రం దాన్ని తేల్చలేక పోయింది. సుప్రీం కోర్టులో నిర్ణయం రాలేదు.

అపెక్స్ కౌన్సిల్ మీటింగ్స్ జరుగుతూ ఉంటాయి. మీకు తెలుసు అధ్యక్షా. కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఇద్దరు ముఖ్యమంత్రులు సభ్యులుగా అపెక్స్ కమిటీ సమావేశాలు జరుగుతాయి. ఢిల్లీలో రెండవ అపెక్స్ కమిటీ మీటింగ్ జరిగితే మన ముఖ్యమంత్రి గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు కూడా ఆ మీటింగ్‌కి వెళ్లారు. కేంద్ర జల వనరుల మంత్రి బైరన్‌సింగ్ షెకావత్ గారు ఆ మీటింగ్‌కి ఛైర్మన్‌గా ఉన్నారు. ఈ సెకండ్ అపెక్స్ కమిటీ మీటింగ్ 06.10.2020 నాడు జరిగింది. ఆ మీటింగ్‌లో జరిగిన మినిట్స్‌ని ఒకసారి నేను చదివి మీ ద్వారా వినిపించాలని అనుకుంటున్నాను. Concluding the meeting, the Hon'ble Minister of Jal Shakti summarised the decisions taken after the detailed deliberations.

మొత్తం మీటింగ్ యొక్క సారాంశాన్ని మంత్రి గారు వివరించారని చెబుతూ, for considering the request of Telangana for a tribunal under Section 3 of the ISRWD Act 1956, Telangana has to withdraw the case it has filed in the Hon'ble Supreme Court on the subject. After receiving such assurance, the Minister of Jal Shakti, Government of India will seek a legal opinion on whether a new Tribunal has to be appointed or new terms of reference can be issued to KWDT-II to hear the matter. The Hon'ble Chief Minister of Telangana agreed to withdraw the case in Supreme Court. ఇది ఎవరు చెప్పారు, ఎవరో చిన్న పిల్లలు చెప్పిందో, రాజకీయాల కోసం మాట్లాడిందో కాదు, It is highest Apex body. చెప్పింది స్వయంగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి. మీరు సుప్రీం కోర్టులో కేసు విత్‌డ్రా చేస్తే అయితే కొత్త ట్రిబ్యునలైనా ఫార్మ్ చేస్తాను, లేదూ ఇప్పుడున్న బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కైనా దీనిని రెఫర్ చేస్తావని స్వయంగా కేంద్ర మంత్రి గారు ఇద్దరు ముఖ్యమంత్రుల సమక్షంలో రాష్ట్రమరియు కేంద్ర జల వనరుల శాఖ అధికారుల మధ్య చెప్పిన మినిట్స్ ఇది. సరే, అంత పెద్ద మనిషి చెప్పినప్పుడు నమ్మాలి కదా అధ్యక్షా. నమ్మి, వారి మాటను గౌరవించి మనం కేసు విత్‌డ్రా చేసుకున్నాం. ఆ కేసు విత్‌డ్రా చేసుకొని తిరిగి మళ్లీ ఎప్పుడు ఫైల్ చేశామంటే, 06.10.2021నాడు సుప్రీం కోర్టులో విత్‌డ్రా చేసుకొని మళ్లీ ఇప్పుడున్న కేంద్ర మంత్రి గారి దగ్గర ఫైల్ వేశాం. ఇప్పటికీ వేసి ఎన్ని రోజులైందంటే 16 నెలలు అయింది. 12 నెలల్లోగా

చేయాలని చట్టం చెబుతుంది. ఆ చట్టం కూడా ఒకసారి చదివి వినిపిస్తాను. Inter State River Water Dispute Act,1956. I will read out Section 3 of this Act which says that "When any request under Section 3 is received from any State Government in respect of any water dispute and the Central Government is of opinion that the water dispute cannot be settled by negotiations, the Central Government shall within a period not exceeding one year from the date of receipt of such request by Notification and Official Gazette, constitute a Water Dispute Tribunal for the adjudication of the water dispute. అంటే ఒక సంవత్సరంలోగా రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కరించండి లేదా వెంటనే ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని చట్టం చెబుతుంది. మొదలు అప్పుడు ఉమా భారతి గారు కేంద్ర మంత్రిగా ఉంటే 14 నెలలు ఎదురు చూసినా వారు నిర్ణయం తీసుకోలేదు. సుప్రీం కోర్టుకి పోయాం. అపెక్స్ కమిటీ మీటింగ్‌కి పోతే ఇప్పుడున్న మంత్రి గారు నేను తప్పకుండా చేసి పెడతాను, నా మీద నమ్మకం ఉంచండి, నేను మీ బాధ తీరుస్తానంటే నమ్మి సుప్రీం కోర్టులో విత్‌డ్రా చేసి పిటిషన్ వేస్తే మళ్లీ 16 నెలలైనా నిర్ణయం తీసుకోకుండా కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం ఇవ్వాళ కృష్ణా నది జలాల్లో మన వాటా దక్కకుండా మనకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నది.

ఇవ్వాళ బిజెపి నాయకులలో రోజు ఒక కేంద్ర మంత్రి ఈ రాష్ట్రానికి వస్తున్నాడు. వచ్చి ఈ రాష్ట్రాన్ని ఉద్ధరించామని మాట్లాడుతున్నారు. మీరు చేసేదేముంది? మీరేమైన పైసలిచ్చేదేమైనా ఉందా? మా హక్కు, మా వాటా. కృష్ణానది జలాల్లో న్యాయబద్ధంగా, జాతీయ, అంతర్జాతీయ జల విధానానికి లోబడి మా వాటా తేల్చండి అంటే 9 ఏళ్లుగా కాలయాపన చేసిన ఈ బిజెపి నాయకులకు మాట్లాడే హక్కు ఎక్కడిది అధ్యక్షా? ఇంత ఇంపార్టెంట్ టాపిక్ మీద చర్చ జరుగుతుంటే ముగ్గురు ఎమ్మెల్యేలు ఉంటే ఒక్కరైనా ఈ సభలో ఉన్నారా అధ్యక్షా? సభ పట్ల వారికి ఉన్న గౌరవమేంది, ప్రజా సమస్యల పట్ల, ఈ రాష్ట్రం మీద వారికి ఏ పాటి ప్రేమ ఉందో అర్థమైతలేదా? ముగ్గురు సభ్యులుంటే ముగ్గురూ సభలో నుండి వెళ్లి పోయారు. ఈ బిజెపి నాయకులకు రాజకీయాలు ముఖ్యం తప్ప రాష్ట్ర ప్రయోజనాలు వీళ్లకు పట్టవు.

ఈ రాష్ట్రం నుంచి ఒక కేంద్ర మంత్రి ఉన్నారు, ఎంపిలు ఉన్నారు, ఎమ్మెల్యేలు ఉన్నారు కాని కృష్ణా జలాల వాటా తేల్చమని చెప్పి ఏ ఒక్కనాడైనా ఈ రాష్ట్రం తరఫున మాట్లాడారా? ఇంతకంటే దుర్మార్గమేమయుంటుంది. రెండుసార్లు నమ్మి చట్ట ప్రకారంగా మీ ముందు పిటిషన్ వేస్తే, సంవత్సరాలు గడచినా నిర్ణయం తీసుకోకుండా ఈ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నది ఇవ్వాళ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం. పాలమూరు, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ప్రజలకు ఇవ్వాళ తీవ్రమైన నష్టం జరుగుతుందంటే, ఈ ప్రాజెక్టు పనులు త్వరితగతిన జరగడం లేదంటే, కృష్ణా నది జలాలు ఆ ప్రాంతంలో పారుతలేవంటే దానికి కారణం ఇవ్వాళ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వమని గట్టిగా చెప్పక తప్పదు అధ్యక్షా. ఎందుకు తేల్చరని నేను అడుగుతున్నాను? మేము ఏమైనా ఎక్కువ అడుగుతున్నామా? మేము ఏమైనా చట్ట విరుద్ధంగా అడుగుతున్నామా? చట్టానికి లోబడి అడుగుతున్నాం, న్యాయబద్ధంగా అడుగుతున్నాం, మా నదీ జలాల పరివాహక ప్రాంతానికి అనుగుణంగా మా వాటా మాకు తేల్చండి అంటే తేల్చకుండా ఈరోజు కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం యొక్క తాత్సారం, మొండి వైఖరి వల్ల, ఒక పక్షపాత వైఖరి వల్ల ఈ రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరుగుతోంది. ఇవ్వాళ నీటి కేటాయింపులు జరిగి ఉంటే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి బ్రహ్మాండంగా ఈ పాటికి అనుమతులు వచ్చి ఉండేవి. కాని ఇవ్వాళ నీటి కేటాయింపులు జరగకపోవడం వల్ల మనకు ఈ

రకమైన ఇబ్బందులు వస్తున్నాయి. మేము దీనికి నేషనల్ ప్రాజెక్టులు ఇస్తాం, కట్టి చూపిస్తామని వాళ్లే మాట్లాడారు. ఈ రాష్ట్రానికి నేషనల్ ప్రాజెక్టులు విడిచిపెట్టండి, హక్కుగా ఇవ్వాల్సిన వాటా కూడా తేల్చకుండా ఈ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయాన్ని ఇవ్వాళ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తలపెడుతోంది.

5.50 సా. అధ్యక్షా,ఈ రోజు ఇంకోక విషయం చెప్పాలి. మనం ఒక ప్రయత్నం చేశాము. మనం బాగా ఆలోచించి పాలమూరుకు అనుమతులు సాధించాలని తపన ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి కనుక పాలమూరు సంపూర్ణంగా పచ్చబడాలనే ఒక పట్టుదలతో పనిచేసే ప్రభుత్వం కనుక మేము ఏమి పని చేశామంటే, మనకు ఇంకో రెండు మార్గాలు ఉండె. కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో ఉండే మైనర్ ఇరిగేషన్‌లో 45టిఎమ్‌సిలు సేవింగ్‌గా తీసుకుని ఇంకో 45టిఎమ్‌సిలు మనకు చట్టప్రకారంగా బచావత్ అవార్డులో ఉంది. బచావత్ గోదావరి నది అవార్డు ఇచ్చినప్పుడు ఏమి చెప్పారంటే పోలవరం ప్రాజెక్టు ద్వారా నిర్మాణం తలపెట్టి గోదావరి నీళ్లను కృష్ణానదికి సప్లిమెంట్ చేస్తే ఎగువ రాష్ట్రాలకు హక్కు వస్తుందని చెప్పారు. That also I will read out. ఇది బచావత్ ట్రిబ్యునల్ 1979-80లో పబ్లిష్ అయిన బచావత్ అవార్డు. ఇందులో ఏమి చెప్పారంటే, That a quantity of 80 TMC at 75% dependability of Godavari waters from Polavaram Project can be diverted into Krishna River above Vijayawada anicut displacing the discharges from Nagarjuna Sagar Project for Krishna Delta. Thus enabling the use of the said 80 TMC for projects of upstream of Nagarjuna Sagar. The States of Andhra Pradesh, Karnataka agreed the said quantity of 80 TMC shall be shared in proportion Andhra Pradesh 45 TMC, Karnataka and Maharastra together 35 TMC. ఆంధ్రప్రదేశ్ అంటే అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాము కనుక నాగార్జున సాగర్ పైభాగాన ఉన్న ఆంధ్రప్రదేశ్ అంటే ప్రస్తుత తెలంగాణ, మనకు 45టిఎమ్‌సిల హక్కు బచావత్ అవార్డు ప్రకారంగా మనకు ఉన్నది. ఈ 45టిఎమ్‌సిలు, మిషన్ కాకతీయ సేవింగ్స్ మరో 45టిఎమ్‌సిలు ఈ 90టిఎమ్‌సిలతో పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులివ్వండని సెంట్రల్ వాటర్ కమిషన్ ముందు మనం డిపిఆర్ సబ్మిట్ చేశాము. కానీ, దురదృష్టమేమంటే అదే కేంద్ర ప్రభుత్వం ఇదే బచావత్ అవార్డు మీద..... ఇదే బచావత్ అవార్డులో కర్ణాటకకు, మహారాష్ట్రకు కొంత వాటా ఉంది. అదే కర్ణాటకకు ఉన్న 21టిఎమ్‌సిలు అప్పర్ భద్రా ప్రాజెక్టు, మనం పోలవరం ప్రాజెక్టు కట్టడం వల్ల కృష్ణా నదీ జలాలలో కర్ణాటకకు ఏ హక్కు అయితే వచ్చిందో ఆ నీళ్లను చూపించి కర్ణాటక ప్రభుత్వం సిడబ్ల్యుసి దగ్గర ప్రతిపాదన పెడితే దానికి అప్పర్ భద్రాకు అనుమతి ఇచ్చారు మన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు మాత్రం ఇప్పటికీ తేల్చకుండా కొర్రీల మీద కొర్రీలు వేసి ఇబ్బంది పెడుతున్నారు. ఇదెక్కడి న్యాయం. అంటే బిజేపీ ప్రభుత్వం ఉంది కనుక కర్ణాటకకు పోలవరం సేవింగ్స్ పోలవరంలో వాటర్ డైవర్ట్ అయింది కనుక ఆ బచావత్ అవార్డుకు అనుగుణంగా కర్ణాటకకు అనుమతులు ఇచ్చారు. తెలంగాణలోని పాలమూరు ప్రాజెక్టుకు 45టిఎమ్‌సిలు మైనర్ ఇరిగేషన్ సేవింగ్స్ 45టిఎమ్‌సిలు బచావత్ అవార్డు ప్రకారంగా మాకు వచ్చిన హక్కును ఉపయోగించి మాకు హైడ్రాలజీ క్లియరెన్స్ ఇవ్వండి, మా ప్రాజెక్టుకు అనుమతులివ్వండంటే ఇప్పటికీ తేల్చకుండా ఇబ్బందిపెడుతున్నారు. అంటే కృష్ణానదీ జలాల వాటా తేల్చరు. పోనీ మేము ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వస్తే దాని విషయంలో తేల్చకుండా కేంద్రప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నది. అయినా రాష్ట్రప్రభుత్వం పట్టువదలకుండా, మా ప్రయత్నాన్ని నిరంతరం కొనసాగిస్తూనే ఉంటుంది. అవసరమైతే తిరిగి సుప్రీమ్‌కోర్టుకు వెళ్లడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎందుకంటే we are waiting. ఒక బాధ్యతాయుతమైన మంత్రిగారు ఒక ప్రభుత్వం చెప్పిందని 16నెలల నుంచి ఓపిగ్గా ఎదురుచూశాము. ముఖ్యమంత్రిగారు

స్వయంగా ప్రధానమంత్రిగారి ఇంటికి వెళ్లారు. కేంద్రమంత్రి షెకావత్‌గారి ఇంటికి బేషజాలు లేకుండా ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవాలి, ప్రతి నీటి చుక్క రేపటి భవిష్యత్తు తరాలకు చాలా అవసరమని స్వయంగా ముఖ్యమంత్రిగారు కేంద్రమంత్రి ఇంటికి, కార్యాలయానికి వెళ్లి కలిశారు. మా అధికారులు ఇఎన్‌సిగారు, సెక్రటరీగారు ఢిల్లీలో రోజుల తరబడి, నెలలు తరబడి సిడబ్ల్యుసి ఆఫీసు చుట్టూ జలశక్తి ఆఫీసు చుట్టూ తిరుగుతూ మేము నిరంతరం ప్రయత్నం చేస్తూ ఉన్నాము. పదుల సంఖ్యలో ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వానికి ఉత్తరాలు రాసి మా వాటా కృష్ణానదిలో తేల్చండని కేంద్రప్రభుత్వం వెంట పడుతూనే ఉన్నాము. అయినా కేంద్రప్రభుత్వం మొండిగా ఈ రకమైన ప్రయత్నం చేస్తున్నది. ఈ రాష్ట్రం మీద కక్ష కట్టినట్లుగా ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రం వచ్చిన తొలినాళ్లలోనే మన మండలాలను తీసుకెళ్లి పక్క రాష్ట్రంలో కలిపారు. లోయర్ సీలేరు ప్రాజెక్టును లాక్కొని పోయారు. కృష్ణా నది వాటా తేల్చకుండా చేస్తున్నారు. కేంద్రంలో ఉండే బిజేపి ప్రభుత్వం అడుగడుగునా ఈ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నట్లు మనకు స్పష్టంగా కనపడుతున్నది. అయినా పాలమూరు ప్రాజెక్టులో మంచి పురోగతి సాధించాము. ట్రిబ్యునల్‌లో స్టే మీద కూడా గట్టిగా న్యాయవాదులను పెట్టి ప్రయత్నం చేస్తున్నాము. డ్రింకింగ్ వాటర్ కాంపొనెంట్ కూడా ఉంది కనుక ఆ స్టే ఎత్తివేయాలని ఒత్తిడి పెట్టి సీనియర్ న్యాయవాదులతో ఫైట్ చేస్తున్నాము. సిడబ్ల్యుసిలో అనుమతుల కోసం ప్రయత్నం చేస్తున్నాము. పర్యావరణ అనుమతుల కోసం ప్రయత్నం చేస్తున్నాము. పాలమూరు ప్రాజెక్టును చూస్తే అంజనగిరి రిజర్వాయర్ 94శాతం పని పూర్తయింది. ఏదుల రిజర్వాయర్ 95శాతం పని పూర్తయింది. వట్టెం రిజర్వాయర్ 91శాతం పని పూర్తయింది. కరివేన రిజర్వాయర్ 87శాతం పని పూర్తయింది. ఉద్దండాపూర్ రిజర్వాయర్ 55శాతం పని పూర్తయింది. కెనాల్స్ చూస్తే, నార్లాపూర్ టు ఏదుల 84శాతం పని పూర్తయింది. ఏదుల టు వట్టెం 99శాతం పని పూర్తయింది. వట్టెం టు కరివెన 96శాతం పని పూర్తయింది. అంటే ఎంత ప్రోగ్రెస్ ఈ రాష్ట్ర ప్రభుత్వం సాధించిందో ఒకసారి అర్థం చేసుకోండి. టన్నెల్స్ చూస్తే, నార్లాపూర్ టు ఏదుల టన్నెల్ excavation 13కిలోమీటర్లు పూర్తయింది. ఏదుల టు వట్టెం తొమ్మిదిన్నర కిలోమీటర్లు టన్నెల్ excavation పూర్తయింది. నార్లాపూర్ ఏదుల రెండు పంప్‌హౌస్‌లకు అనుమతి వస్తే రెండు మూడు నెలల్లో పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఉద్దండాపూర్ పంప్‌హౌస్‌కు కూడా అనుమతి వస్తే రెండు మూడు మాసాలల్లో దాన్ని కూడా పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఇది దేనిని సూచిస్తుంది. ఒకవేళ ట్రిబ్యునల్ స్టే ఇచ్చి ఉండకపోతే ఇప్పటికే పాలమూరులో నీళ్లు పోసే పరిస్థితి ఉండేది. దురదృష్టమేమంటే కొన్ని ప్రతీకశక్తులు, కొన్ని దుష్టశక్తులు ఈ రాష్ట్ర ప్రగతిని ఓర్చుకోలేక అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ముఖ్యమంత్రిగారి సంకల్పబలం ముందు, ఆయన చిత్తశుద్ధి ముందు ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా ఎవ్వరూ ఆపలేరు, కాళేశ్వరం ప్రాజెక్టు మీద 300 కేసులు వేసినా ముఖ్యమంత్రిగారి పట్టుదల మా సిన్సియారిటీ ముందు కేసులు పక్కకు పోయాయి, ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ప్రజలు ఫలితాలు పొందుతున్నారు. రాబోయే రోజుల్లో పాలమూరు విషయంలో కూడా తప్పకుండా మేము విజయం సాధిస్తాము. పాలమూరు భూసేకరణ చూస్తే ఇరవై ఏడువేల ముప్పై ఎకరాలలో, ఇరవై ఆరు వేల ఎనిమిది వందల ఇరవై మూడు ఎకరాలు భూసేకరణ పూర్తయింది. ఇక 207ఎకరాలకు భూసేకరణ మిగిలింది. దాన్ని కూడా పూర్తి చేస్తాము. ట్రిబ్యునల్‌లో ఉన్న అడ్డంకిని తొలగించుకొని యుద్ధప్రాతిపదికన పనులు చేసి పాలమూరు ప్రజల పాదాలను కృష్ణా నది జలాలలతో కడిగేదాక ఈ ప్రభుత్వం గట్టిగ ప్రయత్నం చేస్తూనే ఉంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పోలవరం బ్యాక్‌వాటర్ కూడా మన రాష్ట్రానికి చాలా ముఖ్యమైనది. మా భట్టిగారి జిల్లాలో పోలవరం బ్యాక్‌వాటర్‌ను

వాళ్లు స్టడీ చేయమంటే చేయకుండా చాలా ఇబ్బందిపెట్టారు. కానీ, మా అధికారులు, ఇంజనీర్లు గౌరవ ముఖ్యమంత్రిగారి డైరెక్షన్‌లో కష్టపడి ఆ పోలవరం అథారిటీ ముందు గట్టిగా వాదనలు చేశారు. కేంద్రప్రభుత్వం దగ్గర కంప్లైంట్ చేశారు. సిడబ్ల్యూసిలో మేము కంప్లైంట్ చేశాము. ఫైనల్‌గా మన పోరాటం, మన కృషి ఫలించింది. బ్యాక్‌వాటర్ స్టడీ చేయడానికి కేంద్రప్రభుత్వం ఒప్పుకొని ఒక కమిటీని వేయడం జరిగింది. అంటే మనకు నష్టం జరగకుండా, ఈ బ్యాక్‌వాటర్‌లో మన ప్రాంతాలు ఇంకా ఎన్ని మునిగిపోతాయి, ఎన్ని గ్రామాలు మునిగిపోతాయి, భద్రాచలం దేవాలయానికి ముప్పు ఉన్నదా? భద్రాచలం పట్టణానికి ఏవైనా ముప్పు ఉన్నదా? ఇదంతా స్టడీ చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా వాదిస్తున్నామో చివరగా మనం విజయాన్ని సాధించి దాని మీద ఒక కమిటీ వేస్తూ పూర్తిగా స్టడీ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీని వల్ల భద్రాచలం పట్టణాన్ని, భద్రాచలం రాముల వారి దేవాలయాన్ని, భద్రాచలం జిల్లాలోని గ్రామాలను కాపాడుకోవడానికి మనకు మార్గం సుగమమైందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు రాయలసీమ లిఫ్ట్ విషయంలో నీళ్లు రావని వారి కన్‌సర్న్ ఎక్స్‌ప్రెస్ చేశారు. వారు చెప్పింది వాస్తవమే. దాని మీద మనం గ్రీన్ ట్రిబ్యూనల్ నుంచి స్టే తెచ్చాము. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మనం ఆపగలిగాము. ఖమ్మం జిల్లా విషయంలో ముఖ్యమంత్రి గారు సీతారామప్రాజెక్టును ఎంత పట్టుదలతో రూపొందించారు. ఈ సీతారామ ప్రాజెక్టు ఒక్కసారి పూర్తయితే పాలేరు ప్రాజెక్టుకు దానిని అనుసంధానం చేసుకుంటే ఎప్పుడైనా దురదృష్టవశాత్తు కృష్ణానదిలో వరదలు లేకపోయినా ఆ ప్రాంతంలో వర్షాలు పడకపోయినా గోదావరి నీళ్లతో ఎన్ఎస్‌పి స్టేజ్-2కి, ఖమ్మం జిల్లా డ్రింకింగ్ వాటర్‌కి కానీ, ఖమ్మం జిల్లా అవసరాలను సంపూర్ణంగా తీర్చే విధంగా సీతారామ ఎత్తిపోతల పథకాన్ని రూపకల్పన చేసుకున్నాము.

6.00 సా. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలకు నీళ్ల ఇవ్వడంతోపాటు దానిని పాలేరుకు అనుసంధానం చేసుకోవడం ద్వారా నాగార్జున సాగర్ స్టేజ్-IIతో ఖమ్మం జిల్లా ఆయకట్టు కాలంతో పని లేకుండా రెండు పంటలు పండించుకునే జిల్లాగా ఖమ్మం జిల్లా కాబోతుంది. ఆ పనులు కూడా యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పనులు 90 శాతం ఫిజికల్ ప్రోగ్రెస్ ఈ ఎనిమిది ప్రాజెక్టులలో జరిగింది. ఫస్ట్ ఫేజ్‌లో ఉండే ఎనిమిది ప్రాజెక్టులలో 90 శాతం పనులు పూర్తయ్యాయి. మూడు పంపుహౌజ్‌లు పూర్తి స్థాయిలో పూర్తయ్యి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న పరిస్థితి ఉంది. ఈ రకంగా ప్రాజెక్టును ఇంకా ముందు తీసుకువెళ్లి వచ్చే ఆర్థిక సంవత్సరం 2023-24లోనే సత్తుపల్లి, అశ్వారావుపేట కరువు పీడిత ప్రాంతాలకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే నీళ్లు ఇవ్వడానికి మా అధికారులు, మా ఇంజినీర్లు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ఆ దిశగా ప్రాజెక్టు పనులన్నీ ముందుకు పోతున్నాయని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇరిగేషన్ విషయంలో చాలా ఉన్నాయి. సభ్యులు అడిగిన అన్ని విషయాలు చెప్పాను.

ఇక మా హెల్త్ విషయంలో కూడా కొన్ని విషయాలు సభ్యులు చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించింది. ఇవాళ ఎన్ని చేశామని చెప్పాలంటే చాలా పెద్ద లిస్ట్ ఉన్నది, మీరు మళ్లీ ఎక్కువ సేపు చెబుతున్నారని మా భట్టిగారు బాధపడతారు. ఎక్కువ చెప్పను, మా మిగతా మంత్రులు కూడా చెప్పాల్సింది ఉంది గనుక ఇవాళ అడుగడుగు దూరంలో పల్లె దవాఖానాలు, అడిగినవి చెప్తే చాలా ఇవన్నీ వద్దా.. మేము చేసినవి చెప్పొద్దా.. భట్టి గారు అడిగినవే చెప్పమంటున్నారు, తగ్గించుకునే ప్రయత్నం చేస్తాను. మేము ఇంత మంచి Reasonableగా ఉంటాము, భట్టన్న వద్దు అంటే ఊరుకుంటున్నాను, ఎప్పుడైనా మేము చెబితే ఊరుకుంటారా సార్.

భట్టిగారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు, 60 ఏళ్లలో తెలంగాణకు వచ్చినవి మూడే మూడు మెడికల్ కాలేజీలు. 60 ఏండ్లలో మీరు మూడు మెడికల్ కాలేజీలు తెస్తే ఈ విద్యా సంవత్సరంలో, ఒకే సంవత్సరం ఎనిమిది ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత మా ముఖ్యమంత్రిగారిది. అంటే మీరు ఇరవై ఏండ్లకు ఒక కాలేజీ తెచ్చారు, మేము ఒకటే ఏడాది ఎనిమిది కాలేజీలు తెచ్చాము. ఇరవై ఏండ్లకు ఒకటి కాంగ్రెస్ ఘనత, ఒక్క సంవత్సరం ఎనిమిది కాలేజీలు తెచ్చిన ఘనత మా బిఆర్ఎస్ పార్టీది. 12 మెడికల్ కాలేజీలు తెచ్చాము, మా భట్టిగారి జిల్లా, ఖమ్మం జిల్లాలో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, కొత్తగూడెంలో ప్రారంభమై ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం ప్రారంభించబోతున్నాము. రెండు మెడికల్ కాలేజీలు, రెండు నర్సింగ్ కాలేజీలు, రెండు పారామెడికల్ కాలేజీలు, ముఖ్యమంత్రిగారి సంకల్పం ఈ రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 33 నర్సింగ్ కాలేజీలు, 33 పారామెడికల్ కాలేజీలు కట్టాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. మాటలు చెప్పలేదు, చేతల్లో చూపించాము. ఇప్పటికే 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అద్భుతంగా పిల్లలు చదువుకునే పరిస్థితి వచ్చింది. ఇక రష్యా, ఉక్రెయిన్, చైనా, ఫిలిప్పైయిన్‌కు పోవాల్సిన అవసరం లేదు. మన పిల్లలు మన రాష్ట్రంలోనే ప్రభుత్వ కాలేజీల్లో చదువుకునే విధంగా వైద్య విద్యను, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిన ఘనత మా ప్రభుత్వానిది అని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

వైద్య విద్యలో ప్రతి లక్షజనాభాకు 19 సీట్లతో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది ఈ దేశంలో. పీజీ మెడికల్ సీట్లలో ప్రతి లక్షకు ఏడు సీట్లతో రెండవ స్థానంలో ఉన్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. తెచ్చిన మెడికల్ కాలేజీల గురించి చెప్పొద్దు, మా పిల్లల చదువుల గురించి మా కాంగ్రెస్ పార్టీ నాయకులు వద్దంటే ఊరుకుంటాను. నా ఉద్దేశమేమిటంటే సభ ద్వారా మీకు, మీది ఖమ్మం జిల్లా కదా.. ఈ సంవత్సరం అక్కడ మెడికల్ కాలేజీ ప్రారంభిస్తున్నామని చెబుతున్నాను. నీకు తెలియాలి కదా మధిరలో కూడా మీరు వెళ్లినప్పుడు ఖమ్మంలో మెడికల్ కాలేజీ వస్తుందని చెప్తావు కదా.. నువ్వు చెప్పాలి కదా.. మీ కొత్తగూడెంలో వచ్చింది, మధిరలో వచ్చే విషయం మీకు తెలియదు కదనే, ఈ విద్యా సంవత్సరం ఖమ్మం జిల్లాలో ఉన్న మధిరకు కూడా మెడికల్ కాలేజీ మంజూరు చేస్తున్నాము, ఆ విషయం చెప్పే ప్రయత్నం చేస్తున్నాను, అది కూడా నువ్వు వద్దంటే ఊకుంటా.

ఇంకో విషయం MBBS B-క్యాటగిరీ సీట్లకు ఇంతకుముందు రిజర్వేషన్ లేదు. కానీ మొన్న మేము గత సంవత్సరం 85 శాతం స్థానికులకే రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నాము. ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో ఇతర రాష్ట్రాల నుంచి పిల్లలు వస్తున్నారు, బి క్యాటగిరి సీట్లు చాలా వరకు పక్క రాష్ట్రాల వాళ్లు వస్తున్నారు. ఇది పక్క రాష్ట్రాల వాళ్లకు పోవద్దు, ఈ ఫలితం మన ప్రజలకు దక్కాలని బి క్యాటగిరి సీట్లలో 85 శాతం లోకల్ రిజర్వేషన్ తీసుకురావడం వల్ల మన పిల్లలకు ఎంతో లాభం జరిగింది. ఈ సారి బి క్యాటగిరిలో 8,78,280 నీట్ ర్యాంకు వచ్చిన పిల్లలకు కూడా ఈ నిర్ణయం వల్ల సీటు వచ్చిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మొన్న నన్ను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వాళ్లు పిలిచారు, స్కాలర్ షిప్స్ పంచాలని పిలిస్తే నేను వెళ్లాను, అక్కడ చాలా మంది జర్నలిస్టులు బి క్యాటగిరిలో 85 శాతం లోకల్ రిజర్వేషన్ పెట్టడం వల్ల మా కొడుకుకు సీటు వచ్చింది, మా బిడ్డలకు సీటు వచ్చిందని ఎంతో ఆనందంగా నా దగ్గరకు వచ్చి చెబుతుంటే చాలా సంతోషం అనిపించింది.

మహబూబ్‌నగర్‌లో ఒక రైతు అట్లా అన్నాడు అంటే అది మాదే ఘనత అంటారు, మెడికల్ కాలేజీలు పెట్టినము అంటే అది మాదే ఘనత అంటారు, మరి మీరు ఎందుకు చేయలేదు పదేండ్లు? ఒక రైతు చేపలు ఫుల్, నీళ్లు ఫుల్, కరెంటు ఫుల్, పంట ఫుల్ కెసిఆర్ ఉండగా నాకేం రంది అని అన్నాడు అంటే అది మా కాంగ్రెస్ పార్టీ ఘనత అంటారు. అత్యధిక MBBS సీట్లు పెట్టాము, బి క్యాటగిరిలో లోకల్

తెలంగాణ పిల్లలకు రిజర్వేషన్ తెచ్చాము అంటే ఇది మా ఘనతనే అంటున్నావు. ఇది నువ్వే చేస్తే అయిపోయేది కదా. మీరు చేయలేదు కాబట్టే మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చో పెట్టారు, మమ్మల్ని అధికారంలో కూర్చో పెట్టారు. ఈసారి ఇంకో గొప్ప పని కూడా జరిగింది. ఎస్టీ రిజర్వేషన్లు 6 శాతం నుంచి 10 శాతంకు పెంచిన తర్వాత మొట్టమొదలు ఆ రిజర్వేషన్ అమలు చేసే అవకాశం మా శాఖకు దొరికింది. MBBS సీట్లు జీవో వచ్చిన తరువాత రోజు నోటిఫికేషన్ వచ్చి 10 శాతం ఇవ్వడం వల్ల ఒక గొప్ప అవకాశం దొరికింది. అంతకు ముందు 6 శాతం ఉన్నప్పుడు 223 సీట్లు ఎస్టీ పిల్లలకు రిజర్వు అయితే 10 శాతం అమలు చేయడం వలన 429 మంది ఎస్టీ విద్యార్థులు MBBS అడ్మిషన్ పొందారు.

ఈ మధ్య బిజెపి వాళ్లు ఇతర రాష్ట్రాల మంత్రులను, కేంద్రమంత్రులను ఇక్కడికి తెచ్చి తిప్పుతున్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి ఒక మంత్రి వచ్చారు, మహేంద్రనాథ్ పాండే అని కేంద్రమంత్రిగారు గద్వాల్ ఆసుపత్రికి వెళ్లి బాత్ రూమ్ తలుపు ఊసిపోయింది, నల్లా నీళ్లు లీక్ అవుతున్నాయి అని కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేశారు బిజెపి నాయకులు. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ర్యాంకు ఇచ్చింది. దేశంలో పేద ప్రజలకు ప్రభుత్వరంగంలో వైద్య సేవలు ఏ రకంగా అందుతున్నాయని కేంద్రంలో ఉండే నీతి ఆయోగ్ ఇచ్చిన ర్యాంకింగ్‌లో తెలంగాణ మూడవ స్థానంలో నిలబడిందని నేను మనవి చేస్తున్నాను. అదే కేంద్రమంత్రి మహేంద్ర పాండేగారు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చారు, ఆ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నీతి ఆయోగ్ రిపోర్టులో చూస్తే 30వ స్థానంలో ఉన్నది. 30వ స్థానంలో ఉన్న ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన మహేంద్ర పాండేగారు మూడవ స్థానంలో ఉండే మనకు సుద్దులు చెప్పే ప్రయత్నం చేస్తారు. నీది నువ్వు చూసుకొని, నేర్చుకొని పోతే మీ రాష్ట్రం కూడా బాగుపడుతుంది కదా.

157 మెడికల్ కాలేజీలు ఇచ్చారు, ఒక్కొక్క మెడికల్ కాలేజీకి రూ.200 కోట్ల గ్రాంటు ఇచ్చారు. కానీ తెలంగాణాకు ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. వాళ్ల ఉత్తరప్రదేశ్‌కు 26 ఇచ్చారు, కానీ తెలంగాణకు ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. మొన్న ఆర్థికమంత్రిగారు బడ్జెట్ పెట్టారు, దురదృష్టం ఏమిటంటే 157 నర్సింగ్ కాలేజీలు మంజూరు చేస్తే ఈసారి కూడా తెలంగాణకు ఒక్క నర్సింగ్ కాలేజీ కూడా ఇవ్వకుండా కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసింది. మెడికల్ కాలేజీలు వస్తే ఇవ్వరు, నర్సింగ్ కాలేజీలు వస్తే ఇవ్వరు, ఉన్న AIIMS లో వసతుల కల్పన చేయరు. మీరు వచ్చి మాకు ఏదో చెప్పే ప్రయత్నం చేస్తున్నారు, ఇది బిజెపి నీతి ఆ పార్టీ నాయకుల పద్ధతి. AIIMS విషయంలో చెప్పాలంటే చాలా ఉంది కానీ నాలుగేండ్లైనా ఆ విద్యార్థులకు ఈ రోజు వరకు అక్కడ సర్జరీ లేదు, ఆపరేషన్ థియేటర్ లేదు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు లేవు, డెలివరీ లేదు, ఇన్‌పేషెంట్స్ లేరు కానీ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిగారు మాత్రం AIIMS గురించి గొప్పగా చెబుతున్నారు. మన రాష్ట్రం నుంచి ఉన్న మంత్రివర్యులు కనీసం పట్టించుకొని ఉంటే AIIMS లో చదువుకునే పిల్లలు బాగుపడేవారు. ఆ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందే పరిస్థితి ఉండేది.

గౌరవనీయులు అక్బరుద్దీన్ ఓవైసీగారికి నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారు మాట్లాడుతూ మా వైద్య ఆరోగ్య శాఖ పనితీరును మెచ్చుకున్నారు. మా బస్తీ దవాఖానాలు చాలా మంచి సేవలు అందిస్తున్నాయని ఈ ప్రభుత్వం యొక్క పనితీరును అభినందించినందుకు నేను ప్రభుత్వం పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బస్తీ దవాఖానాలు బస్తీ ప్రజల సుస్తీని దూరంచేసే దోస్తీ దవఖానాలుగా ఇవాళ అద్భుతంగా ఖ్యాతిని గడిస్తున్నాయి. ఈ బస్తీ దవాఖానాలు 342 బస్తీ దవాఖానాలు హైదరాబాద్ జంట నగరాలలో ఇప్పటికే సేవలందిస్తున్నాయి. కంటి వెలుగు గురించి నేను చెప్పేదానికంటే ఢిల్లీ ముఖ్యమంత్రి, పంజాబ్ ముఖ్యమంత్రిగారు చెప్పారు, దాని గొప్పతనం గురించి పక్క

రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చి మన కంటి వెలుగును చూసి నేర్చుకొని పోతున్నారు, అభినందిస్తున్నారంటే ఈ రాష్ట్ర ప్రజలకు ఎంతో గర్వకారణం, ఈ రాష్ట్రం యొక్క గౌరవాన్ని మన ముఖ్యమంత్రిగారు ఎంత పెంచారో ఒక్కసారి మనం అర్థం చేసుకోవచ్చు.

6.10 సా. ఇక "కంటి వెలుగు" గురించి నేను చెప్పనవసరం లేకుండా ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులే చెప్పారు, సదరు కార్యక్రమం గొప్పతనం గురించి పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు మన రాష్ట్రానికొచ్చి నేర్చుకోవడమే కాకుండా అభినందించి వెళ్లారంటే అది ఈ రాష్ట్ర ప్రజలకు ఎంతో గర్వకారణం, ఈ రాష్ట్రం యొక్క గౌరవాన్ని మన ముఖ్యమంత్రి గారు ఎంత గొప్పగా పెంచారనేది మనం అర్థం చేసుకోవాలి.

ఇకపోతేకాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రభుత్వాసుపత్రులలో 30శాతం డెలివరీలైతే ఇవ్వాళ 61శాతం ప్రభుత్వాసుపత్రులలో డెలివరీలు అవుతున్నాయి. మా సంగారెడ్డి జిల్లాలో 82శాతం ప్రభుత్వాసుపత్రులలో డెలివరీలు అవుతున్నాయి. మొత్తం సంగారెడ్డి జిల్లాలో 18శాతం ప్రైవేటు ఆసుపత్రులలో డెలివరీలైతే, 82శాతం ప్రభుత్వాసుపత్రులలో డెలివరీలు అవుతున్నాయి. వికారాబాద్, జనగాం జిల్లాలలో 81శాతం, ఇంకొన్ని జిల్లాలలో 78శాతం నుంచి 82శాతం వరకు ప్రభుత్వాసుపత్రులలోనే డెలివరీలు అవుతున్నాయంటే అది కేసీఆర్ కిట్ వల్ల, కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ వల్ల ఇవన్నీ సాధ్యమవుతున్నాయి. ప్రభుత్వాసుపత్రులలో వైద్యులను నియమించడం వల్ల, మందులివ్వడం వల్ల, మెరుగైన సేవలు అందించడం వల్ల ఇంత అద్భుతమైన పురోగతి కనిపిస్తున్నది. ఈ బడ్జెట్‌లో 33 జిల్లాలలో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ ఇవ్వాలని అనుకున్నాం, భట్టి గారి పాత జిల్లా కొత్తగూడెంలో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్‌ను ప్రారంభించాము. ఈసారి ఖమ్మం జిల్లాలోని మధిరలో కూడా కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ మొదలవుతున్నది గనుక భట్టిగారు మమ్మల్ని అభినందిస్తారని అనుకున్నాను కానీ వారికి మమ్మల్ని అభినందించేంత మనసు లేదు, ప్రేమ లేదని అనిపించింది. భట్టి అన్నా మంచిని అభినందించే మనసు కూడా ఉండాలి. ఈ కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ ద్వారా మొత్తం నాలుగు లక్షల మందికి మేలు జరుగుతుంది. 200 కోట్ల రూపాయలు ఈ పథకానికి సంబంధించి ఈ బడ్జెట్‌లో మేం కొత్తగా ప్రతిపాదించడం జరిగింది, ఇది మహిళలకు ఎంతో మేలు చేస్తుంది.

ఈ రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు పార్టిషన్ పాలిటిక్స్ చేస్తున్నాయి. మాది న్యూట్రీషన్ పాలిటిక్స్ అయితే వాళ్లవి పార్టిషన్ పాలిటిక్స్. ప్రజలు న్యూట్రీషన్ పాలిటిక్స్‌ను కోరుకుంటారు తప్ప ఈ పార్టిషన్ పాలిటిక్స్‌ను ప్రజలు అభినందించరు. ప్రజల మధ్య చిచ్చు పెట్టడం కాదు ప్రజల ఆరోగ్యం గురించి, వారి భవిష్యత్తు గురించి భావితరాలలో పుట్టబోయే బిడ్డల గురించి ఆలోచించే ప్రభుత్వం మా కేసీఆర్ గారి ప్రభుత్వమని నేను మనవి చేస్తున్నాను.

ఇక తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్లకు సంబంధించి ఇప్పటికే 22 జిల్లాలలో పనులు ప్రారంభమయ్యాయి, మిగతా 11 జిల్లాలలో కూడా వచ్చే రెండు నెలల్లో పూర్తిచేసి టి – డయాగ్నొస్టిక్ సేవలనందిస్తాము. అదే మాదిరిగా "జీవన్‌ధార్" ద్వారా అవయవ దానం జరుగుతున్నది. ఇవ్వాళ భట్టిగారు ప్రభుత్వాసుపత్రుల గురించి ఒక స్వీపింగ్ రిమార్కు చేశారు. అదే మాదిరిగా గౌరవ అక్బరుద్దీన్ ఓవైసీ గారు కూడా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకాన్ని బంద్ చేస్తారా, అది సరిగా అమలు జరగడం లేదని అన్నారు. ఆరోగ్యశ్రీ భవిష్యత్తులో ఇంకా అద్భుతంగా కొనసాగిస్తాము. ఆరోగ్యశ్రీ కింద గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ప్రతి సంవత్సరం రెండు లక్షల రూపాయలు మాత్రమే ఇస్తే దానిని మేం అయిదు లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. ఆరోగ్యశ్రీలో అవయవ మార్పిడి జరిగితే 10 లక్షల రూపాయలు కూడా ఇస్తున్నాం, ఇప్పటివరకు ఈ 10 లక్షల రూపాయలు ఆరోగ్యశ్రీ కింద 716 కుటుంబాలకు కిడ్నీ మార్పిడి, గుండె మార్పిడి, తదితర మార్పిడిల కోసం 10 లక్షల రూపాయలను ఇచ్చి పేద ప్రజల ప్రాణాలను కాపాడుతున్న ప్రభుత్వం కేసీఆర్ గారి

ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఆరోగ్యశ్రీ కింద సగటున 700 నుంచి 800 కోట్ల రూపాయల వరకు ప్రభుత్వం ఖర్చు పెట్టింది, ఇంకా ఖర్చు పెడుతూనే ఉంటాం, భవిష్యత్తులో ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకొని పోతామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇకపోతే మా హయాంలో చాలా సంస్కరణలు కూడా తెచ్చాం, డైట్ చార్జీలను కూడా రెట్టింపు చేశాము. గతంలో 40 రూపాయలుగా ఉంటే దానిని 80 రూపాయలకు పెంచాం, పేషెంట్ల వెంట ఉండే అటెండెంట్స్‌కు కూడా హైదరాబాదులోని 18 ప్రభుత్వాసుపత్రులలో పేషెంట్ల వెంట వచ్చే తల్లి గాని ఇంకొకరికి గాని కడుపునిండా వేడి వేడి భోజనం పెట్టే కార్యక్రమాన్ని మొదలుపెట్టాం. ఎక్విప్‌మెంటు మేనేజ్‌మెంటు పాలసీని తీసుకొచ్చాం, ప్రభుత్వాసుపత్రులలో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీల శాతాన్ని పెంచాం, మన రాష్ట్రంలో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీల శాతం 99.95 శాతంతో దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. దేశం యొక్క యావరేజ్ 77 అయితే మన రాష్ట్రం 99.95శాతంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా పుట్టబోయే బిడ్డ మరియు తల్లి ఆరోగ్యం బాగుండాలని ఇన్‌సెంటివ్స్‌ను తీసుకొచ్చాం, నార్మల్ డెలివరీలు ఎక్కువగా చేస్తే ఆ డాక్టరు గారికి మరియు ఆ సిబ్బందికి 3వేల రూపాయల రాయితీ ఇచ్చే కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చి మేం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ నార్మల్ డెలివరీల కోసం కూడా ప్రయత్నం చేశాము. పిహెచ్‌సిల గురించి భట్టి గారు మరియు అక్బరుద్దీన్ ఓవైసీ గారు కూడా ఒక మంచి మాట చెప్పారు. ఈ పిహెచ్‌సిలలో డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉండే విధంగా బయో మెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, సి.సి కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. వారు ఇవ్వాళ చెప్పారు కాని మేం ఆరు మాసాల కిందటే ఆ పనులు ప్రారంభించాము. అన్ని మెడికల్ కళాశాలల్లో బయో మెట్రిక్ విధానాన్ని తీసుకొచ్చాం, అన్ని పిహెచ్‌సిలలో సి.సి కెమెరాలను పెట్టాం, అటెండెన్స్ ఉండే విధంగా డ్యూటీ అవర్స్ పాటించే విధంగా మేం నెమ్మదిగా దానిని గట్టిగా చేసే ప్రయత్నం కూడా చేస్తున్నాము. మొదటి దశలో మెడికల్ కళాశాలల్లో చేశాం, పిహెచ్‌సిలలో చేశాం, రాబోయే రోజుల్లో జిల్లా ఆసుపత్రులు, తాలూకా ఆసుపత్రులలో కూడా ఈ విధానాన్ని తీసుకొస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సభ్యులు భట్టి గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు ఉద్యోగ నియామకాల ప్రక్రియను తొందరగా పూర్తి చేయాలని చెప్పారు. మొన్ననే 950 మంది డాక్టర్ల నియామకం చేసి అన్ని పిహెచ్‌సిలకు డాక్టర్లను పంపాము. అదే విధంగా 1450 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి సంబంధించిన ప్రక్రియ జరుగుతున్నది. కరెక్టుగా ఒక నెలలోపు ఈ 1450 మంది అసిస్టెంటు ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టి అన్ని మెడికల్ కళాశాలల్లో ఖమ్మంతో సహా అసిస్టెంటు ప్రొఫెసర్లను నింపుతాము. అదే విధంగా 5 వేల 204 స్టాఫ్ నర్సుల నియామకానికి కూడా నోటిఫికేషన్ ఇచ్చాం, ఈ ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

కాంగ్రెస్ హయాంలో మొత్తం రాష్ట్రంలో మూడు డయాలసిస్ సెంటర్లు ఉంటే ఇప్పుడు 104 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేశాం, ప్రభుత్వాసుపత్రులలో ఇన్‌ఫెక్షన్ లేకుండా సింగిల్ యూజ్ ఫిల్టర్ కార్పోరేట్ ఆసుపత్రులలో డబ్బులు ఉన్న వారికే పరిమితమైన పద్ధతిని ఇవ్వాళ దేశంలోనే ఎక్కడా లేని విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేశాం, అంతే కాకుండా మానవతావాది అయిన మన ముఖ్యమంత్రి గారు ఆ డయాలసిస్ పేషెంట్లకు ఆర్‌టిసి బస్సులలో ఉచిత బస్ పాసులతోబాటు ఆసరా పెన్షన్‌ను కూడా ఇచ్చి మేం ఆసరాగా నిలబడ్డామని మనవి చేస్తున్నాను. ఆ డయాలసిస్ పేషెంట్లకు ఎవరికైనా కిడ్నీ మార్పిడి కావాలంటే ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయలనిచ్చి ఉచిత కిడ్నీ మార్పిడి కూడా చేస్తున్నాం. ఈ ప్రభుత్వం యొక్క గొప్పతనం అర్థం కావాలంటే ఈ రాష్ట్రంలో డయాలసిస్ పేషెంట్లు 12వేల మంది ఉంటే 10వేల మంది ప్రభుత్వాసుపత్రులలో ఉచిత

డయాలసిస్ సేవలు పొందుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 50 లక్షల డయాలసిస్ సేవలు ఇప్పటివరకు ప్రజలకు ఉచితంగా అందించడం జరిగింది. అదే విధంగా పేదవారు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేసుకుంటే వారు జీవిత కాలం నెలకు 15వేల రూపాయల మందులు వాడాల్సి ఉంటుంది కాబట్టి ఆ మందులను కూడా నెల, నెలా, సంవత్సరం, సంవత్సరం ఉచితంగా ఇచ్చే కార్యక్రమం కూడా చేశాం. ఒక్క కిడ్నీ పేషెంట్ల మీదనే ఒక సంవత్సరానికి 100 కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది.

WHO మార్గదర్శకాలకు అనుగుణంగా లక్ష జనాభాకు రెండు వందల బెడ్స్ ఉండాలి. గత పాలకుల హయాంలో పది బెడ్స్ ఉంటే ఇప్పుడు మేం దానిని 200 బెడ్స్‌కు పెంచాము. ఈ రాష్ట్రంలో 14వేల పడకలు ఉంటే ఈరోజు 27వేల 996 బెడ్స్‌కు మనం పెంచుకోవడం జరిగింది. ఎమ్‌సిహెచ్ ఆసుపత్రులు గతంలో ఆరు ఉంటే ఇప్పుడు వాటిని 28కి పెంచుకున్నాం, అదే విధంగా న్యూ బార్న్ బేబీ కేర్ సెంటర్లు గతంలో18 ఉంటే 65కు పెంచాం, డెడికేటెడ్ పీడియాట్రిక్ యూనిట్లు గతంలో కేవలం 2 ఉంటే వాటిని 35కు పెంచాం, మేటర్నల్ ఐసీయూ గతంలో ఒక్కటి కూడా లేదు ఇప్పుడు 5 ఏర్పాటు చేశాము.

ప్యాలియేటివ్ సేవా కేంద్రాలు అంటే క్యాన్సర్ వ్యాధిగ్రస్థులకు అవసాన దశలో సేవలందించే కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నాం. ఇవి గతంలో ఒక్కటి కూడా లేదు కానీ ఇప్పుడు 33 జిల్లాలలో 33 ప్యాలియేటివ్ కేంద్రాలను ఏర్పాటు చేశాము. గుండెకు సంబంధించి హైదరాబాదుకే పరిమితమైతే ఇవ్వాళ ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌లలో కూడా క్యాథ్ ల్యాబులు పెట్టి గుండె శస్త్ర చికిత్సలను పేదలకు ఉచితంగా చేసే విధంగా అందుబాటులోకి తెస్తున్నాము.

6.20 సా. అధ్యక్షా, 14,000 పడకలకు ఆక్సీజన్ సౌకర్యం కల్పించాం. ఆరోజు కరోనా సమయంలో ఈ రాష్ట్రంలో ఆక్సీజన్ ఉత్పత్తి సామర్థ్యం 135 మెట్రిక్ టన్నులుంటే దానిని ఈరోజు 550 మెట్రిక్ టన్నులకు పెంచి ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఈ రాష్ట్రంలో ఆక్సీజన్ సమస్య లేకుండా చూడాలని జాగ్రత్తగా మనం పెంచుకోవడం జరిగింది. ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నెన్నో గొప్ప విజయాలున్నాయి. ఇక అవార్డుల గురించి చెబితే మా భట్టి గారు బాధపడుతారు కావచ్చు. 56 టిఫా స్కాన్‌లు పెట్టాం.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మీరు మా రక్షణకు రావాలి. వారిది ఇందాక నుండి వింటూ ఉన్నాం. మేము అడిగిన దానికి సమాధానాలు చెబితే సరిపోతుందని అంటే అసలుది వదిలేసి మిగితావన్నీ మాట్లాడుతున్నారు. అసెంబ్లీ మొదలైనప్పటి నుండి ఒకటే బ్యాటింగ్ వారిది. మేము అడిగింది ఏమిటీ? వారు చెప్పేది ఏమిటీ? సభ్యులు అడిగిన వాటికి చెప్పమని చెప్పండి, సరిపోతుంది.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, ఆరోగ్య శాఖ మాత్యులు చెప్పినవి అన్నీ కూడా కెసిఆర్ గారి నాయకత్వంలో, హరీష్ రావు గారి ఆధ్వర్యంలో పేద ప్రజలకు కొత్తగా ఈ తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఆరోగ్య సేవలు. దానిని కూడా వారు జీర్ణించుకోకపోతె ఎలా సార్. ఆయన అది వద్దు అని అంటున్నాడు. ఎట్లా సార్ అది. దానికి కూడా మందు ఉన్నది సార్. వారికి అరగకపోతే ఒక మందు ఉంది, ఆ మందు పంపించమంటే పంపిస్తాం సార్. మంచిగా అవన్నీ అరుగుతాయి, పంపించమంటే పంపిస్తాము.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, టిఫా స్కాన్‌లు, గౌరవ సభ్యులకు తెలిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది. వారే కదా నియోజకవర్గాల్లో ప్రజలకు సేవలందించేవారు. ఒక గర్భిణీ స్త్రీకి బిడ్డ కడుపులో పడ్డప్పటి నుండి, బిడ్డ కడుపులో నుండి బయటకు రావడమే కాదు తల్లీ-బిడ్డ క్షేమంగా ఇంటికి చేరుకునే దాకా ఉచిత సేవలందిస్తున్న నాయకుడు కెసిఆర్ గారు. కాబట్టి, దీని గురించి అందరికీ తెలిసి ఉండాలి. ప్రారంభంలో బిడ్డ కడుపులో పడగానే కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందజేయడం జరుగుతుంది. ఈ విషయాలు వారి,

వారి నియోజకవర్గాల్లో ప్రతి తల్లికి, ప్రతి చెల్లెకు చేరేటట్లు ప్రయత్నం చేయాలి. ఈ న్యూట్రిషన్ కిట్‌లో నెయ్యి, మంచి ప్రొటీన్ మిక్స్‌డ్ పౌడర్ గానీ, సిరప్స్ గానీ, ఖర్జూర పండ్లు గానీ, తేనే గానీ అలా ఆ తల్లికి అవసరమయ్యేటువంటి వస్తువులు ఉంటాయి. ఎందుకంటే, తల్లి బాగుంటే పుట్టబోయే బిడ్డ బాగుంటుంది. కాబట్టి, దయచేసి మీ, మీ నియోజక వర్గాల్లో ఈ వస్తువులు రెండు దఫాలుగా పేద గర్భిణీలకు అందేట్లుగా చూడాలి. అదేవిధంగా మేము NCD Screening చేస్తాం. ANC Check up చేస్తాం. ఈ ANC Check up కొరకు కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారు. అలా కాకుండా ప్రతి చెల్లె, ప్రతి తల్లీ ఉచితంగా చెకప్ చేసుకోవాలని మిషన్లను ప్రొవైడ్ చేయడం జరిగింది.

సాధారణంగా ఒక పది శాతం మహిళలకి పిండం యొక్క కదలికలు గానీ, ఆ పిండం ఆకృతి సరిగ్గా లేనప్పుడు అవసరమయ్యే high end ultra sound machine లో చేసే స్కాన్‌నే టిఫా స్కాన్ అని అంటారు. అది రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానాల్లో లేదు. ఇంతకుముందు భట్టి గారు మాట్లాడుతూ, దవాఖానాలను సందర్శించాలని మంచి సలహా ఇచ్చారు. అలా దవాఖానాల సందర్శనలో భాగంగా పేట్లబుర్జు దవాఖానాను సందర్శించడం జరిగింది. అప్పుడు రోగుల వద్దకు వెళ్లి నీ ఆరోగ్యం ఎలా ఉంది. ఇంతకుముందు ఎక్కడ చూపించుకున్నావు? బయట ఏమైనా చూపించుకున్నావా? అని అడిగితే, ఒక్క స్కానింగ్ బయట చేపించుకున్నాను సార్ అని అన్నది ఒక మహిళ. ఎందుకు తల్లీ అని అడిగితే, డాక్టర్ గారు టిఫా స్కాన్ కావాలని అడిగారని అన్నది. వెంటనే, నిర్ణయించుకొని ఒక్కొక్క మిషన్‌ను రూ.40.00లక్షలు ఉంటే, అటువంటివి 56 టిఫా స్కానింగ్ మిషన్లు కొనుగోలు చేసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. Now every scanning can be done in Government Hospital. అన్ని రకాల మందులు గానీ, స్కానింగ్ గానీ ప్రతి జిల్లాలో కూడా గర్భిణీ స్త్రీల కొరకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

కాన్పు అయిన తరువాత మళ్లీ వాళ్లకు న్యూట్రిషన్ కిట్ ఇవ్వడం. వారికి ఆటో కిరాయి కూడా లేకుండా తల్లినీ పిల్లను ఇంటి దగ్గర దింపే కార్యక్రమం కూడా చేపట్టాం. కాబట్టి, ఇవన్నీ కూడా ప్రజలకు అందేటట్లు ప్రజాప్రతినిధులు చూడాలి. వారు కూడా ఆసుపత్రులు సందర్శించి ఇంకా ఎక్కడైనా గ్యాప్ ఉంటే, మా అధికారుల దృష్టికో, మా దృష్టికో తీసుకురావాలి. ఇంకా బాగు చేయడానికి అందరం కలిసిమెలిసి పని చేద్దాం. మాకు చాలా అవార్డులు వచ్చాయి. అవి వచ్చాయని మేము ఎక్కడా కూడా పొంగిపోవడం లేదు. మేము third place లో ఉన్నాం, why not first place? ఈరోజు మనకంటే ముందు రెండు రాష్ట్రాలున్నాయి అంతే. కొన్ని రంగాల్లో కేరళ, తమిళనాడు ఉంది. కొన్ని రంగాల్లో కేరళ, మహారాష్ట్ర ఉంది. ఆ రెండింటిని బైపాస్ చేసి తెలంగాణ నెంబర్ వన్‌లో ఉండాలని మా అధికారులు, మేము గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో నిరంతరం కష్టపడి పని చేస్తున్నాం. దానికి మీరందరూ కూడా సహకారం అందిస్తే తప్పకుండా ఈ రాష్ట్రాన్ని మొదటి స్థానం వైపు తీసుకువెళ్దామని నేను కోరుతున్నాను.

అవార్డుల గురించి చదివితే గిన్ని అవార్డులా, గింత లిస్టా అంటారు భట్టి గారు. అవి రెండు పేజీలు ఉన్నాయి. నేను అందులోకి పోతలేను. అర్థం చేసుకుంటున్నాను, భట్టిగారు అంటే నాకు అంత గౌరవం. చాలా గౌరవం అన్నా, మీరు లేచి బాధపడుతారని నేను చదువడం లేదు. అధ్యక్షా, బిజెపి వాళ్ల సంగతి తెలుసు. ఢిల్లీలో అవార్డులు ఇస్తున్నారు, గల్లీలో విమర్శించడం, ఇక్కడకు వచ్చి ఇక్కడ విమర్శించడం. ఆ తిట్లు అది కూడా ప్రజలకు అర్థం అయిపోయాయి. మొత్తంగా వైద్య, ఆరోగ్య రంగం గురించి ముగిస్తాను, భట్టన్నా బాధపడకు. కడుపులో బిడ్డ పడ్డప్పటి నుండి డెలివరీ అయ్యేంతవరకు. పసి గుడ్డు నుంచి ముదుసలి అవ్వ దాక గానీ, బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్ష నుంచి బ్రెయిన్ ట్యూమర్ పరీక్ష దాకగానీ, తట్టు తాకినప్పటి నుండి గుండె మార్పిడి దాకగానీ, అంటే

ఏ చిన్న రోగం నుండి గానీ అతి పెద్ద రోగం వరకు. అవయవ మార్పిడీ వరకు కూడా మేము చేస్తున్నాము.

గాంధీ ఆసుపత్రిలోని ఎనిమిదవ అంతస్తులో Organ Transplant Block తెస్తున్నాం. ఈమధ్య ఏమైందంటే, గుండె మార్పిడి, లివర్ మార్పిడి, కిడ్నీ మార్పిడి అంటే అదేదో డబ్బు ఉన్నవాళ్ల జబ్బులాగా అయిపోయింది. కానీ, అలాంటిది పేదలకు కూడా అందుబాటులో ఉండాలని 8 ఆపరేషన్ థియేటర్లతో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ బ్లాక్ తెస్తున్నాం, పనులు ప్రారంభమయ్యాయి. నాలుగైదు నెలల్లో అందుబాటులోకి తెస్తాం. ఎంత దూరం ఆలోచిస్తున్నాం అంటే, infertility centre. అదొక కాస్ట్లీ రోగం అయిపోయింది. పిల్లలు పుట్టకపోతే ప్రైవేట్ ఆసుపత్రుల్లో చూపించుకోవాలంటే, లక్షల లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. ప్రభుత్వ రంగంలో ఆ సేవలు లేవు. ఇప్పుడు దానిని కూడా ఆలోచించి గాంధీలో, పేట్లబుర్జులో, వరంగల్‌లో మూడు infertility centresని కూడా సాంక్షన్ చేశాం, పనులు జరుగుతున్నాయి. త్వరలో వాటిని కూడా ప్రారంభిస్తాం. అంటే, very minutely we are watching. ప్రతి చిన్న అంశాన్ని కూడా ఈ ప్రభుత్వం ఆలోచిస్తుంది. రోగాలు వస్తే నయం చేయడమే కాదు. రోగాలు రాకుండా ఉండాలని కూడా ముఖ్యమంత్రి గారి ప్రయత్నం. అందులో భాగంగానే మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం జరుగుతోంది. ఆ నీరు ఇచ్చాం గనుకనే ఎక్కడా కూడా అంటు రోగాలైనా మలేరియా గానీ, డయేరియా లాంటి రోగాలు రాకుండా చాలావరకు తగ్గుముఖం పట్టినటువంటి పరిస్థితి.

హరితహారం ద్వారా మంచి గాలి అందించాలని ఆలోచిస్తున్నాం. నిన్ననే ముఖ్యమంత్రి గారు అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత గురించి చెప్పారు. మన ప్రభుత్వ ప్రయత్నం వల్ల ఈ రాష్ట్రంలో 7.7శాతం ఫారెస్ట్ గ్రీన్ కవర్ పెరిగినటువంటి విషయాన్ని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ప్రజలకు మంచి గాలి కావాలి. స్వచ్ఛమైన త్రాగునీరు కావాలి, మంచి ఆహారం కావాలి. ఆ దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. బ్రహ్మాండంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి ఇటు మిషన్ కాకతీయ, కాళేశ్వరంల ద్వారా కోటి మెట్రిక్ టన్నుల పంట ఒక్క కాలంలో పండించే స్థితికి తెలంగాణాను తెచ్చిన ఘనత అంతా కూడా ఈ ప్రభుత్వానిది.

వైద్య రంగానికి ఈసారి బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం 3.9శాతం నిధులు పెంచితే మన రాష్ట్రంలో 8శాతం నిధులు పెంచుకోవడం జరిగింది. తెలంగాణ పర్‌క్యాపిటా ఖర్చు చూస్తే రూ.3,532/-. ఒక సంవత్సరం పేదల వైద్యం కోసం ప్రతి వ్యక్తిమీద మనం పెడుతున్న ఖర్చు రూ.3,532/-. అదే కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఖర్చు కేవలం రూ.766/- మాత్రమే. Telangana is the highest State in the country in per capita health expenditure అని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

భట్టి గారు మాట్లాడుతూ, గాంధీ ఆసుపత్రిలో ఎక్స్‌పైరీ అయిన మందులు ఇస్తున్నారని అన్నారు. వెంటనే ఇప్పుడే మా అధికారులు చెకప్ చేశారు. అటువంటి డ్రగ్స్ ఎక్కడా ఇవ్వలేదు, అది తప్పుడు వార్త. మొత్తం ఆసుపత్రిలో అన్ని డ్రగ్స్ కూడా చెక్ చేశారు. అటువంటి ఎక్స్‌పైరీ మెడిసిన్ ఎక్కడా లేదని మనవి చేస్తున్నాను. వారు నన్ను ఆసుపత్రులు కూడా సందర్శించాలని సలహా ఇచ్చారు. సెకండ్ ఫేజ్ కరోనా వచ్చి దేశమంతా గజ, గజా వణుకులాడుతుంటే ముఖ్యమంత్రి గారే స్వయంగా గాంధీ ఆసుపత్రికి వెళ్లి కరోనా రోగులకు ధైర్యాన్ని ఇచ్చినటువంటి నాయకుడు మన సభా నాయకుడని మనవి చేస్తున్నాను. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి అయిన తరువాత నేను కూడా ఇప్పటికి ఎనిమిది సార్లు గాంధీ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. వెళ్తూనే ఉంటాను. తప్పకుండా అన్ని ఆసుపత్రులను సందర్శించే ప్రయత్నం చేస్తూనే ఉంటాను. మేమేమి నెగెటివ్‌గా తీసుకుంటలేము, వారు చెప్పక ముందు వెళ్తున్నాం, చెప్పారు కాబట్టి ఇంకొకసారి గట్టిగా పోతాను. ఏమీ బాధ లేదు. మీ సూచనను మంచిగా

స్పోర్టీవ్‌గా, పాజిటీవ్‌గా తీసుకున్నానని చెప్పి భట్టిగారికి మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఈసారి వెళ్లినప్పుడు వారికి చెప్పి వెళ్లండి.

6.30 సా. **శ్రీ టి.హరీష్‌రావు**:- మన ప్రభుత్వం మళ్ళీ మళ్ళీ అధికారంలోకి రావాలని భట్టిగారు అనుకుంటున్నారు గనుకనే మనకు మంచి సూచన ఇచ్చారు. మీరు ఆసుపత్రులు తిరగండి ఇంకా బలోపేతం చేయండి ప్రజల మన్ననలు పొందండి అని మనల్ని ప్రోత్సహిస్తూ, మళ్ళీ మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో రావాలని భట్టిగారు ఆకాంక్షిస్తున్నారు, వారికి చాలా ధన్యవాదాలు. మేము మీ సూచనను తప్పకుండా పాటిస్తాం. ఇంకా కష్టపడి పనిచేస్తాం. ప్రజల ఆదరణ పొందుతాం, మళ్ళీ మళ్ళీ అధికారంలోకి వస్తాం.

అధ్యక్షా, ఆరోగ్యశ్రీ పెండింగు పేమెంట్ల గురించి భట్టి గారు అడిగారు. ఈరోజుకి ఆరోగ్యశ్రీ పేమెంట్లు రూ.195 కోట్లు మాత్రమే పెండింగులో ఉంది. తప్పకుండా దీన్ని కూడా క్లియర్ చేస్తాం. మొన్నటిదాకా మాకు రైతుబంధు ఉండేది. దానివల్ల ఆర్థిక శాఖకు కొంత వెసులుబాటు కలుగలేదు. మొన్న డిసెంబరు, జనవరి నెలలలో రెండవ విడత రైతుబంధు అయిపోయింది కనుక ఈ ఆరోగ్యశ్రీ బకాయిలు కూడా క్లియరు చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులు భట్టిగారికి తెలియజేస్తున్నాను.

ఇకపోతే కాన్సరు వ్యాధిపై దృష్టిపెట్టమని భట్టిగారు, అక్బరుగారు కూడా చెప్పారు. మేము ఎం.ఎన్.జె కాన్సరు ఆసుపత్రి.. I should thank the Aurobindo Management, 300 పడకల అధునాతన సదుపాయాలతో నిర్మించిన ఆసుపత్రిని అరబిందో ఫార్మావారు ఉచితంగా ప్రభుత్వానికి ఇచ్చారు. It is ready for inauguration. దాన్ని ఇనాగ్యురేట్ చేసి త్వరలోనే ప్రారంభిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా సర్వైకల్ కాన్సర్లు, నోటి క్యాన్సర్లు, ఓరల్ క్యాన్సర్లు, ఇతర క్యాన్సర్ల మీద కూడా స్క్రీనింగు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలను ఎడ్యుకేట్ చేసి, ప్రాథమిక దశలో కాన్సరుని గుర్తించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్న విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆ దిశగా ఇంకా ప్రయత్నం చేస్తాం.

ఆహార కల్తీ విషయంలో కూడా మంచి సూచన ఇచ్చారు. పాలల్లో, పెరుగులో, ఇతర ఆహార పదార్థాలలో కల్తీ ఉన్నది. దాని నియంత్రణను ఇంకా పటిష్టం చేయండి, గట్టిగా వ్యవస్థను పనిచేయించండి అని భట్టిగారు సలహా ఇచ్చారు. ఇప్పటికే మేము ప్రయత్నం చేస్తున్నాము ఇంకా ఎక్కువ దానిమీద దృష్టి పెట్టి ఆహార కల్తీని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటాం.

ఆర్.ఎం.పి., పి.ఎం.పి డాక్టర్ల గురించి కూడా మీరు చెప్పారు. మొన్నటిదాకా హైకోర్టులో కేసు ఉండి, ఈ మధ్యనే అది డిస్పోజ్ అయింది. దానిమీద ఈరోజు ఉదయం మా గౌరవ వరంగల్ శాసనసభ్యుడు నన్నపనేని నరేందర్‌గారు కూడా జీరో అవర్‌లో లేవనెత్తారు. దానిమీద కూడా తప్పకుండా దృష్టి పెడతాము.

అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ బస్తీ దవాఖానాల విషయం ప్రస్తావిస్తూ, ఒకటిరెండు బస్తీ దవాఖానాలు కావాలని అడిగారు. తప్పకుండా వారు కోరిన విధంగా ఒకటి, రెండు బస్తీ దవాఖానాలు శాంక్షను చేస్తామని వారికి మనవి చేస్తున్నాను.

గాంధీ ఆసుపత్రికి గైనిక్ పేషెంట్లు ఎక్కువగా వస్తున్నారు. ఓవర్‌లోడ్ అయిందని అక్బరుద్దీన్‌గారు అన్నారు. ఆ విషయం మేము కూడా గమనించి, గాంధీలో 200 పడకల ఎం.సి.హెచ్ ఆసుపత్రి కొత్తగా కడుతున్నాము. ఒక రెండు నెలల్లో మార్చి నెలాఖరుకల్లా పూర్తి చేసి ఆ 200 పడకల ఎం.సి.హెచ్‌ని అందుబాటులోకి తీసుకొస్తాం. ఒక్క గాంధీలోనే కాదు నిమ్స్‌లో కూడా హై రిస్క్ కేసులను ట్రీట్ చేయడానికి 200 పడకల ఎం.సి.హెచ్ ఏర్పాటు చేస్తున్నాము.

ముఖ్యమంత్రిగారు దీనిపై ఆలోచించి నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ను అల్వాల్‌లో అధునాతన సదుపాయాలతో 200 పడకల మాతాశిశు సంక్షేమ ఆసుపత్రి, గాంధీలో, నిమ్స్ ఆసుపత్రుల్లో కొత్తగా ఏర్పాటు చేయబోతున్నామని అక్బరుద్దీన్‌గారికి నేను తెలియ జేస్తున్నాను.

అక్బరుద్దీన్‌గారు ఆరోగ్యశ్రీ పథాకనికి అందజేసే నిధులను పెంచాలని, కొన్ని ప్రైవేటు ఆసుపత్రులను కూడా ఆరోగ్యశ్రీలో చేర్చాలని చెప్పారు. దానిమీద కూడా తప్పకుండా దృష్టిపెడతాము. పేట్లబుర్జు ఆసుపత్రిలో క్రింది స్థాయి సిబ్బంది పేషెంట్లను ఇబ్బందిపెడుతున్నారన్నే విషయాన్ని అక్బరుద్దీన్‌గారు చెప్పారు. మేము తప్పకుండా మా అధికారులకు ఆదేశాలిచ్చి వారిమీద కఠినమైన చర్యలు తీసుకుంటాం. క్రింది స్థాయి సిబ్బందితో పేషెంట్లకు ఇబ్బంది రాకుండా చూసుకుంటాము. దబీల్‌పురా ఆసుపత్రిని ఆధునీకరించాలని వారు కోరారు. దానికి ఈ మధ్యనే 5 కోట్ల 25 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. త్వరలోనే అవి మంజూరు చేసి ఉత్తర్వులు ఇస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

బార్కాస్‌లో చాలా మంది కిడ్నీ పేషెంట్లు ఉన్నారు, అక్కడ ఒక డయాలసిస్ సెంటరు పెట్టమని అక్బరుద్దీన్ గారు అడిగారు. తప్పకుండా దానిని పరిశీలించి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటాము. సల్లాలా ప్రాంతంలో ఒక బస్తీదావాఖానా అడిగారు, దాన్ని వెంటనే మంజూరు చేస్తాము. అదేవిధంగా నిజామియా టిబీ ఆసుపత్రిలో కొన్ని ఇబ్బందులున్నాయన్నారు. తప్పకుండా త్వరలోనేనేను కూడా ఆసుపత్రిని సందర్శించి అక్కడేమన్నా ఇబ్బందులుంటే వాటిని కూడా తొలగిస్తాను.

అక్బరుద్దీన్‌గారు ఒక విషయం చెప్పారు I want to correct the record. వారు మాట్లాడుతూ నిమ్స్ ఆసుపత్రిలో సీటిస్కాన్, ఎం.ఆర్.ఐ యంత్రాలు పనిచేయడం లేదు అన్నారు. అది అవాస్తవం. నిమ్స్ ఆసుపత్రిలో రెండు సీటిస్కాన్ మెషీన్లు ఉన్నాయి. రెండూ కూడా పనిచేస్తున్నాయి. ఎం.ఆర్.ఐ మిషన్లు రెండు ఉన్నాయి, అవి రెండూ కూడా పనిచేస్తున్నాయి. రెండు ఎం.ఆర్.ఐ మెషీన్లలో ఒకటి కొత్తగా ఈ మధ్యనే కొన్నాము, అధ్బుతంగా రెండు ఎం.ఆర్.ఐ మెషీన్లు పనిచేస్తున్నాయి. సీటి స్కాన్, ఎం.ఆర్.ఐ మెషీన్లు పనిచేయడంలేదని చెప్పడం కరెక్టు కాదు. I request the Hon'ble Speaker to correct the record.

నీలోఫర్ ఆసుపత్రిలో ఉన్న 200 వెంటిలేటర్లలో 120 పన్నిచేస్తున్నాంయి, 80 పనిచేయడం లేదని అక్బరుద్దీన్‌గారన్నారు. అవి పని చేయకపోవడం కాదు. వాస్తవానికి మనకు 120 వెంటిలేటర్లు మాత్రమే అవసరం ఉన్నాయి. వర్క్‌లోడ్‌కు అనుగుణంగా చేస్తున్నాము. ఆ 80 వెంటిలేటర్లను స్టాండ్‌బై పెట్టుకున్నాము. నీలోఫర్ ప్రాగణంలో 800 పడకల ఆసుపత్రి నిర్మించబోతున్నాము. అది పూర్తయితే ఈ 80 వెంటిలేటర్లను అక్కడ ఉపయోగంలోకి తెచ్చుకోవడం జరుగుతుంది అధ్యక్షా.

రిక్రూట్‌మెంట్ విషయంలో ఇందాకనే నేను చెప్పాను. 950 మంది డాక్టర్ల నియామకం పూర్తయింది. స్టాఫ్‌నర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలను కూడా తొందరలోనే పూర్తిచేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. సభ్యులడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను. ఇంకొక విషయం ఏమిటంటే అధ్యక్షా, ఆశా వర్కర్ల వేతనాల విషయమై, కొంతమంది రాష్ట్రంలో ఆశావర్కర్లకు తక్కువ జీతాలు ఇస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గతంలో కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో ఆశా వర్కర్ల జీతం పెంచాలని ఆందోళనలు చేస్తే వారిని గుర్రాలతో తొక్కియ్యడం, వాటర్ క్యాన్లతో కొట్టియ్యడం, ముళ్ళ కంచెలు అడ్డంగా పెట్టడం, అసెంబ్లీ దగ్గరకు వస్తే వారిని మహిళలు అని కూడా చూడకుండా వాటర్‌క్యాన్లతో కొట్టించిన ప్రభుత్వాలు గత ప్రభుత్వాలు. కానీ ఈరోజు ఆశా వర్కర్లు అడగకుండానే వారి వేతనాలు పెంచిన నాయకుడు మా ముఖ్యమంత్రి

కేసీఆర్ గారు. ఈ ప్రభుత్వం వచ్చినపుడు ఆశావర్కర్ల జీతం రూ.2000/- ఉంటే ఈరోజు వారికి రూ.9750/- వేతనాన్ని మేము అందిస్తున్నాము. అదే కాంగ్రెసు, బిజెపి పాలిత రాష్ట్రాలలో ఆశావర్కర్ల వేతనాలు ఎట్లా ఉన్నాయో కూడా నేను చెప్పాలనుకుంటున్నాను. కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో రూ.3000/- మనం ఇస్తున్నది రూ.9750/-. డబులింజన్ గవర్నమెంట్ ఉత్తర్‌ప్రదేశ్‌లో రూ.5000/-, డబులింజన్ గవర్నమెంట్ మధ్యప్రదేశ్‌లో రూ.3000/-, బిజెపి గవర్నమెంట్ అధికారంలో ఉన్న కర్ణాటకలో రూ.7000/- అంటే ఈరోజు ఇంతమంచిగా ఆశావర్కర్లకు వేతనాలు ఇచ్చి ముఖ్యమంత్రిగారు ఆశావర్కర్లను గౌరవిస్తున్నారు. వారు ఎంతో మంచి సేవలు అందిస్తున్నారు, వారి సేవలని ప్రభుత్వం గుర్తించింది. ఈమధ్యన ఉత్తర్‌ప్రదేశ్‌లో ఆశావర్కర్లు, గోరఖ్‌పూర్‌లో ఉన్న ముఖ్యమంత్రిగారి నివాసాన్ని ముట్టడించారు. జీతాలు పెంచాలని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగారి ఇంటిని ముట్టడించే పరిస్థితి ఉంది అధ్యక్షా. అక్కడ వారికి రూ.5000అనే వేతనంగా ఇస్తున్నారు, మనమేమో రూ.9750/- ఇస్తున్నాము. ఇది వాస్తవ పరిస్థితి.

సెకండ్ ఎ.ఎన్.ఎంల విషయంలో కూడా అలాగే మాట్లాడుతున్నారు. ఈరోజు వారికి మనమిచ్చే జీతం రూ.27,599/- అధ్యక్షా. గుజరాత్‌లో రూ.17,000/-, బిజెపి అధికారంలో ఉన్న మహారాష్ట్రలో రూ.16,000/-, బిజెపి అధికారంలో ఉన్న కర్ణాటకలో రూ.12745/-, ఆంధ్రప్రదేశ్‌లో రూ.18975/-, చిరు ఉద్యోగుల విషయంలో మిగతా రాష్ట్రాలకంటే ఈ ప్రభుత్వం ఎంతో పాజిటివ్‌గా ఉంటుంది. ఈ ప్రభుత్వం అన్ని విషయాలను కూడా చాలా జాగ్రత్తగా అంటే.. ఈరోజు ప్రభుత్వ ఉద్యోగులతోపాటూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు, ఈ రాష్ట్రం మీద దాదాపు 1900 కోట్ల రూపాయల భారం పడ్డా కూడా ఏకకాలంలో చిరుద్యోగులకు కూడా వేతనాలను పెంచిన ఒకేఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షా.

గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు గవర్నరుగారు బిల్లులను పెండింగులో పెట్టారు దానివల్ల యూనివర్సిటీల్లో రిక్రూట్‌మెంట్ ఆలస్యం అవుతుందని చెప్పారు. అధ్యక్షా, I appeal through this House, గవర్నరుగారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. యూనివర్సిటీల్లో రిక్రూట్‌మెంట్ జరగాల్సిన అవసరం ఉంది. దాదాపు ఐదున్నర, ఆరు నెలల ముందు ఈ సభ ఆ బిల్లులను ఆమోదించి గవర్నరుగారికి పంపించింది. గవర్నరుగారు కూడా వీలైనంత త్వరగా ఆ బిల్లులను పాస్ చేసి ఈ రాష్ట్ర అభివృద్ధి ముందుకుపోయే విధంగా, యూనివర్సిటీల్లో నియామకాలు జరిగే విధంగా మిగతా బిల్లులన్నీ కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్ర అవసరాల కోసం చేసిన బిల్లులు కనుక వారు త్వరితగతిన ఆమోదించాలని ఈ సభ ద్వారా భట్టిగారు కోరినారు కనుక వారి విజ్ఞప్తి మేరకు నేను కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే అధ్యక్షా, బిజెపి సభ్యులు ప్రశ్నలు అడిగారు, గల్లీ మీటింగులలో తిట్టడానికి పోయారు. ప్రశ్నలడిగిన వారికి సమాధానం వినే ఓపిక కూడా లేకుండా పోయింది.

6.40 సా. అధ్యక్షా, సభ పట్ల వారికి ఉన్న గౌరవం ఏమిటి? ప్రశ్నలు అడిగిన వారికి ప్రభుత్వం చెప్పే సమాధానం కూడా వినడం లేదు అంటే, వారు ప్రశ్నలు ఎవరికోసం అడుగుతున్నారు. నిజంగా సమాధానం రావాలని లేదా? వారికి రాజకీయాలు ముఖ్యం. ప్రజా శ్రేయస్సు కంటే, వాళ్ల అభివృద్ధి కంటే, బయటకు వెళ్లి గోబెల్స్ ప్రచారం చెయ్యాలి కదా? బయటకు వెళ్లి, గల్లీ మీటింగుల్లో మాట్లాడేటటువంటి కార్యక్రమం. నేను అన్ని సమాధానాలు చెప్పాలని చక్కగా ప్రిపేర్ అయి వచ్చాను. మా ఆఫీసర్లు కూడా ఉన్నారు. కాని సభ్యుడే లేడు. మరి ఎవరికి చెప్పాలి? అడిగిన సభ్యుడే సభలో లేకపోతే సభ పట్ల వారికి ఉన్న గౌరవం ఏంటి? వాళ్ల సాంప్రదాయం ఏంది? మా మంత్రిగారు కేటీఆర్‌గారు అంటున్నారు టీవీల్లో చూస్తారు చెప్పండని.

గౌరవ సభ్యులు శ్రీ రఘునందన్‌రావు గారు పోతిరెడ్డిపాడు ఫీడర్ ఛానల్ గురించి అడిగారు. ఆ పనులని

త్వరలోనే పూర్తి చేస్తాము. దుబ్బాకలో డయాలసిస్ సెంటర్‌ను కూడా మంజూరు చేశాము. కొద్దిరోజుల్లోనే ఆ డయాలసిస్ సెంటర్ ప్రారంభిస్తాము. అదే విధంగా ఆ ఆసుపత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకుపోతామని తెలియజేస్తూ, ప్రైవేటు ఆసుపత్రుల పైన ప్రభుత్వానికి ఈ నిమిషానికి నియంత్రణ లేదు. దానికి నియంత్రణ తేవడానికి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ అనే ఒక చట్టాన్ని తేవడం కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తా ఉంది. దాని మీద నియంత్రణ తీసుకువచ్చి, అక్కడ కూడా పరిస్థితిని చక్కదిద్దుతాము. మా ఆలోచన ఏమిటంటే అసలు పేద ప్రజలు ప్రైవేటుకి పోకుండా, కార్పొరేట్ సేవలను ప్రభుత్వ రంగంలో అందించాలన్నదే మా ప్రభుత్వం యొక్క ఆశయం. దానికి మేము ఏం చేస్తున్నాము? జిల్లాకొక మెడికల్ కాలేజీ పెడుతున్నాము. మెడికల్ కాలేజీ వస్తే ప్రొఫెసర్లు వస్తారు, 650 పడకలు వస్తాయి, ఆపరేషన్ థియేటర్లు వస్తాయి, ప్రజలకు వారి జిల్లాలోనే కార్పొరేట్ వైద్యం అందించే ప్రయత్నం.

ఇక రెండవది, హైదరాబాద్‌కి నలువైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు. ఎల్.బి. నగర్‌లో, ఎర్రగడ్డ, అల్వాల్ మరియు గచ్చిబౌలిలో మొత్తం 4,200 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు. నిమ్స్‌లో రెండు వేల పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, వరంగల్‌లో రూ.1100 కోట్లతో రెండువేల పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి. అంటే దాదాపు పదివేల సూపర్ స్పెషాలిటీ పడకలని అందుబాటులోకి తెస్తున్నాము. ఈ పదివేల పడకలు పేద ప్రజలకు అందుబాటులోకి వచ్చినంక పేదలు ప్రైవేటు ఆసుపత్రులకు పోవలసిన అవసరముండదు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ క్రింద ఉచితంగా కార్పొరేట్ సేవలందించే దిశగా ఇవ్వాళ ఈ ప్రభుత్వం పోతా ఉంది. పేదలు ప్రైవేటు బారినపడి, అప్పులపాలు కాకుండా ఉచిత సేవలందించాలనే ఈ మెడికల్ కాలేజీలు. ఉచిత సేవలందాలనే హైదరాబాద్ నలుదిక్కులా నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, ఉచిత సేవలందాలనే వరంగల్‌లో హెల్త్ సిటీ సేవలు తెస్తున్నామని భట్టిగారికి మనవి.

శ్రీ కోరుకంటి చందర్:- అధ్యక్షా, ధన్యవాదాలు. రామగుండం నియోజకవర్గం, కాలుష్యానికి నిలయంగా ఉన్న ప్రాంతం కావడం మూలాన మాకు మెడికల్ కాలేజీని మంజూరు చేయడం జరిగింది. తరగతులు కూడా ప్రారంభమైనాయి. వారికి ప్రత్యేకంగా శిరసు వంచి, రామగుండం నియోజకవర్గ ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మాది సింగరేణి ప్రాంతం కావడం మూలాన, సింగరేణి నిధుల నుండి ఈ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరుగుతుంది కాబట్టి దానిని సింగరేణి మెడికల్ సైన్సెస్ కాలేజీగా నామకరణం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా సింగరేణి కార్మికుల పిల్లలకు ప్రత్యేకమైన కోటా ఏర్పాటు చేయాలని కూడా కోరుతున్నాను. ఈ విషయంలో గౌరవ మంత్రివర్యులు తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా సింగరేణి కార్మికులకు స్పెషల్ వార్డును ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలని కూడా కోరుతున్నాను.

రామగుండం నియోజకవర్గంలో పక్కనే గోదావరి నది ఉంటుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయడంతో సంవత్సరం పొడుగునా ఈ నది నిండుకుండలాగా ఉంటుంది. పెద్దచెరువు అని ఉంటుంది. ఇంతకుముందు అక్కడికి ఆసిఫాబాద్ నుండి నీళ్లు వస్తుండేవి. నాలుగువేల ఎకరాలకు నేడు ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. పాములపేట, పెద్దంపేట, రాయగండి, లింగాపూర్, విలేజ్ రామగుండం గ్రామాల్లో ఉండే రైతులందరూ ఒక లిఫ్టు కావాలని కోరుతున్నారు. లిఫ్టు ద్వారా పెద్ద చెరువులోకి నీళ్లు పంపినట్లయితే అక్కడ రైతులందరూ సంతోషపడతారు.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్:- ధన్యవాదాలు అధ్యక్షా. రాష్ట్రంలో వైద్యపరంగా జరుగుతున్న అభివృద్ధిని గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావు గారు చాలా వివరంగా చెప్పారు. వారికి నా ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో, గత

ప్రభుత్వాల కంటే ఎక్కువగా, ప్రజానీకానికి వారు చేస్తున్నటువంటి సేవలు సమగ్రంగా వివరించడం జరిగింది. ప్రతి నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రి మంజూరు చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. నా నియోజకవర్గంలో దర్పల్లి సిహెచ్‌సి సెంటరుంది. దానిని వంద పడకల ఆసుపత్రిగా మార్పుచేయమని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. ఈ విషయం పెద్దలు హరీష్‌రావు గారి దృష్టికి కూడా తీసుకువస్తున్నాను.

మా దగ్గర చిమన్‌పల్లి అనే గిరిజన ప్రాంతం కూడా ఉంది. దానికి చుట్టుపక్కల నాలుగైదు గ్రామాలున్నాయి. అవి పిహెచ్‌సికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి కాబట్టి అక్కడ నుండి పేషెంట్లు రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంది దయచేసి చిమన్‌పల్లిలో ఒక పిహెచ్‌సి ఏర్పాటుచేస్తే బాగుంటుందని నా మనవి. ఈ రెండు సమస్యలు పరిష్కరిస్తే అక్కడి ప్రజలు సంతోషపడతారు కాబట్టి దయచేసి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. నేను అడగగానే ఒక డయాలసిస్ సెంటర్‌ను డిచ్‌పల్లిలో ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. అందుకు వారికి నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. త్వరగా దానిని ప్రారంభిస్తే బాగుంటుందని నా మనవి.

శ్రీ పెద్ది సుదర్శన్‌రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపీలు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. వారి సమస్య గురించి గతంలో నేను అసెంబ్లీలో మాట్లాడినప్పుడు, ఒక ప్రత్యేక సమావేశం పెట్టి, దానిని పరిష్కరిస్తామని గౌరవ వైద్య శాఖామాత్యులు చెప్పడం జరిగింది. కాబట్టి ఆర్ఎంపీల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ సమస్యను అటెండ్ చేసి, ఏదో ఒక పద్ధతిలో వారికి గుర్తింపును ఇవ్వాలని ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ లావుడ్యా రాములు:- ధన్యవాదాలు అధ్యక్షా. వైరా నియోజకవర్గంలో ఎప్పుడో గత కాలం నుండి పది పడకల ఆసుపత్రి నామమాత్రంగా నడుస్తున్నది. 2004లో దానిని ముప్పై పడకల ఆసుపత్రిగా పెంచాలని ప్రతిపాదన చేసినప్పటికీ ఇంతవరకు జరిగింది శూన్యం. మా వైరా ప్రాంతం ఖమ్మంకి 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. అటు మధిరగాని, సత్తుపల్లిగాని అందుబాటులో ఉంటుంది. సుమారు 15 మండలాలు దీనికి కనెక్ట్ అయి ఉంటాయి. ఇది సెంటర్ పాయింట్ కాబట్టి. మా వైరాలో ఏరియా ఆసుపత్రి కావాలని గతంలో మా ఆరోగ్య శాఖ మంత్రిగారికి ప్రతిపాదన చేయడం జరిగింది. తమరి ద్వారా వారిని మరల కోరుతున్నాను. వైరాలో వంద పడకల ఏరియా ఆసుపత్రి అత్యవసరం అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావుగారికి నా రిక్వెస్ట్ సార్. మా నియోజకవర్గానికి సంబంధించి వంద పడకల ఆసుపత్రిని అడిగాము. అయితే వంద కాకుండా, కొత్తకోటకు, మాకు యాభై, యాభై పడకల చొప్పున ఇచ్చారు. కొత్తకోట హైవే మీద ఉన్నది కాబట్టి త్వరగా శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను. లిఫ్టుల గురించి కూడా ముఖ్యమంత్రిగారు మా దగ్గరకు వచ్చినప్పుడు అంగీకరించారు కాబట్టి, ఎస్టిమేట్స్ ప్రిపేర్ అయి, రెడీగా ఉన్నాయి కాబట్టి వాటిని కూడా మంజూరు చేయాలని కోరుతున్నాను. చెక్ డ్యాంలు కూడా చాలా బ్రహ్మాండంగా జీవనదుల్లా ఉన్నాయి. రెండవ విడత చెక్ డ్యాంలు ఎస్టిమేట్స్ పూర్తయి, ఆర్థిక శాఖకు వచ్చి ఉన్నాయి. వాటిని త్వరగా క్లియర్ చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. ప్రతి జిల్లాకు జిల్లా ఆసుపత్రి ఎక్కడెక్కడైతే ఉందో అక్కడ నర్సింగ్ కాలేజీని ఇస్తామని ప్రకటించడం జరిగింది. నారాయణపేట జిల్లా ఆసుపత్రి పనులు జరుగుతున్నాయి. మాకు మెడికల్ కాలేజీ కూడా ఇస్తామని చెప్పారు. నర్సింగ్ కాలేజీ ఏ అకడమిక్ సంవత్సరం నుండి ప్రారంభిస్తారు? ఈ సంవత్సరం నుండే ప్రారంభిస్తే బాగుంటుంది. ఎందుకంటే కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ఉంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగారు మాకు నర్సింగ్ కాలేజీని ప్రకటించాలని కోరుతున్నాను.

6.50 సా. **మిస్టర్ స్పీకర్ :-** మంత్రిగారూ మాట్లాడండి.

శ్రీ టి.హరీష్‌రావు:- గౌరవ సభ్యులడిగిన అన్ని విషయాలకు సమాధానం చెప్పాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, రెండు మూడు క్లారిఫికేషన్లు ఉన్నాయి. ముఖ్యంగా సంగారెడ్డికి సంబంధించి మల్లన్నసాగర్ నుంచి సింగూర్, మహబూబ్‌సాగర్ కాలువలు ఎప్పుడు పూర్తి చేసి నీళ్లు ఎప్పుడు నింపుతారని ప్రత్యేకంగా అడిగాము, దయచేసి దీని మీద మంత్రిగారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. కాళేశ్వరం క్రింద కట్టిన మూడు బ్యారేజీలలో కూడా ముంపుకు గురైన గ్రామాల ల్యాండ్ గురించి రేట్లు కానీ, పంట నష్టపరిహారమూ లేకపోతే అక్విజిషన్ ఏమి చేయాలో మాట్లాడి చేయమన్నాము. ఆ గ్రామాలన్నీ సూరారం, బెగ్లూరు, మహదేవపురం, గంగ్రాద్‌పల్లి, దామరకుంట, విలాస్‌పూర్, గంగారం, అరండ, మల్లారం, వెంకటాపురం, సిరిపురం ఈ గ్రామాలన్నీ ఇబ్బంది పడుతున్నాయి.వీటి మీద చెప్పమని అడిగాము.

శ్రీ టి.హరీష్‌రావు:- గౌరవసభ్యులు కోరుకంటి చందర్‌గారు సింగరేణి కార్మికుల పక్షాన చాలా మంచి ప్రశ్న వేశారు. సింగరేణి సౌజన్యంతో రామగుండంలో.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఇది క్లారిఫికేషన్ సమయం భట్టిగారూ, మీరు కూడా ఇలా చేస్తే ఎలా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఒకే పాయింట్ చెప్పి ముగిస్తాను. మున్నేరు రివర్‌పైన పండ్రేగిపల్లి దగ్గర ముదిగొండ మండలంలో తీసుకున్న ఆనకట్ట అలాగే పెండింగ్ ఉన్నది. దాని గురించి మంత్రిగారిని చెప్పమని అడుగుతున్నాను. మంత్రిగారు మాట్లాడుతూ మళ్లీ మేమే అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. అది కాదు, తొమ్మిది నెలలు తర్వాత కాంగ్రెస్ పార్టీయే రాష్ట్రంలో కేంద్రంలో రెండు చోట్ల మేమే అధికారంలోకి వస్తాము. అప్పుడు పెండింగ్ ఉన్న పనులన్నీ మేమే పూర్తి చేస్తాము.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, తొమ్మిది నెలల్లో వారే అధికారంలోకి వస్తారనే నమ్మకం వారికి ఉంటే ఇవన్నీ మమ్మల్ని చేయమని ఎందుకు అడుగుతున్నారు? తొమ్మిది నెలల తర్వాత వారే అధికారంలోకి వచ్చి ఈ పనులన్నీ చేసుకోవచ్చు కదా. వారికి మనసులో ఆ ధైర్యం లేదు కాబట్టే ఈ పనులన్నీ చేసిపెట్టమని మమ్మల్ని అడుగుతున్నారు. మేమే అధికారంలోకి వస్తామని పూర్తి నమ్మకం వారికి ఉంది కాబట్టి మమ్మల్ని అడుగుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఇంకా ఆరుగురు మంత్రులు సమాధానం చెప్పాల్సి ఉన్నది.

శ్రీ టి.హరీష్‌రావు:- అధ్యక్షా, నేను వారికి సమాధానం చెబుదామనుకున్నా. రాజకీయాలకు వెళ్లను. సూటిగా సమాధానం చెబుతాను. గౌరవసభ్యులు చందర్‌గారు సింగరేణి సౌజన్యంతో రామగుండంలో మెడికల్ కాలేజీ కడుతున్నారు కనుక ఆ సింగరేణి కార్మికులకు ప్రత్యేక వార్డు పెట్టాలని, సింగరేణి కార్మికుల పిల్లలకు ఎంబిబిఎస్ అడ్మిషన్లలో రిజర్వేషన్లు ఇవ్వాలని, ఆ కాలేజీకి సింగరేణి మెడికల్ కాలేజీగా పేరు పెట్టాలని అడిగారు. తప్పకుండా వారు కోరిన మూడు పనులకు త్వరలోనే ఉత్తర్వులు ఇస్తాము. సింగరేణి కార్మికులంటే గౌరవ ముఖ్యమంత్రిగారికి ఎనలేని ప్రేమ. సింగరేణి కార్మికులు తెలంగాణ ఉద్యమంలో గొప్ప సేవలు అందించారు. రామగుండం మెడికల్ కాలేజీలో అడ్మిషన్లలో రిజర్వేషన్ ఇస్తాము. కాలేజీ పేరు సింగరేణి అని పెడతాము. సింగరేణి కార్మికులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేస్తాము.

గౌరవనీయులు బాజిరెడ్డి గోవర్ధన్‌గారు రెండు విషయాలు అడిగారు. ఒకటి దర్పల్లి ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయాలని, వారి స్వగ్రామం చీమన్‌పల్లిలో ఒక ఆసుపత్రి కావాలన్నారు. పిహెచ్‌సి ఫీజిబులిటి వస్తుందా లేదా అని చూస్తాను కానీ తప్పకుండా ఒక డాక్టర్‌ను పెట్టి చీమన్‌పల్లిలో వైద్యసేవలను మెరుగుచేస్తామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. డిచ్‌పల్లి డయాలసిస్ సెంటర్‌ను త్వరలోనే ఆ ఎక్విప్‌మెంట్‌ను తెప్పించి దానిని ప్రారంభం చేసి

సేవలందిస్తామని మీ ద్వారా బాజిరెడ్డి గోవర్ధన్‌గారికి తెలియజేస్తున్నాను. దర్పల్లి ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేస్తాము.

పెద్ది సుదర్శన్ రెడ్డిగారు, ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికేట్లు ఇచ్చే కోర్సు విషయం అడిగారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే దానిపైన నిర్ణయం తీసుకుంటాము. రాములు నాయక్‌గారు వైరా హాస్పిటల్ అప్‌గ్రేడేషన్ గురించి అడిగారు. అయితే ఖమ్మంలో ఇప్పుడు మెడికల్ కాలేజీ వస్తోంది. దాదాపు 650పడకల ఆసుపత్రి వస్తున్నది. ఖమ్మం నుంచి వైరాకు పావు గంట నుంచి ఇరవై నిమిషాల సమయం పడుతుంది. సేవలు ఎంత వరకు ఉంటాయనే ఇబ్బంది ఉంది అయినా కొంత ఆ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయమని మొన్న నేను ఖమ్మంకు వచ్చినప్పుడు కూడా నాకు రెప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసి అక్కడ సదుపాయాలను మెరుగుపరుస్తామని మీ ద్వారా సభ్యులు రాములు నాయక్ గారికి తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు ఆళ్ల వెంకటేశ్వర రెడ్డిగారు ఒక ప్రశ్న అడిగారు. వారికి కూడా తెలుసు ఆ హైవే మీద ఇటీవల 50పడకల ఆసుపత్రిని, అక్కడ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి కనుక ఒక హై ఎండ్ క్రిటికల్ కేర్ యూనిట్‌ను హైవే మీద వారి నియోజకవర్గంలో మంజూరు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. త్వరలోనే పనులు ప్రారంభిస్తాము. వారు చెక్‌డ్యామ్‌లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ విషయంలో మాట్లాడారు. నేను సంబంధిత ఇరిగేషన్ అధికారులకు, ఫైనాన్స్ అధికారులకు, ఆదేశం ఇచ్చి త్వరితగతిన పనులు చేయడానికి ప్రయత్నిస్తాము. గౌరవ సభ్యులు రాజేందర్ రెడ్డిగారు నారాయణ్‌పేట్ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ గురించి అడిగారు. అది ఫేజ్-3లో ఉన్నది. త్వరలోనే ఫేజ్-3 మెడికల్ కాలేజీకి మొదటగా శాంక్షన్ ఇస్తాము. మెడికల్ కాలేజీకి అనుబంధంగానే నారాయణ్‌పేట్‌లో నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేస్తాము.

ہمارے جعفر بھائی نے ملی میں ڈائلاسس سنٹر جلدی شروع کرنے کے لئے کہا۔ میں آفیسرس کو بول کر اور جلد سے جلد اس سنٹر کا کام کروا کر آپ کو اطلاع دوں گا۔ آپ جا کر اس کا افتتاح کر سکتے ہیں۔ ہمارے منسٹر جناب سرینواس یادو صاحب بھی وہاں آئیں گے۔ آپ نے نیلوفر دواخانہ کے لئے ایم آر آئی مشین کی ضرورت کے بارے میں کہا۔ یہ بھی ہمارے محکمہ کے examination میں ہے۔ ہم نیلوفر دواخانہ میں بھی جلد سے جلد ایم آر آئی مشین لا لیں گے۔ معظم خاں صاحب نے پالم دواخانہ کے بارے میں جو کہا، مجھے اس کی رپورٹ منگوانا پڑے گا۔ اگر وہاں پر ضرورت ہو اور قریب میں کوئی دواخانہ نہ ہو تو میں رپورٹ منگوا کر پالم میں جو زمین ہے، اس کو دیکھوں گا۔ وہاں پر بھی ہم ایک چھوٹا سا دواخانہ لانے کے لئے پوری کوشش کریں گے۔

MR.SPEAKER:- I request the Minister for Animal Husbandry on behalf of the Chief Minister to give reply to the Demands for Grants of Commercial Tax Administration. I also request the Minister for Animal Husbandry to give reply to the Demands for Grants of Animal Husbandry and Fisheries.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్):- అధ్యక్షా, 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ.329.2కోట్ల నిధులు కేటాయిస్తూ నిర్వహణ పద్దు క్రింద 313కోట్ల40లక్షల రూపాయలు, మరియు ప్రగతి పద్దు క్రింద రూ.15.62కోట్లు వాణిజ్య పన్నుల శాఖ మరియు తెలంగాణ వ్యాట్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు కలిపి కేటాయించడం జరిగింది. నిర్వహణ పద్దుల క్రింద 313.4కోట్ల రూపాయలు, కమర్షియల్ ట్యాక్స్ శాఖ ద్వారా రూ.2.72కోట్లు తెలంగాణ వ్యాట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ వినియోగం కొరకు కేటాయించడం జరిగింది. నిర్వహణ పద్దులో ప్రధానంగా రూ.242.82కోట్లు, సిబ్బంది జీత భత్యాలు ఇతర కార్యాలయ ఖర్చుల కొరకు రూ.13.16కోట్లు, ప్రైవేటు వాహనాలు అద్దెకు తీసుకొనుటకు రూ.18.51కోట్లు, అద్దెలు, సుంకంలు మరియు పన్నుల కొరకు రూ.20.16కోట్లు, విద్యుత్తు చార్జీల కొరకు రూ.3.21కోట్లు, ఇతర ఒప్పంద సేవలకు, పొరుగుసేవలకు సంబంధించి రూ.7కోట్లు మరియు చిన్నతరహా పనుల నిర్వహణ కోసం రూ.80లక్షలు కేటాయించడం జరిగింది.

7.00 రా. 2023-2024 సంవత్సరానికి ప్రగతి పద్దు నిమిత్తం రూ.15.62కోట్లు కేటాయించగా, ఇందులో ప్రధానంగా రూ.13.41కోట్లు వృత్తి సేవలకు యూజర్ ఛార్జీలు, IIT హైదరాబాద్‌వారికి చెల్లింపులు, వాణిజ్య పన్నుల శాఖ భవనాల నిర్మాణం కొరకు ఒక కోటి రూపాయలు, ప్రకటన, విక్రయాలు మరియు ప్రచార ఖర్చుల కోసం రూ.10 లక్షలు, ఇతర పాలనా ఖర్చుల కొరకు రూ.0.20కోట్లు, GST పరివర్తన, శిక్షణ మరియు ఆవిష్కరణ కొరకు రూ.0.05కోట్లు కేటాయించబడింది. 2022 సంవత్సరం ఏప్రిల్ నెల నుండి డిసెంబర్ నెల వరకు వాణిజ్య పన్నుల శాఖ గత ఏడాది సంబంధిత కాలంతో పోలిస్తే 11 శాతం వృద్ధిరేటుతో రూ.52.927కోట్ల ఆదాయాన్ని ఆర్జించడం జరిగింది. 2022-2023 సంవత్సరానికి ఆదాయ పన్నుల వసూళ్ల లక్ష్యం రూ.72.203కోట్లు కాగా, 2022 సంవత్సరం ఏప్రిల్ నెల నుండి డిసెంబర్ నెల వరకు రూ.52.767కోట్ల దామాషా లక్ష్య సాధనలో వంద శాతం ఉందని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం తన ప్రగతిశీల విధానాలతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు ప్రభుత్వ కార్యదర్శి గారి సలహాలు, వారి పర్యవేక్షణలో రెవెన్యూ డ్రైవ్‌లు, నిరంతరంగా మానిటరింగ్ మరియు IIT వారి సహకారంతో డేటా విశ్లేషణ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని వాడటం వంటి అంశాలు వాణిజ్య పన్నుల ఆదాయం పెరగడానికి ఎంతో దోహదం చేశాయి. వాణిజ్య పన్నుల శాఖలోని జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి ఉన్నత అధికారుల వరకు ప్రతి అధికారికి నిర్దిష్టకార్యాచరణ ప్రణాళికను ఇచ్చి వివిధ ఆన్‌లైన్ యాప్‌లను మరియు modules ద్వారా return filing మరియు పన్ను వసూళ్లను సమర్థవంతంగా పర్యవేక్షించి కమర్షియల్ శాఖ యొక్క ఆదాయాన్ని గణనీయంగా పెంచడం జరిగింది. Contactless యుగంలో IT ఆధారిత టూల్స్ వినియోగం ఎంతో లాభదాయకంగా నిలిచింది. దేశంలోనే మొదటిసారిగా ముఖరహిత CST assessment ప్రవేశపెట్టడం జరిగింది. అదే తరహాలో GST assesmentని కూడా ముఖరహితంగా అభివృద్ధి చేస్తున్నాము. దీనివలన వ్యాపారస్తులు శాఖ యొక్క కార్యాలయాలకు రావలసిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే వారియొక్క assessments పూర్తి చేయగలరని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా వాణిజ్య పన్నుల శాఖ హెడ్ ఆఫీసులో Economic Intelligence Unitను డేటా విశ్లేషణ మరియు ఫీల్డ్ ఆఫీసర్‌లకు గైడెన్స్ కొరకు నెలకొల్పడం జరిగింది. ఇతర రాష్ట్రాలకు మళ్లుతున్న భారీ ఆదాయాన్ని గుర్తించి ఈ విషయాన్ని ఫీల్డ్ ఆఫీసర్‌లకు తెలియజేయడంలో విస్తృతమైన విశ్లేషణ కోసం Economic Intelligence Unit అద్భుతమైన ప్రభావం చూపింది. వాస్తవంగా మన రాష్ట్రానికి రావలసిన రూ.655కోట్ల రెవెన్యూను వ్యాపారస్తులు place of supply విషయంలో సరైన నిర్ణయానికి రాక వేరే రాష్ట్రంలో జమ చేసిన మొత్తాన్ని Economic Intelligence Unit విభాగం గుర్తించి తిరిగి మన రాష్ట్రంలో ఆదాయాన్ని జమ చేయడం జరిగింది. GST నెలవారీ 3B Return filing, IGST Inputs, tax credit రిపోర్టు చేయాలని వ్యాపారస్తులకు EIU విభాగం గుర్తించి మన రాష్ట్రానికి రావలసిన మొత్తాన్ని CGST input tax credit reversal చేయించడం వల్ల ఇప్పటివరకు రూ.1129కోట్లు రాష్ట్రరెవెన్యూలో జమ చేయడం జరిగింది.

2020-21 మరియు 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో కొవిడ్ పెను సవాళ్లను విసిరినా లాక్‌డౌన్ తర్వాత రాష్ట్రంలో ఆదాయ ప్రభావం స్థిరంగా ఉండేందుకు Information Technology ఆధారిత యాప్స్ సహాయంతో శాఖ అధికారులు అవిశ్రాంతంగా పని చేయడం జరిగింది. వాహన తనిఖీలు పునః ప్రారంభించి పన్ను ఎగవేతను అరికట్టే విధంగా ప్రయత్నించి, తద్వారా ఆదాయాన్ని పెంపొందించడం జరిగింది. అదేవిధంగా అభిప్రాయాల మార్పిడి, ఎన్ఫోర్స్‌మెంట్ కోసం కేంద్ర అధికారులతో క్రమం తప్పకుండా సమన్వయం చేసుకోవడం ద్వారా పన్ను చెల్లింపులు, return

filing శాతంలో పెరుగుదల కూడా చోటు చేసుకోవడం జరిగింది.

అదేవిధంగా వాణిజ్య పన్నుల శాఖ వస్తు సేవల పన్ను చట్టంతోపాటు, పెట్రోలియం ఉత్పత్తులను మరియు మాధ్యమాలపై VAT మరియు CST చట్టాలను అమలు చేస్తున్నది. వాణిజ్య పన్నుల శాఖ వృత్తిపన్ను చట్టాన్ని కూడా అమలు చేయడం, వస్తు సేవల పన్ను క్రింద పెట్రోలు ఉత్పత్తులైన క్రూడ్ ఆయిల్, డీజిల్ మరియు పెట్రోల్, నేచురల్ గ్యాస్, విమానయాన టర్బైన్ ఇంధనం మరియు మాధ్యమమునకు మినహాయించి మిగిలిన వస్తు సేవలపై విధించడం జరిగింది.

వాణిజ్య పన్నుల శాఖ ప్రధానంగా ఈ క్రింది బాధ్యతలను కూడా నిర్వహించడం జరుగుతుంది. డీలర్ రిజిస్ట్రేషన్ గాని, పన్నుల వసూళ్లు గాని, ఆడిట్ గాని, అసెస్‌మెంట్, అప్పీల్, రిఫండ్ మరియు కోర్టు కేసులను నిర్వహించడం, దావాల పర్యవేక్షణ కూడా చేపట్టడం వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర అభివృద్ధిలో ప్రధానపాత్ర పోషించి రాష్ట్రరెవెన్యూలో 70 శాతం వసూలు చేయడం వలన ఈరోజు గణనీయంగా దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోలిస్తే మనం ముందుభాగంలో ఉన్నామని నేను ఈ సభ ద్వారా గర్వంగా తెలియజేస్తున్నాను. అలాగే హెచ్ఓడికి సంబంధించి, వాణిజ్య పన్నుల శాఖాధిపతి, కమిషనర్‌కు సహాయంగా ఇద్దరు అడిషినల్ కమిషనర్‌లు, నలుగురు జాయింట్ కమిషనర్‌లు మరియు ఇతర అధికారులు కలిసి పనిచేస్తారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం 1981 సంవత్సరంలో హెడ్ ఆఫీసులో నెలకొల్పబడింది. అడిషినల్ కమిషనర్ ఇతర సీనియర్ అధికారుల సహాయంతో ఈ విభాగాన్ని నిర్వహించడం జరుగుతోంది.

అదేవిధంగా బ్యాంకులు, రవాణ కంపెనీలు, సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్ సమాచారం ఆధారంగా ఇన్వెస్టిగేషన్ చేయడం జరుగుతోంది. వస్తు మరియు సేవల పన్ను ప్రవేశపెట్టిన తర్వాత వస్తువులు మరియు సేవల స్వేచ్ఛాయుత రవాణా కోసం అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను రద్దు చేయడం జరిగింది. 2018 సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుండి వస్తువుల రవాణకు ఒకటే E-Way bill సరిపడే విధంగా జాతీయ E-Way bill విధానం అమలు చేయబడుతున్నది. అంతర్ రాష్ట్ర వస్తు రవాణ పర్యవేక్షణలో ఇది ఎంతగానో దోహదపడింది. వాణిజ్య పన్నుల శాఖ అవసరాల నిమిత్తం ఒక సిబ్బంది కళాశాలను ఈ శాఖ కలిగియున్నది. ఇట్టి కళాశాల డెప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో నడుపబడుతోంది. సిబ్బంది కళాశాలలో నేరుగా నియమితులైన అధికారులు ఇండక్షన్ తరగతులను, ప్రధాన కార్యాలయం మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి పునశ్చరణ తరగతులను నిర్వహించడం, శాఖ యొక్క ప్రత్యేక అవసరాల ఆధారంగా audit works గాని, contact input tax credit గాని GST, CGST మొదలైన వాటిపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతున్నది.

వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలోని కీలకమైన విభాగాల్లో కేంద్ర కంప్యూటర్ విభాగం ఒకటి. సాంకేతిక సమాచారం యొక్క నిర్వహణ కేంద్ర కంప్యూటర్ విభాగం యొక్క ప్రధాన బాధ్యత సంయుక్త కమిషనర్ హోదా కలిగిన అధికారి విభాగమునకు అధిపతిగా ఉంటారు. వీరికి సహకరించడానికి వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మరియు ఉప వాణిజ్య పన్నుల అధికారులుంటారు. కేంద్ర కంప్యూటర్ విభాగం యొక్క కీలకమైన విధులు, సమాచార, సాంకేతిక, మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్స్, పోర్టల్ నిర్మాణం మొదలగునవి. అదేవిధంగా Economic Intelligence Unit 2018 సంవత్సరంలో స్థాపించబడి, సంయుక్త కమిషనర్ ఆధ్వర్యంలో సహాయ కమీషనర్ వాణిజ్య పన్నుల అధికారులు మరియు ఇతర సిబ్బంది యొక్క సహకారంతో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది. దయచేసి ఈ సంవత్సరం పెడుతున్న బడ్జెట్‌కు సహకరించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

ఈరోజు పాడిపరిశ్రమ, మత్స్యశాఖ గురించి మీకందరికీ తెలుసు. 2014వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఈరోజు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి, కుల వృత్తుల మీద ఆధారపడ్డ వారి జీవితాల్లో వెలుగు నింపాలనే ప్రయత్నంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఊహించని విధంగా ఎన్నో కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది. సమైక్య రాష్ట్రంలో గత ప్రభుత్వాలు 60, 65 సంవత్సరాల పాలనలో అణగారిన ప్రజానీకం కోసం ఏమి చేశారో మనం చూడంది కాదు.

7.10 రా. గతంలో పశు సంవర్థకం, మత్స్య సంపద అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీస బడ్జెటు కూడా లేని సందర్భాలు ఉన్నాయి. కానీ లక్షలాది కుటుంబాలు దీనిమీద ఆధారపడి జీవిస్తున్నాయి. ఎవ్వరూ ఊహించని విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి ఏడాది బడ్జెట్‌ను పెంచుకుంటూ పోవడమే కాకుండా ఆ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలనే సంకల్పంతో చాలా కార్యక్రమాలను తీసుకుంటున్నాము. దాంట్లో ప్రధానమైనవి గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు ఇచ్చే కార్యక్రమం కానీ, యూనివర్సిటీలు కానీ, డెయిరీ డెవలప్‌మెంట్ ఇట్లా చాలా కార్యక్రవమాలు ఉన్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ.2,035.63 కోట్లు కేటాయించింది. అందులో నిర్వహణ పద్దుకు రూ.1,560.32 కోట్లు, ప్రగతి పద్దుకు రూ.475.31 కోట్లు. అదే విధంగా పి.వి.నర్సింహారావు వెటర్నరీ విశ్వ విద్యాలయమునకు సహాయం మరియు సచివాలయ ఆర్థిక సేవలతో కలిపి కేటాయించడం జరిగింది. నిర్వహణ పద్దు కింద రూ.1,191.59 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.214.87 కోట్లు, మత్స్య శాఖకు రూ.78.65 కోట్లు, పి.వి. నర్సింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయమునకు రూ.71.77కోట్లు కేటాయించడం జరిగింది. డెయిరీకి సంబంధించి నాలుగు రూపాయల ఇన్‌సెంటీవ్ కోసం ఈ బడ్జెట్‌లోనే పొందుపరచడం జరిగింది. సచివాలయ ఆర్థిక సేవల నిర్వహణ కొరకు రూ.3.44 కోట్లు కేటాయించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం భూ విస్తీర్ణంలో 3.5% కలిగి 2.9% జనాభాతో 12వ స్థానంలో నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే 42.32 లక్షల ఆవు జాతి పశువులు, 42.26 లక్షల గేదెలు, 190.63 లక్షల గొర్రెలు, 49.35 లక్షల మేకలు, 799.99 లక్షల కోళ్లతో అపారమైన పశు సంపద కలిగి ఉన్న రాష్ట్రం. రాష్ట్రంలో 25.82 లక్షల కుటుంబాలు పశు సంపద కలిగి, పశుపోషణ మరియు సంబంధిత కార్యక్రమాలు చేపడుతున్నాయి. అందులో 12 లక్షల కుంటుంబాలు ఆవుల పెంపకం, 10.5 లక్షల కుటుంబాలకు గేదెల పెంపకం, 5.6 లక్షల కుటుంబాలు గొర్రెలు, మేకల పెంపకం చేపట్టడం జరుగుతుంది. మీ అందరికీ తెలుసు ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉన్న రైతాంగం చిన్న, సన్నకారు రైతు కుంటుంబాలకు జీవన ఉపాధి కల్పిస్తున్న పశుగణ రంగం గ్రామీణ ప్రాంతాల వారి సాంఘిక, ఆర్థిక మరియు సాంస్కృతిక జీవనంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. 2021-22 సంవత్సరాలకు గాను పశుగణ రంగం రాష్ట్రస్థూల ఆదాయానికి రూ.94.400 కోట్లు సమకూరుస్తూ రాష్ట్రస్థూల ఉత్పత్తికి 9.10% సమకూర్చడం జరిగింది. పశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక చర్యలు, పశు జాతి అభివృద్ధి ఈ విధంగా చెప్పుకుంటూ పోతే మా ఆసుపత్రులు బ్రహ్మాండమైన సేవలు అందిస్తున్నాయి. 2117 ఆసుపత్రులు, 1,530 గోపాల మిత్రలు, 100 సంచార పశు వైద్యశాలలు, 1,667.8 కోట్ల గుడ్ల ఉత్పత్తి, 10.4 లక్షల మెట్రిక్ టన్నుల మాంసం ఉత్పత్తితో దేశంలో అగ్రస్థానంలో ఉన్నామనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో సంపద సృష్టించడంలో, రాష్ట్రంలో ఉన్న గొల్ల కురుమల జీవితాలలో వారి స్థితిగతులను మార్చే దాంట్లో ప్రధాన భూమిక పోషించడం జరిగింది. ఒక వైపున ఈ కార్యక్రమాలు చేస్తూ రెండోవైపు మెడిసిన్, ఫాడర్, అడువులలో మేసే జీవాలకు సంబంధించిన ఇబ్బందులను దూరం

చేయడం వంటి కార్యక్రమాలను మా డిపార్టుమెంటు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

పాల ఉత్పత్తి గురించి మీ అందరికీ తెలుసు. విజయ డెయిరీ, కరీంనగర్, ముల్కనూరు, నల్గొండ డెయిరీలు ఒకప్పుడు మూతపడే పరిస్థితి ఉండేది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేక దృష్టివల్ల సన్నకారు రైతులు పాడి పంటలపై ఆధారపడి ఉంటారు. పాడి మీద ఆధారపడ్డ జీవితాలు కొన్ని లక్షల సంఖ్యలో మన రాష్ట్రంలో ఉన్నాయి. వారిని కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలనే సంకల్పంతో ఈ పాడి రైతుల కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. తద్వారా ఈ రోజు బ్రహ్మాండంగా విజయ డెయిరీ, మనకు ఉన్న కో-ఆపరేటివ్ డెయిరీలు బ్రహ్మాండమైన సపోర్టు, నాలుగు రూపాయల ఇన్‌సెంటివ్, సబ్సిడీ మీద బర్రెలను ఇచ్చే కార్యక్రమాన్ని కూడా తీసుకోవడం జరిగింది.

మన రాష్ట్రం మాంసం ఉత్పత్తిలో కూడా బ్రహ్మాండంగా ముందుకు పోతున్నది. భారతదేశంలో అత్యధికంగా మాంసం తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువగా తింటారు. ఈ విషయం మనందరికీ తెలిసిందే. ఈ రోజు మాంసాన్ని ఎక్స్‌పోర్ట్ చేసే స్థాయికి మనం వెళ్లడం జరిగింది. ఎందుకంటే రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ నుంచి కొన్ని వందలాది లారీలు మన హైదరాబాద్‌కు వస్తున్నాయని పదే పదే ముఖ్యమంత్రిగారు చెప్పేవారు. కానీ ఈ రోజు మనమే మాంసాన్ని ఎక్స్‌పోర్ట్ చేసే స్థాయికి ఎదగడం జరిగింది. ఫస్ట్ ఫేజ్ కింద బ్రహ్మాండంగా కార్యక్రమాన్ని చేసుకున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఏప్రిల్ వరకు రెండో విడత కార్యక్రమాన్ని చేసుకుంటూ ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

2022-23 ఆర్థిక సంవత్సరానికి గుడ్లు ఉత్పత్తి 1,750.50 కోట్లు అంచనా వేయడంతో కోళ్ల పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీని అందించే పథకంతో సహా గుడ్లు ఉత్పత్తిని పెంపొందించడానికి కొనసాగుతున్న కార్యక్రమాలు కూడా 6% వృద్ధి రేటుతో ముందుకు వెళుతున్నాము. సంచార పశు వైద్యశాలల విషయంలో భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయలేదు. ఒకప్పుడు దేశంలో మనుషులకే డాక్టర్లు లేరు, కానీ ఇప్పుడు మన రాష్ట్రంలో జీవాలకు కూడా సంచార పశు వైద్యశాలలను పెట్టి బ్రహ్మాండంగా సర్వీసులను ఇస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

టీకాను కూడా మనమే ఉత్పత్తి చేస్తున్నాము. ఈ రోజు మన రాష్ట్రంలో ఉండే డిమాండ్‌తోబాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా, పంజాబ్, జమ్మూ కాశ్మీర్‌లకు మన రాష్ట్రం నుంచే టీకా పంపిణీ చేస్తున్నాము. ఇంతకు ముందు చెప్పినట్లు పాడి పశువుల పంపిణీ విషయంలో 50 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీలకు 75 శాతం సబ్సిడీతో సుమారు 60 వేల వరకు పాడి పశువులను ఇవ్వడం జరిగింది.

7.20 రా. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంటు కోఆపరేటివ్ ఫెడరేషన్, తెలంగాణ ప్రభుత్వం మద్దతుతో రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, రావిర్యాల గ్రామంలో ఇమారత్ కంచె వద్ద NDDP నుండి ఋణ సహాయం తీసుకొని రోజుకు 5 లక్షల లీటర్ల నుండి 8 లక్షల లీటర్ల వరకు విస్తరించే కెపాసిటీ గల గ్రీన్ ఫీల్డ్ మెగా డెయిరీ ప్లాంట్‌ను బ్రహ్మాండంగా నెలకొల్పాము. గోకుల్ మిషన్, కంసానపల్లిలో వీర్య నాళికల ఉత్పత్తి కేంద్రాన్ని కూడా బ్రహ్మాండంగా నాలుగు, ఐదు నెలల్లో ప్రారంభించుకోవడం జరుగుతుంది. ఈ రోజు మనుషులే కాకుండా నోరు లేని జీవాలకు కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా కార్యక్రమాలు తీసుకొని ముందుకు వెళుతుంది. గోకుల్ గ్రామాలు, Information Network of Animal Productivity and Health (INAPH) అని 12 అంకెల గుర్తింపు సంఖ్యతో ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా చేయడమే కాకుండా ఆరోగ్య పరిరక్షణ జీవాలకు కూడా ఇవ్వాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకు వెళుతున్నాము. కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని బ్రహ్మాండంగా డిపార్టుమెంటు ఆధ్వర్యంలో చేపడుతున్నామని ఈ

సందర్భంగా తెలియజేస్తున్నాను. దీన్ని ఇప్పటికే కణీకృత వీర్యనాళికల ఉత్పత్తి కేంద్రం కరీంనగర్ ప్రాంతంలో ఉన్న ఈ కేంద్రాన్ని బలోపేతం చేసుకొని ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళుతున్నాము. పశువుల కోసం బీమా సౌకర్యం కార్యక్రమాన్ని మనం ముందుకు తీసుకొని వెళుతున్నాము.

మనం రాష్ట్రంలో ఉన్న మత్స్యకారుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకొని వెళుతుంది. 2014కు ముందు మన రాష్ట్రంలో మత్స్యకారులు ఉన్నారు అనే విషయాన్ని గత ప్రభుత్వాలు ఏ రోజూ కూడా గుర్తించలేదు. తెలంగాణ రాష్ట్రంలో చేపల ఉత్పత్తి 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.2,252.20 కోట్ల విలువతో 1.98 లక్షల టన్నులు ఉండగా ఈ రోజు 2021-22 సంవత్సరంలో ఉత్పత్తి రెట్టింపు అయి రూ.5,859.95 కోట్ల విలువతో 3.90 లక్షల టన్నులకు పెరగడం జరిగింది. తద్వారా మత్స్యకారులకు వారి జీవన ప్రమాణాలు పెంచడానికి బ్రహ్మాండమైన కార్యక్రమాలను, వారికి ఇచ్చిన ఉచిత చేప పిల్లలే కాకుండా అనేక కార్యక్రమాలను మనం చేపట్టడం జరిగింది. వాళ్లకు TVS వెహికల్స్, వలలు, జాలర్లు, మొబైల్ ఔట్‌లెట్‌లు ఈ కార్యక్రమాల ద్వారా చేపల ఉత్పత్తి 2020-21 సంవత్సరంలో 3.48 లక్షల టన్నుల నుండి 2021-22 సంవత్సరంలో 3.89 లక్షల టన్నులకు పెరగడం ఆర్థిక సంవత్సరంలో 4.40 లక్షల టన్నుల ఉత్పత్తి అంచనా వేయడం జరిగింది. అత్యధిక మత్స్య పారిశ్రామిక సంఘాలు భారతదేశంలోనే నెం.1 స్థానంలో మనం ఉన్నాము. 5,112 సంఘాలు 3,64,640 మంది సభ్యులు కలిగిన రాష్ట్రంగా దేశంలో మొట్టమొదటి స్థానంలో ఉన్నాము. ఇంకా ఒక లక్ష వరకు కూడా ఇస్తున్నామని తెలియజేస్తున్నాను. ఎంపిక చేసిన అనువైన నీటి వనరులు వంద శాతం రాయితీతో హేచరీస్ ఉత్పత్తి చేసిన నీలకంఠ రొయ్య పిల్లలను వదలడం జరుగుతుంది. వంద ఎకరాల ఆయకట్టు కంటే తక్కువ ఉన్న చెరువులను చేపల పెట్టుబడి హక్కులను పంచాయతీ రాజ్ శాఖ ద్వారా ఉండే వాళ్లకు అనేక ఇబ్బందులు ఉంటే పంచాయతీ రాజ్ మంత్రిగారితో మాట్లాడి ఫిషరీస్ డిపార్టుమెంటే ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేస్తూ గౌరవ సభ్యులు సహకరించి ఈ రెండు పద్దులను ఆమోదించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై.అంజయ్య:- ధన్యవాదాలు అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదిమిటంటే మా షాద్‌నగర్ ప్రాంతం హైదరాబాద్‌కు దగ్గరగా ఉన్నది. అక్కడ ఎక్కువ శాతం ప్రజలు పాడి మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రజలకు వైద్యం అందించాలనే ఉద్దేశంతో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేశారు. దానితో పాటు పశువుల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని పశువుల దవాఖానాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- ఎంత అన్యాయం అధ్యక్షా? ప్రతిపక్ష సభ్యులు ఒక్కరు కూడా సభలో లేరు. ప్రజల సమస్యల పట్ల, పద్దుల పట్ల ఇంత ముఖ్యమైన బిజినెస్ సభలో నడుస్తున్నది. ఒక్క సభ్యుడు కూడా లేరు, వాళ్లకు ప్రజల మీద ఉన్న ఇంట్రస్ట్ ఇదేనా, వాళ్లకు అవకాశం ఇచ్చినప్పుడు రాజకీయాలు మాట్లాడి వెళ్లిపోతున్నారు. పద్దులపైన చర్చ జరిగేటప్పుడు ఒక్క ప్రతిపక్ష సభ్యుడు కూడా లేకపోతే ఎలా? మా మంత్రిగారు అంత కష్టపడి సమాధానం చెబుతుంటే ప్రతిపక్ష సభ్యులు ఒక్కరు కూడా లేరు. ఇదేమి అన్యాయం సార్? దయచేసి దీని మీద మీరు దృష్టి పెట్టాలి, ఒకసారి పిలిచి మాట్లాడండి. ప్రజలు గమనించాలి.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- మా ఆర్ అండ్ బి మరియు శాసన సభ వ్యవహారాల మంత్రిగారి ఆవేదన అది. బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతులంటే ప్రతిపక్షాలకు ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టే అర్థం అవుతున్నది. లక్షలాది మంది ప్రజల జీవితాలతో ఆధారపడ్డ జీవాలకు సంబంధించిన అంశంలో వాళ్ల బాధ్యతలు ఏవిధంగా ఉన్నయో అల్టిమేట్‌గా ప్రజలు నిర్ణయిస్తారు. ప్రతిపక్ష సభ్యులు పద్దుల మీద జరుగుతున్న చర్చలో పాల్గొనాలి. ఇంత బ్రహ్మాండంగా జరుగుతున్న తరువాత మేము చెప్పేది ఏముంది, మేము

ఏం సూచనలు ఇవ్వాలి, మళ్లీ అడిగితే నాలుగు చెబుతారు అని అనుకుంటున్నారేమో.. వాళ్లు బయటకు వెళ్లడం బాధాకరమైన విషయం.

శ్రీ వై.అంజయ్య:- ప్రభుత్వం ప్రజలకు ఎన్నో విధాలుగా సహకరిస్తున్నది. 70 వేలు, 80 వేలకు ఆవులను తెచ్చుకొని, కొంతమంది 10 వేలు, 20 వేలకు గొర్రెలను తెచ్చుకొని జీవనం గడుపుతున్నారు. పిడుగుపడి పశువులు చనిపోతే వారికి ప్రభుత్వం నుంచి సహకారం అందించే ఆలోచన చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మరో అంశం హైదరాబాద్‌లో ఈ మధ్య మీట్ షాపులు, కర్రీ పాయింట్స్ పెడుతున్నారు. వాటిలో కులవృత్తిదారులైన ఆరె కటికలకు కూడా అవకాశం కల్పిస్తే బాగుంటుందని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. మెతుకు ఆనంద్:- అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించిన ప్రశ్న, అప్పుడు నాకు అవకాశం ఇవ్వలేదు.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి:- అధ్యక్షా, నర్సంపేట నియోజకవర్గానికి గతంలో మొదటి విడత గొర్రెల పంపిణీ సందర్భంగా గౌరవ మంత్రిగారు రావడం జరిగింది. ముదిరాజ్ సొసైటీలు, మత్స్యకారుల సొసైటీలు, గొర్రెల కాపరుల సొసైటీలు మా నియోజకవర్గంలో చాలా ఎక్కువ ఉన్నాయి. గతంలో మంత్రిగారు హామీ ఇచ్చారు, రెండు సంఘాలకు సంబంధించి 40 ప్రధాన గ్రామాలు ఎక్కువ జనాభా కలిగిన ఉన్న గ్రామాల్లో భూమి అందుబాటులో ఉంటే కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు అది వారి దగ్గర పెండింగ్ ఉంది. 40 గ్రామాలలో అవి పెండింగ్ ఉన్నాయి కాబట్టి దయచేసి వాటిని వెంటనే మంజూరు చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

7.30 8.00 రా. అదే విధంగా మా దగ్గర వరంగల్ జిల్లాలోనే పాల ఉత్పత్తి ఎక్కువగా ఉన్నటువంటి నియోజకవర్గం మా నర్సంపేట నియోజకవర్గం . నేను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రత్యేకంగా పైలట్ ప్రాజెక్టు కింద ఫోర్ యానిమల్స్ స్కీమును తీసుకెళ్లి అక్కడి దళితులకు ఇవ్వడం జరిగింది. అవన్నీ గ్రౌండ్ కూడా అయ్యాయి. తద్వారా మా దగ్గర కొత్తగా 3 వేల 800 యానిమల్స్‌ను డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. తద్వారా పాల ఉత్పత్తి కూడా బాగా పెరిగింది. గతంలో 5 వేల కెపాసిటీ బిఎమ్‌సి ఉంటే ఇప్పుడు అది సరిపోవడం లేనందున దాని యొక్క కెపాసిటీని పెంచాలని సంబంధిత డెయిరీ ఉత్పత్తిదారుల సంఘం కూడా రెప్రజెంట్ చేశారు, ఇది ప్రభుత్వం దగ్గర పెండింగులో ఉన్నది. కాబట్టి తప్పనిసరిగా దాని కెపాసిటీని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు అంజయ్య యాదవ్‌గారు మాట్లాడుతూ పాడి పరిశ్రమ మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించి వారు ప్రధానంగా ఆసుపత్రి గురించి అడిగారు. సభ్యులు అంజయ్యగారు వారి జిల్లా మంత్రి, జిల్లా కలెక్టరు గారితో మాట్లాడి స్థలం కేటాయించినట్లైతే తప్పకుండా ఆసుపత్రి నిర్మాణాన్ని చేయిస్తాము. ఎందుకంటే ఈ బడ్జెట్‌లో కొన్ని ఆసుపత్రుల నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా తీసుకుంటున్నాము. కాబట్టి వెంటనే ప్రభుత్వ స్థల సేకరణకు సంబంధించిన వివరాలను రేపో, ఎల్లుండో మాకు అందజేసినట్లైతే వెంటనే చర్యలు చేపడతాము.

అదే విధంగా మిత్రులు సుదర్శన్‌రెడ్డి గారు చెప్పిన కమ్యూనిటీ హాల్స్ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈ మధ్య కాలంలో 3,800 యానిమల్స్ కొత్తగా వచ్చినందున పాల ఉత్పత్తి కూడా బాగా పెరిగిందని వారు చెప్పారు. కాబట్టి దానిని తప్పనిసరిగా బలోపేతం చేస్తాము. ఈ సమావేశాలు పూర్తయిన రెండు, మూడు రోజుల్లోనే బిఎమ్‌సిని బలోపేతం చేయడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుని బ్రహ్మాండంగా చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.PANEL SPEAKER:- Now, I request the Minister for Home to give reply to the Demands for Grants-Home Administration.

2014-15లో అన్ని పంటలు కలిపి వర్షాధారము, మనకు ఉండే చిన్న, సన్న, మధ్య తరహా, పెద్ద ప్రాజెక్టులు అన్నీ కలిపి ఆ రోజు మనకు అన్ని రకాల పంటలు, రెండు సీజన్లు కలిపితే ఆప్టిమమ్‌గా పండిన విస్తీర్ణం కోటి ముప్పై లక్షల ఎకరాలు. అదే 2021-22లో మన దగ్గర రెండు కోట్ల పదిహేను లక్షల 37 వేల ఎకరాలు అన్ని రకాల పంటలు కలిపి, ఒక సంవత్సరం కాలంలో రెండు సీజన్లు కలిపి పండిన పంట. నాలుగు రెట్లు తెలంగాణలో సాగు పెరగడమే కాదు, ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగిన సంగతి అనేక మంది సభ్యులు తాము మాట్లాడే వివిధ సందర్భాలలో పెరిగిన వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించి వివరాలను వాళ్లంతా తెలియజేయడం జరిగింది.

వ్యవసాయానికి ప్రత్యక్షంగా ఉపకరించే సాగునీటి రంగం మీద లక్షన్నర కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం ఇదివరకు ఖర్చు పెట్టింది. అదే విధంగా 24 గంటల ఉచిత కరెంటు సాలీనా ఇది రూ.10,500 కోట్లు ఖర్చు చేస్తున్నామనే విషయాన్ని నేను తమరి ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇది మనమందరం చాలా గర్వపడే అంశం, వ్యవసాయ విద్యుత్తు వినియోగంలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉన్నది. ఎందుకు నెంబర్ వన్ స్థానం అంటే ఈ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలకు సంబంధించి వినియోగిస్తున్న మొత్తం కరెంటులో ప్రతి నూరు యూనిట్లకు 37 యూనిట్లు ఒక్క వ్యవసాయ రంగానికే మనం వినియోగిస్తున్నాము. భారతదేశంలో తెలంగాణ కంటే ఎక్కువ కరెంటు మోటార్లు ఉన్న రాష్ట్రాల్లో మొదట మహారాష్ట్ర, రెండు మధ్యప్రదేశ్‌లు ఉన్నాయి. కానీ వారి యొక్క వినియోగం

కేవలం పది శాతం మాత్రమే. ఆ రాష్ట్రాలలో ఉండే మొత్తం విద్యుత్తులో మహారాష్ట్ర కానీ, మధ్యప్రదేశ్ కానీ వ్యవసాయం కోసం వాడేది కేవలం పది శాతమే, మన రాష్ట్రంలో 37 శాతం వాడుతున్నాము. అంటే అత్యధికంగా వ్యవసాయ రంగానికి కరెంటును వినియోగిస్తున్నామని దీనిని బట్టి మనకు అర్థమవుతుంది. ఈ రోజుకు నమోదవుతున్న పీక్ డిమాండ్ 14,649 మెగావాట్లు, ఇది ఒక గంట క్రితం వచ్చిన ఫిగర్.

ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 23 జిల్లాలతో కలుపుకుంటే ఏ ఒక్కరోజు 6,666 మెగావాట్లకు మించలేదు. 6,666 మెగావాట్లకు మించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీక్ డిమాండ్ రాలేదు. కానీ ఇవ్వాళ 14,649 మెగావాట్లు ఒక్క తెలంగాణ రాష్ట్రానికి వినియోగిస్తున్నాము. మనం ఇక్కడ 24 గంటల కరెంటును రైతాంగానికి అందుబాటులో పెట్టిన తర్వాత ఈ దేశంలోని కొన్ని రాష్ట్రాలు కొన్ని ప్రయోగాలు చేయడానికి పూనుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు ఇస్తున్నారు కానీ అక్కడ మీటర్లు బిగిస్తున్నారు. పంజాబ్‌లో ఉచిత కరెంటు ఉంది కానీ 8 గంటలే ఇస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో 10 గంటలు కానీ ఒక హెచ్‌పికి రూ.750 వసూలు చేస్తున్నారు. కర్ణాటకలో 7 గంటలు 10 హెచ్‌పిల వరకు ఉచితం అంతకుమించి వాడితే ఛార్జీలు వసూలు చేస్తున్నారు. సాక్షాత్తూ భారత ప్రధాని మంత్రి గారి స్వరాష్ట్రమైన గుజరాత్‌లో 8 గంటలు అది కూడా రాత్రి సమయంలోనే విద్యుత్తు సరఫరా చేస్తున్నారు, మీటర్ల ద్వారా యూనిట్‌కు 78 పైసలు వసూలు చేస్తున్నారు. హర్యాణాలో 8 గంటలు యూనిట్‌కు 10 పైసలు వసూలు చేస్తున్నారు. మహారాష్ట్ర 12 గంటలు, యూనిట్‌కు 85 పైసలు వసూలు చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో యూనిట్ రూ.3.10 వసూలు చేస్తున్నారు. రాజస్థాన్‌లో కేవలం నాలుగు గంటలే ఇస్తున్నారు అది కూడా మూడు విడతల్లో ఇచ్చి నెలకు వెయ్యి రూపాయల చొప్పున సంవత్సరానికి రూ.12,000 వసూలు చేస్తూ సబ్సిడీ మీటర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఈ రోజు మొత్తం భారతదేశంలో కరెంటు ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, ఇది పలుమార్లు ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఇటీవలి కాలంలో ఒక అంశాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను, భారీ వరదలు వచ్చిన సమయంలో నార్థర్న్ గ్రిడ్ కొంత ఎఫెక్ట్ అయినా రెస్టోరేషన్‌కు కొంత టైం పట్టినప్పుడు కొంత అంతరాయం అయింది. థర్మల్ జనరేషన్‌లో కూడా కొన్ని ఇబ్బందులు వస్తే కొన్ని రోజులు కొంత ఇబ్బంది జరిగింది, ఇది తాత్కాలికమే కానీ దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రప్రభుత్వం కరెంటు సరఫరా చేస్తున్న విషయంలో కొంత ఇబ్బంది వచ్చింది, దాని ద్వారా లబ్ధిపొందవచ్చు అనే ప్రయత్నం కొంతమంది చేశారు. కానీ దానికి ఆస్కారం లేకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు తక్షణమే సమీక్షించి ఏ రకమైన ఇబ్బంది తలెత్తకుండా ఉండడం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లుగా నిన్న పవర్ మినిస్టర్‌గారు ఇదే సభలో ప్రకటించడం జరిగింది.

8.50 రా. అదే విధంగా నిన్న సాక్షాత్తూ పవర్ మినిస్టర్ గారే ఇదే సభలో మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఈ 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరాకు సంబంధించి ఏ రకమైన ఇబ్బంది ఉండదని ప్రకటించడం జరిగింది. విత్తు నుంచి పంట వస్తుందనేది మనందరికీ తెలిసిందే. విత్తు ఎంత మంచిదైనా మట్టి తోడు లేకపోతే అది మొలవదు. విత్తు, మట్టి ఎంత సారవంతమైనా ఆకాశం నుంచి వర్షపు చుక్క మట్టికి తగలకపోతే మొలకెత్తదు. ఆకాశపు ధార ఆ మట్టిమీద పడినా ఈ రైతన్న యొక్క చెమట చుక్క కూడా తోడు కాకపోతే విత్తనం మొలకెత్తదు. మొలకెత్తినా వాన చుక్క, చెమట చుక్క, మట్టి, విత్తు అన్నీ కలిసి విత్తనం మొలకెత్తినా అది పంటగా మారాలంటే రైతుకు పెట్టుబడి కావాలి. ఆ పెట్టుబడి కోసం తొలి ఆలోచన చేసిన పాలకుడు ఈ భూగోళంలోనే కేసీఆర్ గారు కాబట్టే రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇది మామూలు విషయం కాదు, అసాధారణమైన విషయం.

రైతులకేదో ఇన్ని పైసలిస్తున్నాం కాబట్టి ఎలక్టోరల్ ప్రామిస్సో, ఇంకొకటో, ఇంకొకటో కాదు. గెయిన్ చేసేది కూడా అంతకంటే కాదు. రైతుబంధు ఫలితంగా భూమిని కలిగిన

వారెవరైనా సరే ప్రభుత్వమే పెట్టుబడి సహాయం చేస్తుంటే మనకున్న భూమిని సాగుచేయకుండా బీడు పెట్టడం అంతకంటే ఘరా ముచ్చట లేదని చెప్పి ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఎకరా భూమి పడావు లేదు, వ్యవసాయ అనుబంధం ఉన్నటువంటి ఒక మనిషిచేయి పడావు లేదు. అంటే ప్రతి చేయికి, ప్రతి చేనుకు పని వచ్చింది. అంటే ఇవ్వాళ రైతుబంధు పథకం సాంఘిక శాంతికి దారి తీసింది. ఈ పథకం వల్ల కేవలం ఆర్థిక చేయూతనే కాకుండా సామాజిక విశ్లేషకులు, సామాజిక తత్వవేత్తలు చెప్పేటటువంటిది మనుషులను యాంగేషన్‌లో పెట్టాలి, ఖాళీగా ఉంచొద్దు. మనుషులను పనిలో పెట్టగలిగితే ఆ సమాజం శాంతియుతంగా ఉంటుంది. అందుకే ప్రభుత్వాలెప్పుడైనా ఉత్తమమైన విధానాలను రూపొందించి ప్రతి మెదడుకు, ప్రతి చేతికి పని కల్పించే విధంగా రూపకల్పన చేసిన వాళ్లు ఉత్తమ పాలకులు అవుతారు. అందుకే ఇవ్వాళ తెలంగాణలో ఒక కోటి 50 లక్షల ఎకరాలకు గాను 65 లక్షల మంది రైతులకు మనం రైతుబంధును ఇస్తున్నామంటే ప్రతి రైతు కుటుంబంలో రైతు భార్య, భర్త, వారి ఇద్దరు పిల్లలు, లేదంటే ఆ రైతు యువకుడైతే భార్యా, భర్త మరియు వారి తల్లిదండ్రులు సగటున నలుగురు ఉంటారు, రైతుబంధు ద్వారా 65 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారంటే 2 కోట్ల 60 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధినిచ్చి పనిని కల్పిస్తున్న రంగం వ్యవసాయ రంగం. కరెంటు, నీళ్లు, పెట్టుబడి, రైతు బీమా వంటి వాటి ద్వారా ప్రత్యక్ష చేయూతనిచ్చిన కారణంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం జనాభా పనిలో పడిపోయింది.

నేను న్యాయవాద వృత్తి నుంచి వచ్చాను. పుట్టుకతో వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినా నేను ఏనాడూ ప్రత్యక్షంగా వ్యవసాయం చేసే అవకాశం తెలంగాణ ఉద్యమానికి వచ్చేవరకు కూడా కలుగలేదు. నేను తెలంగాణ ఉద్యమంలోకి వచ్చిన తరువాతనే నేను వ్యవసాయ లోతుపాతుల గురించి, రైతుల కష్టాల గురించి ఎక్కువ అన్వేషించి, ఎక్కువ అధ్యయనం చేసి అందులో లీనమైపోయాను. అదృష్టవశాత్తూ తెలంగాణ ఉద్యమంలో పని చేశాను కాబట్టే ఇవ్వాళ ఈ రాష్ట్రరైతాంగానికి సేవ చేసే భాగ్యం కలిగినందున అది నా పూర్వ జన్మ సుకృతంగా నేను భావిస్తున్నాను. రైతుల కోసం పని చేయడమంటే అది మామూలు విషయం కాదు. రైతుల గురించి దిగి పని చేస్తున్న క్రమంలో రోజు, రోజుకు అది అర్థమవుతుంది.

2 కోట్ల 60 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధి రావడమంటే ఇది మామూలు విషయం కాదు. దీనివల్ల తెలంగాణ రాష్ట్రంలో శాంతి వర్ధిల్లుతుంది. చాలామంది న్యాయవాద మిత్రులు నాకంటే సీనియర్లు, నాకంటే జూనియర్లు, నా సమకాలీకులు వేలాది మంది ఉద్యమంలో పనిచేసినప్పుడు పరిచయం, రాజకీయాలలో పరిచయం, వృత్తిలో పరిచయం, వారు కలిసిన సందర్భంగా ప్రస్తుతం నేచర్ ఆఫ్ క్రైమ్, నేచర్ ఆఫ్ కేసెస్ ఎలా ఉన్నాయని అడుగుతుంటే వారు చెబుతున్నటువంటి సమాధానం ఏమిటంటే మొత్తం వ్యవస్థ మారింది, లిటిగేషనే మారింది, అసలు క్రైమ్ అనేది చాలా తక్కువైంది, ప్రజలకు కొట్లాడుకోవడానికి టైం లేదు, ఎవరి పనిలో వారు పడిపోతున్నారని చెబుతున్నారు. ఇంతకంటే గొప్ప సామాజిక మార్పు మనకింకేం కావాలి. స్పొరాడిక్ ఇన్సిడెంట్స్ ఎక్కడో ఒక దగ్గర ఉంటే ఉండొచ్చు. ఉద్రేకపూరితమైనవి, క్షణికమైన ఆవేశపూరిత ఘటనలు అక్కడక్కడ జరగొచ్చు కానీ ఒక సమాజంగా ఇంకా మనం వెనక్కి తరచి చూస్తే సంక్రాంతి పోయి ఉగాది వచ్చిందంటే రైతులు పెట్టుకున్న మోటర్లు, స్టార్టర్లు ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రతీ సంవత్సరం కనీసం వంద స్టార్టర్లు, మోటర్లు దొంగతనమయ్యాయని కంప్లైంట్లు రిజిస్టర్ అయ్యేది. రైతులకు అక్కడక్కడ ఏదైనా పండని పంట పండి ఆ పంటను కల్లాలలో పెడితే ఎవరో దొంగతనం చేశారని ఫిర్యాదులు ఇచ్చేవారు. కానీ ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలో టార్చ్ వేసి చూసినా ఎక్కడా వేరుశనగ కల్లాలు ఉన్నా, ఎక్కడ మక్క కల్లాలు ఉన్నా, ఎక్కడ వరి కల్లాలు ఉన్నా రైతు భయపడకుండా హాయిగా ఇంటి దగ్గర ఉంటున్న పరిస్థితి తెలంగాణలో ఉన్నది. ఒక్కరు కూడా ఇతరుల పంట గురించి చూసే పరిస్థితి లేదు.

ఇవన్నీ కూడా సామాజికంగా ఒకదాని తరువాత ఇంకొకటి వచ్చే కాన్‌సీక్వెన్షియల్ ఎఫెక్ట్స్. ఒక దాని తరువాత ఒకటి మార్పులో అంతర్భాగంగా సంభవించే పరిణామాలు.

మనల్ని, మన రైతుబంధు పథకాన్ని చూసి దేశంలో సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వం మనల్ని కాపీ కొట్టిందని మనకు మనం సంబరపడాల్సిన అక్కర్లేదు గాని వాళ్లు కూడా రైతుబంధు కోసం తెలంగాణవైపు వాళ్ల మెడలు వంచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడి వారొక నిర్ణయం తీసుకొని భారతదేశంలో రైతులను ఎన్యూమరేట్ చేసుకుంటే వాళ్లకు వచ్చిన లెక్క 15 కోట్ల మంది రైతులు పట్టేదారు పాస్ పుస్తకాలు లేదంటే రికార్డు కలిగి ఉన్నారని తేలింది. అందులో వాళ్లు క్వాలిఫై చేసిన లెక్క 11 కోట్ల మంది కాగా వాళ్లు రైతుబంధును ఇస్తున్నది మాత్రం కేవలం 3 కోట్ల మందికని తెలియజేస్తున్నాను. అది కూడా 190 షరతులతో ఇచ్చే 6వేల వక్కలు మూడు కంతుల్లో కేవలం 3 కోట్ల మందికి భారతదేశ వ్యాప్తంగా ఇస్తున్నారు. కానీ ఒక తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతుకు మనం ప్రతి ఎకరాకు సంవత్సరానికి పదివేల రూపాయలు ఇస్తున్నాం, కేంద్ర ప్రభుత్వమేమో దేశవ్యాప్తంగా కేవలం 3 కోట్ల మందికి మాత్రమే ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం పేరుతో ఇస్తున్నది.

ఒరిస్సా రాష్ట్రంలో ఖాళియా పేరుతో ఒక్కొక్క రైతుకు ఏడాదికి 5వేల రూపాయలు ఇస్తున్నారు. జార్ఖండ్‌లో ఆశీర్వాద్ యోజన కింద అయిదెకరాల భూమి ఉన్న రైతుకు మనల్ని చూసి 5వేల రూపాయలతో మొదలు పెట్టారు. బెంగాల్ ప్రభుత్వం క్రిషక్ బంధు పేరుతో ఒక రైతుకు ఎంత భూమి ఉన్నా సరే అతనికి 5వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఈ విధంగా కొన్ని రాష్ట్రాలలో తెలంగాణలో అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని చూసి కాపీ కొట్టడం జరిగింది. తెలంగాణలో కేసీఆర్ గారు ఈ రైతుబంధు పథకాన్ని అమలులోకి తేకపోతే మిగతా రాష్ట్రాలలోని ఆ పాలకులకు ఆలోచన వచ్చేది కాదు. పాలకులకు ఆలోచన వచ్చిందా లేదా అనేది సెకండరీ. కానీ అక్కడ వచ్చి ఉండే ప్రజానీకానికి ఫలానా రాష్ట్రంలో అమలవుతున్నది, మాకెందుకు అమలు కావడం లేదనే ప్రశ్న సహజంగానే పుట్టుకొస్తుంది. తప్పనిసరిగా ఒక డిమాండు సమాజం నుంచి వస్తుంది. అందుకే ఈరోజు తెలంగాణలో ఇంత సాగు నీరు, కరెంటు, రైతుబంధు, రైతు బీమా ఇవ్వగలిగినప్పుడు భారతదేశ రైతాంగానికి ఎందుకు ఇవ్వలేరు అనే ప్రశ్న ఇవ్వాళ దేశవ్యాపితమైనది. భారతదేశంలో సార్వజనీనమైనది. అదొక ప్రధాన అజెండాగా రూపుదిద్దుకుంటుందనడానికి భూమిక ఇదే.

అదే విధంగా రైతు బీమా పథకం తాము వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇది రూపు దిద్దుకున్నది. ఈ బీమా కోసం ముఖ్యమంత్రిగారు కసరత్తు చేస్తున్న అన్ని సందర్భాలలో మనందరం కూడా ఉమ్మడి సమావేశాలలో ఉన్నాము. ఎల్ఐసి వాళ్లను పిలిచి, ఇతర సంస్థలను పిలిచి అంతిమంగా ఎల్ఐసితో ఫైనలైజ్ చేసేటప్పుడు ప్రపంచంలో ఎక్కడైనా ఈ తరహా పథకం అమలులో ఉన్నదా అని అధ్యయనం చేస్తే ఎక్కడా లేదు. ఒక రాష్ట్రప్రభుత్వమే రైతుల కోసం ప్రీమియాన్ని ఎల్ఐసికి చెల్లించి రైతు మీద ఒక్క రూపాయి భారం పడకుండా రైతు కుటుంబం ఇన్ని చేసినంక కూడా రైతు సజావుగా నడుస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు ఏదైనా అనుకోని సంఘటన జరిగి అతను మరణిస్తే ఆ రైతు కుటుంబం వీధిన పడొద్దని ముందుచూపుతో ఈ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఇవ్వాళ ఈ బీమాతో 96వేలా 63 మంది రైతు కుటుంబాలకు ఇప్పటివరకు 5లక్షల రూపాయల చొప్పున ఒక్కొక్కరికి మనం ఇవ్వడం జరిగింది. ఈ బడ్జెట్‌లో కూడా 15వందల 89 కోట్ల రూపాయలను బీమా కోసం కేటాయించుకున్నాము. ఇప్పటివరకు ఇవన్నీ వసుపాయలను ఇచ్చాం కాబట్టి రైతాంగం అద్భుతంగా పంటలు పండిస్తున్నారు.

రైతులు పండించిన పంటకు కూడా మార్కెట్లో సరైన ధర రానప్పుడు లేదా సరైన మద్దతు ధరకు అమ్ముకునే పరిస్థితి లేనప్పుడు సాక్షాత్తూ ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను పెట్టి కొనుగోలు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు మనం కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం వాల్యూం చూస్తే 1 లక్ష 21వేల కోట్ల రూపాయల విలువైన 6కోట్ల 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.

9.00 రా. అధ్యక్షా, రూ.1,21,000కోట్లు పెట్టాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐకి తీసుకొన్న డబ్బు కొంత ఉంటే, ఉండవచ్చు. కానీ, అది మన మీద వడ్డీ రూపంలో భారం పడుతుంది. ముందు మనం బ్యాంకు లోను తీసుకొని కొంటాం. వారు మూడు నెలలకో, ఆరు నెలలకో విడతల వారీగా విడుదల చేస్తారు. అందులో లాజిస్టిక్స్ మొత్తం మనమీద భారం పడుతుంది. ఇది గాక మక్క, జొన్న, సోయా, శనగల లాంటి ఇతర పంటలని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసింది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినటువంటిది సుమారు రూ.9,479కోట్లు. ఇలా మార్క్‌ఫెడ్ నష్టపోయి రైతంగానికి డబ్బులిచ్చాం. నేను చెప్పేది కొనుగోలు చేసిన కారణంగా మార్క్‌ఫెడ్ మీద పడ్డ భారం, వ్యాల్యూమ్ యొక్క అమౌంట్ కాదు అధ్యక్షా.

అదేవిధంగా రైతంగానికి మొదటి విడత రుణమాఫీ రూ.17,351కోట్లు అందజేయడం జరిగింది. రెండవ విడుత ప్రభుత్వం ప్రకటించింది. రూ.36,000/- వరకు ఉన్నటు వంటి రుణాలను ఇప్పటికే మాఫీ చేయడం జరిగింది. ఇప్పుడు బడ్జెట్‌లో కూడా మనం నిధులు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పెట్టుకున్న వాటిలో రూ. 90,000/- వరకు ఉన్నటువంటి రుణాలను మాఫీ చేయడానికి వెసులుబాటు ఉండేట్లుగా ఆర్థిక శాఖ వారు ఇందులో పొందుపరచడం జరిగింది. ఇటీవల కొంతమంది రుణమాఫీకి సంబంధించి మాట్లాడటం జరిగింది. ఈ వేదిక ద్వారా రైతంగానికి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవ్వరూ ఏ రకమైన ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. రూ.36,000/- నుండి రూ.90,000/- వరకు ఉన్నటువంటి వాళ్లందరి రుణాలు కూడా ఈ రెండవ దఫా రుణమాఫీలో ఈ ఆర్థిక సంవత్సరంలో మీట్ అవడానికి సరిపోయేట్లుగా నిధులు పెట్టామని మనవి చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం విత్తన రంగంలో ఈ దేశానికి ఒక రోల్ మోడల్‌గా తయారయింది. తెలంగాణకు విత్తన రంగంలో 'Seed bowl of India' గా పేరు దక్కింది. అంతేకాకుండా మన రాష్ట్రం నుండి ప్రధానంగా పత్తికి సంబంధించినటువంటి విత్తనాలు, ఈ దేశంలో పత్తి పంట వేసేటువంటి రైతాంగం యొక్క దాదాపు 50శాతం అవసరాలను తెలంగాణ విత్తన రంగమే తీరుస్తుంది. మన దగ్గరి విత్తనాలు చాలా నాణ్యమైనటువంటివి. ఎక్కడ ఏ రకమైన ఇబ్బంది రాకుండా డిపార్ట్‌మెంట్ ద్వారా చాలా రకాల మెళకువలు పాటించి కల్తీ విత్తనాలు లేకుండా మనం దాదాపు సంపూర్ణంగా నిరోధించగలిగాం. ఒకటి, అర ఏమైనా వస్తున్నాయంటే గుంటూరునుండో, రాయచూర్‌నుండో వస్తున్నాయి. లేదంటే ప్రధానంగా గుజరాత్ ప్రాంతం నుండి వస్తాయి. వీటిని కూడా కట్టడి చేయడం కొరకు మనం మన ప్రయత్నం చేస్తున్నాం. ఈ విత్తనానికి సంబంధించి International Seed Testing Lab అని ఒక అంతర్జాతీయ ల్యాబ్‌ను వ్యవసాయ విశ్వ విద్యాలయ ప్రాంగణంలోనే ఏర్పాటు చేయడం జరిగింది. ఇది అంతర్జాతీయ ప్రమాణాలతో కూడింది. ఎందుకంటే, ఈ దేశంలో ఉండేటువంటి విత్తనాలు మన రాష్ట్రానివే కాకుండా ఇతర రాష్ట్రాలకు సంబంధించినవి కూడా వాటి ప్రామాణికతను ధృవీకరించడం కోసం అవసరమైన అన్ని రకాల పరీక్షలు చేసి క్వాలిఫై చేయడానికి మన International Seed Testing Authority(ISTA) ల్యాబ్ ఉంది. ఈ ఇష్టా ల్యాబ్ భౌగోళికంగా ఇది లీడర్ అన్న మాట. అదేవిధంగా ఈ ఇష్టా ఆర్గనైజేషన్ కూడా తెలంగాణ ప్రాంతానికి సంబంధించి నటువంటి మన సీడ్ సర్టిఫికేషన్ అథారిటీకి ఇవాళ్ల మొదటిసారి ప్రపంచంలో

ఒక ఆసియా ఖండం నుంచి అధ్యక్షుడు అయితే, అది తెలంగాణ గిరిజన బిడ్డ డా. కేశవులు ఇష్టాకు ప్రెసిడెంట్ అయ్యారు. ఇది తెలంగాణ ఖ్యాతిని పెంచేటువంటిది. విత్తన రంగ అభివృద్ధినే కాదు, విత్తన రంగంలో ప్రపంచంలో ఉండేటువంటి శాస్త్రవేత్తలకు నాయకత్వం వహించగలరని చెప్పి తెలంగాణ రుజువు చేసింది.

మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి, మార్కెటింగ్ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మనం చాలా అద్భుతంగా ముందుకు నడిపిస్తున్నాం. గతంలో గోడౌన్‌ల యొక్క సామర్థ్యం చాలా తక్కువగా ఉండేది, తమరికి తెలుసు. ఆనాడు మార్కెటింగ్, నాబార్డ్ మరియు వేర్ హౌసింగ్‌తో అన్ని కలిపి 34లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటి ఉంటే, ఈరోజు మనం దానిని 73.69లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి తీసుకురావడం జరిగింది. కానీ, ఇది సరిపోదు. కాబట్టి, ముఖ్యమంత్రి గారు రాబోయే రోజుల్లో ఇంకా అవసరమైతే అదనపు గోడౌన్లు కూడా నిర్మాణం చేయాలని చెప్పి దానికి ఒక ప్రణాళిక రచిస్తున్నారు. ఎందుకంటే, ఈ గోడౌన్లను ప్రధానంగా నిర్మాణం చేసి నిర్వహించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. దేశంలో ఉండేటువంటి ఆహారపు నిలువలన్నింటిని కూడా రెగ్యులేట్ చేయాల్సింది వాళ్లు. కానీ, దురదృష్టవశాత్తు ఈ ఎనిమిది, ఎనిమిదన్నర సంవత్సరాల కాలంలో భారత ప్రభుత్వం నూతన గోడౌన్ల నిర్మాణమే చేపట్టలేదు. చేపట్టకపోగా నూతన గోడౌన్ల నిర్మాణం అనేడిది ప్రభుత్వ రంగంలో చేయవద్దని నిర్ణయం తీసుకొని డిస్కరేజ్ చేస్తే, ప్రైవేటు వాళ్లు హర్యానాలో గానీ, పంజాబ్‌లో గానీ, రాజస్థాన్‌లో, మహరాష్ట్రలో ప్రైవేట్ కంపెనీలకు సంబంధించి నటువంటి వాళ్లు చాలా పెద్దఎత్తున ఈ ప్రైవేట్ గోడౌన్లు నిర్మాణం చేస్తూ ఉంటే, ఎందుకు ఇంత పెద్దఎత్తున ఇప్పుడు నిర్మాణం చేస్తున్నారు, ఇప్పుడు ఏమి వచ్చిందని అనే ఆలోచన నుండి రైతులకు ఒక ఆలోచన, ఒక అనుమానం పుట్టు కొచ్చింది. అంటే రేపు వీరు ఆహార రంగంలోకి రాబోతున్నారు, వ్యవసాయ రంగంలోకి రాబోతున్నారని అప్పుడు అర్థం అయింది.

కేంద్ర ప్రభుత్వం వాళ్లు మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చేందుకు ప్రాతిపదిక కూడా అందుకోసమే అధ్యక్షా. ఈ దేశంలో ఉండేటువంటి భిన్నమైనటువంటి రంగాలు ఇప్పటికే కార్పొరేట్‌ల పరం అయిపోయాయి. ప్రభుత్వరంగ సంస్థలన్నీ ఒక్కొక్కటి, ఒక్కొక్కటి నష్టాల పేరుతో గానీ, ఇతర పేర్లతో గానీ వాటన్నింటిని భరతం పట్టించారు. ఈ దేశంలో మిగిలి ఉన్న ఏకైక రంగం, కార్పొరేట్లు కాలు మోపనటువంటి రంగం ఒకటే ఒకటి ఆహార-వ్యవసాయ రంగం. ఇది అతిపెద్ద రంగం. ఒక భారతదేశానికే కాదు, భవిష్యత్తులో ప్రపంచ మార్కెట్‌ను శాసించగలిగేటువంటిది భారత ఆహార రంగం. కాబట్టి, దానిని గుప్పిట్లో పెట్టుకోవాలనే ఆలోచనతోటే ఆ నల్ల చట్టాల రూపకల్పన జరిగింది. దాని పర్యావసనం అది.

అందుగురించే, చట్టాలు వచ్చేదానికంటే ముందే పెద్ద కంపెనీలకు సంబంధించిన ప్రైవేట్ గోడౌన్ల నిర్మాణం ప్రారంభమైపోయింది. అందువల్ల భారత ప్రభుత్వం వారు కొత్త గోడౌన్ల నిర్మాణం చేపట్టలేదు. పౌర సరఫరాల గోడౌన్లు కట్టలేదు, సెంట్రల్ వేర్‌హౌసింగ్ గోడౌన్లు కట్టలేదు. ఎక్కడికక్కడ ఆపేశారు. పోయిన ఏడు యాసంగి సమయంలో కేంద్రం పెట్టినటువంటి పంచాయితీని తమరు, లోకమంతా చూశారు. కొనము అని చెప్పడానికి వాళ్లు చెప్పినటువంటి ఒకానొక కారణం, వారి దగ్గర గోడౌన్లు లేవనేటువంటి అంశం కూడా. గోడౌన్లు లేవు కాబట్టి, రైతులు పండించిన పంటను కొనమని తెల్లమొఖమేసి చెప్పారు. ఇది ఎంత అనాలోచితమైనటు వంటిది. కాబట్టి, ముందు చూపుతో భారత ప్రభుత్వం గోడౌన్ల నిర్మాణం చేసినా, చేయకపోయినా మనం మన రాష్ట్రంలో మన ఆహార ఉత్పత్తులకు సంబంధించి, మన ధాన్యాలకు సంబంధించి, మన పప్పు దినుసులకు సంబంధించి అన్ని రకాల వసతులు ఇక్కడ ఉండాలని చెప్పి దూరదృష్టితో తెలంగాణలో గోడౌన్ల కెపాసిటిని పెంచుకోవడం జరిగింది.

అలాగే కొత్త మార్కెట్లను ఏర్పాటు చేసుకోవడం, పట్టణాల్లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా ఒకవైపు veg and non-veg లాంటి integrated markets కట్టడం. ఇంకోవైపు మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా గజ్వేల్, సిద్ధిపేట్‌లో, వనపర్తిలో గానీ ఒక అద్భుతమైనటువంటి integrated markets నిర్మాణం చేయడం జరిగింది.

వీటితోపాటు రైతులు అమ్ముకోవడానికి వచ్చినప్పుడు ట్రాన్‌జాక్షన్స్ అన్నీ కూడా వందశాతం ట్రాన్స్‌పరెంట్‌గా ఉండేందుకు ఈ-నామ్‌ను మనం ప్రవేశపెట్టాం. ఇలా మనం ప్రవేశపెట్టినటువంటి ఈ-నామ్‌కి భారతదేశంలోనే అవార్డు వచ్చింది, ప్రశంసలు వచ్చాయి.

కొవిడ్ 2019, 2020 సంవత్సరాల కాలంలో, ఇంచుమించు 2021 దాకా మరీ కీలకంగా ఎప్పుడైతే లాక్‌డౌన్ ప్రకటించడం జరిగిందో, ఆ సమయంలో తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ అందించినటువంటి సేవలు అపూర్వమైనటువంటివి. వారందరికీ కూడా హ్యాట్సాఫ్ చెప్పాలి. కారణం ఏమంటే, రైతులు కూరగాయలు ఎక్కడినుండి ఎక్కడికి తెచ్చుకోవాలి, ఎక్కడ అమ్ముకోవాలి అవి వినియోగదారుడి వద్దకు ఎలా పోవాలనే దానికి వాతావరణం అంతా haphazard గా ఉంది. ఎవరు బయటకి పోయే పరిస్థితి లేదు. అటువంటి సమయంలో డిపార్ట్‌మెంట్ తరఫున ఒక అద్భుతమైన ప్రణాళిక రచించుకోవడం జరిగింది. అప్పుడు ప్రతిరోజూ 500 నుండి 550 డిసిఎం లాంటి వాహనాలను పెట్టి ప్రాంతాలను గుర్తించుకొని, ఆయా ప్రాంతాలకు ఆ వాహనాలన్నీ పోయి ప్రజలకు కావాల్సినటువంటి అన్ని రకాల పళ్లు, కూరగాయలను, ఉల్లిగడ్డలు, ఎల్లిగడ్డలతోపాటు అవసరమైనటువంటి నిత్యావసర సరకులు మొత్తం కొవిడ్ టైంలో మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ సరఫరా చేసింది. కొవిడ్ సమయంలో వాళ్లు అందించినటువంటి సేవలు చాలా, చాలా అద్భుతమైనటు వంటివి.

పంటల మార్పిడికి సంబంధించిన అంశాలపై కూడా ప్రభుత్వం చాలా సీరియస్‌గా మనకు ఉండేటువంటి రైతు వేదికలను వేదికలుగా చేసుకొని విస్తృతమైనటువంటి శిక్షణా కేంద్రాలు పెట్టుకొని నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలు, రైతు సదస్సుల ద్వారా గత మూడు సంవత్సరాల నుండి విపరీతంగా రైతుల్లోకి ఒక అంశాన్ని తీసుకొనిపోవడం జరిగింది.

9.10 రా. కేవలం సాంప్రదాయక పంటలైనటువంటి వరి, మొక్కజొన్న ఇవే వేసుకుని పండిస్తామంటే సరిపోదు. ప్రపంచానికి, భారతదేశానికి అవసరమైన ఇతర అనేక రకాల పంటలున్నాయి. నూనెగింజలు, పప్పు దినుసులు అవసరమున్నాయి. అవి పండించ వలసిన అవసరం ఉంది. మార్కెట్‌లో వాటికి డిమాండు ఉంది. ఆ పంటలకు కనీస మద్ధతు ధర రావడంలేదని ఇంకెవరినో వెళ్ళి అడగనవసరం లేదు. ఉన్నచోటనే పంటని కొనే పరిస్థితి ఇప్పుడు ఉంది. రాబోయే రోజుల్లో కూడా వీటి ఆవశ్యకత చాలా ఉంది. ఎందుకంటే ప్రపంచానికి, భారతదేశానికి వంట నూనె అనేది.. ప్రపంచంలో ఉండే 800 కోట్ల పైచిలుకు జనాభాలో సగటున ప్రతి మనిషికి 30 గ్రాముల నూనె అవసరం ఉంటుంది. తొమ్మిది రకాల పదార్థాల నుంచి నూనెలు వస్తాయి. సోయా, వేరుశెనగ, నువ్వులు, ఆవాలు, ఆయిల్‌పామ్, కుసుమలు ఇంకా తదితర పంటల నుంచి నూనెలు వస్తాయి. ఈ నూనెలనే మనం భుజిస్తాం. దురదృష్టవశాత్తూ ఐరోపా ప్రాంతాల వాళ్ళు, వాళ్ళ దగ్గర ఆలివ్స్ పండుతాయి కాబట్టి ఆలివ్ నూనెనే శ్రేష్టమైనదని ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ కుట్రలో భాగంగా ఈ వర్తమాన దేశాలలో ఆయిల్ పామ్ విస్తారంగా రాకుండా ఉండటం కోసం, వాళ్ళ మార్కెట్ సురక్షితంగా ఉండటం కోసం దీనిమీద అపోహలు సృష్టించి రైతాంగం పెద్దఎత్తున ఈ పంటను చేపట్టకుండా చాలా కుట్ర చేశారు. అదేవిధంగా భారత్ నుంచి నూనెలను ఇంపోర్టు చేసుకుంటే.. ప్రైవేటు వ్యాపార లాబీలు ఈ దేశంలో రైతులను నూనె గింజల పంటలు పండీయకుండా పరోక్షంగా దెబ్బకొట్టడం జరిగింది. వీటన్నిటినీ గమనించి వ్యవసాయ శాఖ ఒక స్పష్టమైన మార్గదర్శకాలను రైతాంగానికి ఇచ్చి నూనె

గింజలను, పప్పుదినుసులను పండిస్తే కూడా భవిష్యత్తు ఉంది. అవసరం మేరకు మాత్రమే వరి, మక్కను పండించుకుందాం. కానీ ప్రధాన పంటలు అవే అని మొత్తం విస్తారవంతంగా, విస్తీర్ణమంతా ఆ పంటలే వేయొద్దని రైతాంగానికి అద్భుతమైనటువంటి శిక్షణ, సలహాలు, సూచనలు ఇస్తున్నాం. అందులో భాగంగానే ఆయిల్‌పామ్‌ని కూడా మన రాష్ట్రంలో రాబోయే మూడు, నాలుగేళ్ళ కాలంలో ఒక 20 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయాలని సంకల్పించాము. ఈ ఒక్క సంవత్సరమే నిన్న మొన్నటివరకు దాదాపు 62,000 ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తిచేశాము. ఈ మార్చి వరకు అది లక్షమైలురాయిని దాటుతామని అనుకుంటున్నాము. అనేక రకాల అవార్డులు ఈరోజు మన రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి వచ్చాయి. అవన్నీ కూడా మనకు తెలిసినవే. యు.ఎన్.ఓ కి సంబంధించినటువంటి సంస్థలో ఉండే ఫుడ్ అండ్ ఆర్గనైజేషన్ సంస్థ వారు మన రైతుబంధును ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన పథకం అని, అది ప్రజలకు అత్యంత అవసరమైన ఒక విధాన నిర్ణయంగా ప్రశంసించారు. మానవ జాతికి ఉపకరించేటు వంటి గొప్ప పనులలో ఇదొకటి అని చెప్పారు. చప్పట్లు కొట్టరా మీరు (సభ్యులను ఉద్ధేశించి).

అధ్యక్షా, స్కాచ్ అవార్డు కావచ్చు అనేక అవార్డులు తెలంగాణ వ్యవసాయానికి, వ్యవసాయ శాఖకు వచ్చాయి. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవార్డు, అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు, ఇవన్నీ కూడా వివిధ సంస్థలు ఇచ్చినటువంటివి. గౌరవ ముఖ్యమంత్రిగారిని కలవడానికి రెండు వారాల క్రితం పంజాబ్ ప్రాంతం నుంచి రైతాంగ నాయకులు, రైతు ప్రతినిధులు వచ్చారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ సమయంలో బిజీవున్న కారణంగా వారు నన్ను కలిశారు. వారు ఛోటూరాం అవార్డును ముఖ్యమంత్రిగారికి అందజేయమని నాకిచ్చి వెళ్ళడం జరిగింది. ఛోటూరాం బ్రిటిష్‌ప్రావిన్స్ ఉన్నప్పుడు ఉమ్మడి పంజాబ్‌లో రైతాంగ రుణ విముక్తి కోసం పోరాటం చేసినటువంటి ఓ గొప్ప యోధుడు. ఉత్తర భారతదేశంలో ఉన్నవాళ్ళంతా ఛోటూరాం గారిని, మిగతా దేశంలోని రైతులంతా స్వామినాథన్‌గారిని ఆరాధ్యులుగా కొలుస్తారు. వీళ్ళిద్దరినీ రైతు దేవుళ్ళుగా కొలుస్తారు. అటువంటి ఛోటూరాం అవార్డుని పంజాబ్ రైతాంగం వచ్చి ఇస్తూ ఒక మాట చెప్పారు. నాదగ్గరకు వచ్చిన వాళ్ళలో 85, 90 ఏళ్ళ పెద్దమనుషులు కూడా ఉన్నారు. వారు చెప్పారు., మా అనుభవంతో చెపుతున్నాం ఇంత గొప్పగా వ్యవసాయం మారాలని, రైతుల బ్రతుకులు మారాలని, రైతులను ఇంత గొప్పగా మనసుమీద తీసుకుని ప్రేమించే నాయకులను ఈ తరంలో మేము చూడలేదు. చూస్తామని అనికూడ అనుకోలేదు. ఈ రైతులకు దుర్గతి ఎప్పుడు పోతుందో అని బాధ పడుతున్నాంకానీ, ఈరోజు భారత రైతులకు మంచిరోజులు వచ్చాయి. కేసీఆర్ ని చూశాక మాకా నమ్మకం కలిగిందని వారు చెప్పడం జరిగింది అధ్యక్షా. బెనిషాన్ మామిడి కావచ్చు, తాండూరు కంది కావచ్చు, వీటికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. జియోగ్రఫికల్ ట్యాగింగ్ అంటాము, అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. ఒక దేశంలోని ఏదో ఒక ప్రత్యేక పదార్థం అంతర్జాతీయ విపణిలో ఒక బ్రాండ్‌గా ఆ పదార్థాన్ని అన్ని దేశాల వాళ్ళు యాక్సెప్ట్ చేయాలంటే డబ్ల్యు.టి.ఓ వారి ఒప్పందం ప్రకారం దానికి జియో ట్యాగింగ్ ఉండాలి. భారత్, డబ్ల్యు.టి.ఒలో భాగస్వామ్యం ఉంది కాబట్టి ఇక్కడ ఉండే ఆహార ఉత్పత్తులు, ఇతర పరికరాలు, ఇతర కళలు ఏమైనా సరే జియో ట్యాంగింగ్ వచ్చినటువంటి వాటికి చాలా ప్రతిష్ఠ ఉంటుంది. ఈరోజు తెలంగాణలో ప్రత్యేకించి తాండూరు కంది పప్పుకి, తెలంగాణ బెనిషాన్ మామిడికి జియో ట్యాగింగ్ వచ్చింది. వ్యవసాయ ఉత్పత్తుల్లో ఈ రెండిటికీ వచ్చింది. నిర్మల్ కళలకు, పోచంపల్లి చీరకు ఇలా ఇంకొక 16 ఐటమ్స్ ఉన్నాయి. అందులో వ్యవసాయ ఉత్పత్తులు రెండు ఉన్నాయి. ఈ రోజు దేశంలో చాలా మంది వ్యవసాయ పరిశోధకులు కావచ్చు, వ్యవసాయ రంగం పట్ల మక్కువ ఉన్నవాళ్ళు కావచ్చు, వ్యవసాయ శాస్త్రవేత్తలు కావచ్చు, వ్యవసాయ సంఘాల నాయకులు కావచ్చు తెలంగాణ ప్రాంతానికి వచ్చి ఇక్కడ అమలవుతున్న

సానుకూల విధానాలను, ప్రాజెక్టులను, రైతుల యొక్క స్థితిగతులను గమనిస్తున్నారు. ఆ పంజాబ్ రైతులు వెళ్ళేటపుడు ఒక మాట చెప్పారు – ఈ తెలంగాణలో మాత్రమే రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలవడం కాదు, మాలాంటి రాష్ట్రాలలో కూడా ఇలాంటి కార్యక్రమాలు అమలు జరగాలని మేము చాలా బలంగా కోరుకుంటున్నాం. దేశవ్యాప్తంగా రైతులకు సానుకూలమైనటువంటి విధానాలు అమలయ్యే పాలన రాబోయే రోజుల్లో రావాలని కోరుకుంటున్నామని వారంతా చెప్పి వెళ్ళడం జరిగింది అధ్యక్షా. మనమేమో ఈ రకంగా పురోగమిస్తున్నాం. కానీ ఈరోజు కేంద్రప్రభుత్వం చేసిన నిర్వాకం, వాళ్ళు అనుసరిస్తున్నటువంటి విధానాలు ఎంత దుర్మార్గంగా ఉన్నాయో మనమంతా కూడా చూస్తున్నాము.

అధ్యక్షా, బాధాకరం ఏమిటంటే, 2014వ సంవత్సరంలో, 2019వ సంవత్సరంలో పార్లమెంటు ఎన్నికలు జరిగినపుడు బి.జె.పి తమ ఎన్నికల మేనిఫెస్టోలో 10 అంశాలను పెట్టారు. రెండు పార్లమెంటు ఎన్నికలలో 2014లో పెట్టినారు, అమలు చేయలేదు, 2019 లో పెట్టినారు అమలు చేయలేదు. రెండు ఎన్నికల మేనిఫెస్టోలో.. మేనిఫెస్టోలో 10 అంశాలు పెట్టి ఏడో, ఎనిమిదో అమలుచేసి ఒకటో రెండో అమలుకాకపోతే, అవి ఎందుకుకాలేదో ప్రజలకు వివరించి మన్నించమని కోరవచ్చు. లేదా మేము భవిష్యత్తులో చేస్తామని చెప్పవచ్చు. వ్యవసాయ రంగానికి సంబంధించి వాళ్ళు మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క అంశం కూడా ఇప్పుడుండేటు వంటి కేంద్ర ప్రభుత్వం అమలుచేయలేదు అధ్యక్షా. అది ఉపాధి హామీ అనుసంధానం కావచ్చు, రైతులకు 60 సంవత్సరాలు దాటితే పెన్షను ఇస్తామని కావచ్చు, రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తాం అనేది కావచ్చు, స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన ప్రధాన సిఫారసు కావచ్చు. కనీస మద్దతు ధర విషయంలో సి2+50 అనే ఫార్ములాను అమలుచేసి రైతులకు మద్దతు ధరను నిర్ణయించే అంశంలో మద్దతు ధర ఇవ్వడంతోపాటూ, మద్దతు ధరకు చట్టం చేస్తాం అనే అంశాలు కావచ్చు, ఇవేమీ కూడా వాళ్ళు అమలు చేయలేదు. ఎంత దుర్మార్గం అంటే స్వామినాథన్‌గారే స్వయంగా చెప్పారు అధ్యక్షా. వారే స్వయంగా చెప్పారు. వారికిప్పుడు 97 సంవత్సరాలు, ఇప్పటికీ సజీవంగా ఉన్నారు. నేనేదైతే ప్రిన్సిపుల్ చెప్పానో సి2+50 అనేది ఇది కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు, కానీ అది అమలు చేస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలి. వారు చెప్పిన ప్రిన్సిపుల్ ఏంటంటే మనం గుణించేటప్పుడు రైతు యొక్క మొత్తం ఖర్చును లెక్కపెట్టేటప్పుడు పరిగణన లోనికి తీసుకోవాల్సిన అంశాల గురించి ఆయన సాధికారికంగా మెన్షన్ చేశాడు. రైతు తన పొలంలో తాను చేసేటువంటి కష్టం, తను పెట్టే పెట్టుబడి – విత్తనం మీద, ఫెర్టిలైజర్ మీద, నీళ్ళ మీద తాను చేసే కష్టం, తన కుటుంబ సభ్యులు చేసే కష్టం, తను వాడే మోటరు, ట్రాక్టరు, తాను తెచ్చుకునే అప్పు, ఆ అప్పు మీద వడ్డీ, యంత్ర పరికరాలు, ఒకవేళ భూమిని అద్దెకు తీసుకుంటే దాని విలువ వీటన్నిటినీ లెక్క వేసి క్యాపిటల్ ఇన్వెస్టిమెంటు ఒకసారి చేసి ఉంటే దానిమీద ఇంట్రస్టు కూడా కాలిక్యులేట్ చేసి అన్నీ కలిపి లెక్కవేసిన తరువాత, మరొక యాభై శాతం కలిపి, దాన్ని కనీస మద్దతు ధరగా ఇవ్వాలని చెప్పి స్వామినాథన్‌గారు చెప్పారు అధ్యక్షా. మేము అదే చేస్తున్నామని, కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పోర్షన్ మొత్తాన్ని తీసేసి, ఇదే కనీస మద్దతు ధర అని చెబుతూ, దేశంలో ఉన్న రైతాంగం మొత్తాన్ని మోసం చేస్తున్నారు.

9.20 రా. ఇంత బ్లేటెంట్‌గా, ఇంత నేకెడ్‌గా మోసం చేయడం అంటే,ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా అధ్యక్షా? ఇందులో ఆశ్చర్యకరమైన మరొక విషయం ఉంది. వీళ్లు దబాయించి చెబుతున్నారు. లేదు, లేదు మేము స్వామినాథన్‌గారు చెప్పినట్లే ఇస్తున్నాము అంటున్నారు. అంటే పంజాబ్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్స్ అందరూ కూడా అధ్యయనం చేసి, లెక్క తీసి, వాళ్లు చెప్పింది ఏమిటంటే భారత

ప్రభుత్వం అమలుచేస్తున్న కనీస మద్దతు ధర ప్రిన్సిపుల్ అమౌంట్, సి-2 ప్లస్ 50 కానేకాదు, ఇది తప్పు, అని చెప్పారు. విశ్వవిద్యాలయం టీం పోయి, చెప్పింది. స్వామినాథన్‌గారు స్వయంగా చెప్పినారు అని నేను కూడా చెప్పాను. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం మరొకటి ఉంది. ఒక వ్యక్తి ఒకసారి అబద్ధం చెబితే అబద్ధం అంటాం మనం. రెండోసారి కూడా అబద్ధం చెబితే, తరువాత మనం అతని మాటను విశ్వసించం. ఒక ప్రైవేట్ సంస్థగాని, మరొకటి గాని అబద్ధమాడితే, విశ్వసించం. కాని సాక్షాత్తు కేంద్రం, భారత సార్వభౌమ ప్రభుత్వం, 140 కోట్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి ప్రభుత్వం, మేము అమలు చేస్తున్నాము అని ఇప్పటికీ బుకాయించి, చెబుతున్నారు. కాని 2015లో ఇదే అంశం మీద సుప్రీం కోర్టులో ఒక కేసు దాఖలైంది. కనీస మద్దతు ధరకి సంబంధించిన విషయమే.

కేంద్ర ప్రభుత్వం వేసిన అఫిడవిట్‌లో ఏం చెప్పారంటే, ఎంత అన్యాయమంటే, ఈ దేశంలో ఉన్న ప్రజలకు హోల్‌సేల్‌గా అబద్ధం చెప్పినా నడుస్తుంది, take it for granted అంటే ఇంతకుమించిన అన్యాయం ఉండదు. Minimum Support Price cannot be 50 percent more than the cost of produce. కేంద్రం ఈ విధంగా సుప్రీం కోర్టుకి అఫిడవిట్‌లో తెలిపింది. ఇది ఇవ్వడం సాధ్యం కాదని చెప్పారు. ఇంతకు మించిన దారుణం ఏముంటుంది అధ్యక్షా?

అప్పుడప్పుడు నేను కొన్ని ఆర్టికల్స్ రాస్తుంటాను అధ్యక్షా. గత సంవత్సరం జనవరిలో నేను రాసిన ఆర్టికల్- గిట్టుబాటు కాని మద్దతు ధర .. ఈనాడు దినపత్రికలో వచ్చింది. ఇప్పుడు నేను చెప్పిన విషయాలన్నీ చాలా సోదాహరణంగా అందులో రాశాను. కొనుగోలు విధానం బాగోలేదని మనం చెబుతున్నాము. దానికి వాళ్లు సవరించుకుని, ఏం చేయాలో ఆలోచన చేసి, చెప్పమంటే, అది చెప్పడం లేదు. ఇటీవలి కాలంలో, మొన్నటికి మొన్న అంటే 21 జనవరి,2023, The New IndianExpress దినపత్రికలో ఒక ఆర్టికల్ వచ్చింది. చాలా విషాదం ఏంటంటే ప్రధానమంత్రిగారికి Economic Advisory Council అని ఒకటి ఉంటుంది. అంటే ఆర్థిక సలహా మండలి అని ఒకటి ఉంటుంది ప్రధానమంత్రిగారికి. దానికి ఛైర్మన్‌గా డా. వివేక్ డెబ్రాయ్ అని ఒకాయన ఉన్నారు. ఆర్థికవేత్త, ఆయన రాసిన వ్యాసంలో చెప్పాడు- మా మనోగతం ఇది, భవిష్యత్తులో అమలు కాబోతున్నది అని ఒక హెచ్చరిక ఇది. దేశంలో ఉండేటటువంటి రైతుల యొక్క ఆదాయాన్ని కూడా ఆదాయపు పన్ను చట్ట పరిధిలోకి తీసుకొచ్చే విషయం మేము ఆలోచిస్తున్నాము అని చెబుతున్నాడు. ఇంతకంటే అవమానకర స్థితి ఉంటుదా? ఈ దేశంలో రైతుల్ని ఇంతకంటే అపహాస్యం చేయడం, అవమానించడం ఉంటుదా? ఒక వైపు వాళ్లకు కనీస మద్దతు ధర ఇచ్చే చట్టం తీసుకురారు. స్వామినాథన్‌గారు చెప్పినటువంటి సి2 ప్లస్ 50ని అమలు చేయరు. ఇంకోవైపు మీరు చాలా గొప్పగా, గుజరాత్ సమ్మిట్ అని 2013లో పెట్టి, దేశంలో ఉండే ముఖ్యమంత్రులను చాలామందిని పిలిచి, వ్యవసాయ శాస్త్రవేత్తలను పిలిచి, మన్మోహన్ సింగ్‌గారికి చేతకావడం లేదు, యుపిఏ ప్రభుత్వానికి చేతకావడం లేదు, రైతుల ఆదాయాన్ని నేనొస్తే రెట్టింపు చేస్తా, అరవై ఏళ్లకు పింఛన్ ఇస్తా, ఇవన్నీ చెప్పింది అప్పుడే అధ్యక్షా. అయిపోయింది. అధికారంలోకి వచ్చారు. రెండు మేనిఫెస్టోలు పెట్టారు. రెండూ కూడా అమలు చేయలేదు.

ఆర్థిక సలహామండలికి ఛైర్మన్‌గా ఉన్న వివేక్ డెబ్రాయ్‌గారు నేరుగా, ఒక వ్యాసం ద్వారా, ఎక్కడో ఉపన్యాసంలో ఒక మాట దొర్లిందని కూడా కాదు. కాన్షస్‌గా ఒక వ్యాసమే రాశారు. అందులో కోట్ చేసినారు. అంటే రేపు భవిష్యత్తులో రైతాంగం పరిస్థితి ఏందన్నట్లు ? ఒక్క తెలంగాణలో నీళ్లియ్యబట్టి, కరెంటియ్యబట్టి, పెట్టుబడి ఇయ్యబట్టి, బీమా ఇయ్యబట్టి, పంటలు కొనబట్టి, రైతుల మొఖాలు జర తెల్లబడ్డాయి. ఇప్పుడిప్పుడు స్థిరపడుతున్నారు. ఈ దేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల రైతులేం కావాలి? కోటానుకోట్ల రైతుల బతుకులెట్ల? ప్రపంచానికే

ఆహారం పెట్టగలిగే శక్తి ఉన్న దేశంలో ఇంత రైతు వ్యతిరేక భావన కలిగిన ప్రభుత్వం పరిపాలన చేయడం దేశానికి శ్రేయస్కరమా అధ్యక్షా?

ఇటువంటి ప్రభుత్వం అక్కడ ఉన్నప్పుడు, మన రాష్ట్రం, పురోగమించే దిశగా సాగుతున్న ఈ రాష్ట్రానికి వెన్నుదన్నుగా ఉండాల్సిన కేంద్రం, వాళ్ల వైఖరి మన ఎదుగుదలకు ప్రతిబంధకమే అధ్యక్షా. తెలంగాణ రైతుల ఎదుగుదలకి ప్రతిబంధకమే. ఆ వ్యాసం వచ్చినంక ఈ దేశంలో చాలా చర్చలు జరిగినయ్. మన శాసన పరిషత్తులో సభ్యులుగా ఉన్న ప్రొఫెసర్ నాగేశ్వర్‌గారు కూడా రాజకీయ విశ్లేషకులు. తమరికి తెలుసు. వారు స్పందించి, ఒక అద్భుతమైన వ్యాసం రాసినారు. రైతుల వెన్నెముక విరచడానికేనా మీరు పన్నువేయదలచుకున్నది అని. ఇవన్నీ కూడా చాలా గంభీరమైన అంశాలు. రేపు దేశం ఏమై పోతుంది, ఎక్కడికి పోతుందని చెప్పడానికి.

ముఖ్యమంత్రిగారు అందుకే పలుమార్లు చెప్పినారు. రైతాంగానికి భారతదేశం మొత్తం ఉచిత కరెంటిస్తే అందుకయ్యే ఖర్చు రూ. ఒక లక్షా, నలభై వేల కోట్లు, సాలుకి అవుతుందని చెప్పారు. మోదీగారు ప్రధానమంత్రి అయినప్పటి నుండి ఇప్పటివరకు ఇస్తే కూడా రూ.12 లక్షల కోట్లకి మించి ఉండదు. కాని ఒక్క కార్పొరేట్లకి సంబంధించిన అప్పులమాఫీ లెక్క, మొన్న మన ఆర్థిక మంత్రిగారు సభలో చెప్పినారు, రూ.19 లక్షల కోట్ల రూపాయలు. కొద్ది మంది వ్యక్తుల కోసం 19 లక్షల కోట్ల రూపాయల్ని ఈ దేశం నష్టపోయింది. కాని ఈ దేశంలో సంపద సృష్టించి, లోకానికి అన్నం పెట్టే రైతుకి ఒక రూపాయి సాయం చెయ్యడానికి వీళ్లకు మనసు రాదు అధ్యక్షా. వాళ్లు, వాళ్ల పార్టీకి సంబంధించిన ఈ రాష్ట్రంలో ఉండే నేతలు ఈ రాష్ట్రంలో ఉండే రైతాంగానికి సంబంధించిన అంశాల గురించి మాట్లాడండి అంటే, ఒక్కరికీ చేతకాదు. సెక్రటేరియట్ మీద ఉండే ఆ డోమ్ బాగలేదు, దాన్ని కూలగొడదామని ఒకడంటాడు. ప్రగతి భవన్ అద్దాలు పేలుద్దామా అని ఇంకొక పార్టీ వాడంటాడు. ప్రజల జీవితాల్లో మార్పు కోసం ఏం చేద్దామని ఆలోచనగాని, ఆరాటం గాని వీళ్ల మాటల్లో కనిపిస్తుందా అధ్యక్షా?

ఒక నిర్మాణాత్మకమైన ధోరణి, ఇలా చేస్తే ఇంకా బాగుటుంది, లేదా మీరు చేసేది బాగోలేదని, ఇలా చేద్దాం అనే చర్చనే లేదు అధ్యక్షా. తులనాడడము, అసభ్యంగా మాట్లాడడము, అనాగరికంగా మాట్లాడడము, అవహేళన చేసి మాట్లాడడము, వయసు తారతమ్యం లేకుండా మాట్లాడడము, ఏకవచన సంబోధన చేసి, మాట్లాడడము, ఇదంతా వారి అపరిపక్వతను, వాళ్ల అజ్ఞానాన్ని, వాళ్ల మూర్ఖత్వాన్ని తెలియజేస్తుంది. కాని సమాజంలో విజ్ఞులైన ప్రజలుంటారు. వాళ్లందరూ కూడా గమనిస్తున్నారు. విజ్ఞులైన ప్రజలే మిగతా సమాజాన్ని, సమూహాన్ని నడిపిస్తారు. జనసామాన్యం ఎప్పుడూ ప్లెయిన్‌గా ఉంటారు. కాని ఆ జనసామాన్యాన్ని నడిపించే విజ్ఞులు, ఆలోచనాపరులు తప్పకుండా ఇవన్నీ గ్రహిస్తారు. ఇవన్నీ వట్టిగా పోవు.

ప్రేక్షక పాత్ర వహించడానికి ఇక్కడెవరూ సిద్ధంగా లేరు అధ్యక్షా. తప్పకుండా ఈ రాష్ట్ర రైతుల్నే కాదు, ఈ దేశంలో ఉండే రైతులందరికి ఒక బాట చూపించాలనే ఇవ్వాళ బీఆర్ఎస్‌గా అవతరించాము మేము. తప్పకుండా రేపు రాబోయే రోజులలో అద్భుతాలు చేసి, చూపిస్తాము అధ్యక్షా. వీళ్లు చెప్పిన మాట- నల్లధనం రాలేదు, జన్‌ధన్ ఖాతాలో రూ.15 లక్షలు వేసేది జరగలేదు. ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయలేదు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం గిట్టుబాటు ధర లేదు. రైతుల ఆదాయం రెట్టింపు లేదు. అరవై ఏళ్లు నిండిన వాళ్లకి పింఛన్ లేదు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గలేదు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల ఊసే లేదు. ప్రభుత్వ రంగసంస్థల అమ్మకంతో ఉన్న ఉద్యోగాలు ఊడిపోయినయ్. ప్రపంచ ఆకలి సూచిలో 107వ స్థానానికి దిగజారిపోయింది, భారతదేశం. ప్రపంచ స్వేచ్ఛా సూచీలో, లిబర్టీ, 150వ స్థానానికి దిగిపోయింది. ప్రపంచ స్థిరమైన అభివృద్ధి సూచీలో 120వ స్థానానికి దిగిపోయింది. ప్రపంచ శాంతి సూచిలో 135వ స్థానానికి

దిగిపోయింది. ప్రపంచంలో అత్యధికంగా యువత ఉన్న దేశం మనది అధ్యక్షా. కాని కొత్త ప్రపంచం యువత అని ఒక పారామీటర్ తీశారు– Youth of the New World అని. అందులో మన స్థానం 122వ నెంబర్‌కి దిగిపోయింది. అంటే వీళ్లు ఎక్కడికక్కడ సృజనను చంపేసి, ప్రజల్లో విభజించే ఆలోచనను పెంపొందించి, ఒక సరైన దారిలో యువత పయనించే విధంగా మార్గదర్శనం లేని కారణంగా ఇవ్వాళ పెడధోరణులు పెచ్చరిల్లిపోతున్నాయి. మాటలు తప్ప, చేతలు ఏమీ లేవని చెప్పడానికి ఈ తొమ్మిదేళ్ల పాలన రుజువుగా మనకు కనిపిస్తోంది. అందుకోసమే ఇప్పుడుండేటటువంటి కేంద్ర ప్రభుత్వానికి ఒక స్పష్టమైన, ఉత్తమమైన జాతీయ విధానం లేదు, వ్యవసాయానికి.

9.30 రా. నేడు ప్రత్యామ్నాయ పంటలు వేసుకొని......... ఈ దేశంలో ఉండే రైతులకు సంవత్సరానికి 40వేల కోట్ల రూపాయలు, 50వేల కోట్ల రూపాయలు సబ్సిడీలు ఇస్తే అవసరమైన పంటలు, నూనెగింజలు పండించమంటే పండిస్తారు. పప్పు దినుసులు పండించమంటే పండిస్తారు. కందిపప్పు కెనడా, సౌత్ ఆఫ్రికా నుంచి వస్తుంది. చిన్న దేశం టాంజానియా నుంచి కందిపప్పు వస్తుంది. ఇండోనేషియా, మలేషియా, థాయ్‌ల్యాండ్ లాంటి దేశాల నుంచి తినే ఆయిల్ వస్తుంది. సంవత్సరానికి ఒక 50వేల కోట్ల రూపాయలు, 60వేల కోట్ల రూపాయలు ఈ దేశంలో ఉండే మన రైతాంగానికే ఇచ్చి పంటలు పండించమంటే రెండేళ్లలో మనం ఈ పదార్థాలన్నింటిలలో కూడా స్వయం సమృద్ధిని సాధిస్తాము. కానీ సగటున ఒక సంవత్సరం ఎక్కువ, ఒక సంవత్సరం తక్కువ తినే నూనె కోసమే ప్రతి ఏడు లక్ష కోట్ల రూపాయలు విదేశీ మారకద్రవ్యాన్ని చెల్లించి మనం దిగుమతి చేసుకుంటున్నాము. ఇది ఏమి దుర్గతి. వారికి ఎక్కడ ముందు చూపు ఉంది. వార్షిక పంటలు ఉన్నాయి. నూనె వచ్చే మూడు నాలుగు నెలల పంటలు ఉన్నాయి. నాలుగేళ్లకు ఆయిల్ పామ్ వస్తుంది. మిగతా నూనె గింజల పంటలు వంద, నూట ఇరవై రోజులలో వస్తాయి. తొమ్మిదేళ్లకాలంలో తినే నూనెలో కూడా స్వయం సమృద్ధి సాధించలేని వారు Make in India అని అంటున్నారు. ఎక్కడ Make in India? ఇంత విస్తారమైన భూమిని పెట్టుకుని, అద్భుతమైన వనరులు పెట్టుకుని, శ్రమ చేసే మనుషులను పెట్టుకుని, నూనెను, కందిపప్పును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మరోవైపు దేశంలో ఉండే రైతాంగాన్ని అవమానపరుస్తున్నారు. రైతులు వాళ్ల హక్కుల కోసం నిలదీస్తే 750మంది చావుకు కారణమై అంతిమంగా యుపి ఎన్నికల ముందు క్రిందకు దిగి వచ్చి క్షమాపణ చెప్పి తప్పు అయిపోయిందని ఒప్పుకున్నారు.

కార్పోరేట్లకు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ ఏదైతే ఉంటుందో 2019వ సంవత్సరంలో 30శాతం ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబ్‌ను 10శాతానికి తగ్గించి 20శాతం చేశారు. ఎవరి మీద ఉంది వాళ్లకు ప్రేమ. అందుకే ఇటీవలి కాలంలో ఒక రెండు అద్భుతమైన కార్టూన్స్ పత్రికలలో వచ్చాయి. ఒకటి రెండు నిమిషాలలో నేను ముగిస్తాను. (ఒకటి హిందూ దినపత్రిక, మరొకటి ఈనాడు దినపత్రిక కార్టూన్‌లను సభలో చూపిస్తూ) వ్యవసాయ భారం రైతు భారమంతా మోస్తున్న కేసీఆర్ ఈ కార్టూన్ నమస్తే తెలంగాణ దినపత్రికలో వచ్చింది కాదు, ఈనాడు దినపత్రికలో వచ్చింది. One of the reputed news papers of the world హిందూ దినపత్రిక అంటే ఇండియాలోనే చాలా ప్రామాణికత ఉన్న దినపత్రిక. అందులో కూడా కేంద్రం వైఖరి ఏ విధంగా ఉందనే దానికి అద్భుతమైన కార్టూన్ వేశారు. మామూలుగా అయితే బడ్జెట్ కేటాయింపులు జరిగినప్పుడు, బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత రాజకీయ పార్టీలు, విపక్షాలు ఎవరి ప్రస్తావన వారు చేస్తుంటారు. మూసపద్ధతిలో చేసేవారు ఉంటారు, కొంత అధ్యయనం చేసే వాళ్లు ఉంటారు. నిజంగా ఎత్తి చూపే వాళ్లు ఉంటారు. సవరించేవాళ్లూ ఉంటారు. అవన్నీ అదో భాగం. కానీ ఎక్కువగా పత్రికలలో ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ బాగుంది అని చెప్పేది చాలా అరుదైన సందర్భాలలో తక్కువ సందర్భాలలో నేనైతే నా స్పృహతో గత ముప్పై, ముప్పై ఐదు

ఏండ్ల కాలం నుంచి రాజకీయాలను దగ్గర నుంచి చూస్తున్నాను. మన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు వచ్చిన దాని మీద 'హలదారికి అండ' అని ఈనాడు దినపత్రికలో పాజిటీవ్‌గా కోట్ చేయడం జరిగింది.

తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని మనం ఈ రకంగా ఒక ప్రథమ ప్రాధాన్యతా రంగంగా ఎంచుకొని ముందుకు పోతున్నాము. దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా మనం ఉపాధి కల్పించే స్థితికి వచ్చాము కాబట్టే మన చుట్టూ ఉండే నాలుగైదు రాష్ట్రాల ప్రజలు ఇక్కడకు జీవనం కోసం వస్తున్నారు. మన వాళ్లకు భుక్తి, ఉపాధి దొరకడంతోపాటు, లక్షలాది మంది ఇతర రాష్ట్రాల ప్రజలకు జీవనోపాధి వస్తున్నది. 75ఏళ్ల వజ్రోత్సవాలు ఇటీవల మనం జరుపుకున్నాము. ఈ పరిస్థితులలో కూడా రైతే రాజు అనేది ఒక నినాదంగా మిగలవద్దు, నిజంగానే ఈసారి భారతదేశంలో రైతు అనే వాడే రాజు కావాలి, పాలకుడు కావాలి, రైతుల రాజ్యమే రావాలి. అందుకోసమే దేశంలో ఉండే రైతాంగమంతా ఒక అద్భుతమైన మార్పు కోసం ఎదురుచూస్తున్నట్లుగా మనకు అర్థమవుతున్నది. చివరగా

میرا بھارت مہان کیونکہ اس کی پہچان کسان ہے۔ اپنا پیٹ کاٹ کر جو ہمیں کھانا کھلائے وہ ہے کسان۔ زندگی میں کچھ بھی بنئے مگر دل سے کسان ہو۔

(అధికారపార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేశారు)

వ్యవసాయ రంగానికి, సాగునీటి రంగానికి, వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో చాలా సంతృప్తితో కూడిన కేటాయింపులు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి నేను హృదయపూర్వకంగా రాష్ట్ర రైతాంగం పక్షాన ధన్యవాదాలు అర్పిస్తూ, సహకార శాఖకు సంబంధించి కొన్ని అంశాలు ఉన్నాయి. ఇప్పటికే సమయం ఎక్కువ అయినందున గౌరవ సభ్యులు ఎవరైతే కట్‌మోషన్లు ఇచ్చారో దయచేసి వాటిని విత్‌డ్రా చేసుకుని ఈ పద్దులను ఆమోదించడానికి ఏకగ్రీవంగా సహకరించవల్సిందిగా అందరిని ప్రార్థిస్తూ అవకాశం ఇచ్చిన తమరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- సభ్యులందరూ బ్రీఫ్‌గా ప్రశ్నలు అడగండి. ఇంకా పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి మంత్రులు సమాధానం చెప్పాల్సి ఉన్నది.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య :- అధ్యక్షా, పామాయిల్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం ఎమ్ఎస్‌పి ప్రకటించకపోవడం వల్ల రూ.20,000నుంచి రూ.12,000లకు హెచ్చుతగ్గులు జరిగి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కేంద్రప్రభుత్వం ఈ రోజు ఇతర పంటలకు ఏ రకంగా అయితే గిట్టుబాటు ధరను కల్పించడం జరిగిందో ఈ పామాయిల్ విషయంలో కూడా అదే రకమైన కార్యక్రమం మన ప్రభుత్వం నుంచి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం వేంసూర్ మండలం కల్లూరు గూడెంలో ఒక పామాయిల్ ఫ్యాక్టరీకి ప్రభుత్వ రంగంలో హామీ ఇచ్చారు. ఆల్‌రెడీ 25ఎకరాల స్థలం కూడా కేటాయించాము. సత్వరం ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. చివరగా కొబ్బరికి సంబంధించి పరిశోధనా క్షేత్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విభజనకు తర్వాత మనకు రాలేదు. అందుకే కేంద్రప్రభుత్వం నుంచి ఆ కేంద్రం వచ్చే విధంగా చేయాలి. ఎందుకంటే అశ్వారావుపేట, సత్తుపల్లిలో పామాయిల్‌తోపాటు, కొబ్బరి కూడా పెద్దఎత్తున ఉత్పత్తి జరుగుతున్న క్రమంలో ఈ కేంద్రాన్ని తీసుకోవాలని కోరుతున్నాను.

కోతుల బెడదల వల్ల హార్టికల్చరల్ పంటలన్నీ తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, వ్యవసాయశాఖ సమన్వయనం చేసి ఇది తీవ్రమైన సమస్యగా రూపాంతరం చెందినందున ఇందుకు ఒక కార్యాచరణ తీసుకోవాలని కోరుతున్నాను. మార్కెట్ కమిటీల ద్వారా గతంలో వ్యవసాయ లింక్ రోడ్లు నిర్మాణం జరిగేవి. నేడు వేలాది ఎకరాలు పంట పొలాలు ఉన్న రోడ్లు మొత్తం ధ్వంసమై, పంట ఉత్పత్తులను

తీసుకురావడానికి సమస్య అవుతున్నది. ఈ మార్కెట్ కమిటీల ద్వారా ఏదైతే సెస్ వసూలవుతుందో దానికి ఒక కార్యాచరణను రూపొందించి వ్యవసాయ ఉత్పత్తులు నేరుగా రైతులు తీసుకువచ్చే ఈ రోడ్ల నిర్మాణం మీద మార్కెట్ కమిటీల ద్వారా చర్యలు తీసుకునే ప్రతిపాదన పరిశీలించమని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

9.40 రా. **శ్రీ జోగు రామన్న :–** అధ్యక్షా, గతంలో ఆదిలాబాద్ జిల్లా హెడ్‌క్వార్టర్‌లో అగ్రికల్చర్ బిఎస్‌సి కాలేజీని మంజూరు చేయడం జరిగింది. దానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ అకాడమిక్ ఇయర్‌లో దాన్ని ప్రారంభించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. రెండవ విషయం – ఆదిలాబాద్ జిల్లాలోని రైతులు పెద్ద ఎత్తున పత్తి పంటను పండిస్తారని మనకందరికీ తెలుసు. కాబట్టి పత్తి పరిశోధన కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని గతంలో ముఖ్యమంత్రి గారికి, వ్యవసాయ శాఖ మంత్రి గారికి, తమరు కూడా వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు చెప్పడం జరిగింది. కాబట్టి ఆ పరిశోధన కేంద్రాన్ని ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں وزیر زراعت سے یہ کہنا چاہتا ہوں کہ آج کے ڈیمانڈس پر ہماری پارٹی کے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب نے بتایا تھا کہ پچھلے دو سال سے ایل بی نگر، کوہیڈہ میں جو فروٹ مارکٹ تھا، وہاں وہ مارکٹ کے متاثر ہونے کی وجہ سے تاجروں کو پہاڑی شریف میں منتقل کیا گیا ہے۔ مارکٹنگ کے رولس کے مطابق وہاں پر اے جی ایس یا اے ڈی کے ذریعہ ان تاجروں کا رجسٹریشن کرواتے ہوئے ان کی تجارت کو شروع کروانے کی ضرورت ہے۔ ایسے ہی میرے حلقہ کاروان میں جو پھول مارکٹ ہے اور تالہ گنڈہ کی جو ترکاری کی مارکٹ ہے، وہاں پر کسانوں کو رہنے کے لئے کوئی سہولت نہیں ہے۔ اس مارکٹ میں اور شہر حیدرآباد میں جتنے بھی مارکٹس ہیں، چاہے وہ ایرہ گنڈہ ہو یا پھول مارکٹ ہو یا تالہ گنڈہ کی ترکاری کی مارکٹ وغیرہ ہوں، ان میں مسلم تاجروں کو بھی لائسنس دے کر انہیں settle کرنے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ ایک بار پھر فروٹ مارکٹ کے تعلق سے یاد دلانا چاہتا ہوں۔

శ్రీ ఎన్. భాస్కర్‌రావు :– అధ్యక్షా, 5 వేల ఎకరాలకు ఒక AEO ని నియమించాలని నిర్ధారించారు. కాని మా నియోజకవర్గంలో 7 వేలు, 8 వేలు, 10 వేల ఎకరాల భూములకు ఒక ఏఇఓ ఉన్నారు. వారికి పర్యవేక్షణ చాలా ఇబ్బందవుతోంది. కాబట్టి దానిని రీ–ఆర్గనైజేషన్ చేసి 5 వేల ఎకరాలకు చొప్పున AEOను నియమించాలని ఒకటి. రెండవది – మార్కెట్‌లో మా డబ్బులు మమ్మల్ని ఖర్చు పెట్టుకోవడానికి వీలు లేకుండా నిబంధనలు పెట్టారు. మంత్రిగారు ఈ విషయం గురించి త్రీవంగా చర్య తీసుకోవాలి. రైతులు పొలాల నుంచి ధాన్యం తెచ్చుకోవడానికి ఇబ్బందవుతుంది. మా మార్కెట్‌లో మా నిధులు మాకున్నాయి. ప్రభుత్వం నుంచి ఇచ్చే అవసరమే లేదు. మా నిధులు ఖర్చు పెట్టుకోవడానికి మాకు వెసులుబాటు కలుగజేసే విధంగా తక్షణమే చర్య తీసుకోవాలని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల భగత్:– ధన్యవాదాలు అధ్యక్షా. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం మండలం, కంపసాగర్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ ఉన్నది. ఆ కాలేజీని అగ్రికల్చర్ డిగ్రీ కాలేజీగా చేయాలని ఎన్నోసార్లు మంత్రిగారిని కోరడం జరిగింది. అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలో రెడీగా భవనం కావచ్చు, సిబ్బంది కావచ్చు ఒక వంద ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్నది. ఇప్పుడు బాగా డిమాండ్ ఉన్న కోర్సు కాబట్టి మీరు ఒకసారి ఆలోచన చేసి దాన్ని డిగ్రీ కాలేజీగా మంజూరు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను, ధన్యవాదాలు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:– రైతు రుణమాఫీ విషయంలో మంత్రిగారు చాలా దీర్ఘంగా చెప్పారు. కాని రైతు రుణమాఫీకి సంబంధించి చాలా మంది రైతులు ఎదురు చూస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :– ఆ విషయం గురించి ఇంతకుముందే చెప్పారు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- ఎంతవరకు చేస్తారు, ఏ విధంగా చేస్తారనేది పూర్తి స్థాయిలో ఇంకా స్పష్టత రాలేదు. ఇంకొకటి సార్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెటులో చాలా తక్కువగా నిధులు కేటాయించింది. రేపు పొద్దున రాష్ట్రప్రభుత్వంపై ఇబ్బందికర పరిస్థితులొస్తాయి. పత్తి పండించే ప్రాంతాలలోని రైతుల గురించి మనం ఏమైనా ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తున్నామా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి :- అధ్యక్షా, ఆయిల్ పామ్‌కు సంబంధించి కనీస మద్దతు ధర రూ.15 వేలు ప్రకటించే విధంగా కేంద్ర ప్రభుత్వం చేయాలని మనం డిమాండ్ చేస్తున్నాం, రైతు సంఘాలు కూడా డిమాండ్ చేస్తున్నాయి. కాని కేంద్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. తీసుకోవలసి ఉంది. శ్రీ సండ్రా వెంకటవీరయ్యగారి నియోజకవర్గంలో Oil fed Factory నిర్మాణం చేపట్టాలని కోరారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

అదేవిధంగా సభ్యులు భాస్కర్‌రావు గారు AEO రీ-ఆర్గనైజేషన్ గురించి అడిగారు. పునర్విభజన చేస్తున్నాము. ప్రధానంగా ఈ సమస్య ఎక్కువగా నల్గొండ జిల్లాలో ఉంది. 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఉండాలి. కాని అప్పుడు కొన్ని కారణాల చేత 7 వేలు, 8 వేలు, 10 వేల ఎకరాలున్న క్లస్టర్స్ కూడా ఉన్నాయి. వాటిని రీ-ఆర్గనైజ్ చేసి మొత్తం కూడా రేషనలైజేషన్ చేశాం. దానికి సంబంధించిన ఫైల్ గౌరవ ముఖ్యమంత్రి గారి పరిశీలనలో ఉంది. వీలైనంత తొందరగా దీనిమీద నిర్ణయం తీసుకుంటాం. AMC funds నుంచి మార్కెట్ లింక్‌రోడ్లు వేసుకుంటామని భాస్కర్‌రావు గారితో పాటు కొంతమంది మిత్రులు చాలా రోజుల నుంచి అడుగుతున్నారు. వాస్తవం ఇది. ప్రభుత్వం పాలసీ డెసిషన్ ఒకటి తీసుకోవలసి ఉంది. వాళ్ల ఆదాయం వాళ్ల AMC నిధుల నుంచే జనరేట్ కావచ్చు. దానికేమి డిస్ప్యూట్ లేదు. కాని ఆదాయం అక్కడ జనరేట్ అయినంత మాత్రాన అది ప్రభుత్వ శాఖలో ఒక విభాగం. మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఖజానాగా పరిగణించాల్సి వస్తుంది. అది స్వతంత్ర సంస్థ కాదు. అయినా సరే, రైతుల యొక్క ఆవశ్యకత ఉంది కాబట్టి ఇప్పుడు మనకు పంచాయతీరాజ్ లాంటి శాఖ బాగా విస్తరించి అనేక రకాల రోడ్లు, రోడ్డు కనెక్టివిటీ అంతా కూడా రాష్ట్రంలో విపరీతంగా పెరిగింది. అక్కడక్కడ మిగిలిపోయినవి ఏమైనా ఉండి, అత్యవసరమనిపిస్తే తప్పకుండా వాటిని పరిశీలిస్తాం. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోకి రాకుండా, వారు దృష్టి సారించకపోయినా లేదా వాళ్ల బడ్జెట్ పరిమితికి సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే తప్పకుండా మేము పరిగణనలోకి తీసుకొని సమస్యను పరిష్కరించగలమని తెలియజేస్తున్నాను.

కోతులకు సంబంధించి అది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య. కోతుల కోసం మనం ఒకటే తలపెట్టింది, కోతులకు ఫ్యామిలీ ప్లానింగ్ చేయడం తప్ప మరో మార్గం లేదు. దానికోసం చర్యలు తీసుకుంటున్నాం. గౌరవ కౌసర్ మొహియుద్దీన్ గారు అడిగారు. మార్కెట్‌కి సంబంధించి అక్బర్‌గారు కూడా వారి ప్రసంగంలో లేవనెత్తారు. ప్రస్తుతం బాటసింగారం మార్కెట్ చాలా సాఫీగా జరుగుతున్నది. ఏ రకమైన ఇబ్బంది లేదు. పైగా ఆదాయం కూడా పెరిగింది. కాని కోహెడలోని పర్మినెంట్ మార్కెట్ ఏషియాలోనే biggest, wonderful and convenient market. లేఅవుట్ కూడా తయారైంది. త్వరలో ముఖ్యమంత్రి గారి ఆమోదం పొందిన తర్వాత అక్కడ పనులు ప్రారంభిస్తాం.

کوہیڈہ میں اس permanent مارکٹ کی تعمیر کا کام شروع ہو جائے گا۔ وہاں پر ہم ایکشن لے رہے ہیں۔ جلد سے جلد وہ کام ہو جائے گا۔ اس مارکٹ کو notify کرنے کی ضرورت ہے اور وہاں پر جو کاروبار ہوتا، اس کے لئے لائسنس کی ضرورت ہوتی ہے ورنہ وہ قانون کے خلاف ہوگا۔ اس پر سوچ کر کام کرنا ہوگا۔ میں آپ لوگوں سے وقت لے کر آپ کے ساتھ ایک میٹنگ منعقد کروں گا۔ اسمبلی سیشن کے بعد ہمارے سکریٹری اور ڈائرکٹر کو بٹھا کر ہم بات کریں گے اور اس مسئلہ کو حل کرنے کے لئے کچھ نہ کچھ کوشش کریں گے۔

అలాగే కొబ్బరి సాగుకి సంబంధించి ఒకసారి శాఖ అధికారులతో, యూనివర్శిటీ శాస్త్రవేత్తలతో చర్చించిన తర్వాత నేను వారికి లిఖిత పూర్వకంగా మళ్లీ సమాధానం పంపిస్తాను.

అలాగే ఆదిలాబాద్ జిల్లాలో అగ్రికల్చర్ కాలేజీకి సంబంధించి ముఖ్యమంత్రి గారు ప్రామిస్ చేసిందే. అది తప్పకుండా materialize అవుతుంది. రాబోయే అకాడమిక్ ఇయర్‌కి పూర్తి స్థాయిలో అది పని చేయడానికి మేము చర్యలు తీసుకుంటాం. కాటన్ రీసెర్చ్ స్టేషన్ గురించి కూడా సభ్యులు అడిగారు. అది ఇంకా ఆమోదం తెలుపలేదు. దానిని యూనివర్శిటీ వాళ్లతో మాట్లాడి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. ఈ కాటన్ రీసెర్చ్ స్టేషన్ అనౌన్స్‌మెంట్ వారి చేతుల మీద జరగాల్సి ఉంటుంది. దాని ఫైల్ మూవ్ చేస్తాం. తమరు సమయం తక్కువగా ఉందని అన్నారు కాబట్టి నేను ఆ CCI(Cotton Corporation of India) గురించి ప్రస్తావించలేదు. ఈసారి బడ్జెటులో కేంద్రప్రభుత్వం CCI కి ఒక లక్ష రూపాయలు పెట్టింది. అవమానించడం.

(షేమ్...షేమ్.. అంటూ అధికార పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.)

భారతదేశంలో వివిధ రకాల పంటలను పండించే రైతుల పట్ల వారికి ఎంత ప్రేమ ఉందంటే, వరి పండిస్తే కొనమని చెప్పారు. CCI జోక్యం చేసుకొని పత్తి కొనాల్సింది. మద్దతు ధర దొరకనప్పుడు ఆ సంస్థకు వారు ఇచ్చిన చేయూత ఏమిటంటే, ఒక లక్ష రూపాయలు బడ్జెటులో పెట్టడం. పామాయిల్‌కు మద్దతు ధర ప్రకటించమంటే ఇప్పటికీ ప్రకటించడం లేదు. కాబట్టి రాష్ట్రంలో ఉన్న రైతాంగం దిగులు పడాల్సిన అవసరం లేదు. ఖచ్చితంగా ట్రేడర్స్ కొనడానికి సిద్ధంగా ఉన్నారు. ఒకటి ఏందంటే, గత సంవత్సరంలో వచ్చిన ధర ఇప్పుడు వస్తుందేమోనని రైతులు ఎదురు చూస్తున్నారు. అంత రాకపోవచ్చు. కొంత అటు ఇటుగా వస్తుంది గాని కనీస మద్దతు ధర కంటే పైనే ధర వస్తుంది. రైతులు దిగులు పడాల్సిన అవసరం లేదు. రుణమాఫీకి సంబంధించి గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు ప్రస్తావించారు. ఆల్‌రెడీ నా ఉపన్యాసంలో చెప్పాను. కాని మళ్లీ చెబుతున్నాను, దానికోసం బడ్జెట్‌లో పెట్టాం రూ.36 వేల కోట్ల నుంచి రూ.90 వేల కోట్ల వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో పెట్టడం జరిగింది. రూ.90 వేల పైన ఉండేటువంటి దాన్ని మళ్లీ we have to take stock of the situation. తర్వాత ఇప్పుడు మనకు ఉండే పరిమితి మేరకు అది పెట్టుకున్నాం. అందులో చాలా మంది కవరైతారు, మిగిలిన వాళ్లుంటే ఆ తదుపరి దానిమీద నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది, థాంక్యూ.

MR.SPEAKER:- I request the Minister for Panchayat Raj to give reply to the Demands for Grants - Panchayat Raj and also Demands for Grants - Rural Development.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు (పాలకుర్తి):- అధ్యక్షా, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధిశాఖకు సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశమిచ్చిన ముఖ్యమంత్రి గారికి, మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మహాత్మాగాంధీ గారి స్ఫూర్తితో ముఖ్యమంత్రి గారు తెలంగాణలో గొప్ప పాలన చేశారు. గ్రామీణాభివృద్ధికి చాలా విధాలుగా పాటు పడటం జరిగింది. పల్లె ప్రగతి అనే కార్యక్రమాన్ని తీసుకొని గ్రామాలను బాగు చేయడం మీ అందరికీ కూడా తెలిసిన విషయమే. మేము గొప్పగా చెప్పుకోవడం కాదు, మా మీద కేంద్రానికి వ్యతిరేక ధోరణి ఉన్నా తప్పని పరిస్థితిలో ప్రతి సంవత్సరం అవార్డుల మీద అవార్డులు ఇస్తున్నారు. ఈరోజు గ్రామాలు ఎంత బాగున్నాయనేది ప్రతి ఒక్కరూ వారి గుండె మీద చేయి వేసుకొని ఆలోచించుకోవాలి.

9.50 రా. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు గ్రామాలు ఎలా ఉండేవి, తెలంగాణ ఏర్పాటైన తరువాత ఏవిధంగా ఉన్నాయనే విషయాన్ని తెలంగాణ ప్రజలు ఒకసారి రివ్యూ చేసుకోవాలి. ఈరోజు ఈ బడ్జెట్‌ను 31వేల 422కోట్ల రూపాయలతో పెట్టుకోవడం జరిగింది. ఇది గతంలో ఈ రాష్ట్రంలో ఏన్నడూ లేని విధమైన హయ్యెస్ట్ బడ్జెట్, ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేదు. తెలంగాణ రాష్ట్రానికి ఇంత పెద్ద బడ్జెట్ ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ ఆర్థికమంత్రి హరీష్‌రావు గారికి

ప్రత్యేకంగా మా డిపార్ట్‌మెంట్ తరఫున, అందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కేసిఆర్‌గారు ఇంత ఆలోచనతో, ఒక ప్రణాళికతో పల్లెప్రగతి కార్యక్రమం చేపట్టినందున పల్లెలు చాలా బాగుపడ్డాయి, మాఅధికారులు కూడా బాగా కృషి చేశారు. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా శ్రద్ధ చూపించి పంచాయితీరాజ్‌లో చాలా మార్పులు తీసుకొచ్చారు. గతంలో పంచాయితీరాజ్ వ్యవస్థ చాలా దారుణంగా ఉండేది. నూతన చట్టాన్ని తీసుకువచ్చి ఈ పంచాయితీరాజ్ చట్టాన్ని గతంలో 1994లో రూపొందించిన పంచాయితీరాజ్ చట్టాన్ని పల్లెల అభివృద్ధి పంచాయితీరాజ్ చట్టం అవసరాలను గుర్తించి 2018లో నూతన పంచాయితీరాజ్ చట్టాన్ని తీసుకోవడం జరిగింది. ఈ చట్టం చేయడం వల్ల గ్రామాలు ఏ రకంగా అభివృద్ధి చెందాయి, ఏవిధంగా బాగుపడ్డాయి అని ఒకసారి ఆలోచన చేసుకోవాలి. గతంలో గూడేలు, గిరిజన తండాలు ఏవిధంగా ఇబ్బంది పడ్డాయి, ఏదైనా గ్రామ పంచాయితీ హెడ్‌క్వార్టర్ ఉంటే ఆ హెడ్‌క్వార్టర్ అభివృద్ధి చేందేది తప్ప లేకపోతే మిగతా తండాలు, గూడేలు అధ్వాన్నంగా ఉండేవి. ఈరోజు తండాలను, గూడేలను గ్రామపంచాయితీలు చేసిన ఘనత మన గౌరవ కేసిఆర్ గారికి దక్కింది. గిరిజన ఆదివాసులు స్వయం పరిపాలన కోరి ఎన్నో ఏళ్ల తరబడి గత 20 సంవత్సరాలుగా పోరాటం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వంలోని నాయకులు పట్టించుకోలేదన్నది వాస్తవం కాదా భట్టి అన్నను అడుగుతున్నాను. భట్టి గారి నియోజకవర్గంలో తండాలు, గూడేలు ఉన్నయెూ లేదో కాని శ్రీధర్‌బాబు గారి నియోజకవర్గంలోనైతే మొత్తం తండాలు ఉన్నవి. ఈరోజు 3,146 మంది సర్పంచ్‌లకు కేసిఆర్ గారు రాజ్యాధికారం ఇచ్చినందున వారు సంతోషంగా, ఆత్మగౌరవంగా పని చేయడం జరుగుతున్నది. తెలంగాణ రాకముందు 8,690 గ్రామపంచాయితీలు ఉండగా తెలంగాణ రాష్ట్రం వచ్చాక 12, 769కి పెరగడం జరిగింది. ఇదే కాకుండా కార్యదర్శులకు సంబంధించి గతంలో ఎలా ఉండేది, నేను కూడా పంచాయితీ కార్యదర్శి, పార్లమెంట్ సభ్యునిగా, ముప్పై సంవత్సరాల నుండి ఉన్నాను. గతంలో ఒక్క కార్యదర్శి నాలుగైదు గ్రామాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉండేది ఎక్కడ ఉండేవాడో, ఎక్కడ పనిచేస్తుండేవాడో అడ్రసు కూడా లేకపోయేది. 8,690 గ్రామ పంచాయితీలు ఉండగా 3, 440 గ్రామ పంచాయితీ కార్యదర్శిలు ఉండేది. ఒక్కొక్క దానికి నలుగురైదుగురు ఇన్‌ఛార్జిలు ఉండేది. ఈరోజు ఆ దుస్థితి సమూలంగా మార్చేందుకు 9,355 మంది గ్రామ కార్యదర్శుల నియామకం కొత్తగా జరిగింది. ఇవ్వాళ గ్రామ కార్యదర్శుల సంఖ్య 12,769కి పెరిగింది. ప్రతి గ్రామానికి ఒక కార్యదర్శి ఉన్నడు, ఒకవేల కార్యదర్శి లీవ్ పెడితే ఇమ్మీడియట్‌గా వేరే కార్యదర్శిని తీసుకునే విధంగా కలెక్టరుకు పవర్స్ ఇవ్వడం జరిగింది. ప్రతి జిల్లాకు ఒక అదనపు కలెక్టరును నియమించడం జరిగింది. లోకల్ బాడీకి ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను అడిషనల్ కలెక్టరుగా కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా పారిశుధ్య కార్మికుల పరిస్థితి కూడా గతంలో ఏవిధంగా ఉంది ఇప్పుడు ఎలా ఉంది, వారి యొక్క వేతనాలు వెయ్యి రూపాయల నుండి పదిహేను వందల రూపాయల వరకు ఉండేది కాబట్టి ఇప్పుడు ఏవిధంగా ఉన్నాయో ఒకసారి అందరూ రివ్యూ చేసుకోవాలని కోరుతున్నాను. అంతకు ముందు ఉదయం పూట ఒక గంట పనిచేసి తరువాత వ్యవసాయానికో, వారి సొంత పనికి వెళ్లేవారు. గతంలో గ్రామాలలో అధ్వాన పరిస్థితులు ఉండేవి, ఇప్పుడు వారు గౌరవంగా బతికే విధంగా వారి జీతాలు 8,500 చేసిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం.

(అధికార పక్షం వారి నుండి హర్షధ్వానాలు)

ఇతర రాష్ట్రాలలో పరిస్థితి ఇంకా చాలా ఘోరంగా ఉంది. ఏ రాష్ట్రంలో ఎక్కడ కూడా ఈ కార్మికులకు రెండువేలు, మూడువేల రూపాయలకు మించి వేతనాలు లేవు. మన రాష్ట్రంలో పంచాయితీరాజ్‌కు సంబంధించి సర్పంచుల గౌరవ వేతనాలు కూడా గతంలో ఏవిధంగా ఉండేవి, ఇప్పుడు ఎలా ఉన్నాయో చూస్తే తెలంగాణ రాకముందు జిల్లా పరిషత్ ఛైర్మన్‌లకు రూ.7,500 ఉండే, ఈ రోజు లక్ష రూపాయాలు

చేశాము, జడ్‌పిటీసిలకు రూ.2,250 ఉంటే ఇప్పుడు 13,500 రూపాయలకు పెంచాము, మండల ప్రజాపరిషత్తుకు 1,500 రూపాయలుంటే ఇప్పుడు 13,000 రూపాయలు చేశాం, ఎమ్‌పిటిసిలకు 750 రూపాయలుంటె ఇప్పుడు 6500 చేశాము, గ్రామ పంచాయితీ సర్పంచులకు వెయ్యి రూపాయలుంటె ఇప్పుడు 6500 రూపాయలు చేశాము, అంటే వారు గౌరవంగా ఉండాలనే ఉద్దేశంతో ఇది ఏరాష్ట్రంలో లేదు, బిజేపి పాలిత రాష్ట్రాలలో గానీ, కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రాలలో గానీ పోల్చి చూస్తే ఎక్కడా ఈవిధమైన గౌరవ వేతనాలు ఇవ్వడం లేదు. మీకు కూడా తెలిసే ఉంటుంది, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో సర్పంచులకు వెయ్యి నుండి మూడువేల రూపాయల కంటే ఎక్కువ వేతనం లేదు. మన దగ్గర ఆరువేల ఐదు వందల రూపాయల వరకు ఉన్నవి, బ్లాక్ సమితి అంటే పెద్ద సమితీలు మన దగ్గర వెనుకటికి ఉండేవి. ఆ సమితీలు మధ్యప్రదేశ్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్‌లలో ఉన్నాయి, కానీ అక్కడ కూడా ఆరేడు వేల రూపాయలకు మించి వేతనాలు లేవు. మన దగ్గర ఎంపిపిలకు రూ.13000 ఇచ్చాము. వేరే రాష్ట్రాలలో పరిస్థితి చాలా ఘోరంగా ఉంది.

10.00 రా. జిల్లా పరిషత్ ఛైర్మన్లలకు మధ్యప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్‌లలో 10వేల రూపాయలు నుంచి 15 వేల రూపాయల కంటే ఎక్కువ ఎక్కడా ఇవ్వడం లేదు. లక్ష రూపాయలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్ష ధ్వానాలు)

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు, సభ్యులు మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు, అవి ప్రోత్సహించే చప్పట్లు.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- ఇదివరకు గ్రామాల పరిస్థితి ఎట్లా ఉండేది, ఇప్పుడు గ్రామాల పరిస్థితి ఏ విధంగా ఉన్నదని శాసనసభ్యులు, తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. నేను మొత్తం డిటేల్‌గా వెళ్లను.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

భట్టిగారూ, మీరు పెద్ద మనుషులు ఒక్క నిమిషం వినండీ, రాజకీయాలు ఏవైనా ఉండని, లోపాలు ఉంటే మీరు మాట్లాడండి తప్పులేదు. ఇవాళ గ్రామ పంచాయతీ వ్యవస్థ పల్లె ప్రగతి ద్వారా ఏ విధంగా మార్పు వచ్చిందని మీరు మనస్ఫూర్తిగా మాట్లాడండి. ప్రతి గ్రామంలో మురికి కుప్పలు, పాడుపడ్డ బావులు, బోరుబావులలో పిల్లలు పడి చనిపోవడం వంటివన్నీ కెసిఆర్‌గారు అన్ని రకాలుగా కష్టపడి నిర్ణయం తీసుకోవడం వల్ల రూపు మాపడం జరిగింది. ఇవన్నీ వాస్తవాలు. పిచ్చి మొక్కలు, నీటి గుంటలు గతంలో ఉండేవి, ఇప్పుడు చాలా సిస్టమేటిక్‌గా ఉన్నాయి. ఒక్క నిమిషం వినండి భట్టిగారూ, తలకాయ ఊపడం కాదు, భట్టిగారూ, మీరు ఇవన్నీ రెవ్యూ చేసుకొని అందులో ఏమైనా లోపాలు ఉంటే మాట్లాడండి తప్పులేదు. పారిశుధ్యం విషయంలో గ్రామాలు చాలా చక్కగా తయారయ్యాయి. మేము ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తున్నాము. గతంలో ఊర్లల్లో కరెంటు రాకపోయేది, గ్రామాలల్లో సిసి రోడ్లు లేవు, మురికి కుప్పలతో అధ్వాన్న పరిస్థితులు ఉండేవి. కాంగ్రెస్ హయాంలో పదేండ్లల్లో ఎన్ని రోడ్లు బాగుచేశారు, ఈ ఎనిమిదేండ్లలో మేము ఎంత చేశామనే వివరాలు మీకు ఇస్తాము.

మా నాన్న గారు 30 ఏండ్లు గ్రామ సర్పంచ్‌గా 10 వేల జనాభా ఉన్న పెద్ద ఊరు, మండల హెడ్‌క్వార్టర్‌లో పని చేశారు. మీరు కూడా మా ఊరికి వచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ ఊరికి 30 ఏండ్లు కంటిన్యూగా సర్పంచ్‌గా పని చేసి ఆయన అవస్థ పడ్డారు. మా నాన్న గారు కూడా కాంగ్రెస్ నేత. మొట్టమొదటి సమితికి మా నాన్న ప్రెసిడెంట్‌గా పోటీ చేశారు. భట్టిగారూ వినండి మీ కాంగ్రెస్ పార్టీ కుట్రలు చెబుతున్నాను వినండి... 60 ఏండ్ల క్రితం జరిగిన విషయం చెబుతున్నాను. మా నాన్నను సమితి ప్రెసిడెంట్‌గా కాంగ్రెస్ పార్టీయే నిలబెట్టింది, కాంగ్రెస్ పార్టీలో అది అప్పుడు మొదటి సమితి కొంతమంది కాంగ్రెస్ పార్టీ వారే మరో క్యాండిడేట్‌ను పెట్టి ఓటింగ్ జరిపిస్తే ఇద్దరికీ సమానంగా ఓట్లు పడ్డాయి. మా నాన్నగారిని టాస్‌లో గోల్‌మాల్ చేసి ఓడించారు.

అటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ. అంటేవాళ్లదాంట్లో గుంపులు ఉంటాయి. ఒక గుంపుకు టిక్కెట్ దొరికేది ఉంటే మరో గుంపును ఓడగొట్టేవారు. ఆ విధంగా మా నాన్నను ఆ రోజు పెద్ద సమితి..... వరంగల్ జిల్లాలో ఆరే సమితీలు ఉంటే మొదటి సమితికి పోటీ చేశారు. టాస్ పడితే ఆ టాసులో కూడా గోల్‌మాల్ చేసి మా నాన్నను ఓడగొట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. అప్పటినుంచే కాంగ్రెస్ పార్టీ అంటే నాకు విరక్తి. కాంగ్రెస్ సర్పంచ్‌గా మా నాన్నగారు నిధులు లేక చాలా అవస్థ పడ్డారు. ఈ రోజు గ్రామాల పరిస్థితి ఏందనేది ఒకసారి ఆలోచించాలి. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మా ఊరికి రమ్మని నా కూతురిని, కొడుకును, మనవళ్లు, మనవరాళ్లను అడిగితే, అక్కడ కరెంటు పోతుంది, వాసన వస్తుంది, మంచి నీళ్లు దొరకవనే వారు. వారు బలవంతంగా మా ఊరికి వస్తే డబ్బాలలో తాగడానికి మంచి నీళ్లు తెప్పించేవాళ్లం. ఘోరమైన పరిస్థితి ఉండేది. వాళ్లందరూ వచ్చినప్పుడు కరెంటు పోతుందని జనరేటర్ పెట్టేవాళ్లం. వాళ్లు ఉదయం వస్తే సాయంత్రం వరకు వెళ్లిపోయేవారు, ఈ రోజు వాళ్లను మా ఊరికి రమ్మంటే, వచ్చి వారం రోజులు ఉంటున్నారు. మొన్న ఒకసారి వాళ్లందరూ వచ్చినప్పుడు కరెంటు పోతే జనరేటర్ ఆన్ చేయడానికి వెళితే ఆ జనరేటర్‌ను అయిదారు సంవత్సరాల నుంచి వాడనందున చెదలు పట్టింది. ఈ రోజు 24 గంటల కరెంటు, గ్రామ పరిశుభ్రత, మిషన్ భగీరథ నీళ్లు ఉండడంతో గ్రామానికి వచ్చి బాగా ఎంజాయ్ చేసి వెళుతున్నారు, ఇది వాస్తవం. నేను కాంగ్రెస్ పార్టీవారిని దూషించడంలేదు, రివ్యూ చేసుకోవాలని చెబుతున్నాను. గతంలో 87 ట్రాక్టర్లు ఉండేవి అవి కూడా పెద్ద గ్రామాలకు మాత్రమే ఉండేవి, ఇప్పుడు చిన్న చిన్న గ్రామాలను కూడా కలిపి మొత్తం 12,768 ట్రాక్టర్లు ఉన్నాయి.

(కాంగ్రెస్ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

భట్టిగారూ, చెప్పేది వినండి, బిజెపి సభ్యులు సభలోనే లేరు, వాళ్లవి చాలా విషయాలు మాట్లాడేది ఉండె. కనీసం మీరైనా వినండి. టివిలో చూసైనా ఆ బిజెపి సభ్యులలో మార్పు వస్తుందని నేను అనుకుంటున్నాను. 100 జనాభా ఉన్న గ్రామానికి కూడా ట్రాక్టర్ ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు అన్నప్పుడు, అధికారులతో సమీక్షించి ఇబ్బంది అవుతుందేమో అని మనసులో అనుకునేది కానీ ముఖ్యమంత్రిగారేమో ఏ ఒక్క గ్రామంలో ట్రాక్టర్ లేకపోయినా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బలవంతంగా బ్యాంకులోను ద్వారా 12,768 ట్రాక్టర్లు కొన్నాము. కానీ ఈ ట్రాక్టర్ల నిర్వహణ ఎట్లా అని అనుకున్నాము, కాంగ్రెస్ సభ్యులు కూడా అసెంబ్లీలో అదే అనుమానాన్ని వ్యక్తపరిచారు. గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ భారం అవుతుంది, కిస్తీ కట్టలేక పోతున్నారని కాంగ్రెస్ సభ్యులు మాట్లాడిన రికార్డులు నా దగ్గర ఉన్నాయి.

ట్రాక్టర్లు కొన్న తరువాత వాటి మీద ఆదాయం తెచ్చుకొని ఆ ట్రాక్టర్లకు కట్టాల్సిన కిస్తీని కడుతున్నాము. ట్రాక్టర్ల మిద ఏ విధంగా ఆదాయం వస్తుందనే దాని గురించి చెప్పాలంటే ఆ ట్రాక్టర్లు ఒక ట్రిప్పు హరితహారం చెట్లకు నీళ్లు పోస్తే రూ.600 ఉపాధి హామీ పథకం ద్వారా వస్తాయి. గతంలో ప్రైవేట్ ట్రాక్టర్లను కిరాయికి తీసుకొని ఆ చెట్లకు నీళ్లు పోసేవారు. ఇప్పుడు గ్రామ పంచాయతీ ట్రాక్టరే, ట్రిప్పుకు రూ.600 చొప్పున ఒక్కొక్క ట్రాక్టర్ రూ.20 లక్షలు, రూ.25 లక్షలు సంపాదించిన గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వంద జనాభా ఉన్న తండా వాళ్ల ఊరు పరిధిలో చెట్లు పెట్టుకుంటే అలాంటి తండా కూడా రూ.10 లక్షలు సంపాదించింది. శ్రీధర్‌బాబు గారి దృష్టికి వచ్చిన అంశానికి సంబంధించి సంబంధిత సర్పంచ్‌లు వాళ్లకు ఇచ్చిన ట్రాక్టర్లు వాడుకోవడంలేదనేది నా అభిప్రాయం, వేరే వాళ్ల ట్రాక్టర్లను కిరాయికి తీసుకుంటున్నారు అనుకుంటున్నాను. ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లను వాడుకొని హరితహారంలో చెట్లకు నీళ్లు పోసే కార్యక్రమం ద్వారా ట్రిప్పుకు రూ.600 వస్తే ఆ గ్రామ పంచాయతీకి ఆదాయం పెరుగుతుంది. వేం కూడా ముఖ్యమంత్రిగారు చెప్పినప్పుడు వెనుకాడాము. ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లను వినియోగించుకొన్న సర్పంచ్‌లు బాగా సక్సెస్

అయ్యారు. దాదాపు మూడు వందల కోట్ల రూపాయలు ట్రాక్టర్లు హరితహారం ద్వారా చెట్లకు నీళ్లు పోసి సంపాదించిన ఘటనలు ఉన్నాయనే దానికి నా దగ్గర లెక్కలు ఉన్నాయి. ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు చెప్పినట్లుగా ప్రభుత్వం అందజేసిన ఏ ట్రాక్టర్‌కైతే కిస్తీ మీద పడుతున్నదని అంటున్నారో అలాంటి చోట ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టరును ఉపయోగించుకోకుండా ప్రైవేటు ట్రాక్టరును రెంటుకు తీసుకొని హరితహారం చెట్లకు నీళ్లు పోయిస్తున్నారని అర్థమవుతున్నది.

10.10 రా. అయితే భట్టి గారికి తెలిసిన వారు ఎవరైనా ఉంటే అదే పని చేస్తుంటారు. అయితే, ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డులు కట్టాం, ఆ డంపింగ్ యార్డుతో పొడి చెత్త, తడి చెత్త తయారుచేసి దానిమీద కూడా ఎరువు అమ్ముకొని ఒక్కొక్క గ్రామం 5లక్షలు, 10 లక్షల రూపాయలు సంపాదించిన గ్రామాలున్నాయి. ప్రతిపక్ష సభ్యులకు టైం ఉన్నదంటే ఆ పేర్లన్నింటిని కూడా చెబుతాను.

ఉదాహరణకు ఆదిలాబాద్ జిల్లాలోని ముక్రంకేడ్ గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి 5లక్షల రూపాయలు సంపాదించడం జరిగింది. ఈ విధంగా ప్రతి జిల్లాలో చాలా గ్రామాలున్నాయి. కొన్ని గ్రామపంచాయతీలలో ఏం చేశారంటే తడి చెత్త, పొడి చెత్తను అమ్ముకొని వారి గ్రామ పంచాయతీలో నాలుగైదు లక్షల రూపాయలు వెచ్చించి సోలార్‌ను కూడా పెట్టుకున్నారు. చాలా మంచిగా పనిచేసిన గ్రామపంచాయతీలెన్నో ఉన్నాయి. ఎక్కడో ఒక దగ్గర ఈ బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులను అక్కడక్కడ సర్పంచ్‌లను కావాలని ఎగేసి తప్పుడు వార్తలు రాసి వాళ్ల గౌరవం తీసేసే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ప్రతి గ్రామ పంచాయతీని చాలా మంచిగా తీర్చి దిద్దుకున్నారు. గతంలో గ్రామపంచాయతీలకు ఎంత బడ్జెట్ ఉండేది, ఇప్పుడెంత బడ్జెట్ కేటాయిస్తున్నామనేది ఒకసారి రెవ్యూ చేసుకోవాలని కోరుతున్నాను. చిన్న గ్రామ పంచాయతీకి కూడా సంవత్సరానికి 5 లక్షల రూపాయలు ఇస్తున్నాము. వంద మంది జనాభా ఉన్న గ్రామపంచాయతీకి కూడా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. ఒక గ్రామంలో 5 వేల జనాభా ఉంటే కోటి రూపాయలు అవసరముంటుంది.

గతంలో గ్రామాలలో వీధి దీపాల పరిస్థితి ఏ విధంగా ఉండేదో మనందరికీ తెలుసు. ఈ వీధి దీపాల కోసం మేం 350 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రతి గ్రామంలోని ఇరిగిపోయిన స్తంభాలు, వేలాడిన వైర్లు వంటి వాటన్నింటిని తీసేసి క్రమబద్ధీకరణ చేయడం జరిగింది. ఇప్పుడు గ్రామాలలో పరిస్థితులు చాలా చక్కగా ఉన్నాయి. గిరిజన తండాలు, దళిత వాడల్లో కూడా థర్డ్ వైర్ లేకుండా 51వేల కిలోమీటర్లను మెరుగుపర్చడం జరిగింది.

హరితహారానికి సంబంధించి గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చెట్ల కోసం ఆంధ్ర ప్రాంతానికి వెళ్లేవారు. ఈ సందర్భంగా మన గౌరవ ముఖ్యమంత్రిని ప్రతిపక్ష సభ్యులు కూడా పొగడాల్సిన అవసరమున్నది. మన చిన్నప్పుడు పాఠశాలల్లో చదివేటప్పుడడు అశోకుడు చెట్లు నాటించెను అని చదివాము. కానీ ఇప్పుడు మన కేసీఆర్ గారే అశోకుడి కంటే మించి చెట్లు నాటించారు.

(ఈ దశలో ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నాటించిన చెట్లకు సంబంధించి లెక్క ఉన్నది. కాంగ్రెస్ పాలనలో ఉన్న చెట్లను నరికించేశారు.

శ్రీధర్‌బాబు గారు కోతుల బెడద గురించి మాట్లాడారు. కోతులు గ్రామాలకు ఎందుకొచ్చాయంటే కాంగ్రెస్ పాలనలో అడవులన్నింటిని నరికేయడం వలన వాటికి తినేటందుకు తిండి కూడా దొరకక గ్రామాలకు వస్తున్నాయి. ఆ పాపమంతా కాంగ్రెస్ పార్టీ నాయకులది కాదా అని అడుగుతున్నాను. ఇప్పుడు ప్రతి గ్రామానికి ఒక నర్సరీ ఏర్పాటు చేసి చెట్లన్నీ అక్కడే దొరికే విధంగా ప్రతి జిల్లాలో ఒక నర్సరీని ఏర్పాటు చేశాం, ఇప్పుడు 1656 కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి గ్రామానికి ఒక నర్సరీని ఏర్పాటు చేయడం జరిగింది. 3వేలా

708 కోట్ల రూపాయల ఖర్చుతో పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలు వంటి కార్యక్రమాలను పంచాయతీరాజ్ శాఖ విజయవంతంగా చేసింది. ఇప్పుడు ప్రతి గ్రామానికి ఒక పార్కును కూడా ఏర్పాటు చేసుకున్నాము. ప్రతి మండలంలో ఐదెకరాల భూమిలో పార్కును ఏర్పాటు చేశాం, ఇవన్నీ వాస్తవాలు. ప్రకృతి వనాల కోసం 280 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. మండలానికి అయిదు చొప్పున చాలా పెద్దఎత్తున ఏర్పాటు చేశాం. ఇది నేను చెబుతున్నది కాదు, గ్రీన్ బడ్జెట్‌కు అన్నింటి నుంచి 10శాతం నిధులను కేటాయించుకున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.

(ఈ దశలో ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

(ఈ దశలో గౌరవ కాంగ్రెస్ సభ్యులు శ్రీ డి.శ్రీధర్‌బాబు గారి నుంచి అంతరాయం)

శ్రీధర్‌బాబు గారూ, ఇది మేం చెప్పింది కాదు కేంద్ర ప్రభుత్వ అటవీ మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్రంలో 7.7 శాతం గ్రీనరీ పెరిగిందని చెప్పారు. ఇదొక్కటే కాదు ఇవ్వాళ ఇతర రాష్ట్రాల నుంచి ఆర్టీసీ డ్రైవర్లు గాని ప్రైవేటు డ్రైవర్లు గాని జాతీయ రహదారుల మీద ప్రయాణిస్తున్న సమయంలో రోడ్లకు ఇరుపక్కల పచ్చదనం కనిపించే సరికి ఇది తెలంగాణ ప్రాంతం అని అంటారు. ఆ తరువాత పచ్చదనం కనిపించకుండా ఉంటే తెలంగాణ బార్డర్ అయిపోయిందని అనుకుంటారు. కావాలంటే ఎవరైనా తెలిసిన డ్రైవర్లు గాని ఇతరులు గాని ఉంటే వాళ్లను అడిగి తెలుసుకోండి.

అదే విధంగా XVవ ఆర్థిక సంఘం పల్లె ప్రగతి కార్యక్రమం గురించి నిధులను పెంచుతారని మేం భావించాం కానీ నిధులను కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ఈ XVవ ఆర్థిక సంఘం నుంచి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకు సమానంగా ఇచ్చే రాష్ట్రం భారతదేశంలోనే ఒక్క తెలంగాణ రాష్ట్రమేనని తెలియజేస్తున్నాను.

(ఈ దశలో ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

తమ్ముడు శ్రీధర్, భట్టి అన్నను నేను ఒకటే రిక్వెస్టు చేస్తున్నాను. మేం గొప్పలు చెప్పడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులిచ్చిందో దానికి సమానంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే గ్రామ పంచాయతీలకు, జిల్లా పరిషత్తులకు, మండల ప్రజా పరిషత్తులకు ఇస్తున్నది. ఇతర రాష్ట్రాలలోనైతే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సరిపెట్టుకుంటున్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల ఆదాయ వనరులను కూడా పెంచాము. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ప్రణాళికతో ముందుకు పోతున్నారని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కొత్తగూడెం జిల్లాలోని ఆళ్లపల్లి గ్రామంలో 106 ఓట్లు మాత్రమే ఉన్నప్పటికీ దానిని కూడా గ్రామ పంచాయతీ చేయడంతోబాటు అన్ని రకాల వసతులు కూడా కల్పించాము. జగిత్యాల జిల్లాలోని అడవి రామారం అనే గ్రామంలో 107 ఓట్లు, కైరగూడెం 104 ఓట్లు అంటే ఈ విధంగా చిన్న చిన్న గ్రామాలను కూడా గ్రామపంచాయతీలను చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్రం నుంచి ఒక్కొక్కరికి సంవత్సరానికి 4 రూపాయల చొప్పున ఇచ్చేది. ఇప్పుడు మేం ఒక్కొక్కరికి సంవత్సరానికి 669 రూపాయలు ఇస్తున్నాము.

10.20 రా. నాలుగు రూపాయలు ఎక్కడా, ఆరువందల అరవై తొమ్మిది ఎక్కడ? అంటే, ఈరోజు ఎంత పెరిగింది అనేది ఒకసారి గమనించాలని కోరుతున్నాను. మా నాయన సర్పంచిగా ఉన్నప్పుడు ఎక్కడా ఒక్క రూపాయి రాకపోయేది. గ్రామంలోనే వాళ్లను, వీళ్లను పట్టుకొని చందాలు జమచేసి ఊరు బాగుచేసేది తప్ప, గత సర్పంచ్‌లు రాష్ట్ర ప్రభుత్వం నుండి గానీ, కేంద్ర ప్రభుత్వం నుండి గానీ రూపాయి వస్తుందని ఆశించేవారు కాదు. శ్రీధర్‌బాబు గారి నాయనకు కూడా చాలా అనుభవం ఉంది.

కేంద్ర ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో మన రాష్ట్రానికి రూ.1830కోట్లు కేటాయిస్తే వాటిని ఈ సంవత్సరానికి రూ.1430కోట్లకు కుదించింది. పంచాయతీరాజ్ వ్యవస్థ మీద కేంద్ర ప్రభుత్వానికి ఎంత కక్ష చూడండి. నాలుగు వందల కోట్లు తగ్గించింది. అంతేగాక పిఎఫ్ఎంఎస్ అనే కొత్త పద్ధతిని తీసుకువచ్చి, దానిద్వారా పాత చెక్కులన్నీ చెల్లకుండా అడ్డుపడింది కేంద్ర ప్రభుత్వం. ఎవరితోటి సంబంధం లేకుండా ఇకనుండి ప్రతి నెల గ్రామ పంచాయతీల అకౌంట్లకే నేరుగా నిధులు వెళ్లేట్లుగా ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు మళ్లీ రూ.500కోట్లు అదనంగా ఇచ్చారు.

ఉపాధి హామీ పథకం గురించి ఇంతకుముందు భట్టి గారు అడిగినప్పుడే చెప్పాను. ఈ ఉపాధి హామీ పథకం క్రెడిట్ కాంగ్రెస్ పార్టీదే, నేను కాదనడం లేదు. ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలను దెబ్బతీస్తుంటే, వారి పార్టీ ఎంపీలు అనవసరంగా ఇక్కడ బజార్లపొంటి తిరుగుతున్నారు. ఢిల్లీలో వారి ఎమ్మెల్యేలు, ఎంపీలు ధర్నాలు చేయడం లేదు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తూ, ఏదో రకంగా ఈ పథకాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నది, కూలీల పొట్ట కొడుతున్నది.

గ్రామాల్లో ఉపాధి హామీ పథకంతో కూలీలు కొంత సంతోషంగా ఉన్నారని, దానిని రైతులకు అనుసంధానం చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేశారు ముఖ్యమంత్రి గారు. ఇది మంచి పథకం, దీనిని రైతులకు అనుసంధానం చేయండని ఐదేండ్ల కింద గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రి గారిని కలిసి చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు చెప్పినప్పుడు మంచి పథకమే అని ప్రధానమంత్రి గారు ఒప్పుకున్నట్లుగా మన సిఎం గారు చెప్పారు. ఎందుకంటే, కూలీలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామాల్లో కూలీలు దొరకక పత్తి ఏరేందుకు ఇబ్బందే, పల్లి ఏరేందుకు ఇబ్బందే, నాటు వేయడానికి, కలుపు తీసేందుకు ఇబ్బందే, వీటికి మిషన్లు లేవు. ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేసి రైతుల వద్ద యాభై శాతం నిధులు, ఉపాధి హామీ పథకానివి యాభై శాతం నిధులు కలిపి కూలీలకు అందజేస్తే అటు కూలీలు, ఇటు రైతులు బాగుపడతారని ముఖ్యమంత్రి గారు పదే, పదే ప్రధానమంత్రి గారికి తెలియజేయడం జరిగింది. అయినప్పటికీ, ప్రధాని గారు పట్టించుకోలేదు.

కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల అటు రైతుల మీద దెబ్బ పడింది, ఇటు కూలీల మీద దెబ్బ పడినట్లు అయింది. అది కాంగ్రెస్ పార్టీ బయటపెట్టాలి. ఈసారి కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకం పని దినాలు తగ్గిస్తున్నట్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ, ఎక్కడ కూడా దానికి కాంగ్రెస్ పార్టీ స్పందన లేదు. వారి పిసిసి ప్రెసిడెంట్ గానీ, వారి పార్టీ ఎంపీలు గానీ పార్లమెంట్‌లో నోరైనా విప్పారా? అధ్యక్షా. ఇలా ఉపాధి హామీ పథకాన్ని చాలా ఇబ్బంది పెట్టి సర్వ నాశనం చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం. 13కోట్ల పనిదినాలు ఉంటే, మనం దానిని 14కోట్లు చేశాం. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు భారతదేశంలో అత్యధిక పనిదినాలు కల్పించింది తెలంగాణ రాష్ట్రం ఒక్కటే. ఉపాధి హామీ పథకం మన దగ్గర విజయవంతం అయినట్లుగా ఎక్కడా కూడా విజయవంతం కాలేదు. ఉపాధి హామీ పథకం కూలీల పనిదినాలను కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం 55,000కోట్లు తగ్గిస్తే, ఈసారి 30,000కోట్లకు తగ్గించింది.

కెసిఆర్ గారి పుణ్యమా అని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా, 24గంటల విద్యుత్ ద్వారా పంటలు బాగా పండి, పండిన పంటలను రైతులు రోడ్ల మీద పోసుకొని ఇబ్బంది పడుతున్నారని ఐదు సంవత్సరాలకని రూ.750కోట్లు కేటాయించుకొని అందులో ఈ సంవత్సరానికి రూ.150కోట్లు ఖర్చు పెట్టి కల్లాలను కట్టించడం జరిగింది. మెటీరియల్ కాంపొనెంట్ రాష్ట్రప్రభుత్వం హక్కు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజల హక్కు. లేబర్ కాంపొనెంట్ నిధులను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనల ప్రకారం ఖర్చు చేయాలి.

దానిమీద వచ్చింది మెటీరియల్ కాంపొనెంట్. మెటీరియల్ కాంపొనెంట్ నిధులను ఆపడానికి కేంద్ర ప్రభుత్వానికి హక్కే లేదు. దానిమీద మనం కల్లాలు చేస్తే, ఈ కల్లాలు ఎందుకు చేశారని మొదటిసారి చెప్పలేదు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను చూడడానికి 15, 20 టీములు వచ్చాయి. మొదటి టీం ఏమీ చెప్పలేదు. రెండవ టీం చాలా బాగున్నాయని అన్నారు. మూడవ టీం బాగానే ఉందని చెప్పారు. ఏదైనా దొరకుపట్టుకరమ్మని కేంద్రం మళ్లీ తోలింది. తిరిగారు, తిరిగారు, ఎక్కడికి పోయినా నాణ్యత ఎక్కడా లోపించలేదు. ఎక్కడ చూసినా చాలా బాగా చేశారు, చాలా బాగుంది, చాలా విజయవంతంగా చేశారని చెప్పారు. ఎక్కడ దొరకబట్టిందంటే, ఈ కల్లాలు ఎందుకు కట్టారని పట్టుకుంది. అలా కల్లాలు ఎందుకు కట్టారని కేంద్ర ప్రభుత్వం రూ.1150 కోట్లు ఆపింది. దాంతో గ్రామాల్లోని సర్పంచ్‌లంతా ఇబ్బంది పడుతున్నారని గౌరవ ముఖ్యమంత్రి గారు, మేమందరం కూర్చొని ఒక నిర్ణయానికి వచ్చి ఆ కల్లాలకు ఖర్చు అయిన రూ.150కోట్లు ఆపుకోనైనా మిగతా నిధులు విడుదల చేయాలని కేంద్రాన్ని కోరడం జరిగింది. అయినప్పటికీ, ఎనిమిది మాసాల నుండి గోస పెడుతున్నారు. కల్లాలు కట్టడం తప్పా అధ్యక్షా? క్వాలిటీ లేకపోతే ఇవ్వవద్దనండి. ఏ రాష్ట్రంలో చేయని తీరుగా ప్రజలకు అక్కరకు వచ్చే పని చేసింది ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కేంద్రం నుండి వచ్చిన అధికారులే అన్నారు. ఇతర రాష్ట్రాల్లో చేపలు ఆరబోసుకోవడానికి అనుమతులిచ్చారు. కానీ, మన రాష్ట్రంలో వడ్లు ఆరబోసుకుంటే వారికి ఇబ్బంది అవుతుంది. అంటే, కేంద్ర ప్రభుత్వం ఎంత గోస పెడుతుందో గమనించాలని ఈ సందర్భంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి కూలికి ఒక గడ్డపార, తట్ట ఇచ్చేది. కానీ, మెటీరియల్ కాంపొనెంట్ కింద కూలీలకు గడ్డపార, తట్ట మేము కొనిస్తాము అనుమతినివ్వండని మేము ఎనిమిది సంవత్సరాల నుండి ఎన్ని లేఖలు వ్రాసినా ఇంతవరకు అనుమతి ఇవ్వలేదు కేంద్ర ప్రభుత్వం.

10.30 రా. ఆఖరుకి మెడికల్ కిట్‌లు కూడా ఇవ్వడం లేదు. అంటే ఏదోఒక రూపంలో ఉపాధిహామీ పథకాన్ని ఎత్తేయాలని వీళ్ళు కుట్ర పన్నుతున్నారు. మేము ఒక్కటే చెపుతున్నాము. దీనిమీద అన్ని రాజకీయ పార్టీలు పోరాటం చేయవలసిన బాధ్యత ఉన్నది. రాబోయే రోజుల్లో దేశం అంతా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేయాలనే కక్ష్య సాధింపు ఆలోచనలో ఉన్నారని ఈ సందర్భంగా చెబుతున్నాను. రెండవది, పశువులు నీళ్ళు త్రాగడానికి ట్యాంకులు కట్టిస్తే దానికి కూడా ఆబ్జెక్షన్ చెప్పారు. స్కూళ్ళల్లో, ఆఫీసులలో నల్లాలు పెడతామన్నా దానికీ అడ్డంకులే. స్కూళ్ళల్లో మట్టిపోస్తే కూడా ఆబ్జెక్షన్లే. వారు ఇచ్చిన ఆబ్జెక్షన్ల లిస్టు చూస్తే చాలా ఘోరంగా అనిపిస్తుంది. మా సెక్రటరీ, కమీషనరు గార్లు ఈ విషయాలను మాట్లాడటానికి ఒక పదిసార్లు వెళ్ళి ఉంటారు. అయినా వారు పట్టించుకోలేదు. ఆఖరుకి మునగచెట్టుకు ఒక కట్టె పెడితే కూడా మునగచెట్టుకు కట్టె ఎందుకు పెట్టారని లెటరు రాశారు. అంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో ఒక్కసారి ఆలోచించాలి.

అటెండెన్సు- అటెండెన్సుని అంతగా పట్టించుకోక పోయేది. వస్తావుంటారు, పోతావుంటారు. అయితే అటెండెన్సులో కూడా ఒక నెలరోజుల క్రింద గంట గంటకూ ఫోటోలు తీసి పంపించు అన్నారట. ఎవరెవరు వచ్చారో అని గంట గంటకూ వాళ్ళ ఫోటోలు తీయడం, పంపించడం. ఎంతసేపు పనిచేస్తున్నారు, ఎన్ని గంటలు పనిచేస్తున్నారు, ఎంత పని చేస్తున్నారు అంటే ఎంత ఘోరం అధ్యక్షా ఇది. అందుకే మన ముఖ్యమంత్రిగారు బిజెపిని పారద్రోలేందుకు .. ఇక్కడ నుంచి ఈ పోరాటాలు అవడం లేదు కాబట్టి అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ అని ఈరోజు పోరాటానికి సిద్ధం అయ్యారు. ఈడ నుంచి అయితలేదు, మీరు సప్పుడు చెయ్యక పన్నరు (బిజెపి, కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి).

ఆసరా పెన్షను – ఈ రాష్ట్రం ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడు తెలంగాణ రాష్ట్రానికి 29 లక్షల మందికి మాత్రమే ఆసరా పెన్షన్లు వచ్చేవి, కానీ ఇప్పుడు 44,12,882 మందికి ఆసరా పెన్షన్లు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. పెన్షన్లకు నిధులు కేటాయించడంలో కూడా నెం.1. ఎంతమందికి ఇచ్చారనేది చెప్తున్నా. ప్రతి గ్రామంలో ఈ విషయం తెలుసు. అదే వేరే రాష్ట్రాలలో అయితే ఎన్నో నిబంధనలు, తలకాయ నొప్పి .. వెయ్యిమంది ఓటర్లు, పెన్షనుకు అర్హత ఉన్నవారు ఉన్నాకానీ 50, 60 మందికి మాత్రమే పెన్షను వచ్చే పరిస్థితి కొన్ని రాష్ట్రాలలో ఉంది. మన రాష్ట్రంలో ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, చేనేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇస్తున్నాము, వీరితోపాటూ డయాలసిస్ పేషెంట్లకు, బోదకాల పేషెంట్లకు కూడా ఆసరా పెన్షన్లు ఇవ్వమని హరీష్‌రావు గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో మన బడ్జెట్‌లో పెన్షన్ల కొరకు సంవత్సరానికి రూ.861 కోట్లను కేటాయించేవారు. ఇప్పుడు బడ్జెట్‌లో రూ.12,000 కోట్లు కేటాయించాము. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో సంవత్సరానికి రూ.861 కోట్లు ఉంటే, మా నెల బడ్జెట్ రూ.941 కోట్లు. మా నెల బడ్జెట్‌కి కూడా దగ్గరలో లేదు మీ సంవత్సరం బడ్జెట్. అప్పుడు మీరు నెలకు రూ.200లను మాత్రమే పెన్షను ఇచ్చేవారు. కేంద్ర ప్రభుత్వం కూడా 65 ఏళ్ళు దాటిన వారికి రెండువందల రూపాయలను ఇచ్చేది. వారు 65 ఏళ్ళు దాటిన వారికే ఇచ్చేవారు. అందుకోసం వారు ఎన్నో నిబంధనలను పెట్టేవారు, అవి చాలా ఘోరంగా ఉండేవి. ఎవరన్నా చనిపోయినా ఇవ్వరు. ముసలోళ్ళయినా ఇవ్వరు. ఏదీ ఇవ్వరు. మేమింతే ఇస్తాం అని తెలంగాణ రాష్ట్రంలో 6,60,000ల మందికి మాత్రమే అని ఒక సీలింగ్ పెట్టారు. మనం 44 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాము. వాళ్ళు ఇచ్చేది ఆరు లక్షల మందికే. ఇచ్చే పెన్షను రూ.200 మాత్రమే. ఆరు లక్షల మందికి ఒక్కొక్కరికీ రూ.200 మాత్రమే ఇచ్చేది.

ఈరోజు కేంద్ర ప్రభుత్వం వారు గ్యాస్, డీజిల్ ధరలను పెంచారు. ధరలు పెంచినపుడు ప్రజలను కాపాడుకోవలసిన బాధ్యత వారిది కాదా? వాళ్ళు చేయబట్టే ధరలు పెరిగాయి కదా! కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్కరి పై కేవలం ఒక రూపాయి ఎనభై పైసలు మాత్రమే ఇస్తుంది. 100 రూపాయలల్లో రూపాయి ఎనభై పైసలు ఇస్తుంది. అది వాళ్ళ లెక్క. ఇది ఎంత ఘోరమో మీరందరూ అర్థం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇతర రాష్ట్రాలలో పెన్షన్లు ఏవిధంగా ఇస్తున్నారంటే.. బిజెపి పరిపాలించే రాష్ట్రాల్లో మణిపూర్‌లో 200/-, అస్సాం రూ.250/- నుంచి రూ.550/- వరకు, నాగాలాండ్ రూ.200/- నుంచి రూ.500/- వరకు, మిజోరంలో రూ.300/-, గొప్పలు చెప్పుకునే ఉత్తర్‌ప్రదేశ్‌లో వికలాంగులకే రూ.1000/-, మోడీ, అమిత్‌షా గారి సొంత రాష్ట్రంలో రూ.1000/- అది కూడా వారికి 80 ఏళ్ళు ఉంటేనే. ఛత్తీస్‌ఘడ్‌లో .. ఎంత అనుకుంటున్నారు (సభ్యులను ఉద్దేశించి) ఎంత .. తెలుసా

మిస్టర్ స్పీకర్:– కానీయండి, కానీయండి, మినిస్టరు గారూ..

శ్రీ యర్రబెల్లి దయాకర్ రావు:– ఎంతనో తెలుసా, 300 రూపాయలు. వికలాంగులకు రూ.350/- నుంచి రూ.650/-లు ., ఐ.కె.పి ద్వారా మహిళలను ఆదుకునే రాష్ట్రాలలో దేశంలో నెం.1 మన తెలంగాణ రాష్ట్రం. ఆరోజుల్లో రూపాయి, రూపాయి అని చెప్పి ఎన్.టి.రామారావు గారు మహిళా గ్రూపులను పెట్టారు. వీళ్ళ పిరియడ్‌లో దాన్ని నాశనం చేశారు. మన రాష్ట్రంలో దాదాపు 4,37,000 మహిళా సంఘాలు ఉన్నాయి. 46,10,000 మంది మహిళలు ఆ సంఘాలలో ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 21,000 మహిళా సంఘాలు ఉంటే అవి ఈరోజు 66,000లకు పెరిగాయి. అంటే మూడొంతులు పెరిగాయి. దీర్ఘంగా చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి. ఫ్లిప్‌కార్ట్ అనే పెద్ద కామర్స్ సంస్థతో ఈ సంఘాలు చాలా అభివృద్ధి చెందాయి. కేసీఆర్‌గారు ప్రత్యేక దృష్టి పెట్టి మహిళా సంఘాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేశారు. ఈరోజు పల్లెప్రగతికి, మహిళా సంఘాలకు అవార్డులు వచ్చిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో మన తెలంగాణానే. మహిళా

సంఘాలకు పెద్ద మొత్తంలో రుణాలను, వడ్డీలేని రుణాలను కూడా ఇచ్చాము. పావలా వడ్డీ రుణాలు కూడా ఒక్క తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మాత్రమే ఉన్నాయి. ఇంకెక్కడా లేవు. కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రాల్లో లేవు, బిజెపి పరిపాలించే రాష్ట్రాల్లో లేవు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది. అది కూడా గుర్తు పెట్టుకోవాలని, వాటిలో 98% రికవరీ ఉందని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

10.40 రా. మిషన్ భగీరథ.. ఈ పథకం గురించి చాలా చెప్పవచ్చు. దాని ఫలితాలు ప్రజలందరూ నేడు అనుభవిస్తున్నారు. గతంలో తెలంగాణ రాకముందు ఎన్నో ఇబ్బందులు. నేను పూర్తి వివరాల్లోకి పోను. గ్రామాల్లోకి పోవాలంటే ఎమ్మెల్యేల పరిస్థితి ఆనాడు ఘోరంగా ఉండేది. కుండలు, బిందెలతో ప్రజలు ఎదురొచ్చేవారు. ఏం చెయ్యకున్నా పర్లేదు, మా బోరింగు బాగుచేయించండి, మా మోటరు బాగుచేయించండి అనే పరిస్థితి ఉండేది. కాని ఈరోజు మనం ఒక్కసారి సమీక్షించుకోవాలి. అసెంబ్లీ నడిచేటప్పుడు, మీరు డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నారు. శ్రీధర్‌బాబు గారు మంత్రిగా ఉన్నారు. మేమే ఆ బిందెలు, కుండలు పట్టుకుని అక్కడ కూచునేవాళ్లం. అప్పుడు తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు మీరు కుండలు, బిందెలు పట్టుకుని ఉన్నారు.

ఆరోజు నుండి ఈరోజుకి పరిస్థితి ఏ విధంగా మారింది. మన ఎమ్మెల్యే ఫండ్స్, ఎం.పి. ఫండ్స్, గ్రామ పంచాయతీ నిధులు, మొత్తం ఫండ్స్ అంతా కూడా మంచినీళ్లకే పోయేది. ముఖ్యమంత్రిగారు ఒక దూరదృష్టితో ఆలోచించి, ఆయనే ఇంజనీరై, ఎందుకంటే గతంలో సిద్దిపేటలో చేశారు, ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు. వెంబట పడి పని చేయించారు కాబట్టి దాన్ని స్ఫూర్తిగా తీసుకుని భారతదేశంలో ఎక్కడా లేని తీరుగా.. మన పక్కనే కృష్ణానది పోతుంది. ఈ పక్కనే గోదావరి పోతది. ఈ రెండు నదుల నీళ్లే, బోరింగ్ నీళ్లు తాగించడం లేదు. బోరింగ్ నీళ్లతోటి మనకు అన్ని నొప్పులొస్తయి. ఎనకట తాగినవన్నీ ఊట నీళ్లు. ఈరోజు అవి విషపు నీళ్లుగా మారాయి. ముఖ్యమంత్రిగారు ప్రజలకు వర్షపు నీళ్లు తాగించాలని కృష్ణా మరియు గోదావరి నీటిని ఫిల్టర్ చేసి, ఈరోజు ఇంటింటికి నీళ్లిచ్చిన మహానుభావుడు. అందరూ గుండెమీద చెయి వేసుకుని, ఆలోచించుకోవాలి. ఫ్లోరైడ్ పోయింది. రోగాలు పోయినయ్. నల్గొండ జిల్లాలో ఘోరమైన పరిస్థితి ఉండేది. గతంలో గ్రామపంచాయతీల్లో మోటర్లు కాలిపోయేవి. కరెంటు కోతలుండేవి. ఇవన్నీ కూడా మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. అప్పటిది మేం లెక్క తీసినం. గ్రామాలలో 16 శాతం మాత్రమే నీటి సరఫరా జరిగేది. గత ప్రభుత్వాల కాలంలో. ఇప్పుడు వందశాతం నీళ్లిచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. పాపం అంశాల స్వామి, నల్గొండ వాస్తవ్యుడు. ఈ మధ్యనే చనిపోయాడు. ఆయన పోరాటం చేశాడు. ఆయనకు మనందరం కూడా సలాం చేయాలి. ఆయన పోరాటం కూడా మనకొక స్ఫూర్తి అని మనం గ్రహించాలి. ఆరోజు ప్రధానమంత్రి దగ్గరకు, ముఖ్యమంత్రి దగ్గరకు తిరిగిండు. ఈరోజు ఫ్లోరైడ్ లేకుండా చేసింది మన తెలంగాణ రాష్ట్రం అని మీరు గుర్తించాలి. వంద శాతం ఇంటింటికి నీళ్లిచ్చాం. ముఖ్యమంత్రిగారు ఈ స్కీంను ప్రవేశపెట్టినప్పుడు నేను స్ఫూర్తిగా తీసుకున్నాను. నేను గతంలో తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నా. కాని మిషన్ భగీరథ చూసినంక ఆ స్ఫూర్తితోనే, నేను ముఖ్యమంత్రిగారి మీద అభిమానంతో ఈ పార్టీలో చేరాను అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మిషన్ భగీరథ పథకాన్ని నేను ఆదర్శంగా తీసుకుంటాను. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మంచినీళ్లకు అవస్థ పడ్డారు. ముప్పై ఏళ్ల నుండి నేను ఎమ్మెల్యేగా ప్రజల్లో ఉన్నా కాబట్టి, ఆ మంచినీళ్ల గోస తీర్చారనే ముఖ్యమంత్రిగారి మీద నాకు అభిమానం పెరిగి, ఈ పార్టీలోకి రావడం జరిగింది. ప్రజల కోసం అని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

94 టిఎంసీల గోదావరి నీళ్లను తీసుకొచ్చి ఈరోజు ఇంటింటికి ఇస్తున్నాము. దీనికి అంచనా వేసిన ఖర్చు

రూ.46,123 కోట్లు. అంటే దీనిని రెండేళ్లలోనే పూర్తి చేసి, ఖర్చు కూడా రూ.8,123 కోట్లు తగ్గించి, ఆదా చేసి, రూ.38 వేల కోట్లతో పని చేసినందుకు మనం వారిని అభినందించాలి. రేట్లు పెరిగినాయని పెంచలే. ఒక ఆలోచనతో ముఖ్యమంత్రిగారు చేశారనేది కూడా మనం గుర్తించాలి. ఇది మీరంతా ఒక నిమిషం వినాలి. అంగన్‌వాడీలకు ఇస్తున్నాం, స్కూళ్లకు ఇస్తున్నాం, వైకుంఠధామాలకు ఇస్తున్నాం, చర్చిలకు, టెంపుల్స్‌కు ఇస్తున్నాం, మసీదులకు ఇస్తున్నాం, గ్రామం లోపల ప్రతి ఒక్కరికి కూడా మిషన్ భగీరథ నీటిని ఇవ్వడం జరిగింది. అందువలన గ్రామాల్లో అన్ని రోగాలు మాయమైనాయి. నేను కాదు చెప్పేది.

ఈ పథకం క్రింద మొత్తం 18 వేల మంది పనిచేస్తున్నారు. ఈ సిబ్బంది అంతా ఎవరనుకుంటున్నారు? కాంట్రాక్టర్‌దే బాధ్యత. ఏదన్నా రిపేరు వచ్చినా, మరమ్మతు చేయవలసిన బాధ్యత వారిదే. 24 గంటలలోపు పునరుద్ధరించే బాధ్యత కాంట్రాక్టర్లకు అప్పగించబడింది. దీనిని కాపీ కొట్టి, కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ అని తీసుకొచ్చింది. ప్రతి మనిషికి మనం వంద లీటర్లు ఇస్తుంటే, వాళ్లు యాభై లీటర్లు ఇస్తున్నారు. కేంద్రం యొక్క కక్ష ధోరణి గురించి కూడా మనం ఒకసారి ఆలోచించాలి. జల్ జీవన్ మిషన్ పెట్టినప్పుడు, ఇది తెలంగాణ రాష్ట్రాన్ని చూసి, ఆదర్శంగా తీసుకుని మేము పెడుతున్నామని కేంద్రం పదేపదే చెప్పి, కేంద్ర ప్రభుత్వం రూ.32,959 కోట్ల నిధులు విడుదల చేస్తే, తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇవ్వకపోయినా పరవాలేదు కాని, పొగడ్తలైతే బాగా పొగిడారు. ఎక్కడ మీటింగయినా, ఆ జల్ జీవన్ మిషన్ కొరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని, పనిచేయాలని ప్రతి మంత్రి, ప్రధానమంత్రిగారు కూడా చెప్పడం జరిగింది.

MR.SPEAKER:- Kindly conclude.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు:– మిషన్ భగీరథకు అవార్డుల మీద అవార్డులు వచ్చాయి. అవన్నీ కూడా మీకు తెలుసు. దీని గురించి ప్రధానమంత్రిగారు చెప్పారు, కేంద్ర మంత్రిగారు చెప్పారు. పార్లమెంటులో కేంద్ర మంత్రిగారు దీనిని పొగుడుతూ, ఫ్లోరైడ్ లేకుండా చేసి, ఇంటింటికి నీళ్లిచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని కితాబు ఇవ్వడం జరిగింది. అయ్యా, అవార్డుల మీద అవార్డుల వచ్చినయ్. చదవాలంటే ఎంతో ఉంది, చదవమంటారా?

మిస్టర్ స్పీకర్:– వద్దు లేండి. ఇదివరకు చెప్పారు.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు:– వంద అవార్డులు వచ్చినయ్. వాటి వివరాల్లోకి నేను పోను. మొన్న భారతదేశం మొత్తం మీద ఇరవై అవార్డులిస్తే, అందులో మన రాష్ట్రానికి 19 వచ్చాయి. పల్లె ప్రగతి. అంతకుముందు ఏముండేది? మన గ్రామాలకు ఒక్క అవార్డు రాలేదు. ఇవ్వాళ ఏ విషయంలో తీసుకున్నా మా పంచాయతీరాజ్ డిపార్టుమెంట్, ముఖ్యమంత్రిగారి కృషితోటి ఇది సాధ్యపడింది. నేను ప్రత్యేకించి అభినందించేది ఏమిటంటే ఇంత గొప్పగా చేసినా, మా ముఖ్యమంత్రిగారికి, కేటీఆర్‌గారికి, మా ప్రశాంత్‌రెడ్డి గారు దీనికి వైస్ ఛైర్మన్‌గా ఉన్నారు. నేను ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు చెబుతున్నాను. అలాగే స్మితా సబర్వాల్‌గారు సెక్రటరీగా బాగా కష్టపడ్డారు. రాత్రింబవళ్లు వారు కష్టపడ్డారు. ఎండావాన లేకుండా, గ్రామాలు తిరిగి ప్రతి ఇంటికి నీళ్లు రావడానికి వారి భాగస్వామ్యం కూడా ఉంది. వారు దీనిని సక్సెస్ చేశారు. ఈఎన్సీగారు, ఇంజనీర్లు, అధికారులు, ప్రతి ఒక్కరూ కూడా కృషి చేసినందుకు నేను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అదే తీరుగా మాకు ఈ అవార్డులు రావడానికి కారణమైన మా సెక్రటరీలకు, మా కమీషనర్లకు, మా డిపిఓలు, డిఆర్‌డిఏ పి.ఓ.లకు, ఎంపిడిఓలు, ఎంపిపీలు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, మా గ్రామ కార్యదర్శులు, సఫాయి కార్మికులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ అవార్డుల వలన నా గౌరవం కూడా పెరిగింది. నేను ఎందుకంటున్నానంటే ఇదొక మంచి శాఖ. నాకు ముఖ్యమంత్రిగారు అప్పచెప్పారు. నేను ఇంత సక్సెస్ అవుతుందని కలలో కూడా అనుకోలేదు. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ప్రణాళికను నేను గాని, మా

డిపార్టుమెంట్ అధికారులు, సర్పంచ్‌ల దగ్గర నుండి ఎమ్మెల్యేల దాకా, అందరూ కృషి చేయడం వల్లనే వచ్చింది. ముఖ్యమంత్రిగారికి ఈ సందర్భంగా నేను నమస్కారాలు తెలియజేస్తున్నాను. దీనిని ప్రవేశపెట్టే అవకాశం ఇచ్చిన స్పీకర్ గారికి కూడా నమస్కారాలు.

10.50 రా. **శ్రీ వై. అంజయ్య:–** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో ప్రతి గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత అభివృద్ధి కార్యక్రమాల వంటివి జరిగాయి. మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే గత 25సంవత్సరాల క్రితం తెచ్చిన జి.ఓ. ప్రకారం 5 లక్షల రూపాయల వర్క్ వ్యాల్యూ ఉంటేనే నామినేషన్ ఇచ్చే పద్ధతి ఉండేది. గతంలో 5లక్షల రూపాయలతో కమిటీ హాల్ నిర్మాణం అయ్యేది, ఇంకా మరెన్నో పనులు జరిగేవి. కానీ ఆ 5 లక్షల రూపాయలతో ఇప్పుడు పనులు కావడం లేదు. ఆ 5 లక్షల రూపాయలకు మరో అయిదు లక్షలు రూపాయలు పెంచినట్లైతే టెండర్ తీసుకుంటారు లేనియెడల వాళ్లు కూడా పని చేయనందున పనులన్నీ ఆగిపోతున్నాయి. కాబట్టి దయచేసి దానిని 25 లక్షల రూపాయలకు పెంచాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. వీటితోబాటు కొన్ని కొత్త మండలాల భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని కూడా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య:– అధ్యక్షా, ఎవరైతే గ్రామ దీపికలుగా ఉన్నారో వాళ్లే పెద్దఎత్తున వివిఓలుగా పని చేస్తున్నారు. వారి వేతనం రూ.3,900లకు పెంచే విషయంలో పెద్దఎత్తున సంఘాలు ఉన్నందున ఈ విషయాన్ని పరిశీలించమని కోరుతున్నాను. ఐకెపి ఉద్యోగుల అంశాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఇ-కంప్యూటర్ ఆపరేటర్స్‌కు శాలరీ సమస్య ఉన్నది, కాబట్టి ఆ సమస్యను పరిష్కరించమని కోరుతున్నాను. పంచాయతీ సెక్రటరీలకు సంబంధించి వాళ్ల ప్రొవిజన్ ప్రకారం రెండేళ్లు పని చేసిన తర్వాత మూడో సంవత్సరం నుంచి వారి వేతనం పెంచే విధంగా ప్రొవిజన్ పెట్టడం జరిగింది. ఈ విధంగా పని చేస్తున్న వాళ్ల సర్వీసును పరిగణించాలనే విషయాన్ని పరిశీలించమని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత :– అధ్యక్షా, నేడు మన రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందంటే అందులో ముఖ్యపాత్ర మహిళలది, మహిళాసంఘాలది. ఈ మహిళాసంఘాలపైన మానిటర్ చేస్తూ పని చేస్తున్న గ్రామాలలో ఉన్న వి.ఓ.ఏలకు, పట్టణప్రాంతాలలో పని చేస్తున ఆర్‌పిలకు మన ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం రూ.3000లు, వాళ్ళు ప్రతి కార్యక్రమంలో కూడా పాల్గొంటున్నారు కాబట్టి దయచేసి వారి వేతనాన్ని పెంచాల్సిందిగా మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :– అధ్యక్షా, ముఖ్యంగా దయాకర్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ యుపిఏ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని ఇప్పుడున్న భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :– భట్టిగారూ, క్లారిఫికేషన్ అడగండి. మళ్లీ విశ్లేషణకు వెళుతున్నారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:– లక్షా పదకొండు వేల కోట్ల రూపాయల నుంచి బడ్జెట్‌లో అరవై వేల కోట్ల రూపాయలకు కుదించారు. అంటే దాదాపు నలభై వేల రూపాయల నుంచి నలభై అయిదు వేల దాక మైనస్ చేశారు. ఇది ఈ దేశంలో ఉన్న పేదవాళ్లందరిపైన కక్ష తీర్చుకునే చర్య. ఇటువంటి చర్యను ముక్తకంఠంతో సభ ఖండించాలని కోరుతున్నాను. నిజంగా కేంద్రప్రభుత్వంపైన అన్ని రాజకీయ పార్టీలు పోరాటం చేసి ఇజియస్‌ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అలాగే ఐకెపికి సంబంధించి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ అందరికి వడ్డీలేని రుణాలు పెద్దమొత్తంలో ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. మిషన్ భగీరథలో 18 వేల మంది పని చేస్తున్నారని చెబుతున్నారు. ఆ

ఉద్యోగులందరిని వీలైతే పర్మినెంట్ చేసి, జీతాలు పెంచాలని కోరుతున్నాను. విఆర్ఏల స్కేల్ గురించి గతంలో చెప్పారు. మరొక్కసారి పరిశీలన చేసి వాటికి సంబంధించి మంత్రిగారిని చెప్పాలని కోరుతున్నాను. జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు సంబంధించి రాష్ట్రంలో సేమ్ డిపార్ట్‌మెంట్ ద్వారా నియమించిన వాళ్లల్లో కొద్దిమందిని అవుట్‌సోర్సింగ్ జూనియర్ పంచాయతీ సెక్రటరీలుగా తీసుకున్నారు. సేమ్ ఎగ్జామ్‌తో, సేమ్ మెరిట్‌తో ఖాళీలైన పోస్టులకు భర్తీ చేసుకునే క్రమంలో వాళ్లను అవుట్‌సోర్సింగ్ జూనియర్ పంచాయతీ సెక్రటరీలుగా తీసుకున్నారు. ముందు తీసుకున్న వాళ్లకు దాదాపు రూ.28,000లు జీతం ఇస్తున్నారు. తర్వాత తీసుకున్న వాళ్లకు రూ.10,000లు ఇస్తున్నారు. దాదాపు వాళ్లు 1100దాకా ఉన్నారు. వాళ్లను కన్సిడర్ చేయండి.

(మైక్ కట్ చేయడమైనది)

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, పెద్ది సుదర్శన్‌రెడ్డిగారు, రఘునందన్‌గారు, భట్టి విక్రమార్కగారు, సునీతగారు అంజయ్య యాదవ్‌గారు, సండ్రవెంకట వీరయ్యగారు, అనేక విషయాలు చెప్పడం జరిగింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER:- I have given sufficient time.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- విఓఏల వేతనాలు పెంచాలని చెప్పారు. అది పరిశీలనలో ఉన్నది. అదే విధంగా పావలా వడ్డీకి సంబంధించి గతంలో చేశాము. ఇప్పుడు ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.1,500కోట్లు కేటాయించాము. బడ్జెట్ స్పీచ్‌లో కూడా మీరు వినే ఉంటారు. తప్పకుండా వాటికి వినియోగించడం జరుగుతుంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, హరితహారం క్రింద పెంచిన మొక్కలను కొన్నింటిపైన ఒక రకమైన భ్రమలు, ఒకరకమైన ఆలోచన బయట రాస్తున్నారు. అందులో పర్టిక్యులర్‌గా కోనోకార్పస్ ప్లాంట్ గురించి రాస్తున్నారు. అది పెరగటం వల్ల పెద్దఎత్తున లంగ్స్ ప్రాబ్లమ్ వస్తుందని చెబుతున్నారు. ఇది వాస్తవమా కాదా, తెలియదు. దయచేసి మీరు వీటికి ప్రాధాన్యత ఇచ్చి బాగా అన్ని గ్రామాలలో పెంచుతున్నారు కాబట్టి ఒకవేళ అదే నిజమైతే పెద్ద ప్రమాదానికి మనం తెరలేపిన వాళ్లమవుతాము. ఈ విషయాన్ని ఆలోచన చేసి పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, ఆ మొక్కల విషయంలో ఇప్పుడు కొత్తగా వాటిని ఏమి పెట్టడం లేదు. గతంలో పెట్టిన మొక్కలనే చూసుకోవడం జరుగుతున్నది. దాని గురించి కూడా క్లారిటీ లేదు. కొత్త వాటిని ప్రోత్సహించే ఏర్పాటు జరగడం లేదు.

MR.SPEAKER:- I request the Minister for Transport to give reply to the Demand for Grants for Transport Administration. అజయ్‌గారూ, తమరైనా కొంచెం త్వరగా ముగించండి.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం):- అధ్యక్షా, నాకు అవకాశం ఎప్పుడూ చివర్లోనే ఇస్తారు. ఇది నాలుగోసారి. .....

మిస్టర్ స్పీకర్:- ట్రాన్స్‌పోర్ట్ అంటేనే చాలా స్పీడ్‌గా ఉంటుంది కదా!

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, నేను చాలా బాధ్యతగా ఉంటాను. పది, పదిహేను నిమిషాల కంటే ఎక్కువ సమయం తీసుకోను. ఈ ట్రాన్స్‌పోర్ట్ పద్దు మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈరోజు బ్యాచ్ ఆఫ్ డిమాండ్ల మీద మాట్లాడిన గౌరవ చెన్నమనేని రమేష్, పెద్దిసుదర్శన్‌రెడ్డి, అక్బరుద్దీన్ ఓవైసీగారు, రఘునందన్ రావుగారు, చల్లా ధర్మారెడ్డిగారు, నన్నపనేని నరేందర్‌గారు, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుగారు, భట్టి విక్రమార్కగారు వివిధ పద్దుల మీద మాట్లాడారు. ప్రత్యేకించి ఈ పద్దులకు సంబంధించిన విషయంలో మీఅందరికి తెలుసు రవాణా శాఖకు సంబంధించి రెండు యాస్పెక్ట్స్ ఉంటాయి. ఒకటి

రవాణా శాఖ, రెండవది ఆర్‌టిసి. మొత్తం రవాణా శాఖకు సంబంధించిన పద్దు క్రింద రూ.1644.46కోట్లు ప్రతిపాదించడం జరిగింది. ఇందులో రవాణా శాఖకు సంబంధించి ప్రత్యేకించి 38 డిటిఓ కార్యాలయాలు, 22యూనిట్ కార్యాలయాలు ఉన్నాయి. 15చెక్‌పోస్టులు మరియు రవాణా కమీషనర్ కార్యాలయం మొత్తం 817మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఏటా ప్రభుత్వానికి ఎక్స్‌చెక్కర్‌కి ఇన్‌కమ్ సంపాదించే ప్రధానమైన ఆదాయవనరుగా మా శాఖ పని చేస్తున్నది. 2014-15వ సంవత్సరంలో ఈ రాష్ట్రంలో 72లక్షల వాహనాలు ఉంటే, 2022-23 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఒకకోటి యాభై మూడు లక్షల వాహనాలు ఉన్నాయి. అంటే అప్పటికి ఇప్పటికీ దాదాపు డబుల్ అయ్యాయి. 2014-15వ సంవత్సరంలో రవాణా శాఖ ఆదాయం రూ.1864కోట్లు ఉంటే, ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రూ.5,304కోట్లు ప్రభుత్వానికి ఆదాయం తీసుకొచ్చాము.

11.00 రా. మార్చి నాటికి ఈ ఆదాయం రూ.6,375కోట్లు అవుతుంది. పోయిన సంవత్సరం రూ.3,900కోట్ల నుంచి రూ.6,375కోట్లకు ఆదాయం కూడా పెంచుకున్నాం. 2014-2015 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మా శాఖ 240 శాతం వృద్ధిరేటు సాధించింది. అట్లాగేవాహనాల సంఖ్య కూడా 112 శాతం వృద్ధిరేటు సాధించింది. తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వేలో కోటి కుటుంబాలు ఉన్నట్లు లెక్క తేలితే, వాహనాలు మాత్రం కోటి 53 లక్షలున్నాయి. అంటే for each family 1.5 vehicles almost. This shows the prosperity and progressiveness of the State as far as the mobility of the people is concerned. డ్రైవింగ్ లైసెన్స్‌లు, వాహనాల రిజిస్ట్రేషన్స్, పర్మిట్‌లు, ఇతర లావాదేవీలు వీటన్నింటి ద్వారా అనేక లక్షలాది మంది ప్రజలకు రవాణ శాఖ ద్వారా మేము సేవలందిస్తున్నాం. ఈ సంవత్సరం 4 లక్షల 13 వేల మంది డ్రైవింగ్ లైసెన్స్‌లు పొందారు. 11 లక్షల 40 వేల వాహనాలు రిజిస్ట్రేషన్స్ చేశాం. అలాగే ఒక 2 లక్షల 60 వేల పర్మిట్‌లు ఇచ్చాం. ఇతర లావాదేవీలన్నీ కలిపి 17 లక్షల 7 వేలు జరిపాం. రోజుకి దాదాపు 33 వేల లావాదేవీలు రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖలో జరుగుతున్నాయి. అలాగే రవాణా శాఖలో మెరుగైన సేవలను అందించడం కోసం 59 సేవలను కంప్యూటరైజ్ చేశాం. దీనికి ప్రధానమైన కారణం ఏమిటంటే, వినియోగదారులు మరియు ప్రజలు మా ఆర్టీఏ కార్యాలయాలకు రావలసిన అవసరం లేకుండా ఆన్‌లైన్ ద్వారానే స్లాట్ బుకింగ్ చేసుకొని, ఆన్‌లైన్ చెల్లింపులు చేసి వాళ్లకు కావలసిన సర్వీసులన్నీ పొందే విధంగా 59 సేవలను ఆన్‌లైన్ చేయడం జరిగింది. ప్రజలకు మెరుగైన సేవలందించడానికి Anywhere Anytime Online Services ఈ సంవత్సరం ప్రారంభించడం జరిగింది.

మీకందరికీ తెలుసు అధ్యక్షా, ఈ ఫ్యాన్సీ నెంబర్లు గతంలో మంత్రి గారు చెబితే ఆల్ 9లు, 999లు, 99లు, 9లు, 333లు ఇవన్నీ ఒక prerogative గా ఉండేది. అలాంటిది, ఆ పద్ధతి వదిలిపెట్టి, నేను మంత్రి అయిన తర్వాత 2020 సంవత్సరంలో ఈ ఫ్యాన్సీ నెంబర్ల కోసం ఆన్‌లైన్ ఈ-బిడ్డింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వానికి ఇప్పటి వరకు రూ.231కోట్ల ఆదాయాన్ని ఆర్జించి పెట్టామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మన తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటగా డిజిటల్ రూపంలో RTA M-Wallet ను ప్రవేశపెట్టడం జరిగింది. 30.03.2016లో ప్రారంభించిన ఈ M-Wallet Mobile యాప్ ద్వారా ఇప్పటి వరకు 62.05 లక్షల మంది వినియోగదారులు నమోదు చేసుకొని 1 కోటి 38 లక్షల ఆర్.సి. బుక్‌లు మరియు డ్రైవింగ్ లైసెన్స్‌లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. తద్వారా ఫిజికల్‌గా హార్డ్ కాపీలను క్యారీ చేయాల్సిన అవసరం లేకుండా ఈ M-Wallet ని అందుబాటులోకి తీసుకువచ్చాం. ఈ సంవత్సరం ఆండ్రాయిడ్ మరియు IOS platform, అంటే ఐ-ఫోన్‌ల ద్వారా ఈ-ప్లాట్‌ఫామ్ డెవలప్ చేయబడిన మొబైల్ యాప్‌ని ప్రజలు వినియోగించుకుంటున్నారని కూడా

తెలియజేస్తున్నాను. దేశంలోని అనేక రాష్ట్రాలు ఈ M-Wallet పథకాన్ని మన దగ్గర చూసి ఆకర్షితులై, వారి రాష్ట్రాలలో కూడా పెట్టడానికి మన దగ్గర సలహాలు, సూచనలు తీసుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిన్న చిన్న వాహనదారులు, వ్యవసాయ ట్రాక్టర్లు, వ్యవసాయ ట్రాలీలు, ఆటోరిక్షాలు మరియు త్రీవీలర్ గూడ్స్ వెహికిల్స్‌కి గౌరవనీయులు ముఖ్యమంత్రి గారు ది.16.10.2014న జి.ఓ.ఎంఎస్. నెం.9, 10 మరియు 11 ద్వారా పన్ను మినహాయింపు ఇవ్వడం వల్ల ఇప్పటి వరకు 9.65లక్షల వాహనాలకు రూ.103.90కోట్లు పన్ను మినహాయింపు ప్రజలకు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఈ వాహనాల ఫిట్‌నెస్ రెన్యూవల్‌కు సంబంధించి కరోన సమయంలో కొంత చేయించుకోలేకపోతే ప్రతి రోజుకి రూ.50/–ల చొప్పున ఫైన్ వేస్తే పెద్ద ఎత్తున వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని దాన్ని మన రాష్ట్రంలో పూర్తిగా రద్దు చేసి చాలా మంది వాహనదారులకు ఊరట కల్పించింది.

అలాగే కాలుష్యాన్ని నియంత్రించాలనే కారణంతో Electric Vehicle Policy విధానాన్ని తీసుకురావడం జరిగింది. ప్రధానంగా ప్రపంచం మొత్తం ఎలక్ట్రిక్ వెహికిల్స్ వైపు పరుగులు పెడుతోంది. ఇవ్వాళ మన యువ మంత్రి వర్యులు కె.టి. రామారావు గారు తీసుకున్న చొరవ వల్ల మన హైదరాబాద్‌లో మొట్టమొదటిసారి ఎలక్ట్రిక్ కార్ రేసింగ్ వెహికిల్స్‌తో ఈరోజున రేసింగ్ జరిగింది. అది అద్భుతమైన రేసింగ్ ప్రక్రియ. ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కి సంబంధించిన రేసింగ్ వేదిక ఇవ్వాళ ఇక్కడ జరిగింది. ఇవ్వాళ 2020 సంవత్సరం నుంచి 2030 సంవత్సరం వరకు Electric Vehicle Policy తీసుకున్న దరిమిలా ఇప్పటి వరకు 52,335 ఎలక్ట్రికల్ వెహికిల్స్ మన రాష్ట్రంలో రిజిస్టరైన వాటికిపన్ను మినహాయింపు రూ.197.07 కోట్లు. వాటికి early bird, first come first serve basis మీద ఎవరైతే కొనుగోలు చేశారో వారికి కూడా పన్ను మినహాయింపు ఇవ్వడం జరిగింది. రవాణా శాఖ 2023–2024 సంవత్సరానికి గాను నిర్వహణ పద్దు క్రింద రూ.104.46కోట్లు జీతభత్యాలకు మరియు ప్రగతి పద్దు క్రింద రూ.40కోట్లు మొత్తం కలిపి రూ.144.46కోట్లు రవాణ శాఖ క్రింద ప్రతిపాదించాం.

2023–2024 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో రూ.1500కోట్లు ఆర్టీసికి గత సంవత్సరం పెట్టినట్లుగానే అంతకుముందు సంవత్సరం కూడా పెట్టాం. మూడు సంవత్సరాలు వరుసగా రూ.1,000 కోట్లు, రూ.1,500 కోట్లను ఖర్చు పెడుతూ మళ్లీ ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా రూ.1,500కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసికి కేటాయించి నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ఆర్థిక శాఖ మంత్రి గారికి ఆర్టీసి ఉద్యోగస్తులందరి తరఫున మరియు నా తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సంస్థలో ఇప్పుడు 99 డిపోలు, 11 రీజియన్లు, 44,228 మంది ఉద్యోగులు, 9,129 బస్సులు ఉంటే ఇందులో 6,376 ప్రభుత్వ బస్సులు, 2,753 అద్దె బస్సులతో కొనసాగుతోంది. గత రెండేళ్లు కరోన వల్ల కొంత ఇబ్బందులు పడ్డాం. కాని ఈ సంవత్సరం ఆర్టీసి ప్రగతి పథాన ప్రయాణం చేస్తున్నది. ఆర్టీసి చాలావరకు నష్టాల నుంచి బయటపడి స్లోగా మళ్లీ గాడిలో పడిందని తెలియజేయడానికి నేను సంతోషం వ్యక్తం చేస్తున్నాను.

జనవరి 23వ తేది వరకు 67.19 ఆక్యుపెన్సీ రేషియో పెరిగింది. 45 లక్షల మంది ప్రయాణికులు సగటున ప్రతి రోజు ఆర్టీసిలో ప్రయాణం చేస్తున్నారు. 32 లక్షల కిలోమీటర్లు ప్రతి రోజు మా fleet నడుస్తున్నాయి అధ్యక్షా. ఈ ఆర్థిక సంవత్సరం జనవరి 23 వరకు రోజు వారీ మొత్తం ఆదాయం సగటున రూ.16.30 కోట్లు వస్తున్నది. కరోన రాకముందు దాదాపు రూ.14 కోట్ల వరకు వచ్చింది. తర్వాత బాగా ఇబ్బంది పడ్డాం. మళ్లీ తిరిగి పుంజుకొని ఈ సంవత్సరం యావరేజ్ ఈ జనవరి వరకు రూ.16.30 కోట్లకు వచ్చామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. అయినా రోజువారీ ఖర్చు ఆర్టీసికి రూ.18.07 కోట్లు. అప్పటికీ కూడా ప్రతి రోజు రూ.1.77 కోట్లు ఇంకా కూడా నష్టం చవి చూస్తూ ఉన్నది.

ఇందులో ప్రధానంగా దాదాపు ప్రతి లీటరు మీద రూ. 30/-లు డీజిల్ ధర పెరగడం వల్ల మా వాహనాలకై ప్రతి రోజు వినియోగించే 4 లక్షల లీటర్ల డీజిల్ మీద అదనపు భారం పడుతోంది. ప్రతిరోజు ఆర్టీసి బస్సుల ద్వారా వచ్చే రూ.1.77 కోట్లలో, కోటి రూపాయలు ఈ డీజిల్‌కే ఖర్చవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా డీజిల్ ధరను పెంచడం వల్ల ఇవ్వాళ మేము కొనే డీజిల్ ఒక లీటరుకు దాదాపు రూ.99/-లు పడుతోంది. రిటేల్‌లో కొనుక్కుంటున్నాం. గతంలో బల్క్ యూజర్స్ క్రింద బల్క్‌గా డీజిల్ కొనడం వల్ల బయటిదానికన్నా కూడా 5,6,7 రూపాయలు రాయితీ వచ్చేది. కాని కేంద్ర ప్రభుత్వ విపరీత బుద్ధి ఎట్లా ఉందంటే బల్క్‌గా డీజిల్ కొనే సంస్థల మీద రిటేల్ మీద కన్నా ఇంకా ఎక్కువ 7,8 రూపాయలు పెంచడం వల్ల ఇవ్వాళ మా ఆర్టీసి బస్సులను రిటేల్ అవుట్‌లెట్స్ దగ్గర పెట్టి, పంపించి కొట్టించుకునే పరిస్థితి ఉన్నది. కారణమేందంటే అధ్యక్షా, మేము దాదాపు 10 రూపాయలపైన ఖర్చు పెట్టాల్సి వస్తోంది. దాన్ని సేవ్ చేయడం కోసం ఆర్టీసి అధికారులు మా డిపోలకి రిటేల్ అవుట్‌లెట్స్ దగ్గరి నుంచి డీజిల్ తెప్పించుకొని తద్వారా కొంత ఆదాయం చేసుకునే పరిస్థితి కూడా చేయడం జరిగింది. అధ్యక్షా, మా ఉద్యోగులు గాని, అధికారులు గాని నిర్విరామ కృషిఫలితంగా నష్టాలని గణనీయంగా తగ్గించుకున్నాం. 2022 మార్చి నెల వరకు రూ.1,986కోట్ల నష్టం ఉంటే, ఈ సంవత్సరం జనవరి 23 వరకు రూ.542.36కోట్ల నష్టాన్ని తగ్గించుకున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంటే గణనీయంగా రూ.1400కోట్ల మేర ఆర్టీసి నష్టాలను తగ్గించుకున్నదని తెలియజేస్తున్నాను. మా ఆర్టీసి సిబ్బంది ఎండి గారి నాయకత్వంలో ఈ నష్టాలను తగ్గించడానికి అనేక చర్యలు తీసుకున్నారు. అట్లాగే ఆదాయాన్ని పెంచడం కోసం ప్రతి పండుగని మా వాళ్లు ఛాలెంజ్‌గా తీసుకొని వాడుకుంటున్నారు.

11.10 రా. సిబ్బందిని ఉత్తేజపరచి ఆదాయం పెంచడం జరిగింది. ఉగాది, దసరా, దీపావళి, రాఖీపౌర్ణమి, సంక్రాంతి వంటి పెద్దపండుగల సందర్భంగా అదనపు సర్వీసులను నడపడం జరిగింది. గౌరవ సభ్యులు ప్రతిసారి కొత్తబస్సులు కావాలని అడిగేవారు. గత రెండు, మూడు సంవత్సరాలు ఆర్‌టిసి కష్టాల్లో ఉన్నందున మా కష్టాలు బాధలు చెప్పుకొని కొత్త బస్సులు కొనుగోలు చేసే పరిస్థితి లేదని సహకరించమని అడిగాము. కానీ, ఈ సంవత్సరం కొత్త బస్సులు కొనుగోలు చేశాము. 776 కొత్త బస్సులు ఆర్డర్ చేశాము. 776 బస్సులలో 630 సూపర్ లగ్జరీ బస్సులు,130డీలక్స్ బస్సులు, దూరపు ప్రాంతాలకు 16 ఏసి స్లీపర్ బస్సులు, ఇందులో 251 బస్సులు ఆల్‌రెడీ వచ్చాయి. ఎక్కడి ఎమ్మెల్యేలు అక్కడ డిపోలలో జెండాలు ఊపి కొత్త బస్సులన్నింటిని ప్రారంభోత్సవం చేస్తున్నారు. ఇంకా రావాల్సిన మిగతా బస్సులకు కూడా మీరందరూ జెండా ఊపి కొత్త బస్సులన్నింటిని ప్రారంభం చేయాలి. మేము లాంఛనంగా ట్యాంక్‌బండ్ మీద మొదట వచ్చిన 51 బస్సులను నేను, మా ఛైర్మన్‌గారు ఇద్దరం ప్రారంభించాము. తర్వాత వచ్చిన బస్సులను ఎమ్మెల్యేలు ప్రారంభిస్తున్నారు. బహుశా కొత్త బస్సులు రావడం ద్వారా మా ఎమ్మెల్యేలందరి ముఖాలలో చిరునవ్వులు చూస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. స్లీపర్ బస్సులను ఈ మధ్యనే ప్రవేశపెట్టాము. మరొక కొత్త విషయం కూడా మీఅందరికి సంతోషకరమైన విషయం తెలియజేస్తున్నాను. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 1360 ఎలక్ట్రిక్ బస్సులను కూడా మేము ప్రవేశపెడుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇది అద్దె ప్రాతిపదికన ఎన్ఇబిపి (National Electric Bus Programme) అనే కేంద్రప్రభుత్వ పథకం ఉంది. దాని ద్వారా తీసుకున్నాము. ఇప్పటికే 40 ఎలక్ట్రికల్ బస్సులు హైదరాబాద్‌లో ప్రవేశపెట్టాము. మరో 1360 ఎలక్ట్రిక్ బస్సులను ఈ ఆర్థిక సంవత్సరంలో మేము అందుబాటులోకి తీసుకొస్తాము. దానితోపాటు డబుల్ డెక్కర్ ఎలక్ట్రిక్ బస్సుల

గురించి నిన్న, మొన్న చూశారు. గౌరవనీయులు కె.టి.రామారావుగారు Face of the Hyderabad ఆయన ఏ విధంగా మార్చారు, ఇవ్వాళ హైదరాబాద్‌ను ఎంత వైబ్రెంట్‌గా ఉంచారనేది మనందరం చూస్తున్నాము. దానితో ఈ ఎలక్ట్రికల్ వాహనాల యూసేజ్ హైదరాబాద్‌లో పెరగడం ద్వారా కాలుష్యం తగ్గడమే కాకుండా మన సిటీకి ఇంకా ఫర్దర్ ఇమేజ్ పెరిగే విధంగా ఉండాలనే ఉద్దేశంతో మంత్రిగారు చేసిన సూచన మేరకు మేము ఆర్‌టిసిలో ఈ సంవత్సరం అదనంగా 1360 ఎలక్ట్రికల్ బస్సులను తీసుకొస్తున్నామని తెలియజేస్తున్నాను. గతంలో 97 డిపోలు ఉండేవి. తర్వాత రెండు డిపోలు కొత్తగా వచ్చినందున, మొత్తం 99 డిపోలు ఉన్నాయి. గతంలో 97 డిపోలు ఉంటే 97 డిపోలు మొత్తం లాస్ ఉండేవి, because of so many factors. అది నేను మళ్లీ మళ్లీ చెప్పాల్సిన అవసరం లేదు. కానీ, మా అధికారులు తీసుకున్న చర్యల దృష్ట్యా ఈ సంవత్సరం 26 డిపోలు లాభాల్లోకి వచ్చాయి. మా ఆర్‌టిసి అధికారుల నాయకత్వంలో మా ఉద్యోగుల శ్రమతో అన్ని డిపోలు కూడా త్వరలో లాభాల్లోకి వస్తాయని నేను గర్వంగా తెలియజేస్తున్నాను.

నాకు పూర్తి నమ్మకం కూడా ఉంది. అన్ని డిపోలలో ప్రజల వద్దకు ఆర్‌టిసి అనే మ్యాసివ్ పీపుల్ కనెక్ట్ కార్యక్రమం చేపట్టి గ్రామాలు మరియు కాలనీలకు వెళ్లి ప్రయాణికుల ప్రయాణ అవసరాల గురించి తెలుసుకోవడం జరిగింది. ఇప్పటివరకు నిర్వహించిన 947 సమావేశాలల్లో 897 రూట్లను కవర్ చేశాము. దీనితో 476 రూట్లల్లో ఆక్యుపెన్సీ బాగా పెరిగిందని తెలియజేస్తున్నాను. పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి హైదరాబాద్ దర్శన్ అనే ఒక ప్యాకేజ్ టూర్‌ను ఏర్పాటు చేశాము. అలాగే ఎడ్యుకేషన్ టూర్లల్లో సింగరేణి దర్శన్ అనే ఒక ప్యాకేజ్ టూర్‌ని ఏర్పాటు చేశాము.

గతంలో సెక్యూరిటీ డిపాజిట్ తీసుకుని పెళ్లిళ్లకు బస్సులను ఇచ్చేవారు. ఇప్పుడు ఆ సెక్యూరిటీ డిపాజిట్‌ని waive చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎందుకయ్యా మనకు ఆ సెక్యూరిటీ డిపాజిట్ అవసరం లేదు, తీసేయండి, కిలోమీటర్ బేసిస్ మీద పెళ్లిళ్లకు, ఇతర ఫంక్షన్లకు ఇవ్వండని చెప్పారు. తద్వారా మా అధికారులు ఆన్‌లైన్ బుకింగ్ ఇందులో ప్రవేశపెట్టి 2021వ సంవత్సరంతో పోలిస్తే 2022వ సంవత్సరంలో డిసెంబర్ నాటికి 1171బుకింగ్‌లు పెరిగాయి. అందులో కూడా బ్రహ్మాండంగా చేస్తున్నాము.

శబరిమల యాత్రకు బస్సులు బుకింగ్ 2021వ సంవత్సరంలో 60 ఉంటే, 2022వ సంవత్సరంలో 157కి పెంచి శబరిమల యాత్రికులకు కూడా బస్సులను ఏర్పాటు చేశాము. ప్రయాణికులకు మెరుగైన సేవలకు అన్నీ బస్‌పాస్ కౌంటర్లు, రిజర్వేషన్ కౌంటర్లు మరియు లాజిస్టిక్ కౌంటర్లల్లో నగదు రహిత లావాదేవీల కోసం static QR code ఆధారితంగా UPI చెల్లింపులను కూడా మొదలుపెట్టాము. Bus tracking and mobile App ను ఈ మధ్యనే విడుదల చేశాము. మా ఎండిగారు కొంత techno savvy, టెక్నికల్‌గా బాగా ఆర్‌టిసిని ముందుకు తీసుకొనిపోతున్నారు. Bus tracking and mobile App ను విడుదల చేయడం ద్వారా ప్రయాణికులు ఏ బస్సు ఎక్కడ ఉంది, ఎంత సమయంలో వారి దగ్గరకు చేరుతుంది, ఎంత సమయంలో డెస్టినేషన్‌కు వెళుతుందనే ఈ ట్రాక్ ద్వారా తెలుసుకోవచ్చు. ప్రయాణికులే కాదు ప్రయాణికులకు సంబంధించిన చుట్టాలు లేదా కుటుంబ సభ్యులు ఫలానా బస్సు ఎక్కితే ఎన్నింటికి ఇంటికి చేరుతారనే విషయం తెలుసుకోవచ్చు. ట్రాకింగ్ మరియు సెక్యూరిటీ విషయంలో బ్రహ్మాండంగా చేస్తూ ముందుకు వెళుతున్నాము.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

అలాగే ముందస్తు అడ్వాన్స్ రిజర్వేషన్ విషయంలో ఈ మధ్యనే మేము తీసుకున్న రియల్ టైమ్ అప్ డేట్ చేయడం ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లేసర్వీసు బస్సుల్లో డ్రైవర్లు కూడా సీటుతోబాటు టిక్కెట్లును జారీ చేయడానికి అవకాశం కల్పించాము. 945 ఇంటెలిజెన్స్ హై టిమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా నగదు ద్వారా లేదా క్రెడిట్,

డెబిట్ కార్డులు లేదా నేషనల్ కామన్ మొబిలిటీ ద్వారా టిక్కెట్లను కొనుగోలు చేసే కార్యక్రమాన్ని ఆర్‌టిసిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. ప్రయాణికులకు మెరుగైన బస్ కనెక్టివిటీ మరియు సౌకర్యాన్ని అందించడానికి జూన్ 2022లో కొసిగి మరియు నర్సాపూర్‌లో కొత్త బస్ డిపోలు ఈ సంవత్సరం ప్రారంభోత్సవం చేసుకున్నాము. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం గర్వంగా చెబుతున్నాను, గత రెండు సంవత్సరాలు చేయలేకపోయాము ఈ సంవత్సరం 83 బస్ స్టేషన్‌లను రూ.36.81కోట్లతో ఆధునీకరించామని గర్వంగా తెలియజేస్తున్నాను. సిద్ధిపేటలో ఆరు కోట్ల రూపాయలతో హరీష్‌న్నగారి ఆధ్వర్యంలో ఆధునిక బస్ స్టాండ్‌ను, యాదగిరి గుట్టలో అక్కడ వైటిడిఏ వారి సౌజన్యంతో రూ.6.9కోట్లతో భక్తుల సౌకర్యార్థం కొత్త బస్‌స్టాండు, దుబ్బాకలో మూడు కోట్ల రూపాయలతో నూతన బస్‌స్టాండ్‌ను ఏర్పాటు చేశాము. గద్వాల్‌లో త్వరలోనే నాలుగు కోట్ల రూపాయలతో కొత్త బస్‌స్టాండ్‌ను నిర్మాణం చేస్తాము. అయితే కొంతమంది గౌరవసభ్యులు బస్‌డిపోలు, బస్‌స్టాండ్‌లకు సంబంధించిన విషయాలు అడుగుతున్నారు. ఇవన్నీ ఆర్‌టిసి కన్నా కూడా గౌరవ హరీష్‌రావుగారు వారికి ఉన్న నిధులతో లేకపోతే ఎస్‌డిఎఫ్ ద్వారా, కొంతమంది డిఎమ్‌ఎఫ్‌టి ద్వారా సపోర్ట్ చేయడం వల్ల కొత్త బస్‌డిపోలు, బస్‌స్టాండ్‌ల నిర్మాణం జరుగుతున్నది.

నేను గత రెండు సమావేశాల సమయంలో కూడా సభ్యులందరికి అప్పీల్ చేశాను. కొంత సిడిపి నుంచి సపోర్ట్ చేయమని అడిగాను. సీరియస్‌గా చెబుతున్నాను, మాకు ఎక్కడ ఆ విధంగా రాలేదు. అయితే మాకు రోల్ మోడల్‌గా మా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యగారు నిలిచారు. వారు వారి సిడిపి నుంచి రూ.25లక్షలు ఇవ్వడంతోపాటు, మా ఎంపిగారు హెటిరో డ్రగ్స్ అధినేత వారి స్వంత డబ్బులు సిఎస్ఆర్ ఫండ్స్ క్రింద కోటి రూపాయలు బస్ డిపోకు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా కల్లూరులో బస్‌స్టాండ్‌ను కొత్తగా ఏర్పాటు చేస్తున్నాము. అలాగే ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కొత్తబస్‌స్టాండ్‌లు ఆధునీకరించడానికి ......

(కొంతమంది కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

పదిహేను వందల కోట్ల రూపాయలు ఆయన ఇచ్చిందే, లేకపోతే ఈ రోజు ఆర్‌టిసి మూతపడుతుండేది. శ్రీధర్‌బాబుగారూ, ఘనమైన అన్ని రాష్ట్రాలలో కూడా ఆర్‌టిసిలన్నీ బంద్ పెట్టారు. పెద్దపెద్దరాష్ట్రాలలో ఆర్‌టిసిలన్నీ బంద్ పెట్టారు. నేను ఒక మాట చెబుతాను. ఇప్పుడున్న కేంద్రప్రభుత్వం ఏమి చేస్తుందంటే, మొన్ననే మా హరీష్‌రావుగారు కూడా చెప్పారు. ఆర్‌టిసి మూతబడితే రాష్ట్రానికి వెయ్యికోట్ల రూపాయలు ఇస్తారంటా? కేంద్రప్రభుత్వం ఇచ్చిన బంపర్ ఆఫర్ ఏమంటే ఆర్‌టిసి మూతబడితే రాష్ట్రానికి వెయ్యి కోట్లు రూపాయలు ఇచ్చి సపోర్ట్ చేస్తుందంటా? మన ముఖ్యమంత్రిగారి చిత్తశుద్ధి ఏమంటే, ఆర్‌టిసిని కాపాడుకొని మళ్లీ ప్రగతి రథచక్రాలను గాడిలో పెట్టి వెయ్యి కోట్ల రూపాయల నుంచి రూ.1500కోట్లు ఇచ్చి ఆర్‌టిసిని ఆదుకున్నారు, ఆర్‌టిసిలో ఉన్న ఉద్యోగులను ఆదుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గర్వంగా తెలియజేస్తున్నాను.

కార్గో మరియు పార్సిల్ సర్వీసులకు సంబంధించి దాదాపు మీకందరికి తెలుసు. గత రెండు సంవత్సరాలుగా అద్భుతంగా కార్గో మరియు పార్సిల్ సర్వీసుల ద్వారా సేవలనందించడం జరుగుతున్నది. ఇందులో మేడారం జాతరలో అమ్మవారి బంగారాన్ని దాదాపు 5258మందికి పార్సిల్ ద్వారా అందజేశాము. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి సంబంధించి ఏప్రిల్ 2022న 88,658 తలంబ్రాల ప్యాకెట్లను హోం డెలివరి చేశాము. గత వేసవి కాలంలో బంగినపల్లి మామిడిపండ్లను జగిత్యాల నుంచి హోం డెలివరి చేశాము. రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా మా చెల్లెళ్లకు 4231 రాఖీ పార్సిల్స్‌ను కార్గో మరియు పార్సిల్ సర్వీసుల ద్వారా చేయడం జరిగింది.

11.20 రా. 2020 జూన్ నుండి 2022 వరకు 1,07,19,000 పార్శిల్లను రవాణా చేసి రూ.172.21 కోట్ల ఆదాయాన్ని కూడా పార్సిళ్ళ అండ్ కార్గో సర్వీసెస్ ద్వారా సంపాదించుకున్నాము. ఈ మధ్య ఇంకా వేరే ఆదాయ మార్గాలను కూడా వెతకాలని ఆర్టీసీ బస్ స్టాండ్‌లలో ఇతర చోట్లలో మినరల్ వాటర్‌ను టీఎస్-ఆర్టీసీ జీవో పేరుతో మినరల్ వాటర్‌ను తయారు చేసి విక్రయిస్తున్నాము. సామాన్యులకు కూడా మా ప్రొడక్ట్ అందుబాటులో ఉండాలని తీసుకువచ్చాము, ఇతర ఆదాయాలను కూడా పెంచుకుంటున్నాము.

జనవరి 1వ తారీఖున కచ్చితంగా ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాము, ఎక్కడా ఒక్క రోజు కూడా ఆలస్యం కాకుండా జీతాలు చెల్లిస్తున్నాము. 2022, జనవరి 1వ తారీఖు నుండి ఛాలెంజ్‌గా తీసుకున్నాము, ప్రతి నెల ఒకటో తారీఖునాడు ఉద్యోగులకు క్రమం తప్పకుండా జీతాలు చెల్లిస్తున్నాము. పక్కనే ఉన్న MHRTCది చాలా పెద్ద సంస్థ, చాలా పెద్ద రాష్ట్రం, కరోనా సమయంలో నాలుగు నెలలు పూర్తిగా జీతాలు ఇవ్వలేదు. కరోనా సమయంలో కూడా క్రమం తప్పకుండా జీతాలు చెల్లించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. కరోనా సమయంలో బస్సులు డిపోలకే పరిమితమైనందున పదహారు కోట్ల రూపాయల ఆదాయం రావాల్సిన దగ్గర కనీసం కోటి రూపాయల ఆదాయం కూడా రాలేదు. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన 15 వందల కోట్ల రూపాయలతో ఉద్యోగులందరికీ జీతాలు ఇచ్చి సంస్థలో ఉన్న ఉద్యోగులందరినీ కాపాడుకోవడం జరిగింది. ఇప్పటివరకు ఆర్థికంగా తేరుకున్నాము కాబట్టి ఈ సంవత్సరమే 6 డీఏలు ఉద్యోగులకు ఇచ్చామని తెలియజేస్తున్నాను. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ద్వారా 46,340 మంది ఉద్యోగులకు అందరికీ హెల్త్ చెకప్ చేయించాము. ఉద్యోగులందరినీ ఫిట్‌నెస్‌తో ఉంచాలనే ఉద్దేశంతో హెల్త్ చెకప్ చేయించి అందరినీ కాపాడుకుంటున్నాము.

చివరిగా ముగించే ముందు ఒక్క విషయం చెబుతున్నాను, తార్నాకలోని ఆర్టీసి ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేశాము. రూ.17.29 కోట్లు ఖర్చు చేసి ఆధునిక సౌకర్యాలతో అనేక విభాగాలు ప్రారంభించి 20 పడకల ఐసీయూతో కలిపి మా ఉద్యోగులకు ఉపయోగించుకుంటున్నాము. B.Sc నర్సింగ్ కాలేజీని కూడా ఏర్పాటు చేసుకున్నాము. గతంలో చెప్పినట్లు రూ.15 వందల కోట్లలో రూ.850 కోట్ల రాయితీలను తిరిగి చెల్లింపులకు, ఆర్టీసి ఋణాలకు రూ.650కోట్లు మొత్తం కలిపి రూ.15 వందల కోట్లు ఈ బడ్జెట్‌లో ఆర్టీసికి అసిస్టెన్స్ ఇవ్వడం జరిగింది.

అక్బరుద్దీన్ ఓవైసీగారు మా పద్దుకు సంబంధించి ఒకటి, రెండు ప్రశ్నలు అడిగారు. TSRTCకి ఆర్థిక చేయూతనిచ్చి పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులను కొనుగోలు చేయాలని సూచించిన విధంగా కొనుగోలు చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆర్థిక సహాయంతో ఆల్‌రెడీ 750 బస్సులు కొనుగోలు చేసి, ముందుకు పోతున్నాము. అదనంగా కొత్త బస్సులను కూడా ప్రవేశ పెట్టాలని అన్నారు, అవి కూడా చెప్పాము, వచ్చే సంవత్సరం 1,360 ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశ పెడుతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అట్లాగే పాతనగరంలో మిని బస్సులు అడిగారు. పాతనగరంలో కూడా రోడ్లు వైడెనింగ్ అయ్యాయి. గతంలో ఇరుకైన రోడ్లు ఉండడం వల్ల మిని బస్సులు తిరిగాయి, కానీ ఇప్పుడు అన్ని బస్సులు, మెట్రోలు కూడా తిరుగుతున్నాయి. మిని బస్సుల వయబిలిటీ లేదు, అయినా సరే పరిశీలన చేసి అక్బర్‌గారు అడిగిన మిని బస్సులను ఏర్పాటు చేస్తాము. అదేవిధంగా బస్ స్టేషన్ల అభివృద్ధి కోసం కూడా అడిగారు, తప్పకుండా చేస్తాము.

సంస్థ ఉద్యోగుల పీఆర్సీకి సంబంధించిన ప్రశ్న అడిగారు. ఈ విషయంలో తమరి ద్వారా సభ్యులందరికీ నేను మనవి చేసేదేమిటంటే, ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలని మాకు కూడా ఉంది. ఇప్పుడిప్పుడే ఆర్టీసి సంస్థ గాడిన పడుతున్నది కాబట్టి

గాడిలో పడిన వెంటనే ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు భావిస్తున్నారు గనుక దానిని కూడా పరిశీలన చేసి రెండు, మూడు నెలలలోనే కన్‌సాలిడేట్ చేసుకొని వారికి ఆ సౌకర్యాన్ని కూడా కల్పించాలని ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధితో ఉన్నారు. మా ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు గారితో కలిసి దాని బాధ్యతను తీసుకొని ముందుకు వెళ్లాలని తెలియజేసుకుంటూ ఈ పద్దులో ఎవరైనా కట్ మోషన్స్ ఇచ్చి ఉంటే వాటిని విత్‌డ్రా చేసుకొని ఈ పద్దును ఆమోదించాల్సిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, సమయం లేదు అయినా సరే నేను ఇంటర్‌వీన్ అవుతున్నాను. తమరు ఇవాళ వ్యవసాయం, పంచాయతీ రాజ్, ప్రజా రవాణా వ్యవస్థ, ఇరిగేషన్, ఆరోగ్యం, హోం శాఖ ఇట్లా చాలా ముఖ్యమైన పద్దులను చర్చకు చేపట్టారు. ఇవన్నీ ప్రజాసమస్యలు, ప్రజలందరికీ సంబంధించినవి, ప్రతి ఒక్కటీ నిత్యం ప్రజలకు అవసరమైనవి, డిమాండ్ ఉన్న సబ్జెట్లు. దానిపై మాట్లాడేందుకు బిజెపి సభ్యులకు తమరు అవకాశం ఇచ్చారు, వారు మాట్లాడినంత సేపు మాట్లాడి మంత్రులు రిప్లై ఇచ్చే సమయానికి సభ నుంచి వెళ్లిపోయారు. ఇవ్వాల్టికి పద్దుల మీద చర్చ చేసుకోవడం మూడవ రోజు, ఈ రోజు కూడా ఒక్క బిజెపి సభ్యులు సభలో లేకపోవడం చాలా అన్యాయం, ప్రజల పట్ల వారికి చిత్తశుద్ధి లేదు, ప్రజల పట్ల కన్‌సర్న్ లేదు, సభ అంటే గౌరవం లేనందుకు శాసనసభ వ్యవహారాల మంత్రిగా నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. బిజెపి సభ్యులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు, ప్రజలంటే పట్టింపు లేదు, శాసనసభ అంటే గౌరవం లేదు, తమరంటే గౌరవం లేదనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనించాలని నేను తమరి ద్వారా కోరుతున్నాను. తమరు కూడా దీనిపై దృష్టిసారించాలని కోరుతున్నాను.

శ్రీ కె.పి.వివేకానంద్:- అధ్యక్షా, టిఎస్ఆర్టీసిలో దివ్యాంగులకు ఇస్తున్న రాయితీల గురించి వాళ్లు సంతోషం వ్యక్తం చేస్తూనే ఇటీవల ఆర్డినరి బస్సులతో పాటు మెట్రో బస్సు సర్వీసులు ఎక్కువగానే ఉన్నాయి. కావున దివ్యాంగులకు ఇచ్చిన ఉచిత బస్ పాస్‌పై కాంబినేషన్ టికెట్ గానీ కన్సెషన్ రేటుపై కానీ ఒకే బస్ పాస్‌పై అన్ని బస్ సర్వీసులలో తిరిగే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇది దివ్యాంగుల న్యాయమైన రిక్వెస్ట్. అన్ని రకాల బస్ సర్వీసులలో కన్‌సెషన్‌పై పాస్ ఒకటే అందించాలని కోరుతున్నారు. ఆర్టీసి ఇంత చక్కగా సర్వీసులు చేస్తుంది. దివ్యాంగులకు గౌరవ ముఖ్యమంత్రిగారు ఇస్తున్న రాయితీలనిచ్చి వారిని ఆదుకుంటున్నాము, ప్రోత్సహిస్తున్నాము గనుక పేద విద్యార్థినీ, విద్యార్థులు, ఉద్యోగులందరూ ఆర్టీసి బస్సు సర్వీసులను ఉపయోగించుకుంటున్నారు కాబట్టి దివ్యాంగుల పాస్‌లపై కన్‌సిడర్ చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ నన్నపనేని నరేందర్:- కృతజ్ఞతలు అధ్యక్షా, ఇది చాలా ఉపయోగకరమైన అంశం. ఆర్టీసి మంత్రిగారు వారు చేసిన గొప్ప పనిని వారు మిస్ అయ్యారు అందుకే నేను తమరి దగ్గరికి తీసుకువస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలోనే ఆర్టీసికి ఒక ఉజ్వల భవిష్యత్తు కోసం, కొత్త పుంతలు తీసుకురావాలని గతంలో పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అని ఒక సిస్టం ఉండేది, ఇప్పుడు కూడా ఉంది. కానీ గవర్నమెంటు టు గవర్నమెంటు "కుడా" టు ఆర్టీసి పార్ట్‌నర్‌షిప్‌లో గవర్నమెంటుకు వరంగల్ ఈస్ట్ నియోజకవర్గంలో రూ.74.5 కోట్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఆర్టీసి మంత్రిగారు, మున్సిపల్ శాఖమాత్యులు మొన్ననే జి.ఓ. ఇవ్వడం జరిగింది. "కుడా" డబ్బులు, భూమి ఆర్టీసి సంస్థకు చెందినదని ఎందుకు చెబుతున్నానంటే పర్టిక్యులర్‌గా జీ+1, 32 బస్ షెల్టర్స్‌తోబాటు మిగతాదంతా మల్టీప్లెక్స్ జోన్. మనకు రిటర్న్స్ కూడా రావడానికి ఆదాయకరంగా ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్టీసి ప్రాపర్టీస్ అన్నీ "కుడా", "హుడా" ఇతర గవర్నమెంటు సెక్టార్లతో టయప్ చేసి ఆదాయ వనరులను మనం సమృద్ధిగా పెంచుకోడానికి అవకాశం

ఉంటుందని కూడా ఈ సందర్భంగా వారికి సూచన చేస్తున్నాను.

శ్రీ ఆరూరి రమేష్:- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని వర్ధన్నపేట హెడ్ క్వార్టర్‌లో బస్ స్టాండ్ ఉంది. దానికి కొన్ని మౌలిక వసతులు సిడిఎఫ్ నుండి ఇతరత్రా నుండి చేశారు. తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి నా రిక్వెస్ట్ ఏమిటంటే కొంచెం ప్రత్యేక శ్రద్ధ పెట్టి దానికి ఏమైనా నిధులు కేటాయించాలన్నది ఒకటి, బ్రహ్మాండంగా ఆర్టీసి సేవలను కొనియాడుతూ ముఖ్యమంత్రిగారి సహకారంతో ఏం జరుగుతుందో చెప్పినందుకు చాలా సంతోషం, నిజంగా గర్వంగా ఉంది. వాస్తవంగా GHMC పరిధిలో తిరిగే బస్సులు సర్వీస్ ఓరియంటేషన్ పద్ధతిలోనే నడుపుతారు తప్ప లాభాలు రావు, ఇతరత్రా పద్ధతిలో లాభాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. GHMC పరిధిలో వారి బడ్జెట్‌లో కూడా రెండు వందల కోట్ల రూపాయలను ఆర్టీసికి కేటాయించాలనే ప్రతిపాదన గతంలో ఉండేది, ఇప్పుడు ఆ పద్ధతి ఉన్నదా లేదా అనేది తెలియజేయాలని కోరుతున్నాను. ఆర్టీసి కార్మికుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు పెంచిన ఘనత మన ముఖ్యమంత్రిగారిదేనని తెలియజేస్తున్నాను.

11.30 రా. **శ్రీ బిగాల గణేష్ గుప్తా**:- అధ్యక్షా, మారుతున్న కాల పరిస్థితులలో ఏ విధంగానైతే స్విగ్గీ అనే యాప్‌లు వచ్చాయో అదే మాదిరిగా వస్తువుల డెలివరీ కోసం డంజో అనే యాప్‌లు వచ్చాయి. ఇందాక మంత్రిగారు చాలా గొప్ప విషయాల గురించి చెప్పారు. మామిడి పండ్లను కూడా డెలివరీ చేశామని చెప్పారు, ఏదైనా ఒక కవర్ కావాలంటే కొన్నిసార్లు జూబిలీ బస్ స్టేషన్‌లో ఇస్తే డైరెక్టుగా ఆ కవర్‌ను నిజామాబాద్‌లో ఇచ్చే పరిస్థితి ఉంటుంది. ఒకవేళ డెలీవరీ కాకపోతే వాళ్లు కలెక్టు చేసుకొని ఇవ్వడం గాని లేదంటే ఎమర్జెన్సీ ఉంటే ఒక ప్రయాణికుడికి బస్సులో ఏ విధంగానైతే టికెట్టు ఇస్తామో అదే పద్ధతిలో అక్కడ డ్రైవర్‌కో, కండక్టర్‌కో అప్పజెప్పినట్లైతే వెనువెంటనే అక్కడ డెలివరీ చేసే పద్ధతి ఉంటే చాలా అనుకూలంగా ఉంటుందని మంత్రి గారికి ఒక సూచన చేస్తున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి:- అధ్యక్షా, నా నియోజకవర్గం భూపాలపల్లి డిపో లాభాలనిచ్చే డిపోలలో అదొకటి. కానీ ఈ మధ్య కాలంలో సర్వీసెస్‌ను విత్‌డ్రా చేశారు. అక్కడ రెవెన్యూ రావడం లేదు, చాలా చోట్ల ఇబ్బందులొస్తున్నందున దానిని రెస్టోర్ చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా ఈరోజు మారుతున్నటు వంటి పరిస్థితులలో ఎ.సి బస్సుల డిమాండు కూడా ఉన్నది. దయచేసి ఎ.సి బస్సులను కూడా అందుబాటులోకి తేవాలని కోరడంతోబాటు మరిన్ని కొత్త బస్సులను కూడా ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. భాస్కర్ రావు:- అధ్యక్షా, సింగిల్ పర్మిట్‌తో మనం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లినప్పుడు ఆ బార్డర్‌లో సుమారు మూడు, నాలుగు వేల రూపాయల ట్యాక్సు కట్టాల్సి వస్తున్నది. సింగిల్ పర్మిట్‌ను అడ్మిట్ చేస్తామని మన ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకున్నారు. కాబట్టి గౌరవ మంత్రిగారు దీని మీద శ్రద్ధ పెట్టి చిన్న వాహనాల వారందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ తూరుపు జయ ప్రకాష్ రెడ్డి:- అధ్యక్షా, సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి హెడ్ క్వార్టర్‌లోని బస్ డిపో గడచిన 30 సంవత్సరాల క్రితం నిర్మించిన డిపో అయినందున కొత్త భవనాన్ని నిర్మించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. అలాగే సంగారెడ్డిలో పాత బస్టాండు ఒకటి ఉన్నది. అక్కడ స్థలం కూడా ఉన్నందున ఏదైనా కమర్షియల్ కాంప్లెక్స్ కట్టే ఆలోచన చేస్తే బాగుందని సూచిస్తున్నాను. అలాగే సదాశివపేటలోని బస్టాపును తొందరగా పూర్తి చేసి ఇనాగ్యురేషన్ కూడా చేస్తే బాగుంటుందనే విషయాన్ని కూడా నేను మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ ఆత్రం సక్కు:- అధ్యక్షా, మా ఆసిఫాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని బస్ డిపో చాలా పురాతనమైనది.

ఆ బస్ డిపోకు సంబంధించిన భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన బస్ డిపో భవనాన్ని మంజూరు చేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి:- అధ్యక్షా, మా పెద్దపల్లి జిల్లా కేంద్రమైనందున జిల్లా కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా ఉన్నది. కానీ అక్కడ సరిపడినన్ని బస్సులు లేనందున గోదావరిఖని నుంచి ప్రతి బస్సు 35 కిలోమీటర్లు ప్రయాణించి అక్కడి నుంచి మరలా ఇతర మార్గాల ద్వారా వెళ్లాల్సి వస్తున్నది. పెద్దపల్లి జిల్లా కేంద్రం కాబట్టి అక్కడ బస్ డిపో ఏర్పాటు చేసినట్లైతే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని మీద్వారా గౌరవ మంత్రిగారికి విన్నవిస్తున్నాను.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر ٹرانسپورٹ سے یہ کہنا چاہتا ہوں کہ آج ہماری پارٹی کے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب نے پرانے شہر کی بسوں کے تعلق سے بتایا۔ میں یہ کہنا چاہتا ہوں کہ کوویڈ کے دور سے آج تک یعنی 2019ء سے لے کر آج تک پرانے شہر میں طلبہ کو اسکولس اور کالجس جانے کے لئے تکلیف ہو رہی ہے۔ جہاں پر بھی تنگ سڑکیں ہیں، وہاں پر منی بسوں کو چلانے کی ضرورت ہے۔

శ్రీ కె. మాణిక్ రావు:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు లక్షలాధి మందికి లైసెన్సులు ఇవ్వడంతోబాటు రిజిస్ట్రేషన్‌లు చేస్తామని చెబుతున్నారు. ఇందులో భాగంగానే ఏ టి.విలో చూసినా, ఏ పత్రికలో చూసినా యాక్సిడెంట్లు ఎక్కువ జరుగుతున్నాయనే వార్తలు వస్తున్నాయి. కాబట్టి మీరేమైనా పర్‌ఫెక్టుగా డ్రైవింగు శిక్షణనివ్వడానికి స్కూల్స్‌ను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పిస్తారా అనేది తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల భగత్:- అధ్యక్షా, మా నియోజకవర్గం బార్డర్‌లో ఉంటుంది. మాకు బస్ డిపో కూడా లేనందున దాదాపు ఎనిమిది గ్రామాలకు కరోనా తరువాత బస్సు సౌకర్యాన్ని తగ్గించడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి చిన్న బస్సు అయినా సరే క్వాలిటీ బస్సును మా నియోజకవర్గానికి ఏర్పాటు చేయగలిగితే బాగుంటుంది. మా నియోజకవర్గం విస్తీర్ణంలో అతి పెద్దది. దానివల్ల ఆర్‌టిసికి నష్టం వస్తున్నదని తీసేశామని చెబుతున్నారు. మంత్రిగారు ఆలోచించి ఎలక్ట్రిక్ బస్సు ఇస్తే మా నియోజకవర్గ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, లాస్ట్ టైం మా కొత్తకోట నియోజకవర్గంలోని బస్టాండు డెవలప్‌మెంటు కోసం నా ఎమ్మెల్యే నిధులను కేటాయించి డెవలప్ చేయడం జరిగింది. ఈసారి దేవరకద్ర, అడ్డాకుల బస్టాండ్ల నిర్మాణాల గురించి మంత్రిగారు నిధులిచ్చి వాటిని డెవలప్ చేయాలని కోరుతున్నాను. ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ గారు కూడా ఉన్నారు కాబట్టి ఒక చిన్న సలహా ఏమిటంటే దేవరకద్రలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టడానికి అవకాశమున్నది, పబ్లిక్ వాళ్ల సొంత డబ్బులు పెట్టి కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. మంత్రిగారు ఒక ప్లాన్‌ను చూసి వారికిస్తే ఇంకింత ఆదాయం వచ్చే అవకాశముంటుంది కాబట్టి పరిశీలన చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, ముందుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ గారు దివ్యాంగులకు సంబంధించిన బస్ పాసుల గురించి అడిగారు. సిటీ ఆర్డినరీ బస్సులలో దివ్యాంగులందరికీ ఉచితంగా బస్ పాసులు ఇస్తున్నాము. ఇక జిల్లాలలోని అన్ని సర్వీసులలో 50 శాతం డిస్కౌంటు మీద బస్ పాసులు ఇస్తున్నాము. వారు సిటీలో తిరిగే ఇతర సర్వీసులలో కూడా దివ్యాంగులకు 50శాతం డిస్కౌంటు ఇచ్చే ప్రయత్నం చేయాలని కోరారు. దానిని తప్పకుండా పరిశీలిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సభ్యులు నన్నపనేని నరేందర్ గారు చెప్పిన "కుడా" ఆధ్వర్యంలో 39 షెల్టర్లతో కట్టబోయే కొత్త బస్టాండుకు వారు "కుడా" నుంచి సపోర్టు చేసి లోన్ తీసుకొని చెప్పిన విషయం నా దృష్టిలో ఉన్నది. వేరే దగ్గర కూడా ఇలాంటి ప్రతిపాదనలు

ఏమైనా వస్తే అలాంటి చోట్ల కూడా తప్పకుండా పరిశీలన చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గారు చాలా సర్వీసెస్ విత్‌డ్రా అయ్యాయని చెప్పారు. కానీ మొన్ననే నేను చూసిన దాని ప్రకారం గండ్ర వెంకటరమణారెడ్డి గారు కొత్త బస్సులకు జెండా ఊపిన వీడియోను నేను టి.విలో చూశాను. వారికి కొత్త బస్సులను ఇప్పటికే ఇచ్చాము. దయచేసి ఈ రకంగా ఇంకా ముందుకు పోతాము, ఇంకా కొత్త బస్సులు కూడా వస్తాయి కాబట్టి తప్పకుండా రాబోయే రోజుల్లో కొత్త బస్సుల నంబర్లు పెరుగుతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే ఆరూరి రమేష్ గారు వర్ధన్నపేట బస్టాండుకు సంబంధించిన రెనోవేషన్ గురించి అడిగారు. తప్పకుండా రెనోవేషన్ గురించి ఎగ్జామిన్ చేసి చర్యలు చేపడతామని తెలియజేస్తున్నాను. అలాగే జిహెచ్ఎంసి ఫండ్స్ ఆర్‌టిసికి funds are not being given to TSRTC by GHMC అని చెప్పారు. వాస్తవానికి జిహెచ్ఎంసి ఒక సంవత్సరం ఆర్‌టిసికి సపోర్టు చేసింది. ఎక్కడైనా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఇన్ సిటీస్ ఎప్పుడు కూడా నష్టాలలో నడుస్తాయి. బాంబే, లండన్ లాంటి సిటీలలో అక్కడున్న కార్పోరేషన్‌లే క్రాస్ సబ్సిడీ చేసి సపోర్టు చేస్తుంటాయి. అలాంటి విధానమే మన దగ్గర కూడా జిహెచ్ఎంసి చేయాలని మొదట్లో భావించి జిహెచ్ఎంసిని సపోర్టు చేయమన్నాము. ఆ తరువాత జిహెచ్ఎంసికి కూడా ఇబ్బందులై ఒక సంవత్సరం సపోర్టు చేసి ఆ తరువాత దానిని వదిలేశారు. అలాగే వారు ఆర్‌టిసి సిబ్బంది రిటైర్‌మెంటు వయస్సు గురించి అడిగారు. రిటైర్‌మెంటు వయస్సు 58 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వరకు పెంచడం జరిగింది. దీనిని పెంచి కూడా రెండు సంవత్సరాలు పూర్తయింది. ఇప్పటికే రిటైర్‌మెంట్లు కూడా మొదలై ఒక సంవత్సరం అయింది.

11.40 రా. అధ్యక్షా, అట్లాగే పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ దాసరి మనోహర్ రెడ్డి గారు పెద్దపల్లిలో డిపో కావాలని అడిగారు, దాని సాధ్యాసాధ్యాలను ఎగ్జామిన్ చేస్తామని తెలియజేస్తున్నాను. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారు మాట్లాడుతూ, వారి దగ్గరున్న బస్టాండ్ పురాతనమైనదని, దానిని రెనోవేట్ చేయాలని కోరారు. తప్పకుండా ఎగ్జామిన్ చేసి వారికి కూడా కొత్త బస్సులు కూడా కేటాయిస్తామని తెలియజేస్తున్నాను. అట్లాగే శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి గారు కొత్తకోట బస్టాండ్‌ని వారి డబ్బులతోనే రెనోవేట్ చేయించావన్నారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే దేవరకద్ర బస్టాండ్‌ని ఆర్‌టిసి నిధులతో చేయించమని కోరారు. తప్పకుండా పరిశీలన చేస్తామని తెలియజేస్తున్నాను. జగ్గారెడ్డి గారు సంగారెడ్డి బస్‌స్టాండ్ మరియు సదాశివపేట బస్‌స్టాండ్ ఆధునికీకరణ పనుల గురించి అడిగారు. తప్పకుండా వాటిని కూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

భాస్కర్ రావు గారు సింగిల్ పర్మిట్ గురించి ప్రస్తావించారు. ఆ అంశం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రానికి మధ్యలో ఉంది. దానిపై అధికారులతో మాట్లాడి సింగిల్ పర్మిట్ కూడా తీసుకువస్తావని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. సభ్యులు గణేష్ బిగాల గారు మాట్లాడుతూ, అప్పటికప్పుడు డ్రైవర్‌తో మాట్లాడి పార్సిల్స్‌ని పంపించే కార్యక్రమం గురించి ఆలోచించాలని ఒక సూచన చేశారు. ఇప్పుడు చేస్తున్న పార్సిల్ అండ్ కార్గో దాంట్లో బుకింగ్ చేసిన దగ్గరినుండి వినియోగదారుడి దగ్గరకు వెళ్లే పార్సిల్స్ ఏవైతే ఉన్నాయో, వాటిని చాలా అద్భుతంగా తక్కువ సమయంలో అందజేస్తున్నాం. కోటి ఏడు లక్షల పార్సిల్స్ చేరవేస్తే, అందులో ఇప్పటి వరకు ఒక్కటి కూడా మిస్ కాలేదని సగర్వంగా తెలియజేస్తున్నాను. కాబట్టి, ఆ సేవలను రాబోయే రోజుల్లో ఇంకా మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని తెలియజేస్తున్నాను. అలాగే ఇంకా ఎవరైనా సభ్యులు సూచనలు ఇచ్చి ఉంటే వాటిని కూడా పరిగణలోకి తీసుకుంటామని

తెలియజేస్తున్నాను. సభ్యులందరి క్లారిఫికేషన్స్‌కి సమాధానం ఇచ్చానని అనుకుంటున్నాను. సభ్యులెవరైనా కట్‌మోషన్స్ ఇస్తే వాటిని విత్‌డ్రా చేసుకొని పద్దుని ఆమోదించాల్సిందిగా కోరుతూ, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER:- Reply by Hon'ble Ministers on 3rd Day on Demands for Grants for 2023-2024 is over. Now voting on Demands for Grants.

DEMAND No. XXXIII - IRRIGATION AND COMMAND AREA DEVELOPMENT

MR. SPEAKER:- The question is:

112. To reduce the allotment of Rs. 26446,97,73,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-

Government has failed to protect the rights in utilizing the Krishna and Godavari River Water before the Krishna and Godavari River Board Management.

113. To reduce the allotment of Rs. 26446,97,73,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-

Government has failed to provide compensation to the farmers who lost their agricultural lands under various Irrigation projects, there by farmers are agitating for their rights.

114. To reduce the allotment of Rs. 26446,97,73,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-

Government failed to take proper measures and also in providing compensation to the farmers whose lands are submerged due to backwater of the Medigadda Barrage built under Kaleshwaram Lift Irrigation Scheme. The farmers have intensified their agitation in Jayashankar Bhupalapally District.

115. To reduce the allotment of Rs. 26446,97,73,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-

Thousands of Crores of rupees have been misappropriated in construcing the Kaleshwaram Lift Irrigation Scheme by Re-designing and escalation of Budget from 38,000 crores to more than one lakh crores.

116. To reduce the allotment of Rs. 26446,97,73,000/- for Irrigation and Command Area Development by Rs. 100/-

Government has failed to provide irrigation water to additional ayacut other than fixed ayacut under Kaleshwaram Lift Irrigation Scheme.

DEMAND No. IV - GENERAL ADMINISTRATION AND ELECTIONS

117. To reduce the allotment of Rs. 315,88,00,000/- for General Administration and Elections by Rs. 100/-

Government Guest Houses which are under GAD (Accom.) situated in Hyderabad, are not maintained properly, thereby the Guests who are visiting Hyderabad are facing lot of problems.

118. To reduce the allotment of Rs. 315,88,00,000/- for General Administration and Elections by Rs. 100/-

Large Scale irregularities have taken place in the enrollment of new names in the Electoral Rolls.

119. To reduce the allotment of Rs. 315,88,00,000/- for General Administration and Elections by Rs. 100/-

Government has failed in removing the duplicate and dead names from the Electoral Rolls, there by rigging is taking place in the state in various elections.

120. To reduce the allotment of Rs. 315,88,00,000/- for General Administration and Elections by Rs. 100/-

State Government as well as the District Collectors and other Officials are violating the Protocol Norms in dealing with Hon'ble Legislators.

DEMAND No. XVI - MEDICAL AND HEALTH

121. To reduce the allotment of Rs. 11585,48,63,000/- for Medical and Health by Rs. 100/-

The Corporate/Private Hospitals are not admitting the patients who are having Arogyasri cards as the Government has not cleared crores of rupees dues.

122. To reduce the allotment of Rs. 11585,48,63,000/- for Medical and Health by Rs. 100/-

Due to negligence of the Doctors and other medical staff, two females have lost their lives who underwent for delivery in Government Hosptial, Malakpet, Hyderabad.

123. To reduce the allotment of Rs. 11585,48,63,000/- for Medical and Health by Rs. 100/-

Government has issued Health Cards to all the Government employees for availing cash Less treatment in all the corporate Private hospitals. But the Corporate/Private Hospitals are not providing treatment as Government has failed to pay hundreds of crores of rupees dues.

124. To reduce the allotment of Rs. 11585,48,63,000/- for Medical and Health by Rs. 100/-

Government is not sanctioning the required Budget to the prestigious Osmania Hospital as the building is in most dilapidated condition. The patients are facing lot of problems.

125. To reduce the allotment of Rs. 11585,48,63,000/- for Medical and Health by Rs. 100/-

Thousands of posts pertaining to Doctors, Nurses, Para Medical Staff and others are lying vacant for the past several years. Government has failed in filling up of these posts in various Government Hospitals in State, thus the patients are facing lot of problems.

DEMAND No. VII - COMMERCIAL TAXES ADMINISTRATION

126. To reduce the allotment of Rs. 329,02,82,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

Government has failed to conduct Audit on Taxes there by Government is loosing crores of rupees to its exchequer.

127. To reduce the allotment of Rs. 329,02,82,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

Thousands of crores of rupees of Commercial Tax is due to the Government. Government has not initiated any action to collect these Taxes.

128. To reduce the allotment of Rs. 329,02,82,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

Some of the firms are creating fake GST invoices. But the Commercial Taxes Department is not taking any action in this regard.

129. To reduce the allotment of Rs. 329,02,82,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

Large Scale irregularities took place in the transfer of employees in the Commercial Taxes Department. Huge amount is demanded for posting in key postings. Government has not taken any action in this regard.

DEMAND No. VIII - ANIMAL HUSBANDRY AND FISHERIES

130. To reduce the allotment of Rs. 2035,63,36,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

Large Scale adultrated milk is being prepared in the State and supplied to house holds and to the Hotels, there by health hazards are causing to the people.

131. To reduce the allotment of Rs. 2035,63,36,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

Large Scale irregularities took place in collection of Milk, Employees transfers and in promotions in Animal Husbandry Department. No action taken by Government.

132. To reduce the allotment of Rs. 2035,63,36,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

Large Scale irregularities took place in the distribution of Sheeps, Buffaloes etc. Government has not taken any action in this regard.

133. To reduce the allotment of Rs. 2035,63,36,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

Large Scale irregularities took place in free distribution of Fish, Prawns to the beneficiaries. The Government has procured cheap quality of Fish and Prawns there by heavy loss occurred to Government exchequer.

134. To reduce the allotment of Rs. 2035,63,36,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

Veterinary Doctor's posts are lying vacant for the last several years. There by the farmers of various animals are facing lot of problems. Vaccines and other medicines are not available in Veterinary Hospitals. No action has taken by the Government in this regard.

DEMAND No. X - HOME

135. To reduce the allotment of Rs. 9598,97,29,000/- for Home by Rs. 100/-

Police officials have completely failed in controlling the serial chain snatchings in the state specially with reference to Hyderabad city.

136. To reduce the allotment of Rs. 9598,97,29,000/- for Home by Rs. 100/-

Entire Police Department has failed in controlling crime in the State, there by Rapes, Kidnaps, Thefts, Atrocities on Women and Girl Child in day light murders etc., have increased drastically.

137. To reduce the allotment of Rs. 9598,97,29,000/- for Home by Rs. 100/-

Traffic Police are mainly concentrating on clicking photos for e-challans instead of controlling Traffic there by heavy traffic jams are occurring in Hyderabad and causing lot of problems to the vehicular traffic.

138. To reduce the allotment of Rs. 9598,97,29,000/- for Home by Rs. 100/-

Regarding hike of salary and also regularization of services of Home Guards have not been done by the Government, thereby thousands of Home Guards are suffering a lot.

139. To reduce the allotment of Rs. 9598,97,29,000/- for Home by Rs. 100/-

Government has completely failed in controlling the misuse and illegally availing the services of their subordinate employees by the Higher Officials.

DEMAND No. XXVII - AGRICULTURE

140. To reduce the allotment of Rs. 20890,25,97,000/- for Agriculture by Rs.100/-

పంటల రుణ మాఫీని పూర్తి స్థాయిలో చేయనందుకు నిరసనగా.

141. To reduce the allotment of Rs. 20890,25,97,000/- for Agriculture by Rs. 100/-

రుణ భారం కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతాంగాన్ని రక్షించడానికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

142. To reduce the allotment of Rs. 20890,25,97,000/- for Agriculture by Rs. 100/-

వ్యవసాయ యాంత్రీకరణ విషయంలో పూర్తి స్థాయిలో చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

143. To reduce the allotment of Rs. 20890,25,97,000/- for Agriculture by Rs. 100/-

పావలా వడ్డీ పథకాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నందుకు నిరసనగా.

144. To reduce the allotment of Rs. 20890,25,97,000/- for Agriculture by Rs. 100/-

కౌలురైతుల ప్రయోజనాలను కాపాడటానికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND No. XXX - CO-OPERATION

145. To reduce the allotment of Rs. 142,09,87,000/- for Co-operation by Rs. 100/-

Misappropriation of Crore of rupees is being taking place in various Co-operative Banks, Example Rs. 3.00 Crores have been

misappropriated in Bhadradri Co-operative Urban Bank. But no action has been taken.

146. To reduce the allotment of Rs. 142,09,87,000/- for Co-operation by Rs. 100/-

Rs. 6.9 crores have been illegally transferred from Mahesh Co-operative Bank Hyderabad. Due to bank authorities' negligence, hakers have tampered. Government has not taken any action in this regard.

147. To reduce the allotment of Rs. 142,09,87,000/- for Co-operation by Rs. 100/-

Large scale irregularities took place in the Jubilee Hills Co-operative House Building Society Limited, Hyderabad. But Government has failed to take action against the responsible persons.

148. To reduce the allotment of Rs. 142,09,87,000/- for Co-operation by Rs. 100/-

Rs. 7.32 crores of rupees have been illegally diverted from DCC Bank, Khammam, for the construction of Hospital, which is against the norms. No action has been taken in this regard.

149. To reduce the allotment of Rs. 142,09,87,000/- for Co-operation by Rs. 100/-

Several employees of Co-operative Department are working in other Departments on Deputation for the past several years, which is illegal. No action has been taken by the Government in this regard.

DEMAND No. XXXI - PANCHAYAT RAJ

150. To reduce the allotment of Rs. 14369,23,03,000/- for Panchayat Raj by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయతీలకు అభివృద్ధి పనుల బకాయి నిధులను సకాలములో చెల్లించనందుకు.

151. To reduce the allotment of Rs. 14369,23,03,000/- for Panchayat Raj by Rs. 100/-

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో జీతాలను చెల్లించనందుకు.

152. To reduce the allotment of Rs. 14369,23,03,000/- for Panchayat Raj by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయతీలో రహదారి సౌకర్యాలను అస్తవ్యస్తంగా ఉన్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు.

153. To reduce the allotment of Rs. 14369,23,03,000/- for Panchayat Raj by Rs. 100/-

అనేక మంది సర్పంచులకు గౌరవ వేతనాన్ని చెల్లించనందుకు.

154. To reduce the allotment of Rs. 14369,23,03,000/- for Panchayat Raj by Rs. 100/-

ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రోత్సాహక నిధులను విడుదల చేయనందుకు.

DEMAND No. XXXII - RURAL DEVELOPMENT

155. To reduce the allotment of Rs. 12493,21,74,000/- for Rural Development by Rs. 100/-

Thousands of applications are pending with regard to construction of check Dams with an intention to increase the water source at under ground. But the Government has failed to clear the pending applications.

156. To reduce the allotment of Rs. 12493,21,74,000/- for Rural Development by Rs. 100/-

The ruling BRS Party Sarpanches are behaving in most brutal manner. A physically handicapped NREGS labour asked for his amount in Mahabubnagar District in the Hanvada Village, the Sarpanch abused and beaten him with his legs. No action from Government.

157. To reduce the allotment of Rs. 12493,21,74,000/- for Rural Development by Rs. 100/-

Large Scale irregularities are taking place in the implementation of Mahatma Gandhi National Rural Employment Guarantee

Scheme (MNREGA). This was enclosed by the Union Minister for Rural Development for a question raised in Parliament.

158. To reduce the allotment of Rs. 12493,21,74,000/- for Rural Development by Rs. 100/-

For the last eight years, the Government is due for an amount of Rs. 4,000 crores of Interest arrears to self Help Groups. Government has to repay back the said amount to SHG.

159. To reduce the allotment of Rs. 12493,21,74,000/- for Rural Development by Rs. 100/-

Bankers are charging 3.5% on linkage loans availed by SERP, thereby SERP employees are facing lot of problems.

DEMAND No. VIII - TRANSPORT ADMINISTRATION

160. To reduce the allotment of Rs. 1644,46,54,000/- for Transport Administration by Rs. 100/-

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సిటీ బస్సు సర్వీసుల సంఖ్యను తగ్గిస్తున్నందుకు నిరసనగా.

161. To reduce the allotment of Rs. 1644,46,54,000/- for Transport Administration by Rs. 100/-

ఆర్టీసీ ఉద్యోగుల పీ.ఎఫ్. బకాయిల చెల్లింపులో అలసత్వం చూపుతున్నందుకు నిరసనగా.

162. To reduce the allotment of Rs. 1644,46,54,000/- for Transport Administration by Rs. 100/-

ఆర్టీసీలో లేడీ కండక్టర్ల విధి నిర్వహణ సమయ వేళల విషయంలో యాజమాన్యంవారు వేధింపులకు గురి చేస్తున్నందుకు నిరసనగా.

163. To reduce the allotment of Rs. 1644,46,54,000/- for Transport Administration by Rs. 100/-

ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ బస్సుల వలన జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

164. To reduce the allotment of Rs. 1644,46,54,000/- for Transport Administration by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ఆర్టీసీ బస్ స్టేషన్లలో వసౌలిక సదుపాయాల కొరత ఉన్నప్పటికీ సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

MR. SPEAKER:- Cut-Motions from 112-164 are Moved.

The question is:

"That the Cut Motion Nos. 112 to 164 are before the House."

(PAUSE)

The Motion was negatived and the Cut Motions were lost. I shall now put the Demands for Grants for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs.26446,97,73,000/- under Demand No.XXXIII (33) – Irrigation and Command Area Development."

"That the Government be granted a sum not exceeding Rs.29,14,60,000/- under Demand No.II(2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.315,88,00,000/- under Demand No.IV(4) – General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs.11585,48,63,000/- under Demand No.XVI (16) – Medical and Health."

"That the Government be granted a sum not exceeding Rs.23207,08,99,000/- under Demand No.IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

"That the Government be granted a sum not exceeding Rs.329,02,82,000/- under Demand No.VII (7) – Commercial Taxes Administration."

"That the Government be granted a sum not exceeding Rs.2035,63,36,000/- under Demand No.XXVIII (28) – Animal Husbandry and Fisheries."

"That the Government be granted a sum not exceeding Rs.9598,97,29,000/- under Demand No.X (10) – Home Administration."

"That the Government be granted a sum not exceeding Rs.20890,25,97,000/- under Demand No.XXVII (27) – Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs.142,09,87,000/- under Demand No.XXX (30) – Co-operation."

"That the Government be granted a sum not exceeding Rs.14369,23,03,000/- under Demand No.XXXI (31) – Rural Development."

"That the Government be granted a sum not exceeding Rs.12493,21,74,000/- under Demand No.XXXII (32) – Rural Development."

"That the Government be granted a sum not exceeding Rs.1644,46,54,000/- under Demand No.VIII (8) – Transport Administration."

(PAUSE)

The Motion was carried and the Demands were granted.

SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2022-23

MR.SPEAKER:- Now, I request the Minister for Finance to move the Motion for Supplementary Estimates of Expenditure for 2022-2023:

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.18257,75,38,000/- for further expenditure during the year 2022-23 as per the Heads of Demands shown in the Notice dated 11th February, 2023."

MR. SPEAKER:- Motion moved. The Minister for Finance has given notice of moving for suspension of relevant rule for discussion and voting of Supplementary Estimates for 2022-2023. Now, I request the Minister for Finance to move the Motion for suspension of Rule.

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Rule 159(2) of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to Supplementary Estimates of Expenditure for 2022-2023 listed in the Agenda for today, the 11th February, 2023 for its discussion and voting."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Rule 159(2) of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to Supplementary Estimates of Expenditure for 2022-2023 listed in the Agenda for today, the 11th February, 2023 for its discussion and voting."

(PAUSE)

The Motion was carried and Rule 159(2) is suspended for the time being in its application for the aforesaid Supplementary Estimates.

MR. SPEAKER:- I shall now put the Supplementary Estimates of Expenditure moved by the Minister for Finance to vote. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.18257,75,38,000/- for further expenditure during the year 2022-23 as per the Heads of Demands shown in the Notice dated 11th February, 2023."

(PAUSE)

The Motion was carried and the Supplementary Estimates of Expenditure for 2022-2023 were granted.

Now, the House is adjourned to meet again on Sunday, the 12th February, 2023, at 10.00 A.M.

(The House then adjourned at 11.47 P.M. to meet again at 10.00 AM on Sunday, the 12th February, 2023.)

"PUBLISHED UNDER RULE 347 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE TELANGANA LEGISLATIVE ASSEMBLY AND PRINTED AT ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD."